శ్రీవైఖానసభగవచ్ఛాస్త్రే భగవన్మరీచిమహర్షిప్రోక్తా

# ఆనన్దసంహితా


శ్రీమద్భిర్వైయ్యాకరణపంచాననైః

రొంపిచర్ల భట్టర్, **పార్థసారథి కృష్ణమాచార్యైర్విరచితా**


సంస్కృతవ్యాఖ్యాంధ్రతాత్పర్యసహితా


*గౌరవసంపాదకులు*

**వేదాచార్య సన్నిధానం సుదర్శన శర్మ**

**కులపతులు, శ్రీవేఙ్కటేశ్వరవేదవిశ్వవిద్యాలయము**

*సంపాదకులు*

**ఆచార్య వేదాన్తం శ్రీవిష్ణుభట్టాచార్యులు**

**శ్రీ వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు**

**డా॥ వాడపల్లి శ్రీనివాస దీక్షితులు**

**ఆచార్య అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు**



**ప్రచురణ**

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**

**2021**

# ANANDA SAMHITA

*By*

**Maharshi Marichi**

T.T.D. Religious Publications Series No. 1399

© All Rights Reserved

*First Edition : 1998*
*Second Edition : 2021*

*Copies :* 250

*Published by :*
**Dr K.S. JAWAHAR REDDY**, **I.A.S.,**
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

***D.T.P:***
Publications Division,
T.T.D, Tirupati.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

# ముందుమాట

భారతీయసంస్కృతిలో ఆగమశాస్త్రం అద్వితీయమైనది. శ్రీమహావిష్ణువుని ఆరాధించటంలో ప్రధానమైనది వైష్ణవాగమము. ఇది రెండు విధాలు వైఖానస, పాంచరాత్రమని. వైఖానసాగమం వేదమూలకమై శ్రౌతయాగాలకు ప్రతిరూపంగా నిలచి అవిచ్ఛిన్నంగా గురుశిష్యపరంపరానుగతంగా ఆలయాలలో అర్చనోత్సవరూపాలలో విలసిల్లుతున్నదనుట నిర్వివాదము.

వైఖానసవాఙ్మయగ్రంథపరంపరలో మరీచిమహర్షిచే రచింపబడిన **"ఆనన్దసంహితా"** అను ఈ సంస్కృతగ్రంథం వైఖానసాగమవిశిష్టతను విపులీకరిస్తున్నదని చెప్పటంలో అతిశయోక్తిలేదు. ఈ గ్రంథంలోని అంశాలు సులభంగా అర్థమయ్యేరీతిలో కీర్తిశేషులు శ్రీరొంపిచర్లభట్టర్ పార్థసారథి కృష్ణమాచార్యులవారు సంస్కృతంలో వ్యాఖ్య, దానికి ఆంధ్రానువాదం చక్కగా రచించారు. ఈ గ్రంథం తిరుమల తిరుపతి దేవస్థానములవారిచే 1998లో ప్రథమముద్రణగా ముద్రించబడినది.

ఈ ద్వితీయముద్రణగా ప్రచురించటంలో వాక్య–పద–అక్షర దోషములను సంస్కరించి శుద్ధప్రతిని అందించిన శ్రీవేఙ్కటేశ్వర వేదవిశ్వవిద్యాలయం కులపతులు వేదాచార్య శ్రీసన్నిధానం సుదర్శనశర్మ గారికి వీరి అధ్యక్షతన గల వైఖానసవిద్వజ్జన సంపాదక సమితికి కృతజ్ఞతలు తెలుపుతూ వైఖానసాగమవిజ్ఞానసర్వస్వంగా భావింపదగిన ఈ గ్రంథాన్ని విద్వల్లోకానికి సమర్పిస్తున్నాను.

**శ్రీ డా. కె.యస్. జవహర్ రెడ్డి, I.A.S.,**
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

శ్రీవేఙ్కటేశ్వర వేదవిశ్వవిద్యాలయము
(తి.తి.దే.ప్రోత్సాహితము, యు.జి.సి. ద్వారా ఆమోదితము)

# సంపాదకీయం

శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రము వేదప్రభవమైన వాఙ్మయము. ఎందరెందరో మహానుభావులు తమతమ రచనలతో ఈ శాస్త్రాన్ని పరిపుష్టం గావించారు. అలా ఆవిర్భవించిన గ్రంథరత్నాలలో ఒకటి **"ఆనన్దసంహితా".** ఈ గ్రంథం మరీచిమహర్షిచే విరచితమైనది. ఈ గ్రంథానికి రొంపిచర్లభట్టర్ పార్థసారథికృష్ణమాచార్యులవారిచే సంస్కృతవ్యాఖ్య రచింపబడినది. మరియు వీరియొక్క ఆంధ్రతాత్పర్యము తెలుగు వైఖానసులకు ఎంతో ఉపయోగకరం.

ఈ గ్రంథం ఈగావారిపాలెం వైఖానసగ్రంథమాలద్వారా 1924వ సంవత్సరంలో ప్రథమసంచికరూపంలో మొట్టమొదటగా ముద్రింపబడినది. ఈ గ్రంథాన్ని మొట్టమొదటగా తమ ఆస్థాన విద్వాంసులైన కీర్తిశేషులు శ్రీ మాడంబాకం కృష్ణస్వామి శ్రీనివాస భట్టాచార్యులు గారి సహకారముతో తిరుమల తిరుపతి దేవస్థానములవారు 1998 లో ముద్రించి వైఖానస లోకమునకు అందించినారు.

ఇరువది అధ్యాయాలతో కూడిన ఈ గ్రంథంలో వైఖానసానికి చెందిన అన్ని విషయాలు దాదాపుగా ప్రస్తావింపబడినాయి.

ఈ గ్రంథాన్ని సాంగోపాంగంగ పరిష్కరించే అవకాశాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీవేఙ్కటేశ్వరవేదవిశ్వవిద్యాలయానికి ఇవ్వడం ఎంతో ముదావహం. ఇందుకు తి.తి.దే. కార్యనిర్వహణాధికారి గారికి, సంయుక్తకార్యనిర్వహణాధికారిగారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

ఈ గ్రంథం యొక్క పరిష్కరణలో సహాయబడిన విద్వద్వరేణ్యులు ఆచార్యవేదాన్తం శ్రీవిష్ణుభట్టాచార్యులు, శ్రీవేదాంతం గోపాలకృష్ణమాచార్యులు, డా॥ వాడపల్లి శ్రీనివాస దీక్షితులు, ఆచార్య అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు గారలు. వీరందరికి అభినందనలు. అక్షరాదిదోష సంశోధనాదు లలో విశేష సహకారాన్ని అందించిన ప్రొఫెసర్ వేదాన్తం శ్రీ విష్ణుభట్టాచార్యులవారికి ప్రత్యేక ప్రశంసలు.

ఈ గ్రంథం వైఖానసజగత్తుకు భగవదర్చనలో మిక్కిలి ఉపయుక్తంగా ఉండునని విశ్వసించి, సప్తగిరీశుడైన శ్రీ వేంకటేశ్వరునికి ప్రణమిల్లి ఆస్తిక లోకానికి ఈ పుస్తక కుసుమాన్ని అందిస్తున్నాము.

తిరుపతి
22-03-2021

**వేదాచార్య సన్నిధానం సుదర్శనశర్మ**
కులపతి

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

# గ్రంథ ప్రవేశము

శ్రీరామచంద్రుని యనుగ్రహముచే నేటికీ యానందసంహితను ముద్రింపించి ప్రచురింప నవకాశముగలిగినది. ఈ సంహితను రచియించినది శ్రీవిఖనోమునీంద్రుల యంతరంగ శిష్యులు నలువురలో నొకరగు మరీచి మహర్షియై యున్నారు. ఈ నలువురు మహర్షులును కలసి భగవచ్ఛాస్త్రమును నాల్గులక్షల పరిమితమగు గ్రంథముగ నుపదేశించిరి. ఈ నాల్గు లక్షలలో చాలభాగము కాలవశముచే గలితమై నేటికి కొలది గ్రంథము మాత్ర మచ్చటచ్చట నపురూపముగ సంరక్షించబడుచున్నది. ఈ గ్రంథమునకే సంహితలనియు, తంత్రములనియు, కాండములనియు, అధికారములనియు, వ్యవహారము గలిగియున్నది. ఇట్లు పలు తెరంగులగు నీ శాస్త్రమంతయు సర్వేశ్వరుడగు శ్రీమన్నారాయణుని యర్చనవిధానమునే వివరించుచున్నది. ఒక్కొక్క సంహితయునిట్లే యొక్కొక్క కాండము. తంత్రము, కల్పము భగవద్యజనమునునొకే యంశమును ప్రతిపాదించినను ఒక గ్రంథమునందు సంక్షేపముగ జెప్పబడిన యంశమును వేరొక గ్రంథమునందు విస్తరించి యుపన్యసింపబడుటచే గ్రంథములన్నియు పునరుక్త దోషదుష్టములుగాక సార్థకములై వెలయుచున్నవి. అదేవిధముగ నీయానందసంహిత యందు తక్కిన సంహితలలో సంక్షేపముగ జెప్పబడిన గర్భ చక్రాంకణ సంస్కారము విశేషముగ ప్రకటించబడియున్నది. మహర్షుల వాక్యములు మిక్కిలి గంభీరములై యొప్పుచున్నందున 'నైకానాప్యక్షరేణానర్థకేన భవితవ్య' మని భగవత్పతంజలి మహర్షి శాసించిన చందమున గ్రంథమందలి యొక్కొక్క యక్షరముగూడ యనర్థముగాక సార్థకమే కావలసియుండుటచే ప్రతియంశమును మిక్కిలి జాగరూకతతో గ్రహించదగియున్నది. మానవాది

స్మృతులవలె యాసంహితలును ప్రమాణములనియు సంహితాంతరముల యందెందును వివరింపబడని విష్ణు ప్రతిష్ఠోత్సవాదులనే యీస్మృతులు వివరించుటంజేసి స్మృతులలో నియ్యవి యొక విలక్షణమగు నుత్తమకక్షలో జేరుచున్నవనియు శాస్త్రకారుల మతమైయున్నది.

ఈ శాస్త్రము, విష్ణువు పరతత్త్వమనియు, అతడొక్కడనియు, జీవులనంతములగు మరియొక తత్త్వమనియు, వీరలలో ననాదియగు నవిద్యచేయావరింపబడిన జీవులు భగవానుని యర్చనముజేసి యాతని యనుగ్రహముచే ముక్తి (యనగా భగవత్సాన్నిధ్యమును) జెందుదురనియు ప్రపంచరూపమున బరిణమించెడి పలువిధవికారములను గలుగజేయునది. ప్రకృతియను నొక ప్రత్యేక తత్త్వమనియు, నిదిసత్త్వరజోస్తమోగుణాత్మక మనియు, జీవప్రకృతులు రెండును పరతత్త్వమగు నారాయణుని యధీనమున నుండుననియు శాసించుచున్నది. ఇదియే శాస్త్రము యొక్క పరమ తాత్పర్యము.

అపారమగు నీభగవచ్ఛాస్త్రమును సాకల్యముగ నధ్యయనముజేసిన మహనీయులచే జేయదగిన యీసంశోధన భారమును నావంటి యల్పజ్ఞుడను పైదీసికొనుట మిక్కిలి పరిహాసాస్పదమైనను శ్రీమదాచార్య కటాక్షమును నమ్మి గ్రంథసేవా కుతూహలముచే సాహసించినందులకు విద్వన్మహాశయులు మన్నించి నాపరిశ్రమమును సఫలముచేయుదురు గాక యని ప్రార్థించుచున్నాను.

మూలగ్రంథ శోధనమునందు నాకు సాయపడిన శ్రీకోశములు

1. మా తండ్రిగారగు శ్రీశ్రీశ్రీ కోదండరామాచార్య పాకయాజుల వారు తమ వివిధ దేశసంచారమున సేకరించి యుంచిన శ్రీ వైఖానస విద్యా నిలయ పుస్తక భాండాగారమందలి తాళపత్రశ్రీకోశము. ఇదిచాలా వరకు శుద్ధమైయున్నది. ఆంధ్రాక్షరములు.

2. మదరాస్ ఓరియంటల్ లైబ్రరీలోని ప్రాచీనశ్రీకోశము. అసమగ్రము.

3. నాచ్చియార్‌కోయిల్ విద్వాన్ కృష్ణభట్టాచార్యులవారి శ్రీకోశము. ఇదియు శ్రీయాజులవారి శ్రీకోశము ననుసరిచియే యున్నది. ఇదియు అసమగ్రముగనే య్మునది. ఈ రెండును గ్రంధాక్షరములు.

4. తిరువహీంద్రపురం శ్రీమాన్ అర్చకం నీలమేఘ భట్టాచార్యులవారి శ్రీకోశము. ఇది శ్రీయాజులవారు పశ్చిమదేశ సంచారమున సంపాదించిన ప్రతికి పుత్రికయైయున్నది. ఆంధ్రాక్షరములు అసమగ్రము, మురియు యీశ్రీకోశము ప్రతివైఖానసుల యింటనుండుటచే మరి యనేక గ్రంథములను సేవించితిని. వ్యాఖ్యానమును తాత్పర్యమును వ్రాయుట యందింకను విద్యానిలయ పుస్తకభాండాగారము నందలి యితర శ్రీకోశములన్నియు నాకు సాయపడినవి.

శ్రీవైఖానస విద్యానిలయుమ
అకులమన్నాడు. 17. 08. 1924

ఇట్లు
**రొం. భ. పా. కృ.**

# విషయసూచిక


| అధ్యాయము | విషయము | పేజీ |
|---|---|---|
| 1. | విష్ణుపారమ్యమ్ | 1 |
| 2. | శాఖానుక్రమణమ్ | 26 |
| 3. | భగవదర్చనాధికారిప్రశంసా | 47 |
| 4. | వైఖానసమహిమానువర్ణనమ్ | 59 |
| 5. | వైఖానసపూజానిషేధవిస్తరః | 85 |
| 6. | సూత్రగణనమ్ | 98 |
| 7. | శంఖచక్రప్రతిష్ఠావిధిః | 106 |
| 8. | చక్రాంకిత త్రైవిధ్యవిచారః | 112 |
| 9. | (వైష్ణవవిభాగే) వైఖానసవిభేదః | 131 |
| 10. | గర్భచక్రప్రయోగః | 145 |
| 11. | బాహ్యచక్రప్రయోగః | 164 |
| 12. | సంస్కారచతుష్టయ నిరూపణమ్ | 188 |
| 13. | భగవచ్ఛాస్త్ర ద్వైవిధ్య నిరూపణమ్ | 198 |
| 14. | అర్చావతారవిచారః | 206 |
| 15. | విఖనసోత్పత్తిః | 230 |
| 16. | విఖనసో విభవావతారసూచనమ్ | 305 |
| 17. | విఖనసో విభవావతారః | 322 |
| 18. | భగవదర్చనే విఖనసో ముఖ్యాధికారిత్వమ్ | 341 |
| 19. | వైఖానసమాహాత్మ్యమ్ | 360 |
| 20. | శ్రీవిఖనసాష్టోత్తరశతనామస్తోత్రమ్, నామావళి | 386 |

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 1. అథ ప్రథమోऽధ్యాయః

విష్ణుపారమ్యమ్

శ్లో. శ్రౌతస్మార్తాత్మికం కర్మ నిఖిలం యేన సూత్రితం
తస్మై సమస్తవేదార్థ విదే విఖనసే నమః
నారాయణః పితా యస్య యస్య మాతా హరిప్రియా
భృగ్వాదిమునయః పుత్రాస్తస్మై విఖనసే నమః
మరీచిం మునిలోకేశం బ్రహ్మణశ్చాక్షుషం సుతం
భేదజ్ఞం జీవపరయోశ్శిష్యం విఖనసః ప్రభోః 1

---

**సంస్కృతవ్యాఖ్యా**

జయత్యాత్మేశ్వరోన్నిద్రధ్యానసౌధ ప్రియాతిథిః
శ్రీమత్పుత్రపురీవాస శ్రీరామస్సీతయా గృహీ

**అథ తత్ర భవాన్మరీచిరధిగమ్య భగవచ్ఛాస్త్రం భగవతో విఖనస్సకాశా-త్ప్రణినాయ లోకాననుజిఘృక్షు ర్బహ్వ్యస్సంహితా స్తాస్వియమానన్దసంహితాభిధా ప్రచురప్రచారా. సంహితా స్త్వేతా ధర్మశాస్త్రత్వేన ప్రమాణపథ మధిరోహన్తీతి**

---

ఆంధ్రతాత్పర్యం

బ్రహ్మయొక్క చక్షుస్సునుండి యుత్పన్నమైనట్టియు మునిలోకాధిపతి యైనట్టియు జీవపరుల భేదము నెరిగినట్టియు ప్రభువగు విఖనసుని శిష్యుదును మహాత్ముదును అయినట్టియు మరీచి మహర్షిని గూర్చి – సువ్రతు

అభిగమ్య మహాత్మానం మునయస్సువ్రతాదయః
ప్రణిపత్య యథాన్యాయ్యమిదం వచనమబ్రువన్ 2

న్యాయవిదాం మతం. అథ గ్రంథ మవతారయతి మరీచిమితి. బ్రహ్మణో విఖనస శ్చాక్షుషం చక్షుర్భవం సుతం మరీచిం తన్నామ్నా ప్రసిద్ధం మునిలోకేశం జీవపరయో ర్భేదం జానాతీతి తాదృశం, సాపేక్షత్వా త్సమానః ప్రభోర్గురోశ్శిష్య మధ్యయన కాలికోఽయం గురుశిష్యభావస్సంబంధ ఇతి న పునరుక్తిః మహాత్మానం సువ్రతా దయో మునయోఽభిగమ్య తత్రాభిగమనప్రస్తావో యథా ముండకోపనిషది "పరీక్ష్యలోకాన్ కర్మ చితాన్ బ్రాహ్మణో నిర్వేద మాయాన్నాస్త్యకృతః కృతేన. తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్సమిత్పాణిశ్శ్రోత్రియం బ్రహ్మనిష్ఠ", మితి అనేన మహర్షీణాం నిర్విణ్ణానాం తత్త్వజిజ్ఞాసా, మరీచే స్తత్త్వవిత్త్వం సంశయచ్ఛేత్తృత్వంచ వ్యంజ్యతే. ఏవమాదయ ఏవార్థా ఉత్తరత్ర శబ్దత ఏవోచ్యన్తే అత ఇదం వక్ష్యమాణం వచనం ప్రశ్నం అబ్రువన్నపృచ్ఛన్. అత్రమామిత్యధ్యాహృత్యేదం మరీచివాక్యమథవా ధ్యేత్యణామితి భావ్యం. 2. ప్రశ్నప్రకార మాహ భగవన్నితి. భగవన్నిత్యాదీని సంబుద్ధ్యంతాని పంచ. విశ్వహితోద్యత ఇతి ప్రథమాంతం, అథవా విశ్వహితో యత ఇతి పాఠః. ఉభయత్ర త్వమసీతి శబ్దద్వయ మధ్యాహార్యం యతస్త్వ ముక్త లక్షణస్తస్మాత్త్వామేవాస్మాకం గురుంవృత్వా సర్వేవయమాత్మహితం పరం పృచ్ఛామః ధర్మమితి శేషః. అథవా ఆత్మహితం పరమితి త్వచ్ఛబ్దవిశేషణం. 3. అథ ప్రశ్న శరీరమాహ శ్రుతయ ఇతి. వివిధాభిర్విభిన్నప్రక్రమైరుక్తా అర్థాస్తత్త్వాని యాభిస్తాదృశ్య శ్శ్రుతయః తథా విధాన్యేవశాస్త్రాణిచ, తర్క్యత అస్మిన్నితి తర్కశ్శాస్త్రాణి తేషాం సిద్ధాన్తా

డాదిగాగల మునులు నిర్వణ్ణమానసులై పోయి యథోచితముగా నమస్కరించి యీదిగువ ప్రకారము ప్రశ్నించిరి. 2. షడ్గుణైశ్వర్య పరిపూర్ణుడను అశేష వేదశాస్త్రార్థ వేత్తయును తత్వజ్ఞుడును జితేంద్రియుడును. బ్రహ్మపుత్రుడను అగువోమహాత్మా నీవు జగత్తునకు హితము చేయగల సమర్థుడవు. కావున నాత్మహితమగు పరమధర్మమును తెలిసికొనగోరి నిన్ను మేము ప్రార్థించు

మునయః

భగవన్విదితా శేష వేదశాస్త్రార్థ తత్త్వవిత్
జిత సర్వేంద్రియ బ్రహ్మపుత్ర విశ్వహితోద్యతః 3

తస్మాత్త్వామేవ పృచ్ఛామో వయమాత్మహితం పరం 3½

శ్రుతయో వివిధోక్తార్థాః శాస్త్రాణి వివిధాని చ
బహవస్తర్కసిద్ధాన్తాస్తస్మాత్సంశయమాగతాః 4

---

**అపి బహవో బహువిధాః పూర్వోక్తశాస్త్రశబ్దస్య యథావస్థితార్థస్వీకారేణ వైవిధ్యోక్తే రస్య చ శాస్త్రజ్ఞై రాచార్యైరుపస్థాపిత సిద్ధాన్తానాం వైవిధ్యోక్తేశ్చ న పునరుక్తిః, యస్మాదిత్థం భూతం శబ్దప్రమాణం యతఃప్రమాణాంతరాణి ప్రత్యక్షాదీని తత్త్వ నిర్ణయే న స్వతంత్రసాధనాని తస్మాద్వయం కర్తవ్య మూఢాస్సంశయమాగతాః. 4. తతస్సంశయస్వరూపమాహ శ్రుతీతి. శ్రుతిస్మృతీతిహాసాద్యైరేకమత్యా ఐకకంఠ్యేనా విరోధేనేతి యావత్. కోదేవ ఉపపాదిత ఇతి. శ్రుత్యాదిష్వేకోదేవో బహుధా సన్నివిష్టః, ఇత్యాదిషు నియమేనైకస్యైవ దేవస్య శబ్దశక్తి స్వభావాత్ప్రతీయమానత్వా దనేక ప్రభుపాలితత్వమేకరాష్ట్రస్యైవ యథా ప్రకృతిరాజ్యస్యాపి బహుదేవపరిపాలి తత్వమ సంభావీత్యనుమానాదేకస్యైవ ప్రభోస్సిద్ధేశ్చ సిద్ధవత్కృత్త్వైకం దేవం బ్రహ్మ విష్ణు**

---

చున్నారము. 3. వేదములనేక విధములగు నర్థములను చెప్పుచున్నవి. శాస్త్రములును వివిధములు పూర్వాచార్యులు నిబంధనము చేసిన సిద్ధాన్తములను అట్లే బహువిధములుగ నున్నవి. ఆ కారణముచే నే ధర్మము ననుష్ఠించవలయునో యను సంశయము కలిగియున్నారము. శ్రుతి స్మృతీతిహాసాదులచేత నేకగ్రీవముగ కొనియాడబడిన యొక్కడైన దేవుడెవ్వడు. యెవ్వడు సర్వదేవతలకు ప్రభువు. వేదములచేతను వేదాన్తముల చేతను ప్రశంసించబడువాడెవ్వడు. సత్త్వాదిగుణములే లక్షణములు గాగలవాడును, అవ్యక్తుడును, సర్వాత్మకుడును, నిర్గుణుడును, అవ్యయుడును అగువాడెవ్వడు.

శ్రుతిస్మృతీతి హాసాద్యైరేకమత్యోపపాదితః
కోదేవస్సర్వదేవేశో వేదోపనిషదీరితః. 5

సత్త్వాదిలక్షణోఽవ్యక్తస్సర్వాత్మా నిర్గుణోఽవ్యయః
కథం తస్యార్చనం భేదో యుగేషు త్రిషుకోఽవరః 6

**రుద్రేంద్ర సదసదాకాశాదినామభిర్ధ్యాయో వ్యవహృతః కో వా ఏకో దేవ ఇతి సంశయః. 5. తమేవ సంశయం స్వయం వివృణ్వతే సర్వదేవేశఇతి. కోదేవ ఇత్యత్రాపిసంబధ్యతే. సర్వదేవానామీశః కో దేవః, కశ్చ వేదైరుపనిషద్భిశ్చేరితః, వేదోపనిషదోదిత ఇతి పాఠే వేదాశ్చోపనిషదశ్చ వేదోపనిషదమితి సమాసాన్త ప్రత్యయేన రూపం బోధ్యం. ఉదిత ఇత్యుక్తః, సత్త్వాదిలక్షణ ఇత్యాదీని పంచ ప్రథమాంతాని అత్రాపి కో దేవ ఇతి సంబధ్యతే. సిద్ధస్యాస్యార్చనం కథం. తస్మిన్నప్యర్చనే యుగేషు త్రిషు భేదః కః అవరశ్చతర్థ యుగార్చనం చ కథం. పునస్తదేవార్చనం విభజ్య ద్విధా శంకతే కథమితి స్వార్థం పరార్థం చ కథం ప్రకారాన్తరేణ పునర్విభజ్య శంకతె సకలమితి సకలం కథం. అనేన నిష్కలమపి సంగృహీతం భవతి. ఇదముపలక్షణం సౌమ్యాగ్నేయాదివిభాగానాం. వాస్త్వాదీనామాలయాదీనాం భేదైరేషామర్చనా**

అట్లేర్పడిన యాదేవు నర్చించుటయెట్లు? క్రమముగా కృత త్రేతా ద్వాపర యుగములందును కలియుగమందును ఆ యారాధనమునకు భేదమెద్ది? స్వార్థము, పరార్థము అను నర్చనమెట్టిది? సకల నిష్కలార్చన స్వరూపమెద్ది? అయా గ్రామముల యందును ఆయా ఆలయముల యందును ఈ యర్చనమెట్లు చేయవలెను? అనగా గ్రామపత్తనాది భేదములచే నొప్పెడి ప్రదేశములయందును ఆనందనిలయాది భేదములచే నొప్పు విమానముల యందును ఈ యర్చనమెట్లు చేయవలెను. ఏకమూర్తి మొదలు బహుమూర్తి ప్రతిష్ఠలయందును వ్యూహ విభవాద్యవతార ప్రతిష్ఠల యందును ధృవ కౌతుకాది బింబములకు ప్రమాణమెయ్యది. ఓ గురూత్తమా! ఈ ప్రకారమగు

తదర్చనం కథం స్వార్థం పరార్థం సకలం కథం
వాస్త్వాలయాదిభేదైశ్చ కీదృగేషాంచ కల్పనం 7

ధృవాదిబేరమానంకిం బహుమూర్త్యవతారకైః
అస్మాభిః పరిపృష్టం యత్తత్సర్వం వదతాంవర 8

వక్తుమర్హస్యశేషేణ సదనుగ్రహతత్పర,
ఇతిపృష్టోమునిశ్శిష్యైర్మరీచిః ప్రత్యువాచ హ 9

---

**దీనాం కల్పనం కీదృక్. అత్రాదిశబ్దేనాధికార్యాదీనాం సంగ్రహః ఆలయాది విభేదశ్చేతి పాఠే స్పష్టో౾ ర్థః, బహుమూర్తిభి రవతారైశ్చ యుక్తానామేషాం ధృవాదీనాం రూపం మానం ప్రమాణం చ కింరూపం ఇతి యదస్మాభిః పరివృష్టం హే వదతాం వర! ఉపదేశకుశల ఇతిసంబుద్ధిః, సర్వం తదవిశేషేణ కృత్స్నశః సదనుగ్రహతత్పరస్త్వం వక్తుం అర్హసి. 9. ఇతి శిష్యైః పృష్టోమునిర్మరీచిః ప్రత్యువాచ సమాదధే. హేఇతి సౌలభ్యసూచిత మాశ్చర్యంవ్యనక్తి 9. ఏతావతా గ్రంథేనానుబంధచతుష్టయం సుష్ఠువ్యాఖ్యాతం. జిజ్ఞాసుర్నిర్వేదమాపన్నో౾ ధికారీ, అర్చనావిషయః ప్రయోజన మైహలౌకికం పారత్రికం చ సుఖం. సంబంధః ప్రతిపాద్య ప్రతిపాదకభావ ఇత్యుత్తరత్రాప్యనువర్తత ఏతత్. విష్ణుపారమ్య మిత్యయంనగ్రంథగతఇతిభాతి.**

---

మా ప్రార్థనమును పరమ దయాళుడవగు నీవు మర్మముచముంక సంశయము లనన్నిటిని చెప్పదగియున్నావు. అని యిట్లు మహర్షులచే ప్రశింపబడిన మరీచి మహర్షి వారలకు ప్రత్యుత్తరమిచ్చెను. ఆహా మహాత్ముని సౌలభ్యము 9. దేవతలలో శ్రేష్ఠుడగు దేవుడు హరినారాయణ పరశబ్దములచే వ్యవహరింప బడుచున్నాడు. ఇందుకు జగత్తునకు పతియు ఆత్మేశ్వరుడును. శాశ్వతుడును, మంగళప్రదుడును. అవ్యయుడును అను మొదలగు శ్రుతిప్రమాణము. నారాయణుడు, పరబ్రహ్మము, పరమాత్మ, పరుడు, అవ్యయుడు, అను

విష్ణుపారమ్యం
మరీచిః

వేదానాంపరమో దేవో హరిర్నారాయణః పరః
పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతమ్ 10

**పరమస్య భావః పారమ్యం విష్ణోఃపారమ్యమితి. తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమం చ దైవతమ్ ఇతి శ్వేతాశ్వతరోపనిషద్వాక్య ప్రకృతికమిదం భాతి తత్రాన్యాం శ్రుతిం ప్రమాణయతిపతిమితి. విశ్వస్యపతి మాత్మేశ్వరం శివం మంగళప్రదమచ్యుతమిమాని ద్వితీయాంతాని పదాని, నారాయణోపనిషద్వాక్య స్యానుకరణాద్ద్వితీయాంతతా. నారాయణ పర మిత్యత్ర లుప్తవిసర్గాన్తం నారాయణ పదం. ఛాందసత్వా దనుకరణాద్వేహోపి నవిసర్గస్య శ్రవణం. ఇమానిషట్పదాని, నారాయణః పర ఇతి సనాతనీ చిరంతనా శ్రుతిరాహ, సనాతనీతి స్వరూపకథనం, తదర్థద్యోతినీం శ్రుతిముదాహరత్యగ్నిరితి. దేవానామవమఃకనిష్ఠః. యాప్యావ మాధమా ఇతి కోశః. విష్ణుః పరమః తదన్తరేణ తయోర్మధ్యే సర్వా అన్యా దేవతాః, ఇదంవాక్యం శ్రీసూత్రకారై ర్నిత్యార్చనప్రకరణే బ్రాహ్మణవాక్యత్వేన సంగృహీతం. సర్వోత్కృష్టోఽ యం తత్తచ్ఛరీరేష్వనుప్రవేశా త్తత్తత్సన్నిహిత తేజస్తారతమ్యా ద్బ్రహ్మా రుద్రాది నామభిస్స్వయమేకఏవ వ్యవహ్రియత ఇత్యాహ, స ఇతి, సబ్రహ్మా యస్మాద్బ్రహ్మణమప్యన్తరోభూత్వాయో యమయతి తస్మాదయం బ్రహ్మేత్యుచ్యతే. సశివ స్సేంద్ర స్సోఽ క్షరః పూర్వవదేవార్థః పరమస్స్వరాట్ ప్రభుః. స్వయం స్వస్మై**

శ్రుతియే, నారాయణుడు శ్రేష్ఠుడు అని చెప్పుచున్నది. ఇంతియేగాక దేవతలందరిలోఅగ్ని కడపటివాడు విష్ణుడెక్కువవాడు, వీరిద్దరి మధ్య యధికారములలో తక్కిన దేవతలందరును చేరుదురు అని శ్రీసూత్రకారు లుదహరించిన శ్రుతి ప్రమాణము ఈవిష్ణువే బ్రహ్మరుద్రాదులలో నంతర్యామియై బ్రహ్మరుద్రాది పదములచే పిలువబడుచున్నాడు.

నారాయణపరం బ్రహ్మ పరమాత్మాపరో౽వ్యయః
నారాయణః పర ఇతి శ్రుతిరాహ సనాతనీ 11

అగ్నిర్వైదేవానా మవమోవిష్ణుః పరమస్తదంతరేణ
సర్వా అన్యా దేవతాః 12

సబ్రహ్మ సశివస్సేంద్ర సో౽క్షరః పరమస్స్వరాట్
ఏక ఏవపుమానాస్తే సబ్రహ్మేశ్వర స్థితః 13

---

**పరస్మై చరాజత ఇతి స్వరాట్. అథ బ్రహ్మాదీనామీశ్వరాంశత్వే తేషాం సర్వేషామప్య వైరూప్యమాశంక్య పరిహరతి ఏకఇతి పుమాన్ పురుషోనారాయణ ఏక ఏవాస్తే. లిజర్థే వర్తమాన ప్రత్యయః. సబ్రహ్మస చేశ్వరస్థితః, బ్రహ్మాదిషు ప్రలీనేషు నష్టే స్థావరజంగమే, ఏకస్తిష్ఠతి విశ్వాత్మా న తు నారాయణః ప్రభుః ఇత్యాదికమత్రాను సంధేయం. 13. తస్యైవ పరమాత్మన శ్శక్త్యంతరాణి లక్షయతి. అణోరణీయానితి. ఇయం శ్రుతిః, అణోరప్యణీయాన్ మహతశ్చ మహీయాన్ తస్మిన్నేవ చ హృదయే సిత్థః. స్థాస్నువాన్ స్థాస్నరేవ స్థాస్నువాన్ అథవా స్థాస్నూ చేతనా చేతనేవశే౽ స్యా సాత ఇతి వార్థః. అభవః జన్మాదిరహితః, ఇతి తస్యలక్షణాన్తరం, విష్ణవే చార్చత ఇత్యయమనుకరణం శ్రుతేః ప్రవః పాంతమన్ధసో ధియాయతే, మహేశూరాయ విష్ణవే చార్చత ఇతి హి శ్రుతిః, తథా శ్రీసూత్రేచ భగవాన్విఖనా విధత్తే. భగవదారాధన**

---

ఈతదక్షరుడు స్వయంప్రకాశముగల పరమస్వరూపుడు మరియు ననఈశ్వరుడగు నీతడొక్కడే త్రికాలముల యందున్నాడు. బ్రహ్మాదులు లేరు. 13. ఆ పరమాత్మ శబ్దవాచ్యుడగు నారాయణుడు అణుపదార్థముల కంటె అణుస్వరూపుడును మహత్ప దార్థముల కంటె మహోత్తును అయియుండి ఆపదార్థములయందే అంతర్యామియై యెవ్వరికి గాని తెలియబడకుండ రహస్యముగానున్నవాడు. మరియు నీతడు నిత్యుడై నిత్యులగు చేతనులను

అణోరణీయా న్మహతో మహీయాంశ్చ గుహాస్థితః
స్థాస్నువాంశ్చా భవశ్చేతి విష్ణవే చార్చతేతి చ 14
వేదేషు పఠ్యతే చాస్మాద్దేవదేవో జనార్దనః
హరిర్దేవో జగత్స్రష్టా పాతా హర్తాఖిలస్య చ 15

**మథాగ్నౌ నిత్యహోమాన్త ఇత్యారభ్య తస్మాద్గృహే పరమంవిష్ణుం ప్రతిష్ఠాప్య సాయం ప్రాతర్హోమన్తేఽర్చయతీతి తం యజ్ఞపురుషం ధ్యాయన్ పురుషసూక్తేన సంస్తూయ ప్రణామం కుర్యాత్. యజ్ఞేషు విహీనం తత్సంపూర్ణంభవతి. ద్విజాతిరతంద్రితో నిత్యం దేవాయతనే వా భక్త్యా భగవంతం నారాయణమర్చయే త్తద్విష్ణోఃపరమంపదం గచ్ఛతీతి విజ్ఞాయత ఇతి చ. ఇదమేవహ్యస్య శాస్త్రస్య సర్వోత్కృష్టం యద్విష్ణుమేవా రాధ్యత్వేన సర్వథా విధత్తే, అతఏవాహ భగవాన్ భాష్యకారచరణా శ్రీవైఖానససూత్ర తాత్పర్యచింతామణౌ దశవిధహేతు నిర్ణయప్రకరణే శ్రీమన్నారాయణైక పరత్వాదితి హేతుం శ్రీశాస్త్రస్య సర్వాతిశాయిప్రామాణ్యవత్త్వే నిరూపయాంచక్రుః. ఇదంశబ్దేన పూర్వోక్త కారణజాతం పరామృశ్యతే, వేదేషు విభిన్ననామభిర్వవహృతేషు దేవేషు దేవదేవ ఉత్తమోజనార్దన ఏవేతిసిద్ధం, సఏ వాఖిలస్య జగతస్స్రష్టా పాతా హర్తా చ భవతి. జగత్స్రష్టేత్యత్ర విభక్తిలోప ఆర్షః, జన్మాద్యస్యయత ఇతి పరబ్రహ్మ లక్షణమనేన స్మర్యతే. 15. తస్యైవ బ్రహ్మణోలక్షణాన్తరాణి స్తౌత్యాశ్రయ ఇతి ఆశ్రయ ఇత్యాదీని సప్తవింశతి ప్రథమాంతాని. అత్రవచనాని, విశ్వమూర్తిర్మహామూర్తిర్దీప్తమూర్తి**

నిత్యమగు ప్రకృతిని తన యధీన మందుంచుకొని యున్నాడు. ఈతడు జన్మరహితుడు. అట్టి విష్ణునర్చించ వలయునని శ్రుతి చెప్పుచున్నది. 14. వేదములయందనేక పేరులచే వ్యవహరింపబడు దేవుడు జనార్దనుడేనని పైకారణముల వలన సిద్ధించినది. హరియే సమస్తమగు జగత్తునకు సృష్టిస్థితి లయములను జేయువాడు. 15. సమస్తచేతనాచేతనములకును ఆధార భూతుడును, త్రిగుణుడును, నిత్యుడును, నిర్గుణుడును, అతీంద్రియుడును,

ఆశ్రయస్త్రిగుణో నిత్యో నిర్గుణో౾ తీంద్రియఃపరః
వేదమూర్తిర్లోకమూర్తి ర్భూతమూర్తి స్త్రయీమయః 16

పుణ్యమూర్తి ర్యజుర్మూర్తి స్తేజోమూర్తిశ్చ చిన్మయః
ఆనందమూర్తిస్సన్మూర్తిర్లోకమూర్తి రమూర్తిమాన్. 17

విశ్వచక్షు ర్విశ్వముఖ హస్తస్స్యా ద్విశ్వతోంఘ్రికః
విశ్వాత్మా విశ్వవేత్తాచ విశ్వగర్భో౾ జరామరః 18

విశ్వేంద్రియగుణాభాసో విశ్వేంద్రియ వివర్జితః
తత్రసర్వం తతస్సర్వంస సర్వం సర్వగశ్చసః 19

---

**రమూర్తిమాన్ అనేకమూర్తిరవ్యక్తశ్శతమూర్తి శ్శతాననః ఇత్యాదీని, సర్వతః పాణిపాదం తత్సర్వతోక్షి శిరోముఖం. సర్వతశ్శృతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి సర్వేంద్రియ గుణాభాసం సర్వేంద్రియ వివర్జితం, సర్వస్య ప్రభుమీశానం సర్వస్య శరణం బృహత్ ఇతి శ్వేతాశ్వతరోపనిషది చ పఠ్యతే. 18. తత్ర సర్వం ప్రలీయతే జగదాది, తత ఏవోత్పద్యతే తథా సర్వమభిలీనం యతస్సర్వగ స్తతస్సర్వం స్థితిమత్స**

---

పరుడును, వేదమూర్తియు, లోకమూర్తియు, భూతమూర్తియు, త్రయీమయుడును, పుణ్యమూర్తియు, తేజోమూర్తియు, యజ్ఞమూర్తియు, చిన్మయుడును, ఆనందమూర్తియు, సన్మూర్తియు, లోకమూర్తియు, అమూర్తియు, విశ్వచక్షుడును, విశ్వముఖుడును, విశ్వహస్తుడును, విశ్వపాదుడును విశ్వాత్మకుడును, విశ్వ వేత్తయు, విశ్వగర్భుడును, అజరామరుడును, ఆయియున్నాడు. 18. మరియు నీతడు సమస్తేంద్రియ గుణంబులచే నొప్పువాని వలె తెలియ వచ్చుచు ప్రాకృతేంద్రియ గుణవివర్జితుడై పరమార్థమున బ్రకాశించుచున్నాడు. 18. వాని యందే జగదాదులు లయించుచున్నవి. వాని యందుండియే పుట్టుచున్నవి. వాడు సర్వవ్యాప్తి గావున సృష్టియందలి

పరంధామ పరంజ్యోతిర్గుణాతీతో గుహాశయః
జ్ఞానజ్ఞేయ జ్ఞాతృహీనో విజ్ఞాన బహులోఽక్షరః 20
జాగ్రత్స్వప్న సుషుప్త్యాదౌ తుర్యావస్థాస్వవస్థితః
అంతఃప్రజ్ఞో బహిః ప్రజ్ఞః ప్రజ్ఞా ప్రజ్ఞోఽప్యవస్థితః 21

**ఏవ పాలయతి. 19. పరంధామేత్యాదీని సప్త ప్రథమాంతాని, అస్మిన్నర్థే భాష్యం మరీచిః పరంధామపరంజ్యోతి స్సర్వజ్ఞ స్సర్వశక్తిమయస్సర్వాధారస్సనాతన సర్వకారణం. జ్ఞాతృజ్ఞేయ జ్ఞానవిహీనో జ్ఞానఘనో జాగ్రత్స్వప్న సుషుప్తి తుర్యస్థానగో బహిః ప్రజ్ఞః ప్రజ్ఞావస్థః స్థూలసూక్ష్మ విభాగేన వైశ్వానరతేజోరూపేణ భుంజానః విశ్వస్తైజసః ప్రాజ్ఞస్సర్వేషామాత్మ గుహాయాం నిహితః, అయమర్థః, పరంధామ, పునరావృత్తిరహితం స్థానం మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మ న విద్యత, ఇతి భగవద్వచానాత్ పరంజ్యోతిః, యో వా పరంజ్యోతిః పరం సందధానః పరమాత్మా పురుషం సంజనయిష్యసేస్వాహా, ఇతి శ్రుతేః, సర్వజ్ఞః, సర్వజ్ఞస్సర్వవిత్ ఇతిశ్రుతేః. ఏతేననిష్కల స్వరూపకథన ప్రకరణేఽపి సర్వజ్ఞత్వ ప్రతిపాదనేన తస్యనిత్యం నిరతిశయానంద కల్యాణగుణాకరత్వం ప్రత్యపాది, సర్వశక్తి మయ ఇతి. సర్వప్రాణి గతశక్తి ప్రచురః, జ్ఞాతృజ్ఞేయ ఇత్యాదినా తస్యక్రమేణ, విశ్వతైజస ప్రాజ్ఞస్వరూపం దర్శయతి, తత్ర జాగ్రదవస్థా నిర్వాహకోవిశ్వః, జ్ఞాతృజ్ఞేయః జ్ఞాతాజీవః, తస్యజ్ఞేయా ఇంద్రియగ్రాహ్యాః, పదార్థాః, తద్జ్ఞాపకత్వాత్ విశ్వస్య జ్ఞాతృజ్ఞేయత్వమవగమ్యతే, స్వప్నదశా నిర్వాహిక స్తైజసః, జ్ఞానవిహీనః, తైజసస్య బాహ్యేంద్రియవిషయ జ్ఞానశూన్య దశానిర్వాహకత్వాత్ జ్ఞానవిహీనత్వమవగమ్యతే. సుషుప్తిదశా**

ప్రతిపదార్థమును తత్స్వరూపమగుచున్నది. 19. పరంధామ, పరంజ్యోతి, గుణాతీతుడు, గుహాశయుడు, జ్ఞాన జ్ఞేయ జ్ఞాతృహీనుడు, విజ్ఞాన బహులుడు, అక్షరుడును అయియున్నాడు. 20. జాగ్రత్స్వప్న సుషుప్తి తుర్యములను నాలుగవస్థల యందును చేతనునకు సాక్షియై యున్నాడు.

స్థితోవైశ్వానరాభాసో హృదయాకాశ గోచరః
హృత్పదాగ్ని శిఖామధ్యే ప్రజ్వలత్కనకద్యుతిః 22

**నిర్వాహకః ప్రాజ్ఞః జ్ఞానఘనః, ప్రాజ్ఞస్య బాహ్యాంతరింద్రియ జ్ఞానరాహిత్యేన జీవస్వరూప జ్ఞాపకత్వాత్ ప్రాజ్ఞత్వం, జాగ్రత్స్వప్న సుషుప్తి తుర్యస్థానగః, జాగ్రత్ స్థానం చక్షుః, స్వప్నస్థానం కంఠః, సుషుప్తి స్థానం హృదయకర్ణికాగ్రం. తురీయ స్థానం హృదయాకాశః, తేషునేత్ర కంఠహృత్కర్ణి కాగ్రేషు విశ్వతైజస ప్రాజ్ఞసంజ్ఞయాస్థితః, హృదయే తురీయస్థానే తస్యాఃశిఖాయా మధ్యేపరమాత్మా వ్యవస్థితః, ఇతిశ్రుతి ప్రతిపాదిత స్వరూపఃతిష్ఠతి. తథానుపదంవదతి హృదయ కమలాకాశోపలబ్ధ వైశ్వానర శిఖాయాం త్రిగుణాత్మకో విష్ణుః పరమాత్మా తిష్ఠతీతి. బహిః ప్రజ్ఞః బహిః బాహ్యవిషయే ప్రజ్ఞా యేన స విశ్వ ఇత్యర్థః, ప్రజ్ఞావస్థః ప్రజ్ఞా అంతః కరణ చతుష్టయజ్ఞానం, తద్రూపావస్థా యస్మాత్స తైజస ఇత్యర్థః, స్థూలసూక్ష్మవిభాగేన వైశ్వానరతైజసరూపేణాభుంజానః తేషు దేహేషు? స్థూలం రూపాదికం భుంక్తే వైశ్వానరః, సూక్ష్మమితరావిదితం స్వప్నపదార్థం భుంక్తే తైజసః, యద్యపి జీవస్యైవ భోక్తృత్వం తథాపి విశ్వతైజసయోర్భోజనే ప్రయోజక కర్తృత్వాత్ ఋుతంపిబన్తావిత్యత్ర పరమాత్మనిర్దేశవదుపపన్నం మాండూక్యోపనిషది, శ్రుతిః బహిః ప్రజ్ఞో విభుర్విశ్వో హ్యన్తః ప్రజ్ఞస్తు తైజసః, ఘనప్రజ్ఞస్తథాప్రాజ్ఞ ఏకఏవ త్రిధాస్మృతః, దక్షిణాక్షీముఖే విశ్వో మనస్యన్తశ్చ తైజసః, ఆకాశేచ హృదిప్రాజ్ఞ స్త్రిధా దేహే వ్యవస్థితః, విశ్వోహి స్థూలభుఙ్నిత్యం తైజసః ప్రవివిక్తభుక్, ఆనందభుక్తథాప్రాజ్ఞ స్త్రిధాతృప్తిం నిబోధత, ఇత్యాదిఏవంవిశ్వతైజస ప్రాజ్ఞ స్వరూపముక్త్వా తురీయస్వరూపమాహా. సర్వేషామాత్మాగుహాయాం నిహితఇతి, అణోరణీయా, నితి శ్రుతి ప్రతిపాదిత**

జ్ఞానేంద్రియములకును, కర్మేంద్రియములకును, ప్రజ్ఞా సామాన్యమునకును గూడ నిర్వర్తకుడై హృదయాకాశమునందు వైశ్వానరస్వరూపుడై ప్రకాశించుచున్నవాడు. 21. హృదయకమలము నందలి యగ్నిశిఖా మధ్యమున ప్రజ్వలించుచున్న కనకమువంటి ఛాయగలిగియు గాలి లేని

నివాత ఇవదీపార్చి ర్విద్యుల్లేఖేవచాంబరే
జ్ఞానజ్ఞేయం స్వసంవేద్యమవాఙ్మానసగోచరం 23

**స్వరూపం దర్శితం, జంతోరణుస్వరూపస్య అణీయానత్యంతమణుః. తద్రూపేణ గుహాయామన్తర్నిహితః మహతోవిశ్వస్య మహీయానత్యన్తమహాన్. మహతో విశ్వస్యాప్యాధారతయా మహత్తర ఇత్యర్థః. ఏతచ్ఛృతిదర్శనేన జీవపరయోర్భేదో వ్యక్తః, మరీచిః, తస్మాద్ధృదయకమలాన్తరాకశోపలబ్ధ వైశ్వానరశిఖాయాం త్రిగుణాత్మకోవిష్ణుః పరమాత్మా తిష్ఠతీతి అయమర్థః, తస్మాదేవం చేత్యర్థః, హృదయ కమలాంతరాకాశం దహరం, త్రిగుణాత్మకః, త్రయో గుణా యస్యాస్సా ప్రకృతిః, ఆత్మా శరీరం యస్య సః, భగవతశ్చి దచిచ్ఛరీరకత్వస్యోక్తత్వాత్, నహి భగవతస్త్రిగుణ విశిష్టతా. నిర్గుణ ఇతి ప్రాకృత గుణ నిషేధస్య పూర్వమభిధానాత్, 'మరీచిః', తస్యాశ్శిఖాయామధ్యే పరమాత్మావ్యవస్థితః, స బ్రహ్మా స శివస్సేంద్ర, ఇతి శ్రుతిః, ఇతిస్యోక్తవిషయే శ్రుతిర్దర్శితా, ఏవంచ విష్ణు పరమాత్మ శబ్దాఃవేకార్థౌ. సవిష్ణు రేవ బ్రహ్మాశివ ఇత్యాది సంజ్ఞాంలభత ఇత్యుక్తం. సృష్టిస్థిత్యంతకారణీం బ్రహ్మావిష్ణు శివాత్మికాం, స సంజ్ఞాం యాతి భగవానేకేవ జనార్దనః, బ్రహ్మావిష్ణు శివాత్మికామితి విష్ణోరపి సహేతరాభ్యాం సారూప్యేణ ప్రతిపాదనాత్తురీయః పరమాత్మా న తచ్ఛబ్ద వాచ్య ఇతి చేదుచ్యతే, తత్ర జనార్దన ఇతి విష్ణుపర్యాయ వాచకేన నిర్దేశాద్విష్ణు రేవ తుర్యః పరమాత్మా స్థితికార్యే నిసర్గసిద్ధ సత్వగుణేనా వినా భూతతయా తయైవ సంజ్ఞయాన్వితః మూర్తిత్రయాన్తర్భవతీతి జ్ఞేయం, నారాయణస్య తురీయత్వం శ్రుతిసిద్ధం. బ్రహ్మోపనిషది. అథాస్య పురుషస్య చత్వారి స్థానాని భవంతి నాభిః హృదయం కంఠం మూర్ధాచ, తత్ర చతుష్పాద్బ్రహ్మావిభాతి, జాగరితే బ్రహ్మా స్వప్నే**

ప్రదేశమునందలి దీపశిఖవలె నిశ్చలుడయ్యును ఆకాశము నందలి విద్యుల్లేఖవలె చంచలుడును అయియున్నాడు. 22. వేదములచేతనే యెరుగదగినవాడును, లౌకికములగు యుక్తులచేతను, వివాదములచేతను, తదితరములగు ప్రత్యక్షానుమానాది ప్రమాణముల చేతను యెరుగదగిన

ఋతమేకాక్షరం బ్రహ్మసదసచ్చోపకారకం
తదోంకారమయం నిత్య మనన్తంనిష్కలం పరం 24

**విష్ణుః, సుషుప్తౌ రుద్ర, ఇతి. అస్యార్థ ఉత్తరత్ర స్పష్టీకరిష్యతే శ్రుతిః. తురీయమక్షరం స ఆదిత్యో విష్ణుశ్చేశ్వరశ్చ తస్యాశ్శిఖాయా ఇతిశ్రుత్యర్థోమహోపనిషదిచ ప్రత్యభిజ్ఞాప్యతే, తస్యాశ్శిఖాయామధ్యే పురుషః పరమాత్మ వ్యవస్థితః, సబ్రహ్మ స ఈశాన స్సోஉ క్షరః పరమస్స్వరాట్ ఇతి అత్ర యః పూర్వం నారాయణ ఇతి ప్రతిపాదితః పరమాత్మా సబ్రహ్మస ఈశాన ఇతి ప్రతిపాదితంభవతి, ఇత్యాది అత్రాపి జ్ఞాతృజ్ఞేయ జ్ఞానహీన ఇత్యేవపారస్యాత్, విజ్ఞానబహులఇతి ప్రాజ్ఞో వివక్షితః, అక్షరఇతి తుర్యస్థానగః పరమాత్మా వివక్షితః, సర్వమన్యత్ స్పష్టం ప్రజ్ఞాప్రజ్ఞ ఇతి ప్రాజ్ఞపర్యాయ వాచకశబ్ద ఇవభాతి, సుషుప్త్యాదావిత్యత్రాదిశబ్దేన తుర్యావస్థానం గృహ్యతే తుర్యావస్థాస్వితి చతసృష్వవస్థాస్విత్యర్థే సమాస ఆర్ష ఇతి విశేషో భోధ్యః 21. వైశ్వానరాభాసః, తత్తత్ తస్య వైశ్వానరాన్తర్యామిత్వాత్, తదాభాసః, స్థితోஉ సౌహృదయాకాశే హృదయావకాశే గోచరః హృత్పద్మేతిస్పష్టోஉ ర్థః 22. నివాతే ప్రదేశే దీపార్చి రివ అంబరె ఆకాశే విద్యుల్లేఖేవ నిశ్చలోஉ యం చంచలశ్చేతి భావః. జ్ఞానేన వేద్యః జ్ఞేయం తథా మరీచిః విమానార్చనకల్పే తస్మాత్పరమాత్మాజ్ఞేయః, జీవాత్మాజ్ఞాతా శ్రుతయోజ్ఞానమితి బ్రహ్మవాదినో వదంతీతి శాస్త్రయోనిత్వాదితి పారాశర్యోప్య సూత్రయత్తస్య శాస్త్రైకగమ్యత్వం తర్కాప్రతిష్ఠానాది, తీతరాగమ్యత్వం**

వాడును అయియున్నాడు. తనంతటతాను దెలియదగిన వాడు అనగా విలక్షణానందాను భవముచే నొప్పువాడును, వాక్కులకును, మనస్సునకను గోచరుడుకాని వాడును, అనగా ప్రాకృతవాక్కులచే వాని మహిమ చెప్పనలవిగాని శక్తియుక్తుడును, మనసుచేతనైనను చింతింపరాని విభూతి గలవాడును అయియున్నాడు. వానియొక్క విభూతియనంతము లెక్కింప దగినదిగాదు. చింతింప దగినదియుకాదు. ఆవిభూతియొక్క పరిమితిని గూర్చిన ప్రశంసయే యిందున్నది గాని భక్తునియొక్క యప్రాకృత

అనంతానంద చైతన్యం తేజోరూప మరూపవత్
సర్పిర్వత్సర్వగం క్షీరేఽరణ్యోరనలవత్ స్థితం **25**

ఖం వాయువర్చః పరమం జ్ఞానదీప ప్రకాశకం
ఆరాధ్యోనిఖిలాధారః పురాణ పురుషోత్తమః **26**

---

**చ. స్వసంవేద్యం తదను భవస్యవిలక్షణత్వోక్తేః, అవాఙ్మానసగోచరం వాఙ్మనసాతీతం. 23. ఋతం, ఏకాక్షరం, బ్రహ్మాసదసచ్చ, చకారోవిలక్షణార్థకః, సద్భవన్న సదప్యాస్తఇతి. అసన్నేవసభవతి .... సన్తమేనం తతో విదురితీతి శ్రుతిః, ఉపకారకం. తత్తచ్ఛబ్దవాచ్యం ఓంకారమయం, ఓం తత్సదితినిర్దేశో బ్రహ్మణస్త్రివిధస్స్మృత ఇతిభగవద్వాక్యం, నిత్యాదీని సప్తవిశేషణాని, అరూపవదితి మతుబానిష్కల శబ్దార్థో వ్యాఖ్యాతః. క్షీరేసర్పిర్వత్సర్వగం అరణ్యోరనలవత్ స్థితం, సర్వవ్యాపినమాత్మానం క్షీరేసర్పిరివార్పితం, ఆత్మవిద్యాతపోమూలం తద్బ్రహ్మోపనిష్పతరమితి శ్వేతాశ్వతరే శ్రూయతే. తిలేషుతైలం దధనీవసర్పి రాపస్స్రోతస్స్వరణీషు చాగ్నిః, ఏవమాత్మాఽత్మనిగృహ్యతేఽ సౌతత్త్వేనైనంతపసాయోఽ నుపశ్యతీతిచ ఖంవాయువర్చోభిః పరమం నిర్లిప్తత్వ సర్వగత్వాది విశిష్టం, జ్ఞానదీపస్య నిగమస్య ప్రకాశకం, పరమాత్మనో వేదవకృత్వాత్, యోబ్రహ్మాణం విదధాతిపూర్వం యోవైవేదాంశ్చ ప్రహిణోతితస్మా ఇతి శ్రుతిః తస్యమహతో భూతస్య నిశ్వసితం యదృగ్వేద ఇతి చ.**

---

భగవదారాధనమునందలి గోచరములే యనునది వేరువిషయము 23 సత్య స్వరూపుడును, నిత్యమగునేకాక్షరమందు లీనమైనవాడును, అధికాకారము తోడ ప్రకాశించు నట్టియు స్వేతర సమస్త పదార్థము నట్లు ప్రకాశింప జేయునట్టి స్వభావము గలవాడును, సదసదాది శబ్దములచే నెరుగదగిన వాడును, ఉపకారముచేయు తలంపుగల వాడును, తచ్ఛబ్ద వాచ్యుడును, ఓంకారశరీరుడును, నిత్యుడును, అనంతుడును, నిష్కలుడును, క్షీరమందు నేతివలెను. అరణియందగ్నివలెను అన్నియెడలను వ్యాపించి యున్నవాడును.

విష్ణుస్సర్వేశ్వర శ్రీమాన్ సర్వకారణకారణం
హీనాధికసమస్తత్వభావేనచ చతుర్విధః 27

సర్వతః పాదతశ్చార్ధాత్త్రిపాదా త్కేవలాదపి
చతస్రో మూర్తయస్తాస్తు పురుషాద్యాః ప్రకల్పితాః 28

---

25. ఈదృశలక్షణ లక్షితం వస్తు పరమాత్మా ఆరాధ్యః సకలీకృత్యేతి భావః, నిష్కలితస్య భక్తాభీష్ట పూరణే౽ నర్హత్వాత్. సో౽ యం నిఖిలాధారః పురాణశ్చాసౌ పురుషోత్తమః, అతో౽ స్మిలోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః, ఇతి భగవదుక్తిః, విష్ణుఃతన్నిర్వచనం యథా భారతే, వ్యాప్యా మేరోదసీ పార్థకాన్తిశ్చాభ్యధికాస్థితా, క్రమణాచ్చాప్యహం పార్థవిష్ణురిత్యభి సంజ్ఞితః ఇతి తథాశ్రీ విష్ణుపురాణే, యస్మాద్విష్ట మిదం సర్వం తస్యశక్త్యా మహాత్మనః, తస్మాదేవోచ్యతే విష్ణు ర్విశేర్ధాతోః ప్రవేశనాత్, ఇతి చ, సర్వేశ్వరః శ్రీమాన్ శ్రియానిత్యయుక్తః సర్వకారణకారణం మత్తస్సర్వం ప్రవర్తత ఇతిగీతోక్తేః 26. హీనాధికసమః అధికేన సమేన వా హీనః, రహితః, హీనోధిక సమాభ్యామిత్యర్థే ఆర్షత్వాచ్ఛక్తికల్పనా నతత్సమశ్చా భ్యధికశ్చదృశ్యతే, ఇతి శ్రుతిః, నత్వత్సమో౽స్త్యభ్యధికః కుతో౽ న్య ఇత్యభియుక్తాః, తత్త్వభావేన చతుర్విధ శ్చాయం పురుషః సర్వతస్సర్వత్రదైశికీ కాలికీ చేయంసత్తా, వ్యాప్యవర్తత ఇతి సంబధ్యతే, నిష్కలత్వాత్. తదేవ వివృణోతి, పాదత ఇత్యాదినా, పాదతః అర్ధాత్ త్రిపాదాత్కేవలాదపి, యద్వాబ్రాహ్మణాదిరూపేణ చతుర్విధో౽ యం పురుషః యథా పాదతః పాదాభ్యాం శూద్రః, అర్ధాదూరుభ్యాం వైశ్యః, త్రిపాదాద్బాహుభ్యాం రాజన్యః కేవలాన్ముఖతస్సాక్షాద్బ్రాహ్మణః ఇతి బ్రాహ్మణో౽ స్య ముఖమాసీ దిత్యాదిశ్రుతిః.

---

ఆకాశవాయ్వగ్ని జలభూమ్యాత్మక మగు రూపముచే సకలు డగుటచే భక్తాభీష్ట పరిపూరణము చేసి యుత్కృష్టుడును. (ఆకాశ వాయువుల వలే నిర్లేపము సర్వవ్యాపకత్వము గలవాడును) జ్ఞానదీపమగు వేదమును లోకమునకు ప్రసాదించినవాడును, అగు పరమాత్మయారాధించ దగినవాడు. అతడు నిఖిలమునకు నాధారభూతమై యున్నాడు. అనాది నుండి యున్నవాడు.

బ్రహ్మక్షత్రియ విట్ఛూద్ర వర్ణధర్మ సమృద్ధిధాః
భూర్భువస్స్వర్మహశ్చాపిలోకా వర్ణసమాశ్రితాః **29**

యాగాది సర్వస్యేష్టానాం పూర్తయేఽథ స్వలాంఛనః
ఆహవనీయాన్వాహార్య గార్హపత్యావసథ్యకః **30**

---

**అస్మిన్ పక్షేపురుషాద్యా ఇత్యస్య బ్రాహ్మణాద్యా ఇత్యర్థోబోధ్యః, బ్రాహ్మణ స్యైవమోక్షార్హత్వశ్రుతేః, పురుషశబ్దస్య బ్రాహ్మణమాత్ర వ్యక్తౌ రూఢిం సిద్ధవత్కృత్య కృతోఽ యం ప్రయోగ ఇత్యూహితుముచితత్వాత్. ఉత్తరశ్లోకే బ్రహ్మక్షత్రియే త్యాదినా పూర్వోక్త ప్రస్తావ స్యైవ ప్రపంచితత్వస్వారస్యాచ్చ, ఉభయస్మిన్నిష్కలః పరమాత్మా పురుషోత్తమోఽ న్యః ప్రతీయత ఏవేతి తత్త్వం. సోఽ యమాత్మా చతుష్పాదితిశ్రుతి, తా ఏవ పంచ మూర్తీః ప్రాహ చతస్ర ఇతి తామూర్తయః పురుషాద్యాశ్చతస్రః కార్యార్థం ప్రకల్పితాః, భగవన్నియమనాను సరణేన భక్తైః ప్రకల్పితాః, ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణోరూపకల్పనం ఇతి స్మృతేః, బ్రహ్మణో రూప కల్పనమిత్యత్ర కర్తృత్వం బ్రహ్మణఏవ, రూపస్వీకారో బ్రహ్మణఏవేచ్ఛాధీన ఇత్యర్థః. ఉపాసకానా మిష్టార్థపూరణాయ బ్రహ్మ సకళీభవతీతి పరమార్థః నతు కల్పనమిద ముపాసకానా మిచ్ఛాధీనం. ఉపాసకకల్పనస్య అవ్యావర్తకత్వాత్. పాదత ఇత్యత్ర నయథాక్రమాన్వయః 28. తాఃపునర్మూర్తయశ్చతుర్వర్ణ ధర్మసమృద్ధిదాః, తేచ వర్ణధర్మా భూరాదిలోక చతుష్టయాధిదైవతాః చతుర్మూర్తి శ్చతుర్బాహుశ్చతుర్గతిః, చతురాత్మా**

---

పురుషోత్తముడు, విష్ణువు, సర్వేశ్వరుడు, లక్ష్మీయుక్తుడు, సర్వకారణములకు కారణమును అయియున్నాడు. 26. అతనితో సమానుడుగాని యధికుడుగాని వేరెవ్వడును లేడు, అతడు తత్త్వభావముచే నన్ని యెడలను నాలుగు విధములుగ వ్యాపించుచున్నాడు. పాదము (నాల్గవవంతు) అర్ధము, త్రిభాగము (ముప్పాతిక) పూర్ణము అనుశక్తి భేదముచే కార్యార్థమై యీతడు పురుష సత్యాచ్యుతానిరుద్ధులని నాల్గుభిన్న నామధేయములచే వ్యవహరింపబడు

ఏవమేవపుమాన్భిన్నశ్చతుర్భిశ్చ గుణైస్సహ 30

కుండానామాశ్రయాన్మంత్రదిగ్భేదే పంచధా యధా 31

**చతుర్థావ శ్చతుర్వేద విదేకపాదితి స్మృతిః 29. అత్ర పురుషస్య మూర్తివిభాగే శ్రౌత ప్రసిద్ధం వీతిహోత్రదృష్టాంతమాహ. యాగాదీతి. అథ యథాయాగాది సర్వస్య కృత్స్నస్యాగ్నిహోత్రస్య సంబంధినాం ఇష్టానాం యాగాద్యుద్దేశ్యకానాం యజ్వనా మిష్టానాం పూర్తయే స్వలాంఛనః స్వా౽ సాధారణ లక్షణ లక్షితః అర్థాత్ వీతిహోత్రః ఆహవనీయాన్వాహార్య గార్హపత్యావసత్థ్యక ఇత్థం చతూరూపః ఏవ మిత్యుత్తరశ్లోకేన సంబధ్యతే. అత్రయాగాది సర్వస్యేష్టినాం తృప్తయే ఇతిపాఠోదృశ్యతే 30. ఏవమిత్థం ప్రకారేణైవ చతుర్భిశ్చగుణైర్ధర్మ జ్ఞానైశ్వర్య వైరాగ్య రూపైస్సహైకః పుమాన్ భిన్నోవిభక్తః, అత్ర విమానార్చనకల్పే మరీచిః తస్మాద్విష్ణు పురుష సత్యాచ్యుతానిరుద్ధ ఇతి మూర్తీనాం పంచానామాదిమూర్తిర్విష్ణుస్తద్భేదాః చతస్రోమూర్తయః తద్విష్ణో శ్శమాపనుదాయ చతుర్గుణాయేతి శ్రుతిః తస్మాద్బహ్మా చతుష్పాద్భవతి. పాదాదర్ధాత్త్రి పాదాత్కేవలాంశాత్. క్రమేణ ధర్మజ్ఞానైశ్వర్య వైరాగ్యైరితి విషయగుణైశ్చతుర్భి ర్మూర్తయో భవంతి. ఆదిమూర్తేశ్చతుర్మూర్తిత్వా త్క్రమేణ విష్ణుర్మహావిష్ణు స్సదావిష్ణు స్సర్వవ్యాపీ నారాయణ ఇతి చతుర్మూర్తయో భవంతీతి. 30. కుండానామాశ్రయా**

చున్నాడు. ఈ నాల్గును క్రమముగ బ్రాహ్మణాది చాతుర్వర్ణముల ధర్మముల యొక్క సమృద్ధికై కల్పింపబడినవి. ఈ వర్ణధర్మములకు యథాక్రమముగా భూర్భువస్స్వర్మహర్లోకములధి ష్ఠానములు (ఇది యొక విలక్షణ విభాగము) పురుషసత్యాచ్యుతానిరుద్ధులకు పరస్పరము పాదాది భేదము లుండునట్లు ప్రమాణాంతరము కనుపింపదు. గావున నిది పైజెప్పబోవు చతుర్వర్ణధర్మ సమృద్ధిదాః అను పదము వలన నట్టి భేదమును లోకభేదముల నధిదైవతముగ జెప్పుచుండుటచే నట్టి భేదమును సంకల్పించుకుని పాదతః, అర్ధతః అను మొదలగు పదముల కర్థసంగతి యని యెరుంగునది. 29. యజ్ఞశీలురగు మహనీయుల యుద్దేశము లను పూర్తిచేయుటకై యసాధారణ లక్షణ

అగ్నిరేకస్తథాదేవశ్చైకోఽ నేకవిధస్స్మృతః
కాన్తిపుష్టిసుఖేష్టార్థాః ప్రశస్తామూర్తయః క్రమాత్ 32

**తత్తత్కుండ రూపాధిష్ఠాన భేదాత్ మంత్రదిగ్భేదే ప్రయోగభేదే యథా పంచధా ఽయమేక ఏవాగ్నిర్వ్యవహ్రీయతే స్వయమేకస్సభ్యస్త త్రృభవా మూర్తయశ్చతస్ర ఆహవనీయాద్యా ఇతి పంచధాగ్నేర్వ్యవహారః, తద్వైవైకో దేవోఽ నేక ప్రకారస్స్మృతః, ఏషవిష్ణుర్నామ ప్రధానమూర్తి స్తతఃకార్యార్థం ప్రకల్పితాః పురుషాదయశ్చతస్రః తదుద్గతా మూర్తయ ఇతి పంచమూర్తిత్వం పరమాత్మనః. తథాన్యత్రాపి, తత్ర పరమాత్మైవ పంచధా భవతి, స వా ఏష పురుషః పంచధా పంచాత్మేతి శ్రుతిః తస్మాదాకాశాది మహాభూతానాం పరమాత్మనిభేద ఏవ సభ్యాహవనీయాన్వాహార్య గార్హపత్యావసత్థ్యా ఇతి పంచాగ్నివత్పంచధా భవతి. పంచధాగ్నీన్వ్యక్రామాత్ విరాట్ స్రష్టేతి శ్రుతిః ఇతి. 31. పురుషాదీనాం చతస్కృణాం మూర్తీనాముక్తకార్యార్థత్వ మేవ వివృణోతి. కాన్తీతి ఉక్తో మూర్తయః కాంతిపుష్టి సుఖేష్టార్థానాం క్రమాద్యథాక్రమేణ ప్రశస్తాస్సాధకాః 32. అనేకవిధస్యాస్య తత్త్వేమానాన్తరాణి ద్రఢయతి శ్రౌతప్రియ ఇత్యాదినా శ్రౌతానామర్థానాం శ్రుత్యను బంధినాం శాస్త్రాన్తరాణాంచ ప్రియః తదుపబృంహితత్వాత్ వేదైశ్చసర్వైరహమేవ వేద్యోవేదాన్తకృద్వేదవిదేవచాహ మితి**

లక్షితుడగు నగ్నిహోత్రుడు ఆహవనీయాన్వాహార్యగార్హపత్యావసత్థ్యములనెడి నామభేదముచే నాల్గు విధములుగ నొప్పుచుండు నటుల పురుషుడు (పరమాత్మను) ధర్మ జ్ఞానైశ్వర్య వైరాగ్యములనెడి నాల్గుగుణములచే కూడి విభిన్న నామములచే వ్యవహరింపబడుచున్నాడు. 30. ఆశ్రయములగు కుండములనెడి భేదము చేతను మంత్రప్రక్రియాభేదముచేతను ఒకటగు నగ్నియనేక రూపభేదముల దాల్చునటుల నొక్కడగు పరమాత్మ యనేక విధము లగుచున్నాడు. 31. ఇట్లనేక విధములగు నీమూర్తిభేదములు కాన్తి పుష్టి సుఖము ఇష్టార్థముల నిచ్చునవైయున్నవి. 32. ఈ పరమాత్మయే శ్రుతులకును శ్రుతులననుబంధించు శాస్త్రాంతరములకును ప్రియుడును,

శ్రౌతప్రియశ్రుతి గ్రాహ్యో వైదికానాం వరప్రదః
బ్రహ్మప్రియఃపరంబ్రహ్మబ్రహ్మణ్యో బ్రాహ్మణప్రియః 33
బ్రహ్మణ్యారాధితో బ్రహ్మ బ్రహ్మణ్య ప్రాప్తయేపరం
తస్య విశ్వాత్మనో విష్ణోరర్చనం త్రివిధం యథా 34

**భగవదుక్తేః, శ్రుతిగ్రాహ్యః వైదికానాం వరప్రదః బ్రహ్మప్రియస్తపసాంప్రియః పరంబ్రహ్మ బ్రహ్మణ్యో బ్రాహ్మణప్రియః బ్రహ్మణ్యో బ్రహ్మ విద్బహ్మి బ్రహ్మజ్ఞో బ్రాహ్మణప్రియ ఇతి నామసహస్రే, బ్రహ్మణ్య ప్రాప్తయే పరం బ్రహ్మణ్యై వారాధితః పరమాత్మా బ్రహ్మ. 33. తస్య విశ్వాత్వనో విష్ణోరర్చనం త్రివిధం భవతి. యధోచ్యతే, అథ మానసం వాచికం కాయికం చేతి. తదర్చనం త్ర్యవయవకం. కాయికమితి స్పష్టో౽ర్థః. 35. ఏషు చతుర్షు చతుర్థా విభక్తేష్వర్చనేషు మానసం తావదుచ్యతే, వివిక్తే విజనే విశదే౽సంకుచితే, దేశే తపోయోగ్యప్రదేశే సుఖాసనే నిమ్నోన్నతాది రహితే ఉపవిష్టస్స్వస్తికాసన ఆసీనో నిస్సంగస్సంయతేంద్రియః యమాదిభిరిత్యాది**

అనగా వానిచే నత్యాదరముగా కొనియాడబడువాడును, అట్టిశ్రుతులచేతనే గ్రహింపదగినవాడును వైదికులకు వరప్రదుడును బ్రహ్మప్రియుడు, పరంబ్రహ్మ బ్రహ్మణ్యుడు బ్రాహ్మణ ప్రియుడు అని పిలువబడు వాడును, బ్రహ్మణ్యప్రాప్తినుద్దేశించి బ్రహ్మణ్యులచే నారాధింపబడువాడును అగుచున్నాడు. 33. అట్టి విశ్వాత్మకుడగు విష్ణుని యర్చనము మూడు విధములుగ జెప్పబడుచున్నది. 34. (ఈయర్చన మనునది యీ గ్రంథమునందు ప్రతిపాదింపబడు ముఖ్య విషయమై యున్నది. అర్చనము వలన నైహికాముష్మిక సిద్ధికలుగుటచే నిట్టి యర్చనము నుపదేశించుట మరీచి మహర్షివంటి లోకోద్ధారకునకు తగి యున్నది.) అట్టి యీ యర్చనము, మానసికము, వాచికము, కాయికము అని మూడు విధములగు చున్నది. అందీ కాయికార్చనము తిరిగి యమూర్తమనియు సమూర్తమనియు, రెండు

మానసం వాచికంవాథ కాయికంవాపి తత్త్రయం
కాయికం ద్వివిధం ప్రోక్తమమూర్తంచ సమూర్తకం 35

అర్చనేషు చతుర్ష్వేషు తావన్మానసముచ్యతే
వివిక్తే విశదే దేశ ఉపవిష్టస్సుఖాసనే 36

స్వస్తికాసన ఆసీనో నిస్సంగస్సంయతేంద్రియః
యమాదిభిరుపేతస్సన్నాసాగ్రే న్యస్తలోచనః 37

తద్గతేనైవమనసా ధ్యానకర్మణి నిశ్చలః
ధ్యాయేద్ధృత్పుండరీకస్థం విమలం రవిమండలం 38

తన్మధ్యే మండలం సౌమ్యం తదంతస్థం తదుజ్జ్వలం
దివ్యాసన సమాసీనం లక్ష్మీభూమిధరం పరం 39

స్వర్ణవర్ణం మహాబాహుం శుకపింఛ నిభాంబరం
హేమవర్ణ విచిత్రైస్తు కిరీటమకుటాదిభిః 40

సర్వైరాభరణైర్దివ్యై శ్రీవత్సేనతు భాసితం
కౌస్తుభోద్భాసితోరస్కం ప్రసన్న వదనాంబుజం 41

అబ్జనేత్రాస్యపాణ్యంఘ్రిం చతుర్బాహుం సుఖోద్వహం
అవ్యక్తం నిష్కలం నిత్యం నిర్గుణం చ పరాత్పరం 42

---

**స్పష్టోఽ ర్థః 36, 37, 38, 39, 40, 41, 42. శంఖచక్రధరమిత్యాది అస్మింఛ్లోకే వరదా భయధారిణమితి పాఠస్స్యాత్. 43. ధ్యాత్వైవమితిస్పష్టోర్థః 44. అథ**

---

తెరంగులగుచున్నవి. 35. ఇట్లు నాలుగు విధములుగ జెప్పబడిన యీ యర్చనము నందు మానసార్చనమును చెప్పుచున్నాను. నిర్మానుష్య మగునట్టియు, ప్రసన్నమగు నట్టియు చోట సమ ప్రదేశము నందు స్వస్తి

శంఖచక్రధరంసౌమ్యం వరదాభయపాణినం
చింతయేత్సకలం విష్ణుమర్చ్యార్హం సర్వకారణం **43**

ధ్యాత్వైవం విగ్రహైస్సర్వైర్మనసైవతు కల్పితైః
క్రియతేఽభ్యర్చనం విష్ణో ర్యత్తన్మానసమీరితం. **44**

**మానసికమర్చనం అథ మానసికమర్చనముక్త్వా వాచికమాహబుుగ్యజురితి. 45. అథామూర్తం కాయిక మర్చనమాహాగ్నిహోత్రేష్వితి. యదగ్నిహుతం సంస్కృతం**

కాసనమందాసీనుడై సంగరహితుడై యింద్రియ నిరోధము జేసి యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణముల నభ్యసించుచు, నాసికాగ్రమున దృష్టిని నిల్పినవాడై పరమాత్మయందు నిలిపిన మనసుగలిగి ధ్యానమునందు నైశ్చల్యము గలిగి హృదయ కమలమును వికసితముగ నుండునటుల ధ్యానించవలయును. ఆ హృదయ కమలమందు సూర్యమండలమును, ఆ సూర్యమండల మధ్యమున చంద్ర మండలమును, ఆ చంద్రమండల మధ్యమున ప్రకాశించువాడును దివ్యాసనమునం దాసీనుడైనవాడును, శ్రీభూమిసహితుడును, పరాత్పరుడును, స్వర్ణవర్ణుడును, మహాబాహుడను, శుకపింఛము వంటి కాంతిగల వస్త్రముల ధరించువాడును. హేమవర్ణ విచిత్రములగు కిరీటమకుటాది సర్వా భరణములచే శోభించువాడును. శ్రీవత్సముచే భాసించువాడును, కౌస్తుభ మణిచే నలంకరింపబడిన విశాలవక్షస్థలము గలిగినవాడును, ప్రసన్నమగు ముఖపద్మము గలవాడును, పద్మములవంటి నేత్రముల ముఖము హస్తములు పాదములు గలవాడును, చతుర్బాహుడును, సుఖో ద్వహుడును, అవ్యక్తుడు, నిష్కలుడు, నిత్యుడు, నిర్గుణుడునుపరాత్పరుడును అయినవాడును, శంఖచక్రధరుడును, సౌమ్యుడును, వరదాభయపాణియు, సత్వకారణుడునగు విష్ణుని యర్చార్హునిగ మనమునందు చింతించి సంకల్పించవలయును.

ఋగ్యజుస్సామభిర్మంత్రై ధ్యాత్వైవం యద్ద్విజాతయః
స్తువంతి పరమాత్మానం తద్వాచికముదీరితం 45
అగ్ని హోత్రేషు సాంగేషు ధ్యాత్వైవం యద్ద్విజాతయః
యద్ధవిష్యం చాగ్నిహుతం తదమూర్తంతు కాయికం 46

**సద్ధవిష్యం నామ భవతి తత్ సోऽంగేష్వగ్నిహోత్రేషు హుతం హోమః. కాయిక మమూర్తమర్చనం హోమార్చనం భవతి. 46. అథకాయికం సమూర్తమర్చన మాహ ప్రతిమాయామితి. ద్రవ్యైః యథా విభవలబ్ధైః 47. అధైషామర్చనానాం యుగభేదేన నియమమాహకృతేత్వితి. 48. అథేదమర్చనం స్వార్థమభిధాయ చతుర్ష్వపి యుగే ష్వస్మాత్స్వార్థా దర్చనాద్విలక్షణ మన్యత్పరార్థాభిధ మర్చనమాహ చతుర్ష్వపీత్యాదినా. స్వార్థం గృహార్చనం ప్రోక్తం పరార్థం త్వాలయార్చనం. పరార్థంస్యాజ్జగచ్చక్షు స్స్వార్థంస్యాద్గృహదీపికా ఇత్యాద్యుక్తైః పరార్థార్చనమాలయార్చనమితి ఫలితం. తచ్చమంత్రోచ్చార క్రియా ద్రవ్యధ్యాన భావాభిధైః పంచభిరంగై రుపేతం. 49. తదేవ**

43. ఇట్లు చింతించిన పరమాత్మకు మానసికముగ సంకల్పించబడిన యుపచారములు జేయవలయును. ఇట్లు చేయబడిన యర్చనమునే మానసికార్చనమందురు. 44. ఋగ్యజుస్సామ మంత్రములచే ధ్యానించి బ్రాహ్మణులు పరమాత్మను చింతించు ప్రకారమే వాచికార్చన మనంబడును. 45. అగ్ని హోత్రమునందు వ్రేల్చబడు హోమ విధానమే యమూర్తమగు కాయికార్చన మననొప్పును 46. ఆసన పాద్యాచమనాది వివిధోప చారములచే ప్రతిష్ఠితమగు దేవతాబింబమునందర్చనము సమూర్తమగు కాయికార్చనమనంబడును. 47. కృతయుగమునందు మానసికార్చనము, త్రేతాయాగమునందు హోమపూజయు, ద్వాపరమందు విగ్రహార్చనమును కలియుగమునందు హరినామచింతనమును తుల్య ఫలదములని

ప్రతిమాయాం కృతాపూజాద్రవ్యైః పాద్యాసనాదిభిః
సమూర్తమితి తత్రోక్త మర్చనం మునిపుంగవైః **47**

కృతేతు మానసం శ్రేష్ఠం త్రేతాయాం యజనంపరం
ద్వాపరే ప్రతిమార్చాచ కలౌచింతనముత్తమం **48**

**వివృణోతి ద్వాత్రింశదితి ఇద ముపలక్షణమష్టోత్తర సహస్రోపచారాదీనాం పరివారగణాన్వితం పరిషద్విశేష దేవతా పూజాయుతం నిత్య హోమోత్సవాంతం ప్రాయశ్చిత్త క్రియా క్రమయుతం చ భవతి. 50. తదుక్త లక్షణం పరార్థార్చన మాలయార్చనం సర్వలోకాభివృద్ధిదం తత్ఫలదం భవతి. 50. ఇయతాగ్రంధే నార్చనస్య గ్రంథే౭ స్మిన్ ప్రతిపాద్యత్వం, ప్రతిజ్ఞాతం భవతి, అస్యోపన్యాసే గమకం తత్పరమ ప్రయోజన కథనేనాహ విమానార్చకల్పే మరీచిః. అథాయం దేహః జన్మకృత్వా భార్యామయ పాశబంధితో భగవన్మాయామోహితత్వా త్కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్య హింసాదీని కరోతి. యోనిద్వారేణ నిష్క్రమ్యపాపీయసీం యోనిం ప్రాప్య పునర్జాయమాన స్స్వర్గనరకఫలేషు కర్మసు ప్రవర్తతే. తస్మాద్భగవన్మాయా మోహితత్వా ద్భగవంతం సమాశ్రిత్య భక్త్యానారాయణ ముపాసీత, తదుపాసనా త్సో౭ పి భక్తవత్సలత్వా ద్భక్తానుకంపయా స్వ మాయాం విమోచయతి, తతస్సమ్యక్ జ్ఞానంప్రవిశతి పశ్చాదాశ్రమధర్మసంయుక్తో భగవదారాధనం కరోతి, తదారాధనేన సంసారార్ణవనిమగ్నో జీవాత్మా పరమాత్మానం నారాయణం పశ్యతి. సో౭ ప్యపునరావృత్తికం దివ్యలోకం ప్రాపయతి. పశ్చాత్కృతకృత్యోభవతీత్యాదినా, తచ్చార్చనం ప్రకారాన్తరేణ చతుర్ధా విభజ్య తత్రాపి ప్రతిమార్చనం వరిష్ఠమాహసపవ,**

యొకమతమైయున్నది. 48. నాలుగు యుగముల యందును విలక్షణమగు నీవిశేషము తెలుపబడినది. ఇంతియే గాక యీ నాలుగు యుగములందు కూడ, మంత్రోచ్చారణము, క్రియ, ద్రవ్యము, ధ్యానము, భావము అను నంగపంచకముతో గూడియు అష్టోత్తరశతోపచారముల మొదలగు నుపచారభేదములచే గూడియు పరిషద్దేవతల విశేష పూజలచే నలరారియు,

చతుర్ష్వపి యుగేష్వేవం విశేషస్తు యుగే యుగే
మంత్రోచ్చార క్రియాద్రవ్య ధ్యానభావాంగ పంచకం 49

**అధసమారాధనం చతుర్విధం భవతి జపహుతార్చన ధ్యానానీతి సావిత్రీ పూర్వం వైష్ణవీమృచ మష్టాక్షరం ద్వాదశాక్షరం చ భగవంతం ధ్యాత్వా ఽభ్యసేత్సజపః అగ్నిహోత్రాది హోమోహుతం గృహే దేవాయతనే వా వైదికేనమార్గేణ ప్రతిమాదిషు పూజయేత్తదర్చనం నిష్కల సకలవిభాగంచ జ్ఞాత్వాఽష్టాంగయోగమార్గేణ పరమాత్మానం జీవాత్మనా చింతయేత్తద్ధ్యానమితి తేష్వర్చనం సర్వార్థసాధనం స్యాదితి. మానసీ హోమ పూజా చ బేరపూజేతి సాత్రిధా ... ఏషాతు మానసీపూజా బేరపూజా విశిష్యత ఇత్యయమన్యో విభాగ ప్రకారః అత్ర వాచికస్యనానుప్రవేశః పార్థక్యేనకృతః అముమేవార్థం ప్రకారాన్తరేణాన్యేప్రాహుః అగ్నౌ తిష్ఠతి విప్రాణాం హృది తిష్ఠతి యోగినాం. ప్రతిమా స్వల్ప బుద్ధీనాం సర్వత్ర విదితాత్మనామితి మిత్యస్యాసపాఠత్వముక్త్వాతత్రా ప్రమత్తానామితి భావ్యమితి సుందరరాజా చార్యాదయః. అత్ర యథా యథ మేషాం విభాగానాం సమన్వయో బోధ్యః అత్రోత్తమ బ్రహ్మవిద్యాసారేఽ స్మత్స్వకరణ స్పర్శీసంవాదో విలిఖ్యతే, నను ధ్యాయన్ కృతే యజన్ యజ్ఞైః త్రేతాయాం ద్వాపరేఽర్చయన్, యదాప్నోతి తదాప్నోతి కలౌసంకీర్త్యకేశవ, మితికలియుగే కీర్తనస్య సర్వసాధనత్వముక్తం కథం తదర్చనస్యేతి చేదుచ్యతే, భాగవతే కలౌ కృష్ణం త్విషాకృష్ణం సాంగోపాంగాస్త్ర పార్షదం యజ్ఞైస్సంకీర్తనప్రాయై ర్యజంతి హి సుమేధస. ఇతి యజనాంగతయా సంకీర్తనముచ్యతే అస్య వ్యాఖ్యా ప్రకారః సంకీర్తన ప్రాయైస్స్తోత్రబహులైర్యజ్ఞైరర్చ నైర్యజంతీతి భగవాంశ్చ తథోపదిశతి. మద్యాజీ మాం నమస్కుర్వితి. ఏపంచ ప్రతిమార్చనమేన సర్వప్రధానం. ప్రతిమాం**

నిత్యహోమము, ఉత్సవము, ప్రాయశ్చిత్తము మొదలగు క్రియా కలాప బాహుల్యము గలిగియు, నుండుటచే సర్వోత్కృష్టమై పరార్థార్చన మనునది సర్వలోకాభివృద్ధిదమని కొనియాడబడుచున్నది.

ద్వాత్రింశ దుపచారేణ పరివార గణాన్వితం
నిత్య హోమోత్సవాంతంచ ప్రాయశ్చిత్త క్రియాక్రమం. **50**
తత్పరార్థార్చనం ప్రోక్తం సర్వలోకాభివృద్ధిదం

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
విష్ణుపారమ్యనామక ప్రథమోఽ ధ్యాయః

---

**వినా యత్ స్తోత్ర వందనాదికం క్రియతే తద్భిత్తిం వినా చిత్రలేఖనం భవతీతి కించ బేరపూజా మానస హోమపూజాభ్యాం సముచ్చితా సతీ విశిష్యత ఇత్యయమపరో హేతు సదౌత్కృష్ట్యే స్మర్యతే యథా నవనీతేతతో మానసికార్చనం కుర్యాదిత్యారభ్య భగవన్ పుండరీకాక్ష ప్రీత్యాయత్తు మయాకృతం. ఆత్మసాత్కురుదేవేశ బాహ్యేత్వాం సమ్యగర్చయే. ఇతి శ్లోకఃపఠ్యతే ఇత్యలం విస్తరేణ. అస్మిన్నధ్యాయే ఋషిప్రశ్నోత్తరం పరబ్రహ్మలక్షణం అర్చనస్వరూపకథనమిత్యంశాః ప్రతిపాదితాః ఆహత్య శ్లోకానాం సంఖ్యాసార్ధ పంచాశత్, ఇతి ప్రథమోఽ ధ్యాయః.**

**ప్రథమాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

---

ఇది యార్షమగు నట్టియు శ్రీవైఖానస మహాశాస్త్రమున మరీచి ప్రోక్తమగునట్టియు నానంద సంహిత యందు ఋషి ప్రశ్నోత్తరము. పరబ్రహ్మలక్షణ విధానము అర్చన త్రైవిధ్యము అర్చనస్వరూపము పరార్థార్చనమహిమము అను నంశములుగల ప్రథమాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 2. అథ ద్వితీయోఽధ్యాయః

శాఖానుక్రమణమ్

అతఃపరం ప్రవక్ష్యామి శాఖానుక్రమణం బుధాః
బహుశ్రుంగ శ్చతుస్సానుః పృథులో వేదపర్వతః 1

కృష్ణద్వైపాయన స్తాంతు విభజ్య సమగాపయత్
చతుర్భ్యశ్చతురోవేదాన్ తత్క్రమో వక్ష్యతేఽధునా 2

---

**సంస్కృతవ్యాఖ్యా**

**పూర్వస్మిన్నధ్యాయే తావదాలయార్చనం ప్రక్రాన్తం అస్మిన్నధ్యాయే తదర్చనక్రమ విధాయకస్య శాస్త్రస్య ప్రామాణ్య ప్రదర్శనాయ వేదశాఖానుక్రమణ ప్రకారం వ్యాఖ్యాస్యత్యతః పరమిత్యాదినా :- అత్ర వేదాస్తావత్ప్రమాణం భగవదాజ్ఞా రూపత్వాదితి సిద్ధవత్కృత్యాయమనువాదః కృతః. అతఃపరమిత్యర్చనస్వరూపస్య**

---

**ఆంధ్రతాత్పర్యం**

ఓ మహర్షులారా! అర్చనమును గూర్చి పూర్వాధ్యాయమునందు చెప్పి ఆయర్చనమును విధించిన మహాశాస్త్రముయొక్క స్వరూపమును చెప్ప దలంచి వేదశాఖల యనుక్రమణమును చెప్పుచున్నాను. అనేక శృంగములు గల్గి నాల్గుసానువులతో విశాలమగు వేదపర్వతము ప్రకాశించుచున్నది. 1. కృష్ణద్వైపాయముడను వ్యాసుడు ఆ వేదపర్వతమును నాలుగు భాగములుగ విభజించి నలువురచే నధ్యయనము చేయించెను. ఆ క్రమమిప్పుడు

శ్రుణ్వంతు మునయస్సర్వే యతవాక్కాయ మానసాః
ద్వైపాయనస్య శిష్యాస్తు చత్వారః కథితాః క్రమాత్ 3

గానక్రమసమాయుక్తం సామవేదంతు జైమినిః
అథర్వాణం సుమంతుస్తు ఋగ్వేదం గాలవఃక్రమాత్ 4

కుశాగ్రధీర్యజుర్వేదం పదక్రమ సమన్వితం
ఔద్గాత్రం సామభిర్యాగే బ్రాహ్మమాథర్వణేన తు 5

హౌత్రమృగ్భిర్యజుర్మంత్రైరాధ్వర్యవమకారయత్
సుకర్మా జైమినేశ్శిష్య స్సామవేదం మహార్ణవం 6

---

**కథనానంతరం, అనుక్రమణం పారంపర్య ప్రాప్తిః ఇదం శాఖానుక్రమణమాది సంహితాచరణవ్యూహాదిమతేభ్యో విలక్షణం భాతీత్యయ మప్యపరఃప్రకార ఇవగమ్యతే. 1.9. అథర్వాణం పార్వణం మహార్ణవం ఇత్యనుషజ్యతే. సుమంతుర్గాహ**

---

చెప్పబడుచున్నది. 2. ఓ మహర్షులారా! ఈ యంశమును త్రికరణ శుద్ధిగా వినుడు. ద్వైపాయన యను వేదవ్యాసునకు నలువురు శిష్యులుండిరి. 3. గాన క్రమ సహితముగ సామవేదమును జైమినియు సుమంతుడు అధర్వవేదమును ఋగ్వేదమును గాలవుడును, కూశాగ్రబుద్ధి యనునాతడు పదక్రమ సమన్వితముగ యజుర్వేదమును క్రమముగ నభ్యసించిరి. 4. మరియు యాగమునునందు సామవేదమంత్రములచే నౌద్గాత్రమును, ఆధర్వణమంత్రములచే బ్రాహ్మమును, ఋఙ్మంత్రములచే హౌత్రమును, యజుర్మంత్రములచే నాధ్వర్యమును కల్పించెను. యాగమునందా యా వేద మంత్రముల కా యా పేర్లతో వ్యవహారము కల్పింపబడెనని భావము. 5. జైమిని యొక్క శిష్యుడగు సుశర్మ యనునాతడు మహార్ణవ తుల్యమగు సామవేదమును పది విధములుగ విభజించి పదిమంది శిష్యుల నధ్యయనము జేయించెను. హిరణ్యానాభుడు కౌసల్యుడు, పుష్పజిత్తు, లాంగజిత్తు, గుహుడు,

విభజ్య దశధా చైవం దశ శిష్యానగాపయత్
హిరణ్యనాభః కౌసల్యః పుష్పజిల్లాంగజిద్గుహః 7

లోకాక్షః కౌసలిశ్శంభుస్సుచరశ్చ వృషావహః
సుకర్మణ స్త్విమేశిష్యా దశ సామాబ్ధి పారగాః 8

తే చాపి శతధాకృత్వా స్వాం స్వాం చైవతు సంహితాం
అధ్యాపయన్ దశదశ పునర్నామాదికా న్మునీన్ 9

అత స్సహస్రశాఖం తు సామవేదం విదుర్బుధాః
అథర్వాణం సుమంతుస్తు గ్రాహయామాస పార్వణం 10

సంబంధం దేవదర్శమపిం బ్రహ్మబలిం ధ్రువం
పంచైతాన్ గ్రాహయామాస పంచధాకృత్య తం పునః 11

---

**యామాసజగ్రాహేత్యర్థః స్వార్థేణిచ్. తుర్భిన్నక్రమః సతు సుమంతుస్తమథఖర్వవేదం పునః పంచధాకృత్య ఏతాన్ సంబంధాదీన్ పంచశిష్యాన్ గ్రాహయామాస అధ్యాపయామాస. ప్రథమగ్రాహయామాసస్తు సిద్ధస్యానువాదః 10.15. ధీమాన్ సుతీక్ష్ణ ధీరితి ద్వేవిశేషణవాచకపదే ఆధ్యయనేఽ ధ్యాపనే చైతయోర్వినియోగో**

---

లోకాక్షి, కౌసలి శంభుడు, సుచరుడు, వృషావహుడు అను నీపదుగురే యాసుశర్మయొక్క శిష్యులును సామవేద మహార్ణవమున పారంగతులైన వారును అయియున్నారు. 8. ఈపదిమందియు తమ తమ సంహితను నూరుగా విభజించి క్రమముగా నొక్క రొక్కరు నూర్గురు నూర్గురు శిష్యుల కాయాపేర్లుగల వేదభాగము నుపదేశించిరి. అట్టు లీ సామవేదమును వేయిశాఖలు కలదని బుధులెరింగియున్నారు. 9. అధర్వ వేదమ మహార్ణవమును సుమంతుడధ్యయనము జేసెనని పూర్వము చెప్పబడినది. ఆ సుమంతుడు తానధ్యయనముజేసిన సంహితలను రెండు రెండుగ

తేచ స్వాం స్వాం ద్విధాకృత్య ద్వాభ్యాం ద్వాభ్యాం తు సంహితాం
దదుశ్శుల్కాయనాదిభ్యో మునిభ్యశ్చ యథాక్రమం 12

శుల్కాయనః పిప్పలాదో జాబాలిః కుముదో౽ంజనః
శౌనక స్సైంధవో వ్యక్షో ముంజకేశస్తపోబలః 13

సంబంధాదిక పంచానాం శిష్యౌ ద్వౌ ద్వౌ సమీరితౌ
ఇత్యథర్వణభేదాశ్చ దశధాదౌ సమీరితాః 14

తాసాం భేదోపభేదాశ్చ బహవస్సద్భిరీరితాః
ఋగ్వేదం గాలవో ధీమాన్ ద్విధాకృత్య సుతీక్ష్ణధీః 15

మునిభ్యాం ప్రదదౌ ద్వాభ్యాం బాష్కలాయ శాకలాయ చ
తౌ చాపి సంహితాం స్వాం స్వాం చతుర్ధా దదతుః క్రమాత్16

---

ద్రష్టవ్య. 16. బాష్కలేనాధీతం బాష్కలమధీయంతీత బాష్కలాధ్యాయిన ఇత్యపి పూర్వవత్ ఉభయత్ర ద్విజా ఇతి సమానాధికరణ విశేషణం జ్ఞానౌత్కట్యప్రదర్శనార్థ

---

విభజించి క్రమముగ నొక్కొక రిద్దరిద్దరు శిష్యులకొసంగిరి. 12. వారలే శుల్కాయనుడు, పిప్పలాదుడు, జాబాలి, కుముదుడు, అంజనుడు, శౌనకుడు, సైంధవుడు, న్యక్షుడు, ముంజకేశుడు, తపోధనుడు అనునీ పదుగురును సంబంధుడు మొదలుగాగల ఐదుగురకు జంటలు జంటలుగా నేర్పడిన శిష్యులై యున్నారు. ఈ ప్రకారముగా నాదియందథర్వణ వేదము యొక్క భేదములు పదియని చెప్పబడినవి. 14. ఈ పదింటియొక్క భేదములు, ఉపభేదములును అనేకములై యున్నవని పెద్దలు చెప్పుచున్నారు. 14. మరియు ధీమంతుడగు గాలవుడును తానధ్యయనము చేసిన ఋగ్వేదమును రెండుగ విభజించి బాష్కలుడు, శాకలుడను నిరువురు మహర్షుల కుపదేశించెను. వారలిరువురును క్రమముగ తమ తమ సంహితను నాల్గువిధములుగ విభజించి నలువురు నలువురకుపదేశించిరి. 16.

సుధర్మా సుకవాన్ ప్రజ్ఞో వల్కలశ్చ మహర్షయః
చత్వారో బాష్కలశిష్యా బాష్కలాధ్యాయినో ద్విజాః 17

సుధర్మా మారకో దండో ముద్గలశ్చ మహర్షయః
చత్వారశ్శాకలశిష్యాశ్శాకలాధ్యాయినో ద్విజాః 18

తతస్తు సంహితా స్వాం స్వాం త్రిధాకృత్య మహర్షయః
తేత్రిభ్యశ్చ సుధర్మాద్యా ఋక్ఛాఖాం బ్రువతే బుధాః 19

శాలేయస్సుతపావత్సో ముద్గో గోముఖ పిప్పలౌ
పలింగు ర్గోముఖో మంతుః కకురుగ్రతపాశ్శిఖీ, 20

సుబహుర్భృదులోఽనంతః కుండిలో క్షరథస్తపః
పురాణః ప్రదులస్సర్గో వాయుకః కపిల శ్శిఖిః 21

సుధర్మాదికశిష్యాస్తే చతుర్వింశతికా స్త్విమే
తే చతుర్వింశతి విధామృక్ఛాఖాం బ్రువతే బుధాః 22

---

మిదంపదం. 21. తఇమఇతీ ప్రసిద్ధిద్యోతనాయ ద్వయోస్సర్వనామశబ్దయో రుపాదానం 21, 24. యాజుషం వేదం విశేషేణ గృహ్ణంతీతి యాజుషవిగ్రహాః 25.

---

సుధర్ముడు, సుకవుడు, ప్రజ్ఞుడు, వల్కలుడు. నను నీనలువురు మహర్షులు బాష్కలుని శిష్యులై బాష్కలశాఖ నధ్యయనముజేసిరి. 17. సుధర్ముడు, మారకుడు, దండుడు, ముద్గలుడు, అను నీమహర్షులు నలువురును, శాకలుని శిష్యులై శాకలశాఖనధ్యయనము జేశినవారలైరి. 18. సుధర్ముడు మొదలుగాగల యీయెనిమిది మందిమహర్షులును తమ తమ సంహితను మూడు మూడు విధములుగ విభజించి ముగ్గురు ముగ్గురు ఋషులకు ప్రత్యేక మీఋక్శాఖ నుపదేశించిరి. 16. శాలేయుడు, సుతపసుడు, వత్సుడు, ముద్గుడు, గోముఖుడు, పిప్పలుడు, పలింగుడు, గోముఖుడు, మంతుడు,

తస్యభేదోపభేదాశ్చ బహవస్సద్భిరీరితాః
తతః కుశాగ్రధీర్ధీమాన్ యజుర్వేదం మహార్ణవం. 23

విభజ్య పంచధైవాథ మునీన్ పంచమహాధియః
సాంగమధ్యాపయామాస యాజ్ఞవల్క్యాదికాన్ గురుః 24

యాజ్ఞవల్క్య స్సువర్ణశ్చ జాబాలిర్వైదికస్సుహృత్
కుశబుద్ధేరిమే శిష్యాః పంచ యాజుషవిగ్రహాః 25

తతోబహుమతాత్మానం యాజ్ఞవల్క్యం తపోబలాత్
శిష్యంతు కృతసచ్ఛాస్త్ర మవిషహ్యం కుశాగ్రధీః 26

ఉవాచ పరయా వాచా క్రుద్ధో వేదో విముచ్యతాం
మత్తోధీతో యజుర్వేద ఇత్యేతచ్ఛ్రుతవాన్మునిః 27

బహుమతః గర్వితః ఆత్మా యేన సః బహుమతాత్మా 26. పరయా హృదయస్పృశా. వేదో యజుర్వేద ఇతి క్రోధే ద్విరుక్తః, 27. స్వరూపమివ యథాపూర్వమివ యథాధీత

కకుషుడు, ఉగ్రతపసుడు, శిఖిసుబహుడు, మృదులుడు, అనంతుడు, కుండిలుడు, అక్షరథుడు, తపుడు, పురాణుడు, ప్రదులుడు, సర్గుడు, వాయుకుడు, కపిలుడు, శిధియను నీయిరవది నల్వురును సుధర్ముడా దిగాగల యెనిమిదిమందికిని శిష్యులైయున్నారు. 21. యీయిరువది నలువురే యిరువది నాల్గువిధములై యొప్పిన ఋక్శాఖనధ్యయనము జేసిరి, 22. వీని భేదోపభేదములనేకములని పెద్దలు చెప్పుచున్నారు. ఆవల బుద్ధిశాలి యగు కుశాగ్రధీయను నాతడును తానధ్యయనము జేసిన యజుర్వేద మహార్ణవమును ఐదుగ విభజించి యాజ్ఞవల్క్యుడు మొదలుగాగల మహాబుద్ధిశాలురగు నైదుగురు మహర్షులకు స్వయముగ సాంగముగ నావేదము నుపదేశించెను. 24. యాజ్ఞవల్క్యుడు, సువర్ణుడు, జాబాలి, వైదికుడు, సుహృత్తు అను నీయైదుగురును కుశాగ్రధీయొక్క శిష్యులై

ఉజ్జగార యజుర్వేదం స్వరూపమివశక్తితః
పాంస్వాకారం తు తత్సర్వ మృషి స్తిత్తిరి రూపధృత్ 28

ఆస్వాద్య వాగ్భి ర్దివ్యాభిర్యజుర్వేద మహార్ణవం
వ్యాజహార యథాపూర్వం తైత్తిరీయ మితీరితం 29

యాజ్ఞవల్క్యస్తతోగత్వా భగవంతం దివాకరం
ప్రణిపత్యాశ్రయిత్వాథ యజూంషి విలపన్మునిః 30

తపశ్చకారచిత్రంవై దెవైరపి సుదుష్కరం
తతః ప్రీతమనాస్తస్మై దేవస్సన్నిదధే రవిః 31

---

**మన్యూనానతిరిక్తమిత్యర్థః. 28. తిత్తిరిణో రూపం ధరతీతి తిత్తిరిరూపధృత్. 26. యజూంషివాంతాని తాన్యుద్దిశ్య పూర్వమధీతానాం వాంతత్వాదద్య నూతనానా మపేక్షితత్వాచ్చ. తేషాంసంపాదనే విలాప హేతురుచ్యతే అవిషహ్యాశక్తే ర్యాజ్ఞవల్క్యస్య వాంతకుశాగ్రధీవేదస్య స్వవిమాననాకర పూర్వగురుమాత్సర్యాభినివిష్టస్య తేషామేవ యజుషాం పున రవిలంబేన సంపాదనేచ్ఛాయాం విలాపో యుక్తఏవ. 30. అత్ర**

---

యాజుషశాఖనద్యయనము జేసిన వారలైరి. 25. తపోబలమువలన గర్వించినట్టియు, సమస్తశాస్త్రార్థ పారంగతుడగుటచే సహింప రాని శక్తిసంపన్నుడైనట్టియు తన శిష్యుడగు యాజ్ఞవల్క్యుని నొక్కనాడు గురువగు కుశాగ్రధి చూచి అతని దురహంకారమునకు విసుగుజెంది మిక్కిలి కోపించినవాడై నీచే నావలన నధ్యయనము జేయబడిన వేదము విడచి పెట్టబడును గాక యని గంభీరమగు వాక్కుచే పలికెను. 27. ఆ వాక్యము లను వినిన యాజ్ఞవల్క్యుడు తన తపఃప్రభావము వలన తానధ్యయనము జేసిన యజుర్వేదమును అదేప్రకారముగ వెడలగ్రక్కెను. అంతట పాంసుస్వరూపముగ వెడలిన యాయజుర్వేదమునంతను తిత్తిరిపక్షుల రూపమును ధరించిన మహర్షియనగా కుశాగ్రధీయను గురువు యజుర్వేద

ప్రణిపత్య సవిత్రేఽథయాజ్ఞవల్క్యోఽబ్రవీద్వచః
కృతకృత్యోఽస్మిదేవేశ నాస్తి మత్సదృశోభువి **32**

విశ్వభూతాంతరాత్మా ఽసౌ ముక్తానామయనంపరం
త్రిలోకనయనశ్శ్రీమాం త్సర్వకారణ కారణం **33**

ప్రత్యక్షతాం భవాన్యాతో యస్మాన్మహ్యం మహామతే
స్తుత్వైవం ప్రణమంతం తం ప్రత్యువాచ దివాకరః **34**

తృప్తోఽస్మి తపసాతేఽద్యవరం వరయ సువ్రత
ఇత్యుక్తః ప్రణిపత్యాస్మై యజ్ఞవల్క్యోఽబ్రవీద్వచః **35**

---

**విచార్యతే అనధీతస్తు యోభూమావితి భూశబ్దోపాదాన సామర్థ్యా ద్వేదస్యాస్య దేవాధీ తత్వం రవే రుపదేశ యోగ్యత్వం చోపపద్యతే. దేవేష్వపి తపస్వినాం దృష్టత్వాన్నాయం తాదృశోవ్యవచ్ఛేదకశబ్దః, యద్వాద్వయోశ్శబ్దయో**

---

మహార్ణవమును ఆస్వాదించినవాడై మునుపటివలెనే ఆ యజుర్వేదమును తైత్తిరీయమనుపేరిట నధ్యాపనము జేసెను. అంతట యాజ్ఞవల్క్యుడును తన గురువు నాజ్ఞననుసరించి యాతని వేదము నాతనకిచ్చి భగవంతుడగు దివాకరుని చెంతకేగి నమస్కరించి ఆశ్రయించినవాడై యజుర్వేదమును గూర్చి యనగా తానధ్యయనము జేసిన యజుర్వేదముయొక్క నాశమును గూర్చి మిక్కిలి విలపించుచు దేవతల చేతను చేయశక్యముగానట్టి మహత్తరమగు తపస్సును చేసిన వాడాయెను. 30. అంత నా తపస్సువలన సంతసించినవాడై దేవుడగు రవియు నాతనికి సాక్షాత్కరించెను. 31. అంతట యాజ్ఞవల్క్యుడు తనకు సాక్షాత్కరించిన సూర్యుని గూర్చి నమస్కరించి ఓ మహాత్మా సమస్త భూతములకంతర్యామివై ముక్తాత్ములకు పరమమగు గమ్యస్థానమువై త్రిలోక నయనుడవై శ్రీమంతుడవై సర్వకారణు డవై యొప్పెడి యోదేవేశ్వరా! నావంటి దీనునకు నీవు ప్రత్యక్షమగుట వలన నేను

అవధీతస్తు యో భూమౌ యజుర్వేదస్తపస్విభిః
తం వై సర్వం సమాచక్ష్వ ప్రసాదో యదితే మయి 36

ఇత్యుక్తో భగవాన్ భాస్వాం త్సప్తదైవ త్యవాది నీం
శాఖాం వ్యావందయామాన యాజుషీం వాజినంభవః 37

సప్తకణ్వాదికాన్ శిష్యాన్ గ్రాహయామానతాపసః
కణ్వః కుశిక ఊర్వశ్చ శాంతశ్చ తపనః కఠః 38

విమలశ్చైవ సప్తైతే వాజిశాఖా విదుర్బుధాః
తేపి శాఖాం పునస్స్వాంస్వాం ద్విధాకృత్య మహర్షయః 39

**స్సంహత్యేయం శక్తిః కల్ప్యతే. కుశాగ్రధీయశ్శిష్యాణాం పంచానాం మధ్యే యాజ్ఞవల్క్యస్య ప్రథమస్య వృత్త మియతాగ్రంథేనోక్త్వాஉ న్యేషామపి చతుర్ణాం కథాం ప్రస్తౌతి. సువర్ణాదీతి సుచరాదయః కుశలంతా షోడశమునయః సువర్ణాది**

కృతార్థుడనైతిని. నాబోటి యదృష్టశాలి యీ భూలోకమందెవ్వడును లేడు అని పలికెను. 33. ఇట్లు స్తోత్రముజేసి ప్రణామముజేసిన యాజ్ఞవల్క్యుని గూర్చి దివాకరుడును రబీసు వ్రతుడగు ఓ యాజ్ఞవల్క్యుడా! నీతపస్సుచే నేనిప్పుడు సంతసించితిని. కావున నీవు కావలసిన వరమును కోరుము' అని పలికెను. అంతట సూర్యునిచే నిట్లు పలుకబడినవాడగు యాజ్ఞవల్క్యుడును ఆ రవికి ప్రణామముజేసి ఓ మహాత్మా! నీవు నాయెడ బ్రసన్నుడివైతివేని యే యజుర్వేదము పూర్వపు వారలెవ్వరి చేతగాని యధ్యయనము చేయబడకుండెనో దానిని సమగ్రముగ నాకుపదే శింపుము అని పలికెను. 36. ఇట్లు పలుకబడిన భగవానుడగు భాస్వానుడును వాజిరూపమును ధరించి సప్తదైవత్య వాదినియను వాజిశాఖనాతని కుపదేశించినవాడాయెను. 37. యాజ్ఞవల్క్యుడును తానధ్యయనము జేసిన యా వాజిశాఖను కణ్వుడు మొదలుగాగల యేడుగురు మహర్షుల

**ద్వాభ్యాం ద్వాభ్యాం తు శిష్యాభ్యామృషిభ్యాం ప్రదదు స్తతః**
**జటిలో వేతస స్తజ్ఞో జహ్ను ర్గర్గ ఋజోం బరః 40**

**సువ్రతో మాఠరశ్చక్రః పింగళో విమలాశయః**
**బాండక స్సుఖధీశ్శంభు శ్చతుర్దశ మహర్షయః 41**

**కణ్వాదీనామిమేశిష్యా ద్వౌద్వావాస్తాంపురావిదః**
**చతుర్దశవిధామాహు ర్వాజిశాఖాం మహర్షయః 42**

**సువర్ణాదిచతుర్ణాంతు మునీనాం సుచరాదయః**
**కుశలాంతాః పురావిద్భిశ్శిష్యాష్షోడశ కీర్తితా 43**

**చతుర్ణాం శిష్యాః పురావిద్భిః కీర్తితాః అత్రైతేషాం షోడశానాం శిష్యాణాం నామాని నకీర్తితానీతి యత్కించిత్త్రుటితంభాతి ఇమే పంచాశన్మునయస్సంవృత్తాః**

కుపదేశించెను. కావున కణ్వుడు కుశికుడు, ఊర్వుడు, శాంతుడు, తపనుడు, కంతుడు, విమలుడునను నీయేడుగురును వాజిశాఖనధ్యయనము జేసినవారలని పెద్దలు చెప్పుదురు. 38. తిరిగి యీ యేడుగురు మహర్షులను తమ తమ శాఖను రెండు రెండు భాగములుగా విభజించి ప్రత్యేకంగా యిద్దరిద్దరు మహర్షులకుపదేశించిరి. 39. జటిలుడు, వేతనుడు, తజ్ఞుడు, జహ్నుడు, గర్గుడు, ఋజుడు, అంబరుడు, సువ్రతుడు, మాఠరుడు, చక్రుడు, పింగళుడు, విమలాశయుడు, భాండకుడు, సుఖధీశంభుడు, అను నీ పదునలుగురు మహర్షులును పై జెప్పిన కణ్వాదుల యిద్దరిద్దరు శిష్యులని చెప్పబడిన పూరావిదులై యున్నారు. 40. కావున వాజిశాఖ పదునాలుగు విధము లైనదని పెద్దలు చెప్పుచున్నారు. 41. యాజ్ఞవల్క్యుడుని సహాధ్యాయులగు తక్కిన సువర్ణాదులగు నలువురు మహర్షులను సుచరుడు మొదలు కుశలు నివరకు చెప్పబడిన పదనార్గురు శిష్యులుండిరని పెద్దలచే చెప్పబడినది. 43 సుచరుడు మొదలు కుశలుని వరకు గల శిష్యవత్సలులగు

**సుచరాద్యాః కుశాం తాశ్చదశ తేషు మహర్షయః**
**మునిభ్యః పంచపంచభ్యశ్శి ష్యేభ్యశ్శిష్యవత్సలాః 44**

**మహర్షయో దశప్రోక్తా జ్ఞానవిజ్ఞాన సంజ్ఞయా**
**జ్ఞానపంచకమిత్యేకమన్యద్విజ్ఞాన పంచకం 45**

**సుమేధా స్తీక్ష్ణోబభ్రుశ్చ కఠో మధ్యందినో వృషః**
**మిత్రశ్చ తాపసో మందః క్రతు రుగ్రతపాశ్శిఖీ 46**

**మండోబ్ధి రతులస్సాలో దూర్వాసో లోమశోనటః**
**సుబహుర్బర్బురోమన్యుశ్శతాంగ స్సుమనావికృత్ 47**

---

**యధాజ్ఞాన విజ్ఞానసంజ్ఞయా ప్రస్తుతాదశసుమేధాయో హయగ్రీవాంతాశ్చత్వారిం శదిత్యాహత్య పంచాశదుక్తాః 43 కించైతేషు షోడశసుశిష్యేష్వాద్యస్య సుచరః ఇతి దశమస్య కుశఇత్యైకాదశస్యం కండ ఇతి షోడశస్య కుశలఇతి చత్వారినామాని**

---

పదిమంది మహార్షులలో నొక్కొక రొక్కొక యిద్దిగురు మహర్షులకు తమ తమ శాఖనుపదేశించిరి. 44. ఈ శిష్యులలో మొదటి పదిమందియు జ్ఞానులు విజ్ఞానులు అను సంజ్ఞను గలిగియున్నారు. (గాని వీరలకు ప్రత్యేక వ్యవహారము నామము లేకారణముననో కనుపింపవు.) అనగా నందు మొదటి ఐదుగురకును జ్ఞానపంచకమనియు తరువాతి రెండవ యైదుగురకును విజ్ఞానపంచకమనియు పేరైయున్నది. 45 సుమేధనుడు తీక్ష్ణుడు, బభ్రుడు, కఠుడు, మధ్యందినుడు, వృషుడు, మిత్రుడు, తాపసుడు, మందుడు, క్రతుడు, ఉగ్రతపసుడు, శిఖి మందుడు, అబ్ధి అతులుడు, సాలుడు, దూర్వాసుడు లోమశుడు, నటుడు, సుబహుడు, బర్బురుడు, మన్యుడు, శతాంగుడు, సుమనసుడు, వికృతు సరసుడు, కరణుడు ఖంజుడు, పతంగుడు, చటులుడు, మతుడు, మద్రుడు, ప్రియుడు, వ్రతుడు, కర్ణుడు, సుమతి, సురుచి, శుకుడు, అంజనాభుడు, హయగ్రీవుడు, అను నీ నలువదిమందియు

**సరసః కరణః ఖంజః పతంగ శ్చటులో మతః**
**మద్రః ప్రియో్రవతః కర్ణస్సుమతిస్సురుచిశ్శుకః 48**

**అంజనాభో హయగ్రీవః పంచాశన్మునయస్త్విమే**
**కుందాద్యాఃకుశలాం తాశ్చ షట్స్వాధీతాంచ సంహితాం 49**

**షోఢాకృత్య స్వశిష్యేభ్య ష్షట్షడ్భ్యః ప్రదదుః క్రమాత్**
**అత్రిర్మిత్రాయనో జహ్నుర్జాబాలిశ్చ రసాయనః 50**

**మహోక్షో దమనశ్శక్రో యజ్ఞవాహశ్శకాయనః**
**మహిషస్తరణిశ్శ్వభ్రో మంజిష్ఠ స్సఖి పంకిలౌ 51**

**తత్తచ్ఛోకైరవగమ్యన్తే, అత్రశ్లోకే౽ ధ్యాపయన్నిత్యధ్యాహ్రియతే 44.45.48 వేదానాం వ్యసనాద్విభాగాదాద్యం, తద్వ్యసనాత్త్రాప్తరూపం యన్మిళితావస్థకం**

పైన జెప్ప బడిన జ్ఞానపంచక మైదుగురును విజ్ఞానపంచక మైదుగురు కలసి యేబదిమందియు పై జెప్పబడిన పదిమంది మహర్షులయొక్క శిష్యులై యున్నారు. 48 కుండుడు మొదలు కుశలుని వరకు గల నాయార్గురును తామధ్యయనము జేసిన సంహితను ప్రత్యేకమారారు భాగములుగా జేసి తమ తమ శిష్యుల నార్గురార్గురలకు ప్రత్యేకముగా ఉపదేశించిరి. అత్రి, మిత్రాయనుడు, జహ్నుడు జాబాలి రసాయనుడు, మహోక్షుడు, దమనుడు, శక్రుడు, యజ్ఞవాహుడు, శకాయనుడు, మహిష్యుడు, తరణి, శ్వభ్రుడు, మంజిష్ఠుడు, సఖి, పంకిలుడు, రసారుడు, కర్మదుడు, స్వర్ణుడు, కర్ణికారుడు, కిరోరగుడు, సప్తజిహ్వుడు, శిఖామాలి, శబరుడు, నకులుడు, వసువు, జటిలుడు, పుండ్రకుడు, దభ్యుడు, సువృత్తుడు, జనకుడు, బుధుడు, వత్సుడు, మహాంగుడు, పంచాంగుడు, కేసరుడు, అను నీ ముప్పదియార్గురు మహర్షులును యజుర్వేద మహాసముద్రమును దాటినవారు దాన యజుస్సు యొక్క ప్రభేదము నూరువిధములని పెద్దలు చెప్పుచున్నారు. అనగా

**రసాదః కర్మధస్స్వర్ణఃకర్ణికారః కిశోరగః**
**సప్తజిహ్వాశ్శిఖా మాలీ శబరో నికులో వసుః 52**

**జటిలః పుంద్రకోదభ్యోసువృత్తో జనకో బుధః**
**వత్సో మహాంగః పంచాంగః కేసరశ్చేత్యమీ క్రమాత్ 53**

**మహర్షయస్తుషట్త్రింశద్యజుర్వేదాబ్ధి పారగాః**
**అతోయజుః ప్రభేదంతు విదురేకశతం బుధాః 54**

**వేదానాం వ్యసనాద్యంతు ప్రాగ్రూపం మిళితం మహత్**
**తాంతు వైఖానసీం శాఖాం యజుర్వేద తరోర్విదుః 55**

---

**వేదానాం మహదఖండం స్వరూప మాసీత్తమేవ యజుర్వేదతరో స్కంధం వైఖానసీంశాఖాం శాస్త్రమితి వేదవిదోవిదుః. తామితి విధేయవిశేషణం,**

---

యాజ్ఞవల్క్యుని శిష్యులు పదునాల్గుమందియు, జ్ఞానపంచక విజ్ఞానపంచకములతో జేరిన సుమేధాదులేబదిమందియు, అత్ర్యాదులు ముప్పదియారు మందియు కలసి యధ్యేతలు నూర్వురగుటచే వీరధ్యయన వేదములు విభాగింపబడుటకాది యందును, అంతకు పూర్వమందును, ఆనగా వేదములు విభజింపబడక కలసియుండెడి యఖండావస్థను యజుర్వేద తరుస్కంధమగు వైఖానస శాఖయని పెద్దలు చెప్పుచున్నారు. ఈ మూల శాఖయనగా స్కంధమునకు శాఖానుక్రమణము పై జెప్పబోవు విధముగ తెలియనగును. 56. ఆధ్వర్యవము, యాగము, యాజమానము, అగ్ని హోత్రము, హౌత్రము, విధాయకము. పితృమేధము, విధి యనునివి ప్రాజాపత్య కాండమున యజ్ఞకాండములని పెద్దలు చెప్పుచున్నారు. 57. సోమము, గ్రహములు, దక్షిణ, శుక్రియము, వాజపేయము, సవము, విధులు, అనునవి సోమకాండ వివరణమని పెద్దలుచెప్పుదురు. 58. ఆగ్న్యాధానము, అగ్నిహోత్రము, విధి, అగ్నిసంచయము, విధి, పునరాధానము అనునివి

అస్యాస్తు మూలశాఖాయాః కాండానుక్రమణం త్విదం
అథాధ్వర్యవతద్యాగ యాజమానాగ్నిహోత్రకాః **56**

హౌత్రం విధాయకశ్చైషాం పితృమేధశ్చ తద్విధిః
ప్రాజాపత్యాఖ్య కాండేతు యజ్ఞకాండానిమాన్విదుః **57**

సోమో గ్రహో దక్షిణాశ్చ శుక్రియా వాజపేయకాః
సవశ్చ విధయశ్చైషాం సోమకాండే విదుర్బుధాః **58**

అగ్న్యాధానం చాగ్నిహోత్రం తద్విధి స్సోమహోమకాః
పురోనువాక్యా యాజ్యే చ అశ్వాచ్ఛిద్రేష్టి మేధకాః **59**

---

**స్కంధమిత్యార్థికం. 55. అస్యామూలశాఖాయా స్స్కంధస్య తు కాండానుక్రమణ శాఖానుక్రమణమిదం వక్ష్యమాణం గ్రంధజాతం భవతి, అస్యాశ్శాఖాయా వైఖానస్యా స్సమాఖ్యాసంగతి ప్రకారస్తు విశేషేణోత్తమబ్రహ్మవిద్యాదిషు ద్రష్టవ్యః యత్తస్మిన్నుప**

---

యాగ్నేయములని తెలియబడుచున్నవి. 59. రాజసూయాశ్వమేధములు, విధి, సోమహోమ ములు, పురోనువాక్యాయాజ్యలు, ఆశ్వాచ్ఛిద్రేష్టి మేధములు సౌత్రామణి, సత్రము, సత్రాయణము, విధి, యనునవి వైశ్వదేవ కాండభేదములని మహర్షులు చెప్పుచున్నారు. ఆమ్నాయవిధి బ్రాహ్మకాండమనియు నిట్టిశాఖ యైదువిధములుగ విభజింపబడినదై యున్నది. (ఇందలి రహస్యమును సంప్రదాయజ్ఞులవలన విశేషముగా తెలియనగును). 61. ఇందు ఋక్ఛాఖామూలములుగ మూడు సూత్రములు చెప్పబడియున్నవి. 62. శౌనకీయము, శాకల్యము, అశ్వలాయనము, నను నీ మూడును ఋక్ఛాఖకు సూత్రములు, సామశాఖయు, జైమినీయము, ద్రాహ్యాయణమునను రెండుశాఖలు గల్గి యున్నది. 63. అధర్వశాఖామూలకములగు సూత్రములు మూడు, యివి, పైఠీనసము,

సౌత్రామణిశ్చ సత్రాని ససత్రాయణ తద్విధీ
వైశ్వదేవాఖ్య కాండేఽస్మి న్నుశంతి మునిసత్తమాః 60

ఆమ్నాయస్య విధిబ్బృహ్మం పంచఖండాత్మికాతు సా
తస్యామృక్ఛాఖామూలాని సూత్రాణి త్రీణి తానితు. 61

శౌనకీయంచ శాకల్యమాశ్వలాయనమిత్యపి
సామసూత్రం జైమినీయం ద్రాహ్యాయణమితిద్వయం 62

అథర్వశాఖామూలాని సూత్రాణి త్రీణి తాని తు
పైఠీనసీయమాగస్త్యం పాణీనీయమితిద్విజాః 63

బోధాయనీయం శాండిల్య మాగస్త్యం పంచకాఠకం
వైఖానసం భరద్వాజం సత్యాషాఢంచ శాకలం 64

మాధ్యందినంచ కౌండిన్యం లోకాక్షీకం కుసీదకం
కాత్యాయనం చ వాధూలమాగ్నివైశ్యకమిత్యపి 65

యజుస్సూత్రాణి ఖ్యాతాని దశ పంచ చ పండితైః
వైఖానస భరద్వాజ సత్యాషాఢ కృతానిచ 66

---

**లభ్యంతే తత్తేజ స్తత్సయీమయం తద్వైఖానః వరంబ్రహ్మ ఇతి వేదవిదోవిదుః ఇత్యాది భారతాది గ్రంథేభ్యో విఖనశ్శబ్దవాచ్యస్య పరమాత్మనస్సకాశాదుదితత్వాత్**

---

అగస్త్యము, పాణినీయములను పేరబరగునని పెద్దలు చెప్పుచున్నారు. 64. బోధాయనీయము, శాండిల్యము, అగస్త్యము, పంచకాఠకము, వైఖానసము, భారద్వాజము, సత్యాషాఢము, శాకలము, మాధ్యందినము, కౌండిన్యము, లోకాక్షికము, కుసీదకము, కాత్యాయనము, వాధూలము, అగ్నివైశ్యము, అనునీపదునైదును యజుస్సూత్రములని పండితులనుచున్నారు. 66. వైఖానస భరద్వాజ సత్యాషాఢ శాకలాపస్తంబ బోధాయనులార్గురుచే

శాకలేనాపస్తంబేన ప్రోక్తం బోధాయనేన యత్
వైఖానసానుసారేణ షట్సూత్రాణి విదుర్బుధాః 67

బహూని చోపసూత్రాణి సంతీతి మునయో జగుః
తైత్తిరీయస్య వేదస్య తథా వైఖానసస్య చ 68

భేదః కించిత్తయోః ప్రోక్తః వర్ణత స్స్వరతోఽపివా
మంత్రతో వాక్యతశ్చైవ వాకో వాక్యాది భేదతః 69

వైఖానసం యజుర్వేదః పంచకాండముదాహృతం
పీతవర్ణమితిప్రోక్తం సచ్ఛుక్లీయం తథైవచ 70

**భగవన్మానసపుత్రేణ భగవతా విఖనసాప్రవర్తితత్వాద్వాసముపపద్యతే ఓంకారాత్పరతో రామ వైఖానస పర్వత ఇతి సీతోపనిషదర్థ పర్యాలోచనే ఓంకారప్రభవావేదాఇత్యాదిభిర్వైఖానసపర్వత ఇతి సమస్తస్య వేదస్య పర్యాయ**

చెప్పబడిన యారు సూత్రములును వైఖానసాను సారములని పెద్దలు చెప్పుచున్నారు. ఈ లెక్కలో చెప్పబడిన సూత్రములేగాక ఇంతకుమించి యుప సూత్రము లనేకములన్నవని మహర్షులు చెప్పుచున్నారు. 68. తైత్తిరీయ వేదమునకును వైఖానస వేదమునకును వర్ణస్వరమంత్రవాక్యవాకో వాక్యాదుల యందు కొంచెము భేదమున్నట్లు చెప్పబడినది. యెట్లనగా వైఖానసము యజుర్వేదము పంచకాండములు గలది. పీతవర్ణముగలది పరిశుద్ధము అనగా మాలిన్యము లేనిది అయియున్నది. 71. తైత్తిరీయకము యజుర్వేదము సప్తకాండములుగలది, కృషవర్ణముగలది అయియున్నది. బుద్ధిమంతు డగు యాజ్ఞవల్క్యునిచే సూర్యుని సన్నిధానమునందధ్యయనము చేయబడిన యజుర్వేదము గూడ శుద్ధమై యున్నది. 72. ఇట్లు యజుర్వేదము వైఖానసము, తైత్తిరీయము, వాజసనేయమని మూడు విధములుగ నగుచున్నదని పెద్దలు చెప్పియున్నారు. అందు వైఖానసము వాజసనేయము,

**సప్తకాండం యజుర్వేదస్తత్కృష్ణం తైత్తిరీయకం**
**అధీతస్తు యజుర్వేదో యాజ్ఞవల్క్యేన ధీమతా. 71**

**శుక్లం తదపి సంప్రోక్తం సన్నిధౌచ వివస్వతః**
**వైఖానసం తైత్తిరీయం తథా వాజసనేయకం 72**

**యజుర్వేదస్త్రిథాప్రోక్తశ్శుద్ధం వైఖానసం స్మృతం**
**అశుద్ధం తైత్తిరీయంచ శుద్ధం వాజసనేయకం 73**

**ఏకోనషష్టి శాఖాశ్చ ప్రోక్తా వైఖానసస్య చ**
**తైత్తిరీయస్య వేదస్య సప్తవింశతిరీరితాః 74**

---

**నామేతి గమ్యతే. అలమియతా కించ వేదానామితి బహువచన బలాచ్చతుర్ణా మృగాదీనాం విభాగాత్పూర్వమిత్యర్థోలభ్యత తత్ర యజుర్వేదతరో రేవేమాం**

---

శుద్ధమనియు, తైత్తిరీయమశుద్ధము (కృష్ణము) అనియు తెలియబడుచున్నది. 74. ఇట్లు వైఖానసమునకు యెబది తొమ్మిది శాఖలును తైతిరీయమునకు యిరువదియేడు శాఖలును వాజసనేయమునకు పదునైదు లేక పదునాల్గు శాఖలని కొందరి మతముచే పదునైదును, పదునాల్గుగాని శాఖలనియు నిట్లు యజుర్వేద తరు శాఖలు మొత్తమునకు నూటొక్కటి యని ముని సత్తములుపదేశించి యున్నారు. (యిందుకే చిత్పక్షముగా వాజసనేయ శాఖకు చెప్పబడినది పదునాలుగు శాఖల పక్షము గ్రంథకారుల సమ్మతము గాదని యీ మొత్తంసంఖ్యవలన నేర్పడుచున్నది. యీ సంఖ్యను నూరు, నూటొక్కటియని చెప్పవలసియుండ నుత్తర సంఖ్యయే ప్రమాణముగా చేయబడి యుండుట దీనికి ప్రమాణము) 76. యాజ్ఞవల్క్యునిచే క్రక్కబడుటకు ముందాతడధ్యయనము చేసినది శుద్ధమగు వైఖానస యజుస్సునియు ఆయజుస్సే క్రక్కబడిన వెనుక ఋషులచే భక్షింపబడి

తథా వాజసనేయస్య శాఖాః పంచదశస్మృతాః
శాఖాశ్చతుర్దశేత్యన్యే వదంతి మునిసత్తమాః 75

యజుర్వేద తరోశ్శాఖా విదురేకోత్తరం శతం
యాజ్ఞవల్క్యేన పమితం శుద్ధం వైఖానసం యజుః 76

తద్యజుః కృష్ణమిత్యుక్తమృషిభి ర్భక్షతం తథా
అధీతం యచ్చ భృగ్వాద్యైస్తద్వైఖానస మీరితం 77

వాజిరూపేణ రవిణా ప్రోక్తం వాజసనేయకం
బోధాయనో మునిశ్రేష్ఠో గురుద్రోహ్యభవత్తథా 78

---

**వైఖానసీం శాఖాముత్పన్నామాహేతి యత్తత్తస్యా యాజుషప్రాచుర్యం ప్రయోగకాలిక మభివ్యనక్తీతి స ప్రదా యజ్ఞావదంతి 55. అస్యాశ్శాఖాయా వైలక్షణ్య**

---

కృష్ణమగు యజస్సు తైత్తిరీయమని పిలువబడినది. భృగ్వాదులచే నధ్యయనము చేయబడినది వైఖానసమని చెప్పబడినది. 78. మునిశ్రేష్ఠుడగు బోధాయనుడును, విఖనసునకు సాక్షాచ్ఛిష్యుడగుటచే ఆవల తాను మోహముచే వైఖానసశాఖను పరిత్యజించి తైత్తిరీయము నాశ్రయించుటచే నాతడు గురుద్రోహి యననొప్పెను. 80. శ్రౌతస్మార్త ధర్మరూపమగు సమస్తవిషయ ప్రతిపాదకమగు శ్రీసూత్రమే మహనీయునిచే ప్రవర్తింప జేయబడినదో సమస్త వేదార్థవిదుడగు నావిఖనసునకు నమస్కారము. (ఈ పుణ్య శ్లోకము ప్రతి కర్మాదియందును నేటివరకును ప్రతి వైఖానస జనముచేత నాబాలవృద్ధము పఠింపబడుచున్నది. శ్రీమరీచి మహర్షి యొక్క శ్రీసూక్తి కింతటి వ్యాపకత్వశక్తి కల్గుట ఆశ్చర్యము గాదు)

'ప్రణమ్యగురుం' (గురువును నమస్కరించి) యని యారంభించి యాతడు శక్తివంతమగు నొక్క సూత్రమును ప్రణయనము జేసెను. ఆవిఖనస

శిష్యోవిఖనసస్సాక్షాద్బోధాయన మునీశ్వరః
శాఖాం వైఖానసీం త్యక్త్వా తైత్తిరీయం సమాశ్రితః 79

శ్రౌతస్మార్తాదికం కర్మ నిఖిలం యేనసూత్రితం
తస్మై సమస్తవేదార్థ విదే విఖనసే నమః 80

ప్రణమ్య గురుమితుక్త్వా సూత్రం చక్రే మహత్తరం

తన్మతం సమనుసృత్య తైత్తిరీయ విదాంవరాః 81
సూత్రాణి చక్రు శ్చత్వారి చత్వారో మునయ స్తథా
బహూని చోపసూత్రాణి సంతీతి మునయో జగుః 82

---

**కథనేన పరేభ్యోఽ వ్యవచ్ఛేత్తుం వంచకాండాత్మికతాం వక్తుమారభతేఽ థేతి 56. 62. అథ తత్తచ్ఛాఖామూలాని సూత్రాణ్యాహతస్యా మిత్యాదినా. 66. అథ వేదానాం వ్యసనాత్పూర్వ భావినో వైఖానస వేదములకాని సూత్రాణి వ్యాచఖ్యౌ**

---

మతము ననుసరించియే తైత్తిరీయమును గూడ చక్కగ గురు తెరింగిన నలువురు మహర్షులు నాల్గు ప్రత్యేక సూత్రములంజేసిరి, (ఈ నలువురు మహర్షులయొక్క దివ్యనామములు గాని వీరలు రచించిన యా సూత్రములు గాని యే కారణముననో యిచ్చట బేర్కొనబడియుండలేదు. వీరలొక్క వేళ భృగ్వాదులై యుండవచ్చుననినచో వారి కృతులకు సూత్రములను వ్యవహారము లేకుంటయు వారి గ్రంథములు మీదు మిక్కిలి యొక్కకటి గాక అనేకములై యుండుటయు ఆయనుమానము ప్రతిఘటించు చున్నది. కావున నీయంశమును పరిష్కరించుటకై కొంత పరిశ్రమ యావశ్యకమై యున్నది,) ఇంతియేగాక దీనిననుసరించి మరి యెన్నియెా యుపసూత్రములన్నవని మునులనుచున్నారు. 83. భృగువు, క్రతువు, నేను అనగా మరీచి, దక్షుడు, పులస్త్యుడు, అత్రి, కశ్యపుడు, వసిష్ఠుడు,

భృగుః క్రతు రహందక్షః పులస్త్యో௨త్రిశ్చ కశ్యపః
వసిష్ఠః పులహశ్చేతి నవ స్వాయంభువా ద్విజాః 83

వైఖానసీం మహాశాఖాం యస్మాన్మునివరాస్త్విమే
అధి జగ్ముర్హి భృగ్వాద్యా వైఖానస మునింత్యముం 84

విఖనా ఇతి చ ప్రోక్తో మనసః ఖననాత్సుతః
బ్రహ్మణశ్చ విశేషేణ మునీనాం ప్రథమోమునిః 85

---

**వైఖానసేతి.67. వైఖానసానుసారేణేత్య స్యాయమర్థః. యథా వైఖానసం సూత్రం గృహ్య శ్రౌత ధర్మప్రశ్నాత్మకం తద్వద్భారద్వాజాదీనాం పంచానామపి మహర్షీణాం సూత్రాణీతి యథోక్తం పూర్వేన యుక్తం త్వథసూత్రం షడ్విధమితి. 68.70. సూత్రాణామష్టాదశత్వోక్తి రుపలక్షణార్థేతిసిద్ధం. సచ్ఛుక్లీయమితి, సచ్ఛుక్ల శబ్దాన్మతుబర్థేచః పీతవర్ణమితి పీతవస్త్రమితి స్యాత్సచ్ఛుక్లియ మిత్యస్యానురోధాత్, పర్ణవాహనకేత్వాదీనాముక్తేః ప్రకరణౌచిత్యాత్. అన్యథా పీతవర్ణం శుక్లవర్ణ**

---

పులహుడునను నీ తొమ్మిది మందియు బ్రహ్మామానస పుత్రులై యున్నారు. ఇట్టి మునిపుంగవులందరును యీ మహాశాఖ నధ్యయనము జేసి యి శాఖా ప్రవర్తకుడగు మహాత్ముని వైఖానసుడని ప్రస్తుతించి యున్నారు. 85.

ఈ మహనీయుడే బ్రహ్మమనసుయొక్క విశేషపర్యాలోచన వలన జనించి యుండుటచే మునులకు ప్రథముడై విఖనసుడను నన్వర్థమగు దివ్యానామముచేత నొప్పియున్నాడు. 86. ఇట్టి విఖనసుడు తనచే ప్రవర్తింపబడిన శ్రీ వైఖానససూత్రమందు సాయంప్రాతహోమముల నొనర్చిన వెనుక గృహమందుగాని ఆలయమందు గాని (ద్విజుడు) భక్తి యుక్తుడై భగవంతుడగు నారాయణు నర్చించవలయునని వైదికమగు విష్ణ్వారాధనము

సతు వైఖానసే సూత్రే విష్ణ్వర్చామాహ వైదికీం
గృహే దేవాలయే వాపి భక్త్యై నారాయణం ప్రభుం 86
సాయం ప్రాతశ్చహోమాంతే భక్త్యైవాభ్యర్చయేత్.

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్ద
సంహితాయాం శాఖానుక్రమణం నామ
ద్వితీయోఽ ధ్యాయః

---

మిత్యనయోర్ద్వైవిధ్యం సంపద్యేత. యద్వా సచ్ఛుక్లీయ మిత్యస్య సుశుద్ధం. వాన్తత్వాది దోషరహితమిత్యర్థే యజుషాం స్వతః పీతవర్ణత్వోక్తిస్సంగచ్ఛతే, ఇదముచితమపి భాతి. 86 ఆహత్యశ్లోకాస్సార్ధసప్తాశీతిః. 87

ద్వితీయాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా

---

నుపదేశించెను. (అర్చనమందు వైదిక తాంత్రిక ప్రభేదము ముందు విపులముగా జర్చింపబడుటచే నిచ్చట విడువబడినది.)

**ఇది యార్షమగు శ్రీవైఖానస శాస్త్రమందు మరీచిప్రోక్తమగు నానం సంహితయందు తైత్తిరీయ శబ్దార్థనిరూపణము మొదలగు నంశములతో గూడిన వేద శాఖానుక్రమణ మను ద్వితీయాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.**

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 3. అథ తృతీయోఽధ్యాయః

భగవదర్చనాధికారి ప్రశంసా

మరీచిః కదాచిన్నారదమునిం బ్రహ్మపుత్ర మరిందమం
వేద వేదాంగ తత్త్వజ్ఞం కర్మానుష్ఠాన తత్పరం 1

---

**సంస్కృత వ్యాఖ్యా**

**ద్వితీయాధ్యాయే పరం శ్రీవైఖానసశాస్త్రస్య తత్ప్రణేతుశ్శ్రీవిఖనసశ్చ మహిమాదికం సామాన్యేనోక్త్వాఽస్మింస్తృతీయేఽధ్యాయే తస్మిన్నేవశాస్త్రేఽధికృతానధికారణః ప్రదర్శయితుమారభమాణ ఆదౌ స్వశాస్త్రస్య వక్ష్యమాణస్య స్వకపోల కల్పితత్వ రూపా నాప్తత్వశంకా వారణాయ తస్యాప్త పరంపరాప్రాప్తత్వం ప్రాహ. శ్రీశుకనారద సంవాద రూపాఖ్యాయికయా, కదాచిదిత్యాదినా,**

---

ఆంధ్రతాత్పర్యం

ఒకానొకప్పుడు భాగవతాగ్రణియగు శ్రీశుకుడు బ్రహ్మపుత్రుడగు నట్టియు, శత్రుసంహారకుడగు నట్టియు, వేదవేదాంగతత్వజ్ఞుడై నట్టియు, కర్మానుష్ఠాన తత్పరుడైనట్టియు, జ్ఞానయోగ సమావిష్టుడై నట్టియు, హితతత్త్వార్థ కోవిదుడై నట్టియు సర్వభూతములకు హితమునే కలుగజేయుటయందు సన్నద్ధుడైనట్టియు జితక్రోధుడును, జితేంద్రియుడును, అరచేతియందలి యామలకము వలె సమస్త ప్రపంచమును చక్కగా జ్ఞానదృష్టిచేత చూడ గల్గినట్టియు దుఃఖితులగు సంసారులకు సద్గతిప్రాప్తి

జ్ఞాన యోగ సమావిష్టం హిత తత్త్వార్ధ కోవిదం
విశ్వభూత హితోద్యుక్తం జితక్రోధం జితేంద్రియం 2

హస్తామలకవత్కృత్స్నం పశ్యన్తం దేవచక్షుషా
దుఃఖినాం సుగతిప్రాప్తి పరోపాయోపదేశకం 3

నారదం ప్రత్యువాచైతచ్ఛుకో భాగవతాగ్రణీః
శ్రీశుకః
నారద శ్రీహరేర్భక్త ధీమన్ భాగవతోత్తమ 4

అర్చావతారిణం విష్ణుం పద్మనాభం జనార్దనం
కీదృశో మనుజో భక్త్యా పూజయీత యథా హరిం 5

తదర్చనం కథం స్వార్థం పరార్థంవా కథం భవేత్
కీదృశీ మూలశాఖాస్యాత్తత్కాండానుక్రమః కథం 6

---

**ఉత్సంగాన్నారదో జజ్ఞే దక్షోఽ ంగుష్ఠాత్స్వయంభువ ఇతి నారదస్య బ్రహ్మపుత్రత్వ ప్రసిద్ధం 1.2 దేవచక్షుషేత్యత్ర దివ్యచక్షుషేతి స్యాత్ 2.6. లోకాజనాః లోకస్తు భువనే జన ఇతి కోశః కథం భూతాస్తత్రార్చనేఽ ధికారణః, కోశో వా కథం భూతస్తత్రోప**

---

యందుపాయము నుపదేశించు నట్టియు బ్రహ్మజ్ఞానప్రదుడైనట్టియు నారదమునిని జూచి యిట్లు పలికిన వాడాయెను, 3 (శ్రీశుకుడు) హరిభక్తుడును, బుద్ధిశాలియును, భాగవతోత్తముడును అగునో నారదమునీంద్రా! అర్చావతారరూపిగ యవతరించిన విష్ణుడును, జనార్దనుడును పద్మనాభుడునగు వాని భక్తియుతుడగు నెట్టిమనుజుడెట్లు పూజింపవలయును 5 ఇట్టి యర్చనమున స్వార్థమగు నర్చనమెద్ది? ఈ విధానమునకు మూలమగు వేదశాఖయెద్ది దానిపరంపరయెట్టిది 6. దీనికే సూత్రమాధారమైనది, ఆ పేరుచే నొప్పు ప్రధానాంగములెవ్వి? భగవదాలయ

కింసూత్రమాస్పదం మూలాన్యంగానిచ తదాఖ్యయా
లోకాః కోశాః కథం తత్ర దేశో యోగ్యస్తు కీదృశః 7

వాస్త్వాలయాది భేదశ్చ కీదృగేషాంచ కల్పనం
ధ్రువాదిరూపమానం కిం బహుమూర్త్యవతారకైః 8

**యోజ్యః ద్రవ్యశుద్ధిర్హి ప్రాధాన్యేన కర్మణ్యపేక్ష్యతే. యథోక్తం నధర్మస్యాపదేశేన పాపంకృత్వా వ్రతంచరేదితి అపి ధేనుంహత్వా కోஉపి పాదుకాం ప్రయచ్ఛతి ధర్మఫలప్రేప్సుః, యన్నై తాదృశం కృత్యమనుమన్యన్తే ధర్మవిదః. కిమిదం ప్రత్యవాయ జనకం యథా వృద్ధౌచ మాతాపితరౌ సాధ్వీజాయాసుతశ్శిశుః అప్యకార్యశతం కృత్వా భర్తవ్యామనురబ్రవీత్. ఇతి యదనుశాస్తి పాపాచరణమపి ధర్మముక్తవిధేషు నిమిత్తేషు, ఇత్యాదిక మనుసంధ ధానస్య బాదరాయణేః. ప్రభవత్యధికార్థవత్త్వే. దేశశ్చ కీ దృశస్త త్రాలయనిర్మాపణాదిషు 7. వాస్తు భేదో హి వాస్తు విన్యాసవైచిత్ర్య ప్రభవః యేనైవ విన్యాసవైచిత్ర్యేణ రాజధానీ శిబికా గ్రామనగర పత్తన ఖర్వటాది నామభేదైర్జనావాసో భిద్యతే. బహుధా ఆలయాదిష్వపి జగత్యధిష్ఠాన పాదప్రస్తరాది భేదాదానందనిలయ వేసర నాగర ద్రావిడ కూటచ్ఛందాది విభిన్న నామభిః వ్యవహారో దృశ్యతే, తత్ర ప్రథమాధ్యాయేஉప్యయం శ్లోకః పఠితః తత్ర తదర్చనం కథం స్వార్థం పరార్థం సకలం కథం మిత్యస్యానంతరమస్యశ్లోకస్య పఠితత్వాదేషాం చ కల్పనమిత్యత్రైతచ్ఛబ్దస్య పూర్వోక్త మర్చనమర్థఃప్రోక్తః అత్రాస్మిన్నధ్యాయేతు, వాస్త్వాలయాది భేదశ్చేతి ప్రథమాంతో భేదశబ్దః పఠ్యత ఇత్యస్మిన్ పాఠేవాస్తూనాం**

నిర్మాణము, ప్రతిష్ఠ అర్చనమూలాదిగా గల కర్మలయందధికారులెవ్వరు? ఈ కర్మలయందుపయోగింపబడుట కెట్టి ద్రవ్యము ప్రశస్తమయినది. ఆ యా గ్రామములయందును ఆ యా యాలయములందును ఆ యర్చనము నెట్లు చేయవలెను అనగా గ్రామ నగర పత్తనాది నామభేదములచే నొప్పెడి ప్రదేశములందును ఆనందనిలయ వేసరాది నామభేదములచే నొప్పెడి యాలయముల యందును ఈ యర్చనము నెట్లు చేయవలయునని భావము,

ప్రతిష్ఠా స్థాపనాభ్యర్చా నిత్యోత్సవ మహోత్సవైః
కామ్యైర్నైమిత్తికాకారైరుత్సవ స్నపనార్చనైః 9

ప్రత్యబ్దం ప్రతిమాసంచ విశేషో ఽహరహఃకథం
సూత్రారోపవిధిః కీదృగ్వార్షికాధ్యయనం కథం 10

**ఆలయాదీనాం భేదో నామభేదః ఏషాంకల్పనం వాస్త్వాలయాదీనాం నిర్మాణప్రకారః కీదృగితికీదృక్షబ్దముభయాన్వయినం కృత్వా ప్రశ్నత్వయరూపేణ అర్థోవర్ణయితు ముచితః, యద్వా ద్వయోరపి ప్రకరణయోర్మునిప్రశ్నోతత్తరత్వావిశేషాత్వాదైక్య మంగీకృత్య యథారుచిపారస్సీకార్య ఇతి విరమ్యతే. ధ్రువాదీత్యుక్తోఽర్థః 8. ప్రతిష్ఠా స్థాపనాభ్యర్చా నిత్యోత్సవ మహోత్సవైరితిప్రత్రిష్ఠాశబ్దా త్పృథక్ష్థాపనా శబ్దస్య ప్రయోగాత్ప్రథమస్య ప్రతిష్ఠాశబ్దస్య బింబశుద్ధ్యర్థం క్రియమాణా న్యధివాసా క్ష్యున్మేషాదీని పూర్వాంగాని ద్వితీయస్య స్థాపనం చార్థోవక్తుముచితః. నిత్యోత్సవ శబ్దాత్పృథగుక్త త్వాన్మహోత్సవశబ్దస్యాపి నిత్యోత్సవ వ్యతిరిక్త సర్వవిశేషోత్సవేషు శక్తికల్పనయా. 8.9. ప్రత్యబ్దం ప్రతిమానం ప్రత్యహంచ ఉక్తైర్ని మిత్తైర్హేతుభి ర్విశేషః కథమాద్రియతే. ఏతాదృశాని నిమిత్తాన్యుద్దిశ్య కోవిశేష ఆచర్యత ఇత్యుక్తం భవతి.9.**

ఏకమూర్తి ప్రతిష్ఠ బహుమూర్తి ప్రతిష్ఠల యందును ధ్రువకౌతుకాది బింబములకు పై వాస్త్వాలయ భేదము ననుసరించిన ప్రమాణభేదము లెయ్యవి. 9. మరియు ప్రతిష్ఠా ప్రయోగ భేదము, స్థాపనము, అర్చనము, నిత్యోత్సవము తద్భిన్నములగు నితర మహోత్సవములు కామ్యములు నైమిత్తికములగు నుత్సవస్నపనాదులునను నీనిమిత్తముల చేత ప్రత్యబ్దము, ప్రతిమాసము ప్రత్యహములందు నెట్టి విశేషము విహితమై యున్నది. పవిత్రారోపణవిధి యెట్టిది? వార్షికాధ్యయనము నెట్లాచరించ వలయును. 10. ఉక్తములగు నీనిత్య నైమిత్తిక కామ్యకర్మల యందు మంత్రములు వీని వినియోగము నెట్లు ప్రత్యేకింపబడియున్నది. భగవానుని స్వత్వముగను తదర్చక పాచక పరిచారకాచార్యాది కైంకర్యపరుల జీవనార్థముగను భక్తులగు

మంత్రయోగవిధానం కిం నిత్య నైమిత్తికాదిషు
క్షేత్రాదిహారిణాం మార్గాః ఫలపాకస్తు కీదృశః 11

కే యోగ్యాః కీదృశీ తత్ర జాతిర్వృత్తిశ్చ కీదృశీ
ఇత్యుక్తో నారదశ్శ్రీమాన్ వ్యాసపుత్రేణ ధీమతా 12

**సూత్రారోపవిధిః పవిత్రారోపణప్రకారః వార్షికాధ్యయన మధ్యయనోత్సవ ఇతి ప్రసిద్ధం 10. మంత్రాణాం యోగానాం ప్రయోగాణాంచ విధానం కథం కీదృశం. గోబలీవర్ధన్యాయేన నిత్యనైమిత్తిక కామ్యోత్సవాదిభ్య స్సూత్రారోప విధేర్వార్షికా ధ్యయనస్య చోపాదానం ద్రష్టవ్యం. నిత్య నైమిత్తికాదిషు కర్మసు. ఇదం కామ్యస్యాప్యు పలక్షణం. 10. క్షేత్రాదిహారిణాం మార్గాః, భగవతే తదీయానా మాచార్యార్చక పాచక పరిచారకాదీనాం జీవనార్థంచ తోయ ధారాపురస్సరం భక్తైర్దాతృభి స్సమర్పితం క్షేత్రారామాదికం హరన్తి దౌర్జన్యాత్త్వలోభన్త్యపహరన్తీతి తథోక్తాః, తేషాం మార్గా ఉత్తరాదుర్గతిః తేషామతిఘోరాం నిరయసరణిమాబాలగోపాలం వ్యవహ్రియమాణాం సిద్ధవత్కృత్య తత్తత్కర్మణాం విచింత్య మార్గవైచిత్ర్యమనేన జిజ్ఞాసతీతి భావః ఫలపాకః ఉక్తవద్భక్తితో భగవత్కైంకర్యకారిణాం తత్కర్మఫలస్య పాకః పరిణితిః కీదృశః11.**

దాతలచే నొకప్పుడు సమర్పింపబడిన క్షేత్రారామాదుల నపహరించునట్టియు దేవద్రోహులు చెందబోయెడి దుర్గతి యెట్టిది? ఇట్లే తమజీవిత సర్వస్వమును భగవద్భాగవత నిత్య కైంకర్యమునందే విని యోగించెడి సాధువులపుణ్య ఫలాను భవ స్వరూపమెట్టిది? 11. జనులందరి లోను సన్మానింపబడదగిన వార లెవ్వరు? ఇతరులు వీరలను ప్రత్యేకించు కొనుటకు వీరలకసాధారణ మగు జాతియు అనగా జన్మాధీన విశేషమును వృత్తియు ననగా శీల తపోనియమాదులును యెట్టివి? ఇట్లని వ్యాసపుత్రుడగు శుకునిచే ప్రశ్నింపబడిన నారదుడు సమస్తలోకములకు హితము నుపదేశింపవలచిన వాడై ఆశుక యోగీంద్రుని లక్ష్యముగ జేసికొని యాతని గూర్చి యిట్లు

ఉవాచ శుకమేతద్ధి సర్వలోకహితాయ వై
మరీచిః
యుష్మాభిః పరిపృష్టోఽహం వక్ష్యేశ్రుణ్వంతు సత్తమాః 13
పూర్వం మయోక్తమేతద్ధి శౌనకాదిభ్య ఉత్తమం
విష్ణుపూజా ప్రకరణం విష్ణుభక్తి విధాయకం 14

**యోగ్యా మాననీయా కే పురుషాః తత్ర యోగ్యత్వ నిర్ణయే జాతిర్జాతివివేకః వృత్తిశ్శీలవివేకో జీవికా వివేకశ్చకీదృశీ కథం ప్రకారః 11. మరీచిః శాస్త్రస్యాస్య బహుళప్రచార వత్తామాహ పూర్వమితి. విష్ణుభక్తిం విధాస్యతి పఠన పాఠన శ్రవణమననాదినేతి విష్ణు భక్తివిధాయకం ప్రకరణం గ్రంథసందర్భః విష్ణుభక్తి కథానకమితి పాఠే విష్ణుబక్తిః కధానకం విషయో యస్మింస్తదితి విగ్రహః. 14. అథ**

పలికెను. 12. ఓ! సువ్రతాదులగు మహర్షిపుంగవులారా! నాపృష్టః కస్యచిద్బ్రూయాన్న చాన్యాయేన పృచ్ఛతః (అడుగక నెవ్వనికి చెప్పగూడదు. అన్యాయముగ బ్రశ్నించువానికిని చెప్పగూడదు) అనుశాస్త్రము చొప్పన తత్త్వజిజ్ఞాసులగు మీచేనడుగబడిన వాడ నగుటచే పరమ రహస్యమగు నాశుక నారద సంవాదమునే మీకు నేను చెప్పబోవుచున్నాను. సావధానచిత్తులరై యాకర్ణింపుడు (అని యిట్లు చెప్పనారంభించెను) విష్ణుభక్తి విధాయక మగుటచే నుత్తమమగు నీగ్రంథసందర్భము శౌనకాది మహర్షుల కొరకై పూర్వము నాచే చెప్పబడి గూడయుండెను గావున నాయందు బోధకతా శక్తియు కొరవడినది కాదు. 14. విష్ణునకు ముఖ్యములుగ వ్యవహరింపబడిన యవతారములు పదియైయున్నవి, అనగా మత్స్యము, కూర్మము, వరాహము, నారసింహము, వామనము, పరశురామము, రఘురామము, బలరామము, కృష్ణుడు, కల్కియని యీపదింటికి నామములు. 15. ఇట్లే వీనియవతారము లింకను అసంఖ్యాకములని పెద్దలచే జెప్పబడినది. ఇంతియేగాక స్థావర

మత్స్యః కూర్మో వరాహశ్చ నారసింహశ్చ వామనః
రామో రామశ్చ రామశ్చ కృష్ణః కల్కిర్దశేరితాః 15

ముఖ్యావతారాః కృష్ణస్య ఇతరే బహవస్స్మృతాః
స్థావరం జంగమం చాపి సర్వం విష్ణుమయం జగత్. 16

**పూజా ప్రకరణస్య ప్రస్తుతత్వా త్పూజాయాశ్చార్చాస్వరూప ఏవోచితత్వా త్తాదృశార్చాయోగ్య భగవద్రూప భేదానాహ మత్స్య ఇత్యాదినా. 15. విష్ణుపూజేత్యాది పూర్వశ్లోకస్థ విష్ణుపూజ ప్రకరణశబ్దైక దేశ విష్ణుశబ్దేన ముఖ్యావతారా ఇత్యన్వేతి. అత్రార్థే కృష్ణస్య దశావతారేష్వంతర్భూతత్వమన్యేషాం నవానాం పృథక్ పృథక్ సామాన్యతో రూపభేదంచోక్త్వా. కృష్ణరూపాణ్యసంఖ్యానీతి కృష్ణ రూపాణా మసంఖ్యాతత్వోక్తిరన్యేషామృషీణాం ప్రమాణం రామో రామశ్చ రామశ్చ బుద్ధః కల్కిర్దశేరితా ఇత్యముమేవ శ్లోకం ప్రకారాన్తరేణ కేచిత్పఠంతి. తేచ పూర్వస్మిన్నాపే తృతీయ రామశబ్దోపాదానేన కృష్ణస్యాప్యుక్తప్రాయత్వాద్బుద్ధశబ్దస్థానే కృష్ణ ఇత్యుద్వాపో నమనోరమ ఇతిచ వదన్తి. భార్గవరామస్య రాఘవరామావతార పూర్వరూపత్వేన తదంగత్వేనోపసర్జన త్వేపి . తయోర్దశావతార పరిగణనమధ్యే పృథ గుపాదాన సామర్థ్యాత్తుల్య న్యాయాత్ జ్ఞాపకాదయం పారస్సంగతఏవేత్యన్యే నమాదధతీతి సిద్ధస్య పారస్యోన్నయనం. హేతుభిర్వ్య స్తవ్యత్వస్య శాస్త్రే ప్రతిషిద్ధత్వాత్**

జంగమాత్మక మగు జగత్తంతయు విష్ణు స్వరూపమే అయియున్నది. 16. అయినను భక్తుల పాపములను హరించు స్వభావము గలవాడగుటచే తన దివ్యనామములలో హరి యను నన్వర్థ నామము గల్గి బ్రహ్మరుద్రాదులచే లెస్సగా సేవింపదగిన వాడును ఉత్కృష్టుడును. పుణ్యసాధనుడును అగు నాభగవానుడు భక్తుల కర్చా స్వరూపముగ నవతరించుటచే సామాన్యా కారముగ నంతర్యామి స్వరూపుడై స్థావర జంగమాత్మక మగు సర్వప్రపంచమున నిండిన పరమాత్మ కంటె విలక్షణముగ మృద్దారూపల లోహాదిమయమగు నర్చాయోగ్యములగు భగవద్రూపములు భూతల

తథాపి విష్ణురూపాణి బహూని పృథివీతలే
అర్చావతారో భక్తానాం దృశ్యః పాపహరోహరిః 17

బ్రహ్మరుద్రాది సంసేవ్యః పరమః పుణ్యసాధనః
విష్ణోస్తస్య మహాత్మనః పూజకాః పుణ్యసాధకాః 18

**తథా కృష్ణస్య బహవోఽ వతారా ఇతరేస్మృతాః అన్యేషాంతు నియతత్వేన పరిగణితత్వాదిత్యన్వయః. యద్వా మత్స్యాదయః కృష్ణస్య విష్ణోర్ముఖ్యావతారా ఏతదాద్యా ఇతరేచ బహవస్స్మృతా ఇత్యర్థః, 'విష్ణుర్నారాయణః కృష్ణ' ఇతి కోశః. అవతారాణాం ముఖ్యత్వం చ తత్త్వేదీన వ్యవహ్రియమాణత్వమేవశ్లోకోఽ యం ప్రకట ప్రచారః పర్యతే 'రామోరామశ్చ రామశ్చ బుద్ధ' ఇతి. యద్యయం సుగత ఏవబుద్ధ స్తత్రపఠిత స్సోఽ యం పూర్వకాలికేష్వార్షేషు గ్రంథేషు కథం నివేష్టుం శక్యత ఇతి న శంక్యం అవతారాణామేషామనంతరామావతారేషు ముద్రికా శ్చతుర్ముఖ ప్రార్థనయా సమర్పితాః. కృతాస్పదాయత్ర సుథారసాస్పదే నిదర్శయామాస. నరస్తథాత్మవాన్ బహవోహ్యవతారా మే సమతీతాశ్చభావినః, వర్తతే హ్యవతారోఽ యం తత్తత్కార్యవశానుగః ఇత్యాది పరాశరసంహితావచనైః ప్రతికల్పం పర్యా వర్తమానత్వ స్మృతేర్గ్రంథానాం భూతానువాదత్వం భవిష్యత్స్ను ర్శిత్వం చేతి సంప్రదాయసిద్ధసమాధేర్జాగరూకత్వాత్. 'బౌద్ధసౌగతచార్వాక శంకరాల్లోక సంకర' ఇత్యాప్తవచనై రయంహన్త బుద్ధో ప్యారాధ్యకోట్యాం నివేశ్యత ఇతి విరుధ్యేత. శాస్త్రస్య నిష్పాక్షికత్వేన సర్వత్రసాధారణ్యేనైవ ప్రవృత్తేః కేషాంచిదేవ యథా**

మందనేకములు స్వయంవ్యక్త దివ్యసిద్ధ మానుషాది స్థలములయందు విలసిల్లుచున్నవి. 17. ఇట్టిమహావిష్ణుని పూజకులగు వారలు పుణ్యసాధ కులును అగుచున్నారు. 18. ఇట్టి భగవంతుని నారాధించుటయందు వైఖానసవంశమందు జనించిన వారలే ముఖ్యాధికారులగుచున్నారు. వైఖానసుడనగా గొప్పవాడును ఉత్కృష్టుడును, పరిశుద్ధుడును అగుచున్నాడు. 19. చాతుర్వర్ణ్యము నందును, విష్టు సంపూజకుడును, ధీరుడను అగు

వైఖానన కులేజాతా ముఖ్యాః పూజావిధౌ స్మృతాః
వైఖానసో నామ మహాన్ పరమః పురుషశ్శుచిః 19

విష్ణుసంపూజకో ధీరో వర్ణానాం బ్రాహ్మణో గురుః
బ్రాహ్మణేష్వపి పుణ్యాత్మా శుద్ధో భాగవతాగ్రణీః 20

**తద్భక్తానామయమారాధ్య ఇతి వక్తుమనుచితత్వాత్ ద్వయోః పాఠయోస్సమ ప్రామాణికత్వే సంప్రదాయః ప్రమాణమిత్యలం విస్తరేణ. సంధ్య భావ ఆర్షః 15. ఇద్ధం ముఖ్యావతారానుక్త్వా సామాన్యానముఖ్యావతారానాహ స్థావరమితి అవతారాణాం సామాన్యత్వం చేహ కేవలాంతర్యామిత్వే న పరమాత్మన సత్తావత్త్వం.16. తథాపి విష్ణురూపాణి విష్ణో ర్విలక్షణ కార్యకారీణి తచ్ఛక్తిసాన్నిధ్య విశేషవంతి రూపాణి మృద్దారుశిలాలోహ చిత్రమయాదీని. దేశావచ్ఛేదేన కాలావచ్ఛేదేన చోపాసకహృదయాధీనాని పృథివీతలే వర్తన్తే. యతః పరమాత్మ నోఽ ర్చావతార ఉక్తవిధః దృశ్యః హరే ర్మోక్షప్రతిబంధక పాపహరత్వాత్. 17. తస్యైవ హరేస్స ర్వేశ్వరత్వమేవాహ బ్రహ్మ రుద్రాదితి, తస్యవిష్ణోఃపూజకా మహాత్మానః పుణ్యసాధకాః 18. విష్ణుసంపూజక ఇతి బ్రాహ్మణ ఇత్యస్య విశేషణం, భాగవతాగ్రణీర్వైఖానసః, తస్యైవ భగవదంతరంగత్వ సామంజస్యాత్. 20. అస్నాత ఇత్యాద్యర్థవాదః, అర్చకస్తు హరిస్సాక్షా చ్చరరూపీ నసంశయః, ఇతి స్మృతిః. 21. సపూజయేద్ధరిమిత్యత్ర పారార్థ్యేనేతి నివేశనీయం, సర్వేషామేవసూత్రాణాం కేవలం స్వార్థముచ్యత' ఇతి పక్ష్యమాణత్వాత్ 22. చండికాయాశ్చ దుర్గాయాజ్యేష్ఠాయా**

బ్రాహ్మణుడు గురువగుచున్నాడు ఇట్టే యట్టి బ్రాహ్మణులలో పుణ్యాత్ముడును శుద్ధుడును అగు భాగవతాగ్రణి యనగా వైఖానసుడు పూజ్యుడగుచున్నాడు. 20. 'అర్చకస్తుహరిస్సాక్షాచ్చరరూపీ నసంశయః' అను మొదలగు స్మృతులచే నాతడు విష్ణ్వంశ సంభూతుడగుటచే ప్రత్యక్ష పరమేశ్వరు డీతడే యగుచున్నాడు. 21. అతడే సనాతనుడగు విష్ణుని పూజించుట కధికారియై యొప్పును. తదితరులకు ప్రభుని పరార్థార్చనమందు ముఖ్యాధికారము లేదు.

అస్నాతోఽ ప్యశుచిర్వాపి శుద్ధో వైఖానసస్మృతః
స వై విష్ణుకలాజాతః ప్రత్యక్ష పరమేశ్వరః 21

సపూజయేద్ధరింపుణ్యం విష్ణుం జిష్ణుం సనాతనం
నాన్యేషా మధికారోఽస్తి పూజాం కర్తుం మహాప్రభోః 22

అవైఖానస జాతీయో యది సంపూజయేద్ధరిం
స వై దేవలకో నామ సర్వకర్మ బహిష్కృతః 23

**భైరవస్యచ రుద్రస్య పూజకాయేతు తేవై దేవలకాస్స్మృతాః, యేనకేన ప్రకారేణ విష్ణోరారాధనం పరం. తస్మాద్దేవలకత్వంతు నవిష్ణు విషయేక్వచిత్ ఇత్యాది భవిష్యోత్తరవచనానాం సర్వతో ముఖవ్యాప్తిం విషయ వ్యవస్థయా సంకోచయత్య వైఖానసజాతీయ ఇతి , పంచరాత్ర విధానజ్ఞో దీక్షావిరహి తోఽర్చక' ఇత్యప్యత్ర అనుసంధేయం 23. అయోగ్యత్వమనధీతత్వం అనధీయానా వ్రాత్యా భవంతీ' తిశ్రుతేః వ్రాత్యత్వస్య కర్మానర్హత్వ రూపాయోగ్యత్వత్వాత్, వా శబ్ద అప్యర్థకః. సుయోగ్యోవేత్యపిపాఠః యథా తులసీబిల్వంచ పర్యుషితత్వ శుష్కత్వ మ్లానత్వ లూనత్వాది దోషరహితం సత్ కాలే శుష్కమార్ద్రం సంపద్యతే యథా పర్యుషి తత్వదోషం చ న పరివిందతి తథా అనధీయానోఽపి వైఖానసస్తద్దోషగంధ మనాఘ్రాయ భగవదాజ్ఞాబలేనైవ సుయోగ్యోఽపి సంపద్యతఇతి భావః. 24.**

22. అవైఖానసుడు పరార్థార్చనము జేసినయెడల నాతడు దేవలకుడై సర్వకర్మ బహిష్కృతుడగు చున్నాడు. 23. స్వాధ్యాయాధ్యయనహీనుడైనను తన జన్మ మహత్త్వముచే వైఖానసుడు తత్సంపన్నునితో తుల్యుడగుచున్నాడు. షణ్మాసంతుళసీ బిల్వం'అను మొదలగు స్మృతులచే తుళసీ బిల్వపత్రములు పర్యుషితత్వాది దోషరహితములుగ నెంచ బడుటచే సమయమునందు శుష్కమైనను పూజా నర్హములు గాకుండుటయే గాక ఆర్ద్రతుల్యమై పూజార్హము లెట్టులగుచున్నవో ఆట్లే పైదార్ష్టాంతి కమున జూడనగును. 24. పై జెప్పిన యా విష్ణ్వారాధనము స్వార్థము పరార్థము అని రెండు తెరంగులగును.

అయోగ్యోవా సుయోగ్యస్స్యాద్వైఖానస కులోద్భవః
శుష్కార్ద్రం తుళసీ బిల్వం నదోషం పరివిందతి 24

ఆరాధనం ద్విధావిష్ణో స్స్వార్థం చాపి పరార్థకం
స్వార్థం గృహార్చనంప్రోక్తమాలయే తు పరార్థకం 25

సర్వేషామేవసూత్రాణాం కేవలం స్వార్థముచ్యతే
వైఖానసస్య సూత్రస్య స్వార్థం చాపి పరార్థకం 26

అవైఖానసవిప్రస్తు యో దైవం పూజయేద్ధరిం
స వై దేవలకో నామ సర్వకర్మ బహిష్కృతః 27

**ఆలయే ఇత్యనన్తరమర్చనమితి నివేశనీయం, 25. స్వార్థమితి స్వార్థార్చనే తాత్పర్యమిత్యర్థః. తద్వత్పరార్థకమిత్యత్రాపిజ్ఞేయం. 26. ఉక్తమేవార్థం ద్రఢయత్య వైఖానస ఇతి. 27. యస్మాదయం వైదికో వేదానుబంధీ పరమ ఉత్కృష్టోమార్గః మోక్షప్రాప్తః పంథాః, తస్మాద్విజాతీనాం ఉపాదేయః విశేషత ఉపాదానస్య తేషు ప్రాప్తిస్వారస్యాత్, తదేక దేశ ధర్మాణామేవ ద్విజాతీతరేషు ప్రాప్తేస్తేషాం విశేషత ఉపాదానస్యప్రాప్త్యభావా ద్విజాతీనామిత్యస్త్వైవ విశేషత ఇతి విశేషితం, నతు తేషాం మార్గంతరస్తత్తా సూచకమిదం వాక్యం, యస్స్వశాఖాం పరిత్యజ్య పరశాఖా**

స్వార్థమనగా తన కుటుంబలాభము నిమిత్తమై తన గృహమునందు భగవదర్చనముచేయుట పరార్థమనగా లోకహితార్థమై ఆలయమునందు భగవదర్చనముచేయుటయు నగును. 26. బోధాయనాది కల్పసూత్రములకు కేవల గృహార్చనమును, విధించుటయందే తాత్పర్యము. వైఖానస సూత్ర మొక్కటికి మాత్రము గృహార్చనము ఆలయార్చనము ననునీ రెంటిని గూడ విధించుటయందు తాత్పర్యమై యున్నది. (అధికారిబేధముచే నీయుభయ విధమగు నర్చనము విధింప బడుటచే సూత్రము యొక్క సర్వతో ముఖవ్యాప్తి కాటంకము లేదను రహస్యము నిందను సంధింప వలయును.) 27.

వైదికః పరమోమార్గో ద్విజాతీనాం విశేషతః
వైఖానసేన విధినా సర్వంకర్మ సమాచరేత్. 28

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానందసంహితాయాం
భగవదర్చనాధికారి ప్రశంసా నామ తృతీయోఽధ్యాయః

---

**సువర్తతే, శాఖారండస్సవిజ్ఞయ స్సర్వకర్మ బహిష్కృత ఇతి స్మృతేః, వైఖానసానామే తత్సూత్రశాస్త్రానువర్తిత్వం వైధం కృత్వాన్యేషాం బోధాయనాదీనామన్యమాత్రిణా మప్యస్యానుసరణే శాఖారండత్వాది దోషమపనేతుమిహాయముపన్యస్తశ్లోకః, ఉక్తరీత్యా ద్విజాతీనామిత్యస్య నిస్సంకోచేన ద్విజాత్యవచ్ఛిన్నానామిత్యేవార్థః. అతో వైఖానసేన వైఖానసశాస్త్రచోదితేన విధినా సర్వం కర్మ శ్రౌతస్మార్తాది యః కోప్యసంకోచేన సమాచరేత్, అత్ర సర్వం కర్మేత్యస్య స్వసూత్రేఽనుక్తమపేక్షిత మవిరోధ్య నిర్ణీతమిత్యాది విశేష్యం ఔచిత్యాత్సంప్రదాయాశ్చ ఇత్థం సత్యేవలప్రక్రియాభేదస్త్వివ తత్ర శిష్యమాణత్వే నేష్టసిద్ధేః. ఇత్యవతారికా సహిత భగవదర్చనాధికారి నిర్ణయ స్తత్ప్రశంసా అర్చనద్వైవిధ్యం దేవలకస్వరూపమితి విషయావివక్షతాః ఆహత్యశ్లోకానాం సంఖ్యా, అష్టావింశతిః 28.**

**తృతీయాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

---

ఆ వైఖానసుడు పరార్థార్చనము జేసి దేవలకుడగును. ఈ విధానము వేదాను బంధియగుటచే బ్రాహ్మణ సామాన్యమున కంతకును సూత్రగోత్రాది భేదవివక్ష లేక మిక్కిలి సూక్ష్మదృష్టిచే యాదరింపదగినది. కావున నెవ్వరుగాని శ్రీ వైఖానస శాస్త్ర విధిననుసరించి సర్వ కర్మలను చేయనగును. 28.

**ఇది యార్షమగు శ్రీవైఖానస శాస్త్రమందు మరీచి ప్రోక్తమగు నానందసంహితయందు భగవదర్చనాధికారి నిర్ణయము, తత్ప్రశంస వీని యవతారిక అర్చన దైవిధ్యము దేవలక స్వరూపము అను (విషయములుగల) తృతీయాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.**

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 4. అథ చతుర్థోఽధ్యాయః

వైఖానస మహిమానువర్ణనమ్

**శ్రీశుకః**

వైఖానసో నామ కోవా తస్య ముఖ్యత్వముత్తమం
కుతో జాతో మహాభాగ విప్రాస్సన్తి మహత్తరాః 1

---

### సంస్కృత వ్యాఖ్యా

**పూర్వస్మినధ్యాయే వైఖానసో నామ మహాన్ పరమః పురుషశ్శుచిః వైఖానసకులే జాతాః ముఖ్యాః పూజావిధౌ స్మృతాః ఇత్యాదీని వచనాని శ్రుణ్వతశ్శ్రీ శుకస్య తేషాం వైఖానసానాం ముఖ్యత్వే హేతువిశేష జిజ్ఞాసాయా ఉదితత్వాదస్యా ధ్యాయస్య పూర్వాధ్యాయేన సంగతిరుక్తా. శుకప్రశ్నమేవాను వదతి మరీచిః**

---

### ఆంధ్రతాత్పర్యం

శ్రీశుకులు పలుకుచున్నారు. వైఖానసులన నెవ్వరు? వీరి ముఖ్యత్వమును ఉత్తమత్వమును యెట్టిది? ఓమహాభాగా? నారదా? లోకమునందెన్నియో మంది మహనీయులు అగు విప్రవర్యులున్నారు గదా? అట్టి వారలందరకంటె వైఖానస కులోద్భూతుడగు నంత మాత్రముచేత నొక్కడెట్లు ముఖ్యుడగుచున్నాడు వైఖానసకులమన నెద్ది? ఓ ముని పుంగవా భక్తుడగు నాకీ యంశమును సవిమర్శముగ నెరిగింపుము అని

తేభ్యోఽపి ముఖ్యస్తు కుతో వైఖానస కులోద్భవః
వైఖానస కులం నామ కీదృశం తచ్చ నారద 2

తద్వదస్వ మునే మహ్యం భక్తాయేత్యుక్త ఆజిభుక్
ఇత్యాహ శుక సాధోత్వం విష్ణుభక్తాగ్రణీర్మహాన్ 3

మయోక్త మఖిలం త్వంతు సావధానమనాశ్రృణు
నారదోప్యేవ ముక్త్వా తం తస్మై సర్వం న్యవేదయత్ 4

తదేవ వక్ష్యే విప్రేంద్రా యుష్మాభిశ్శ్రూయతామిదం
ఇత్యుక్త్వాథ మరీచిస్తు వక్తుమేవోపచక్రమే 5

మరీచిః

అథ సస్మార భగవాన్విశ్వ సృష్ట్యర్థమచ్యుతః
ధాతారం సర్గ కరణ చతురం చతురాననం 6

---

**వైఖాసన ఇత్యాదినా. ఉత్తమ ముత్తమత్వం. 1.2. ఆజి భుక్, నారదః, శుకేత్యాది నారదవచనం 3,6 స్మరణానంతరం దేవ ఇత్యపి పాఠః.7 10. సులభమితి క్రియా**

---

శుకయోగీంద్రునిచే నడుగబడిన వాడైన నారదుడు ఇట్లు ప్రత్యుత్తర మిచ్చెను. ఓ శుకయోగీంద్రా నీవు విష్ణుభక్తాగ్రేసరుడవును మహనీయుడవును అయి యున్నావు. నీవు నాచే జెప్పబడు సమస్త విషయములను సావధాన చిత్తుడవై వినుము. అని చెప్పి శుకయోగీంద్రునుద్దేశించి యాప్రకార మెరింగించెను. 4. ఆయిరువుర సంవాదమునే నేను మీకు చెప్పుచున్నాను మీరును అట్లే సావధానులరై వినుడు అని చెప్పి మరీచి యిట్లని చెప్పనారంభించెను. 5. ఒకానొకప్పుడు భగవానుడగు నచ్యుతుడు జగత్తును సృష్టింప (కోరిక కలిగి) జగత్సృష్టిని జేయుసమర్థుడగునట్టి చతురాననుని మనసులో స్మరించెను. 6. ఇట్లు స్మరించిన వెంటనే ఆభగవానుని యెదుట సమస్తజగదుత్పత్తి కరణ

**స్మరాణానంతరాదేవ ప్రాదురాసీత్పురః ప్రభోః**
**ధాతా సమస్తజగతాముత్పత్తి కరణక్షమః 7**

**తం దృష్ట్వా భగవాన్విష్ణుః ప్రణతం పురతస్థితం**
**శ్రీభగవాన్**
**బ్రహ్మంస్త్వయా జగత్సర్వం కర్తవ్యం స చరాచరం 8**

**లోకేవిహర్తుమిచ్ఛామే వర్తతే పద్మసంభవ**
**తతస్సు సృష్టిర్జగతామవిచ్ఛిన్నా ప్రవర్తతే**
**ధర్మసంస్థాపరాన్థాయ వేదశాస్త్రార్థ సిద్ధయే 9**

---

**విశేషణం సౌలభ్యాదితి పాఠాంతరంచ. 11.15. విశేషఖననం తత్త్వార్థ పరిచింతనమేవ. సంకల్పధర్మ్మో తావగ్రే సృష్టేస్సంభూతౌ చింతయామానతం స్రష్టుం క్షణమేకం మహామునిం. ఇతి పూర్వోక్త చింతనమేదేహ సంకల్పశబ్దేన పరామృశ్యత**

---

చతురుడగు విధాత ప్రాదుర్భూతుడాయెను. ఇట్లు ప్రాదుర్భూతుడై తన యెదుట ప్రణతుడై నిలచి యున్న యీచతురాననుని జూచి భగవానుడగు విష్ణుడిట్లు పలికెను. 7. భగవాన్, ఓ చతురాననా, నీచేత చరాచరాత్మకమగు జగత్తంతయు సృష్టింప జేయబడవలెను. ధర్మమును స్థాపించుటకును వేదశాస్త్రముల యర్థమును సార్థక పరచుటకును ఓ పద్మసంభవా నాకు యీలోకమందు విహరించుట కిచ్ఛగల్గుచున్నది. ఇట్లు సృజింపబడిన మూఢులగు జనులందరును అలస్యము అల్పసత్త్వము అల్పబుద్ధి వీనిచే యావరింపబడి యున్నారు. వీరలు నాసంబంధ మగు పరవ్యూహ విభవాంతర్యామి స్వరూపముల వెరుగరు గావున వారలకు ధ్యానయోగమును సిద్ధింప జేయుట కొరకును సర్వలోకముల యందును కరుణారసము గల్గి నాభక్తులగు వారలకు సౌలభ్యము కొరకున్నూ ఓ చతురాననా! నేను శ్రీదేవి భూదేవులతో కూడిన వాడనై యీభూలోకమునందవతరించ దలచి

అలసాహ్యల్ప సత్త్వాశ్చ మనుష్యాస్స్వల్పబుద్ధయః
తేపరవ్యూహ విభవా నంతర్యామిణమేవవా. 10

న జానంతి హి మూఢాస్తు తేషాం ధ్యానానుసిద్ధయే
సులభం మమ భక్తానాం సర్వలోకానుకంపయా 11

అర్చావతార రూపేణ లోకేఽస్మింశ్చతురానన
అవతారం కరిష్యామి శ్రియా లక్ష్మ్యా సమన్వితః 12

మదర్చాయై సృజ బ్రహ్మన్ సృష్ట్యాదౌ మునిసత్తమం
తతస్సు సృష్టిర్జగతామవిచ్ఛిన్న ప్రవర్తతే 13

ఇత్యాదిష్టస్తథా బ్రహ్మా ముహూర్తం తత్సిసృక్షయా
చింతయామాస తం స్రష్టుం క్షణమేకం మహామునిం 14

**ఇతి గమ్యతే తథాచింతయతస్తస్య మానసే ద్వేబభూవతుః, సంకల్ప ధర్మావితి సంకల్పధర్మయోశ్చింతా జన్యత్వ ప్రతీతేః చింతనాపరమావధి స్సంకల్ప శబ్దేన గృహ్యత ఇతి తత్వం 16.18 జ్ఞానాతిశయ వైభవాదితి వస్తుకథనం. వైభవా ఇత్యపి**

యున్నాను. 12. కావుననో చతురాననా నన్నర్చించుటకై సృష్టికంటే ముందుగనే ఒక మహర్షి పుంగవుని సృజింపుము. ఇట్లు చేసితివేని నీ యొక్క జగత్సృష్టి అవిచ్ఛిన్నముగా నెరవేరగలదు. అని భగవానునిచే యాజ్ఞాపింపబడిన చతుర్ముఖుడును అట్టి మహాత్ముని సృష్టింప నిశ్చయించిన వాడై అట్టి మునిని సృష్టించుటకై ఒక క్షణకాలము చింతించెను. 14. ఇట్లు కొంత తడవు యోచించి నిర్మలమగు తనయొక్క ఆత్మయందు మహాత్ముడగు బ్రహ్మ బహుసూక్ష్మదృష్టిచే యోచింపమొదలిడెను, ఇట్లు తత్త్వార్థ విమర్శన రూపమగు నీ విశేష యోచనవలన తదనురూపముగ సర్వశాస్త్రార్థ పారంగతుడగునట్టియు, మహనీయుడగునట్టియు ఒకానొక ఋషిశ్రేష్ఠుడు స్వలక్షణ యుతుండగు శ్రీ మహావిష్ణుని యపరావతారమో యనునట్లు

చింతనానంతరాదేవ స్వ నిర్మలాంతరాత్మని
విశేషఖననం తత్ర కృతవాన్ కృతినాంవరః 15

విశేషఖననాత్తస్మాత్తత్త్వార్ధ పరిచింతనాత్
ఋషిశ్రేష్ఠో మహాన్ కోఽపి వేదశాస్త్రార్థ పారగః 16

ప్రాదురాసీన్మహాతేజా స్సాక్షాద్విష్ణురివాపరః
విశేష ఖననాజ్జాతం పద్మభూర్మని సత్తమం 17

నామ్నా విఖనసం చక్రే తద్వదన్వర్థయా గిరా
తథా చింతయ తస్తస్య మానసే ద్వేబభూవతుః 18

**పాఠః. విరక్త చిత్తాస్తే జగ్మురిత్యత్ర నిరస్త చింతా ఇత్యపి పాఠో దృశ్యతే. కైవల్య మిత్యమృతం స్థానముచ్యతే, నతు కేవలాత్మానందానుభావినాం స్థానం తథానభ్యు**

విలక్షణ తేజస్సంపన్నుడై ప్రాదుర్భవించెను. ఇట్లు విశేష ఖననం (తత్త్వార్థ పరిచింతనముచే) జనించినట్టి మునిశ్రేష్ఠుని జూచిన బ్రహ్మయు తదర్థాభి వ్యంజకమగు విఖనసుడను సార్థకనామముచే యా మునిశ్రేష్ఠుని గారవించెను. ఈ చెప్పబడిన విధముగ చింతనము జేయునా బ్రహ్మయొక్క మానసమందు అపుడు సమస్త చరాచరాత్మక ప్రపంచమునకు తొలిపుట్టువ గల్గినట్టి సంకల్పము ధర్మము నను నీరెండు నుదయించెను. (అందును మొదటిదగు సంకల్పము నుండి శ్రీవిఖనో మునీంద్రు లవతరించుట యర్థాత్సిద్ధము జేసికొనబడినది) అంతట రెండవదగు ధర్మమునుండి విజ్ఞాన సంపన్నులగు నలువురు ఋషులుదయించిరి. 19. వారలే సనత్కుమారుడు, సనకుడు, సనాతనుడు, సనందనుడు నను నలువురు బ్రహ్మ విద్యా విశారదులను పేర నొప్పుచున్నారు. 20. అంతట నామునిశ్రేష్ఠులు తమ జ్ఞానాతిశయ సంపదచే విరక్తచిత్తులై పరమ పదమందిరి. 21. అంతట బ్రహ్మయు తనకార్యమున కక్కరకు రాకుండ నట్టి సనకాదులను జూచి

సంకల్ప ధర్మౌ సర్వేషామపి పూర్వకృతోదయౌ
తతో విజ్ఞాన సంపన్నాశ్చత్వారో ధర్మతోஉభవన్ 19

సనత్కుమారశ్చతథా సనకశ్చ సనాతనః
సనందన ఇతిఖ్యాతా బ్రహ్మవిద్యా విశారదాః 20

తతస్తే సన్మునిశ్రేష్ఠా జ్ఞానాతిశయ వైభవాత్
విరక్తచిత్తాస్తే జగ్ముః కైవల్యం పదముత్తమం 21

స్వకార్యసాధకాన్ బ్రహ్మాపునరేవహి చాసృజత్
ప్రాణాచ్చ చక్షుషస్తద్వదభిమానాచ్చ మర్మణః 22

హృదయా చ్ఛిరసశ్శోత్రా దుదానా ద్వ్యానతస్తతః
సమానాచ్చ తథాపానాదృషిశ్రేష్ఠానిమాన్ దశ 23

దక్షం మరీచిం చ నీలలోహితం భృగుమేవచ
తథాంగిరసమత్రించ పులస్త్యం పులహం తథా 24

---

**పగమాత్. ఉత్తమం పదమితి తస్య విశేషితత్వాచ్చ. 21 యస్మాత్తే కైవల్యపదమారూఢాస్సర్గకార్యాసాధకాజాతా స్తస్మాత్స్వ కార్యసాధకాన్ పునరసృజదిత్యర్థః.**

---

తన సృష్టికార్యమునకు తోడ్పడగల మరికొందరను సృష్టిజేసెను. ప్రాణము, చక్షుస్సు, అభిమానము, హృదయము, శిరస్సు శ్రోత్రములు, ఉదానము, వ్యానము, సమానము, అపానము, అను వీనినుండి క్రమముగ దక్షుడు, మరీచి, నీలలోహితుడు, భృగువు, ఆంగిరసుడు, అత్రి, పులస్త్యుడు, పులహుడు, క్రతువు అను నీపదిమందిని బ్రహ్మసృజించినవాడాయెను. ఈ పదిమందిలో నీలలోహితుని విడచి తక్కిన తొమ్మిదిమందియు నవబ్రహ్మలనబడుచున్నారు. 25. సత్య సంకల్పులగు నీసనాకది మహర్షులును దక్షుడు మొదలగు మహాత్ములును తన నుండి శ్రుతిస్మృత్యుపదేశము నందుటచే విఖనో

వసిష్ఠంచ క్రతుంచైవ క్రమాదసృజదబ్జభూః
నవబ్రహ్మాణ ఏవైతే వినాన్యే నీలలోహితం 25

ధర్మసంకల్పసహితాస్సనకాద్యా మునీశ్వరాః
భృగ్వాది మునయశ్చైవ శ్రుతి స్మృతి నివేదనాత్ 26

శిష్యా విఖనసఃప్రోక్తాస్సర్వశాస్త్రార్థ పారగాః
వైఖానసానాం భృగ్వాద్యా వంశకర్తార ఈరితాః 27

**తేషాంసర్గ ప్రకారమేవాహ ప్రాణాదిత్యాదినా, ప్రాణాదీన్యుత్పత్త్యుపాదానాని స్థానాని, మర్మణ ఇత్యత్రకర్మణ ఇత్యపి పాఠః, కర్మణీతి కర్మానుగుణ్యాదిత్యర్థః తేన కర్మణోఽ నాదిత్వం జీవానామితి సూచ్యతే, అనాదిస్సంసారః పురుష మనురుంధే గలతి చేత్యభియుక్తాః మర్మణ ఇతి పాఠేఽ పి సూక్ష్మాంశాదిత్యర్థః నహి తత్ర ప్రాణాదిషూత్పత్తిః కర్మాధీనా వివక్షితా, కింతూత్పత్తి సామాన్యం ప్రాణాదిష్వితి వస్తుకథనం. 22. 25. ధర్మ సంకల్పస్సహితా స్సత్య సంకల్ప సంభూతాః సనకాద్యా దక్షాద్యాశ్చ మునీశ్వరాః ఇత్యర్థః. 26. 27. మరీచిః, సర్వేషా మగ్రజమితి శ్లోకార్థః**

మునీంద్రుని శిష్యులును సర్వశాస్త్రార్థ పారంగతులును అయియున్నారు. భృగ్వాది మహర్షులు యథాన్యాయముగ వైఖానసులకు వంశకర్తలై బరగుచున్నారు. 27. అందరు ప్రాణులకును అగ్రజుడును తన యాత్మపుత్రుండునగు విఖనోమునిని భగవానుని ముందిడుకొని కమలాసనుడిట్లని విన్నవించెను. 28. సృష్టిస్థిత్యంత కారణుడవును భగవానుడవును దేవదేవడవు నగునో జగన్నాయకా నీయొక్క యాజ్ఞచే నీమునిసత్తముడు సృజింపబడియెను. 29. నీవు సంకల్పించిన సాధకులైన యీమహర్షులును సృజింపబడిరి. వీరల వలననే చరాచరాత్మకమగు నీ జగత్తంతయు సృజింపబడినది. 30. ఈ నా పుత్రులందరలో నగ్రజుడును, పురుషోత్తముడును, అగు నీవిఖనసుడు వైష్ణవులందరిలో నగ్రజుడును, అట్లే

మరీచిః – సర్వేషా మగ్రజం శ్రేష్ఠమాత్మపుత్రం మునింతథా
తం హరేః పురతఃకృత్వాప్రోక్తవాన్ కమలాసనః 28

బ్రహ్మోవాచ

దేవదేవ జగన్నాథ సృష్టిస్థిత్యంతకారణ
భగవం స్త్వన్నియేగేన సృష్టోఽయం మునిసత్తమః 29

జాతాంశ్చింతయతోమత్త స్త్వత్స్వష్టా మునయస్త్విమే
ఏతైరపికృతం సర్వం జగదేతచ్చరాచరం. 30

మత్పుత్రాణాంచ సర్వేషామగ్రజః పురుషోత్తమః
వైష్ణవేష్వగ్రజశ్శ్రేష్ఠో మునీనాం ప్రథమో మునిః 31

విశేషఖననాజ్జాతో విష్ణోర్వైఖానసస్తథా
భృగ్వాదీనుపనీయాథ సావిత్రీముపదిష్టనాన్ 32

---

**కుత్రచిన్నాస్తి తత్రతమితి విఖనాః పరామృశ్యతే, అస్మిన్ శ్లోకే తం హరేరితి పఠితుం యుక్తం. 28.29. త్వత్సృష్టాత్వదాజ్ఞప్తజగత్సృష్టిప్రకారె. అయమపిశ్లోకః కుత్రచిన్న దృశ్యతే. కించ తత్స్థానే శ్లోకోఽయం పఠ్యతే తథాసౌ విఖనా విష్ణోర్ధ్యానాదంత**

---

శ్రేష్ఠుదును, మునులలో ప్రథముదును అయియున్నాడు. 31. ఈతడు మహావిష్ణుని ధ్యానాతిశయముచే నుద్భవించిన వాడగుటచే నింతటి మహాత్మ్యమలవడినది. ఈ చెప్పబడిన పారంపర్యక్రమముచే నీతడు భృగ్వాదులకుపనయనము జేసి సావిత్రినుపదేశించెను. 32. ఇట్లాతడు వీరలకు పరబ్రహ్మోపదేష్టయగుటచే గురువైయున్నాడు. కావున పైజెప్పిన రీతిని వీరలందరును నాపుత్రులై యున్నారు. 33. వీరలు యథా న్యాయ్యముగ లౌకికములు అధ్యాత్మికములగు వైదిక కర్మలన్నిటినాచరించుచున్నారు. ఓ పరమాత్మా! వీరలచే ప్రవర్తింపజేయబడిన సృష్టి యవిచ్ఛిన్నముగ

పరబ్రహ్మోపదేష్టా సావయమేవ గురుస్స్మృతః
ఏతదుక్తప్రకారేణ సర్వే వై మమసూనవః 33

ఆచరంతి యథాన్యాయ్యం లౌకికాధ్యాత్మ వైదికాన్
ఏభిఃప్రవర్తితాసృష్టిరవిచ్ఛిన్నా మయా హరే 34

అవతీర్ణో భవ భవానత్రసృష్టౌ జనార్దన
శుద్ధసత్త్వ సముత్పన్నో నిర్మితోఽయం త్వదాజ్ఞయా 35

ఋషిశ్రేష్ఠో మహాతేజాస్త్వత్కర్మకరణక్షమః
తథాఽసౌవిఖనావిష్ణోర్ధ్యానాదంతశ్చ గర్భతః 36

త్వద్ధ్యానాద్యస్సముత్పన్నో జ్ఞేయోఽసౌ గర్భవైష్ణవః
ఇత్యుక్తో భగవాన్ప్రాహ మునిశ్రేష్ఠం తపోనిధిం 37

**స్సముద్భవః, తద్ధ్యానాత్తు సముత్పత్తేర్జ్ఞేయోఽసౌ గర్భవైష్ణవః ఇతి, విష్ణో ర్వేదాంత తత్త్వమీమాంసారూపితో విశేషఖనాద్వైఖానసో జాతః, వైష్ణవేష్వగ్రజః విశేష ఖననాదితి చ ద్వౌ శ్లోకార్థావధికః పాఠః కుత్రచిన్నదృశ్యతే. 32.33. ఏభిః ప్రతిష్ఠితేత్యపి పాఠః. 34.37. యస్మాత్త్వమేవ దేవబ్రహ్మ ఋషీణాం మధ్యేమయా**

నడుచుచున్నది. 34. ఓ జనార్దనా! ఈ నీ సృష్టియందు విహరించుటకై మహాత్మా! నీయవతారమును కృపజేయుము. నీయొక్క దివ్యాజ్ఞచే శుద్ధ సత్త్వమయుడగు నీమహనీయుడుద్భవించినాడు. 35. ఈతడు నీ యొక్క పరిచర్యల జేయగలిగి యుండుటచే మహాతేజస్సంపన్నుడునై యున్నాడు. గర్భమునందే మహావిష్ణుని ధ్యానమువలన పోషింపబడి జననమందెను. నీధ్యానము వలన రూపముజెంది యీమహనీయుడిట్లుద్భవించుటచే గర్భవైష్ణవుడని పేర్కొనబడుచున్నాడు. ఇట్లు బ్రహ్మచే పలుకబడిన వాడగు శ్రీమహావిష్ణువును తపోనిధియగు బ్రహ్మనుద్దేశించి మునిశ్రేష్ఠుడగు విఖనసునకిట్లనియె. 37. భగవాన్ దేవర్షుల యొక్కయు బ్రహ్మర్షుల

శ్రీభగవానువాచ

దేవబ్రహ్మఋషీణాంతు మదీయారాధనం ప్రతి
మయా సంప్రార్థితోయస్మాత్త్వమేవ మునిసత్తమః 38

తపోధనో భవానేవ ధన్యోఽసి భువనత్రయే
ఆత్మార్థంవా పరార్థంవా నిత్యనైమిత్తికాదియత్ 39

తత్సర్వం మత్ప్రసాదేన మదీయారాధనం కురు
అథాహ సఋషిస్తస్మై ప్రణమ్య జగదాత్మనే 40

శ్రీవిఖనాఉవాచ

భవతానుగృహీతోఽహం ధన్యోఽస్మి పురుషోత్తమ
నాతః పరతరం కార్యం కిమప్యన్యద్దివౌకసాం 41

**సంప్రార్థిత ఉదభూః అనేన శ్రీమత్యాదిమపూరుషే ఋషిగణానేవంబ్రువాణే బుధాన్ భూలోకేఽవతరామ్యహంతు భవతామేకోస్తు మత్పూజకః, వ్యాసే శ్వాసపరే శుకే బకమతే బోధాయనే ధావతి ప్రాహాహం విఖనోమునిః ప్రతిదినం సంపూజయామీత్యహో' ఇతిపూర్వాచార్యాణాం శ్లోకస్సమనుగృహీతో భవతి. 38.40. అతః పరం దివౌకసా మప్యన్యత్కిమపినాస్తికిమన్యద్దివౌకసామిత్యపి పాఠోదృశ్యతే. 41.**

యొక్కయు మధ్యమునందు నాయొక్క యారాధానము నిమిత్తమై నాచే యర్థింపబడిన వాడవై నీవవతరించుటచే నీవు ముని సత్తముడవై యున్నావు. నీవే తపోధనుడవు. భువనత్రయమందును నీవు ధన్యుడవగుచున్నావు. ఆత్మార్థము గాని పరార్థముగాని నిత్యము నైమిత్తికము నగునా యారాధన కర్మజాత మేదిగలదోదానినంతయు నాప్రసాదమహత్త్వమువలన నీవాచరింపుము. 39. ఇట్లు భగవానునిచే పలుకబడిన విఖనసుడును, జగదాత్మకుడగు పరమాత్మునకు నమస్కరించి యిట్లనెను. 40. ఓ పురుషోత్తమా! నీచే యను గ్రహింపబడుటచే నేను ధన్యుడనైతిని. ఇంతకు

తథాపి దేవదేవేశ స్వకర్మ మునిభిస్సదా
ఉదయాద్యస్తపర్యంతం శ్రీయతే నియతాత్మభిః 42

సర్వేషాంచ ద్విజాతీనాం శ్రుతిస్మృతి సమీరితం
కర్తవ్యం సతతం దేవ స్వస్వకర్మ ప్రయత్నతః 43

భవదారాధనం విష్ణో కథం కారం కరోమ్యహం
యత్కర్మక్రియతేచేద్వా కర్మలోపో భవేన్మమ 44

ఇత్యుక్తో భగవానాహ మునినా తత్త్వవేదినా
శ్రీభగవానువాచ
విఖనస్సన్మునిశ్రేష్ఠ మదారాధనకర్మణి 45

స్వకర్మలోపసంత్రాస వ్యాకులీకృత చేతసాం
తవకర్మణ్యనూనాని సంతునిత్యం మదాజ్ఞయా 46

**త్వద్వంశజానామితి, కాలేనిర్వ్యాజ భగవదనుగ్రహకాలే యమేమైషవృణుతే తేనలభ్య' ఇతిశ్రుతిః జాతకర్మణాం కృతజన్మనాం. అశ్వత్థః కపిలా గావస్తుళసీ విఖానాస్తథా. చత్వారో మత్ప్రియారాజం స్తేషాం వైఖాన సోవరః ఇత్యాది మహాభారతవచనా త్తేషాం భగద్వరణీయత్వస్య వ్యక్తత్వాత్. 42.46. నిషేకాదీత్యాది నాస్యశాస్త్రస్య**

మించి దేవతలకు సైతమపేక్షించదగిన మనోరథాంతరములేదు 41. అట్లయినను ఓ దేవదేవేశ్వర! నియతాత్ములగు మహర్షులచే వారలకు నియమించబడిన కర్మజాతమంతయు ఉదయాద్యస్తమయ పర్యంతము విశ్రాంతి లేకుండ యాచరింపబడుచున్నది. 42. అందరు ద్విజాతులకును వారల వారలకు నియమింపబడిన శ్రుతిస్మృత్యాచార ప్రాప్తమగు స్వకీయ కర్మజాతమంతయు సతతమాచరింపదగియున్నది గదా! 43. ఇందు దేనిని లోపించి నీయారాధనమును నేనొకనియతముగాజేసి నేనెట్లు ఆచరింపగలను. నేను నీయారాధనము నవలంబించన యెడల నాకు

**త్వద్వంశజానాం సర్వేషాం కాలే వై జాతకర్మణాం**
**నిషేకాది శ్మశానాంతాః క్రియామంత్ర సమన్వితాః 47**

**అష్టాదశచకర్మాణి శారీరాణి ప్రచక్షతే**
**యజ్ఞాశ్చ వింశతిర్ద్వౌచ ధర్మం వైష్ణవముత్తమం 48**

**వేదే వైఖానసే సూత్రే యో ధర్మః పరికీర్తితః**
**సర్వైస్సధర్మోఽనుష్ఠేయో నాత్ర కార్యావిచారణా 49**

---

**మన్వాదిభిస్స్వీకృతత్వమాహ, యదాహమనుః, నిషేకాదిశ్మశానాంతో మంత్రైర్యస్యోదితో విధిః తస్యశాస్త్రేఽధికారోఽస్మి జ్ఞేయోనాన్యస్యకస్యచిత్' ఇతి శ్రీసూత్రేచ నిషేకాద్యాస్సంస్కారా ఉపదిశ్యంతే విశేషాస్త్వన్యత్ర వేదితవ్యాః. 47. యజ్ఞాశ్చేతి సవిశేషణం పదం విపరిణమయ్య ప్రచక్షఇతి పూర్వేణాన్వయః. తథా ధర్మమితి విపరిణమయ్య ప్రథమాన్తేవాన్వయో వా యుక్తః. 48. వేదే గభీరార్థగర్భే**

---

స్వకర్మలోపము సంభవించును. 44. తత్త్వవేత్తయగు విఖనోమహర్షిచే నిట్లు చెప్పబడినవాడై భగవానుడు ఇట్లు బదులు పలికెను. 44. ఓ మునిశ్రేష్ఠుడగు విఖనోమునీంద్ర! నాయారాధన కర్మలందు స్వకర్మలోపసంత్రాసవ్యాకుల మనస్కుడవగు నీయొక్క కర్మలన్నియు నాయాజ్ఞాబలముచే కొరతలేని వై యుండ గలవు. భగవన్నిర్వ్యాజ కరుణారస సేకముచే నీవంశమందుద్భ వించిన సమస్త వైఖానసులకును నిషేకాది శ్మశానాంతములకు కర్మలన్నియు పూర్ణముగ సమంత్రకములై యున్నవి. ఈనిషేకాది శారీరకర్మలు పదునెని మిదియని పెద్దలు చెప్పుదురు. ఇట్లే యజ్ఞములు యిరువది రెండును ప్రతిపాద్యమానమగు పరమధర్మము వైష్ణమును అయియున్నది. 48. వేదము నందును వైఖానససూత్రమునందును యేధర్మ ముపపాదింపబడియున్నదో సమస్త జనులచే నాధర్మమాదరింప దగియున్నది. ఇందు ప్రశ్నింపదగిన ప్రమేయమెంతమాత్రమును లేదు. 49. నాయొక్క లాంఛనములచే

కృతమల్లాంఛనానాంచ గర్భవైష్ణవ జన్మనాం
మత్పుత్రాణాం న చిహ్నాని దాసాశ్చిహ్నసమన్వితాః 50

వైఖానసా మమసుతా గర్భవైష్ణవజాతకాః
తేషాంపృథఙ్న చిహ్నాని చక్రాదీనాం గురుర్నహి 51

**తదర్థనిర్ణాయకే తత్త్వప్రకాశనపరప్రవృత్తౌ భగవద్ధ్యాన సర్వస్వ పరావతార శ్రీవిఖనోమునీంద్రప్రవర్తితే శ్రీసూత్రేచయో ధర్మ ఐకరూప్యేణ ప్రతిపాదితః నిర్ణీత ఇత్యర్థః. యద్వావేద ఇతి శ్రీసూత్ర ఇత్యస్య విశేషణం శ్రీసూత్రస్య వేదవివరణ రూపత్వం వక్తుమియముక్తిః ప్రవృత్తౌ నాత్రకార్యావిచారణా ఇతి అవిశంకిత ప్రామాణ్యస్య వేదే నిశ్చితత్వాదంశే వేద ఇతి దృష్టాంతోఽపి సంభవతీతి విశేష ఊహ్యః. సర్వైస్స్వధర్మోఽనుష్ఠేయ ఇతి ధర్మసూత్రస్యానుష్ఠేయత్వోక్తేః కల్పసూత్ర ప్రక్రియాభేదభాజామితరేషాం ద్విజాతీనామపి శ్రీసూత్రమనురుధ్య స్వధర్మా చరణేఽనుగ్రహోదర్శితః 49. ధర్మం వైష్ణవముత్తమమిత్యుక్త ఉత్తమ వైష్ణవధర్మ విధాయక సూత్ర సంస్కృతత్వమాత్రేణైవ గర్భవైష్ణవజన్మనాం భగవదాజ్ఞాబలేనైవ కృత**

నొప్పునట్టియు గర్భవైష్ణవులగునట్టియు నాపుత్రులగు వైఖానసులకు తదితర సాధారణములగు (బాహ్యతప్తాంకనముచే గలిగిన) చిహ్నములు అక్కరలేదు. మరియు నట్టి సాధారణ చిహ్నములు దాసజనులకే (గాని పుత్రుల కనర్హములు). 50. (ఆపాదచూడమును వైష్ణవధర్మ విధాయకమగు శ్రీసూత్రముచే సంస్కరింప బడినంతట గర్భవైష్ణవత్వమును, భగవదాజ్ఞా బలముచే గర్భగతమగు శిశువునకు భగవత్కృత శంఖచక్రాది లాంఛనములును సంభవించుచున్నవని తాత్పర్యము.) వైఖానసులు నాకుమారులు గర్భ వైష్ణవముగల జన్మకలవారు. వారలకు గర్భవైష్ణవత్వ సిద్ధి సాధకములగు లాంఛనములు దక్క సార్థక్యముగ జననానంతరము

వైఖానసానాం సర్వేషాం మదర్చా హేతుజన్మనాం
శ్రౌతస్మార్తక్రియార్హాణాం మత్ప్రసాదైకజీవినాం 52

మమవాక్యబలేనైవ తే వై చక్రాంకితామతాః
సాలగ్రామేషు సర్వేషు గర్భే చక్రస్య ధారణం 53

**భగవల్లాంఛనానాంచ మత్పుత్రాణాం నేతర సాధారణాని చిహ్నాని విధీయన్తే ఉద్దిష్టతాదృశసాధారణచిహ్నాని త్వయ్యేషాం విధీయన్తే. అధికారివైలక్షణ్యాత్ తదభిప్రాయగర్భితావేన పుత్రదానశబ్దౌ ప్రయుక్తౌ తయోరే వలక్షణముత్తరత్ర నిరుచ్యతే. 50. తదేవ వివృణోతి వైఖానసా ఇతిఉక్తంచ స్పష్టం పృథక్ న చిహ్నాని చక్రాదీనామితి. గర్భపవకృతలాంఛనస్య పూర్వముకైః నగురురిత్యత్రాపి పృథక్ ఇతి సంబధ్యతే. వక్ష్యతేచ అహమేవగురుస్తేషాం గర్భవైష్ణవజన్మనామిత్యుత్తరత్ర, కిమిదం గురురాహిత్యం గౌరవాధానం, గురుప్రకాశయేద్ధీమాన్, ఆచార్యవాన్ పురుషోవేదేత్యాదిధర్మ విరోధాదితి నచవాచ్యం, తత్రపృథగితి విశేషితత్వాత్ భగవతేవ గురుత్వావగతేః. భగవదాచార్యకత్వస్య వైలక్షణ్యం నకశ్చిదపనిహ్నూషతి. కించ గర్భస్థతాదశాయామేవ విజ్ఞాతుశ్శిశోర్వైష్ణవత్వస్య వచనప్రాప్తేస్తాత్కాలికా చార్యాంతర వరణస్యశిశ్యోస్తత్కారణస్య తాదృశగురోశ్చ విసంవాదితత్వాచ్చ. గర్భాద్విముక్తస్య వైష్ణవమాయామోహితస్య వినష్టపూర్వ జన్మవాసనాశేషస్య**

చక్రాదులచే చిహ్నములు లేవు. నావాక్య బలముచే చక్రాంకితులయినంత మాత్రముచే నాకంటె వేరగు గురువును వారలకు లేదు. నాయారాధనము కొరకై జననమంది నట్టియు శ్రౌతస్మార్త రూపమగు సకల కర్మలయందధి కారులైనట్టియు నా ప్రసాదముచే ఏకాయనము గలిగినట్టియు సమస్తమగు వైఖానస జనమునకునిది నియతమై యున్నది. 52. నావాక్య బలముచేతనే అనగా బాహ్యతప్తాంకనము లేకనే వారలు చక్రాంకితులగుచున్నారు. ఇందులకు సాలగ్రామము దృష్టాంతము, సాలగ్రామము లన్నిటికిని ఉత్పత్తియందే చక్రధారణ మగుచున్నది. ఇట్లే వైఖానసులకును గర్భమందే

వైఖానసానాం సర్వేషాం గర్భే చక్రస్య ధారణం
ఉత్తమోగర్భచక్రశ్చ మధ్యమో న్యాసచక్రకః
అథమో బాహ్యచక్రశ్చ చక్రహీనోఽధమాధమః 54

**తత్తత్కాలావచ్ఛేదేన తత్తత్కార్యాభివ్యక్తౌ నిమిత్తేషు మహాత్మసు అచార్యగుర్వాది శబ్దవాచ్యేషు తచ్ఛబ్దస్య గౌణోవ్యవహార ఇతి కేచిదాహుః. తద్ధ్యానాపన్నోహితద్ధర్మం లభత. ఇతిన్యాయేన తస్య ప్రకాశ్యత్వాదీనామవిరుద్ధత్వేనాద్రియమాణత్వాత్. 51. వైఖానసానామితి పంచపదాని పూర్వోక్తతేషామిత్యనేన సమానాధికరణాని. 52. అస్తు గర్భవైష్ణవత్వరూపో దృష్టో ధర్మస్సంస్కార విశేషేణ సంక్రాన్త. కిమిదం చక్రాంకితత్వం దృష్టధర్మస్తథాగర్భస్థ శిశోస్సంక్రామతీత్యాశంక్య పరిహరతి. మమవాక్యబలేనేతి కృతమల్లాంఛనానామితి పూర్వత్రోక్తేస్సర్వశక్తి మతోభగవతః అయంచక్రాంకితోభవత్విత్యాకారక వాక్యస్య బలేనతే వైఖానసా శ్చక్రాంకితా భవంతి. తథా శిశోర్జననోత్తరక్షణ ముభయోర్బాహు మూలయోశ్శంఖ చక్రాంకనస్య అభివ్యక్తిరపి సాక్షాత్కృతా కైశ్చిదాచార్యైరేకాంతిభిరుదాహ్రియతే. యద్వా చక్రాంకితా ఇతి చక్రాంకితైస్సధర్మాణీత్యర్థః. కర్మఫలదాతృత్వస్య భగవదేకాధీనత్వాద్వినైవ చక్రాంకణం తత్కర్మఫలస్య భగవత్సంకల్పమాత్రేణ సిద్ధిసామంజస్యాత్. వాక్యబలా దితి పదస్వారస్యాచ్చ. 52. సాలగ్రామేష్వితి గర్భే ఉత్పత్తావేవ వైఖానసానాం శిశూనాం గర్భే గర్భస్థతా దశాయామేవేత్యుభయత్ర గర్భశబ్దస్య వైజాత్యేనాన్వయః.**

చక్రధారణము. గర్భమునందే చక్రాంకణమును ధరించిన వాడుత్తముడు. (మంత్ర పూర్వకముగ) న్యాసచక్రమును (మాత్రము) ధరించినవాడు మధ్యముడు. బాహ్యచక్రమును ధరించువాడధముడు. చక్రహీనుడధమా ధముడని పెద్దలు చెప్పుచున్నారు. (ఇదియొక మతము) 54 గర్భమందష్టమ మాసమున వైఖానస సూత్రోక్తముగ విష్ణుబలికర్మ నాచరింపవలయును. ఆ అగ్నియందు తప్తము చేయబడిన శంఖ చక్రములచే భగవ న్నివేదితమగు పాయసమును మంత్రపూర్వకముగ నంకము చేయవలయును. ఆ

గర్భేమాస్యష్టమే విష్ణుబలిం కుర్యాద్యథావిధి
తేనాగ్నినైవ తప్తేన చక్రేణైవాంకయేద్ధవిః **55**

తద్ధవిఃప్రాశయేత్పత్నీం యన్మంత్రేణైవచాత్వరః
వైఖానసేన సూత్రేణ యస్యోౖఽయం గర్భవైష్ణవః **56**

జాతే పుత్రే పితా విష్ణుబలిం కుర్యాద్యథావిధి
తేనాగ్నితప్తచక్రాంక హవిషా ప్రాశయేచ్ఛిశుం **57**

---

**ఔచిత్యాత్. తేన సాలగ్రా మేషు సర్వదాచక్రలాంఛనస్య వ్యక్తం ప్రతీతేరన్తర్వత్తయా వైఖానసేష్వదర్శనేన దృష్టాంతదాష్టాన్ తికయోర్వైరూప్యమితి శంకమానః పరాస్యతె, సాలగ్రామసాదృశ్యేన వైఖానసానాం నిరంతరనిర్వ్యాజ భగవత్సాన్నిధ్యం పావిత్ర్యంచ ప్రతీయత ఇత్యార్యవ్యదేతత్. 53.54. గర్భచక్ర ఇత్యాదయో బహువ్రీహి సమసాంతాః, న్యాసే చక్ర ఇతి న్యాసచక్రమాత్రధారీత్యర్థః, ఉక్తం గర్భచక్రం వక్ష్యతే చాన్యేనచ తేషాం వైఖానసానాం గర్భచక్రధారణామపి చక్రాంకణత్వావిశేషా ద్బాహ్యతాపమతిశయధాయకమపి స్యాదితి వాచ్యం. బ్రహ్మాస్త్రన్యాయేన వచనాచ్చ గర్భచక్రాంకితానాం బాహ్యాంకనస్య నిషిద్ధత్వాత్. పక్వానాం ఫలానాం పునఃపాక ఇవ భవతీతి శ్రీమచ్చంద్రికాకారా అప్యాహుః, న్యాసచక్రం పరమభినందితత్వా**

---

యంకనము జేయబడిన పాయసమును పత్నిని భుజింప చేయవలెను. 56. ఇట్టి ప్రకారము వైఖానససూత్రముచే సంస్కృతుడైనవాడు పై జెప్పబడ్డ ఉత్తముడును గర్భ చక్రధారియు నగుచున్నాడు. 56. యే కారణము చేతనైనను విష్ణు బలికర్మ చేయబడకుండగనే ఒకానొక గర్భిణి శిశువును ప్రసవించినచో జననానంతరమే తండ్రి విష్ణుబలి సంస్కారమును జేసి ఆయగ్నియందు తప్తము చేయబడిన శంఖచక్రములచే పూర్వోక్తమగు పాయసము నంకనముచేసి ఆపాయసము నిపుడు వధువునకు మారుగ శిశువుచే భుజింప చేయవలెను. మరియు పాఠాంతరముచే నింకొక యోచన చేయబడినది. చక్రత్రైవిధ్యమున గర్భచక్రము నుపన్యసించిన వెనుక

యదాకదావాపి భవేత్సర్వేషామపి సూత్రిణాం **58**

స్వశాఖాం సంపరిత్యజ్య పరశాఖాను సారతః
శాఖారండస్సవిజ్ఞేయస్సర్వకర్మ బహిష్కృతః **59**

అజ్ఞానాదర్థలోభాద్వా మోహాద్వా పరపీడనాత్
తప్తముద్రాభవేద్యస్య ప్రాయశ్చిత్తం విధీయతే **60**

**త్తద్విషయే తావదయం వ్యాయోపక్రమత ఇతి విస్తరస్త్వన్యత్ర ద్రష్టవ్యః. గర్భచక్రమేవ పునర్విశిష్టగర్భే మాసేతి. విష్ణుబలౌ తావద్ధోమ ఉక్తః. హవిః భగవన్నివేదితం పాయసం, చక్రణేతి శంఖస్యాప్యుపలక్షణం, తన్మంత్రేణ శంఖచక్రమంత్రాభ్యాం. 56. యో వైఖానసేవ సూత్రేణేత్థం సంస్కృతస్యోయం గర్భవైష్ణవస్సంపద్యతే. యది ప్రసూయేతాకృతవిష్ణుబలిసంస్కారావధూస్తత్ర కర్తవ్యమాహ జాతే పుత్ర ఇతి. కేషుభితో௨ శేష్విద్ధం హి పాఠభేదః పరిదృశ్యతే జాతే పుత్రే పితా మాతా హోమం కర్యాద్యథావిధి తేనాగ్నినైవ తప్తేన చక్రేణైవాంకయేద్భుజా ఇతి వస్తుతస్త్వయమేవ**

న్యాసచక్రము స్వతంత్ర ప్రవృత్తిగలది గామింజేసి తప్తచక్రము నుపన్యసించు చున్నామనియు ఈతప్తచక్రము పూర్వోదాహృతములైనట్టియు వక్ష్యమాణము లైనట్టియు ప్రమాణ వచనములచే వైఖానసులకు నిషిద్ధమగుటచేత వైఖానసే తరులకు విధింపబడినదనియు చెప్పుటకై జాతేపుత్రేయని యారభింప బడినది. పుత్రుని జననాంతరమందు మాతాపితరులు ఆచార్యముఖమున పుత్రుని శంఖచక్రాంకణమునకై హోమమును చేయించి ఆ యగ్నియందు తప్తము చేయబడిన శంఖచక్రములచే శిశువునకు పాయసముద్వారా శంఖచక్రాంకణము చేయవలయును. దీనికి కాలాపేక్షలేదు. 58. తనస్వ శాఖను పరిత్యజించి యన్యశాఖానుసారముగ ధర్మసాంకర్యమునాచరించు వాడు శాఖారండుడను పేర నొప్పువాడై సర్వకర్మ బహిష్కృతుడగు చున్నాడు. 59. అజ్ఞానము చేతగాని అర్థలోభముచేతగాని మోహముచేత గాని

శ్రీవైఖానససూత్రస్థస్తప్తముద్రోభవేద్యది
ఆలయం నవిశేత్పశ్చాత్పూజనం నైవ కారయేత్ **61**

సర్వేషాం విష్ణుభక్తానాం తప్తముద్రా విధిక్రమం
వైఖానసేన కర్తవ్యం సర్వేషామన్యసూత్రిణాం **62**

శ్రీవైఖానసహస్తేన తప్తచక్రాంకితో యది
త్రిసప్తకులముద్ధృత్య నరో విష్ణుపురం వ్రజేత్ **63**

---

**పాకో మనోరమో భాతి గర్భచక్రస్య ప్రస్తావే ప్రయోగవైచిత్ర్యోపన్యాసపేక్షితత్వాద్వస్తు కథన ఏవ తాత్పర్యస్య వక్తుముచితత్వాచ్చ వహిప్రాయశ్చిత్తాదికథనం వస్తుకథనాంత ర్భావి శ్లోకస్యాస్యాయమర్థః. గర్భచక్రాంకణప్రకారముపన్యస్య బాహ్యచక్రాంకణ నిమిత్తప్రకారాద్యాహ జాతేపుత్ర ఇతి జాత ఇతి జననానంతరం యథాయోగ్యమ విలంబేవ తేషాం సంస్కారో విధీయతే. కుర్యాదిత్యంతర్భావిత ణిజంతం పదం పితా మాతా చాచార్యేణ పుత్రార్థం హోమం కారయేత్. జాతేపుత్ర ఇత్యవైనైకవాక్యే కృతే యదా కదా వాప్యయమిమమేవార్థం ప్రసూతే. సర్వేషామర్థాద్వైఖానసేతరేషాం**

---

పరులవలన పీడింపబడిగాని పరులను పీడించునుద్దేశ్యము చేతగాని యేవైఖానసునకు తప్తముద్ర విధింప బడుచున్నదో ధర్మశాస్త్రములచే నట్టివానికి ప్రాయశ్చిత్తము నిర్ణయింపబడియున్నది. వైఖానససూత్ర శాస్త్రసముదాచారుదు తప్తముద్రాంకితుడైనచో నట్టివాడు భగవదాల యములో ప్రవేశించి దేవుని పూజావిధుల నిర్వర్తింప ననర్హుడగుచున్నాడు. 61. ఆవల విష్ణుభక్తులందరకును వైఖానసుల వలన చేయబడిన తగిన తప్తముద్రావిధి యుపదేశింపబడుచున్నది. ఇతర సూత్రానువర్తులందరుకును వైఖానసునిచే తప్తముద్రాంకనము చేయతగినది. 62. శ్రీవైఖానసుని హస్తముచే శంఖచక్రాంకణము చేయబడినవాడు (ఐహిక భోగాంతము నందు) తనతో నిరువదియొక్క తరములవారి నుద్ధరించి విష్ణు సాయుజ్యమును (వారలతో

వైఖానసస్య హస్తేన శంఖచక్రాంకితో యది
పాపైరేవ విశుద్ధాత్మా కల్పకోటి శతోద్భవైః **64**

వైఖానస కరేణైవ శంఖచక్రాంకితో యది
మోచయిత్వాతు పాపేభ్యశ్చతుర్వర్గం దదామ్యహం **65**

స్వాధ్యాయా భ్యసనే నిత్యం యత్ఫలం లభతే నరః
తత్ఫలం సమావాప్నోతి వైఖానసకరేణచ **66**

**జననాంతరముక్తరక్షణ ఏవ మాతాపితరావాచార్యముఖేన పుత్రస్య బాహ్యా చక్రాంకణే ప్రయోజకౌ పుత్రే జిజ్ఞాసా స్వయమేవాసా ప్రవర్తత ఇతి వివేకః కాలోఽత్ర న ప్రతీక్ష్య ఇతి జాత ఇత్యుక్తం. 58. ఇత్థం విభక్తధర్మణోశ్శాఖావతోః కేనాపి హేతునా సాంకర్యమనార్యమితి వక్ష్యమాణస్తత్ర సాధారణీం స్మృతిముదాహరతి స్వశాఖమితి అన్యతప్తచక్రాంకణప్రయోగస్య విధేశ్చ శ్రీవైఖానసశాస్త్రప్రతిపాదితత్వేపి తత్సూత్రిష్వవిహితత్వాద్విశేషేణ నిషిద్ధత్వాచ్చ అత్ర శాఖాశబ్దస్య తద్విహిత ధర్మోఽర్థస్స్వీకార్యః సవిజ్ఞేయ ఇతి తచ్ఛబ్దాశ్యశ్శబ్దః క్రియాపదం చ సామర్థ్యాత్సిద్ధ్యతః. 59. ఆజ్ఞామనప్రతిపత్తివిప్రతివత్త్యవ్యధా ప్రతిపత్తయః. అర్థలోభో విషయలోలుపతా**

కూడి) పొందుచున్నారు. 63. వైఖానసునిచే శంఖ చక్రాంకణము పొందువాడు కల్పకోటి శతములనుండి యను వర్తింపుచున్న సమస్తపాతకముల నుండియు విముక్తుడై పరిశుద్ధాత్మయై విష్ణు సాయుజ్యము నందుచున్నాడు. 64. వైఖానసుని హస్తముచే శంఖచక్రాంకితుడగు నెడల నట్టి వానిని సమస్తపాపములనుండియు విముక్తునిజేసి నేను చతుర్వర్గ ఫలముల నిచ్చుచున్నాను. 65. నిత్యస్వాధ్యాయాధ్యయనము వలనను బ్రాహ్మణుడెట్టి ఫలమునందుచున్నాడో వైఖానసునిచే శంఖచక్రాంకణము చేయబడిన వైఖానసేతరుబట్టి ఫలమందుచన్నాడు. 66. నీయొక్క యాజ్ఞను పొందినవారలై శ్రుతిహృదయజ్ఞులును నారాయణ పరాయణులు నగు

అంకితశ్శంఖచక్రాభ్యామత్ర వైఖానసేతరః
త్వదాజ్ఞయైవభృగ్వాద్యా నారాయణ పరాయణాః 67

వదంతి పరమంధర్మం వైష్ణవం శ్రుతిసమ్మతం
తద్ధర్మనిరతాయే తు తే వై భాగవతాస్స్మృతాః 68

మత్కర్మకారిణాం తేషాం కర్మలోపాకులాత్మనాం
తిస్రఃకోట్యఋషిశ్రేష్ఠాః కర్మ కుర్వంతి మే సదా 69

---

**మోహో భ్రమవిప్రలంభాది పరపీడనం పరహింసా పరేషాం పీడనం ఏభ్యోపి నిమిత్తేభ్యో యస్య వైఖానసస్య నిషిద్ధాతప్తముద్రాభవేత్తస్య ప్రాయశ్చిత్తం విధీయతే శాస్త్రకారైరిత్యర్థః బుద్ధిపూర్వక పాపాచరణస్య నిష్కృతేః కుత్రాప్యనుక్తత్వా ద్బుద్ధిపూర్వకం తాదృశ చక్రాంకణ మనుసందధానానాం దుర్భరాగతిః కైముతిక సిద్ధః ఏతేనాజ్ఞానాదిభిః కృతస్య కర్మణఃప్రాయశ్చిత్తాప్యర్వతా కుత్రాపి దృశ్యత ఇతి తద్వ్యతిరిక్తా నామపాప్మత్వం వివదమానాః పరాస్తాః ప్రాయశ్చిత్తత్వేపి కర్మానర్హత్వ మాహ శ్రీవైఖానససూత్రస్థ ఇతి కాయేదితి స్వార్థేణిచ్. పూర్వమేవ సమాసేనోక్తం తప్తముద్రా విథిం విశినష్టి సర్వేషామితి. తప్తముద్రా విధిక్రమ ఇతి తప్తముద్రావిధిరుప**

---

భృగ్వాదులుత్తమమగు వైష్ణవధర్మమును శాస్త్ర రూపముగ శాసింపబోవుచున్నారు. 67. అట్టి ధర్మమునందు నిరతులగు వారలు భాగవతులని చెప్పబడుచున్నారు. 68. నాయొక్క యారాధనాది కర్మలయందు నియుక్తులగుటచే తమ నిత్యకర్మాదులు లోపించునని వ్యాకులపడునట్టి నీవారలకు (వైఖానసులకు) నాయాజ్ఞను వహించిన మూడు కోట్ల దేవతలు వారలకర్మలను పూర్తిజేయుచున్నారు. 69. సాంగములను యజుస్సులనధ్యయనము జేసి వారలందరును నాయనుచరులగుచున్నారు. నా యొక్క మంత్రకల్పజాతములను నాయొక్క పురాణములను పారంపర్యముగ నేకాంత మనస్కులై యధ్యయనము జేసి సర్వములగు

జ్ఞాత్వాయజూంషి సాంగాని మన్మతాస్సర్వఏవతే
మన్మంత్రకల్పజాతాని మత్పురాణాన్యనుక్రమాత్ 70

అధీత్య సర్వకర్మాణి కుర్వంతస్తే మదర్చనం
కృతాధికారిణస్తేతు కృతసంబంధినో మయి 71

మత్ప్రసాదభుజస్సౌమ్యా అతిప్రియతమా మమ
షట్కర్మనిరతాస్తే వై సాత్త్వికాహార తత్పరాః 72

**క్రమ్యత ఇత్యర్థః అద్యేషాం సర్వప్రమాణం వైఖానసేన తప్తచక్రాంకణం కర్తవ్యమితి. 62.68. కృతమల్లాంఛనామితి షష్ఠ్యంతే నాయం మత్కర్మకారణామితి సామానాధికరణ్యేన విశేష్యతె. మేమత్సంబంధి భవదీయైర్భవతాచ నిర్వాహ్యం నిత్యంకర్మ తిస్రఃకోట్యఋషిశ్రేష్టాః కుర్వంతి. కర్మరాస్తేతుత్వత్సమాః ఇత్యపి పాఠః 69. వైఖానసానేవవిశినష్టిజ్ఞాత్వేతి. 70. కృతాధికారిణః కృతంబధిన ఇతిచ బహువ్రీహౌ స్వార్థణి స్యంతౌ శబ్దౌ 71.73. భగవతత్వేఽ ప్రాకృతత్వేచ శ్రౌతసిద్ధం హేతుమాహ యేనఖా ఇతి యేఽ నఖా ఇతి య ఇంద్రియాపరాధీనా ఇత్యర్థః వర్ణవ్యత్యయేన యేఽ నఘాః యే పాపరహితా ఇతి వైఖానస లక్షణశిక్షణం**

శ్రౌతస్మార్త కర్మలను నాయారాధనమును చేయువారలగు చున్నారు. సమస్తవైదిక కార్యములయందును ముఖ్యాధికారులై నాయందు నిత్య సంబంధము గలవారలగుచున్నారు. 71. వారలు నాప్రసాదమునకు పాత్రులు గావున నాకత్యంత ప్రియులును, షట్కర్మ నిరతులును, సాత్వికాహార తత్ప రులును అగుచున్నారు. 72. వైఖానస సూత్రముచే నిషేకాది క్రియలను సంస్కారములను పొందిన వారలును నాపరిచర్య కృత్యముల యందు దక్షులునై వీరలు భావితాత్ములగు చున్నారు. 73. ఈ కారణములచే వీరల ప్రాకృతులు (అసాధారణులు)ను భాగవత శ్రేష్ఠులును అగుచున్నారు. జితేంద్రియులును పాపరహితులును అగుటయే వైఖానసులకు 'లక్షణము'యే

వైఖానసేన సూత్రేణ నిషేకాది క్రియాన్వితాః
భవంతి భావితాత్మానో మత్కర్మకరణక్షమాః 73

తస్మాద్భాగవతశ్రేష్ఠా భవంత్యప్రాకృతాభువి
సర్వదా యేనఖాస్తే వైఖానసా ఇతివేదతః 74

తస్మాద్వైఖానసాశ్శుద్ధా సర్వకర్మసుపూజితాః
తతఃప్రాహ మునిశ్రేష్ఠ స్తమేవం వాదినంమునిం 75

శ్రీవిఖనాః

భగవంస్త్వత్ప్రసాదేన కర్మసాంగం యథోదితం
సర్వేషాం మత్కులీనానాం భవత్యేవ నసంశయః 76

తవాను జీవనే చైవ త్వద్ద్రవ్యానుభవాదపి
ఉత్పత్స్యతే దోషఇతి భృశం చింతాకులోఽస్మ్యహం 77

---

**నైగమికం వాక్యం బహుభిః ప్రకారైరుపవర్ణితమాచార్యచరణై రస్మాదేవ వచనాదిత్యస్యార్థస్యాధునికైః కైశ్చి దనుక్తత్వాన్న ప్రమాణపథ మధిరోహతీతి ప్రలపంతో నిరస్యన్తే 74.75. అనేనోత్తరేణ పరితుష్టస్య మహర్షేస్సంశయాంతరం ప్రశ్నరూపేణాహ భగవన్నితి. దేవ బ్రాహ్మణ ద్రవ్యానుభవస్య సామాన్యతో నిషిద్ధత్వా త్స్వకీయానాం తంవిహాయ జీవికాంతరా భావాదసంభవాచ్చ సంశయః 76.77.**

---

నఖాః తేవైఖానసాః' అను శ్రుతి వాక్యముచే వైఖానసులు పరమ పవిత్రులును సర్వకర్మలయందు పూజింప దగినవారలును అగుచున్నారు. ఇట్లు చెప్పునట్టి శ్రీమహావిష్ణుని గూర్చి మహర్షిపుంగవుడగు విఖనసుడిట్లు తనకు గల్గిన యొక సంశయమును వినిపించెను. ఓ దేవా! నీప్రసాదము వలన నీవలన విధింపబడిన సాంగములగు సకలకర్మలును నావంశజులకట్లేనియమిత ములుగ నుండుగాక 76. మరియు నాకింకొక సంశయ ముదయించు చున్నది. నిన్నే జీవనముగా గలిగి యుండుటచేతను సతతమును నీ ద్రవ్యమునే

అథోవాచ హృషీకేశ ఇత్యుక్తోముని సత్తమం
సర్వేషాంచ ద్విజాతీనాం దేవలత్వం త్రిధోదితం 78

కల్పదేవలకాః కేచిత్కర్మదేవలకాః పరే
శుద్ధదేవలకాః కేచిత్రిధాదేవలకాస్మృతాః 79

భుక్త్యర్థం వా యశోఽ ర్థంవా ఆలయార్చాం కరోతి యః
సవై దేవలకోనామ కర్మదేవలకస్స్మృతః 80

ఆచార్యేణాగమాంత్సర్వానశ్రుత్వా యత్ర చార్చయేత్
అదీక్షితస్స్వయం తంత్రం వత్సరత్రయపూజకః 81

**భగవద్ద్రవ్యానుభవప్రస్తావే ప్రసక్తేతత్ర తత్ప్రకారభేదానాహ దేవలకస్వరూప కథనముఖేన సర్వేషామిత్యాదీనా సర్వేషామపి ద్విజాతీనాం మధ్యే యధాధికారం దేవలకత్రయముచ్యతే. సంబధ్యతే. 78.83. సాలగ్రామాశ్చ విఖనాః పునస్సంస్కార**

భుజించుట చేతను ప్రాయికముగ జనసామాన్యమునకు ధర్మశాస్త్రముచే విహితమగు దేవద్రవ్యానుభవ దోషము వీరలను గూడ బాధించు నేమోయని నాకు మిక్కిలి సంశయమగుచున్నది. 77. ఇట్లు చెప్పబడిన భగవానుడును మునిపుంగవులు గూర్చి యిట్లని ప్రత్యుత్తరమిచ్చెను. సమస్తమగు ద్విజన్మల మధ్యమ దేవలకులు మూడు విధములుగ చెప్పబడుచున్నారు. 78. వీరలలో కొందరు కల్పదేవలకులు, కొందరు కర్మదేవలకులు, మరికొందరు శుద్ధ దేవలకులు అనియు దేవలకులు మూడు తెరంగులుగ జెప్పబడుచున్నారు. 78. భుక్తికొరకుగాని యశస్సు కొరకు గాని యెవ్వడు తనకు విహితముగాని ఆలయార్చనము చేయునో అతడు కల్పదేవలకుడననొప్పునాతడు సర్వకర్మ బహిష్కృతుడగుచున్నాడు. 80. ఆచార్యముఖమున నాగమములను సరహస్యము నుపదేశమునందక యదీక్షితుడై మూడుసంవత్సరముల కాల

సవై దేవలకోనామ కర్మదేవలకస్స్మృతః
గ్రామే పరగృహేవాపి యఃకుర్యాద్దేవపూజనం 82

శుద్ధదేవలకోనామ సర్వకర్మ బహిష్కృతః
వైఖానసానాం తద్దోషో నాస్తిమత్కృత జన్మనాం 83

సాలగ్రామాశ్చ విఖనాః పునస్సంస్కారవర్జితౌ
మద్ద్రవ్యం హవ్యకవ్యార్థం దానేఽభ్యాగతపూజనే 84

---

**వర్జితౌ, అర్థాచ్చక్రసంస్కార వర్జితావితి గమ్యతే పునరితి విశేష్యతె. 83.85.**

---

మెవ్వడు పైజెప్పిన విధమగు నర్చనమును జేయుచున్నాడో అతడు కర్మదేవలకుడని చెప్పబడుచున్నాడు. 81. ఇట్లే గ్రామాలయమందలి యప్రతిష్ఠత బింబార్చనము గాని పరగృహమందు గృహార్చనమునుగాని (అయాజ్యయాజియై) యెవ్వడర్చనము చేయుచున్నాడో అతడు శుద్ధదేవలకుడును పేరనొప్పును. అతడును పైవారి వలెనే సర్వకర్మ బహిష్కృతుడగుచున్నాడు. కావున నాకార్యములను నిర్వర్తించుటకై యుద్దేశింపబడి నాద్రవ్యానుభవమునకే జననమునందుటచే వైఖానసులకు మాత్రము పై జెప్పబడిన దేవలక దోషగంధము గూడ గలుగదు. 83. సాలగ్రామము వలెనే విఖనసునందును భగవంతుని నిత్యసాన్నిధ్యము ప్రతినియతమై యుండుటంజేసి తమ పావిత్ర్యతకు జననాంతర మీరెందును ప్రత్యేక సంస్కారము నపేక్షించే వారలు గారు. ఆ ద్రవ్యమును యథేచ్ఛముగ హవ్యకవ్యములయందును దానము అతిధ్యభ్యాగత పూజనమునందును వారలు ముఖ్యముగ నుపయోగించికొననర్హులు. వారలు కర్మలయందే సమర్పింపబడిన జన్మము గలవారలు. పునరుక్తములగు వేయిమాటలు వలన నేమియు ప్రయేజనము గాదు. కావున సార భూతమగునొక వాక్యమునే చెప్పదలచితిని. 85. నాద్రవ్యమును ననుభవించుటచేతగాని నాకైంకర్యముల

**ముఖ్యమేవాస్తు భవతాం సదా మత్కర్మకుర్వతాం**
**కిమేభిర్బహుభిర్వాక్యైరన్యత్తే కథయామ్యహం 85**

**మదీయధనభోగేన మత్క్రియాలోపతస్తవ**
**మచ్ఛరీరతయా సత్యమపచారో న విద్యతే 86**

**మద్ద్రవ్యం క్షేత్రబింబాదీన్వాలయాని యథాపది**
**విక్రీణనాదికార్యేషు నాస్తిదోషో మదాజ్ఞయా 87**

---

**దేవద్రవ్యానుభవేసత్యపి తేషామదోషే హేతుమాహ మచ్ఛరీరతయేతి. 86.88. అస్మిన్నధ్యాయే శుకనారద సంవాదో భగవతస్సృష్టి సంకల్పశ్చతు రాననోత్పత్తిః విఖనసోత్పత్తిః బ్రహ్మనారాయణసంవాదో విఖనో నారాయణ సంవాదశ్చక్రాంకణ త్రైవిధ్యం గర్భచక్రాంకణ సామాన్యప్రయోగ స్తప్తచక్రాంకణమహిమా తద్భేదో దేవలకత్రైవిధ్యమితి సమాహత్య వైఖానసమహిమానువర్ణనం ప్రతిపాదితం. కించాయమధ్యాయః ఈషత్పాఠభేదేన శ్రీసంజీవయాజివిరచితే శ్రీవైఖానస సూత్రవివరణే విఖనసోత్పత్తి ప్రస్తావే శ్రీవైఖానసీయ భృగుప్రోక్తానంద సంహితాస్థత్వేన సంగృహీతః, నహ్యస్మాకముపలబ్ధాసు భృగుప్రోక్తాసు సంహితా**

---

యందు బద్ధులయి కర్మజేయుటచేత వారలు నాశరీరమగుటచే అపచారమెంత మాత్రముగాని కలుగజాలదని సత్యముజేసి ముమ్మాటికిని చెప్పుచున్నాను. 86. కావున నీవును యేవిధమగు సంశయమును భయమును జెందక నానిర్దేశమును శిరసా వహించి నాకైంకర్య భారమును వహింపుము అను నీవిధమగు భగవానుని యాజ్ఞను మహా ప్రసాదముగ నంగీకరించి విఖనసుడును మిక్కిలి హర్షాన్వితుడై శ్రీవైఖానస శ్రీశాస్త్ర ప్రణయనము జేయ నారంభించెను.

తస్మాత్త్వమప్య భీతస్సన్మమ కర్మధురం వహ
ఇతి తద్వచనం శ్రుత్వా తదాజ్ఞాం శిరసా వహన్ 88
విఖనాఘనహర్షేణ శాస్త్రం కర్తుం ప్రచక్రమే

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
వైఖానసమహిమానువర్ణనం నామ చతుర్థోఽధ్యాయః

---

**స్వానందసంహితేతి దృశ్యత ఇత్యత్ర తద్గ్రంథపాఠముపస్కర్తుం సరోచతే ఆహత్యశ్లోకానాం సంఖ్యానామార్ధాష్టాశీతిః**

**చతుర్థాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

---

ఇది యార్షమగు శ్రీవైఖానస శాస్త్రమున మరీచిప్రోక్తమగు నానంద సంహిత యందు భగవానుని సృష్టి సంకల్పము బ్రహ్మోత్పత్తి విఖనసోత్పత్తి సృష్టిక్రమము చక్రాంకణత్రైవిధ్యము గర్భచక్రాంకణ ప్రశస్తిదేవలకత్రైవిధ్యమునను నీ మొదలగు విశేషములతో గూడిన శ్రీవైఖానస మహిమాను వర్ణనమను నాల్గవ యధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 5. అథ పంచమోఽధ్యాయః

(అ) వైఖానసపూజా నిషేధవిస్తరః

శుక భాగవతశ్రేష్ఠ శ్రుణు గుహ్యం సనాతనం
ఇతివృత్తం పురావృత్తముత్తమం చోళమండలే 1

---

**సంస్కృతవ్యాఖ్యా**

**పూర్వస్మిన్నధ్యాయే తావద్వైఖానసానాం నిరంతర భగవద్రవ్యానుజీవిత్వేఽపి దేవలకత్వ దోషమపవా ర్యాస్మిన్నధ్యాయే తమేవ దేవలకత్వాభావం పురావృత్తయా కయా చిదాఖ్యాయికయా ద్రఢయతి శుకేతి, గుహ్యమిదం సనాతనముత్తమం పురా పూర్వస్మిన్కాలే చోళమండలే వృత్తం ప్రవృత్తమితి వృత్తం శ్రుణ్వితి సంబంధః. 1.**

---

**ఆంధ్రతాత్పర్యం**

భాగవత శ్రేష్టుడగు నోశుకయోగీంద్రా! గుహ్యమగునట్టియు సనాతనమగునట్టియు పూర్వకాలమున నొకానొకప్పుడు చోళమండలమున ప్రత్యక్షముగ జరిగినట్టియు నుత్తమమగు నీచరిత్రమును సావధానుడవై యాకర్ణింపుము. 1. చోళమండలమునకు రాజధానియగు నొకానొక నగరమందొక వైఖానస బాలుడుండెను. అతడప్పటి కింకను స్తన్యపానము చేయదగిన వయసు గలవాడై యుండెను. లౌకికములగు ప్రసంగముల జేయుట కింక నాతడు శక్తిచాలనివాడై గూడనుండెను. తన తండ్రి బాల్యముననే దివి కేగినందున నాతడు తన తల్లిచే పోషింపబడుచు

పురావైఖానసోడింభః స్తన్యపాయీతు నిర్వచాః
ఆసీత్సహాయవాన్మాత్రా యాతేచ జనకే దివం 2

ఉవాస సశిశుః పుర్యాం కుత్రచిత్తత్ర చావసన్
దేవలాబహవ స్తంతు మాత్రా జ్ఞాపిత పూజకం 3

శ్రుత్వా చాసహమానాస్తే శిశుమాచిక్షపు స్తథా
శ్రుత్వాచ తత్పురాధీశస్సంవాదం విస్తరాదిమం 4

**చోళమండలే కస్యాంచిత్పుర్యాం పిత్రా వియుక్తో మాత్రాపోషితః కోఽపి వైఖానసో డింభస్సమువాస తత్రచ పూర్వాం దేవలాశ్చ బహవోఽవసన్నితి. భావః 2. కి మేతే దేవలా దేవద్రవ్యాను భోక్తార ఉత దేవద్రవ్యాను బుభుక్షవ ఇతి విచార్యమాణేనాద్యః తేషాం తద్ద్రవ్యానుభవస్య పూర్వం తేషాం తత్సంబంధానవగతేరసంభవాదను క్తేశ్చ, సద్వితీయ సన్నద్ధస్య సిద్ధత్వాయోగాత్, కిం త్వేత్ దేవలా ధర్మద్రుహిః, దివ్ క్రీడాదిష్వితి ధాతోర్నిష్పన్నోఽయం దేవశబ్ద శ్శాస్త్రోక్త వ్యవహారమార్గార్థకో జ్ఞానార్థకోవా**

నానగరమున నివసించియుండ నచ్చట ననేకులగు ధర్మద్రోహులగు దేవలకులనువారలు ప్రబలియుండిరి. 'పారంపర్యప్రాప్తమగు భగవద్యజనము నుండి తదధికారి' యని తన శిశువు నుద్దేశించి తమ కొరకయి చెప్పబడు నావైఖానస శిశువు జననిమాటలను వినినట్టి యాదేవలులందరును అసూయాపరులై ప్రత్యక్షముగ నేమియు ననజాలక 'యొకవేళ నీశిశువు బాల్యము గడచిన వెనుక భగవత్పూజ కధికారి కావచ్చును గాని ప్రస్తుత మీతడు జ్ఞానము చాలని శిశువగుటచే యనధికారియే యని యాశిశువు నాక్షేపించుచువచ్చిరి. ఇట్లు జరుగుచున్న యావివాదమును నగరమందలి జనప్రవాదముగ వినినట్టి ఆపురపాలకుడగు ప్రభువను వివేకశూన్యుడను దుర్మేధసుడును అయి యా యాలయపూజను దేవలకులకే విడచిన వాడాయెను. 4. అప్పడా ప్రభుని నిర్ణయమునుగూర్చి భగవానుడగు విష్ణువు

వివేకశూన్యో దుర్మేధా దేవలేభ్యో దదౌ హరిం
తతస్సభగవాన్విష్ణుస్సంచుకోప మహాన్ప్రభుః 5

స్వప్నే తం జ్ఞాపయామాస రాజానం మమ పూజనే
నాధికారో దేవలానాం తూష్ణీం త్యజ్యతామితి 6

ఇత్యుక్తో హరిణాస్వప్నే మన్యమానస్తృణాయతాం
ఆజ్ఞాపనాం భగవతస్సమాహూయాథ దేవలాన్ 7

**సంపద్యతే. దేవం శాస్త్రోక్త వ్యవహారమార్గం జ్ఞానం వాలయతి లాయయతి వా నాశయతీత్యర్థే నిష్పన్నో௨ యం దేవలశబ్దో௨ నధికారిణమాహ. శాస్త్రమేవతత్ర వ్యవస్థాపయ త్యధికారిణా మనధికారిణాం చ లక్షణం యథా, వైఖానసకులే జాతః పంచ రాత్రేణ దీక్షితః, నదీక్షితో నజాతోపి లోభాన్మోహాన్మదర్చనం కుర్యాచ్చేత్తు విశేషేణ భవే ద్దేవలకశ్చసః అవైఖానస విప్రోయః పూజయేదాలయే హరిం స వై దేవలకో నామ సర్వకర్మ బహిష్కృతః. అస్యార్థః జననానంతరం సంస్కారాంతర నిరపేక్షయా జాతమాత్ర ఏవ వైఖానసస్తథా జననాంతరం కాలనియతిమవేక్ష్య పంచరాత్రశాస్త్రేణ**

కుపితుడై ఓరాజా! నన్ను పూజించుటకు దేవలకుల కధికారములేదు. కావున వారలను నీవు బహిష్కరించవలయును అని స్వప్నమందు సన్నిహితుడై యాజ్ఞాపించెను. 6. పై ప్రకారము భగవానుడగు హరిచే స్వప్నమునందాజ్ఞా పింపబడియు ఆ నియమమును తృణ తుల్యముగా నెంచి లెక్కచేయనివాడై యా ప్రభువచ్చటి దేవలులను బిలపించి తనకు గల్గిన స్వప్నవృత్తాంతమును వారల కెరింగించి వారలచే దుర్బోధల నందినవాడై వారల యందు పక్షపాతము గలుగుటచే వారలతోడ నేకీభవించి యా దేవలకులచేతనే యాదేవుని యారాధనమును నెరవేర్చించుటకు నిశ్చయించి మరునాడుద యమున నాదేవలకుల వెంటనిడికొని సంతోషా న్వితుడై పూజచేయుటకొర

నివేద్య స్వప్నవృత్తాంతం ముహుస్తైరపి చోదితః
పక్షపాతాద్దేవలేషు తదా సంభూయతైః ప్రభుః 8

నిశ్చిత్య దేవలైర్విష్ణోర్విధాతుం పూజనం మహత్
అన్యస్మిన్ దివసే రాజా దేవలైస్సహితో ముదా. 9

ప్రాతః పూజార్థమాయాతో విష్ణుమందిరమున్నతం
యతమానాః కవాటం తదుద్ఘాటయితుమాయతం 10

విఫలాహరిశౌర్యాత్తే సమభూవన్ కృతశ్రమాః
అతిష్ఠం స్తత్రతత్రైవ జనాశ్చిత్రార్పితా ఇవ. 11

యంత్రప్రోతా ఇవ బహిర్మంత్రాకృష్టా ఇవాఽభవన్
న చచాల జనఃకోఽపి స్థానాత్స్థానాంతరం తదా 12

---

**పంచ సంస్కార దీక్షాం ప్రాప్య వైఖానసేతరోపి భగవదర్చనాధికారీ భవతి. తదన్యేఽనధికారిణ ఇతీతి కేచిత్, తే దేవలాస్తం తన్మాత్రా అయంశిశుః పితరిభాస్య వృత్తౌ స్వయం పూజకో భవితుమర్హతీతి జ్ఞాపితం నిర్దిష్టం, శిశుం దృష్ట్వా మాతుర్ముఖా చ్చైతాని వాక్యాని శ్రుత్వాచాసహమానాస్తమేవోద్దిశ్య మాతర మన్యాంశ్చ**

---

కున్నతమగు నా విష్ణుమందిరమునుగూర్చి చనిన వాడాయెను. 9. అంతట ప్రభునాజ్ఞాచే నాయతమగు నాకవాటమును తెరచుటకై పలువిధములగు ప్రయత్నముల జేసియు నాదేవుని శాపబలము వలన వారలందరును విఫలప్రయత్నులైరి. 10. మరియు యెచ్చటివార లచ్చటనే చిత్తరువునందలి ప్రతిమల వలెను యంత్రముల యందు చెక్కబడిన రూపముల వలెను మంత్రముచే నిస్తేజస్కములై వెలవెలబోయిన శరీరము గల వారలవలెను వెలుపలనే నిలచియుండిరి. అచ్చటి జనులలో నొక్కడైనను తాను నిలిచిన చోటునుండి యొక్కయడుగైనను యిటునటు కదల జాల్పకుండిరి. 12.

భయవిహ్వలధీరాజా దృష్ట్వాతద్గతి మీదృశీం
పాదచారీ సమాగత్య యత్రవైఖానసశ్శిశుః 13

తమాహూయాత్త సత్కారం సంప్రార్థ్యానీయ మందిరం
నివేద్య స్వప్నవృత్తాంతం స్వాజ్ఞానాచరితం చ యత్. 14

సర్వమస్మై సువిదితం తం న్యయోజయదాతురః
కవాటమోచనే మంక్షు ముహూరిత్థమదీరయన్ 15

మాయా చరితమజ్ఞానాత్ క్షమస్వ నరపుంగవ
దేవలానాం దుర్నయేన ప్రాపితోవా మిమాం గతిం 16

**శిశురయమతిక్రాంత శైశవస్త్వధికారీ భవేదేవేతి వయమప్యను మన్మహే௨ థాస్య సమర్థోయమద్య శైశవ ఇత్యాచిక్షవుః విడంబయామాసుః, 3.4. హరిం హరిపూజయామనుమతిం. 4. అత్ర అవైఖానస ఇతి ప్రకరణాద్దేవలక ఇతి**

అంతట నాప్రభువును తన యనుచరులకు సంభవించిన యీవిధముగ నాపత్తును జూచి భయవిహ్వలచిత్తుడై యేమియు దోచక పూర్వము చెప్పబడిన యావైఖానస శివువుండు గృహము నకు పాదచారియై యేతెంచి ఆశిశువును పిలచి ఉచితసత్కారములచే బహూకరించి పలు విధముల బ్రార్థించి దేవమందిరమునకు దోడ్కొని పోయి తనకు రాత్రిగల్గిన స్వప్నవృత్తాంతమును తానజ్ఞానవశముచే నొనరించిన సాహస కృత్యమును జరిగినది జరిగినట్లు సకలవృత్తాంతము నాతనికి వినిపించి పలుమారు నీవిధమున హెచ్చరించుచు అతిశీఘ్రమున కవాటమును దెరచునట్లా శిశువును నియోగించిన వాడాయెను. 15. ఓవిఖనస కులావతంసమా! అజ్ఞానవశమున నామి యొనరింపబడిన యప రాధమును క్షమింపుము యీ దేవలులయొక్క నిర్ణయముచే నేనిట్టి దుర్గతి పాలైతిని గాని నాకు నీయెడ ద్రోహచింతనము లేదు. కావున నన్ను క్షమింపుము. 16. భగవానుని

భగవచ్ఛీతళాపాంగ లాలితం త్వామనుత్తమం
మన్యమానశ్శిశుం మూఢః ప్రాకృతం శక్తిదుర్విధం 17

అహంకారహతో మౌర్ఖ్యాదీదృశీం ప్రాపితోగతిం
ఉద్బోధితో భగవతా స్వప్నే సువ్యక్తమాదరాత్ 18

అనర్హత్వం దేవలానామర్చనే పరమాత్మనః
ఐశ్వర్యమదమత్తో హమీదృశీం ప్రాపితోఽగతిం 19

అత్యాహిత మిదం జాతం శరీరం కంపతే మమ
ఆత్మాసందిహ్యతేకామం రుధిరం పరిశుష్యతి 20

---

**పర్యవస్యతి. పంచరాత్రేణ దీక్షితానామపి భగవదారాధనేఽధికారస్య వ్యవహ్రియమాణత్వాత్, యథాశ్రుతార్థే తేషామవైఖానసత్వస్య సిద్ధత్వాదనిష్టః ప్రసజ్యేత, అయమర్థః. పూర్వస్మిన్శ్లోకే తన్ముఖ్యం సౌమ్యమిత్యనేనైవ ధ్వన్యత ఇతి చ కేచిత్,**

---

దివ్యశీతలమగు నపాంగ పాతములచే గారవింపబడు నీవంటి మహనీయుని శక్తిహీనుడగు ప్రాకృత శిశుమాత్రునిగ నెంచి యహంకారోపహితుడ నగుటచే యుక్తాయుక్త వివేచన హీనుడనై నా యొక్క మౌఢ్యముచే (స్వయం కృతాపరాధినై) నేనిట్టి దుర్గతిపాలైతినిగాని నాకిది సహజముగాదు గావున నన్ను క్షమించుము. 17. భగవానునిచే విస్పష్టముగ దనయర్చనమునకు దేవలకులర్హులుగారను వాక్యముచే స్వప్నమునం దయాపురస్సరముగ నుద్బోధింపబడియు ఐశ్వర్య మదమత్తుడనై నన్నాజ్ఞాపించు ప్రభువుగూడ వేరొక్కడు కలడాయను గర్వముచే నేనిట్టి దుర్గతి పాలైతిని. 19. కావున నిట్టిఘోరమగు నాపద సంభవించినది. నాయొక్క శరీరము కంపించుచున్నది. నాయాత్మ సంశయ పడుచున్నది. నా శరీరమందలి రక్తము శోషించుచున్నది. శరీరమంతయు జలసేకము చేతను వలె చల్లనైయున్నది. నాకండ్లు తిరుగుచున్నట్లున్నవి. నా చెవి వినబడకున్నది. ఓ కుమారకా ఇన్నియేల!

**స్విన్నం వపుశ్చక్షుషీ మే భ్రమతో బధిరం శ్రవః**
**కిమేతేన శిశోః ప్రాణస్సందిగ్ధస్థితిమాన్ ధ్రువం 21**

**హరిప్రసాదపాత్రం త్వం మస్మానస్మాచ్ఛ చశ్చిరం**
**మోచయ క్షమయే త్యుక్త శ్శిశురిద్ధ మనాకులః 22**

**ప్రణమ్య శిరసా దేవం క్రమాదుద్ఘాట్యచాచిరం**
**ప్రవివేశాన్తరుద్దీప్తః ప్రసాదాదేవ శార్ఙ్గిణః 23**

**తేషాం మధ్యేచ కాసాఽసౌ గ్రహముక్త ఇవోడురాట్**
**ఉత్తేజితాంశురాదిత్య ఇవ వైష్ణవతేజసా 24**

**సగత్వా భ్యంతరం విష్ణోశ్శైశవార్హేణ వర్త్మనా**
**యథాశక్త్యుపచారాది కృత్వారహసి సంస్థితః 25**

నాకీయుత్తరక్షణ మందే ప్రాణములు సైతము నిలచునా లేదా యను సంశయ ముదయించుచున్నది. 21. భగవానుని మహాప్రసాదమునకు పాత్రమగు నీవినిలచియున్న మమ్ముల నందరను మాయపరాధములను క్షమించి దయాపరుడవై యీ మహాదుఃఖము నుండి రక్షింపుము అని చెప్పు యీ వాక్యములను వినుచుండిన యా శిశువును పశ్చాత్తప్తులగు వారల యెడ ప్రసన్నుడై యథా శాస్త్రముగ నారాయణునకు నమస్కరించి యా పరమపురుషుని దివ్యప్రసాద మహిమచే కవాటమును తెరచి నూతనమగు దివ్య తేజస్సుచే కూడినవాడయి ఆలయాభ్యంతరమును బ్రవేశించెను. 23. వైష్ణవ తేజస్సంపన్నుడై యప్పుడా బాలుడా జనసమూహ మధ్యమున గ్రహముక్తుడగు శశాంకుని వలెను తీక్ష్ణాంశుడగు నాదిత్యునివలెను ప్రకాశించెను. 24. అంతనాతడులోన బ్రవేశించిన తోడనే దేవుని సన్నిధానమున కేగి శైశవార్హమగు రీతిని యథాశక్తిగ విష్ణున కుపచారముల జేసిన వాడై కొంత రహస్యముగ నుండి ఓ జగద్రక్షకా! ఈయన్నమును

**హేతాత హేజగద్ధాత రన్నం భుంక్ష్వేత్యభాషత**
**ఇత్థమారాధితో విష్ణుస్సర్వరూపీ జనార్దనః 26**

**శంఖ చక్ర గదాపాణిః పద్మనాభస్సురేశ్వరః**
**పీతాంబరధరో ధీరః పురాణపురుషోత్తమః 27**

**పరంజ్యోతిః పరంధామా పరమాత్మా పరంతపః**
**విశాలలోచనశ్శ్రీమాన్ కోటిసూర్య సమప్రభః 28**

**చతుర్భుజో జగన్నాథః కుండలీచాంగదీశుచిః**
**కిరీట కౌస్తుభభ్రాజా సహితో మాధవోహరిః 29**

**మనుష్యవాచా సర్వేషాం శ్రుణ్వతాం మనుజోత్తమం**
**అవోచచ్ఛిశుమేవాథ భుక్తమన్నం మయాసుత 30**

నీవు భుజింపుము అని పలికెను. 25. ఈప్రకార మారాధింపబడిన సర్వరూపియు జనార్దనుడును, శంఖ చక్రగదాపాణియు, పద్మనాభుడును, సర్వేశ్వరుడును, పీతాంబరధరుడును, ధీరుడును, పురాణుడును, పురుషోత్తముడును, పరంజ్యోతియు, పరంధాముడును, పరాత్పరుడును, మహాలక్ష్మీ సంపన్ను డును, కోటిసూర్య సమాన తేజోయుతుడును, చతుర్భుజుడును, జగన్నాథుడును, కౌస్తుభకిరీట కుండలాంగదహార కేయూరాది దివ్యాయుధ విభూషితుడును, అగు నమ్మహా విష్ణుడచ్చటి మనుష్యుల కందరకును వ్యక్తముగ దెలియదగిన విధమున సమస్తజనులును అత్యాదరముగ వినుచుండ నోపుత్రరత్నమా! నీచేయొసంగబడిన యన్నమును నేను భుజించితిని, అనియా శిశవు నూరడించుచు తక్కిన ప్రజలనందర నుద్దేశించి మరియు నాదేవుడిట్ల నియెను. 31. ఇది మొదలుకొని యెప్పుడుగాని వైఖానసకుల మందు జన్మించిన వారలే నాయారాధనము జేయనర్హులు అట్లుగాక మరియొక విధముగ నెంచి దేవలకులు

**ఇత్యుక్త్వా లాలయన్‌బాలం నఖైరక్తాంగులీస్థితైః**
**పునరాహై తథారభ్య వైఖానసకులోద్భవాః 31**

**మాంపూజయేయుర్న్నిరతమథవా దేవలార్చితః**
**న వసామ్యహిమత్యంతం దూరాద్గచ్ఛామి భూతలే 32**

**మాంచ వైఖానసం వేదం దూషయిత్వాతు పాతకీ**
**చంద్రసూర్యావధికాలం రౌరవం నరకం వ్రజేత్ 33**

**ఇత్యుక్త్వాంతర్దధే దేవస్సాక్షాన్నారాయణో హరిః**
**ఏతద్ధి వచనం విష్ణోశ్శృణుధ్వం మునిసత్తమాః. 34**

నన్నారాధించుచో నేనీభూలోకమున నుండక బహుదూరమగు ప్రదేశమున కేగుచున్నాను. 32. నన్నును వైఖానసుని వేదమును యెవ్వడుగాని దూషింపరాదు. అట్లు దూషణము చేయువాడు పాపాత్ముడై చంద్ర సూర్యులుండు నంతకాలము రౌరవమను నరకమును పొందుచున్నాడు. 33. అని యిట్లు చెప్పి నారాయణుడగు హరి యంతర్హితుడయ్యెను. అనగా తాను మనుష్యోచి తమగురీతిని సంభాషించుటను చాలించెనని తాత్పర్యము 33. ఓ మునిసత్తములారా! ఇదియే భగవానుని నియమనము, భక్తవత్సలుడగు నీశ్వరుడు ధర్మముత్పన్నమగు నొక్కొక కాలమందిట్లు ప్రసన్నుడై ధర్మమును వెలిబరచి ప్రభువుల యాదరమున వాని నభివబుద్ధి జెందించును. ఇదియే భగవానుని పరిపాలనా వైచిత్ర్యము దేవలకుల కిట్టికాలముగూడ ధర్మ సంస్థా పనకే మార్గమై చూపట్టినది. ప్రభుని స్వప్నమందు శిక్షించిన దేవుడంతతో విసుగుజెందక పౌనః పుణ్యముగ జనులందరకును విశ్వాసము గలుజేయ నిచ్చయించి మనుష్యవాక్కుచే నింతతడవు సంభాషించెను. ఇదియే దేవదేవుని క్షమాతత్త్వము. ఈ పరమ రహస్యమును మీరలందరు సావధాన చిత్తులరయి వినగోరితిని. 34. ఇది అనగా నీనాడు మొదలుజేసికొని యా దేవుని నెన్నడుగాని దేవలకులర్పించలేదు. (అనగా

**తదారభ్య చగోవిందం దేవలో నార్చయద్ద్విజః**
**వైఖానసోఽ ర్చయేద్విష్ణుం యన్ముఖ్యం సౌఖ్యదాయకం 35**

**యస్సకృత్ప్రణమేద్విష్ణుమవైఖానస పూజితం**
**ప్రాయశ్చిత్తం భవేత్తస్య సద్యో వక్ష్యామి తద్విధిం. 36**

**ప్రాతస్స్నాత్వా శుచిర్విప్రానాహూయ స్వకులోద్భవాన్**
**శుద్ధానాచారసంపన్నాన్వేదశాస్త్రార్థ పారగాన్ 37**

భగవానుని తేజోరూపము ప్రతిష్ఠితమై వెలుంగచోటుల నట్టి యర్చనము లేదనుట కీయంశము దృష్టాంతమని భావము. అట్లే వ్యతిరేక దృష్టిచే యెచ్చట దేవలకు లారాధించుచుండిరో అచ్చట పూర్వోక్త వచన ప్రామాణ్యముచే నారాయణుని ప్రతిష్ఠితాభి వ్యక్తి అచ్చట లేదనియు అర్థమగుచున్నది.) వైఖానసుడు వైఖానస శాస్త్రవిధానముగ విష్ణు నారాధించ వలయును. ఆ విధానము ముఖ్యమును సౌమ్యమును అయియున్నది. 35. (ఈ శ్లోకమునే మరి కొందరు తదారభ్యచ గోవిందం దేవలో వార్చ యేద్ద్విజః, 'వైఖానసోర్చయే ద్విష్ణు' అని పఠించి యీశ్లోకమును గూడ భగవానుని యాదేశమని వ్యాఖ్యానము జేతురు. అంతకు పూర్వము దేవలులర్చించ కూడుననునట్లీ వర్ణకమున ధ్వనించుచున్నందున నియోజనమంత సరియైనదిగా గానబడదు. ఈ శ్లోకము నారదునిచే పై సంవాదము యొక్క సారాంశ రూపముగ సంగ్రహింప బడిన తత్త్వమని చెప్పుట ధర్మమై కానవచ్చుచున్నది. ప్రకృతము నకు బోయెదము. యెవ్వడుగాని అవైఖానసునిచే (దేవలకునిచే) పూజింప బడు విష్ణునొక్కమారైన నమస్కరించుచున్నాడో అట్టివాడా క్షణమునకే ప్రాయశ్చిత్తార్హుడగుచున్నాడు. గాన నా ప్రాయశ్చిత్త విధానమును గూడ దెల్పెదను. 36. ప్రాయశ్చిత్తము జేసికొనువాడు ప్రాతఃకాలమున లేచి శౌచాదికృత్యముల నిర్వర్తించి విధ్యుక్తముగ స్నానసంధ్యాదులనుజేసి శుచియై వంశస్థులకు మరియు నితరులగు వారలలో శుద్ధులును ఆచార

**తదాజ్ఞయా హరికృత్వా మృదా హేమ్నోపలేనవా**
**సంపూజ్యం తం హరిం పుష్పైర్మృదువైస్తులసీదలైః 38**

**హేమపుష్పేన వా వస్త్రంనిధాయాసనముత్తమం**
**అర్ఘ్యపాద్యాదికాన్ దత్వా పునస్స్నానం సమాచరేత్ 39**

**యథాశక్తి యథాహోమమంత్ర తంత్రం ద్విజాజ్ఞయా**
**కాపిలేన ఘృతేనైవ హునేదేవమతంద్రితః 40**

**యథా శ్రుతార్థ గ్రాహిణ శ్చాన్యే, 36.37. హరిం కృత్వా మృదా హేమ్నోపలేనవేతి వాశబ్ద ఆపద్విధానమనుగృహ్ణాతి. నహి మార్తికీప్రతిమా గృహిభిరారాధ్యతెగహేషు, తథాஉ నను శాసనాత్, నాపిశైలీ నిషిద్ధత్వాత్, ఆత్మార్థే శైలజం బింబం దారవం చాపి నార్చయేదిత్యాదినా, కింతు లోహజస్త్వేవ బంబస్య లోహజం శుభదం బింబం శ్రేష్ఠంప్రోక్తం గృహార్చన' ఇతి భృగుణా గృహిభిర్గృహేష్వారాధ్యత్వోక్త్యా హేమ్నేత్యయం త్రిషూక్తేష్వేష్వాఘపత్వక్షత్వేన పరి గృహ్యతే నహి యఃకోపి లోకేஉ వైఖానస పూజితం దేవం నమస్కృత్య భగవదాలయాది నిర్మాపయిత్వా దేవంతత్ర మృదాహేమ్నోపలేన వా కారయిత్వా ప్రతిష్ఠాప్య తస్య క్షేత్రారామాది**

సంపన్నులును వేదశాస్త్ర పారంగతులును అగు విప్రులను బిలచి వారిని దేశానుసారముగ మృదముచే గాని సువర్ణముచే గాని శిలచేగాని భగవ ద్విగ్రహమును నిర్మింపజేసి యుంచుకొని ఆ విగ్రహమునపుడు యథా శాస్త్రముగ ప్రతిష్ఠింపించి యావిగ్రహమును పుష్పముల చేతను మృదుళములగు తులసి దళముల చేతను గాని హేమపుష్పముల చేతనుగాని పూజించి వస్త్రము నాసనము సమర్పించి యర్ఘపాద్యాదుల నిచ్చి యావలతిరిగి స్నానము జేయునది. 39. యథా శక్తిగ ద్విజాజ్ఞననుసరించి హోమములను మంత్రోచ్చారణ మును తంత్ర నిర్వహణమును విధ్యుక్తముగ జేయవలెను. కపిలమగు గోవుయొక్క ఘృతముచే నీక్రింది మంత్రములచే

గద్యం.ఓం నమోభగవతే వాసుదేవాయేత్యనేన మంత్రేణాష్టావిం
శత్యుత్తరశతాహుతీర్హుత్వా తమేవ ద్వాదశాక్షరమనుం
శతవారం జప్త్వాఽణోరణీయానితి మంత్రం సకృజ్జప్త్వా
పురుషసూక్తం పఠిత్వా "మృత్తికేహనమే పాప"
మితి మృత్తికాస్నానం కృత్వాయథాశక్తి బ్రాహ్మణాన్
భోజయిత్వా విష్ణుసన్నిధిం గత్వా మయా సమర్చితో
విష్ణు రవైఖానస పూజితః తం పాపం దేవదేవేశ

---

**ప్రతిపాదితుమీశ్వరో భవతీతి సందిహ్య తాదృశం కల్పనాం సంపత్పక్షం వ్యవస్థాప్య తత్రాపి హేమ్నేతి కేవలోక్త్యా గృహార్చా బింబమాత్రకరణానుమత్యా ఆవత్పక్షోఽనుగృహీతః. తతోఽపి సులభాం విధామనుమన్యతె ఉపలేన వేత్యయం వా శబ్దఇతి భావః, స్థండిల జలకుశ కూర్చాదయో భగవన్మూర్త్యావాహనాధారా ఇతి శ్రీశాస్త్రేస్పష్టం ప్రతిపాదనాద్ధృదయా దర్కమండలాద్వా యదోక్త యమనియమాదియుత స్సన్ భగవన్తం కుశకూర్చాదిష్వావాహ్య తద్బుద్ధ్యా తత్ర ప్రతిమాసూక్తం సర్వమప్యుపచారజాతం నిర్వర్త్య చానంతరముద్వాసయేదశక్త ఇతి పర్యవసన్నోఽర్థః. అముమేవార్థం పునర్వైఖానన విధానేనాన్యత్ర పూజితం**

---

హోమము జేయునది. 40. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' యను మంత్రముచే నూటయిరవ దెనిమిది మారులు హోమము చేయవలయును. పిమ్మట నామహోమంత్రమునే నూరుమారులు జపియినిచి 'అణోరణీయ'నను వాక్యమును పురుష సూక్తమును ఒక్కొక్కమారు శాస్త్రోక్తవిధానముగ మృత్తికా స్నానమును నొనరించి యథాశక్తిగ బ్రాహ్మణభోజనమును చేయించి తిరిగి విష్ణు సాన్నిధ్యమును సమీపించి 'ఓదేవదేవా, అవైఖానసునిచే యారాధింప బడిన విష్ణుదు నాచే యర్చించబడెను. ఈ పాపమును ఓ పురుషోత్తమా! నీవు క్షమింపుము అని ప్రార్థించి తిరిగి యెన్నడు గాని వైఖానస విధానముచే యారాధింపబడు విష్ణునారాధించవలయునని మరీచిమహర్షి చెప్పుచున్నాడు.

క్షమస్వ పురుషోత్తమ ఇత్యనుమాన్య పునర్వైఖ్యానస
విధానేన్యాత్ర విష్ణుమర్చయేదిత్యాహ భగవాన్మరీచిః 41

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
దేవలపూజానిషేధవిస్తరః నామ పంచమో౽ ధ్యాయః

**విష్ణుమర్చయేదిత్యుత్తరవాక్యం ప్రసూత ఇతి ద్రష్టవ్యం సూక్ష్మదర్శిభిః గద్యం కిమిదం విధీయతే భగవద్యజన జపహోమాద్యనంతరం మృత్తికా స్నానం విప్రతిషిద్ధత్వాత్తాదృశ స్నానస్య తదామృత్తికాస్నానాదిభిశ్శుద్ధస్సైవ. జపహూామ భగవద్యాగాదీనాం కర్తవ్యత్వ సామంజస్యాచ్చ బలీయస్త్వా దర్థస్యాఘ మర్షణ స్నానమిదం పూర్వమేవ విధీయత ఇతి వక్తుం న్యాయ్యం మయా సమర్థిత ఇత్యాది క్షాన్తిరియం శ్రియఃపతేరనవధికాయత్సకృత్ప్రసన్నమపి త్రాయతె మహతోభయాది త్యనేన ప్రార్థనా శ్లోకేనస్పష్టమవసీయతే అత్రాస్మి న్నాధ్యాయే దేవలపూజా నిషేధక మితి వృత్తమవైఖానస పూజిత భగవద్బింబ సేవన ప్రాయశ్చిత్తం చ ప్రతిపాదితం ఆహత్యశ్లోనాం సంఖ్యా చత్వారింశత్.40. గద్యంచైకం నాతిదీర్ఘం అస్మిన్ సర్గే గద్యేన పద్యానాం నసర్గో దృశ్యతే. తం పాపం దేవదేవేశ క్షమస్వ పురుషోత్తమ, ఇత్యనుమాన్య పునర్వైఖానస విధానైనాన్యత్ర విష్ణుమర్చయేదిత్యాహ భగవాన్మరీచిః**

**పంచమాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

(భగవానుడు భక్తసులభుడనియు పాపాత్ముడొక్క పరి పశ్చాత్తప్తుడై తన పాపములను తనయెదుట నొప్పుకొని క్షమింపుమని వేడినంతట క్షమించు ననియు ఈశ్లోకము పరమ పురుషుని క్షమావిశేషమును బోధించుచున్నది.)

**ఇది యార్షమగు శ్రీవైఖానస శాస్త్రమున మరీచిప్రోక్తమగు నానంద సంహితయందు దేవలక పూజా నిషేధము దేవలకపూజితుడగు హరిని సేవించుటయను మహాపాప వివరమును తత్ప్రాయశ్చిత్తమును నను నంశములుగల పంచమాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.**

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 6. అథ షష్ఠోఽధ్యాయః

సూత్రగణనమ్

మరీచిః

అథాతస్సూత్రగణనం వ్యాఖ్యాస్యామః
బోధాయనీయమాపస్తంబీయం సత్యాషాఢం గార్గేయిన 1

---

**సంస్కృతవ్యాఖ్యా**

**అథ సింహావలోకనేనాయమారభ్యతే సూత్రగణనం షష్ఠోధ్యాఽయః. ఉక్తం హి ద్వితీయే శాఖానుక్రమణాఽధ్యాయే వేదస్యాఖండత్వం తస్య కృష్ణద్వైపాయనేన విభక్తత్వం తద్విభాగవిధానంచ, అనూద్యతేచా యం శ్రీవిష్ణుపురాణే, తథాహి వేదద్రుమస్య మైత్రేయ శాఖాభేదాస్సహస్రశః, నాశక్యో విస్తరో వక్తుం సంక్షేపేణ శ్రుణుష్వ తత్. ద్వాపరే ద్వాపరే విష్ణుర్వ్యాసరూపీ మహామునే వేదమేకం సుబహుధా కురుతే జగతే హితః, వీర్యం తేజోబలం చాల్పం మనుష్యాణామవేక్ష్యచ, హితాయ సర్వభూతానాం వేదభేదాన్ కరోతిస ఇత్యాది సోఽయం వేదోమంత్ర**

---

ఆంధ్రతాత్పర్యం

కల్పసూత్రములయొక్క గణనమును చెప్పుచున్నారు. 1. బోధాయనీయము, ఆపస్తంబీయము, సత్యాషాఢము, గార్గేయమును, ఆగస్త్యము, శాకల్యము, ఆశ్వలాయనము, శాంభవీయము, కాత్యాయనమునను నీతొమ్మిది పూర్వ సూత్రములు 2. వైఖానసీయము, శౌనకీయము, భారద్వాజము, యాజ్ఞవల్క్యము, జైమినీయము, వాధూలము, మాధ్యందినము,

మాగస్త్యం శాకల్య మాశ్వలాయనం శాంభవీయం
కాత్యాయనమితి నవాని పూర్వసూత్రాణి 2

బ్రాహ్మణమితి ద్విధావిభజ్యతే, మంత్రశ్చ కర్మసు ప్రయోగకాలే పఠ్యమానం బ్రాహ్మణం చాత్ర తత్తత్కర్మసు పూర్వోదితాం స్తాంస్తాన్ మంత్రాన్విదధత్క్లిష్టాని పదాని వ్యాఖ్యాస్యతీతి సంప్రదాయః, నహి మంత్రస్యైకస్యానుపదమేకత్ర తచ్ఛాఖాయామేవ వా తద్బ్రాహ్మణం పఠ్యతే. కింతు దేశాన్తరే శాఖాన్తరేపి పఠ్యమానం సద్విశకలితం పరిదృశ్యతే అవిభక్తతా దశాయాం వేదస్య కృత్స్నవేదాధ్యాయినో మహాత్మాన స్తాదృశ వేదార్థంవినైవ సాధనాన్తరం బ్రాహ్మణైరేవ వాక్యైర్విధామాసురనాయాసేనైవ. కాలదోషేణతు యథా వేదవిభాగ ఆవశ్యకస్సంవృత్తస్తథా వేదార్థానాంచ సుఖబోధాయ లోకానుజిఘృక్షవః ప్రణినిన్యుః కల్పసూత్రాణి మహర్షయః, వక్ష్యతేచాగ్రే స్వయమేవ చతుర్వేదమూలానీతి తథాచోజ్జ్వలాయాం హరదత్తాచార్యోఽ పి. కల్పసూత్రకారాణా మియం ప్రయోగకల్పనా కుతస్త్వితి. న్యాయోపబృంహితాభ్యాం మంత్రబ్రాహ్మణాభ్యామితి వక్తవ్యం ఇతి. అత ఉక్తమే తేషాం కల్పసూత్రాణాం వేదాంగత్వం. శీక్షావ్యాకరణం ఛందోనిరుక్తం జ్యోతిష్యం తథా, కల్పశ్చేతి షడంగాని వేదస్యేతి వేదస్య తథాసాంగస్యైవ అధ్యేయత్వం చోక్తం సాంగచతుర్వేద తపోయోగాదృషిరితి శ్రీసూత్ర ఏవ, షడంగో వేదోధ్యేయ, ఇత్యాపస్తంబాచార్యా అపి అయం కల్పశబ్దః ఛందః కల్పశబ్దేన పర్యాయే ణాపస్తంబ సూత్రే వ్యవహృతస్తత్రోజ్జ్వలాయాం చాయం శబ్ద ఇత్థం వ్యాఖ్యాతః, ఛందో వేదః తత్కల్పయతీతి ప్రతిశాఖం శాఖాంతరాధితేనన్యాయ ప్రాప్తేన చాంగకలాపే నోపే తస్య కర్మణః ప్రయోగకల్పన యోపన్కురుత ఇతి ఛందః కల్పః కల్పసూత్రాణితి కల్ప్యతే

కౌండిన్యము. కాశికీయము, నను నీ తొమ్మిది యపర సూత్రములు 3. ఈ పదునెనిమిది. సూత్రములును వీనిని రచించిన పదునెనిమిది మందియును మాత్రమే సూత్రకారులు అని చెప్పబడుచున్నారు. 4. ఈ పదునెనిమిది సూత్రములును క్రమముగ నాయాసూత్రానుష్ఠాతలచే నాయా కర్మలయందు

వైఖానసీయం శౌనకీయం భారద్వాజం యాజ్ఞవల్క్యం
జైమినీయం వాధూలం మాధ్యందినం కౌండిన్యం కౌశికీ
యమితి నవాన్యపరసూత్రాణి 3

ఏతా న్యష్టాదశాష్టాదశసూత్రకారాశ్చేతి 4

పూర్వసూత్రాణ్యపరసూత్రాణి ప్రయోక్తవ్యానీతి 5

ఏతాని చతుర్వేదమూలాని విష్ణుసంబంధీని 6

**స్సామర్థ్యవాచినో వ్యుత్పన్నోఽయం కల్పశబ్దః, సామర్థ్యంచేహ వేదార్థ జ్ఞాపకత్వమేవ, తాదృశ సామర్థ్య జనకం శాస్త్రం సౌలభ్యవద చ్ఛందోబద్ధమేవ ప్రణీయమానం కల్పసూత్రం భవతి అల్పాక్షర మనందిగ్ధం సారవద్విశ్వతోముఖం అస్తోకమనవద్యం చ సూత్రం సూత్రవిదో విదురితి సూత్రలక్షణ మభియుక్తా ఆహుః ఇదమపి కల్పసూత్రం శ్రౌతస్మార్తభేదేన ద్వివిధం భవతి. శ్రౌతం త్రేతాగ్ని పంచాగ్ని కర్మ విధాయకం స్మార్త మేకాగ్నికర విధాయకం తత్రస్మార్తంచ ద్వివిధం గృహ్యామౌర్ధ్వ దైహికంచేతి క్రమాత్స్మార్తంపూర్వాపర కర్మవిధాయకం భవతి. తత్రైవ ధర్మోఽ పిప్రా యశోవ్యాఖ్యా యతే ఇత్థంశ్రౌతస్మార్తస్వరూప భాగద్వయ విశిష్టానాం సూత్రాణాం ప్రామాణ్యకథనాయ సూత్రగణనం వ్యాఖ్యాస్య త్యథేతి. 1. బోధాయన మాపస్తంబం నత్యాషాఢం ద్రాహ్యాయణమిత్యపి పాఠః, 2. వైఖానస మితిపాఠః, 3. అనేకేషాం సూత్రాణాముక్తదండ కాపరితానాముపలభ్యమాన పాఠప్రవచనానాం వ్యావృత్త్యర్థ మిత్థం పరిగణ్యతే ఏతానీతి ఏతాన్యష్టాదశైవ సూత్రాణితథా సూత్రకారశ్చాష్టాదశైవ తథా సత్యన్యేషాం సూత్రకారాణాం తత్ప్రణీతానాం చ సూత్రాణాం కాగతిరితి**

వినియోగింపబడదగినవి. 5. ఈపదునెనిమిదింటిలో క్రమముగ పూర్వ సూత్రములు తొమ్మిదియు, నభ్యుదయ ప్రతిపాదకములగు చతుర్వేద మూలములు అపర సూత్రములు తొమ్మిదియు నిశ్శ్రేయసప్రతి పాదకములగు నుపనిషత్తులను గూడ మూలముగ గలిగి విష్ణుసంబంధములైనవి. 6. అనగా

**పూర్వసూత్రాణి శారీరాణి సామాన్యాని భవంత్యుత్తర సూత్రాణి వైఖానసాదీని శారీర దైవికోభయకర్మ ప్రతిపాదకానీతి. 7**

**చేదుచ్యతె. ఆర్త్విజ్యేతావద్యథా యాజకానాం గోత్రనియమస్తథా సూత్ర నియమోపి వక్తుం శక్యతే, యథా ప్రస్తోతారం వైఖానస, తథోక్త దండకపరితాష్టాదశ సూత్ర సంస్కారసంస్కృతా ఏవ యథా యథమష్టా దశస్వార్త్విజ్యేషు నియుజ్యత ఇతి సూత్రాణామష్టాదశత్వం నియమ్యతే. నహ్యస్తి యాజకఃకోఽ ప్యేకోనవింశః యజమానస్యతు నసూత్ర నియతిం తస్య సర్వసూత్రసాధారణ్యస్యాభ్యుపగతత్వాత్. తస్మాదన్యేషాంతత్తత్సూత్రాణి కేవలం తత్తదనుయాయిషు ప్రక్రియావైచిత్ర్యమాత్ర బోధకాని, సూత్రైక్యేపి వంశభేదేన దేశభేదేన చాచార భేదస్యాద్యాపి పరిదృశ్య మానత్వాత్ అస్తు తాని వేదాను బంధీని మావేతి నాత్ర తత్ప్రామాణ్యవిచారస్యావ కాశః ఏతానేదం పరిగణనముపలక్షణమన్యేషాం సూత్రాణామపీతి వదన్తః ప్రత్యుక్తా ఇతి కేచిత్. ఏతాన్యేవ పరిపూర్ణరూపాని పరిగణితానీత్యన్యే 4. తేషాం సూత్రాణాం ప్రయోజనమాహ పూర్వేతి పూర్వానూత్రాణ్యపరసూత్రాణిచ యథార్హ కర్మసు తైస్తైః ప్రయోక్తవ్యానీ త్యర్థః 5. కిమిదం పూర్వసూత్రాణ్యపరసూత్రాణీత్యుక్తం సూత్రేషు పౌర్వాపర్య మితి విచారేత్వేతే పక్షాస్సంతిష్ఠంతే. క్రమాత్పూర్వాపరకర్మ ప్రతిపాదకానీ పూర్వాపరసూత్రాణి త్యేకః, పూర్వాపర (పశ్చిమ) దేశ వ్యవస్థిత ప్రవృత్తానీత్యన్యః పూర్వాపర కాలప్రణీతానీ త్యపరః పక్షత్రయ వాదినో ప్యేతే నవానీతి సంఖ్యావాచిత్వే ప్రయోగసాధుత్వమార్షత్వేణ సమాదధతి. అస్త్యేవ సూత్రగణన స్యాగ్నివైశ్యసూత్రే ప్రతిపాదితస్య కేషాంచిదుపస్కరణమిత్థమపి పరిదృశ్యతే. తద్వ్యాఖ్యా నోపన్యాస స్యేహానపేక్షితత్వేపి ప్రసంగాన్మతాంతరప్రదర్శనార్థం కించి దివ విలిఖ్యతె నవానీతి**

పూర్వ సూత్రములు శ్రౌతస్మార్తకర్మమాత్ర ప్రతిపాదకములగుటచే సామాన్య ములును అపరసూత్రములగు వైఖానసము మొదలగునవి. శారీరదైవికోభయ కర్మ ప్రతిపాదకములగుటచే య సామాన్యములును అగుచున్నవి. 7.

"యజ్ఞోవై విష్ణురితి శ్రుతిః" తద్విష్ణో రేవ యాగప్రపంచ
స్సవిస్తరమస్మిన్వైఖానసే సూత్రే ప్రతిపాదితం తదుత్త
రత్రవక్ష్యతే. 8

నవశబ్దస్యార్వాక్కాలికత్వమర్థముక్త్వా పూర్వాపర శబ్దయోర్దేశం కాలంవా విశేష్కృత్య నవీన పూర్వ కాలిక సూత్రాణి నవీనాపరకాలిక సూత్రాణీ త్యాద్యర్థముక్త్వాపురాణ పూర్వకాలిక పురాణాపరకాలిక సూత్రాన్యపి కానిచ దుపకల్ప్య వక్తునవానీతి నవశబ్దస్య సంఖ్యావాచిత్వే ప్రయోగ సాధుత్వస్య పూర్వోక్తానుగతిక సమాధి దుష్టతాం పరిహరన్తి, పురాణసూత్రకల్పనాదోషం త్వష్టాదశ సంఖ్యాయా ఉపలక్షణత్వేన చ పరిజిహీర్షన్తి (అస్మిన్సూత్రే కంఠరవేణాష్టాదశేతి సూత్రాణాం పరిగణనాన్తాయం శంకావసరః తథాపి నవీనాన్యేతేఽ ష్టా దశసూత్రాణి నవీనపూర్వాణి నవీనాపరాణిచాహత్యాష్టాదశే త్యుత్తరసూత్రే తాని సంకల్పితాని అన్యథా నవక ద్వయమష్టాదశైవ సంపద్యత ఇత్యష్టాదశోక్తిర్వైయర్థ్యమాపద్యేతే త్యాదీనాం విషయాన్తరాణామత్రాపి శక్యోత్థాపనాదయమపి పక్షస్సూచితః పురాణసూత్రాణాం వివిచ్య కుత్రాప్యనుపన్యాసాత్సంప్రదాయాచ్చ యథా శ్రుతపవార్థో మనోరమః కించ మరీచేర్మహర్షిపుంగవస్యాయం విలక్షణః పంథాః యదసంశయం వివృణోత్యర్థాం త్స్వయమేవేతి విశ్వసత్యచార్యా ఇతి విరమ్యతే తత్రైతేషు పక్షేషు జాగ్రత్సుస్వాభి ప్రేతమార్థమాహైతానీతి చతుర్వేదమూలాని తదర్థమాత్ర ప్రకాశకాని పూర్వసూత్రాణి బోధాయనాదీని భవంతి, విష్ణుసంభధీని చాపరసూత్రాణి అకారేణోచ్యతేవిష్ణురిత్యకారస్య విష్ణువాచత్వాదపరాణి విష్ణుసంబంధీనీ త్యవయవార్థోఽ ప్యత్ర సుష్ఠూపపద్యతే. 6. ఉక్తమేవార్థం స్వయం వ్యాఖ్యాస్యతి పూర్వసూత్రాణీతి. పూర్వసూత్రాణి శారీరాణి అభ్యుదయమాత్ర

విష్ణుడు యజ్ఞస్వరూపుడు అను శ్రుతిచే అట్టి విష్ణుని యజింపదగిన విధి యంతయు సవిస్తరముగ నీవైఖానస శాస్త్రమందుపపాదింపబడియున్నది. ఆ విస్తరము పైన జెప్పబడును. 8. దీని యర్థమేమనగా పూర్వసూత్రముల

తస్మాద్ద్వయోర్యోగే పూర్వసూత్రోక్తేన" జ్యోతిష్టోమే
న స్వర్గకామో యజేతేతి శ్రుతిరర్థవతీత్యైహికాము

ప్రతిపాదకత్వేన సామాన్యాని భవంతి. ఉత్తరసూత్రాణ్యపరసూత్రాణి వైఖానసాదీని శారీరదైవికో భయకర్మ ప్రతిపదకాన్యభ్యుదయ నిశ్శ్రేయసోభయకర్మ ప్రతిపాద కత్వేనాసామాన్యాని భవంతీతి. తత్ఫలితం పూర్వాపర శబ్దయోస్సామాన్యత్వ మసామాన్యత్వం చ క్రమేణార్థ ఇతి. 7. తత్రైతేషాం సూత్రాణాం అసామాన్యత్వే శ్రౌతమేవ ప్రమాణం దర్శయతి యజ్ఞ ఇతి ఏతేషాం వైష్ణవత్వేకిమస్య వైష్ణవయాగస్య వైఖానసాదిషు నవసు సూత్రేషు సాధారణ్యేవైకరూప్యేణప్రతిపాదనముతాన్యోన్యం వైలక్షణ్యేనేత్యాశంక్య వైఖానససూత్రస్య సర్వేభ్యో౽ న్యేభ్యో వైలక్షణద్యోత నాయాహాస్మిన్ వైఖానసేసూత్ర ఇతి. వక్ష్యతే చాగ్రే, ఐహికాముష్మిక ఫలవంత్యాచార్థాణీత్యాదినా వైఖానససూత్రస్య సర్వాతిశాయిత్వంస్వయమేవ. అత్ర వచనాని యధాస్కాందే, వైఖానసీం మహాశాఖాం స్వసూత్రే వినియుక్తవాన్. పద్మభూః పరమోధాతా తస్మిన్నారాధనత్రయం ఉక్తవాన్నిగమార్థానామాచారం ప్రవిభాగశః' ఇతి తథా పురాతంత్రే భృగుః దేవానాం వ్యసనాదర్వాక్స్వారూపం మిళితం తు యత్. తాంతు వైఖానసీం శాఖామితి వేదవిదోవిదుః. తాంతు వైఖానసీం శాఖాం వ్యాసస్తు భగవాన్మునిః ఇతి తత్రైవాన్యత్ర, వైష్ణవం సూత్రమేతద్ధి సర్వసిద్ధికరం పరం. ఆద్యత్మాత్సర్వ సూత్రాణాం వైష్ణవత్వాచ్చ సర్వశః, మయానువర్తితం. తద్వత్కాశ్యపాత్రిమరీచిభిరితి అస్యామే వానందసంహితాయాం, వేదానాం వ్యసనాద్యంత్విత్యాది. బ్రహ్మవైవర్తే శ్రుతీనామాదిభూతాతు శ్రుతిరేకాయనీయథా తత్సాన్నిధ్యా ద్యధా యస్యాం నిషణ్ణో భగవాన్హరిః వ్యూహానామాదిభూతస్తు వాసుదేవో యథాపరః, త్రిమూర్తీనాం యథా విష్ణుశ్శివానాంతు సదాశివః, ధర్మాణాం వైష్ణవోధర్మ స్మృతీనాం మానవ స్మృతిః, విప్రాణాం వేదవిదుషాం యథా వైఖానసో వరః, సూత్రాణాం తత్ప్రణీతంతు యధాశ్రేష్ఠతమం స్మృతం తథైవ పుష్కరోరాజం స్త్రీర్థానా ముత్తమోత్తమ' ఇతి విస్తరస్త్వన్యత్ర ద్రష్టవ్యః అన్యాన్యపి సహపఠితాని శౌనకియాదీన్యష్టాపి సూత్రాణి తద్ధర్మ ప్రాచుర్యవంతీతి

ష్మిక ఫలవంత్యాచారాణి సర్వే వైఖానస సూత్రోక్త విధినా
సర్వాణి సమాచరంతీత్యాహ భగవాన్విఖనాః. 9

**పశ్చాత్పారితానీతి జ్ఞేయం. వచనాత్. 8. తస్మాదుక్త విధయోర్ద్వయో పూర్వాపరసూత్రయోర్యోగే అర్థనిర్ణయే ప్రసక్తే పూర్వసూత్రోక్తేన ప్రయోగేణ చత్వారోవేదా అర్థవన్త స్సంజాయన్తే కిముచ్యతే. భగవతా విఖనసా దైవికమపి శాస్త్రం ప్రణీతం యద్దైవికసూత్రశబ్దానుశబ్దితం? ఇతి శంకాయా ఉత్తరత్ర మూలఏవ సమాహితత్వాద్గ్రంథవిస్తరభయాదత్ర న ప్రస్తూయతే, కించ పూర్వసూత్రాణి చతుర్వేదమూలానీత్యుక్త్వా తత్రోత్తర సూత్రాణా మాకరస్యానుక్తిదోషోప్యనేన పరిహ్రియతే ఐహికాముష్మి, కేతి యధాపూర్వాణి చతుర్వేదమూలాని తధోత్తరాణి వైఖానస శాస్త్ర మూలానీతి అత్ర, వైఖానస సూత్రోక్తవిధినేత్యస్య వైఖానసశాస్త్రోక్త విధినేత్యర్థః, వైఖానస సూత్రస్యాపి వైఖానసశాస్త్ర ప్రతిరూపత్వా దవిశేషేణాపర సూత్రాణాం వైఖానసశాస్త్ర మూలకత్వం నిరబాధం సిద్ధ్యతీతి కేచిత్. ఐహికాముష్మిక ఫలవంత్యాచారాణి వైష్ణవయాగాదీని శాస్త్రబోధితాని సర్వేఽ పిజనా సూత్రగోత్ర నియమ మనాదృత్య సర్వాణి వైఖానససూత్రోక్తేన విధినా సమాచరంతీత్యాహ భగవాన్విఖనాః. 8. సూత్రమితి కల్పసూత్రం గృహ్యతే. అస్మిన్నధ్యాయయే**

వలన చాతుర్వేదికములగు విధానములన్నియు సార్థకములగుచున్నవి. ఐహికా ముష్మిక ఫలమునిచ్చు నాచారములన్నియు తుల్య న్యాయముగ వైఖానస శాస్త్రమునందు మాత్రమే చెప్పబడియున్నవి. గావున సమస్త సూత్రానుష్ఠాతలను ఆసూత్రోక్తమగు విధి ననుసరించి సర్వకార్యముల నాచరింతురని భగవానుడగు విఖనోమునీంద్రుని యాదేశమైయున్నది.

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
సూత్రగణనం నామ షష్ఠోஉధ్యాయః

---

**వేదోపకారక కల్పసూత్రాణాం గణనం తేషాం ద్వైవిధ్యం వైఖానససూత్రస్య సర్వసూత్రాదిమత్వం సర్వసూత్రోపజీవ కత్వమిత్యంశాః ప్రతిపాదితాః ఆహత్య గద్యనవకమత్రోక్తః,9.**

**షష్ఠాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

---

ఇది యార్షమగు శ్రీవైఖానసశాస్త్రమున మరీచిప్రోక్తమగు నానంద సంహితయందు పదునెనిమిది కల్పసూత్రముల గణనము, ఆ కల్పసూత్ర ములయందలి ద్వైవిధ్యము అందు వైఖానస సూత్రముయొక్క అతిశయము, సర్వసూత్రోపజీవకత్వము నను షష్ఠాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తము.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 7. అథ సప్తమోఽధ్యాయః

శంఖచక్రప్రతిష్ఠావిధిః

అథ శంఖచక్ర ప్రతిష్ఠావిధిః 1
చక్రశంఖౌ సువర్ణాదినా కారయిత్వా పంచామృతైరామ్లా
దినా సంశోధ్య 2

---

**సంస్కృతవ్యాఖ్యా**

**ఉక్తం హి షష్ఠాఽధ్యాయే శ్రీవైఖానససూత్రస్యాద్యత్వేన వైష్ణవత్వేన చ సర్వసూత్రోత్తమత్వ మనియమేన సర్వైరనుష్ఠేయత్వం చ, ఏక ఆసీద్యజుర్వేద ఇత్యుక్తవిధయా కదాచిదవిభక్తాయా వేదరాశేర్యజురాఖ్యాయాస్తాంతు వైఖానసీం శాఖాం యజుర్వేద తరోర్విదురిత్యాదినా (వైఖానసత్వముక్తమిత్యాదినా) ఉ స్యాద్యత్వం ప్రసంగాద్ద్వితీయాధ్యాయ ఏవ సంక్షేపతః ప్రతిపాద్య వైష్ణవత్వహేతుమపి విష్ణుసంబంధినీత్యాదినా(షష్ఠే) ప్రతిపాదితం. తత్ర తాదృశస్య సంబంధస్య**

---

ఆంధ్రతాత్పర్యం

భగవదసాధారణ లాంఛనములును వైష్ణవత్వ సిద్ధి ప్రదములనగు శంఖ చక్రముల ప్రతిష్ఠను చెప్పుచున్నాను. 1. చక్రశంఖములను సువర్ణము మొదలగు లోహముచే శాస్త్రోక్తములగు లక్షణములచే గూడినట్లు నిర్మించి పంచామృతముల చేతను అమ్ల (పులుపు) పదార్థములచేతను యథావిధిగా శోధించబడిన శంఖచక్రములయందు భగవద్దివ్యాయుధరూపముతో మూర్తి

శంఖచక్రయో ర్మూర్త్యావాహనార్థం ప్రతిష్ఠాకర్మణి 3
అంకురార్పణం లౌకికాగ్నావాఘారం వాస్తుహోమం
(హుత్వా) పర్యగ్ని పంచగవ్యాభ్యాం (తౌ) సంశోధ్య
పుణ్యాహం కృత్వా జలే గవ్యే కుశోదకే చ ప్రత్యేకమధివాస్య

---

**బహుప్రకారసాధ్యత్వమాశంక్య సర్వానుగతమేకం విలక్షణం సంబంధం వైష్ణవ లాంఛన లాంఛితత్వం సిద్ధవత్కృత్య తల్లాంఛన సాధనయోః ప్రాధాన్యవతోశ్చక్రశంఖ యోర్ధారణావిధౌ ప్రసక్తే స్తయోశ్చక్రశంఖయోః ప్రతిష్ఠాం వ్యాఖ్యాస్య త్యథేతి. ప్రతిష్ఠాహి సంస్కారస్సమూర్తస్య పూజార్హతాపాదకః, సచమృద్దా రూపలాది నిర్మితాసు శాస్త్రీయప్రతిమాసు విధీయతే. ప్రతిష్ఠావిధిః. ప్రతిష్ఠాప్రకారః, వ్యాఖ్యాస్యత ఇతి శేషః, విధిర్విధాన ఇతి కోశః. 1. సువర్ణాదినేత్యాదిశబ్దేన రజతతామ్రాదయో లోహ విశేషా ఏవాత్ర గృహ్యన్తే సువర్ణశబ్దో పాదానస్వారస్యాత్. నిర్మాపణేచ మానోన్మాన ప్రమాణాదీని చక్రశంఖయో రన్యత్రోక్తానీహానుసంధేయన్తే. దృష్టాఽ దృష్ట సంస్కారౌహిక్రమా దామ్లాది శోధనం పంచామృతాది శోధనంచ. 2. చక్రశంఖయోరాధారయోః ప్రతిమారూపిణోః ప్రతిష్ఠాప్యమానయోస్తదభిమానినో దైవతయోర్మూర్తిమతోశ్చక్రశంఖయోశ్శక్తిసాన్నిధ్యార్థం క్రియమాణో హి శాస్త్రీయ స్సంస్కారః ప్రతిష్ఠాశబ్దవాచ్య ఇతి శంఖచక్రయోర్మూర్త్యావాహన సిద్ధ్యర్థం ప్రతిష్ఠాకర్మణీత్యనేన స్పష్టతరమపపీయతే. ఆవాహనం హినామ సర్వవ్యాపినోఽ**

---

వంతములగు శంఖచక్రములయొక్క శక్తియావహింపబడుటకై ప్రతిష్ఠా సంస్కారమును జరుపుటలో (యీ క్రింది విధానమునను సరింప దగి యున్నది.) అంకురార్పణము లౌకికాగ్నియందాఘారము వాస్తుహోమమును జేసి పర్యగ్ని పంచగవ్యములచే నా శంఖచక్రములను పరిశోధించి పుణ్యాహమును జేసి ప్రత్యేకముగ జలము, పంచగవ్యము, కుశోదకము వీనియందు (యథాశక్తిగ) నధివాసముచేసి ఆయామంత్రములచే

తత్తన్మంత్రేణాక్ష్యున్మేషాదికారయిత్వా గోధాన్యాజ్యా
దిదర్శయిత్వా శుద్ధోదకైస్సంస్నాప్య ఖండస్ఫుటిత కాళ
రహితం నవకుంభం సంగృహ్య తంతునాపరివేష్ట్యాద్భిః
ప్రక్షాళ్యాద్భిరాపూర్య పంచరత్నం సువర్ణం పంచాయుధాం
శ్చనిక్షిప్య శంఖచక్రయో రభిముఖే ధాన్యపీఠే కుంభం

---

**సంభిన్నస్యేశ్వర స్యతేజోసోఽ ధవా తద్విశిష్టస్య తత్తద్దేవతావిశేషస్య వా కార్యార్థం క్వచిదధికరణేఽ భివ్యక్తి సంపాదకం కర్మేతినిరుక్తం తచ్చాధికరణ వైలక్షణ్యాత్కార్య వైజాత్యాచ్చ విభిద్యత ఇతి విస్తరస్తు తత్ప్రకరణే వక్ష్యతే ఉక్తమావాహనం ప్రాస్తౌషీద్యధా ఖిలాధికారే భృగుః మంత్రపూతేన తోయేన కూర్చాక్షత సమన్వితం. సుపుష్పం ప్రణిధిం పూర్య (ఆర్షః ప్రయోగః) పాణిభ్యాం తత్సముద్ధరేత్ నిష్కలం సకలం దేవం సర్వవ్యాపినమవ్యయం. ధ్యానమంధేన సంమంధ్య ప్రణిధ్యప్సు నివేశయేత్. తతస్తత్తోయమాదాయ తేన కూర్చేన మంత్రవిత్ బింబస్యమూర్ధ్ని**

---

నేత్రోన్మీలనము గోధాన్యాజ్యాదిదర్శన ద్రవ్యముల జూపి శుద్ధోదకములచే స్నపనము జేసి ఖండస్ఫుటిత కాల రహితమగు నవతంతువును దెచ్చి తంతువుచే వేష్టనముజేసి ఉదకములచే క్షాళనముజేసి జలమును పూరించి యందు పంచరత్నములు సువర్ణము పంచాయుధములు వీని ఉంచి శంఖచక్రముల కభిముఖముగ ధాన్య పీఠమునందు కుంభము ఉంచి అంతట యాచార్యుడుత్తరాభిముఖుడై శంఖచక్రములను ధ్యానించి పూర్వోక్త కుంభమునందలి జలమున నావాహనముజేసి ఆ కుంభమును శయ్యావేది యందు ఉంచి శంఖ చక్రములను సప్తకలశములచే స్నపనము చేసి వస్త్రాదులచే నలంకరించి శయ్యావేదికయందు ధాన్యములపై పంచశయనముల నాస్తరణముజేసి యాకుంభమును శంఖచక్రములను

సన్యస్యాచార్యశ్చోత్తరాభి ముఖోభూత్వా చక్రశంఖౌ
ధ్యాయన్ కుంభేऽంభసి సమావాహ్య తత్కుంభం శయ్యా
వేద్యాంనిధాయ సప్తభిః కలశైశ్చక్రశంఖావభిషిచ్య వస్త్రా
ద్యైరలంకృత్య శయ్యావేద్యాం ధ్యానోపరి పంచశయ
నాని చాస్తీర్య కుంభం శంఖచక్రే సమారోప్య ప్రతిస
రాం బంధయిత్వా తత్తన్మంత్రేణ శాయయిత్వోత్తరా

---

**సంప్రావ్యస్యాదావాహనవిగ్రహః నిష్కలే సకలం మధ్వా (క్ర్వాంతస్యాత్.) ధ్యానంస్యాత్కదవక్రియా విష్ణోరాయతనం హ్యేవ స్స ఏవ ప్రతిగృహ్యతే, తస్యైవ నూనవన్వేతా స్తస్మాత్తంహ్యప్సు సంస్మరేత్ యథాహ్యరణ్యామనల స్సర్వవ్యాప్యేకతో భవేత్. మథనాదేవ సందీప్త స్తద్వద్దేవేశ్వరో హరిః, సర్వగోऽపి జగద్వ్యాపీ ధ్యానమంథప్రబోధితః, భక్తానుకంపయా సోऽపి విభూతిం స్వాంసు విస్తృతాం, సంక్షిప్య చైకీ భవతి కలాపీవ కలాపకం, తస్మాత్తం నిష్కలంధ్యాత్వా సకలే మంత్రనంయుతం, ఏకత్ర స్మరణం యత్తదావాహన ముదాహృతం ఇత్యాది. శంఖచక్రయోర్మూర్త్యావాహన సిద్ధ్యర్థం ప్రతిష్ఠాకర్మణీతి తత్కర్మారంభే సంకల్ప ఉచ్యతే. 3. అంకురార్పణమిత్యారభ్య ఆసమాప్తేః ప్రతిష్ఠాః ప్రయోగస్సవిమర్శం**

---

అందుంచి ప్రతిసరబంధమునుజేసి ఆయా మంత్రములచే శయనాధివాసము సమర్పించి యుత్తరాచ్ఛాదనముజేసి హౌత్ర ప్రశంసనము గావించి ఆ యా మంత్రములచే నావాహనముజేసి జుష్టాకార స్వాహాకారములనొనర్చి యతోదేవాది వైష్ణవము భూమానంతోగ్రే, వంద్యోనఏష, అను రెండు చక్ర మంత్రములను చక్రగాయత్రిని, తన్మాయశోగ్రే, అస్మాదుపా స్యోసి అను రెండు శంఖమంత్రములను శంఖగాయత్రిని అష్టోత్తరశతముగ హోమముజేసి (రాత్రి శేషమును గడిపి) చక్రశంఖములను శయనమునుండి యుత్థాపనము జేసి యర్చించి శంఖచక్ర ప్రతిష్ఠకై నిర్ణయింపబడిన పీఠమునందు రత్నము

చ్ఛాదనం కృత్వా హౌత్రం ప్రశంస్య తత్తన్మంత్రేణ సమావాహ్య
జుష్టాకారం స్వాహాకారం చ కృత్వాతోదేవాది
వైష్ణవం భూమానన్తోఽగ్రే వంద్యోనఏష ఇతి ద్వౌ చక్ర
మంత్రౌ చక్రగాయిత్రీం తన్మాయశోగ్రేఽస్మాదుపాస్య
ఇతి ద్వౌ శంఖమంత్రౌ శంఖగాయత్రీం చాష్టోత్తరశతం
హుత్వా చక్రశంఖావుద్ధాప్యాభ్యర్చ్య పీఠే రత్నం సువర్ణం వా
నిక్షిప్య తస్మిన్ పీఠే శంఖచక్రే నిధాయ తద్బీజాక్షరం న్యస్య
తత్కుంభస్థాం శక్తిం శంఖచక్రయోరావాహ్యాయుష్య ప్రా

---

**ప్రతిపాదితః. అత్రాస్మిన్ ప్రయోగే యత్కించిదపేక్షితమప్యస్య మహాప్రతిష్ఠాయాః ప్రతిపదోక్తాయాఏవ వికృతిత్వాత్తతో ఽవసేయం. ఉక్తముపలక్షణం, సుదర్శన పాంచజన్య గాయత్ర్యానుపూర్వీచ గురుముఖాత్ జ్ఞాతవ్యా. 4. తాభ్యామిత్థం ప్రకారేణ సంస్కృతాభ్యామరిశంఖాభ్యామంకనం గర్భవైష్ణవేష్టాం పాయసేఽన్యత్ర ప్రపన్నస్య భుజమూలేఽన్యత్రాన్యస్మింశ్చ యథోపపాదమంకయేత్తథార్చయేదితి. అస్య తు ప్రతిష్ఠావిధేరైదంపర్యేణాప్రకరణే పాఠసామర్థ్యాత్తాభ్యామిత్యరిశంఖయో**

---

సువర్ణము పీనిని ఉంచి యాపీఠమునందు శంఖచక్రముల నుంచి బీజాక్షరముల లిఖియించి పూర్వోక్తమగు కుంభమునందలి శక్తిని శంఖ చక్రముల యందు యథావిధిగా నావాహనముజేసి ఆముష్యప్రాణయను మంత్రముచే ప్రాణ ప్రతిష్ఠనుజేసి ఆసనాద్యుపచారములచే యర్చించి హవిర్నివేదనముజేసి, 4. ఈ విధముగా సంస్కృతములగు శంఖచక్రంబులచే పాయసమందుగాని దేహమునందు గాని యథాధికారముగ నంకనము చేయగదినది.

ఱఇతి ప్రాణప్రతిష్ఠాంకృత్వాసనాద్యైరభ్యర్చ్య హవి
ర్నివేద్య.

తాభ్యాంమరిశంఖాభ్యామంకనం కుర్యాత్ 4

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
శంఖచక్ర ప్రతిష్ఠావిధిర్నామ సప్తమోఽధ్యాయః

---

ర్విశేషితత్వ సామంజస్యాచ్చ తాభ్యామేవాంకనం కుర్యాదితీతరయోగవ్యవచ్ఛేదోఽర్థోలభ్యతే. 5. అత్రాస్మిన్నధ్యాయే శంఖచక్రయోః ప్రతిష్ఠాప్రయోగ ఉక్తః. ఉక్తం కేవలం గద్యపంచకం5.

సప్తమాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా

---

ఇది యార్షమగు శ్రీవైఖానసశాస్త్రమున మరీచిప్రోక్తమగు నానంద సంహితమందు శంఖచక్రప్రతిష్ఠాప్రయోగ సరళియను సప్తమాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 8. అథాష్టమోఽధ్యాయః

చక్రాంకితత్రైవిధ్యవిచారః

భేదంచక్రాంకణస్యైవ ప్రవక్ష్యామి తపోధనాః
గర్భచక్రం న్యాసచక్రం తప్తంచక్రమితి త్రిధా 1

చక్రాంకణంచైవ మనూపదేశం తీర్థాదికం శ్రీ హరిభుక్తశిష్టం
ప్రదాతుమేకః ప్రభవత్యపాపో వైఖానసోజన్మని చక్రధారీ. 2

---

**సంస్కృతవ్యాఖ్యా**

**పూర్వత్రోక్తమేవ త్రివిధం చక్రాంకణమధ్యాయస్యోపోద్ఘాత ప్రసంగాత్పున రాహ సంక్షేపేణ భేదమితి 1. అత్రగర్భచక్రం బిభ్రాణానాం ప్రాశస్త్య మాహ చక్రాంకణమిత్యాదినా ప్రదాతుం భక్తేభ్య ఇతిశేషః అపాపోనిసర్గాత్పాపరహితః, యేనఖాఇతి శ్రుతిః, వైఖానస ఏకః ప్రభవతి. శాస్త్రతోఽధికారీ భవతీ త్యర్థః 2.**

---

ఆంధ్రతాత్పర్యం

ఓ తపోధనులారా! చక్రాంకణమునందలి విభేదమును చెప్పుచున్నాను. గర్భచక్రాంకణము, తప్తచక్రాంకణము, న్యాసచక్రాంకణము అని చక్రాంకణము మూడు విధములైయున్నది. 1. ఈ మూడు విధములలోను యే చక్రాంకణము నైనను మంత్రోపదేశమునైనను మరియు శ్రీవిష్ణునకు నివేదితములైన తీర్థప్రసాద చందనములతో, మాలాదులను అయినను భక్తుల ననుగ్రహించుటకు అట్టి గర్భవైష్ణవుడగుట చేతనే పరమపావనుడగు వైఖానసు

అథవిష్ణుబలేర్గర్భసంస్కారచక్రలాంచనం
ధృత్వా వైఖానసాగర్భే సంజాతా గర్భవైష్ణవాః 3

బ్రహ్మహత్యా సురాపాన స్వర్ణస్తేయాది కిల్బిషం
సామ్యాపత్తి, చిచ్ఛక్తిపరశేషము నను పాశుపతులయొక్కయు, అవిద్యానివృత్తి యను మాయావాదుల యొక్కయు, ఉపాధినివృత్తియను యాదవ భాస్కరుల యొక్కయు సకల వైశేషిక గుణోచ్ఛేదమను నైయాయికుల యొక్కయు కేవలాత్మానుసంధాననమను సాంఖ్యులయొక్కయు మతములు తత్త్వముగాదని స్పష్టపరుపబడినది. (గ్రంథవిస్తరభీతిచే వివరముల వ్రాయజాలనైతిని) 15.

కృతార్థోఽహం కృతార్థోఽహం కృతార్థోఽహం నసంశయః
ఇత్యుక్త్వా నందభరితో నిర్భరస్యన్యదాఽచరేత్ 25

**కుండికాయమానా స్తస్మిన్ క్షీయమాణాః పూర్యమాణాశ్చ సన్తః పరిభ్రమంతి, తత్ర పుణ్యకృతో ధూమరాత్ర్యపరపక్ష దక్షిణాయన షణ్మాస పితృలోకాకాశ చంద్రక్రమేణ స్వర్గలోక మధిరోహంతి అవరోహంతి చ చంద్రమసస్థానాదాకాశ వాయు ధూమాభ్ర మేఘాది క్రమేణ, తత్ర శ్రద్ధా సోమ వర్షాన్నరేతో మయీనా మా హుతీనాం విద్యుత్పర్జన్య పృథివీపురుషయోషితస్థానాని, వ్రాయికీచాత్ర పంచమాహుత్యపేక్షా. ద్రౌపదీ దృష్టద్యుమ్న ప్రభృతి ష్వదర్శనాత్. ఏవమపుణ్యకృతామపి స్వేదజాది శరీరేషు పంచమాహుత్య భావాచ్చంద్రప్రాప్త్యభావాచ్చ విద్వాంస్తు సర్వోఽపి మూర్ధన్యయా బ్రహ్మ నాడ్యా సుఖేన శరీరాన్నిష్క్రామన్నర్చిరహస్సీతపక్షోదగయనాబ్ద మరుదర్కేందు వైద్యుత వరుణేంద్ర ప్రజాపతి సంజ్ఞై రాతివాహికైః పురుషైః క్రమాద్యథా స్వందేశమతి వాహ్యమానో వైద్యుతే నామానవనామ్నా తేనైవ క్రమాద్వరుణాది సమీపన్నితస్తేన బ్రహ్మసమీపముపనీయతే. ఏషై వార్చిరాదిగతిః. కర్మణాం వినాశేహి సంసారతరణం, అర్చిరాది సంభూతాత్యాచ బ్రాహ్మప్రాప్తిః ఉత్క్రమణ ప్రభృతి చోత్తరోత్తర మతిశయితానంద శాలీ జాయతే ప్రాణేంద్రియాది మత్వాచ్చ భోగవిహార సంవాదా ద్యుపపత్తిః, అమానవకరస్పర్శాదారభ్య చాఽసౌ ముక్తః. తతః పూర్వస్సర్వో ప్యుపాయ వ్యాపారః, ఫలం పరమపదపర్యంకారోహణాదికం, తదాచాయమీశ్వర**

శిష్యునిట్లూరడించి యాచార్యుడు భగవానుని ధ్యానించి నిత్యార్చన విధానముగ నారాధనముచేసి గురుపరంపర ననుసంధానము జేసికొని 'ఓ భగవానుడా! నీవు నన్నెట్టివిధముగ కాపాడు చుంటివో నాసంబంధియగు నీచేతనునిగూడ నట్లే నీవు రక్షింపుము' అని భగవంతుని బ్రార్థించి పూర్వోక్తములగు శంఖచక్రములను గ్రహించి మృత్తికను గాని చందనమును గాని యరుగదీసి వానితో శంఖచక్రములకు లేపనముజేసి, భక్తవత్సలుడగు నాచార్యుడు శిష్యుని బాహుమూలములయం దంకనము జేయవలయును,

తతః ప్రభృతి లక్ష్మీశ కైంకర్యనిరతో భవేత్
ఆచార్యాగ్నౌ హునేద్ధోమం యతేశ్చక్రాంకణం యది 26

**ఇవాపహత పాప్మత్వ సత్యసంకల్పత్వాది విశిష్టోభవతి. తచ్చాన్య సమస్త ప్రతిబంధకాత్యంతికలయాదావిర్భూతం స్వాభావికం రూపం. తతః పరమస్య కదాచిదపి సంసారాత్మికా పునరావృత్తిః, జగద్వ్యాపార మోక్షప్రదత్వ ముముక్షూ పాస్యత్వ శేషిత్వాదిరూప భగవద సాధారణ ధర్మవ్యతిరిక్త జ్ఞానానంద సత్యసంకల్ప త్వాదిగుణౌత్యన్త సామ్యం హితదా జీవస్య భగవత్సాయుజ్యం, నిర్దుఃఖ నిరతిశయా నంద రూప భగవదనుభవత్వాన్మోక్షస్య నతావత్సాయుజ్యం బ్రహ్మణి లయః. నాపి సాధారణ శరీరవత్త్వం, కింతు సమానాత్మగుణయోగిత్వమేవ, సయుగ్భావత్వా త్సాయుజ్యస్య, సయుక్ఛబ్దశ్చభిన్నయోరేకత్ర సాధారణయోగమర్థః బ్రహ్మైవ తద్భవతీ త్యాదినామపి సామ్యపవతాత్పర్యం. అన్యేషాంతు దేహ విచ్ఛేదమాత్ర సహస్రయువతి సంభోగ జ్ఞానాలీకలయ వాసనాత్యంతవిరామ విషయోపరాగ వైధుర్యనిత్యోర్ధ్వ గమనార్వాచ్ఛరీరాను ప్రవేశ విశిష్టనిరావరణత్వ వియాతాను భవ స్వాతంత్ర్య శివసారూప్య శివసామ్యాపత్తి చిచ్ఛక్తి పరిశేషా విద్యానివృత్త్యుపాధి నివృత్తి సకల**

శిష్యుడును, ఆ యంకనమును ధరించి 'హరేశ్చక్రం ధారయామి' 'హరేశ్శంఖం ధారయామి' అను మంత్రములను శిష్యుడు జపించవలయును, వనప్రస్థులకీ విధమగు న్యాసచక్రము జెప్పబడినది. 19. పూర్వమువలనే భగవదర్చనముజేసి యాచార్యుడును త్రైవర్ణికులకు వారివారి యగ్నులయందు హోమము జేయించి తన యగ్ని సమీపమందునిచి 'భూమానన్తో௨గ్రే' 'తన్మా యశోగ్రే'యను మంత్రములను హోమము జేయునది. 22. ఇట్లు హోమముజేసినపిదప భగవంతు ననేక ప్రకారములుగ వేదమంత్రములచే స్తుతించి భక్తియుక్తుడును విష్ణుతత్త్వము నభిలషించినట్టియు శిష్యునియొక్క బాహుమూలములయందు తప్తములగు శంఖచక్రములచే యంకనము జేయునది. 23. అంతనాతడు హరేశ్చక్రం 'హరేశ్శంఖ'మను రెండు

హునేద్దేవాలయాஉగ్నౌ వా చక్రశంఖమనుస్మరన్ 27

**వైశేషికగుణోచ్ఛేద కేవలాత్మనందానుభవ ప్రభృతయో నిశ్శ్రేయస వికల్పాదేహాతి రిక్తాత్మసద్భావ బాహ్యార్థ పారమాత్మికత్వ తత్తదాగమాప్రామాణ్య బ్రహ్మనిర్వికారత్వ, నిర్దోషత్వ జ్ఞానానందాది నిత్యత్వ ప్రతిపాదనాదిభిర్దూషణీయాః, తథా, సగుణే బ్రహ్మణి బుద్ధిం నివేశ్యేత్యాది సూత్రే భాష్యం సవాసనాక్లేశ సముచ్ఛేదేసతీ త్యాదినా బహుధా మోక్షప్రకారానుపన్యస్య తాన్ దూషయిత్వా, తస్మాత్పరమానంద స్వరూపేణ బ్రహ్మణా సహాత్యంతావస్థానమేవ మోక్ష ఇతి సిద్ధాంతితః, ప్రకృతమనుసరామః**

**ఇతి సంసారస్వరూపం జీవస్వరూపం మోక్షస్వరూపం చోక్త్వేత్యర్థః. శ్రీపతి మిత్యాది స్పష్టోஉర్థః 16. మాం రక్షసీత్యాది. అత్రాయం విశేషః, ప్రపత్తిరాచార్యనిష్ఠా పరిష్ఠేతి. యథా దర్పణే భక్తిప్రపత్త్యో స్స్వరూపముక్త్వా అతోభక్తేః ప్రపత్తి ర్భూయసీతి విదుర్బుధాః ప్రపత్తి ర్హి ద్విధా ప్రోక్తా స్వనిష్ఠాచార్యనిష్ఠితా, స్వనిష్ఠా దుర్లభా హ్యత్ర పరమై కాంతినా కృతా, ఆచార్యనిష్ఠా సులభా సర్వేషాం భక్తి పూర్వికా, తస్మాత్సర్వ ప్రయత్నేన హ్యాచార్యం ప్రార్థయేత్సుధీః, ఏవమేవలఘూనాంచ గురూణాం చాపి చాగసాం, సకృత్ప్రపత్తిరేకైవ సద్యః ప్రశమకారణం, ఇత్యారభ్య తస్మాత్స్వాత్మే**

మంత్రములు నుచ్చరించుచు నోమహాత్మా! నాకు మోక్షప్రాప్తి గలుగుటకయి మహావిష్ణుని దివ్యాయుధములను ధరించుచున్నానని తలంచవలయును. 24. అంతట దిగ్గునలేచి యాచార్యునకు దండప్రణామంబులాచరించి మహాత్మా నేను కృతార్థుడనైతినని పలు ప్రకారంబుల విజ్ఞాపనము చేసి పరమానంద భరితుడై తనయాత్మను తనకు గల సర్వవిధమగు సొత్తునుగూడ భగవానున కర్పణముజేసి యసంగుడై సంచరించుచుండవలయును. 25. అంతనుండియు పంచకాలపరాయణుడై లక్ష్మీనారాయణుని కైంకర్యమునందే తనయావదా యుష్యమును వినియోగించుచుండవలయును. 26. యతికి చక్రాంకణము గావలసినచో ఆచార్యుడు తన యగ్నియందే తదుక్త హోమముల జేయునది లేక దేవాలయాగ్నియందైనను జేయదగును. 27.

చక్రాంకణే చ శూద్రాణాం తథా సంకరజన్మనాం
వేదకర్మవిహీనానాం తత్తదగ్నౌ హునేద్ధృతం 28

జీవనార్థం నిరతిశయ పురుషార్థ ప్రాప్త్యర్థం స్వాచార్యనిష్ఠా ప్రపత్తిః కర్తవ్యేతి, 17. తన్మంత్రం చక్రశంఖమంత్రౌ. 18. 19. నిగమయతి వనస్థాశ్రమిణామితి. న్యాసచక్రం తేషామేవ పూర్వోక్తోవిభాగో వ్యావహారిక ఏవేత్యుపసంహారో ద్రఢయతి. నతావదేవకార స్తేసాం న్యాసచక్రమేవేతి వ్యవచ్ఛినత్తి. 19. అథన్యాసచక్రవిధాన కథనానన్తరం తప్తచక్రప్రయోగమాహ హరిమితి. గృహస్థో బ్రహ్మచారీత్యాది తప్తచక్ర న్యాసచక్రాధికారిణోస్సమానం, హరిం సమ్యగితి పూర్వోక్తార్థానువాదస్య స్పష్టత్వాత్. 20. అగ్నిమతాం ద్విజాతీనీం స్వేగ్నౌహోమః తస్య సంస్కరణీయత్వాత్ 21. ఆచార్యస్యాగ్నౌ జుహోతి చక్రహోమం భూమానన్త ఇత్యపి పాఠః 22. హోమానంతరమాచార్య కర్తృకం పూర్వోక్తం మాం రక్షసీత్యాది భగవత్ప్రార్థన ముచ్యతే. విష్ణుతత్త్వం వైష్ణవత్వం తాభ్యమేవ మంత్రాభ్యాం తాపో౽ంకనం చ. ఉక్తాచాష్టమాధ్యాయే శ్రుతిః (జాతస్య భుజయోః శ్లో౩౪) యథా ఆగ్నినావై హోత్రాచక్రం పాంచజన్యం ద్విభుజౌ ధార్యేత, ఇతిసుదర్శనోపనిషది అగ్నినా వై హోత్రా తప్తం తనోర్వ్యాపో౽న్తరిక్షం ప్రతిగచ్ఛతి ప్రతి గచ్ఛ'తీతి మహాసుదర్శ నోపనిషది చ క్వచిత్ క్వచిత్. 23. విముక్తిర్మోక్షః ప్రాగుక్తః కృతార్థో౽హమితి. భగవన్తమారాధయతి, తత స్సమ్యక్జ్ఞానం ప్రవిశతి, పశ్చాత్కృతకృత్యోభవతీ' త్యాదయో౽ను నంధేయాః. శిష్యస్య తాత్కాలికానందాతిశయ ద్యోతిన్యావృత్తిః, న సంశయ ఇత్యధ్యవసాయ ఉచ్యతే, నిర్భరఇతి, యథాహ భాష్యకారః యోవాభూతే రిత్యారభ్య సత్యం సత్యాయ స్వాహే త్యంతః పారమాత్మిక మంత్రో

వేదకర్మ విహీనులగు శూద్రులు సంకరజన్ములు మొదలగు నందరకును తాత్కాలికమగు నొకయగ్నియందు హోమము జేయునది. అనగా వేదమంత్రములు కానట్టి తంత్రమంత్రములచే యగ్ని ముఖమును తదుక్తహోమమును జేయవలయును. లేక యమంత్రకముగ దేవాలయాగ్ని

పౌరాణాగ్నిముఖం కృత్వా మంత్రైః పౌరాణికైర్హునేత్
తూష్ణీం దేవాలయాగ్నౌ వా చక్రశంఖౌ ప్రతాపయేత్ 29

భగవత్ప్రపత్తివిషయః ఆకర్ణ్యతో వితనుతే కృతకృత్య భావమామ్రేడితో దిశతి యశ్చ కృతార్థ భావం, ప్రత్యూషతాం భజతి సంసృతి కాలరాత్రేః పద్మా సహాయశరణాగతి మంత్ర ఏషః' అనేన మంత్రేణ భగవంతం పద్మాసహాయం, పరమపురుషం ప్రపద్య 'తత్సత్వోవావిష్ణు' రితి మంత్రేణ తస్మై స్వాత్మానం సమర్ప్యమామాత్మగుప్తామితి మంత్రేణ తస్మిన్ సర్వభరం న్యసేత్. ఇతి. తత్రదర్పణకారా భాష్యమిత్థం వ్యవృణ్వన్ తథాహి, తత్సత్వ ఇతి. యత్సత్వం జీవజాతం, సహరిర్దేవ ఇత్యర్థః విష్ణుః వ్యాప్తిమాన్ ఉద్యోగః, సర్వోపాయభూత ఇత్యర్థః, సూర్యకిరణం చ విష్ణుర్విశన్ విశ్వం విశ్వం సందధానః, ప్రవిశ్య చిదచిదాత్మకం జగత్. 'వసన్తేగ్రీష్మకే రశ్మిశతై స్సన్తపతి త్రిభిః, తథా శరది వర్షాసు వర్షముత్సృజతి త్రిభిః హేమంతే శిశిరే చైవ హిమముత్సృజతి త్రిభిః' ఇతి, భారతే ఉదితో వర్ధమానాభిరామధ్యాహ్నేత్తపన్రవిః తతః పరం హసన్తుభిర్గోభి రస్తం నిగచ్ఛతీతి, తదేవానుప్రావిశ' దితిశ్రుతేః ప్రవిశ్య విశ్వం జీవం విశ్వం లోకం సందధానో ధారయంస్తద్విశ్వం జీవాత్మానం విష్ణవే సర్వభూతాత్మ కాయ విశ్వరూపాయ 'చరాచరాణి భూతాని సర్వాణి భగవద్వపుః' ఇత్యుక్తప్రకారేణ జగద్రూపాయస్వాహా దదామితి. ఆత్మసమర్పణముచ్యతే నీచభావేన సర్వైక్య మాత్మనోయత్సమర్పణం, విష్ణురూపత్వ వహౌ తత్సంప్రదానప్రదర్శినీ, నీచీభూతో హ్యసావాత్మా యత్సంరక్ష్య తయార్ప్యతే. తత్కస్మై ఇత్యపేక్షాయాం విష్ణవేస ఇతీర్యత' ఇత్యాత్మసమర్పణ ప్రతిపాదనాత్. న్యాసవిద్యా 'హవిర్గృహీత్వా స్వాత్మానం వసురణ్యేతి మంత్రతః, జుహుయాత్ప్రణవేనాగ్నావచ్యుతాఖ్యే సనాతనే' యోగరత్నే 'యే ముముక్షవో అబ్భక్షావాయుభక్షా జీర్ణపర్ణాశనా వా సమశీతోష్ణాశ్మకాంచనాః వా

యందుగాని సన్నిధియందుండెడి దీపము నందుగాని శంఖ చక్రములను తప్తము గావించి వానితో శిష్యుని బాహు మూలముల యందంకనము జేయవలయును. 30. అతడును శంఖచక్రములను ధరించి యాచార్యునకు

దేవసన్నిధి దీపే వా చక్రం శంఖం ప్రతాపయేత్
అంకయేదరిశంఖాభ్యాం ప్రతప్తాభ్యాం భుజద్వయే 30

**ప్రాణాయామాద్యాసననిరతాస్సర్వహితేరతా బహిష్కృత సర్వకామాః పరమశాంతాః పరమాత్మని గోవిందే సదా నిహితమానసా వసురణ్యముచ్చారయన్త మాత్మానం తేజోమయే పరమాత్మాగ్నౌ దహంతి తే విముక్తా భవంతి తే విముక్తా భవన్తీ' తి. అకారేణోచ్యతే విష్ణుస్సర్వలోకేశ్వరో హిరిః, ఉద్ధృతా విష్ణునా లక్ష్మీరుకారేణ తథోచ్యతే, మకారస్తుతయోర్దాస ఇతి ప్రణవలక్షణం' అకారవాచ్యాయ సర్వకారణభూతాయ సర్వరక్షకాయ సర్వశేషిణే శ్రియఃపతయ ఏవాహ మనన్యార్హరూప నిరుపాధిశేష భూతస్తచ్ఛరణారవిందయోరేవాత్మాత్మీ యభరం న్యస్యామి, నారాయణాయైవ సర్వకాల సర్వావస్థోచిత సర్వవిధ కైంకర్యాణి స్యురితి సర్వకారణ భూతాయ విష్ణవే తుభ్యమితి భరసమర్పణ ప్రకార, ఇతి. అత్రభగవదత్రి మహర్షి ప్రోక్తప్రపత్తిశ్లోకాస్తేషాం శ్రీమద్భిర్మంత్రభాష్యకృద్భిర్భట్టభాస్కరాచార్యాదిభిః కృతం వివరణాదికం చ గ్రంథవిస్తరభయానిహోదాహ్రియత ఇతి విశేషాస్తతో௨ నుసంధేయాః 25. తదా, ప్రభృతీతి అభిగచ్ఛన్‌హరిం ప్రాతఃపశ్చాద్ద్రవ్యాణి చార్జయన్' ఇత్యాద్యుక్త ప్రకారేణాభి గమనోపాదనే జ్యాధ్యయన యోగాః ప్రాతస్సంగవ మధాహ్న పరాహ్ణ సాయంకాలాఖ్య పంచకాలేషు కర్తవ్యాఇత్యుక్తం భవతి. నచాత్ర అన్యప్రీతీచ్ఛాధీన వ్యాపారత్వాత్సేవాయాస్తస్యాశ్చ నిత్యనిరతిశయానంద స్వరూపస్య జీవస్యదుః ఖహేతురితి వాచ్యం. పాపావష్టబ్ధరూపోపాధి నిగమాద్దుఃఖహేతుత్వే శాంతే నివృత్త స్వాతంత్ర్యాభిమానస్య దాసభూతస్యేశ్వర సేవాయా స్స్వరూపానందరూపత్వేన సుఖరూపత్వాత్. తథా స్మృతిశ్చ. జ్ఞానీ తు పరమైకాంతీ పరాయత్తాత్మజీవనః,**

వందనము లాచరించి కృతార్థుడనయితినని బల్కి యాచార్య ప్రసాదమును బొంది పరమానంద భరితుడై యంతట నుండియు నిర్భయుడై సంచరించ దగినది. 32. నాటనుండియు భగవత్కైంకర్యములందు తదేకచిత్తముతో నుండి కాలక్షేపము జేయుచుండవలయును.

హరేశ్చక్రం హరేశ్శంఖం పూజయామి విముక్తయే
ఇత్యుక్త్వా శీఘ్రముత్థాయగురుం నత్వా ప్రపూజ్యచ 31
కృతార్థోఽహం కృతార్థోఽహం కృతార్థోఽహం నసంశయః
ఇత్యుక్త్వానందభరితో నిర్భరస్యన్యదాఽచరేత్ 32
తతః ప్రభృతి లక్ష్మీశ కైంకర్యనిరతో భవేత్

---

తత్సంశ్లేషవియోగైకసుఖదుఃఖస్తదేకధీః, భగవద్ధ్యానయోగోక్తి వందనస్తుతికీర్తనైః, లబ్ధాత్మాంతర్గతప్రాణో మనోబుద్ధీంద్రియ క్రియః, నిజకర్మాది భక్త్యంతం కుర్యాత్ప్రీత్యై న కారితం, శ్రౌతస్మార్తావిరుద్ధేషు కాలేషు జపమాచరేత్. తథైవ చాగ్ని హోత్రాదావుక్త కాలమపి క్షిపేత్, కుర్యాల్లక్ష్మీశ కైంకర్యం శక్త్యానన్య ప్రయోజనః మాంగల్యసూత్ర వస్త్రాదీన్ సంరక్షతి యథావధూః తథా ప్రపన్నశ్యాస్త్రీయ పతికైంకర్య పద్ధతిమిత్యాది. 26. యతేరనగ్నిమత్త్వాదాహచార్యేతి. పక్షాంతరమాహ హునేదితి. 27. చక్రాంకన ఇతి. తత్రభారద్వాజః ప్రాప్తుమిచ్ఛన్ పరాంసిద్ధిం జనస్సర్వోఽప్యకించనః, శ్రద్ధయా పరయా యుక్తోహరిం శరణమాశ్రయేత్ న జాతి భేదం న కులం న లింగం న గుణక్రియాః, న దేశకాలౌ నావస్థాం యోగోహ్యయ మపేక్షతే. 'సర్వోప్య కించన ఇత్యనేన ప్రపత్తే స్సర్వాధికారత్వ మాహ కించన్యత్వ రూపం ముముక్షుత్వాతిరిక్తం భక్త్యపేక్షయాధి కారాంతరముచ్యతే. లింగం బ్రహ్మచర్యాది లింగభూతాజిన దండాది గుణజౌదార్యాదిః, క్రియాయాగాదిక్రియా శిష్టం స్పష్టంతత్తదగ్నావితి, తంత ముద్దిశ్య ప్రతిష్ఠాపితే లౌకికాగ్నౌ పురాణేతి వేదమంత్రో నిషిద్ధ్యతే. 28. పక్షాంతరమాహ తూష్ణీమితి. 29. మతాంతరమాహ దేవేతి. అత్ర మతాంతరోపన్యాసోఽధికారభేదనియతమిత్యూహం. 30. హరేరిత్యాద్యుక్తోఽర్థః, అధికరభేద ద్యోతనాయ పూజయామీతి మంత్రాంతర ముచ్యతే. నిర్భరో నిర్భయో'స్మీత్యబి యుక్తాః 32 తతః ప్రభృతీతి స్పష్టం పునరుక్తి రధికార వైలక్షణ్య సంవాదినీ 32. అత్ర

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
బాహ్యచక్రాంకణ ప్రయోగ విధిర్నామైకాదశో௨ధ్యాయః
సంపూర్ణమ్.

---

**విష్ణుబలి వైభవో న్యాసచక్రప్రకారస్తప్త చక్రప్రకారో జీవస్వరూపో మోక్షమార్గ నిరూపణమిత్యంశాః ప్రతిపాదితాః సార్థత్రింశచ్ఛ్లోకాః**

**ఏకాదశాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా.**

---

ఇది యార్షమగు శ్రీవైఖానసశాస్త్రమున మరీచిప్రోక్తమగు నానంద సంహిత యందు విష్ణుబలి సంస్కారముయొక్క వైభవము, న్యాసచక్ర తప్తచక్రముల యొక్క ప్రయోగవిధి ఆచార్యశిష్య సంబంధము, జీవస్వరూప నిరూపణము ననునంశములుగల పదునొకండవ యధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 12. అథ ద్వాదశోఽధ్యాయః

సంస్కారచతుష్టయనిరూపణమ్

అథాతస్సంప్రవక్ష్యామి శ్రుణుధ్వం పుండ్రసంస్కృతిం
చతుర్థ్యా భగవచ్ఛబ్దం వాసుదేవపదం తథా 1

తయోఃపూర్వం నమశ్శబ్దం తత్పూర్వం ప్రణవం వదన్
'త్వం వై ద్వాదశపుండ్రాణి ద్వాదశాంగేషు ధారయ' 2

ఇత్యేవం గురుణాజ్ఞప్తో నిదేశం శిరసా వహన్
శిష్యోఽహం తత్కరిష్యామీత్యాచార్యమనుమానయేత్ 3

---

**సంస్కృతవ్యాఖ్యా**

**సంస్కార చతుష్టయం నిరూపయత్యథేతి పూర్వాధ్యాయాభ్యామేకేనాంత స్తాపః పరేణ బహిస్తాప ఇతి పంచసు సంస్కారేషు పారమైకాంత్యహేతుష్వాద్యం తాపం సంస్కారం నిరూప్య శిష్టాన్పుండ్ర నామ మంత్రయాగాననేనోపదిశతీతి**

---

ఆంధ్రతాత్పర్యం

ఆవల పుండ్రసంస్కారంబు వివరించెద. ఆచార్యుండు శిష్యుని బిలచి 'ఓం నమోభగవతే వాసుదేవాయ' యను ద్వాదశాక్షర మహామంత్రంబుచే లలాటాది ద్వాదశ స్థానంబులందును ఊర్ధ్వపుండ్రంబుల ధరింపుమని యుపదేశింపవలయును. ఇట్లనుగ్రహింపబడిన శిష్యుండును ఆ నియమన మును శిరసావహించి యట్లుజేసెదనని శిరసావహించి యట్లుజేసెదనని

తదారభ్యోర్ధ్వపుండ్రాణి ద్వాదశాంగేషు నిత్యశః
యజమానో ద్విజాతిశ్చేద్ద్వాదశాక్షర మంత్రతః 4

వ్యస్తాని మంత్రవర్ణాని సకృద్వోచ్చార్య ధారయేత్
స్త్రియశ్చైవ తథా శూద్రా వాసుదేవపదం జపన్ 5

లలాటే హృదయే కంఠే ధారయేచ్చ భుజద్వయే
స్త్రీణాం నియతమేతత్తుశూద్రాణాం చ తథా భవేత్ 6

అర్కసంఖ్యాపి శూద్రాణామథవా పుండ్రపంచకం
హోమాగ్నిభస్మనావాపి దేవ ధూపాగ్ని భస్మనా. 7

**భావః. 3. 'త్రయోదశ ద్వాదశ వా పూర్ధ్వ పుండ్రాణి ధారయే' దితి సంహితాన్తరం. 4. 5. ఊర్ధ్వపుండ్ర ద్రవ్యాణ్యాహహోమేతి మృత్తికాద్యైర్ద్రవ్యైః కృతే సచ్ఛిద్ర మన్యథేతి వివేకః, అత్ర భస్మధారణదూషణాని కానిచిత్సంహితాన్తరవచనాన్యర్థాంతర పరాణి**

విజ్ఞాపనముజేసి నాటనుండియు తప్పక ప్రతిదినంబును ద్వాదశోర్ధ్వ పుండ్రంబులధరింపనగు. 3. అతడు ద్విజాతి యగుచో పైమంత్రముచే ప్రత్యేకంబుగగాని అందలి యొక్కొక ప్రత్యేకవర్ణము నుచ్చరించిగాని పుండ్రములను ధరించవలయును. 4. స్త్రీలును, శూద్రులును మాత్రము పై మంత్రముచే ద్వాదశపుండ్రంబుల గాక లలాటము, హృదయము, కంఠము, భుజద్వయమునను నీ యైదు స్థానముల యందును అయిదు పుండ్రంబులను మాత్రమే ధరించవలయును. 5. అందును స్త్రీలు పంచ పుండ్రంబులనే ధరింపవలయును. 6. శూద్రులకు వికల్పంబును కొందరంగీకరింతురు. 6. హోమము చేయబడిన యగ్ని యందలి భస్మము చేతగాని భగవత్సన్నిధియందలి ధూపాగ్నిభస్మముచేతగాని కాలాగరు మొదలగు గ్రంధద్రవ్యములచేగాని బాలురకును బాలికలకును నిరంతరాలముగ నూర్ధ్వ పుండ్రము నుంచ వలయును. 8. సన్నని దీపపువత్తినుండి జ్వలించెడి

కాలాగర్వాదిభిర్గంధైర్ద్రవ్యైరన్యైరథాపివా
కుమారాణాం కుమారీణామచ్ఛిద్రం పుండ్రమాచరేత్ 8

నర్తి దీపాకృతిం వాపి వేణుపత్రాకృతిం తు వా
సచ్ఛిద్రమేవ కుర్వీత మృత్తికాద్యై రధాపివా. 9

విశిష్టైర్వైష్ణవైర్ధార్యం పుండ్రమూర్ధ్వగతం భవేత్
సాంతరం ద్వాదశాంగేషు మధ్యే శ్రీచూర్ణరేఖయా. 10

యదుక్తమంభోరుహలోచనేన స్వయంభువే ధ్యానభువే పురైవ
తార్క్ష్యాయ సేనాపతయేఽబ్జజాయ శ్రీమాననంతాయ చ తద్ధి వక్ష్యే 11

---

నేయాని విశేషస్తు విస్తరభియా న లిఖ్యతే. 8. సచ్ఛిద్రోర్ధ్వపుండ్ర ప్రకారాణ్యాహ వర్తతేఽ విశిష్టైః కుమార కుమారీ వ్యతిరిక్తైః తత్ర మృద్గ్రహణ తద్భేదకరోద్ధర్షణాదిషు మంత్రైస్సహ విశేషా విమానార్చనకల్పోక్తా అను సంధేయాః, శ్రీచూర్ణస్యాశౌచాదిషు త్యాగమాహుఃకాశ్చి త్పంచ రాత్ర సంహితాః, తధాకేచిదస్మద్దేశీయా ఆచరంతి చ, వికల్పశ్చ యధాచారమితి కేచిత్. భగవద్వచనమవతారయతి యదితి. 11. దీపాకృతిరిత్యాదౌ ప్రయోగవ్యత్యయ ఆర్షః, ఔరసో విఖనాః భగవతస్తు నిరంతర

---

దీపము యెక్క ఆకృతిగ గాని వేణుపత్రంబువలెగాని శాస్త్రోక్తంబులగు మృత్తికలచే సాంతరాలంబులుగ గూడ ధరింపజేయనగును. 9. తక్కిన జనులందరును ద్వాదశ ప్రదేశంబుల యందును పైమృత్తికలచే నూర్ధ్వపుండ్రంబులనే సాంతరాలంబుగ ధరించి యాయంతరంబున సమంత్రకంబుగ శ్రీచూర్ణరేఖ నూర్ధ్వాకారంబుగ ధరింప వలయును. (శ్రీచూర్ణంబనిన హరిద్రతోచేయబడు మంత్రపూతమగు చూర్ణ విశేషము. దీనిని చేయువిధంబును చూర్ణోత్సవప్రకరణమందును అనుష్ఠాన కల్పంబులను విస్తరించి పురాతంత్రంబున జూడనగును.)20. ఈ

శ్రీభగవాన్. దీపాకృతిర్మమ నిరంతరమూర్ధ్వపుండ్రం
పద్మాకృతిర్మమతు సాంతరమూర్ధ్వపుండ్రం
పాదాకృతిర్మమతు సాంతరమూర్ధ్వపుండ్రం
భక్తౌఘ వందిత పదస్య మదౌరసస్య. 12

భక్తాః ప్రకుర్యుర్మమపాద రూపం త్రిశూలవద్వాపి మహేశ్వరస్య
త్రిశూలపుండ్రం ప్రవదంతి శంభోరైశ్వర్యదం స్వర్గదమిత్యథాన్యే
13

జన్మాంతరే ముక్తిదమిత్యథాన్యే
శూలోర్ధ్వపుండ్రం ప్రవదంతి ధన్యాః
తత్త్వత్రయం దర్శయతి స్వహస్తే
త్రిశూల రూపేణ మహేశ్వరో௨ యం 14

---

**సాంతరోర్ధ్వపుండ్రయోర్వికల్పః, తదితరేషాం సాంతరమాత్రమితి వ్యవస్థామాహాయం శ్లోకః. 12. ఊర్ధ్వపుండ్రాణి దండాబ్జ దీప మత్స్య నిభానీతి బహుప్రకారస్య వైకల్పికత్వమాహ భక్తా ఇతి పాదరూపమిత్యాద్యుపలక్షణం. 13. శూలోర్ధ్వ పుండ్రమిత్యాధునికానాం సపాదోర్ధ్వపుండ్రస్స్యాత్. సారూప్యాత్. శాంభవీయస్య శూలస్యోపాదేయత్వే గమకమాహ తత్త్వత్రయమితి 14. పాదాకృతి రితి విశదయతి**

---

సందర్భంబు భగవానునిచే శ్రీవిఖనోమహర్షినుద్దేశించి నిత్యసూరులగు ననంతాదులయెడ జెప్పంబడిన ప్రకారం బెరింగించెద నిరంత రాలమై దీపాకృతిగానే నూర్ధ్వపుండ్రమును ధరింతును. ఇట్లే సాంతరాలమై పద్మాకృతిగ గూడ ధరింతును. సమస్తభక్త వరులచే గొనియాడదగిన నాయౌరసపుత్రుడగు (శ్రీవిఖనసునకు) నీతనికి నాపాదాకృతియగు పుండ్రమును నేననుగ్రహించియున్నాను. 12. ఇతరులగు నాభక్తవరులందరును నాయొక్కపాదము వంటి యాకారముగగాని మహేశ్వరుని హస్త

వైఖానసానాం తు మదౌరసానాం
మదేకపాదాకృతిరూర్ధ్వపుండ్రః
ఏవం తదీయస్య వధూజనస్య
బాలేందు రేఖేవ భవేత్సపుండ్రః ఇతి. **15**

అక్షరైర్ద్వశభిర్ద్వాభ్యాం పుండ్రాణి సతతం ధరేత్
ధృత్వా ద్వాదశపుండ్రాణి శిష్టం మూర్ధని నిక్షిపేత్. **16**

---

**వైఖానసానామితి. ఔరసానామితి హేతూక్తిః, యథా కాళీయాహి ఫణాల్యాం వైరోచని మూర్ధనీత్యాదిషు, భక్తేషు విషయే పాదమేకమేవానుగృహ్ణాతేస్మ భగవాంస్తావతైవాలమిత్యభిసంధిః తథాచ స్మృతిః. కాకోదర ఫణాయాంతు యద్వద్రేఖాప్రతిష్ఠతా, తద్వల్లలాటాద్యంగేషు ధార్యం పుండ్రం ద్విజాతిభిరితి. అయం చ వ్యవస్థిత వికల్పోద్రష్టవ్యః, వైఖానసానా మేకపాదాకృతి పుండ్రమేవేతి చానేన నియమ్యతే. నత్వేక పాదాకృతి పుండ్రం వైఖానసానామేవేతి, సమాసపదే హి ప్రథమోఽ వస్థితైకవచన త్యాగేన ద్వివచన పర్యంతానుధావనస్య ప్రక్రియా వాక్యే దూషితత్వాచ్చ హరేః పాదాకృతి మిత్యాదిషుస్థలేషు చరణద్వయాకృతిం వ్యాఖ్యాస్యన్తః పరాస్యన్తే. తాదృశస్య శూలోర్ధ్వపుండ్రస్యప్రత్యేకముపాదానాత్, విస్తర విస్తరస్త్వన్యత్రద్రష్టవ్యః 15.17.20. పురాతంత్రే భృగుః శిష్యస్య దక్షిణేకర్ణేత్వాచార్యః**

---

మందలి త్రిశూలంబువలెగాని యూర్ధ్వపుండ్రమును ధరింతురు. వైష్ణవుడగు నమ్మహేశ్వరుండు తన హస్తంబున దత్త్వత్రయంబును దెలుపుటకయి త్రిశూలమును దాల్చియున్నాడు. 13. ఆ త్రిశూలపుండ్రము ఐశ్వర్య ప్రదంబనియు జన్మాంతరముక్తిప్రదంబనియు మతమై యున్నది. 14. కావున నిట్టిపుండ్రమును విడచిన యౌరసపుత్రులగు వైఖానసులకు మాత్రము మొదట జెప్పిన నేకపాదాకృతి పుండ్రమునే విధించితిని. వారల వధూజనంబులకు గూడ నిటలంబున బాలచంద్రుని పగిది వక్రువయగు నూర్ధ్వపుండ్రంబు విహితంబు (ఇచ్చటి తదీయశబ్దంబుచే నూర్ధ్వపుండ్ర ధారులగు నౌరసులను

నిత్యం నైమిత్తికం చైవ శ్రౌతం స్మార్తమథేతరత్
ఇష్టాపూర్తాదికం సర్వం సోర్ధ్వపుంద్రస్సమాచరేత్. 17

అథాతస్సంప్రవక్ష్యామి నామసంస్కారముత్తమం
కృతనిత్యక్రియ శిష్యమాచార్యస్సదసి స్థితః 18

అహూయాజ్ఞాపయేత్ప్రీత్యా హరికైంకర్యకర్మణి
జన్మాంతం చరశిష్యత్వం దాసభూతో హరేరితి. 19

---

**ప్రణవాన్వితం మంత్రందద్యాదృషిచ్ఛందో దైవతాని తథేతరత్, ద్వాదశాక్షరమంత్రంచ తథాష్టాక్షరమాదాయతత్తద్దైవతమంత్రాశ్చ యథాబలమథోదిశేత్, హోమాదిపల్లవై ర్హీనం నమః ప్రణవవర్జితం, అర్ఘాప్యం వైష్ణవం నామ స్త్రీశూద్రాదిషు దేశిక' ఇతి, తథాన్యత్ర వైదికం తాంత్రికం చైవ ద్వయం ముఖ్యం ద్విజన్మనాం, శూద్రానులోమ జాతానాం మంత్రాస్యుస్తాంత్రికాః పరం, భాషాఖ్యా లౌకికామంత్రాః ప్రపత్త్యర్థ**

---

తదితరులను గూడ గ్రహించుట యుచితంబుగావున దీప దండాద్యాకృతి భేదంబును త్రిశూల పుంద్రంబును స్త్రీలకు విధింప బడినదనుట యైచిత్యంబును పోషించుచున్నది.) 15. పిమ్మట వాసుదేవ మంత్రము నుచ్చరించి మిగిలిన దానిని (త్రయోదశపుంద్రముగ) శిరసున నుంచుకొనవలయును 16. ఇట్లు పుంద్రధారణం బాచరించియే నిత్యములు నైమిత్తికంబులను శ్రౌతస్మార్త కర్మములు ఇష్టా పూర్తంబులు మొదలగు వాని నాచరించవలయును. 17. నిత్యకర్మ నిరతుండగు శిష్యునుద్దేశించి భగవత్కైంకర్యమందన్వయించి యుండుమని యాజ్ఞాపించుచు ఓ బిడ్డా! నేటినుండి నీజీవిత కాలమంతయు భగవానుని దాసభూతుండవై మెలంగుము. 19. శ్రౌతస్మార్తాది క్రియలయందును నీతల్లిదండ్రులు జేసిన వ్యవహార నామంబును విడచి భగవద్దివ్య నామంబులగు కేశవాది నామంబులనే ధరించిన వాడవై యాచరింపుము. 20. ఇట్లని యాతనికి

కర్మసు క్రియమాణేషు శ్రౌతస్మార్తేషు నిత్యశః
వైష్ణవం నామ సంధార్య వాసుదేవాదికం చర. 20

ఇతి చోపదిశేదుక్త్వా మంత్రం మోక్షఫలప్రదం
సర్షిచ్ఛందోఽధి దైవంచ న్యాసయుక్తం గురూత్తమః 21

గురూపదిష్టమార్గేణ మంత్రకల్ప విధానతః
జపేత్సదాఽంతేవాసీ చ మంత్రం గురుముఖాచ్ఛ్రుతం. 22

శిష్యాణాం తు ద్విజాతీనాం వైఖానస విధానతః
ప్రతిష్ఠితం విష్ణుబింబం శ్రీ భూమి సహితం గురుః 23

---

**విభావనాః, సర్వేభ్యః ప్రతిలోమేభ్యో దేయాః కామం ద్విజాతిభిః మంత్రం నియతమగ్ర్యాణాం యో హీనాయ ప్రయచ్ఛతి. 'స వై హీన గురుర్నింద్య స్తేనసార్థం పతత్యథ' ఇత్యాది. అత్రదీక్షాయాది న విచారోఽ న్యత్ర ద్రష్టవ్యః. 21.24. శూద్రస్య వైష్ణవబింబదానాది నిషిద్ధప్రకారాంతరతేన యాగసిద్ధిమాహవిష్ణోరితి అభ్యాస ఆవృత్తిః. ఏకాజాతిర్జన్మ మాతాపిత్రోరేవ యస్య తథోక్త శ్శూద్రః. 25.31.**

---

మోక్షఫల ప్రదంబులగు మహామంత్రంబులను ఋషిచ్ఛందోది దైవతంబుల తోడను కరాంగ న్యాసాదులతోడను ఉపదేశింపవలయును. 21. శిష్యుండును గురూప దిష్టమార్గంబున యధావిధిగ నామంత్రంబులను భక్తి యుక్తుడై యనుష్ఠించ వలయును. 22. ఆవల వైఖానస విధానముచే ప్రతిష్ఠించబడిన భగవద్దివ్య బింబమును శిష్యునకిచ్చి యావిష్ణు నారాధించు విధానము నాచార్యుండాతని కుపదేశించవలయును. 23. శిష్యుండాబింబ మును గ్రహించి ప్రతిదినంబున సాయంప్రాతః కాలములయందు భక్తిశ్రద్ధాన్వితుడై యారాధించు చుండవలయు నిదియాయాగమ సంస్కారము. నియ్యది ద్విజాతీ విషయంబు గూడ నగుచున్నది. 24. అంతట శూద్రునికీ

ఉపదిశ్యార్చనం సమ్యగ్దదేత్ప్రీత్యా సమాహితః
శిష్యస్తద్బింబమాదాయ సాయంప్రాతస్సమర్చయేత్. **24**

విష్ణోర్నివేదితం శశ్వద్దీయమానం చ వైష్ణవైః
ధ్యాయన్నేవం సదా విష్ణుం భుంక్ష్వాన్నమవిశంకితః **25**

ఇత్యాజ్ఞప్తోఽపి శూద్రశ్చ వైష్ణవం యాగమభ్యసేత్
ఏకజాతేరయం ధర్మో విష్ణుయాగ ఇతీరితః **26**

---

**ప్రసంగాచ్ఛిష్యస్య సదాచారోపదేశ ఉచ్యతే, యదా సంహితాన్తరే (యాజ్యన్తం బ్రాహ్మణానాంతు రాజ్ఞాం దేవాంత మేవచ, తృతీయస్యతు ఫాలాంతం దా సాంతం పాదజన్మనాం') ఇతిసంస్కృత్య సచ్ఛిష్యమాచార్యశ్శుద్ధమానసః, దేవస్యాగ్నే ర్యథాప్రాప్తమాచారం నియమాన్వదేత్, మంత్రఃపరస్య. నాఖ్యేయో నాక్షసూత్రం ప్రదర్శయేత్, ముద్రాం వా మంత్రసిద్ధిం వా నాన్యస్యకథయేత్క్వచిత్, 'ఆచార్య నామ న వదేత్తదుక్తం నైవ లంఘయేత్ గురోర్యత్రపరీవాదస్తిష్ఠేన్నాత్ర న దూషయేత్, నాచరేద్విప్రియం తస్యమనో వాక్కాయకర్మభిః, గురువద్గురుదారేషు**

---

వైష్ణవ యాగమందుగల వైలక్షణ్యంబు జెప్పంబడు 'భగవన్నివేదితంబై వైష్ణవుని హస్తముచే నీయబడు నన్నమునే సర్వకాలములయందు నాభగవంతునే స్మరియింపుచు భుజియింపుము' 25. అని యాజ్ఞాపింపబడిన శూద్రుండును యీతీరుగ విష్ణుయాగము నాచరింప వలయు. నిది శూద్రునకు యాగస్థానీయము. 26. 'శూద్రైశ్చకృతలక్షణైః అర్చనీయశ్చసేవ్యశ్చ అను మొదలగు విధానముల యందలి యర్చనీయశబ్దంబున కిది యే యర్థంబని మరీచి మహర్షియొక్క మతమై యుండనోపును. ఒక గ్రామమందు గాని నగరమందుగాని యొకా నొక గృహస్థుని గృహమందుగాని వైఖానసునిచే

వైఖానసార్చితం బింబం యత్ర తిష్ఠతి శార్ఙ్గిణః
గ్రామే వా నగరే వాఽథగృహే వా గృహమేధినః 27

సర్వే జనాస్తత్రగత్వా హరిం నత్వా ప్రపూజ్యచ
దత్తం వైఖానసైర్భుక్త్వా ప్రసాదమపి వా జలం 28

తత్స్వగృహమాగత్య విష్ణుయాగం సమాచరేత్
విష్ణుయాగేన లభతే వైష్ణవం పదమవ్యయం. 29

---

**వర్తితవ్యమసన్నిధౌ, ఆచార్య మచ్యుతం శాస్త్రం మానయేత్త్రితయం సదా. నాస్తికాన్ భిన్నమర్యాదాన్ దేవబ్రాహ్మణదూషకాన్, నస్పృశేన్నైవ తైస్సార్ధం సంవిశేద్దుర్దశాస్వపి నైవ ప్రసాదయేత్పాదౌ గురుదేవాగ్ని సన్నిధౌ, వ్యాప్తం జగద్వేదితవ్యం సర్వం వైష్ణవతేజసా అర్చయిత్వైవ దేవేశంభూతాత్మానం ప్రతర్పయేత్. ఉక్తకాల మతిక్రమ్య నిత్యకర్మ న చాచరేత్. పంచకాలపరోభూత్వా భగవంతం సమర్చయేత్, గురూనేకాంతినః ప్రాప్య ప్రణమేద్దండవద్భువి, తేషాం మనఃప్రసాద్యైవధర్మం సంచిన్తయాచ్ఛనైః, ధనదారాదికం భారం సర్వం భగవతేఽ ర్పయేత్, అహింసాపరమో భూయాత్సర్వభూతహితేరతః జిత్వాకామాద్యరీన్ సర్వాన్ ఇంద్రియాణివశం నయేత్. స జాతీయైస్సదాభక్తైర్భగవంతం విచింతయేత్.**

---

యర్చింపబడు భగవద్బింబ మెచ్చటనుండునో సమస్తవర్ణముల వారును అచ్చటికేగి యాదేవుని నమస్కరించి పూజించి యర్చకులగు వైఖానసులచే నొసంగబడిన తీర్థ ప్రసాదంబుల బరిగ్రహించి స్వగృహంబునకేగి విష్ణుయాగంబును జేయవలయు. 28. ఇట్టియాగంబుచే నిత్యనిరతి శయానందమగు శాశ్వత శ్రీవైకుంఠలోకము లభించును. 29. చక్రధారణము, ఊర్ధ్వపుండ్రము, భగవన్నామము, మహామంత్రజపము,

చక్రాంకణం చోర్ధ్వపుండ్రం శ్రీహరేర్దాసనామచ
కృష్ణమంత్ర జపశ్చాపి మాధవారాధనం తథా 30

అమీ తు పంచసంస్కారాః పారమైకాంత్య సిద్ధిదాః
పారమైకాంత్య యుక్తాహి గచ్ఛేయుర్వైష్ణవం పదం. 31

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయా మానన్ద సంహితాయాం పారమైకాంత్య సంస్కార చతుష్టయ విధానం నామ ద్వాదశోఽధ్యాయః

---

**శ్రౌతంస్మార్తంతు యన్నిత్యం కారయేన్నతుహా పయేత్, అభిసంధాయతు ఫలం కామ్యంకర్మ న చాచరేత్, ఆసీనో వాశయానో వా గచ్ఛన్ స్నాస్యన్ స్వపన్చ్ఛ్వసన్, భుంజన్య జన్యుపోష్యన్వా కీర్తయేత్పురుషోత్తమ'మిత్యాది. అస్మిన్నధ్యాయే పుండ్రాదయస్సంస్కారాశ్చత్వారో నిరూపితాః ఏకత్రింశచ్ఛ్లోకాః, ఉపజాత్యాదీనాం సంకరః.**

**ద్వాదశాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

---

భగవదారాధనముననను నీయైదు సంస్కారంబులును పరమైకాంతులవలన ననుష్ఠింపదగినవి. ఇట్టిపారమైకాంత్య సంస్కారములచే గూడిన వారలు విష్ణులోకము నందెదరు. (ఆవల నాచారంబుల శిక్షింపదగు)

**ఇది యార్షమగు శ్రీవైఖానసశాస్త్రమున మరీచిప్రోక్తమగు నానంద సంహితయందు పారమైకాంత్య సంస్కార చతుష్టయ నిరూపణంబను ద్వాదశాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.**

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 13. అథ త్రయోదశో౽ధ్యాయః

భగవచ్ఛాస్త్ర ద్వైవిధ్య నిరూపణమ్

వైఖానసం పాంచరాత్రం వైదికం తాంత్రికం క్రమాత్
తయోర్వైఖానసం శ్రేష్ఠమైహికాముష్మికప్రదం 1

తాంత్రికం పాంచరాత్రంతు గౌణమాముష్మికప్రదం
వైఖానసేన సూత్రేణ దేవదేవస్య శార్ఙ్గిణః 2

అర్చనం సర్వశాంత్యర్థం రాజరాష్ట్రాభివర్ధనం
వేదేష్వధీతినాన్యేన కృతా పూజాపినిష్ఫలా 3

తంత్రేణ పూజనం చైవ రాజరాష్ట్రవినాశనం
అసంభవే వైదికస్య తంత్రపూజాపి శస్యతే 4

---

**సంస్కృతవ్యాఖ్యా**

**అథ ప్రపన్నస్య భగవద్యాగే ప్రస్తుతే తత్ప్రతిపాదకం శాస్త్ర ద్వయమాహా**

---

**ఆంధ్రతాత్పర్యం**

వైఖానసము పంచరాత్రము అని భగవచ్ఛాస్త్రము రెండు తెరంగులై యున్నది. మొదటిది వైదికము, రెండవది తాంత్రికము అనబడుచున్నది. అందువైఖానసము శ్రేష్ఠంబును ఐహికాముష్మిక ప్రదంబునై యున్నది. పంచరాత్రంబు గౌణంబును ఆముష్మిక ప్రదంబునగును. 1. వైఖానస సూత్రంబుచే దేవదేవుండగు శ్రీమహావిష్ణువునకర్చనంబు సేయుట సర్వశాంతి

వైఖానసకరాత్తీర్థం భాగీరధ్యవగాహనం
అన్యేన దత్తం యత్తీర్థం సురయైవహి తత్సమం 5

వైఖానసార్చితం విష్ణుం నమేన్నారాయణం సకృత్
సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకం వ్రజేద్ధ్రువం 6

వైఖానసస్సదాపూజ్యో యథా విష్ణుస్సదైవసః
అంతరం యే ప్రకుర్వంతి తయోర్మధ్యే నరాధమాః 7

కుష్ఠవ్యాధి సమాయుక్తాః పుత్ర దార వివర్జితాః
తే యాంతి నిరయం సర్వే సదా దుఃఖపరాయణాః 8

యః పశ్యతి సదావిష్ణోర్మూర్తిం వైఖానసం తథా
సమద్భక్తివిహీనోపి దర్శనీయో మయా ధృవం 9

వైఖానసేన యద్దత్తం మత్ప్రసాదం సుపావనం
యస్య తేన సకృత్ప్రాప్తం తస్య ముక్తిః కరేస్థితా 10

**వైఖానసమితి. అత్ర వక్తవ్యం నవమాధ్యాయ ఏవోక్తం. వైష్ణవా ద్వివిధా**

ప్రదంబును రాజరాష్ట్రవృద్ధిదంబునగు. 2. స్వాధ్యాయ సంపన్నుండైనను అన్యునిచే జేయబడిన పూజ నిష్ఫలంబగును. 3. తంత్ర పూజనంబు రాజరాష్ట్రంబులకు వినాశకరంబు. వైదికమార్గము సంభవించనప్పుడు తంత్రమార్గంబుచేతనయినను పూజసేయదగును. 4. వైఖానసుని హస్తంబుచేతి తీర్థము భాగీరథీస్నానముతో తుల్యమైనది. ఇతరునిచే నీయ బడిన తీర్థము మద్యముతో తుల్యమైనది. 5. వైఖానసునిచే యర్చింపబడిన విష్ణుని కొక్కమారైనను నమస్కరించిన యొడల నాతడు సర్వపాప వినిర్ముక్తుడై విష్ణులోకంబుజెందును. 6. విష్ణువెట్టివాడో వైఖానసుడట్టివాడు. గావున పూజ్యుండగుచున్నాడు. ఆ యిరువురమధ్యను భేదము దలంచు వారలు నరాధములు. 7. మరియు కుష్ఠవ్యాధి సమాయుక్తులును పుత్రధార

మన్నివేదిత భోక్తారం యో దూషయతి మానవః
స యాతి నరకం ఘోరం యావచ్చంద్రదివాకరం 11

అశుచిర్వాప్యనాచారో విద్యాహీనోఽపి వా భవేత్
హరేర్నివేదితాన్నానాం సర్వేషామపి భక్షణాత్ 12

దహత్యా జన్మపాపౌఘం తూలరాశి మివానలః
విష్ణోర్దాతుం యదుద్దిష్టం మనసా వచసేరయన్ 13

విష్ణోర్దత్తం మయే త్యద్య దద్యాద్విష్ణ్వర్చకాయ తత్
విష్ణ్వర్చకస్తు విజ్ఞేయో వైఖానస కులోద్భవః 14

దేవానాం పరమో విష్ణుర్యథా చ పరికీర్తితః
విష్ణ్వర్చకానాం పరమస్తథా వైఖానసోద్భవః 15

శూద్రేణోచ్చారితో వేదో నశ్రోతవ్యో యథా ద్విజైః
అనర్చకార్చితో విష్ణుర్నతు సేవ్యశ్చ వర్ణిభిః 16



వర్జితులును దుఃఖపరాయణులు నయి నిరయముజెందుదురు. 8. ఎవ్వడు విష్ణునిగాని వైఖానసునిగాని సేవించునో అతడు నాయందు భక్తిలేని వాడయినను నా ప్రేమకు పాత్రుండగును. 9. వైఖానసునిచే నీయబడిన పావనంబగు నాప్రసాదంబు నెవ్వడు భుజించునో వానికి ముక్తి కరతలమందున్నది. 10. నాకునివేదితమగు ప్రసాదమును భుజించి వారల నెవ్వరు దూషించునో యాతడు సూర్యచంద్రులుండునంతకాలము ఘోరన రకంబుల బడును. 11. అశుచియైనను అనాచారుడయినను విద్యాహీనుడయి నను విష్ణు నివేదితంబగు ప్రసాదమును భుజించుటవలన నా ప్రసాదంబున వానికి జన్మాదిగ గలిగిన పాపంబుల దూలిరాశి నగ్నిచందంబున నశింపజేయును. 13. విష్ణునకీయవలయునని దేనిని సంకల్పింతురో

**అనర్చకస్య హస్తాభ్యాం దివ్యదేశాదుపాగతం**
**అనర్చకస్య హస్తాభ్యాం స్వయం వ్యక్తస్థలాదపి** **17**

**అనర్చకస్య హస్తాభ్యాం స్థలాదప్యృషిసేవితాత్**
**అనర్చకస్య హస్తాభ్యాం సైద్ధదేశాదుపాగతం** **18**

**విష్ణోః ప్రసాదం తీర్థం వా యత్నేన పరివర్జయేత్**
**మనుష్యైస్థాపితే స్థానే వర్జయేదితి కిం పునః** **19**

**సత్యం సత్యం పునస్సత్యం శ్రుణుధ్వం సువ్రతాదయః**
**బహునాకిమువక్తవ్యం న తేన సదృశః పుమాన్** **20**

**వైఖానసాయ యద్దత్తమణుమాత్రం తు సాదరం**
**దత్తంతు లక్షగుణితం వర్ధతే వటబీజవత్** **21**

**అన్నాద్యం పురతో న్యస్తం పరిగృహ్య స్వచక్షుషా**
**భుంక్తే రసమధిష్ఠిత్య రసజ్ఞామర్చకస్యతు** **22**

**4,5,6,7) ఇత్యాదౌ 1. ఆరాధనం ద్విధా విష్ణోరిత్యాది పూర్వముక్తం (3. అ 25. శ్లో.)**

మనోవాక్కాయములచే నద్దానినర్చించుచు నాచే నియ్యది భగవానునికర్పింప బడుచున్నదని యాదేవుని యర్చకుని హస్తమందీయ వలయును. అనర్చకుని (దేవలకుని)చే యారాధింపబడిన విష్ణుడును చతుర్వర్ణములచే యారాధింపబడరాదు. అనర్చకుడైన యెడ నాతడు స్వయంవ్యక్తాది క్షేత్రంబులలో నెద్దాని యందుండి గాని తీర్థప్రసాదంబుల దెచ్చిన నద్దాని బరిగ్రహింపకూడదు. ఇంకమనుష్య స్థలంబులను గురించి కైముతికన్యాయ సిద్ధము 16. ఓ మునిపుంగవులారా! ముమ్మాటికిని సత్యముజేసి చెప్పుచున్నాను. వైఖానసునితో తుల్యమగు పుణ్యపురుషుడు లేదు. 20. వైఖానసున కీయమడిన ద్రవ్యమణుమాత్రమైనను వటబీజంబును వలె లక్షగుణితముగ ఫలించును. 21. తనయెదుటగ నుంచబడి మంత్ర

వైఖానసో వైష్ణవాదిర్వేదాదిః ప్రణవో యథా
ద్వావేతౌ విష్ణురూపౌతు సంప్రోక్తావతిపావనౌ 23

యస్తు నారాయణం దేవం బ్రహ్మరుద్రాదిదైవతైః
సమత్వేనైవ వీక్షేత స పాషండో భవేద్ధ్రువం 24

యస్తు వైఖానసం విప్రం బ్రాహ్మణైరన్యసూత్రిభిః
సమత్వేనైవ వీక్షేత స పాషండో భవేద్ధ్రువం 25

నాన్యం దేవం నమస్కుర్యాన్నాన్యం దేవం ప్రపూజయేత్
నాన్యం దేవం స్మరేన్నిత్యం విష్ణుపాదాంబుజాశ్రయః 26

నారాయణం పరిత్యజ్య హృదిస్థం పతిమీశ్వరం
యోఽన్యం నమస్యతి ప్రీత్యా పరం దేవం స పాపభాక్ 27

విష్ణుపాదాబ్జపానీయం తుళసీదళ మిశ్రితం
వైఖానస కరాద్దత్తం తీర్థమిత్యుచ్యతే బుధైః 28

**అస్మిన్నధ్యాయే భగవచ్ఛాస్త్రద్వైవిధ్యం వైఖానసశాస్త్ర ప్రాశస్త్యం చ ప్రతిపాదితం శ్లోకానాం త్రిచత్వారింశత్.**

**త్రయోదశాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

పూర్వకముగ నివేదింపబడిన హవిస్సును చక్షువులచే బరిగ్రహించి తానారగించును. 22. వేదంబులకు ప్రణవమాదియగునట్లు వైఖానసులు వైష్ణవులలో మొదటివారు. వీరలిరువురును పరమపావనులని చెప్పబడినది. 23. యెవ్వడు పరమాత్ముడగు నారాయణుని బ్రహ్మరుద్రాది దేవతలతో దుల్యముగ జూచునో యాతడు పాషండుడనబడును. ఇట్లే వైఖానస సూత్రుననన్యసూత్ర ద్విజులతో తుల్యముగ జూచువాడును పాషండుడగుచున్నాడు. 25. విష్ణు పాదాంబుజంబుల నాశ్రయించువాడు

**సర్వసంపత్కరం తీర్థమాయురారోగ్యవృద్ధిదం**
**వైఖానసకరాతీర్థం పావనం పరమం భవేత్ 29**

**అవైఖానసవిప్రస్య కరాత్తీర్థాదికంయది**
**ప్రసాదం మాంసతుల్యంస్యా త్తీర్థంచ సురయా సమం 30**

**చందనం రుధిరం తద్వత్తస్మాత్త త్పరివర్జయేత్**
**తస్మాద్వైఖానసైరేవ దత్తమశ్నీయురాదరాత్ 31**

**ఆరాధనం ద్విధా విష్ణోస్స్వార్థం చాపి పరార్థకం**
**స్వార్థం గృహార్చనం ప్రోక్తం పరార్థం త్వాలయార్చనం. 32**

**సర్వేష్వపి చ సూత్రేషు స్వార్థమేవ ప్రకీర్తితం**
**అస్మిన్వైఖానసే సూత్రే పరార్థమపి కథ్యతే 33**

**ఆత్మార్థంచ పరార్థం చ స్వగృహే హరిసద్మని**
**అర్చయేద్దేవదేవేశం విష్ణుం వైఖానసో ద్విజః 34**

దేవతాంతరంబును భజియింపగూడదు. పూజింపరాదు. స్మరియింపరాదు. 26. హృత్పుండరీక నమాసీనుండగు నారాయణుని విడచి యెవ్వడితరదైవంబుల నుత్తములుగ భావించునో అతడు పాపియగును. 27. తులసీదళ మిశ్రితంబును విష్ణుపాదాబ్జములయందర్పింపబడినదియు శ్రీవైఖానసహస్తంబుచే నీయబడినదియు నగు జలము తీర్థమనబడు చున్నది. 28. ఇట్టి తీర్థము సర్వసంపత్కరంబును ఆయురారోగ్య వృద్ధికరంబును పరమపావనంబునై యున్నది. 26. అవైఖానసుని హస్తమునుండి గ్రహించిన తీర్థాదుల పవిత్రంబులు. తీర్థము మద్యముతోడను ప్రసాదము మాంసముతోడను చందనము రక్తముతోడను తుల్యము గావున నట్టి వానిని విసర్జించవలయును. 31. ఈ యారాధనము స్వార్థమనియు పరార్థమనియు రెండు తెరంగులగుచున్నది. గృహార్చనము స్వార్థము, ఆలయార్చనము

ఆలయేఽనర్చకా విప్రా యే విష్ణుం పూజయంతి వై
తే వై దేవలకాజ్ఞేయా సర్వకర్మ బహిష్కృతాః 35

వైఖానసాస్తు యే విప్రాహరిపూజన తత్పరాః
న తే దేవలకా జ్ఞేయా హరిపాదాబ్జసంశ్రయాత్. 36

ఆచార్యాశ్చార్చకాశ్చైవ పాచకాః పరిచారకాః
వైఖానసేన సూత్రేణ నిషేకాదిక్రియాన్వితాః 37

శిష్యేణ యజమానేన విష్ణుయాగఫలార్థినా
విప్రా వేదవిదశ్శుద్ధా వరణీయాః ప్రకీర్తితాః 38

వైఖానసానాం సర్వేషామభావేఽన్యాన్ ద్విజానపి
తప్త చక్రాంకిత భుజాన్ దీక్షితాన్నిగమాధ్వనా 39

పరార్థము. 32. సమస్త సూత్రంబుల యందును స్వార్థార్చన విధానము జెప్పబడినది. వైఖానస సూత్రంబున స్వార్థంబుతోడ బరార్థంబును జెప్పబడినది. 33. తనక్షేమమునకయి స్వగృహ మందు స్వార్థార్చనమును దేవాలయమందు రాజరాష్ట్రములకయి పరార్థార్చనమును వైఖానసులు చేయుదురు. 34. తదతిరిక్తముగ ననర్చకులాల యార్చనము జేయ దేవలకులగుదురు. ఆ వైఖానసులు హరి పూజనమునకై సృష్టింపబడిన యధికారులు గావున వారల కాలయార్చనమువలన దేవలకత్వములేదు. 36. ఆచార్యుడు అర్చకుడు, పాచకుడు పరిచారకుడు నను నలువురును వైఖానస సూత్రముచే నిషేకాదిసంస్కారముల బొందినవారలుగనే యుండులాగున శిష్యుడగు యజమానుడు వరింపవలెను. వీరలు వేదవేత్తలుగను శుద్ధులుగ నుండవలయును. ఇట్టివారలను వరించుటచేత తనచే జేయబడు విష్ణుయాగము ఫలవంతమగును. 38. ఇట్టి చతుర్విధ కైంకర్యపరులలో నందరును పైజెప్పబడిన తీరున వైఖానస సూత్ర

**పాచకాన్ పరిచారాంశ్చ గృహ్ణీయాదన్యసూత్రిణః**
**అన్యేషామేవ విప్రాణాం స్వీకారార్థం మహర్షయః 40**

**దీక్షా మయోదితా జ్ఞేయా శ్రీవిష్ణోర్దాస్యకర్మణి**
**వైఖానసానాం విప్రాణాం న దీక్షా పరికీర్తితాః 41**

**సాలగ్రామ శిలాయాం తు కృత్వా చక్రాదిలాంఛనం**
**సర్వరూపీ యథా తత్ర భగవాన్ ప్రవిలీయతే. 42**

**తథా వైఖానసే గర్భే కృత్వా చక్రాదిలాంఛనం**
**విశ్వరూపీ మహాత్మా౽సౌ భగవాంస్తత్ర వర్తతే. 43**

**ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం**
**భగవచ్ఛాస్త్ర ద్వైవిధ్యనిరూపణం నామ త్రయోదశో౽ధ్యాయః**

---

సంస్కృతులుగ సంభవించనపుడు వైఖానసమార్గముచే శంఖ చక్రాంకితులయి దీక్షం బొందినట్టి సూత్రాంతరనిష్ఠులగు బ్రాహ్మణులను సైతము పాచకులు పరిచారకులుగ నుండగలందులకయి నియమించికొనగూడును. 36. ఓ మహర్షులారా! సూత్రాంతరులగు ద్విజులను పాచక పరిచారకులుగ దేవాలయములందు పరిగ్రహంప నవకాశము నిచ్చుటకయి యారీతిని దీక్షావిధానంబు జెప్పితిని. వైఖానసవిప్రులకీదీక్షలేదు. 41. సాలగ్రామ గర్భమందు చక్రాదిచిహ్నములజేసి భగవానుడెట్లు సాలగ్రామంబున లీనమై యుండునో అట్లే వైఖానస గర్భమునందు చక్రాదిలాంఛనంబు జేసి విశ్వరూపియగు నమ్మహాత్ముడట సన్నిహితుడగుచున్నాడు.

**ఇతి యార్షమగు శ్రీవైఖానస మరీచిప్రోక్తమగు నానందసంహిత యందు భగవచ్ఛాస్త్ర ద్వైవిధ్యంబును వైఖానస శాస్త్రప్రాశస్త్య కథనంబునుగల త్రయోదశాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.**

శ్రియై నమః

శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః

శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 14. అథ చతుర్దశోఽధ్యాయః

అర్చావతారవిచారః

ఆరాధనానాం సర్వేషాం విష్ణోరారాధనం పరం
యేన కేన ప్రకారేణ విష్ణోరర్చనముత్తమం 1

ఆత్మార్థం వా పరార్థం వా గృహే దేవాలయేఽపివా
అర్చనం వాసుదేవస్య లక్షకోటి గుణం భవేత్ 2

---

**సంస్కృతవ్యాఖ్యా**

**అస్యపూర్వాధ్యాయశేషత్వం యుక్తం ఆరాధనప్రకారాశ్చ 'స్థండిలే పద్మకం కృత్వా' మానసీ, హోమపూజా చ బేరపూజేత్యాదయః 1. ఆత్మార్థమితి స్వార్థం నిరుక్తం. 2. పర ఉత్కృష్టః ఉత్కృష్టో మోక్షః పరార్థమిత్యస్య మోక్షార్థమిత్యర్థః. ఆత్మార్థమిత్యభ్యుదయాయ. పరార్థమితి మోక్షాయేత్యేకేషాం మతమిత్యర్థః యద్వా పరార్థమిత్యావర్త్యతే ఏకస్య ముముక్షుభ్య ఇత్యన్యస్యమోక్షాయేతి చార్థః తత్ర**

---

ఆంధ్రతాత్పర్యం

అన్ని యారాధనంబులలోను విష్ణువు నారాధించుట శ్రేష్ఠమైనది. యేప్రకారంబున నైనను విష్ణునారాధించుట యుత్తమము. 1. ఆత్మార్థముగ స్వగృహమందుగాని పరార్థముగ నాలయమందుగాని వాసుదేవుని (కించ ప్రణవస్య గాయత్ర్యాశ్చ భగవత్పరత్వాచ్ఛ్రీశాస్త్రేఽష్టాక్షరకల్పమివ ప్రణవ కల్పం గాయత్రీ కల్పంచ ప్రతిపాద్యత ఇతి, చోక్తం). యర్చనము లక్షకోటి గుణితంబై యొప్పును. 2. పర శబ్దమునకు మోక్షమర్థము. ముముక్షువులకు

ఉత్కృష్టః పరశబ్దో౭ యం తదర్థో మోక్షఉచ్యతే
ముమూక్షూణాం మోక్షదానాత్పరార్థమితి కథ్యతే 3

(స్వార్థం గృహార్చనంప్రోక్తం పరార్థం త్వాలయార్చనం)
పరార్థం స్యాజ్జగచ్చక్షుస్స్వార్థం స్యాద్గృహదీపికా

స్వార్థమేవహి సర్వేషాం సూత్రిణామర్చనం స్మృతం
స్వార్థం చాపిపరార్థంచ శ్రీవైఖానస సూత్రిణాం)

గృహార్చాచేద్గృహస్థానాం గ్రామార్చా గ్రామవాసినాం
స్వయంవ్యక్తార్చనం యత్తత్సర్వలోక శుభావహం. 4

---

**దృష్టాంతమాహా పరార్థమితి. 3. పరమాత్మనః పరవ్యూహాది భేదమాహాథాత ఇతి. అద్వితీయ సమాభ్యధిక దరిద్రత్వ శ్రవణాదసావేకస్సఏవబ్రహ్మాస్స ఏవ సదసద వ్యాకృత బ్రహ్మాత్మాకాశ ప్రాణ శివ నారాయణాది శబ్దైః కారణప్రకరణ గతై స్సామాన్యతో విశేషతశ్చ వ్యపదిశ్యత ఇతి తస్య దేవదేవత్వం పరత్వం పరమాత్మత్వం చోక్త్వా తస్యైవ విగ్రహభేదానాహ స్వరూపమితి. అత్రవిమానార్చనకల్పే మరీచిః తత్రపరమాత్మైవ పంచధాభవతి, స వా ఏషపురుషః పంచధా పంచాత్మా ఇతి శ్రుతిః ఇత్యారభ్య ప్రాణాది పంచవాయుభేదైః పంచమూర్తిభేదైః భిద్యత ఇతి**

---

మోక్షమొసంగుట గావున పరార్థమని యాలయార్చనంబునకు పేరైయున్నది. 3. సూర్యుడు పరార్థముగను గృహమందలి దీపము స్వార్థమునగు నట్లీరెంటిని యెంచునది. 4. గృహార్చనము చేయునెడల నాయాగృహస్థులకు మాత్రముపకరించును. ఇట్లే గ్రామార్చనము గ్రామమును కాపాడును. స్వయంవ్యక్తస్థలమునందలి యర్చనము సమస్త లోకంబులకు శుభావహము. ఆవల పరమాత్ముడగు శ్రీమన్నారాయణుని యొక్క యభివ్యక్తి యైదు ప్రకారంబులగు నాతెరెంగెరింగించెద. 5. పరము, వ్యూహము, విభవము, అంతర్యామి అర్చయను నామంబుల భగవానుని స్వరూపంబైదు విధంబులై యున్నది. 6. పరస్వరూపంబనిన నఖిలాండంబులకు సృష్టిమాత్రమందు

అథాతో దేవదేవస్య పరస్య పరమాత్మనః
స్వరూపం పంచధా వక్ష్యే శ్రుణుధ్వం మునిసత్తమాః 5

పరోవ్యూహశ్చ విభవశ్చాంతర్యామీ తథైవచ,
అర్చాచేతి హరే రూపం పంచధా విష్ఠృతం ప్రభోః 6

పరస్స్యాదఖిలాండానాం సృష్టిమాత్ర ప్రయోజకః
వ్యూహస్తు దేహచలన హేతునాం మునిపుంగవాః 7

**పోపూయామానః పంచభిస్స్వగుణైః ప్రసన్నైస్సర్వానిమాన్ ధారయిష్యసీతి శ్రుతిః తస్మాద్విష్ణు పురుష సత్యాచ్యుతా నిరుద్ధా ఇతీత్యారభ్య చతుర్మూర్తయో భవంతి. విష్ణోరంశః పురుషః మహావిష్ణోరంశస్సత్యస్సదా విష్ణోరంశోఽ చ్యుత స్సర్వవ్యాపినోరీశోఽ నిరుద్ధ ఇతి.**

**బ్రహ్మాదిగుణై శ్చతుర్ధాభిద్యతే పురుషః పురుషాత్మకః పరమపురుషో ధర్మమయ ఇతి. సత్యస్సత్యాత్మకో జ్ఞానస్సర్వతేజోమయ ఇతి. అచ్యుతోఽ పరిమిత ఐశ్వర్య శ్రీపతిరిత్యనిరుద్ధోమహానైశ్వర్య స్సంహారకఇతి. ఏవం పంచమూర్తినామభేదైః గురూపదేశేనాష్టాంగ యోగమార్గేణ ధ్యాత్వావాహ్యార్చయేదిత్యాహ మరీచిరితి (89 పుటలే. అత్రార్థే ఆనందసంహితా 18 పుటేఽ పి కించి ద్విచారితం) తథా శ్రీశాస్త్రే వాసాధికారే భృగుః వక్ష్యామి పంచమూర్తీనాం భేదంమునివరాః పృథక్. వ్యష్టిరూపేణ సంపన్నామూర్తయః పురుషాదయః. ఏషాం సమష్టిరూపోఽ యం భగవానితి చోచ్యతే. సర్వవ్యాపకశీలత్వాద్విష్ణురిత్యభిధీయతే ఉషితాపూరనేనేతి పురుషః పరికీర్తితః. సకారోజీవనిర్దేశ స్తకారః పరవాచకః. తయోస్సంసర్గశక్తిర్య స్తస్మా**

ప్రయోజకంబగును. 7. వ్యూహంబనిన మానసాదుల కధిదైవతంబై దేహాది చలనంబులకు ప్రయోజకంబగును. విష్ణు పురుష సత్యాచ్యుతా నిరుద్ధులను పేరనియ్యది పంచవిధంబై యున్నది. 8. విభవంబులన రాక్షస సంహారమాది యగు దుష్టశిక్షణంబున కుద్భవంబగు మత్స్యః కూర్మాదులు. 8. అంతర్యామి యన జగత్తునకాధారభూతమై ప్రతిప్రాణియందిమిడి యుండు స్వరూపము

చతుర్ణాం మానసాదీనామధిదైవతమేవహీ
విభవా మత్స్యకూర్మాద్యా రక్షసాం నిధనాయ చ **8**

అంతర్యామీతి జగతా మాధారార్థం స్థితో హరిః
పురాణపురుషశ్చైవ జగదానంద కారకః **9**
తథైవ సర్వజీవానాం దుఃఖ నాశన హేతవే
సులభా న్మోక్షసిద్ధ్యైచ భవత్యర్చాస్వరూపధృత్ **10**

పరవ్యూహాదయశ్చేమే క్లేశాదేవహి మోక్షదాః
అష్టాంగయోగైర్ధ్యానాద్యైస్తపోభిర్దుఖఃసాధనైః **11**

**త్సత్యఉదాహృతః. అకారః పరవాచీతు చ్యకారో జీవవాచక, ఉకారః ప్రకృతిజ్ఞేయ స్తకారః కాలఉచ్యతే. తస్మాదచ్యుత ఇత్యుక్తః ప్రవక్ష్యామి తథాపరం, అత్ర యకారార్థస్సంసర్గ శక్తిరితి పూర్వముక్తత్వాన్న పునస్తదర్థఉక్తః. అచ్యుతశబ్దేన పరమాత్మ ప్రకృతి పురుషాః తేషాం సంబంధః కాలశ్చాభిహితాః స్వైరాచారో నిరుద్ధస్స్యాన్మూర్తయః పంచకీర్తితాః అవసచ్చ జగత్సర్వం యోవావసతి వైవసేత్ పురుషస్యతు పర్యాయో వాసుదేవ ఇతి స్మృతః ఇతి వ్యూహః ప్రపంచితః. 'సచ' విష్ణుంచ పురుషం సత్యమచ్యుతం చ యుధిష్ఠిర, అనిరుద్ధం చ మాంప్రాహు ర్వైఖానస విదోజనా ఇత్యుక్తరీత్యా విష్ణు పురుష సత్యాచ్యుతానిరుద్ధరూపః. తత్రాద్యో వైకుంఠేతు పరేలోకే శ్రియాసార్థం జగత్పతిః, ఆస్తే విష్ణురచింత్యాత్మా భక్తైర్భాగవతై స్సహేతి విష్ణుస్సర్వేషామధిపతిరిత్యాదిభిరుక్తో విష్ణుపరః. చత్వారః పరే వ్యూహాః పరస్య చాతుర్వ్యూహత్వమిత్థం సిద్ధ్యతీత్యాచార్యాః. ఐశ్వరస్య సమగ్రస్య వీర్యస్య**

9. ఈ విధంబుననే సమస్తమగు జీవకోట్లయొక్క దుఃఖంబును శాంతింపజేయుటకు సులభమార్గంబున మోక్షమును ప్రసాదించుటకును అతడర్చారూపి యగుచున్నాడు. 10. ఈ విధంబున పరవ్యూహంబు లుపాసింప శక్యములు గావు. మనఃకాయక్లేశ కరంబులగు నష్టాంగ

చిరాద్దదతి జీవానాం మోక్షమన్యై స్సుదుర్లభం
అర్చారూపస్తు సులభాద్దదాతి పరమం పదం 12

శీఘ్రమేవ నమస్కార పూజా మంత్రేణ చాదరాత్ 13

అర్చారూపస్య సౌలభ్యం వక్తుం మమ నశక్యతే
నిత్యముక్తోపభోగ్యత్వాత్పరవ్యూహాత్మనోహరేః
తత్కాలసన్నికృష్టైక లక్ష్యత్వాద్విభవాత్మనః 14

**యశసశ్శ్రియః. జ్ఞాన వైరాగ్యయో శ్చైవ షణ్ణాం భగ ఇతీరణో ఇత్యుక్తషాడ్గుణ్య పరిపూర్ణత్వా త్పరస్య భగవచ్ఛబ్దవాచ్యత్వం ముఖ్యమాహ శ్రీశాస్త్రే తర్కకాండే భగవాన్ కాశ్యపః. తథాహి ఆ భూతసంప్లవస్థానం స్వరూపం చిద్ఘనం పరం. విష్ణోరకుంఠ వీర్యస్య నానావ్యూహైకహేతుకం. తతష్షడ్గుణ సంపూర్ణం లక్షలక్షణ సంయుతం సత్యంజ్ఞానమనంతాఖ్యం భగవచ్ఛబ్దశబ్దితం. ఇతి తథాజ్ఞానశక్తి బలైశ్వర్య వీర్యతేజాంస్యశేషతః, భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిరితి. తథాపి పరత్వఏవ షాడ్గుణ్యవత్వం నతు వ్యూహేష్వితి నశంక్యమిత్యాద్యుక్తం మోక్షోపాయప్రదీపికాయాః రఘుపతిభట్టాచార్యైః. తథావ్యూహస్యాదిభూతో విష్ణురేవ పర ఇతి విమానార్చనకల్పే మరీచిరపి 'అథాతః పరమాత్మనస్సకాశా ద్ధిరణ్మయమండమభవత్తదంతర్భూతానాం సర్వేషామండానా ముపరి సనాతనం**

యోగంబులచే బహుకాలంబునకీ పరవ్యూహారాధన మితరదురవాపంబగు మోక్షంబు నొసంగును. 12. అర్చారూపమట్లుగాక మిక్కిలి సులభముగనే పరమపదంబు నొసంగుచున్నది. భక్తిశ్రద్ధలచే జేయబడిన పత్ర పుష్పాదులచే నైన పూజయు నొక్క నమస్కారంబులు అర్చారూపియగు భగవానుని యందు ఫలవంతములై పూర్వోక్తమగు దుర్లభంబగు మోక్షమును సంపాదింప జాలియున్నవి. 13. కావున నర్చావతారముయొక్క సౌలభ్యము చెప్పనలవి కానిదై యున్నది. 14. పరవ్యూహంబులు నిత్యులు ముక్తులు నగు వారలకు

విశుద్ధైర్యోగసంసిద్ధైశ్చింత్యత్వాదంతరాత్మనః
అర్చాత్మన్యేవసర్వేషామధికారో నిరంకుశః 15

అర్చావతారవిషయే గురుణోద్దిశ్య మాం పురా
ఉక్తాగుణా నశక్యన్తే వక్తుం వర్షశతైరపి 16

విష్ణ్వర్చా రహితే గ్రామే విష్ణ్వర్చా రహితే గృహె
తీర్థపానం సురాపానమన్నం గోమాంస భక్షణం 17

**నిత్యమచింత్యం దేవైరప్యనభిలక్ష్యం నిత్యముక్త శుద్ధస్వభావ పురుషైరనుభూయ మానం వైష్ణవాండం తత్ర విష్ణులోకాః చత్వారః ఆమోదః ప్రమోద స్సమ్మోదో వైకుంఠమిత్యేకైకస్యోపరి యథాక్రమేణ భవంతి, తస్మిన్ హేమమయ ప్రాకార చతుర్ద్వారగోపుర తోరణ శతసహస్రైః కనక కమలకుసుమాదిభిరప్య లంకృతామృత జల పరిపూర్ణైశ్శతసహస్రైసరిద్భిః ప్రభాసమానే దివ్యలోకే సహస్రాదిత్య సంకాశం హేమమయ ద్వాదశతలైర్యుతం విమానం నిత్యజ్ఞానక్రియైశ్వర్య బ్రహ్మాది దేవర్షిభిర్దివ్య పరిజనైర్యుతం మందిరం తస్మిన్ వ్యోమనిలయే పరమాత్మా స్వసంకల్పేన దేవీభూషణాయుధైస్సహామోదే విష్ణుః ప్రమోదే మహావిష్ణుస్సమ్మోదే సదా**

మాత్రముపాసింప సాధ్యమగుచున్నవి. విభవస్వరూపమాకాలమందుండినట్టి జనులకు మాత్రము నేత్రగోచరంబు కావచ్చుటచే నదియు సర్వసులభంబు గానేరదు. అంతర్యామి స్వరూపమనునది విశుద్ధులగు యోగి పుంగవులకు మాత్రము యోగదృష్టికి గోచరమగుచున్నది. కావున నధికారిభేదంబు లేక యఖిలజీవకోటికిని అర్చాస్వరూపము నారాధించుట యందు స్వాతంత్ర్యము గలిగియున్నది. గాన నియ్యది సులభము. 15. అర్చావతారంబును గూర్చి ఆచార్యులవారిచే నాకుపదేశింపబడిన రహస్యంబుల నెరింగించుటకు నా జీవితమంతయు చాలియుండదని తలంచెను. 16. విష్ణుని యర్చాబింబము లేని గ్రామమందుగాని గృహమందుగాని తీర్థము ద్రావిన నది మద్యంబును

యద్గ్రామస్థంగాలయే విష్ణోరర్చనం వైదికం భవేత్
సభ్యం తదగ్నిహోత్రంస్యాద్ద్విజానాం తత్ర వాసినాం 18

వేదవేదీ విహీనానాం విష్ణోర్యద్వైదికార్చనం
సభ్యసోऽ గ్నిశ్చ వేదశ్చేత్యాహ వై విఖనా మునిః 19

గ్రామార్చారహితే గ్రామే గృహదేవోऽ ప్యముక్తిదః
మూలనాశే తు వృక్షస్య సేచనే కిం ఫలంభవేత్ 20

---

**విష్ణుర్వైకుంఠే సర్వవ్యాపీ నారాయణ ఆసీనోభవేత్. (ఏవం పరమాత్మాన అసీనా భవేయుః) తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దైవతానాం పరమం చ దైవతమితి శ్రుతిః. యదాయదా ప్రజాస్సృజేయేతి సోऽ కామయత తదా స్వాభిమతాను రూపగుణస్వశక్త్యా స్వలీలయా ఇమం ప్రపంచం కార్యకారణభావేన యథాపూర్వం ససర్జేతి. వదతి శ్రుతిః (81 పటలే) తథామంజర్యాం భాష్య కారచరణా. యోగయాజ్ఞవల్క్యశ్చ వైఖానసోక్త భగవన్మూర్తిః ప్రతిపాదయతి. గాయత్ర్యర్థనిరూపణే**

---

అన్నము భుజించిన మాంసంబును అగుచున్నది. 17. ఏ గ్రామమందలి యాలయమందు వైదిక విధానముగ యర్చనము జరుగుచున్నదో ఆ గ్రామమున నివసించునట్టి ద్విజులకెల్లరుకునునది సభ్యాగ్నిహోత్రము వంటి ఫలమునిచ్చుచున్నది. మరియు నిట్టి వైదికార్చనము వేదముగాని వేది (యాగము) గాని విచ్ఛిన్నమగు సంతానములవారికి సభ్యాగ్నియు వేదాధ్యయనంబును సిద్ధింపజేయునట్టి మహిమము గలిగియున్నది. 19. గ్రామార్చనములేని గ్రామమందు గృహార్చనము సైతము ఫలవంతము కాజాలదు. వృక్షముయొక్క వ్రేళ్ళు త్రెగిపోయినవెనుక దాని మొదటికిగాని శాఖలకుగాని చేసిన యుదకసేచనముపయోగమెట్లు కాజాలదో గ్రామముననే శక్తినశించినపుడు తదేకదేశంబగు గృహంబునకే యలంకారము జేసినను ప్రయోజనకారి కాజాలదు. 20. ఓ మహర్షులారా! అర్చావతారముగ

అధాతస్సంప్రవక్ష్యామి స్థానపంచక లక్షణం
శ్రుణుధ్వం వాసుదేవస్య యతవాక్కాయమానసాః 21

దైవం చాపి తథైవార్షం పౌరాణం మానుషం తథా
స్వయంవ్యక్తం చ పంచైతే స్థానాని పృథివీతలే 22

దేవైః ప్రతిష్ఠితందైవమార్షమప్యృషిభిః కృతం
పురాణసిద్ధం పౌరాణం మనుష్యైర్మానుషం స్థలం 23

**ఈశ్వరంపురుషాఖ్యం చ సత్యధర్మాణమచ్యుతం' భర్గాఖ్యం విష్ణుసంజ్ఞంచ జ్ఞాత్వామృతముపాశ్నుత ఇతి. శ్రీశాస్త్రేహి పంచమూర్తయః ప్రతిపాద్యన్తే, విష్ణుః పురుష స్సత్యోஉ చ్యుతోஉ నిరుద్ధ ఇతి. భారతే 'విష్ణుంచஉ ఉ జనో' ఇతి తత్రేశ్వరశబ్దేనానిరుద్ధ ఉక్తఇత్యవగమ్యతే. విష్ణు పురుష సత్యాచ్యుతై స్సహ గృహీతత్వాత్. గాయత్ర్యాం భర్గాఖ్యయా గృహీతం విష్ణుం పురుషం సత్య మచ్యుత మనిరుద్ధం చ ధ్యాత్వా మోక్షం ప్రాప్నోతీత్యర్థః. భర్గశబ్దస్యాంతస్తేజః పర్యాయః సవితృమండలే యస్తేజోమయః పురుషో నారాయణస్తంధీమహిధ్యాయామ ఇత్యర్థః. నారాయణస్య సవితృ మండలమధ్యస్థితి 'ర్యఏషోஉ ంతరాదిత్య ఇత్యాది**

భగవానుడవతరించెడి స్థానవిశేషంబుల నైదింటిని వివరించెద సావధానులరై యాలకింపుడు. 21. దైవము, ఆర్షము, పౌరాణము, మానుషము, స్వయంవ్యక్తమని యీ భూలోకమునందర్చావతారము యొక్క స్థానభేదంబులై యున్నవి. 22. దేవత (అనగా బ్రహ్మేంద్రాదు)లవలన ప్రతిష్ఠింపబడినవి దైవములను (మరీచ్యాది) మహర్షులచే ప్రతిష్ఠించబడినవి యార్షములనియు. నిట్లుగాక లక్ష్యజన్మంబులై పురాణకాలము నాటనుండి ప్రాశస్త్యము నందు వచ్చుచుండునవి పౌరాణంబులనియు భక్తిశ్రద్ధాళువులగు మనుష్య మాత్రులచే ప్రతిష్ఠింప బడినవి మానుషంబులనియు పిలువబడుచున్నవి. 23. భక్తుల ననుగ్రహింప నిచ్ఛగలిగి నిర్వ్యాజమగు కరుణా విశేషంబున

భక్తానుకంపయా దేవో యస్మిన్నానిర్భవేత్స్వయం
తత్స్వయంవ్యక్తముద్దిష్టం సర్వలోక సమృద్ధిదం 24

దివ్యక్షేత్రం తదుద్దిష్టం మహాక్షేత్రం తథైవచ
సర్వక్షేత్రోత్తమం క్షేత్రం స్వయంవ్యక్త స్థలంస్మృతం 25

మానుషం యోజనాదర్వాగ్దైవతం దశయోజనం
పంచయోజన మార్షంచ పౌరాణం యోజనత్రయం 26

స్వయంవ్యక్తస్థలే దేవస్సర్వలోక శుభప్రధః 27

**శ్రుతిభి రభిహితో' ఇతి తధా ఉక్తవాసాధికారవచనైరీశ్వరశబ్దవాచ్యత్వ మనిరుద్ధస్యోక్తం సంగచ్ఛతే ఈశ్వరోహి స్వైరాచార ఇతి. ఏవంచ గాయత్రీ ప్రతిపాద్యా మూర్తయ శ్రీవైఖానసే గృహీతా ఇతి విజ్ఞాయత ఇతి. 'పంచరాత్రేఽపి చాతుర్వ్యూహం పఠ్యతే' వాసుదేవం చ రాజేంద్ర సంకర్షణ మథాపివా, ప్రద్యుమ్నం చానిరుద్ధంచ చతుర్మూర్తిం ప్రచక్షత' ఇతి. అత్ర వైఖానస పంచరాత్ర వ్యూహయో రిత్థమాచార్య చరణై ర్విషయోదర్శితః. 'భగవతో వ్యూహస్య ద్వివిధం దైవికం మానుషం చేతి దైవికో విష్ణ్వాదిర్మానుషో వాసుదేవాదిః ఉభయోరప్యనిరుద్ధ ఏకసంజ్ఞక ఏవ పురుషోవాసుదేవ' ఇత్యాదినా పంచైతే వ్యూహమూర్తయో**

భగవానుడే యే పుణ్యప్రదేశములందు స్వసంకల్పముచే యావిర్భవించునో ఆ పుణ్యప్రదేశము స్వయంవ్యక్తమనంబడు నట్టి స్వయంవ్యక్తార్చారూపము సర్వలోక సమృద్ధిదము. 24. దీనినే దివ్యక్షేత్రంబనియు మహాక్షేత్రంబనియు గూడ పిలుచుచున్నారు. ఇయ్యది స్వయంవ్యక్తంబగుటంజేసియే సర్వక్షేత్రంబులలో నుత్తమమైనది. 25. మానుషస్థలము యోజనదూరంబును దైవతము దశయోజనంబును, ఆర్షమైదుయోజనంబులును పౌరాణము యోజనత్రయంబును తానుండు ప్రదేశము నావరించి పవిత్రము జేయును. 26. స్వయంవ్యక్త స్థలమందలి దేవుడు సర్వలోక శుభప్రదుండని చెప్పబడినది.

యత్ర యత్ర హరిర్దేవో హ్యర్చారూపేణ తిష్ఠతి
తత్రవైఖానసైర్విప్రైరారాధ్యః ప్రభురవ్యయః 28

ఆరాధ్యస్తాంత్రికైర్వాపి వైదికానామసంభవే 29

వైదికా విఖనఃప్రోక్త సూత్రసంస్కార సంస్కృతాః
పంచకాలపరానిత్యం భగవంతం సమాశ్రితాః 30

**విష్ణ్వాదయ శ్రుత్యనుగృహీతాః. యథా 'తద్విష్ణోః పరమంపద' మితి విష్ణుః. 'వేదాహ మేతం పురుష' మితి పురుషః తత్సత్యమిత్యాచక్షత ఇతి సత్యః. 'శాశ్వతం శివ మచ్యుత' మిత్యచ్యుతః, 'త్రిపాదిత్యనయా ప్రోక్త మనిరుద్ధస్య వైభవ' మిత్యనిరుద్ధశ్చ ఇతి తథా శ్రీపంచరాత్రే లక్ష్మీతంత్రే శక్రం ప్రతి లక్ష్మీః. 'వికారానవికారస్య విష్ణోశ్శృణు మయోదితా. అప్రాకృతాననౌపమ్యా నచింత్య మహిమోజ్జ్వలాన్ స్వాం శక్తిం మామధిష్ఠాయ ప్రకృతిం పరమాద్భుతాం. త్రైరూప్యేణ జగన్నాధ స్సముదేతి జగద్ధితే. ఆద్యేన పరరూపేణ వ్యూహారూపేణ చాప్యథ. తథా విభవరూపేణ నానాభావ ముపేయుషా వ్యాపకో భగవాన్ దేవో భక్తానుగ్రహ కామ్యయా అనౌపమ్య మనిర్దేశ్యం పునస్సభజతే పరం. విశ్వాప్యాయనకం కాంత్యా పూర్ణేంద్వయుత తుల్యయా. వరదాభయహస్తం చ ద్విభుజం పద్మ లోచనం రేఖామయే సచక్రేణ**

27. భగవానుడెచ్చట నర్చారూపియై యుండునో ఆయా యెడల నెల్లను వైఖానసుల చేతనే యారాధనము చేయబడదగినది. ఇట్టివారు సంభవించనపుడు తాంత్రికారాధనమైనను చేయదగును. (ఆరాధనము యేరీతినయినను చేసియే తీరవలయునని ప్రథమశ్లోకమందు చెప్పబడినది.)
29. విఖనసునిచే చెప్పబడిన సూత్రమునందలి సంస్కారములచే సంస్కరింప బడిన వారలు వైదికులనబడుదురు. వీరలు పంచకాలపరులును సర్వకాల సర్వావస్థల యందును భగవంతుని నాశ్రయించిన వారలును అగుచున్నారు.
30. కాత్యాయన మహర్షిచే ప్రణీతంబగు సూత్రమునందలి సంస్కారములచే

కాత్యాయన మునిప్రోక్త సూత్రోక్త సకలక్రియాః
పంచరాత్రేణ శాస్త్రేణ దీక్షితాస్తాంత్రికాస్స్మృతాః 31

వైఖానసేన సూత్రేణ తథా కాత్యాయనేన వా
వినాన్యైస్సంస్కృతాస్సూత్రై స్సంత్యన్యే యే ద్విజాతయః 32

న వైదికాస్తే సంప్రోక్తాస్తాంత్రికా వాపి నస్మృతః
అనర్హబ్రాహ్మణాః ప్రోక్తా భగవాచ్ఛాస్త్రవర్జితాః 33

విఖనోమునయే పూర్వం సూత్రం భగవతేరితం
తస్మాద్భగవతస్సూత్రం లోకే వైఖానసం స్మృతం 34

---

**శంఖేన చ కరద్వయే. అంకితం నిర్వికారాంఘ్రిస్థితం పరమశోభనం. అన్యూనానతిరిక్తైస్స్వైర్గుణై షడ్భిరలంకృతం సమం సమవిభక్తాంగం సర్వావయవసుందరం, పూర్ణమాభరణైశ్శుభ్రైస్సుధా కల్లోలసంకులైః, రశ్మిభూతై రమూర్తైస్స్వైరచ్యుతాద్వై రవిచ్యుతం, ఏకామూర్తిరియం దివ్యాపరాఖ్యావైష్ణవీపరా, యోగసిద్ధా భజంత్యేనాం హృది తుర్యపదాశ్రితాం, అథ వ్యూహాస్వరూపంతే ద్వితీయం వర్ణయామ్యహం, వ్యూహాత్మానం చతుర్ధాస్వందేవాఃప్రాగాది భేదినః ఇత్యారభ్య జ్ఞానక్రియాదిభిర్విష్ణోః లోకాననుసిస్పృక్షతః వ్యూహసంజ్ఞమిదంరూపం ద్వితీయం కథితంమయే త్యుక్త్వా**

---

సంస్కరింపబడి పంచరాత్రశాస్త్రముచే దీక్షను బొందిన వారలు తాంత్రికులనబడుదురు. 31. వైఖానస కాత్యాయన సూత్రములచే గాక తక్కిన సూత్రములచే సంస్కరింపబడినవారలు వైదికులుగాని తాంత్రికులుగాని కాజాలరు. ఈ యిరువురును వైఖానస పంచరాత్ర భగవచ్ఛాస్త్రంబుల నధికరించు ముఖ్యాధికారులు కానందున వీరల నర్హబ్రాహ్మణులనబడుచున్నారు. (అధికరించినచోనని భావము) 33. శ్రీవిఖనోమహర్షికాదియందు భగవానునిచే శ్రీసూత్రముపదేశింపబడినది గావున భగవానునిచే యుపదేశింపబడుటచే నియ్యది వైఖానస సూత్రమనబడుచున్నది. 34.

శ్రౌతస్మార్తాదికం కర్మ నిఖిలం యేన సూత్రితం
తస్మై సమస్త వేదార్థ విదే విఖనసే నమః 35

సూత్రాణామన్యక్లుప్తానాం నేత్రం యచ్చ స్థిరీకృతం
వందే విఖనసస్సూత్రం భగవత్కర్మసూచితం 36

---

**(10అ.) తృతీయం విభవాఖ్యంతురూపమన్యన్నిశామయ, తుర్యాదిజాగ్రదంతం యత్రోక్తం పదచతుష్టయం, వాసుదేవాదినా ప్రోక్తమనిరుద్ధాంతమేవతు. తత్ర తత్రపదేచైవ చాతురాత్మ్యంతథా అవ్యక్తవ్యక్తరూపై స్త్మైరుదితంతే యధోదితం. వ్యూహాద్వ్యూహ సముత్పత్తౌ పదాద్యావత్పదాంతరం, అంతరం, సకలందేశం సంపూరయతి తేజసా. పూజితస్తేజ్జసాంరాశిరవ్యక్తోమూర్తివర్జితః విశాఖయూప ఇత్యుక్తస్తత్తదాజ్ఞనాది బృంహితః తస్మింస్తస్మిన్పదే తస్మాన్మూర్తిశాఖా చతుష్టయం వాసుదేవాదికం శక్ర ప్రాదుర్భవతి వైక్రమాత్ ఏవం స్వప్నపదాజ్జాగ్రత్పదవ్యూహ విభావనే. స్వప్నాపదాజాగ్రదంతే త్రైస్ససంపూజ్య తేహరిః విశాఖయూపో భగవాంత్స దేవస్తేజసాంనిధిః. తుర్యాద్యే స్వప్నపర్యంతే చాతురాత్మ్యాదికేహితత్. తత్తదైశ్వర్యసంపన్నే షాడ్గుణ్యం సువ్యవస్థితం. తదాదాయాఖిలం దివ్యం శుద్ధసంవి త్పురస్సరం. విభజన్నాత్మనాత్మానం వాసుదేవాదిరూపకం. పునర్విభవవేలాయాం వినా మూర్తి చతుష్టయం, విశాఖయూపయై వైష్ణవిభవాన్ భావయత్యుతతదేవ విభవాత్మానః పద్మనాభాదయోమతాః పద్మనాభో 'ధృవోఽ నంత ఇత్యాది (11అ.) తత్రైవ వ్యూహప్రయోజనం చోక్తం శక్రః సింధుకన్యే నమస్తుభ్యం నమస్తే సరసీరుహే. పరవ్యూహాది భేదేన కిం ప్రయోజనమీశితుః. శ్రీః అనుగ్రహాయదేవానాం భక్తానామనుకంపయా పరవ్యూహాది భేదేన దేవదేవ ప్రవృత్తయః శక్రః దేవదేవప్రియే**

---

2అ 81శ్లో) 35. ఇతరములగు బోధాయనాది సూత్రముల కన్నిటికిని నేత్ర భూతమైనట్టియు అట్లే వేదవేదాంగములచే ప్రకటింప చేయబడిన ప్రామాణ్య విశేషంబు గల్గినట్టియు భగవత్కర్మ ప్రతిపాదనార్థంబగు నట్టియు శ్రీవైఖానస సూత్రంబునకు నమస్కరించుచున్నాను. 36. యేమహానుభావునకు

నారాయణః పితా యస్య మాతా యస్య చ తత్ప్రియాః
భృగ్వాదిమునయశ్శిష్యాస్తస్మై విఖనసే నమః 37

ఇత్యుక్త్వాదౌ మునింలోకే తథా సూత్రం చ తత్కృతం
అఖిలేష్వపికార్యేషు ప్రణమేయుః ఫలార్థినః 38

---

దేవి నమస్తే కమలోద్భవే. అనుగ్రహాయ దేవానా మైకైవాస్తు విధాహరేః జీవానాం వివిధాశ్చక్ర సంచితాః పుణ్యసంచయాః సంచిన్వంతి నతే జీవాస్తుల్యకాలం కథంచన. కశ్చిద్ధి సుకృతోన్మేషాత్కదాచి త్పరుషోన్యష శ్రీమతా కమలాక్షేణ జాయమనో నిరీక్ష్యతే అన్యథా పురుషోఽ న్యశ్చే త్యేవం భిన్నాశ్శుభాశయాః, భేదాదికారిణాం పుణ్యం తారతమ్యేనజాయతే. వివేకకస్యచిన్మందో భగవత్తత్త్వవేదనే మధ్యమస్తు పరస్యాథో తతోఽ న్యస్యతు జాయతే ఈశానుగ్రహ వైషమ్యా దేవంభేదేవ్యవస్థితే. తత్తత్కార్యానురోధేన పరవ్యూహాదిభావనా, క్రియతే దేవదేవేన శక్తిం మామధితిష్ఠతా, సుసిద్ధయోగతత్త్వానామధికారః పరాత్మని. వ్యామిశ్రయాగ యుక్తానాం మధ్యానాం వ్యూహభావనే. వైభవీయాది భావేషు వివేకవిధురాత్మనాం అహంతా మమతాత్మానాం భక్తానాం పరమేశ్వరే. అధికారస్య వైషమ్యాద్భక్తానాం మనుదృశ్యసః భజతే వివిధం భావం పరవ్యూహాది శబ్దితం ఇత్యాది (అ.11) తథా మమ ప్రకారాః పంచేతి ప్రాహుర్వేదాంతపారగాః. పరవ్యూహశ్చ విభవోనియన్తాసర్వ దేహినాం. అర్చావతారశ్చతధేతి శ్రీవిష్వక్సేనసంహితాదావుచ్యతే ప్రకార పంచకమపి అలమియతా 9. పరస్త్వఖిలాండానాం సృష్టిమాత్రప్రయోజకః. వ్యూహస్థితి ప్రయోజనకః మానసాదీనామధిదైవతంచభవతి. 80 15. అయమత్ర సంగ్రహః

---

శ్రీమన్నారాయణుడే తండ్రియు శ్రీమహాలక్ష్మీ జననియు భృగ్వాది మహర్షులు శిష్యులును అగుచున్నారో అట్టి విఖనోమునిని నమస్కరించుచున్నాను. 37. ఇట్లనియందరును సమస్త కార్యములకు నాదియందు విఖనోమునిని తత్ప్రణీతంబగు శ్రీసూత్రమును నమస్కరించి యాకర్మలనాచరించి తదుక్తఫలంబులనందుచున్నారు. 38. ఈ విధంబగుటచే నీ సూత్రము

సూత్రేణానేన శాస్త్రేణ సంస్కృతా దీక్షితాశ్చయే
వైకుంఠే తు మహాలోకే విహరంతి నసంశయః 39

వైష్ణవం శాస్త్రమేతద్ధి పురా విష్ణుముఖోద్ధితం
విఖనోమునయే పూర్వం శాస్త్రం భగవతేరితం
తస్మాత్తద్భగవచ్ఛాస్త్రం లోకే వైఖానసం స్మృతం 40

**ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' తేహనాకం' క్షయన్తమస్య రజసః పరాకే యేఽ స్యాధ్యక్షః పరమేవ్యోమన్ 'తదక్షరే పరమేవ్యోమన్' సహస్రస్థూణే విమతేదృఢ ఉగ్రే యత్ర దేవానామధిదేవ ఆస్తే సర్వేషామండానాముపరి సనాతనం నిత్యమచింత్యం దేవైరప్యనభిలక్ష్యం నిత్యముక్తశుద్ధస్వభావ పురుషై రనుభూయమానం వైష్ణవాండం, ఇత్యాదిభి ర్వచనైర్నిశ్శేషా విద్యానివృత్తి దేశవిజాతీయాన్యత్వవతీ త్రిపాద్విభూతి స్సిద్ధ్యతి. సాచ తద్విష్ణోఃపరమంపదగ్ం సదా పశ్యంతిసూరయ ఇత్యాదినా చ సదాపశ్యదనేక ద్రష్ట్రువిశిష్టస్థాన 'విశేష ఇత్యపి జ్ఞాయతే. సాచ విభూతిః కేన చిత్త్వదేశేనానన్తా కేనచిత్త్వవచ్ఛిన్నా అనన్యతమః పరత్వశ్రుత్యోరవర్జనీయత్వాత్ అనన్యమాత్రసామీప్య మనన్తత్రిగుణాదపీయమధి కతరా న్యూనాధికభావవచనాత్. అనన్తత్వేపి మిథస్తారతమ్యస్య సిద్ధత్వాత్. దేశేఽ పి నిదర్శనం, ఆదిత్యాదూర్ధ్వమపి గగనదేశోఽ నన్తః, భూమండలాదనన్తరః, పాతాళాదనన్తతమ ఇతి. పాద త్రిపాద వ్యప దేశశ్చ తదవిషయోపితద్దేశ తారతమ్య స్యానుగ్రాహకోభవతి. అయంచ విభాగో న సమచతుర్భాగ విభాగాభిప్రాయః. బుద్ధ్యర్థః పాదవత్, ఇత్యుక్తత్వాత్. బుద్ధ్యర్థః ఉపాసనార్థ ఇత్యర్థః యధా వాక్పాదః ప్రాణఃపాద ఇత్యాదౌ బ్రహ్మణోవాగాది వ్యపదేశః**

చేతగాని శాస్త్రముచేతగాని సంస్కరింపబడిన వారలు గాని దీక్షితులుగాని శ్రీవైకుంఠలోకంబు జెందుదురనుటకు సందియములేదు. ఆదియందు శ్రీ మహావిష్ణునిచే యీ శాస్త్రము విఖనోముని కుపదేశింపబడినది. కావున నిది భగవచ్ఛాస్త్రమనియు వైఖానసశాస్త్రమనియు చెప్పబడుచున్నది. 40.

తథా భగవతైవోక్తం పంచరాత్రం పృథక్ పృథక్
తంత్రవేదప్రసిద్ధత్వాదవైదికమితీరితం 41

బౌద్ధంమార్హకం చైవ శైవం పాశుపతం తథా
కాపాలం పంచ రాత్రంచ షడేతే సమయాస్స్మృతాః 42

సమయే నార్చనం యత్ర జన్మాంతర ఫలప్రదం
వైదికేనార్చనం యత్ర తజ్జన్మన్యేవ ముక్తిదం 43

**అచేతనా స్వయం ప్రకాశాచేయం, తథా పంచోపనిషత్పృతిపాద్య పంచభూతేంద్రియమయీ నిత్యముక్తేశ్వరాణా మిచ్ఛానురూప శరీరేంద్రియవిషయ ప్రాణ రూపేణావతిష్ఠతే. త్రిగుణవదియమపి చతుర్వింశతితత్త్వాత్మికేతి కేచిత్. తథాపి న తత్త్వానాం ప్రకృతి వికృతి భావః. దివ్యమంగళవిగ్రహాదే ర్నిత్యత్వ శ్రవణాత్. అప్రాకృతాదీనామపి మహదాదీనాం సద్భావ ఆకాశాదివత్. నహ్యాకాశాద్యుపాత్తా స్తత్ర వాయ్వాదయః. తత్రచ శరీరాదీనాం సంస్థానాని ప్రాయశః ప్రాకృత తుల్యాని. శరీరాణాం శుభాశ్రయాదీనాం పాణ్యాదిమత్త్వశ్రవణాత్తదింద్రియసద్భావసిద్ధిః చక్షురాదిశబ్దానాంచ ప్రయుక్తానాం గోళకాదావముఖ్యత్వాత్ (మనస్సద్భావమపి కైశ్చిద్ధి రాచార్యై రంగీకృతం) విషయశ్చాత్ర భూషణాయుధాసన పరివారాయతనో ద్యాన వాపీక్రీడాపర్వతాదయోతి విచిత్రా నిత్యాః కేచిత్తు కృతకా అనిత్యాశ్చ సంతిహి తత్రాపి తరుషు పల్లవకుసుమాదయః పరిణామాః. నదీషు ఫేన బుద్బుద తరంగాదయః. విగ్రహే చ వ్యూహావిభవాదయః కాలకృత కర్మాధీన పరిణామమాత్రం హి తేషు నిషేద్ధ్యం, న తు భగవత్సంకల్ప మాత్రకృతమపి తదేవం శరీరాణ్యపి**

ఇట్లే పంచరాత్ర శాస్త్రముగూడ భగవానునిచే వేరుగ జెప్పబడినది. ఇది యుద్ధృతమంత్రంబులచే జేరుటచే తాంత్రికమనియు అవైదికమనియు ననబడును. 42. బౌద్ధము, శైవము, అర్హతము, పాశుపతము, కాపాలము, పంచరాత్రము నను నివి యారును సమయము లనబడుచున్నవి. 43. సమయశాస్త్రంబులచే యర్చించుట జన్మాంతరమందు ముక్తిని గల్పించును.

చతుర్భుజధరో భూత్వా శంఖచక్రధరస్తథా
గగనే గరుడారూఢో విష్ణోః పార్షదతాంవ్రజేత్ 44

తస్మాద్వైఖానసార్చాయాం బద్ధాంజలి పుటా నరాః
భక్తి యుక్తాః ప్రవర్తేర స్సద్యోముక్తి ఫలార్థినః 45

సమయార్చన కృద్భూమౌ తనుమన్యాం సమాశ్రితః
వైదికేనార్చనం కృత్వా దేహాంతే మోక్షమాప్నుయాత్. 46

ముఖబాహూరుపజ్జాతా వర్ణాశ్చత్వార ఈరితాః
బ్రాహ్మణా ముఖజాఃప్రోక్తా బహుజాః క్షత్రియాస్స్మృతాః 47

**కానిచిన్ని త్యాదీనా మీశ్వరస్య చనిత్యేచ్ఛా పరిగ్రహాన్నిత్యాని. కాని చిదని త్యేచ్ఛా పరిగ్రహాదనిత్యాని. ముక్తానాం తు కృతకాన్యేవానిత్యాన్యపి తే హి కదాచిదశరీరాః కదాచిత్సశరీరా ఇతి భాష్యాదిషు ప్రదర్శితం, ఇంద్రియాణి తు తత్రత్యాని సర్వాన్యపి నిత్యాని. తత్రవ్యోమాదివదేవోపాదాన నిరపేక్షత్వాత్. తత్ర కానిచిన్నిత్యైరీశ్వరేణచ నిత్యపరిగృహీతాని. ముక్తైస్తు తత్పరిగ్రహశ్శరీరవత్కా దాచిత్క ఏవ. నిత్యముక్తానాం శరీరాది పరిగ్రహేణ భగవదభిమత తత్తత్కైంకర్యరూపభోగాయ భగవతోஉ పి స్వభోగాయ స్వశేషభూత నిత్య ముక్తానందాయ ముముక్షూపాస్యత్వసిద్ధయే దుష్కృద్వినాశాయ చ సచభగవతస్స్వసంకల్పాదేవ ముక్తనిత్యానాం తు కదాచి త్పరమ పురుష మాత్ర సంకల్పాత్.**

వైదికార్చనమాజన్మ మందే ముక్తినిచ్చును. 44. ఇట్టివారలు దేహావసానమందు చతుర్భుజములను ధరించి శంఖచక్రధారియై గగనమార్గంబున గరుడవాహనము నెక్కి విష్ణుసాయుజ్యంబును జెందుచున్నారలు. 45. కావున వైఖానసార్చనమందు బద్ధాంజలులయిన వారలు ముక్తిజెందుచున్నారు. 46. సమయంబులచేనయిన యర్చనము జేసి దేహాంతరమును స్వీకరించి యాదేహమందు వైదికార్చనము జేసి యంతట మోక్షార్హులగుదురు. 47.

ఊరుజాః కథితావైశ్యాః పద్భ్యాశ్శూద్రాస్స్మృతాబుధైః
బ్రాహ్మణాః క్షత్రియావైశ్యాస్త్రయో వర్ణాద్విజాతయః 48

విప్రాఖ్యయా తథైవోక్తా వేద సంస్కార సంస్కృతాః
భూసురోఽ ప్యగ్రజన్మేతి బ్రాహ్మణః పరికీర్తితః 49

శూద్రోఽ ప్యవరవర్ణశ్చ వేద సంస్కార వర్జితః 50

**కదాచిత్పరమపురుషసంకల్పాను విధాయి స్వసంకల్పాచ్చ, తథా సూత్రం చ తస్వభావసన్ధ్యపదుపపత్తేః భావే జాగ్రద్వదితి, అస్యార్థః స్వేనైవసృష్టితను ప్రభృత్యుప కరణాభావే పరమపురుష సృష్టైరుపకరణైర్భోగోపపత్తేస్సత్యసంకల్పోఽ పి స్వయం న సృజతి యథాస్వప్నే అథరథాన్ రథయోగాన్ పథస్సృజత, ఇత్యారభ్య అథ వేశంతాన్ పుష్కరిణ్యస్స్రవంత్యస్సృజతే. సహికర్తేతి యఏషుసుప్తేషు జాగర్తి కామం కామం పురుషోనిర్మిమాణః తదేవ శుక్రం తద్బహ్మేతదేవామృతముచ్యతే. తస్మిన్ లోకాస్సర్వే తదునాత్యేతికశ్చన ఇతిచేశ్వరసృష్టైః రథాద్యుపకరణైర్జీవోభుంక్తే తథాలీలా ప్రవృత్తేనేశ్వరేణ సృష్టైః పితృలోకాదిభిర్లీలారసం భుంక్తే భావే జాగ్రద్వత్. స్వసంకల్పా దేవసృష్ట తనుప్రభృతి పితృలోకాద్యుపకరణాభావే జాగ్రత్పురుషవన్ముక్తో లీలారసం భుంక్తే పరమపురుషోఽ పి లీలార్థం దశరథ వసుదేవాది పితృలోక మాత్మన స్స్రష్ట్వాతై ర్మనుష్యధర్మ లీలారసం యథాభుంక్తే తథా ముక్తానామపి స్వలీలయైవ పితృలోకాదికం స్వయమేవ సృజతి. కదాచిచ్చముక్తస్సత్య సంకల్పత్వాత్పరమపురుష లీలాంతర్గత స్వపితృలోకాదికం సృజతీతి.**

భగవానుని ముఖబాహూరు పాదములనెడి నాలుగు స్థానములనుండి క్రమముగ జననమందినట్టి బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు నలువురును నాలుగు వర్ణముల వారలనబడుదురు. 48. ఇందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు ముువ్వురును ద్విజులనబడుదురు. 49. వేదవిహితంబులగు సకల సంస్కారంబులచే కూడిన వారలు భూసురులు అగ్రజన్ములు, బ్రాహ్మణులని

సాంకర్యేణ సముత్పన్నాస్సంకరాః పరికీర్తితాః
సవర్ణే సవర్ణాయాముత్పన్నో బ్రహ్మణస్స్మృతః 51
క్షత్రియశ్చ తథావైశ్య శ్శూద్రశ్చ పరికీర్తితః
తాదృగ్విధిమతిక్రమ్య జాతాస్సంకరజా స్స్మృతాః 52

**ఈశ్వరశరీరేచ సూక్ష్మవ్యూహవిభవాది భేదాః సూక్ష్మం కేవల షాడ్గుణ్య విగ్రహం విష్ణ్వాఖ్యం యత్రదేవానాం పతిరిత్యుక్తం విష్ణుపురుష సత్యాచ్యుతానిరుద్ధ రూపోవ్యూహః ఉత్తరోత్తరః పూర్వకారణకః అత్ర విష్ణౌజ్ఞానాది గుణాష్షడప్యా విర్భూతాః పురుషాదిషు చతుర్షు శాస్త్ర ప్రవర్తన సంహారా ద్యౌపయిక తత్తదనురూప గుణోన్మేషణ శిష్టమనావిర్భూతంసర్వే౽ పి సర్వత్రసన్త్యేవ ఏషాం చ ప్రత్యేక మవతారాన్తరా అనన్తాః యధాకేశవ నారాయణ మాధవాదయః స్వయంవ్యక్తాదయ స్త్వర్చావతారభేదాః. దైవాదిష్వపి విశిష్ట ప్రతిష్ఠాన్తరం ప్రసాదోన్ముఖేశ్వర సంకల్పాధీనం మప్రాకృతత్వ మనుసంధేయం ప్రాకృతాప్రాకృత సంసర్గోహి నానుపపన్నం అన్యథా ప్రాకృతలోకేషు భగవదవతారాః. పరమపదే౽ ర్చిరాదిమార్గేణ సూక్ష్మశరీరస్య వైదికపుత్రాదేర్వాగమనం న ఘటతే. హృత్పద్మకర్ణికా మధ్యగతస్యాంతర్యామిణః. పరస్య విశేషత స్సూక్ష్మాంతర్యామ్యవతారాః విచిత్రా భగవతఇవ విగ్రహస్యాపి వ్యాప్త్యాది శక్తిః తయైవ ధర్మిగ్రాహకసిద్ధయా విపరీత తర్కాణాం దేహత్వే పరిచ్ఛిన్నత్వ వినాశిత్వాది ప్రసంగ ఇత్యాదీనాం ప్రతిక్షేపః ఇహైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా. ఇతి సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర**

పిలువబడుదురు. 50. శూద్రుడపరవర్ణుండని వేదసంస్కార వర్జితుడనియు ననబడును. 51. సాంకర్యము వలన గలిగినవారలు సంకరులనబడు చున్నారు. 52. ఆ యా వర్ణముల పురుషులచే నాస్త్రీలయందు శాస్త్రీయ సంస్కారంబులచే జనించినట్టి సంతానమాయా వర్ణముల పేరిట పిలువ బడుచున్నారు. 53. అట్లు శాస్త్రీయమగు దాంపత్య సంబంధము లేక

ఉత్పత్తిస్సంకరాణాం చ వృత్తిరాఖ్యాతథైవచ
సూత్రేపి గురుణాప్రోక్తా తథైవ భృగుణోదితా 53

సర్వే సంకరజాశ్చైవ శూద్రాశ్చాపి ద్విజాస్త్రియః
కృతే త్రేతాయుగే వాపి ద్వాపరేఽ పి కలౌ యుగే 54

---

**ప్రతిష్ఠితాః తద్విశ్వరూప వైరూప్యంరూపమన్యద్ధరేర్మహత్ సమస్త శక్తి రూపాణి తత్కరోతి మహేశ్వర. దేవతిర్యఙ్మనుష్యాఖ్యా చేష్టావంతి స్వలీలయేత్యాది భగవతాపరాశరేణచోక్తం. ఏషుసర్వేషు భగవతో విగ్రహేషు సాంసారిక ఫలప్రదాన ఏకమాత్రయా తారతమ్యం నిశ్శ్రేయసంతు వ్యాపకానుసంధాయినాం సర్వత్ర హస్తావభేయం అలమియతా తస్య శ్రియా సహ దాంపత్యం చ నిత్యం తత్తద్వ్యూహాద్యనురూపాశ్చ లక్ష్మ్యాదివ్యూహాదయశ్శాస్త్రేషు ప్రతిపాదితాః వ్యూహాదిషు మిథోఽ ంగాంగి భావాదికం స్వసంకల్పమాత్రాయత్తం ఈశ్వరస్య సర్వత్రైకత్వాత్ యత్తు యంత్ర విశేషాదిషు లక్ష్మీ సుదర్శనాదీన్ ప్రతి వాసుదేవాదేరంగత్వం క్వచిత్క్వచి త్ప్రతిపాద్యతే తత్ర యథా వస్థిత బ్రహ్మాత్మకత్వానుసంధానేన స్వాత్మానం ప్రత్యేవ స్వస్యై చ్ఛమంగత్వమితి నవిరోధః. బ్రహ్మాదృష్ట్యానుసంధానేతు తత్తత్ఫల విశేషార్థం తదంగకత్వేనప్రాధాన్య దృష్టిరితి త్రయ్యంతోదితదృష్టివిధ్యంతరేష్వివ నతత్త్వ వ్యవస్థాభంగః. ఇత్యాదిద్రష్టవ్యం. శ్రీమద్దేశికాదీనాం శ్రీసూక్తిషు. ఆనందసంహితాయామస్యాంచ ప్రథమాధ్యాయే దశమశ్లోకమారభ్య పరస్వరూప ముక్తం ద్రష్టవ్యంతమేవార్చావతారం ప్రస్తోత్యర్చేతి. 16, 17 వాస్తుగ్రామః తదంగ ఆలయే. 18. వేదస్స్వాధ్యాయః. వేదీయాగః. (వేదిరిత్యుచితం) యస్య వేదశ్చ వేదీచ**

---

కామచారంబు వలన జనించినవారలు సంకరజాతులన బడుచున్నారు. సంకరోత్పత్తియు వారలకు నియమింపబడిన వృత్తియు నామ భేదంబును శ్రీ సూత్రమందాచార్యులవారిచేతను ఇట్లే భృగ్వాది మహర్షులచేతగూడ విస్తరించి చెప్పబడినందున నాయంశమచట గనం దగును. 54. ఇట్లు

ఇహజన్మని దేహాంతే విష్ణుసాయుజ్య కాంక్షిణః
గ్రామే విష్ణుం ప్రతిష్ఠాప్య వైఖానస విధానతః 55

విప్రై ర్వైఖానసైర్విష్ణోః కారయిత్వార్చనం నరాః
వర్ణాశ్రమఫలం లబ్ధ్వా యాంతి విష్ణోః పరం పదం 56

**విచ్ఛిద్యేతే త్రిపూరుషమితి తద్విహీనస్య వ్రాత్యత్వస్మరణాత్. తదర్చనం 'యజ్ఞేషు విహీనం తత్సంపూర్ణం భవ'తీతివత్సభ్యాగ్ని ర్వేదశ్చ భవతీత్యర్థః. 19. వృక్షస్యేతి స్కంధస్య శాఖానాం చేత్యర్థః 20. స్థానపంచకమిత్యర్చావతారాభివ్యక్తిస్థానపంచక మిత్యర్థః 21.23. భక్తానుకంపయేతి అంభస్యపారే భువనస్య మధ్యేనాకస్యపృష్ఠే మహతో మహీయాన్ ఇతి శ్రుత్యుక్తవత్ అస్యార్థః. అపారే అంభసి మహార్ణవే. భువనస్య మధ్యే శ్రీ వేంకటాద్రౌ నాకస్య పృష్ఠే పరమపదే చ మహతో మహీయాన్ పరమపురుషో వర్తత ఇత్యర్థః. తధోచ్యతే వారాహీ చ. అంభస్యపారే భువనస్య మధ్యేనాకస్య పృష్ఠే భువివేంకటాద్రా వితీత్యాది భాష్యకారై రుక్తం. 24,26. స్వయంవ్యక్తే త్యతఃపూర్వం 'పునాతి, దేశమఖిల ముక్తం స్థలచతుష్టయమిత్యర్థకం వాక్యం త్రుటితం స్యాత్. 27. వైఖానసార్చనం ప్రస్తౌతి యత్ర యత్రేతి, యథా శైలే**

బహుప్రకారంబులగు సంకరజాతులును, శూద్రులును ద్విజులందరును, స్త్రీలునుగూడ ఈజన్మమందే (దేహావసానకాలమున) విష్ణుసాయుజ్యమును బొంద నిశ్చయింతురేని వారలు నివసించియుండు గ్రామమున వైఖానస విధానంబుగ విష్ణుని ప్రతిష్ఠచేయించి వైఖానసులచేత నా విష్ణునారాధింప జేసినచో తమ తమ వర్ణాశ్రమ ఫలంబులనన్నిటిని పొందుటయేగాక దేహావసానమందు శ్రీమహావిష్ణుని పరమపదంబు నలంకరింతురు. కృత త్రేతాది చతుర్యుగంబులలో గూడ నిట్టి యర్చావిధానమే మోక్ష సాధనమై యున్నది. 55. ఇట్టి మహత్త్వమర్చన మందుండుటచేత నాభగవంతు నాశ్రయించిన వారలు భగవత్తుల్యులగుచున్నారు. 56. సర్వకాల సర్వావస్థల

తస్మాత్తే భగవత్తుల్యా భగవంతం సమాశ్రితాః
(సర్వేషామపి వర్ణానాం బ్రాహ్మణో గురురుచ్యతే
బ్రాహ్మణానాంచ సర్వేషాం గురు ర్వైఖానసస్స్మృతః) 57

యేఽ ర్చయంతి సదా విష్ణుం న తే ప్రాకృతమానుషాః
జిష్ణులోకాత్పరిభ్రష్టాస్తే దేవా నాత్ర సంశయః 58

---

**సుప్రగే సహస్ర భూసురాదూర్ధ్వే గ్రామే బ్రహ్మాంకణేషుచ వైఖానసేన సూత్రేణ నిషేకాది సు సంస్కృతైః భార్గవాది మహా తంత్ర మంత్ర భేద విచక్షణైః అనుద్ధృతైర్మంత్రగణై ర్వేద వేదాంత పారగైః క్రమాధ్యయన సంపన్నై స్స్యాంగో పాంగై స్సుసంస్కృతైః పంచమూర్తి ప్రకారేణ ప్రతిష్ఠాప్యార్చయేద్ధరిం వైదికం తదితి ప్రోక్తం రాజరాష్ట్రాభివర్ధన మితి కారణే బ్రహ్మాంశంతు చతుర్భాగంకృత్వావాయవ్య భాగతః పంచమూర్తి క్రమేణైవ విష్ణుం సంస్థాప్యపూజయేత్ ఇతి భీమసంహితాయాం శైవమేవంమయాఖ్యాతం వైష్ణవంత్వథునోచ్యతే వైష్ణవంచ త్రిధా ప్రోక్తం తథా సమయభేదవత్ పాంచరాత్రం భాగవతం తథా వైఖానసం మతం శుద్ధం మిశ్రం తథా సౌమ్యం యథాసంఖ్యం క్రమేణ తు. వైదికాచారబాహ్యం యత్తద్రౌద్రమితి కీర్తితం, వైదికాచార సంబంధా దిదం శ్రేష్ఠముదాహృతం, గ్రామాదీనాం సమీపేతు మిశ్రోక్తం స్థాపయేద్బుధః అబ్ధి నద్యాది తీరేషు శుద్ధోక్తం స్థాపయేత్తథా, విప్రవాసేషు సర్వేషు సౌమ్యోక్తేనైవ కారయేత్, ఇతి జ్యోతిషేహయగ్రీవ సంహితాయాం శ్రీ శాస్త్రేణైవ కర్తవ్యం గ్రామ మధ్యాలయార్చనం పాంచరాత్ర విధానేన నాచరేదితి శాసనం.**

---

యందును, శ్రౌతస్మార్తాదికర్మలయందును విష్ణునే యెల్లపు డారాధించువారలు సామాన్యమనుష్య భావంబున చూడదగిన వారలు కాదు. స్వర్గలోకమునుండి క్షీణపుణ్యులై యవతరించిన దేవతలే యగుదురు. 57. మరియు నిట్లే వైఖానసుల నాశ్రయించునట్టి భక్తులును దేవతలేయనుటయు నిర్వివాదము. 58. ఎవ్వరు వైఖానసులను నిందింతురో వారలు వేద వేదాంత వేద్యుడగు

ఆశ్రయంతి సదానిత్యం యే వైఖానససూత్రిణం
జిష్ణులోకాదిహోత్పన్నాస్తే దేవానాత్ర సంశయః 59

యే నిందంతి మహాత్మానం విష్ణుం వైఖానసం పరం
వేద వేదాంత వేద్యస్య భవంతి మమ నిందకాః. 60

**ఇతి కాలనిర్ణయేచ పంచమూర్తి విధానోక్తైర్విష్ణుం సంస్థాప్యచార్చయేదితి హారీతస్మృతౌ, శ్రౌతం మహర్షిభిః ప్రోక్తం వసిష్ఠాద్యైః పురాతనైః. వైఖానసైశ్చ భృగ్వాద్యైస్సనకాద్యైశ్చ యోగిభిరిత్యారభ్య శ్రౌతేనైవ హరిం దేవమర్చయంతి మనీషిణ' మంజర్యాం ఇతి, 28. తాంత్రికైరితి ఉద్ధారపూర్వకో మంత్రో యస్యతాంత్రీక ఉచ్యతే. వినియోగ ప్రధానస్తు యోమంత్రో వైదికస్మృతః ఇత్యుక్తతంత్ర శరణాః తంత్రశబ్ద వ్యపదేశాన్న తాంత్రికత్వం పరంతు యత్రోద్ధృతమంత్రైః ప్రయోగోస్తిఽ తస్య తాంత్రికత్వం యత్ర వేద మంత్రైః ప్రయోగస్తస్య వైదికత్వం శ్రీవైఖానస శాస్త్రే వేదవేదాంత మంత్రై రేవ ప్రయోగ విధానాత్త ద్వైదికమేవ న తు తాంత్రిక మితి పురాతంత్ర మిత్యాదౌ తంత్రశబ్ద వ్యపదేశః శ్రీవిఖనస్సూత్రసూచిత భగవదారాధనస్య తంత్రకృత్య ప్రతిపాదనాత్ ఇత్యాది, వాసాధికారోక్తం పంచకాలపరాయణత్వం వ్యాచఖ్యౌమంజర్యాం భాష్యకార ఇతివిస్తరస్తతోఽ వసేయః 30,32 అనర్హా ఇత్యత్రాశుద్ధా ఇతి పాఠః 33,34 శ్రౌతేత్యస్యశ్లోకస్య తృతీయా ఆవృత్తిః 35. అన్యైర్బోధాయనాదిభిః క్లుప్తానాం ప్రణీతానాం సూత్రాణాం నేత్రం నేత్రభూతం యచ్చ తథా స్థిరీకృతం వేద వేదాంగవేదాంతైర్ఖ్యాయః. ప్రకాశిత స్వప్రామాణ్యం స్థిరశబ్దస్య**

నన్ను నిందించిన వారలగుచున్నారు. 59. ఈ విధముగ భగవానునిచే ఆచార్యులవారికి చెప్పబడినది. దానినే ఆచార్యులవారు మాబోటి శిష్యకోటికుపదేశించిరి. (**'సబ్రహ్మ విద్యాం సర్వవిద్యాప్రతిష్ఠా మథర్వాయ జ్యేష్ఠ పుత్రాయ ప్రాహ'** యని యుపనిషత్తు చెప్పుచున్నది. అథర్వ యనగా భృగువు.) 60. వైఖానస పంచరాత్ర శాస్త్రముల రెంటిలోనే యొక్కటిని గాని

ఇత్యుక్తం హరిణా పూర్వం విఖనో మునయే బుధాః
భృగ్వాదీనాం తథాస్మాకం గురుణైవ ప్రబోధితం. 61

వైఖానసాశ్రితాస్సర్వే పాంచరాత్రాశ్రితా అపి
భవేయుర్వైష్ణవానిత్యం విష్ణుసాయుజ్యకాంక్షిణః 62

---

**ప్రకాశోఽర్థః. అన్యథా అభూతతద్భావార్థకంత్వినావిరోధాత్. 36. పితేతి, 'వైఖానసో విఖనసో విఖనాశ్చ విరించనః' ఇతికోశః తథా 'విఖనసాఽర్థితో విశ్వగుప్తయ' ఇతి శ్రీభాగవతం. 37. ఫలార్థినః కర్తారః పుత్రేభ్యో భృగుముఖ్యేభ్యో యధాహ భగవానజ ఇత్యాది, 38,39. 'వైఖానస ఋషేః పూర్వం విష్ణోర్వాణీ సముద్భవేత్' 'యోబ్రహ్మణ' మిత్యాదయస్తత్ర ప్రమాణం. 40,43. ఏవం యః కురుతే భక్త్యా దేహాంతే కృపయా ప్రభో రిత్యర్థకం కించిత్త్రుటితం స్యాత్ తతశ్చతుర్భుజ ఇతి. 44,45. సద్యస్తస్మిన్నేవ జన్మని. 46. శ్రీ శాస్త్రస్యావిశేషేణోపాదేయత్వం ప్రశంసితుం వర్ణోత్పత్తిమాహ ముఖేతి. 48,57. విష్ణులోక ఇత్యపిపాఠః. జిష్ణు లోకస్స్వర్గః 'శుచీనాం శ్రీమతాం దేహ యోగభ్రష్టోఽభి జాయతే. అథవా యోగీనామేవ కులే భవతి ధీమ' తా మితి 'నహి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛ' తీతి భగవదుక్తత్వాత్. 58.61. వైఖానసాశ్రితా ఇతి. 'వైఖానసా ద్యాగమోక్త దీక్షాం ప్రాప్తోహి వైష్ణవ' ఇత్యాది. 62.63.**

---

యాశ్రయించి విష్ణు సాయుజ్యకాంక్షులగు భక్తులు వైష్ణవు లగుచున్నారు. 61. వైఖానసవంశమందుదయించిన మాత్రముననాతడు ప్రత్యక్ష పరమేశ్వరుడగుచున్నాడు. కావున భగవద్భక్తులందరును వైఖానసు నాశ్రయించి మోక్షము నందుదురు.

వైఖానస కులేజాతః ప్రత్యక్షపరమేశ్వరః
ఆశ్రయేరన్తతస్సంతు సర్వే నారాయణాశ్రితాః 63

ఇత్యార్షే శ్రీ వైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం భగవద్విగ్రహ స్థలపంచక వైదిక తాంత్రికార్చనక్రమ నిర్ణయో నామ చతుర్దశో௨ ధ్యాయః

---

**అస్మిన్నధ్యాయే௨ ర్చనద్వైవిధ్యం భగవద్విగ్రహ భేదః స్థానపంచక వివరణం వైదికార్చన మహత్త్వమిత్యంశాః ప్రతిపాదితాః ఆహత్య శ్లోకానాం త్రిషష్టిః త్రుటితపాదౌ గథితౌ కుండలీకృతం సార్ధశ్లోకద్వయం న గ్రథితం.**

**చతుర్దశాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా.**

---

ఇది యార్షమగు శ్రీవైఖానస శాస్త్రమున మరీచి ప్రోక్తమగు నానంద సంహిత యందు స్వార్థ పరార్థార్చనము, పరవ్యూహాది భగవద్విగ్రహభేదము స్థలపంచక వివరణము వైదిక తాంత్రికార్చనా తారతమ్యము, వైదికార్చన శ్రైష్ఠ్యముననునంశములుగల చతుర్దశాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సంపూర్ణం.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 15. అథ పంచదశోఽధ్యాయః

విఖనసోత్పత్తిః

పునర్వస్సంప్రవక్ష్యామి సంభవం విఖనోమునేః
శ్రుణ్వతాం సర్వపాపఘ్నం సాక్షాన్మోక్షప్రదం శుభం. 1

సర్వాభీష్టప్రదం పుణ్యం శ్రుణుధ్వం సువ్రతాదయః
ప్రళయానంతరం సాక్షత్పురుషః ప్రకృతేః పరః 2

---

**సంస్కృతవ్యాఖ్యా**

**అథ ప్రసంగాదీదృశ మహామహిమచ్ఛ్రీశాస్త్ర ప్రణేతుర్భగవతో మహర్షేర్జన్మ విస్తరం వక్తుముపక్రమతే పునరితి. పూర్వం చతుర్థాధ్యాయే శ్రీశుకనారద సంవాద సారత్వేన 'అథ సస్మారే' త్యాదినాఽధ్యాయాంతేన విఖనసోత్పత్తిరుక్తేత్యత ఆదరాతిశయాద్భూయః కథయామీత్యాహపునరితీత్యర్థః. యద్వా భగవతో ఽవతారస్య బహ్వీభ్య శ్శ్రుతిభ్యో బహుధా ప్రతిపాదనాత్ తాసాం కల్పాంతరత్వేన**

---

ఆంధ్రతాత్పర్యం

పూర్వమందు నాల్గవయధ్యాయములో విఖనసుని యుత్పత్తి ప్రకారం బుపదేశింపబడియు నాదరాతిశయంబున నీ యధ్యాయము మొదలు తిరిగి యా విఖనసుని యుత్పత్తియు చరిత్రంబును సవిస్తరంబుగ జెప్పబడుచున్నవి. ఓ సువ్రతాదులగు మహనీయులారా! తిరిగి మరియొక తీరున శ్రీ విఖనోమునీంద్రుని యుత్పత్తి నెరిగించుచున్నాను. ఇయ్యది వినువారలకు

కారణాబ్ధిజలే విష్ణుర్యోగ నిద్రావశంగతః
ద్విలక్షార్ధ ప్రమాణేన శయానః ప్రభురవ్యయః 3

**విషయ వైవిధ్య దర్శనాయాహ పునరితీత్యాద్యూహ్యం, విస్తరస్తూత్తరత్ర వక్ష్యతే. భగవత్కథానాం మోక్షప్రదత్వం ప్రసిద్ధం. 14. ప్రళయానన్తరమితి. ఏకదా ప్రలయకాలే భుజంగపతిభోగపర్యంకశయితస్య నారాయణస్య నాభికమలే బ్రహ్మోద్భవః భగవదంశ భూతశ్చతుర్ముఖో జగత్సర్వం సృజతీతి విజ్ఞాయత ఇతి విమానార్చనకల్పే మరీచిః (81 పటలం) తథా 'అనిరుద్ధాంశజశ్శ్రీమాన్ పద్మనాభః పురాతనః సంహృత్య లోకాన్ పురుషో నాగపర్యంక మేయివాన్ తత్ర పుంసశ్శయానస్య నాగపర్యంకభూషితే హిరణ్మయం పద్మగర్భం నాభేరండమజాయతేతి.**

**పాద్మే (3 అ.) తథా 'నారాయణో௨ సృజత్తోయం తత్రైవా సీన్మహార్ణవః శయానస్య తథా పద్మమభూన్నాభ్యాంపురందర హృషీకేశస్సభగవాన్ పద్మయా సహవిద్యయా అప్సు సంశయనం చక్రే యోగనిద్రావశంగతం. యా సా ప్రోక్తా మహాకాళీ స్యాన్నిద్రాతా మసీహ్యభూత్' ఇతి చాత్రైవ ప్రకృతేరితి. ఇదముక్తం భవతి.**

సర్వపాపంబులను బోనడుచు నదియు సాక్షాత్తుగ మోక్షము నిచ్చునట్టిదియు శుభంబును సర్వాభీష్ట ప్రదంబును పుణ్యంబునగు గావున మీరలు దీనిని మిక్కిలి యవధానంబు గలిగి వినుడు 1. ఒకానొక ప్రళయమున కనంతరము ప్రకృతికంటె పరుండగు సాక్షాత్పరమపురుషుడగు విష్ణుండు కారణంబులగు నబ్ధిజలంబులందు యోగనిద్రావశంగతుడై ద్విలక్షార్ధప్రమాణంబున శయనించి యుండెను.

ఇందలి సంగ్రహంబీతీరుగ జెప్పనగును. అశేషంబులగు చేతనాచేతనంబును ప్రకారంబుగ గలిగిన పరబ్రహ్మము ప్రమేయమగుచున్నది. అందంతర్గతంబై యున్న సమస్తంబును ద్రవ్యము అ ద్రవ్యము అని రెండుగ విభజింప దగియున్నది. ఉపాదానంబగు దానిని ద్రవ్యమనియు

**అత్రాశేష చిదచిత్ప్రకారకం బ్రహ్మ ప్రమేయం. తదన్తర్గతం చ సర్వం ద్రవ్యాద్రవ్యాత్మనా విభజ్యతే ఉపాదానం ద్రవ్యమతథాభూతమద్రవ్యమితి చ తల్లక్షణం. అవస్థాశ్రయ ఉపాదాన సంయోగరహితమద్రవ్యం ద్రవ్యంచ బహుధా విభక్తం. 'ద్వేధా జడాజడ తయా ప్రత్యక్తదితరతయాపి వా ద్రవ్యం షోఢా త్రిగుణానేహో జీవేశ్వర భోగభూతి మతిభేదాత్. ధీ కాలభోగభూతీరవివక్షిత్వా గుణాదిరూపత్వాత్. దేహాత్మే శభిదార్థం త్రేధా తత్త్వం వివించతే కేచిత్' ఇత్యాదినా ప్రకారాన్తరా దృశ్యన్తే యథా జడమజడం చేతి ప్రత్యక్పరాక్చేతి త్రిగుణకాల జీవేశ్వర శుద్ధసత్త్వ ధర్మభూతజ్ఞానానీతి ద్రవ్యస్యైవం షడ్విధత్వే చిదచిదీశ్వరభేదేన త్రేధా విభాగః కేషాం చిత్ స్పష్ట ప్రతిపత్త్యర్థమితి సమాధత్తేధికాలేతి చిదచిదీశ్వర తత్త్వత్రయ నిరూపణస్యైవ దేహాత్మ భ్రమస్వ తంత్రాత్మభ్రమ నివర్తకతయాఽ త్యంతావశ్యకత్వాద్ధర్మ భూతజ్ఞానస్య జ్ఞానాశ్రయరూపచేతనతయా నిత్య విభూతేర్విగ్రహాదిరూపేణేశ్వర విశేషణతయా కాలస్య తత్త్వత్రయ విశేషణతయా ప్రతీయమానత్వా ద్దేహాత్మభ్రమస్వతంత్రాత్మభ్రమ**

---

తద్భిన్నమగు దాని నద్రవ్యమనియు చెప్పవచ్చును. ఉపాదానమనిన నవస్థాశ్రయంబని భావము. అద్రవ్యము సంయోగ రహితమైనది. ఇందు మొదటిదగు ద్రవ్యము బహువిధములుగ విభజింపబడినది. జడము, అజడము అనియు, ప్రత్యక్కు పరాక్కు అనియు, త్రిగుణము, కాలము, జీవుడు, ఈశ్వరుదు శుద్ధసత్త్వము, ధర్మభూతజ్ఞానము అనియు సంగ్రహముగ నిందలి విభాగవిశేషంబుల జెప్పవచ్చును. అందు త్రిగుణాది భేదంబున నారుగా విభజింపబడిన ద్రవ్యమునందు ధర్మభూతజ్ఞానంబును శుద్ధసత్వంబును, కాలంబును త్యజించి కొందరు చిదచిదీశ్వరులను తత్త్వత్రయంబునే చెప్పుచున్నారు. ధర్మభూతజ్ఞానము జ్ఞానాశ్రయంబగుటచే చేతనమందును నిత్యవిభూతియు విగ్రహాది రూపంబున నీశ్వరునందును కాలము తత్త్వత్రయంబునకు విశేషణంబుగను ఉపసర్జనంబులగుటచే దేహాత్మభ్రమ స్వతంత్రాత్మభ్రమలకు నివర్తకములు గాజాలకుండుటం చేసియు

**నివృత్త్యనుపయోగిత్వాచ్చ తత్త్వత్రయ నిరూపణమేవ కేషాంచిత్సమ్మతమితి భావః. అద్రవ్యం పునస్సత్త్వరజస్తమాంసి శబ్దాదయః పంచ సంయోగశ్శక్తిరితి దశధా విభజ్యతే. తదేవ త్రిగుణం ప్రకృతిః రజోగుణకం తమోగుణకం మదాద్యాశ్రయత్వ మితివా తల్లక్షణం. తచ్చేహ విచిత్రసృష్ట్యుపకరణత్వాన్మాయా ప్రోచ్యతే. వికారానస్యాః ప్రకరోతీత్య పాదానేక్తిన్ ప్రత్యయాంతత్వేన వ్యుత్పాద్యతే ప్రకృతిరితి. విద్యావిరోధాదిభిరవిద్యాదిశ్చోచ్యతే. తచ్చ సమవిషయ వికారసంతానాంశ్చ కాలభాగ భేదాభ్యామారభతే. ఇదం చ పరిస్పందాది యోగ్యభూతేంద్రియ పరిణామదశాయా మపి నిశ్ఛిద్రమేవ తత ఏవ హి స్వకార్యవ్యాపకత్వం ద్వయోరన్య తరస్య వానస్పర్శ శూన్యత్వేన సప్రతిఘత్వ విరోధః వాయ్వాదిభూత చతుష్టయం హి స్పర్శవదస్పర్శే నాకాశేన వ్యాప్తం, ఇదమేవ త్రిగుణం పూర్వావస్థోప మర్దకావస్థాభేదాచ్చతుర్వింశతి తత్త్వాని మూల ప్రకృతిర్మహానహంకార ఇంద్రియాణ్యేకాదశ పంచ తన్మాత్రాణి**

---

తత్త్వత్రయమాత్ర విభాగంబున నట్టి భ్రమ నివృత్తి గలుగుట చేతను యీ విభాగమే న్యాయమైనదని వారల మతమై యున్నది. అద్రవ్యంబును సత్త్వము, రజస్సు, తమస్సు, శబ్దము, స్పర్శము, రూపము, గంధము, సంయోగము, శక్తి యని పది విధంబులుగ విభజింపబడుచున్నది. (ద్రవ్యవిభాగమందాది యగు) త్రిగుణమే ప్రకృతి యనబడును రజో గుణకము. తమోగుణకము మహదాద్యాశ్రయత్వము ననునివి త్రిగుణ లక్షణము. శుద్ధ సత్త్వమందతివ్యాప్త మగుటచే సత్త్వగుణకంబని మాత్రము చెప్పజనదు. ఇయ్యది విచిత్రములగు సృష్టి కార్యంబుల కుపకరణమగుటం జేసి మాయ యనియు, వికారంబులను గలుగజేయునది గావున (నవయవార్థంబుచే) ప్రకృతియనియు విద్యా (బ్రహ్మవిద్య) విరోధియగుటచే యవిద్యయనియు నిట్లే యచిదచేతన ప్రధానాది శబ్దంబులచే వ్యవహరింప బడుచున్నది. ఇయ్యది సృష్టిసంహారాదికాలభేదంబునను గుణ వైషమ్య యుక్తతద్రహితం బులగు దేశ భేదంబునను నామ రూపవిభాగ నిర్దేశానర్హత్వరూప సమవికార

**పంచభూతాని చేతి. నవ్వేకస్య బహుధావ స్థిత విశ్వాత్మనా పరిణామః. ఏకస్త్యైవ మృత్పిండస్య ఘటశరావాది రూపేణేవేతిచేన్న. నిరవయవే తథానుపపత్తేః సావయవత్వే వా బహూనామేవ బహుధా పరిణామప్రసంగాత్. తథా చ గతమేకోపాదానవాదేన. సా చ సమత్రైగుణ్యా మూలప్రకృతిః తస్యామపి మాత్రయా భేదమవలంబ్య అవ్యక్తాక్షర విభక్తావిభక్త తమోరూపావస్థా చతుష్టయమామనన్తి మహర్షయః. తత్రాహంకారత్వా వస్థాఽ వ్యవహిత పూర్వావస్థాన త్రిగుణం మహాన్ సత్రిధా, సాత్త్వికో రాజసస్తామసశ్చేతి. తత్ర తత్తద్గుణోన్మేషవశాదంశభేదా త్తత్తద్వ్యపదేశః ఇంద్రియత్వావస్థాఽ వ్యవహిత పూర్వావస్థా విశిష్టం త్రిగుణ మహంకారః సోఽ పి పూర్వవత్త్రివిధః తత్ర సాత్త్వికాదింద్రియాణి తామసాచ్ఛబ్ద తన్మాత్రం రాజస ఉభయాను గ్రాహకః ప్రాణాద్యన్యత్వే సతి హృత్కంఠ చక్షురాదిశరీర ప్రదేశ విశేషావచ్ఛిన్న వ్యాపారతయా తత్తత్కార్య విశేష శక్తమింద్రియం. తచ్చ ద్విధాప్రాకృతమప్రాకృతమితి శుద్ధాశుద్ధయోగాదేస్తద్భేదః (అవ్యక్తమహ**

---

సంతానంబులను తన్ని ర్దేశార్హత్వరూప విషమ వికార సంతానంబులను ఆరంభించుచున్నవి. అనగా సతత వికారశీలంబగు. ప్రకృతి గుణవైషమ్య యుక్తప్రదేశ విశేషంబున మహదాది విషమ వికారములను ప్రదేశాంత రంబున సమవికారంబులను గూడ గల్పించుచున్నదని భావము. విషమ వికారరాహిత్యమునే ప్రళయ మనుటచే యపుడు సమ వికారంబులు గలిగినను ప్రళయత్వ వ్యాఘాతములేదు. ఇయ్యది పరిస్పందాది యోగ్యములగు భూతేంద్రియ పరిణామదశ యందు సైతము సచ్ఛిద్రముగాక నిశ్ఛిద్రమే యైయున్నది. దాననే స్వకార్య వ్యాపకత్వంబును సిద్ధించుచున్నది. ఆకాశపర్యతంబులగు వికారముల యందు ప్రకృతి వికృతుల రెంటియందును స్పర్శములేదు గావున భూతేంద్రియాది వికార ప్రదేశములందును సహావస్థానంబుగను నిశ్ఛిద్రంబుగను ప్రకృతి పదార్థము వ్యాపించి యుండుట కెట్టి ప్రతి ఘాతంబును లేదు. ఉద్దిష్ట పదార్థంబుల

**దహంకారేష్వపి ప్రాకృతా ప్రాకృతా విభోగఽ స్తీతి కేచిదాచార్యాః) శబ్దతన్మాత్ర సహభవత్వ సాత్వికాహంకారోపాదాన ద్రవ్యత్వాది ప్రాకృతేంద్రియ లక్షణం పునశ్చేంద్రియం ద్వివిధం జ్ఞానేంద్రియం కర్మేంద్రియమితి.**

**జ్ఞానప్రసరణ శక్తమింద్రియం జ్ఞానేంద్రియం తత్ షోఢా మనశ్శోత్రాదిభేదాత్. అశుద్ధ సత్త్వేసతి పంచవిషయ సాధారణేంద్రియత్వం స్మృతికరణేంద్రి యత్వమిత్యాది ప్రాకృతమనో లక్షణం తచ్చహృద్పదేశమాత్రాధిష్ఠానం ఇంద్రియాంతరాణామపి హృత్పదేశ ఏవ కందస్థానం స్థానాన్తరేష్వపి యధా సంభవం వృత్తిశ్చ ఆత్మనోऽపి తత్ర భూయసావృత్తి. మన ఏవాంతః కరణం సంకల్పాధ్యవ సాయాదయ స్తద్వ్యాపారభేదా దేవ జాయన్త ఇతి నాంతఃకరణ వైవిధ్యం (శబ్దాదిపంచకం) శబ్దమాత్ర గ్రహణశక్తమింద్రియం ప్రాకృతశ్రోత్రం తన్మనుష్యాదీనాం కర్ణశష్కుల్య వచ్ఛిన్న వృత్తి. ద్విజిహ్వానాం నయనవృత్తి త్వగాదీనామపీంద్రియాణాం పూర్వోక్త శ్రోత్రలక్షణే శబ్దమాత్రపద స్థానే క్రమాత్స్పర్శ మాత్ర పదన్యాసేన లక్షణమూహ్యం.**

---

రెంటిలో నవ్యతరంబు స్పర్శ శూన్యంబయినను సప్రతిఘత్వ దోషంబు గలిగిన దనుటకు స్పర్శవంతంబగు వాయ్వాది భూత చతుష్టయ స్పర్శవంతమగు నాకాశంబుచే వ్యాప్తయై యుండుటను దృష్టాంతముగ తీసుకొనదగును. ఈ విధమగు త్రిగుణమే పూర్వావస్థా ధ్వంసాత్మకమగు నుత్తరావస్థా భేదంబువలన నిరువది నాలుగుతత్త్వంబులగుచున్నది.

మూల ప్రకృతి, మహత్తు, అహంకారము, ఏకాదశేంద్రియములు (మనస్సు, వాక్కు, పాణి, పాదము, పాయు, ఉపస్థము, త్వక్కు, చక్షుస్సు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రాణము) పంచ తన్మాత్రములు (ఆకాశ, వాయు, తేజో, జల, పృథీవీ తన్మాత్రంబులు) పంచ భూతములు, (పృథివి, అప్పు, తేజము, వాయువు ఆకాశము) (1, 1, 1, 11, 5, 5= 24) ఇట్లు ఒక్కటియగు త్రిగుణంబునకు నానాకారంబగు ప్రపంచ రూపంబున పరిణామంబును ఏకమగు మృత్పిండము ఘటశరావాది రూపముగ పరిణమించుట

**తత్ర త్వగాశ్రయః కృత్స్నంవపుః ప్రదేశభేదేన స్పర్శోపలంభతారతమ్యం నఖదంత కేశాదిషు స్పర్శానుపలంభశ్చప్రాణ మాంద్య తారతమ్యాదుపపద్యతే. యథాయోగ్యం వాయ్వాది చతుష్టయం సంయోగేన తయా గృహ్యతే. స్పర్శాదయస్తు సంయుక్త నిష్ఠతయా చక్షురాదీనామాశ్రయా నయనగోళక తాలునాసాః తత్ర గజానాం నాసాహస్త ఇతి పాణిఘ్రాణయో రేక మేవాధిష్ఠానముచ్యతే. జంగమశరీరేష్వేవ ప్రాయశోఽ యమింద్రియ ప్రదేశ నియమః. చక్షుషా వాయువ్యతిరిక్తభూత చతుష్టయం తథైవ గృహ్యతే. రూపాదయోఽ పి స్పర్శాదివత్. జిహ్వాఘ్రాణాభ్యాం తు రసగంధౌ క్రమాత్సం యుక్తనిష్ఠతయా గృహ్యేతే. తదేవం మనస్స్పర్శన లోచనాని ద్రవ్యాద్రవ్య గ్రాహకాణి శ్రోత్రజిహ్వాఘ్రాణాన్యద్రవ్యగ్రాహకాణి సర్వేషామపీంద్రియాణాం తత్తత్కాలాది విశిష్ట వస్తుగ్రాహకత్వా ద్ద్రవ్యాద్రవ్య గ్రాహకత్వమేవవా. తతః కర్మేంద్రియం. ఉచ్చారణాదిష్వన్యతమక్రియా హేతుత్వం తల్లక్షణం. తత్పంచధా**

వంటిదిగాదు. అట్టి పరిణామము సావయవమగు మృత్పిండము నందువలె నిరవయవమగు ప్రకృతియందు సంభవింపజాలదు. అవయవాతిరిక్తమైన యవయవియగు త్రిగుణ ద్రవ్యము అంగీకరింపబడదు గావున నానావయంవంబులు (పరిణామవాదమందు) నానాకారంబులుగ బరిణమించుటయు తటస్థముగావచ్చును. కావునా నేకోపాదానవాదము సమంజసమైనది కాదు. మరియు నిది సమత్రైగుణ్యమై యొప్పుచున్నది. అందును స్వల్పమగు భేదము నవలంబించి యవ్యక్తము, అక్షరము విభక్తతమము, అవిభక్తతమము అనుపేర ప్రకృతి నాలుగు విధంబులుగ వ్యవహరింపబడుచున్నది. మూల ప్రకృతియనునది బీజస్థానీయము మహత్తత్వ మంకురస్థానీయము, అందవిభక్తతమంబనునది భూతలనిహిత బీజతుల్యము, విభక్తతమంబు మృత్తునుండి బయలువెడలిన బీజతుల్యము, అక్షరము సలిలసంస్పృష్టమగుటచే నార్ద్రమై శిథిలావయవంబులు గలిగిన బీజతుల్యము, అవ్యక్తముచ్ఛూన్య (యెండిన) బీజతుల్యము, ఇట్లనుటవలన

**వాగాదిభేదాత్. వర్ణోచ్చారణ కరణమింద్రియం వాక్. తచ్చ హృత్కంఠ జిహ్వామూల తాలుదంతోష్ఠనాసామూర్ధరూప స్థానాష్టకవృత్తి (అష్టౌస్థానాని వర్ణానామురః కంఠశ్శిరస్తథా. జిహ్వామూలం చ దంతాశ్చనాసికోష్ఠౌ చ తాలు చ శీక్షా 13 శ్లో) శుకాదివ్యతిరిక్త విహంగాదీనాం తత్తదదృష్ట సంస్థానాది సహకారి విరహాద్వర్ణో చ్చారణాశక్తిః శుకాదినామపి కించిత్తద్వైషమ్యాదుచ్చారణ వైషమ్యం శిల్పకరణ మింద్రియం పాణిః. స చ మనుష్యాదీనామంగుళ్యాది వృత్తిః. వారణాదీనాం నాసావృత్తిః. నను తాలుపాదాదిభిరప్యభ్యాస పాటవాన్మౌక్తిక గ్రథన లిపికరణాది శిల్పదర్శనాత్తత్రాపి తద్వృత్తిరాస్థేయా. సత్యం మాత్రయా వృత్తిరస్త్యేవ విరోధా భావాద్దేశభేధేన ఇంద్రియాంతర వ్యాప్తేదేశే௨ వస్థానాదేశ్చక్షు స్స్పర్శనాదౌ దర్శనాదితి. సంచారకారణమింద్రియం పాదః స చ మనుష్యాదీనాం చరణాది వృత్తిః. భుజగ పతగాదీనాం తూరః పక్షాదివృత్తిః 'పాదాత్కర్మేంద్రియా' దిత్యవయవ విశేషలక్షణా సర్వేషామపి జంతూనామేకాదశేంద్రియవత్త్వేన సాక్షాదింద్రియ నిషేధాయోగాత్. తస్య చ తత్తత్సంస్థానాది సహకారేణ స్థలజలగగనాది**

గుణత్రయ వైషమ్యమున కనంతర పూర్వావస్థయగు గుణసామ్యమే యవ్యక్తము (ఆయవస్థయందు గుణసామ్యంబును అస్ఫుటంబయి యొప్పును) అనియు, ఈయవ్యక్తమే చేతన గర్భసమష్టిరూపమై యక్షర శబ్ద వాచ్యంబగు, ననియు అక్షరాద్యవస్థా ప్రాప్త్యౌన్ముఖ్య విశిష్టంబగు తమంబ విభక్తతమంబనియు తదౌన్ముఖ్యరహితంబగు తమంబ విభక్తతమంబనియు తెలియుచున్నది.

(తమంబనిన చిద్గర్భంబును తెలియరాని సూక్ష్మ ద్రవ్యమునకు పేరని వ్యవహారము) ఇయ్యది సలిల విలీన లవణంబును చంద్ర కాంతమందలి సలిలంబును సూర్యకాంతమందలి వహ్నియునుంబోలె సర్వజ్ఞుడగు పరమాత్మ చేతనే తెలియదగియున్నది. కావున 'అవ్యక్తమక్షరేలీయతే అక్షరం తమసీ లీయతే, తమసః పరే దేవ ఏకీభవతి' అను మొదలగు శ్రుతులచే సలిల

**సంచారహేతుతా విహగాది పరకాయ ప్రవేశేఽ న్వయ వ్యతిరేకదర్శనాత్. మలాదిత్యాగకరణమింద్రియం పాయుః. స చ తత్తదవయవవృత్తిః విహంగ విశేషాణాం తు ముఖాదివృత్తిః యథా న్యాయతత్త్వే 'యథా వామాంధాళాదీనా మాస్యేన విణ్మూత్రోత్సర్గ' ఇతి. ఆనందవిశేషకరణ మింద్రియముపవస్థః. స చ మేహనాది వృత్తిః సిద్ధమిద్ధ 'మింద్రియాణి దశైకం చ పంచచేంద్రియగోచరాః' ఇత్యాది ప్రమాణైరింద్రియాణామేకాదశ సంఖ్యావత్వం వ్యవచ్ఛిద్యతే. చాధికసంఖ్యా ఏవమేషామేవైతావతామేవైవం స్వభావానా మేవాగమేనైన సిద్ధత్వాత్సౌగత వైశేషిక చార్వాక ప్రభృతీనాంస్త్రీంద్రియ పురుషేంద్రియాది కల్పనం కర్మేంద్రియ పరిత్యాగః. ఏకేంద్రియవాదః తత్రాపి త్వగింద్రియైకస్వీకారః శరీరస్యైవేంద్రియత్వం కర్మేంద్రియాణాం శరీరోత్పత్తి వినాశయోరుత్పత్తి వినాశౌ, మనోవిభుత్వ నిత్యత్వ తైజసత్త్వ నిర్మనస్కత్వాదీని రాజసాహంకారజన్యత్వ భౌతికత్వాదీన్యన్యాన్యపి ప్రలపితాన్య నాదరణీయాని. యుక్తి బాధాదయశ్చ యథా సంభవమున్నేయా ఇతి.**

---

విలీన లవణ న్యాయంబుగ నవి భక్తతమంబు ప్రకృతికాదిమరూపము, అందుండి విభక్తతమము, దానినుండి యక్షరము, అక్షరము నుండి యవ్యక్తము ఆయవ్యక్తమునుండి మహత్తత్వంబును గలుగుచున్నదను తాత్పర్యము.

అహంకారత్వావస్థకు అవ్యవహిత పూర్వావస్థావిశిష్టమగు ద్రవ్యము త్రిగుణద్రవ్యము మహత్తు (మహాన్) అనబడుచున్నది. ఈ మహత్తు సాత్త్విక రాజస తామస భేదంబులచే మూడు విధంబులగుచున్నది. ఒకొక్క యహంకారమందును గుణత్రయమే నిబిడమై యున్నను ఆయాగుణ గతంబగునుద్భవశక్తి విశేషంబు వలనను ఆయాగుణముల యొక్క ప్రచురాంశ భేదంబు వలనను సాత్త్వికాది వ్యపదేశ ముపపన్నమగుచున్నది. ఇంద్రియత్వావస్థక వ్యవహిత పూర్వావస్థావిశిష్ట త్రిగుణద్రవ్యము అహంకారమనబడును. ఇదియు మహత్తువలెనే సాత్వికాది భేదంబులచే

**అథ తన్మాత్రాది సృష్టిః. భూతానామవ్యవహిత సూక్ష్మావస్థావిశిష్టం ద్రవ్యం తన్మాత్రం. దధిరూపేణ పరిణమ మానస్య పయసోమధ్యమావస్థావద్భూతరూపేణ పరిణమమానస్య ద్రవ్యస్య తతః పూర్వాకాచిదవస్థా తన్మాత్రా తద్విశిష్టమపి ద్రవ్యం తన్మాత్రం తదేవభూతో పాదానమితి న శబ్దాదిగుణ మాత్రాద్భూతసృష్టిః. విశిష్ట శబ్దాది విషయాధికరణం భూతం. అత్రాపి ప్రాకృతా ప్రాకృతవివేకః పూర్వవత్. తన్మాత్రాణి చ భూతాని చ ప్రత్యేకం పంచధా. శబ్దతన్మాత్రాకాశాదిభేదాత్. తత్ర తామసాహంకా రాకాశయో ర్మధ్యమావస్థావిశిష్టం ద్రవ్యం శబ్ద తన్మాత్రం ఏవముత్తరోత్తర తన్మాత్రేష్వపి తత్తద్భూతద్వయ మధ్యమావస్థా విశిష్టత్వం అవిశిష్టతత్త ద్గుణాశ్రయత్వం తత్తద్భూతోపాదానత్వం చ లక్షణమూహ్యం. అస్పర్శత్వే సతి విశిష్ట శబ్దాధారత్వ శ్రోత్రాప్యాయకత్వం చాకాశలక్షణం. అయం చావకాశదానాదినోప కరోతీతి శాస్త్రసిద్ధత్వాదభ్యుపేత్యం ప్రత్యక్షశ్చాయమాకాశః యదోన్మీలనం చక్షుషస్తదైవాకాశో௨ యమితి ప్రతీతేః. ఆగమవశాదేవాకాశే శబ్దమభ్యుపయంతి**

త్రివిధంబగును. అందు సాత్త్వికాహంకారంబు నుండి యింద్రియములును, తామసాహంకారంబునుండి తన్మాత్రలును గలుగుచున్నవి. రాజసాహంకారము భయంబున కను గ్రాహకంబగును. ప్రాణాదులలో నన్యతమమై హృత్కంఠచక్షురాది ప్రదేశ విశేషావచ్ఛిన్న వ్యాపారముచే తత్తత్కార్య విశేషమునందు సమర్థమైన ద్రవ్యమును యింద్రియమని యనదగును. ప్రాకృతేంద్రియమనియు నప్రాకృతేంద్రియమనియు నింద్రియము ద్వివిధము శుద్ధ సత్త్వాశుద్ధ సత్త్వ యోగంబుచే నీ విభాగము చేయబడినది. (అవ్యక్త మహదహంకారా దులందును యిట్టి విభాగము కలదని యొక మతము గలదు) శబ్దతన్మాత్ర సహభవత్వము, సాత్త్వికాహంకారోపా దాన ద్రవ్యత్వముననునిది ప్రాకృతేంద్రియ లక్షణము, మరియు ప్రకారాంతరముచే నీయింద్రియమును జ్ఞానేంద్రియము, కర్మేంద్రియమునని రెండు తెరంగులుగ విభజించుచున్నారు. జ్ఞాన ప్రసరణ

**వృద్ధాః. ఆకాశాత్స్పర్శ తన్మాత్రం తతో వాయుః విశిష్టస్పర్శవత్త్వే సతి రూపశూన్యత్వం అస్మదాది స్పర్శనైకేంద్రియ గ్రాహ్య ద్రవ్యత్వమనుష్ణాశీత స్పర్శవిశిష్టత్వే సతి గంధశూన్యత్వమిత్యాదితల్లక్షణం. తస్య చ వాయోస్స్వభావాద్వా అదృష్టాత్మకేశ్వర సంకల్పాద్వాస్వారసికం తిర్యక్ప్రసారణం, పార్థివాది ద్రవ్యేణ వాయ్వంత రేణవాఽ భిఘాతవశాద్ధ మణోర్ధ్వగమనాదయః తే చ దూరస్థేన తృణరజ్జు ప్రభృతీనాం భ్రమణోర్ధ్వగమనాదిభిరనుమేయాః తత్రత్యేన స్పర్శన గ్రాహ్యాః ఏతేన వాయోర్నానాత్వమపి సిద్ధ్యతి. అస్య చ సర్వతః పార్థివాప్యోపరోధే సతిస్తంభః. భస్త్రికాంతర్గత వాయ్వాదౌ హి తథా దృశ్యతే. తస్యచ సలిలాతపకుసుమాది యోగాచ్ఛీతోష్ణ సౌరభారోపః. తథా చాన్వయవ్యతిరేకౌ సలిలాది సంసర్గేసతి వాయౌ శీతస్పర్శాది ప్రత్యయః. తదభావేనేత్యనుభవాత్. (దూరూహోం వస్తు శక్తిమవలంబ్యైవ స్వభావః ప్రభావశ్చ భవద్భిరాయుర్వేదాచార్యైరేవ క్వచిత్క్వచి ద్దుందుభి స్వనాదావుపవర్ణ్యమానత్వా'ద్భుద్భిస్సమానైస్సర్వేషాం విపరీతై ర్విపర్యయ'**

---

శక్త మగునది జ్ఞానేంద్రియము. ఇది మనస్సు, శ్రోత్రము, త్వచము, చక్షుస్సు, రసనము, ఘ్రాణము అని యారు విధంబులయి యున్నది. (మనసునకు జ్ఞాన ద్వారంబుననే సర్వహేతుత్వము సిద్ధించును. గావున సర్వప్రవృత్తులును మనః పూర్వకంబులు గావున మనసును కర్మేంద్రియంబను సాంఖ్యుల వాదము సరియైనది కాదు. అశుద్ధ సత్త్వమయి పంచవిషయ సాధారణేంద్రియత్వము స్మృతి కరణేంద్రియత్వముననునిది ప్రాకృత మనోలక్షణము, ఇయ్యది హృత్ప్రదేశ మాత్రాధిష్ఠానమై యున్నది. ఇంద్రియాంతరంబులకును నీ హృదయప్రదేశమే కందస్థానమై యొప్పుచున్నను ఆ యా స్థానాంతరముల యందును యధాసంభవముగ నవస్థానము గలిగియున్నది. ఆత్మకు గూడ నా ప్రదేశమందే విశేషవృత్తి గలిగియున్నది. ఇట్టిమనంబే యంతఃకరణంబనంబడును. సంకల్పము, అధ్యవసాయము మొదలగునవియు నా మనుసునందే వ్యాపారభేదంబుచే

**ఇతి న్యాయాద్వాయుశ్శేత ఇతి వాదో౽పి నిరస్యతే) స చ త్వగింద్రియాప్యాయనేన ప్రాణ శరీర విషయాత్మనా చోపకరోతి. తత్ర శరీర ధారణాది హేతుర్వాయువిశేష ఏవప్రాణ సంజ్ఞః.**

**స ఏవ వ్యాపార భేదాత్పంచధా దశధా చోచ్యతే. తథా 'న వాయుక్రియే పృథగుపదేశాత్' 'పంచవృత్తిర్మనోవద్వ్య పదిశ్యతే' ఇతి సూత్రకార అహ. (అయమర్థః యః ప్రాణస్సవాయుః స ఏష వాయుః పంచ విధః' ఇతి శ్రుతిబలాద్వాయుః ప్రాణ ఇతి న సంభవతి. ఉచ్ఛ్వాస నిశ్వాసాదిషు ప్రాణప్రసిద్ధేః వాయు క్రియాప్రాణ ఇత్యపి న సంభవతి పృథుగుపదేశాత్. 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ ఖం వాయురితి వాయ్వపేక్షయా ప్రాణస్య పృథగుపదేశాత్. ఇత్యాద్యస్య 'కామస్సంకల్పో విచికిత్సా శ్రద్ధా౽శ్రద్ధా ధృతిరధృతి హ్రీర్ధీర్భీరిత్యేతత్సర్వం మన ఏవేతి యథా కామాది వృత్తి భేదే౽పి న కామాదికం మనసస్తత్వాంతరం తథా'**

---

గల్గుచున్నందువలన నాయంతఃకరణము విభిన్నమైనదనుట సరియైనది కాదు. శబ్దమాత్ర గ్రహణశక్తమగు నింద్రియము ప్రాకృత శ్రోత్రంబనంబడు నియ్యది మనుష్యాదులకు కర్ణకుహరావచ్ఛిన్న వృత్తియు ద్విరసనంబులకు నయన వృత్తియునై యున్నది త్వగాదీంద్రియ చతుష్కంబునకును పూర్వోక్త శ్రోత్ర లక్షణమందు 'శబ్దమాత్ర'యను పదమునకు క్రమంబుగ 'స్పర్శమాత్ర' యను పదంబుననువుపరచి లక్షణము యెరుంగదగినది. అందును శరీరమంతయు త్వగింద్రియా శ్రయంబగుచున్నది. ప్రదేశ భేదంబుచే నయన గోళకాదుల యందును పాద తలమందును స్పర్శోపలంభ తారతమ్యంబును నఖదంత కేశాదుల యందు స్పర్శానుపలంభంబును ప్రాణవాప్వల్పత్వ భూయస్త్వ కృతంబగు తారతమ్యంబువలన సిద్ధించుచున్నది. యధా యోగ్యంబుగ వాయ్వాది చతుష్టయంబు సంయోగ సంబంధము చేతను స్పర్శాదులు సంయుక్తనిష్ఠంబుగను నాత్వగింద్రియమువలన గ్రహింపబడు

**'ప్రాణోవ్యానోఽ పాన ఉదానస్సమాన' ఇత్యేతత్సర్వం ప్రాణఏవేతి వచనాదపానా దయోఽ పిప్రాణస్యైవ వృత్తివిశేషా ఇత్యన్యస్య చ ద్రష్టవ్యం.) స చ ప్రాణాపాన వ్యానోదాన సమాన భేదాత్పంచధా. నాగకూర్మకృకరదేవదత్త ధనంజయా ఖ్యైర్భేదైః పునర్దశధా. ప్రాణశబ్దంతు (కధామాత్రసాధారణ) వాదశబ్దవత్ సామాన్యతో విశేషతశ్చ నిష్పన్నో జ్ఞేయః. అస్య శరీరేంద్రియధారకత్వం శ్రుతి సిద్ధం. తధా ఛందోగవాజసనేయక శ్రుతిః యస్మిన్నుత్క్రాంత ఇదగ్ం శరీరం పాపిష్ఠమివ దృశ్యత. ఇత్యాది ఏవం జంగమశరీరేష్వివ స్థావరశరీరేష్వపి సోఽ స్త్యేన మూలనిషి కసలిలదోహళ పార్థిప ధాతూనామభ్యాదానాత్. నఖదంత రోమకిణాదీనామపి మంద ప్రాణాశ్రయత్వమస్తి. అస్యైవ రేచకపూరక కుంభకరూపం నియమన మష్టాంగ యోగే చతుర్థమంగం, ప్రాణాభ్యాద్వాయోరన్య ఏవ శరీరో పాదాన భూతో వాయుః. తదుపాదానత్వం వాయుప్రచురేషు మారుతాదిశరీరేషు వ్యక్తం. విషయత్వం చండవాత తాళవృంత పవనాదిషు. తస్మాద్వాయోరూపతన్మాత్రం.**

---

చున్నది. చక్షురాదీంద్రీయ త్రితయంబునకు గ్రమంబుగ నయన గోళకంబును తాలువు లును నాసికంబును స్థానంబులు వారణంబులకు నాసికంబు కరం (తొండము) బగుటచే పాణి ఘ్రాణంబుల రెంటికిని కరంబే యధిష్ఠానమై యున్నది. ప్రాయికంబుగ నీవిధంబుగ నింద్రియప్రదేశ నియమము జంగమ శరీరములయందే గానవచ్చుచున్నది. వాయు వ్యతిరిక్తమగు భూతచతుష్టయంబును ఇట్టే సంయోగ సంబంధముచే తెలియబడుచున్నవి. రూపాదులును స్పర్శాదులంబోలె సంయుక్త నిష్ఠంబులుగ గ్రహింప బడుచున్నవి. ఇట్లే జిహ్వా ఘ్రాణంబులచే రస గంధంబులును సంయుక్త నిష్టంబులుగనే గ్రహింపబడుచున్నవి. ఈ తీరుగ మనస్పర్శన లోచనంబులు ద్రవ్యాద్రవ్యో భయ గ్రాహకంబులును, శ్రోత్రజిహ్వా ఘ్రాణంబులు ద్రవ్యమాత్ర విశిష్టవస్తు గ్రాహకం బనునది సర్వవిధ ప్రత్యక్ష విషయంబగుటం చేసి ద్రవ్యాద్రవ్యోభయ గ్రాహకత్వంబు

**తతస్తేజః ఉష్ణ స్పర్శవత్వ భాస్వరరూపవత్త్వాదికం చ తేజోలక్షణం. తచ్చ వాక్చక్షుషో రాప్యాయకం దివాభీతాది వ్యతిరిక్తలోచనానాం అంజనవిశేషాది శూన్యానాం తిమిరాద్యతిరిక్త విషయ ప్రత్యయోత్పాదనే ప్రభూతరూపమాప్యాయకాతిరిక్తం తదవశ్యాపేక్షితం. వైశ్వానరాధ్యాత్మనా చ తదుపకారః. వైశ్వానరో నామ శరీరాంతర్వర్తీ ప్రాణాది సంయోగారశిత పీతపాకాదిహేతు స్తేజోవిశేషః. శరీరత్వాది తేజసస్తేజః ప్రచురేషు దహనతపనాది శరీరేషు వ్యక్తం విషయత్వం చంద్రికా శతప్రాదా హుతవహాదిషు తత్రహుతవహస్య జ్వాలాత్మకస్య దాహ్యనాశే నాశదర్శనాత్ పుష్కల కారణక్రమోపనిపాతాదేకదానేకదీపాదర్శనాదా శుతరవినాశిత్వరూపం క్షణికత్వం సిద్ధం. తత్ర చ భౌమదివ్యాదిభేదః భౌమాని ప్రదీపాదీని, దివ్యాన్యాదిత్యాదీని. జ్యోతీంషి తథౌదర్యాదీనిచ. తత్ర తత్ర సామగ్రీ కార్యాణి క్షణికత్వ స్థిరత్వాదీని యథాయోగమున్నేయాని. తేజః పునస్సామాన్యతో ద్వివిధం. ప్రభాప్రభావాంశ్చేతి. ఆవరణ సదసద్భావాధీన సంకోచవికాసో**

---

సెప్పినను చెప్పవచ్చును. ఈ విధంబుగ జ్ఞానేంద్రియ స్వరూపము వివరింపబడినది.

కర్మేంద్రియంబనిన :- ఉచ్చారణాది రూపమగు నన్యతమక్రియా హేతుత్వము కర్మేంద్రియ లక్షణము. ఇయ్యది వాక్పాణి పాయూవస్థలను పేరిట యైదువిధంబులయి యున్నది. వర్ణోచ్చారణ కరణంబగు నింద్రియము వాగింద్రియము. ఇయ్యది హృదయము, కంఠము, జిహ్వామూలము, తాలువులు, దంతములు, ఓష్ఠములు, నాసిక మూర్ధము ననునెనిమిది స్థానముల యందుండును. శుకాది వ్యతిరిక్తములగు విహంగములకు తత్తదదృష్ట సంస్థా నాదికమగు సహకారి విరహంబువలన వర్ణోచ్చారణ మందు శక్తి జనియింప జాలకున్నది. శుకాదులకును ఆ యదృష్టమందు స్వల్పమగు వైషమ్యము వలన నుచ్చారణ వైషమ్యము సహజమైయున్నది. శిల్పకరణమగు నింద్రియము పాణీంద్రయము. ఇయ్యది మనుష్యాదులకు

**యథావేగశక్త్యధిష్ఠానదేశాధిక దేశప్రసారీ తేజోవిశేషః ప్రభా. సా చ ప్రభావద్భిస్సహా త్పద్యతే సహ చ వినశ్యతి. న చైషాస్వతంత్రా దీపాద్యపృథక్సిద్ధతయైవ ప్రతీతే. తద్విశిష్టం తేజః ప్రభావత్. తచ్చమణిద్యుమణి దీపాది బహుప్రకారం సామగ్రీ విశేషాదీనస్వభావభేదాత్తేజసశ్శోకహర్షశోషణ వృద్ధిపాక ప్రకాశాది జనకత్వ తారతమ్యం. తస్య రోహితీ భాస్వరైక స్వభావ స్యాపి సలిలాది సంసర్గభేదాద్వర్ణ వైచిత్ర్యోపలంభః. తస్మాత్తేజసోరస తన్మాత్రం తస్మాదాపః శీతస్పర్శవత్త్వం నిర్గంధత్వే సతి విశిష్టరస వత్త్వమిత్యాది తల్లక్షణం. తాసాం శుక్లమధుర శీతతైక స్వభావానామా శ్రయాది సంసర్గ భేదా ప్రదూపరసస్పర్శ వైచిత్ర్యారోపః. స్వాభావిక మాసాం ద్రవత్వం ఆప్యేష్వపి కరకాదిషూపష్టంభ వశాత్కాఠిన్యం. ప్రాణరసనాప్యాయనాది నోపకుర్యతే శరీరత్వమాసామప్రచురేషు వరుణలోక శరీరేషు స్పష్టం విషయత్వం సరిత్సముద్రాదిషు.**

---

అంగుళ్యాది వృత్తియు వారణాదులకు నాసికా వృత్తియు నగుచున్నది. తాలుపాదాదులచే యభ్యాస పాటవంబు వలన మౌక్తిక గ్రధన లిపికరణాది శిల్పంబులు చేయజాలుటచే ఆయాస్థలములయందును పాణీంద్రియము యొక్క ప్రసరణము నంగీకరించుటచే తదింద్రియ వృత్తియ ముఖ్యముగ నంగీకరింప బడుచున్నది. అధిష్ఠాన భేదము ప్రతినియతమై యుండుటంజేసి పాదేంద్రియాధ్యధిష్ఠానమందు పాణీంద్రియ ప్రసరణము ప్రదేశ భేదముచే యంగీకరింప బడుటకు సంశయముండ జాలదు. నయనగోళక రసనాదుల యందు త్వగింద్రియ సద్భావము కనుబడుచుండుటచే వాస్తవ దృష్టిచే నింద్రియాంతరముచే వ్యాప్తమగు దేశంబున నింద్రియాంతరస సద్భావంబును అవిరుద్ధమే యగుచున్నది.

సంచారణ కారణంబగు నింద్రియము పాదేంద్రియము. ఇయ్యది మనుష్యాదులకు చరణాది వృత్తియు భుజగపతగాదులకు ఉరః పక్షాదివృత్తియు అగుచున్నది. అట్టి పాదేంద్రియమున కాయాసంస్థానాది

**తాభ్యోఽ ద్భ్యో గంధతన్మాత్రం. తతః పృథివీ విశిష్ట గంధవత్త్వ రసవత్త్వే సతి విశిష్ట స్పర్శవత్త్వమిత్యాది తల్లక్షణం సా ప్రథమ సురభి మధుర కృష్టానుష్ణా శీతస్పర్శాజాతా తతోఽ నుష్ణా శీతత్వం సర్వదానువృత్తం తేజస్సలిల స్పర్శోపాధ్యన్వయ వ్యతిరేకాత్తదుపాధిక ఏవౌష్ణ్య శైత్యోపలంభః. కార్ష్ణ్యంచాస్యాస్సు తస్సిద్ధం, యత్కృష్ణం తదన్నస్యేత్యాది శ్రుతేః.**

**పాకభేదాత్తు విచిత్రవర్ణాజాయతె. తస్యాః కాఠిన్యేపి సలిలతాపాదియోగాత్క్వ చిద్ద్రవత్వోపలంభః మనో ప్రాణాప్యాయనాదినా చ తస్యా ఉపకారః శరీరత్వమస్యా మనుష్య తిర్యక్స్థావరాదిషు వ్యక్తం విషయత్వం మృత్పాషాణౌషధితి మిరాదిషు. తమోద్రవ్యం పార్థివం చ ఆబాధితనీలాదిప్రత్యయ విషయత్వాత్. స్పర్శానుప లంభాది చోద్యం తు ఇంద్రనీలాలో కాదిష్వివ నిర్వాహ్యం ఆగమసిద్ధం చ. తమసో ద్రవ్యత్వాదికం తమస్ససర్జ భగవానితి తత్వాంతరవత్సృష్టి శ్రవణాత్. 'నాసీత్తమో జ్యోతిరభూన్నచాన్య' దితి కార్యాంతరైర్జ్యోతిషా చ సహ లయాభిధానాత్. ఉక్తం చ**

---

సహకారంబువలన స్థలజల గగనాది సంచార హేతుత్వము సిద్ధించుచున్నది. మనుష్యశరీరమందలి పాదేంద్రియంబున కాకాశసంచరణమందు సామర్థ్యము లేకుండుటయు విహంగాది పరకాయ ప్రవేశంబు జేసినపుడాయాత్మకే తన పాదేంద్రియమున కట్టి యాకాశసంచరణ సామర్థ్యము గలుగుటయను నన్వయ వ్యతిరేక దృష్టాంతములచే నీ యర్థము స్థిరపరుపబడుచున్నది. మలాదిత్యాగకరణమగు నింద్రియము పాయువు. ఇయ్యది ఆయా యవయవ వృత్తియగును. వామాంధాళము? మొదలగు పక్షులకిది ముఖ ప్రదేశ వృత్తియై యున్నది. ఆనంద విశేషకరణమగు నింద్రియ ముపస్థయనంబడును. ఇయ్యది మేహనాదివృత్తియైయున్నది. ఇట్లు జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను స్థిరపరచుటచే స్త్రీంద్రియ పురుషేంద్రియ కల్పనంబును ఇవియే యను నవధారణంబుచే కర్మేంద్రియ పరిత్యాగంబును యీ స్వభావంబు గలవనుటచే శరీర సమకాలోత్పత్తి

**తత్త్వ సారకృద్భిః. 'తమో నామ ద్రవ్యం బహాళవిరలం మేచకచలం ప్రతీమః కేనాపి న బాధశ్చ దదృశే. అతః కల్ప్యే హేతుః ప్రమితిరపి శాబ్దీ విజయతే నిరాలోకం చక్షుః ప్రథయతి హితద్దర్శన వశా' దితి.**

**తదేవం చతుర్వింశతితత్త్వాని చింతితాని. 'ఆత్మన ఆకాశస్సంభూతిః' తత్తేజోఽ సృజాతేత్యాది న్యూనసృష్టివ్యపదేశాః న తత్త్వాంతర సృష్టిప్రతిక్షేపపరాః ప్రామాణికత్వావిశేషేణ తత్పరిత్యాగోయోగత్. (అనాదిర్భగవాన్ కాలోనాంతోఽ స్యద్విజవిద్యత ఇత్యాదినాకాలస్య మాయా సృజ్యత్వాదికం బాధితం.)**

**ఏతాని తత్త్వాని ప్రథమమీశ్వరస్స్వసంకల్పాదేవ తత్తదవ్యహిత పూర్వపూర్వ తత్త్వ శరీరక సృష్ట్వా వ్యష్టినామరూపవ్యాకరణం సంకల్ప్య తేషాం తత్త్వానాం పృథగ్భూతానాం వ్యష్టి సృష్ట్యశక్తేః పరస్పరసంమిశ్రణం చ సంకల్ప్య**

---

వినాశిత్వాదులును నిరసింపబడుచున్నవి. ఇట్లే ఆగమంబుచే ఏకేంద్రియ వాదము, త్వగింద్రియ స్వీకారము, శరీరేంద్రియ వాదము మనోవిభుత్వ నిత్యత్వ తైజసత్వ నిర్మనస్కత్వాది వాదంబులును, రాజసాహంకార జన్యత్వ భౌతికత్వాది వాదంబులును నిరస్తంబులు. యుక్తి బాధాద్యంశంబులు యథాసంభవమున నూహించు కొనదగినవి. ఇట్లు యింద్రియంబులకు ఏకాదశ సంఖ్యా వత్త్వంబును, అధిక సంఖ్యా నిషేధంబును చేయబడినది.

ఆవల తన్మాత్రసృష్టియన :- భూతంబుల కవ్యవహిత పూర్వావస్థా విశిష్ట ద్రవ్యము తన్మాత్రమనబడును. దధిరూపముగ బరిణతినొంది క్షీరమునకు మధ్యమావస్థయుంబోలె భూతరూపంబుగ బరిణమింప నున్న ద్రవ్యమునకు (అంతకు) పూర్వపుదగు నొకానొక యవస్థయే తన్మాత్రంబనందగు. అట్టి యవస్థావిశిష్టమగు ద్రవ్యంబును తన్మాత్రయే యనబడుచున్నది. ఇట్టిదే భూతోపాదానమగుటచే శబ్దాది గుణ మాత్రంబుచే భూత సృష్టి గలుగునవి చెప్పగూడదు. విశిష్టశబ్దాది, విషయాధి కరణంబగు నది భూతమనబడును. అట్టి భూతంబులందును పూర్వమునందువలె

**వ్యోమ్నోర్ధభాగశ్చత్వారో వాయుతేజఃపయోభువామిత్యాది క్రమేణైకైక భూతేషు భుతాంతరాణామష్టమాంశ చతుష్కైః పంచీకరణం కృత్వా తేషు స్వానుప్రవిష్ట జీవవర్గమనుప్రవేశ్య తైరేవ తత్త్వైర్దశగుణితోత్తర సప్తావరణవేష్టితం హేమాఖ్య పరిణామగత భూతమయం బ్రహ్మాండమారభ్య తదంతరే చ స్వనాభి పంకజ ప్రభృతి సప్తస్థానేష్వన్యతమేన సకలతదండాంతర్వర్తి చేతనభరిత విగ్రహం చతుర్ముఖం ప్రసాదాత్సృజతి. క్రోధాచ్చ రుద్రం (అత్రశ్రుతిః ఏకోహవై నారాయణ ఆసీత్. స బ్రహ్మేనేశాన ఇత్యారభ్య తత్ర బ్రహ్మా చతుర్ముఖోఽజాయత త్ర్యక్షశ్శూలపాణిః పురుషోఽజాయత ఇత్యాదికానారాయణాద్బ్రహ్మా జాయతే. 'నారాయణాద్రుద్రో జాయతే' ఇత్యాదయశ్చ తథా 'అహం ప్రసాదజస్తుభ్యం లోకధామ్నే స్వయంభువేత్వత్తో మే మానసం జన్మ ప్రథమం ద్విజపూజితం' చాక్షుషం వైద్వితీయం మ ఆసీజ్జన్మ పురాతనం త్వత్ప్రసాదాచ్చ మే జన్మ తృతీయం వాచికం**

---

ప్రాకృతా ప్రాకృత విభాగ మెరుంగదగినది. తన్మాత్రములును భూతములును గూడ ప్రత్యేక మైదువిధంబులగుచున్నవి. శబ్ద స్పర్శ రూప రసతన్మాత్రంబు లనియు ఆకాశ వాయ్వగ్ని జలభూములనియు వీని నామంబులు అందు తౌమ సాహంకారాకాశంబులకు మధ్యమావస్థా విశిష్ట ద్రవ్యము శబ్దతన్మాత్రము ఇట్లే ఉత్తరోత్తర తన్మాత్రములందును ఆయా భూతద్వయ మధ్యమావస్థా విశిష్టద్రవ్యత్వము ఆవిశిష్ట తత్తద్గుణాశ్రయత్వము తత్తద్భూతోపాదనత్వము ననునివి ఆ యా తన్మాత్రల లక్షణంబుగ నెరుంగ దగినది.

సర్శశూన్యమై విశిష్ట శబ్దాధారమును శ్రోత్రాప్యాయము. నయినది యాకాశము అవకాశ దానాదులచేనిది యుపకరించును. చక్షువులదెరచి చూచినంతటనే ఇది యాకాశంబను ప్రతీతి కలుగుచుండుటచే నీయాకాశము ప్రత్యక్షసిద్ధము. శాస్త్ర ప్రమాణంబుచే నాకాశమందు శబ్దమంగీకరించ బడుచున్నది. ఆకాశము నుండి స్పర్శతన్మాత్రమును దాని

**మహత్. త్వత్తో మే శ్రావణం చాపి చతుర్థం జన్మ మే విభో నాసిక్యం చైవ మే జన్మ త్వత్తః పంచమముచ్యతే. అండజం చాపి మే జన్మ త్వత్తష్షష్ఠం వినిర్మితం, ఇదం చ సప్తమం జన్మ పద్మజం మేఽ మిత ప్రభేత్యాది హయశిరోపాఖ్యానం చ. స చ భగవాననన్తరం స్వవిహిత బ్రహ్మాంతర్యామి రూపేణావస్థితస్స్వ ప్రహిత వేదోపజ్ఞ విజ్ఞానేనస్వార్పితాభ్యాం విచిత్రసృష్టివిషయబుద్ధి శక్తిభ్యాముపబృంహితేవ స్వనిర్ధూత మధుకైటభాది వివిధాపదా బ్రహ్మణా బ్రహ్మాండాంతశ్చతుర్దశ భువన సంస్థాన తదధికరణక దేవతిర్యఙ్మనుష్యస్థావరాది దిగ్విశేషాది వివిధ విచిత్ర వృష్టి సంజ్ఞామూర్తి సృష్టిం కారయతి కరోతి చ తచ్ఛరీరకః. సంహారయతి సంహరతి చ హరశరీరకః తదేతద్బ్రహ్మాండ ప్రభృతి స్తంబపర్యంతం సర్వమపి పంచ భూతాత్మకం. పంచీ కరణాది వచనాత్. తాసాం త్రివృతం త్రివృతమ్మైకైకాం కరవాణీత్యుపలక్షణం. ఏవం పంచీకరణ మప్యుపలక్షణమేవ తథా భగవాన్ పరాశరః నానావీర్యాః**

---

నుండి వాయువును కలుగుచున్నవి. విశిష్ట స్పర్శయుతమై రూపశూన్యంబును అస్మదాది స్పర్శనయికేంద్రియ గ్రాహ్య ద్రవ్యంబును అనుష్ణాశీత స్పర్శవిశిష్టమై గంధశూన్యంబును అనునిది వాయులక్షణము. ఆ వాయువునకు స్వభావంబువలన నేమి యదృష్టాత్మకం బగు నీశ్వర సంకల్పంబు వలన నేమి తిర్యక్ప్రసావణము స్వారసికమై యున్నది. పార్థివాది ద్రవ్యంబులచే గాని వాయ్వంతరంబుచేగాని గలిగెడి యభిఘాతంబు వలన భ్రమణము ఊర్ధ్వగమనము మొదలగునవి తటస్థమగుచున్నవి. అయ్యవి తృణరజ్జు ప్రభృతి పదార్థములయొక్క భ్రమణోర్ధ్వగమనంబులచే దూరస్థుడగు పురుషునిచే యనుమతింప దగియు సమీపస్థుడగుటచే స్పర్శ నేంద్రియము చేతనే గ్రహింపదగియును ఉన్నవి. ఇందువలన వాయువునకు నానాత్వంబును సిద్ధించుచున్నది. దీనికి పార్థివాదులచే యుపరోధము గలిగినపుడు సంభవము గలుగుచున్నది. (ఒక గాలితిత్తియందున్న వాయువునందిది వ్యక్తముగ దెలియవచ్చును) దీనికి మరియు సలిలాతప

**పృథగ్భూతాస్తతస్తే సంహతిం వినా. నాశక్నువన్ ప్రజాస్స్రష్టు మసమాగమ్య కృత్స్నశః సమేత్యాన్యోన్య సంయోగం పరస్పర సమాశ్రయాః ఏకసంఘాతలక్షాస్తు సంప్రాప్యైక్యమశేషతః. మహదాదయో విశేషాన్తాహ్యండముత్పాదయన్తిత ఇతి. ఏవమష్ట ద్రవ్యోపాదానాని శరీరాణి. ఇంద్రియాణితు శరీరాశ్రితాని ద్రవ్యాంతరాణి ఏతచ్ఛరీరం చద్వివిధం, నిత్యం అనిత్యం చేతి తత్ర నిత్యం త్రిగుణ ద్రవ్యకాల జీవశుభాశ్రయాత్మక మీశ్వరశరీరం నిత్యానాం చ స్వాభావికగరుడ భుజగాది రూపం. అనిత్యం చ ద్వివిధం అకర్మకృతం కర్మకృతం చేతి. ప్రథమ మీశ్వరస్య మహదాదిరూపం తథానన్తగరుడాదీనాం ముక్తానాం చేచ్ఛాకృతి తత్తద్రూపం కర్మకృతమపి ద్వివిధం స్వసంకల్ప సహకృతకర్మకృతం కేవలకర్మకృతం చేతి. పూర్వం మహతాం సౌభరిప్రభృతీనాం ఉత్తరం చాన్యేషాం క్షుద్రాణాం.**

కుసుమాది యోగంబువలన శీతోష్ణ సౌరభారోపంబు గలుగుచున్నది. (ఇట్లే సలిలాది సంసర్గమందు వాయువునందు శీతస్పర్శంబును తదభావమున నభావ ప్రత్యయంబును అన్వయ వ్యతిరేకములచే తెలియవచ్చునున్నది. కొందరాయుర్వేద ప్రవర్తకులు వాయువునందే శైత్యమాంద్యంబులను జెప్పినను దుందుభి స్వనాదుల యందు దురూహంబగు వస్తు శక్తి నవలంబించ వలసి వచ్చుటచే నయ్యది స్వభావము ప్రభావమునని యాయా యెడల వారలచేతనే అంగీకరింపబడుటచే నావాదంబును సమంజసమైనది కాదు. ఇయ్యది త్వగింద్రియము నాప్యాయనముజేయుటచే ప్రాణశరీర విషయాత్మకంబుగ నుపకరించు చున్నది. అందును శరీరధారణాది హేతువిశేషంబగు నట్టిదియు నీవాయు విశేషంబే యగుచున్నది. ఇది ప్రాణమనంబరంగును. ఇట్లు వ్యాపార భేదంబుచే నిదియైదు విధంబులుగను పది విధంబులుగను విభజింప బడుచున్నది. ప్రాణాపానవ్యానోదాన సమానంబులనియు, వీనితో జేరి నాగకూర్మ కృకర దేవదత్త ధనంజయము లనియు వీనినామములు, ఈ ప్రాణ శబ్దము వాయు సామాన్యమందు వాయు విశేషమందును గూడ వాడబడుచున్నది. జంగమ శరీరమందు

**పునశ్శరీరం సామాన్యతో ద్విధా జంగమమజంగమం చేతి. కాష్ఠాదీనాం శిలాదీనాం చాజంగమత్వమేవ. యథావృక్షగుల్మలతా వీరుత్తృణానాం తమోమోహ మహామోహ తమిస్రాంధతామిస్రసంజ్ఞానాం, శిలాదిశరీరిణోఽ పి జీవావిద్యన్త ఇత్యహల్యాది వృత్తాంతశ్రవణాత్సిద్ధం. జంగమం చతుర్ధా, దేవతిర్య ఙ్మనుష్య తిర్యఙ్నారకి సంస్థానభేదాత్. అసురయక్ష రాక్షసాదయోఽ పి దేవయోనయః భూలోకవర్తి బ్రహ్మక్ష త్రియవిట్ఛూద్రాదయో మనుష్యయోనయః. తేషాం తు శ్రుతిస్మృత్యుక్త విధినిషేధవిషయతా. దేవాదీనామపి సాఽ స్త్యేవ ప్రాయశ్చిత్తార్థం తపశ్చర్యాబ్రహ్మవిద్యాదిశ్రవణాత్. మృగపక్షీ సరీసృపాదయస్తిర్యగ్యోనయః నారకిరణస్తు రౌరవాదిషు దుఃఖైకాశ్రయదుస్త్యజవిగ్రహాః జంగమం పునర్ద్వివిధం యోనిజమయోనిజం చేతి.**

---

వలె స్థావర శరీరములందు ప్రాణము గలదు. ఉదకసేచనము సేయుట దోహదము సేయుట మొదలగు పనులచే వృద్ధినొందుట వలన నీ ప్రకారము స్పష్టపడుచున్నది. నఖదంత రోమకిణాదుల యందును మంద ప్రాణాశ్రయత్వ ముండియేయున్నది. (కిణముఽ కాయకాచుట). ఈ వాయువునకే రేచక పూరక కుంభకాది విభేదంబులచే నష్టాంగయోగమందలి ప్రాణయామము వలన నియమనము విధింపబడుచున్నది. శరీరోపాదాన భూతంబగు వాయువన్ననో యిట్టి ప్రాణవాయువు కంటె వ్యతిరిక్తమైనది. ఇదియే ప్రాణాత్మకంబుగ వాయుతత్త్వము నందలి యుపకరించుట యనదగినది. వాయూపాదానత్వంబు వాయు ప్రాచుర్యంబు వలన మారుతాది శరీరములందు కనదగును. ఇది శరీరాత్మకమగు నుపకారము. చండవాత తాళవృంత పనాదులయందు విషయత్వముండు నిది విషయాత్మకమగు నుపకారంబని యెరుంగునది. ఈ వాయువు నుండి రూపతన్మాత్రంబును అందుండి తేజస్తత్త్వమును గలుగుచున్నవి. ఉష్ణస్పర్శవత్త్వము, భాస్వరరూపవత్త్వము మొదలగునవి తేజస్తత్త్వ లక్షణము. ఇయ్యది వాక్చక్షువుల

**ఇదం దేవాదిషు త్రిష్వపి సంభవతి ప్రజాపతిమధుకైటభ ధృష్టద్యుమ్నె రావతస్వేద జాదిదర్శనాత్. తత్ర యోనిజేష్వేవ పంచమాహుత్యపేక్షా యోని ప్రాప్తేః పూర్వమాకాశవాయు ధూమాభ్రమేఘు వృష్టి వ్రీహ్యాది రేతస్స్విక్ష్వన్య శరీరేషు సంసర్గమాత్రం తత్ర వ్రీహ్యాది ప్రాప్తేః పూర్వం శీఘ్రమేవ నిష్క్రమణం తతఃపరం దుర్నిష్ప్రతరం ద్యుపర్జన్యపృథివీ పురుషానన్తరం పంచమ యోషిదగ్నౌ హుతస్య తత్తత్కాలనియత పరిణామాదయ ఆయుర్వేదయోగాది శాస్త్రేషు విశదమవసేయా. తథా విమానార్చనకల్పే ద్వ్యశీతితమేపటలే భగవాన్మరీచిః. అథ దేహోత్పత్తి ప్రకారః. ఓషధీభ్యోన్నముపజాయతే. తదన్నం త్రివిధం భవత్యేకం మూత్రం పురీషమేకమేకం పురుషాణాం శుక్రం స్త్రీణాం శోణితం శుక్లశోణితయోః క్షీరేసర్పిరివ సర్వవ్యాపినీ మాయాశక్తిర్భవతి. పురుషబీజమూలసంచితం శుక్లం. స్త్రీకుచమూల సంచితం శోణితం సంయోగకాలే దైవయోగేన వాయునా గర్భాలయం ప్రవిశతి. తత్రైక రాత్రోషితం కలిలం ద్విరాత్రోషితం బుద్బుదం త్రిరాత్రోషితం మాంసలం.**

---

కాప్యాయకము, దివాభీతాది వ్యతిరిక్త లోచనంబులకును అంజన విశేషాది శూన్యలోచనంబులకును తిమిరాద్యతి రిక్త విషయ ప్రత్యయోత్పాదనము నందు విశేషమహత్త్వంబు గలిగినట్టియు పూర్వోక్తమగు నాప్యాయనము కంటె యన్యమైనట్టియు నొక్కతేజః పదార్థము ఆపేక్షితమగుచున్నది. అద్దానియుపకారంబును వైశ్వానరాది స్వరూపంబున స్మరింయింపబడు చున్నది. శరీరాంతర్వర్తియై ప్రాణాది సంయోగము వలన నశితపీతంబులకు పాకాది హేతువగు తేజోవిశేషము వైశ్వానరంబన బడుచున్నది. శరీరత్వంబును దహనతపనాది తేజః ప్రచుర శరీరములందును విషయత్వంబును చంద్రికా శతహ్రదా (మెరుపు,) హుతవహాదులందును చూడనగును. ఇట్టు ఆప్యాయకత్వ, వైశ్వానరత్వశరీరత్వ విషయత్వంబులను నాలుగు విధంబుల తేజస్తత్త్వము యొక్క యుపకారము చెప్పబడినది. మరియు భౌమంబనియు దివ్యంబనియు నీతత్త్వము ద్వివిధము. ప్రదీపాదులు

**చతురాత్రోషితం పేశలం. పంచరాత్రోషితం ఘనం షడ్రాత్రోషితం వ్యూహం సప్తరాత్రోషితం బంధ మష్టరాత్రోషితం సుకుమారం నవరాత్రోషితం యౌవనం దశరాత్రోషితం వయసమర్థమాసే పిండాకృతిర్మాసే శరీరాకృతిర్మా సద్వయే శిరోబాహుప్రదేశాః త్రిమాసే జఠర కఠిదేశాః చతుర్థే మాసే పాణిపాదద్వయం పంచమమాసే రోమకూపాణి షష్ఠేమాసేఽ స్థిసంఘాతః సప్తమే మాసే జీవప్రకాశః అష్టమే మాసే సంపూర్ణదేహః నవమే మాసే ప్రచలనం కరోతి. అత ఊర్ధ్వం జాయతే స్నాయుమజ్జాస్థీని రేతోమయాని త్వగ్రక్తమాంసాని శోణితమయానితదేవషట్కోశ వికృతత్వ గ్రుధిరమాంసమేదోఽ స్థిమజ్జా శుక్రమితి క్రమేణైకాంశీభూత సప్తధాతుమయం గాత్రం భవతి శుక్రాధికే పురుషశ్శోణితాధికే స్త్రీద్వయోస్తుల్యే నపుంసకం భవతి పుంసస్త్రీయోః పరస్పరభావేన తయోరేకో గర్భస్య వర్ణ ఇతి విజ్ఞాయత ఇతి. తథా శ్రూయతే గర్భోపనిషది చ అన్తేన సప్తధాతూనాం శుక్రశోణిత సంభవత్వ ప్రకార ఉక్తః. తథా ప్రకృతి వికృతి భావనియత వాతపిత్తకఫాదిప్రపంచో**

---

భౌమంబును, అదిత్యాది జ్యోతిర్మండలంబులు దివ్యంబులు ననంబడును. ఇట్లే ఔదర (జఠరవహ్ని) మనునదియు తత్త్వభేదమే యగుచున్నది. మరియు నియ్యది ప్రభయనియు ప్రభావంతమనియు రెండు తెరంగులుగ విభజింపబడుచున్నది. సామగ్రీ విశేషాధీన స్వభావభేదంబు వలన తేజస్సునకే శోకహర్ష శోషణవృద్ధి పాకప్రకాశాది జనకత్వ తార తమ్యము సిద్ధించు చున్నది. సౌరతేజమునందు శోక శోషణ హేతుత్వము, చాంద్ర తేజమునందు హర్షజలవృద్ధ్యాది హేతుత్వము ఆగ్నేయమునందు పాకాది హేతుత్వము ననునవి దృష్టములు. దీనికి ఊర్ధ్వజ్వలనము సహజమైనది. ఇది రోహిత భాస్వరైక రూపంబయ్యు సలిలాది, సంసర్గ భేదంబున వర్ణవైచిత్ర్య విశిష్టంబై దోచును.

తేజస్సునుండి రసతన్మాత్రంబును అందుండి యాపస్తత్వంబును గలుగుచున్నది. శీతస్పర్శవత్త్వము, నిర్గంధత్వమైన విశిష్టరసవత్త్వము నను నివి

**నాడ్యాది - విశేషతత్పరిమాణాదయశ్చ తేష్వేవావసేయాః ఏవం జరాయు జాండజోద్బిజ్జ స్వేదజభేదోஉ పిభావ్యః ఏషాం చ వృష్టి జీవశరీరాణామీశ్వరం. ప్రతి శరీరత్వం సద్వారకమద్వారకం చేత్యేకే. సర్వావస్థానాం సర్వద్రవ్యాణామీశ్వరం ప్రత్యేవ స్వతశ్శరీరత్వం జీవం ప్రతి తు తత్కర్మకృతమిత్యన్యే.**

**యథాహ తాదృశీమవస్థాం మనుః. ఆసీదిదం తమోభూతమ ప్రజ్ఞాతమ కల్మషం, అప్రతర్క్యమవిజ్ఞేయం ప్రసుప్తమివ సర్వతః తతస్స్వయం భూర్భగవానవ్యక్తో వ్యంజయన్నిదం, మహాభూతాది వృత్తౌజాః ప్రాదురాసీత్తం మోనుద ఇతి.**

**యథా వా తం పురుషం భగవాన్ శ్రీశుకః. 'అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే, సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవ' ఇతి. యథా వా తయో ర్వివృతౌ మదీయ ఆచార్యస్తవే. నాహర్నక్షణదా నఖం న ధరణిర్నధ్వాన్త మాసీద్యదాన జ్యోతిర్న చ వస్తు లభ్యమపరం శ్రోత్రాది బుద్ధ్యా తదా. యన్నిర్విక్రియ మచ్ఛమక్షర మనన్యాధీనమేకాకృతి స్వైరం స త్రిగుణం సపూరుష మభూద్వైఖానసాఖ్యం మహ'**

---

యాపస్తత్త్వ లక్షణము, శుక్లమధుర శీతతైక స్వభావంబగు దీనికి సంసర్గ భేదంబువలన రూపరస స్పర్శ వైచిత్ర్యారోపము గలుగుచున్నది. దీనికి ద్రవత్వము స్వాభావికము, ఆప్యంబులైన కరకాదులయందు ప్రతిఘాత వశంబున కాఠిన్యమేర్పడుట గూడ కలదు. (కరకము=వడగండ్లు) ఇయ్యది ప్రాణరసనాప్యాయనాది రూపముగ నుపకరించుచున్నది. శరీరత్వమును జలప్రచురములగు వరుణలోక శరీరములందు విషయత్వమును సరిత్స ముద్రాదులందును కనదగును.

ఉదకములనుండి గంధతన్మాత్రంబును అందుండీ పృథివియు గలుగుచున్నవి. విశిష్ట గంధవత్త్వము. విశిష్ట స్పర్శవత్వము నననిది పృథివీ లక్షణము. ఆదియందు సురభిమధుర కృష్ణానుష్ణా శీత స్పర్శముగ నుదయించినను అనుష్ణాశీతత్వము సర్వకాల సర్వావస్థలయందనువర్తించు

నిద్రాణస్య మహాన్ కాలో గతస్తస్య మహాత్మనః
స తు కాలాంతరే విష్ణుర్భగవాన్ భక్తవత్సలః 4

**ఇతి. విస్తరస్తు శ్రీభాష్యాదౌ ద్రష్టవ్యః. 3. ప్రకృతమనుసరామః తదేవాహ లీనామిత్యాదినా స్పష్టోర్థః జీవరాశి సమూహకమిత్యపిపాఠః. తత్రాచేతనాయాః ప్రకృతేశ్చేతనాధిష్ఠితత్వావశ్యం భావం నిశ్చిత్య జీవానాం జీవాత్మనా మపీ శీతృత్వం భగవత్యుపదిశతి జీవేశ ఇతి. 4. తాదృశచింతా ప్రకారోపన్యాసప్రస్తావే తదుప**

చున్నది. తేజస్సలిల స్పర్శో పాధ్యన్వయ వ్యతిరేకంబుల వలన నౌష్ణ్య శైత్యోపలంభము స్పష్టమగుచున్నది. కృష్ణవర్ణము సహజ సిద్ధమైనను పాకభేదంబువలన విచిత్ర వర్ణంబుగ నొప్పుచున్నది మరియు నిది కఠినమయ్యును సలిలతాపాది యోగంబువలన ద్రవత్వోపలంభంబును కలుగుచున్నది. మనోఘ్రాణాప్యాయనాదులచే నిద్దాని యుపకారము శరీరత్వము మనుష్యతిర్యక్ స్థావరాదులయందును విషయత్వము మృత్పాషాణ తిమిరాదులయందును చూడనగును. అబాధిత నీలాది ప్రత్యయ విషయంబగుట వలన నీ తిమిరంబు ద్రవ్యంబును పార్థివంబు నయియున్నది. ద్రవ్యమును పార్థివమును అయ్యు స్పర్శానుపలంబాది చోద్యము ఇంద్రనీలాలోకాదుల యందు వలె నిర్వహింపదగినది. ఇయ్యది ఆగమసిద్ధము. తత్త్వాంతరంబులంబోలె సృష్టి ప్రలయ ప్రకారంబులును శ్రుత్యుక్తములుగ దెలియవచ్చుచుండుటచే నియ్యది ద్రవ్యంబని సిద్ధాంతింపబడియున్నది. ఈ విధంబుగ తత్త్వంబు లిరువది నాలుగు వివరింపబడియున్నవి. మరియు సృష్టి ప్రకారమొక్క యెడనాకాశపూర్వ కంబును వేరొకయెడ తేజః పూర్వకంబుగను ఇట్లు పలువిధంబుల శ్రుతులందు జెప్పబడినను అయ్యవి మహదహంకారాది పూర్వకంబుగ పై జెప్పబడిన సృష్టిక్రమమును విరోధింపజాలవు. శ్రుత్యంతరంబు వలన

**యోగనిద్రాం పరిత్యజ్య దృష్ట్వా ప్రకృతిమాదరాత్**
**లీనాం స్వాత్మని చాత్మానం జీవరాశిం సమాహితః 5**

**చింతయామాస జీవేశో విష్ణుర్నారాయణస్స్వయం**

శ్రుతిః

**యయేదం విశ్వం స్వాత్మనాఽను ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి.**

---

**బృంహణార్థాం శ్రుతిమాహ శ్రుతిరితి. ఇత్థం హి శ్రూయతే ఛాందోగ్యే షష్ఠాధ్యాయే ద్వితీయఖండే. సేయం దేవతైక్షత హన్తాహమిమాస్తిస్రోదేవతా అనేన జీవేనాత్మనాఽ ను ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి సేయం దేవతేమాస్తిస్రో దేవతా అనేనైవ జీవేనాత్మనాఽ ను ప్రవిశ్య నామరూపే వ్యాకరోదిత్యాది అర్థస్తూత్తరత్ర విచార్యతే. 5. ఇతి సంస్మరణాదితి స్మరణాదన నర్తమిత్యర్థః. అత్ర విమానార్చన కల్పే**

---

ప్రకృత్యాది సృష్టియు పఠింపబడుటచే శ్రుతివై యర్థము గల్పింప ననవుపడదు గావున పై జెప్పిన రీతిని వ్యాఖ్యానము చేసినచో సకల శ్రుతులను స్వారసికమగు నర్థమేర్పడుచున్నది. కాలముగూడ అనాద్యనంతంబని శ్రుతులు చెప్పుటచే దీనిని మాయారూపంబని చెప్ప గూడదు.

ఇట్టి తత్త్వముల నాదియందు పరమేశ్వరుడు స్వసంకల్పము వలన తత్తదవ్యవహిత పూర్వతత్త్వశరీరియై సృజియించి వ్యష్టినామ రూప విభాగము జేయసంకల్పము గలవాడై యీ భూతములిట్లు వెర్వేరై యుండినంతట వ్యష్టిసృష్టికి సమర్థములు గాజాలవు. పరస్పర సంమిశ్రణము నుద్దేశించి (ఏవంజాతేషు భూతాని ప్రత్యేకం స్యుర్ద్విధా తతః, చతుర్ధాభిన్నమేకైక మర్ధ మర్ధం తథా స్థితం) ఇట్లుత్పన్నమైన భూతములు ప్రత్యేక మొక్కొకటి రెండు సమభాగములుగ విభజింపబడుచున్నది. అందొక్కొక యర్థము ప్రత్యేకించబడి తక్కిన యర్ధము నాలుగు సమభాగంబులగు జేయబడుచున్నది. ఒక్కొక్క భూతమునందు తద్భూత ప్రధానాంశము సగమును తక్కిన భూతంబుల

ఇతి సంస్మరణాదేవ నాభ్యాం కమలముద్బభౌ
తస్మింస్తు కమలే బ్రహ్మా జాతః పరమసుందరః 6

ఆసీత్స జాతమాత్రేణ విష్ణుధ్యానపరాయణః 7

తందృష్ట్వా భక్తవాత్సల్య జలధిః కరుణానిధిః
సుప్రీతో భగవాన్ పుత్రం బ్రహ్మాణం ప్రత్యువాచహ 8

శ్రీ భగవాన్

బ్రహ్మన్ త్వయా జగత్సర్వం కర్తవ్యం సచరాచరం 9

---

**భగవాన్మరీచిః. ఏకదా ప్రలయకాలే భుజంగపతిభోగర్యంక శయితస్య నారాయణస్య నాభికమలే బ్రహ్మోద్భవ ఇతి.**

**బ్రహ్మన్నితి అత్ర విమానార్చనకల్పం యదా యదా ప్రజాస్సృజేయేతి సోఽ కామయత తదా స్వాభిమతానురూపగుణస్వశక్త్యా లీల యేమం ప్రపంచం కార్యకారణభావేన యథా పూర్వం ససర్జేతి వదతి శ్రుతిః.**

**సర్వేషాం జీవానాం ప్రభోస్సిసృక్షోర్బ్రహ్మణస్స్వేచ్ఛయా భూతాని సృజత ఆత్మన ఆకాశస్సంభూతః ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః అద్భ్యః పృథివీ పృథివ్యా ఓషధయః. ఓషధీభ్యోఽ న్నం అన్నాద్భూతాని జాయన్త ఇతి శ్రుత్యారిత్యాది. ఏతేనైతదంతా సృష్టిః**

---

నాల్గింటి యొక్కయు నాలుగష్టమాంశంబులును కలియున్నట్లు పంచీకరణముజేసి (ఉదాహరణము ఆకాశము నందూర్ధ్వార్ధము ఆకాశ తత్త్వము తక్కిన యర్ధములో వాయువు, తేజస్సు, జలము, భూముల యొక్క నాలుగష్టమాంశములు కలియుటయందు తానంతర్యామియై యొప్పు
నాలుగష్టమాంశములు కలియుటయందు తానంతర్యామియై యొప్పు
జీవవర్గమునను ప్రవేశింపజేసి యాతత్త్వంబులచేతనే దశగుణితోత్తరంబుగ

**పరమపురుషకర్తృకా సిద్ధా సైవోపపాదితా చ ప్రాగేవాస్మాభిః తదనన్తర కాలికీం సృష్టింస్వాభిలషితాం బ్రహ్మణమనుశాస్తి భగవానిత్యర్థః. సాచ వ్యష్టిసృష్టిరితి స్మర్యతే. ఏషాపునశ్చతుర్ముఖకర్తృకా స్మర్యమాణా పూర్వోక్త ఛాందోగ్యశ్రుత్యా సహ పఠితా విషయాస్పదం మన్వానస్సిద్ధా న్తయామాస తత్త్వం భగవాన్ బాదరాయణః స్సంజ్ఞామూర్తిక్లుప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాదితి. తత్ర భాష్యం. చతుర్ముఖా జ్జగతస్సృష్టిస్తచ్ఛరీరాచ్చ సంశయః. నామరూపవ్యాకరణాత్మికా ప్రపంచ సృష్టిర్హిరణ్య గర్భాదధ వా తచ్ఛరీరకాత్పరమాత్మన ఇతి సంశయః హిరణ్యగర్భాదితి. పూర్వః పక్షః 'వ్యతిరేకశ్రుతేర్జన్మకేవలాచ్చ ప్రజాపతేః. జీవస్య చ తదంశత్వాన్నిర్దేశోఽ ప్యుపపద్యతే' కేవలాత్సమష్టి జీవాత్ప్రజాపతేరేవోత్పత్తిః. కుతః అనేన జీవేనాత్మనాఽ నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి పరమాత్మవ్యతిరిక్త జీవకర్తృకత్వశ్రవణాత్. రాద్ధాంతస్తు త్రివృత్కుర్వత ఏవాస్య నామవ్యాకరణం శ్రుతం. అండసృష్టేః పరం జన్మబ్రహ్మణ స్స్మృతి చోదితం చతుర్ముఖేన చాశక్యం త్రివృత్కరణమిత్యతః. ఇత్యాది. 9. వేదశాస్త్రానా మర్థస్య సిద్ధ్యా అథవా వేదశాస్త్రార్థానాం సిద్ధ్యై ఫలవత్తాయై వావేదశాస్త్రేత్యాదేరర్థః.**

---

వాయువహ్న్యు నిలాకాశ భూతాది మహదవ్యక్తంబులను సప్తావరణంబులచే వేష్టితమై హేమాకారంబుగ బరిణమించిన భూతమయంబగు బ్రహ్మాండంబును సృజియించి యా యండ గర్భంబున తన దివ్యనాభి పంకజాది సప్త స్థానంబులలో నొక్క స్థానమందుండి యండాంతర్వర్తియగు సకల చేతన భరితదివ్యశరీరియగు చతుర్ముఖుని తన ప్రసాదంబు వలనను క్రోధము వలన రుద్రుని సృజియించుచున్నాడు.

భగవానుడంతట నిట్టి బ్రహ్మయందంతర్యామియై వేదరహస్యంబులను సృష్టివిషయకంబగు బుద్ధిశక్తుల బ్రసాదించి వేదాపహారకులగు నిశాచరులను సంహరించుచు ఆ బ్రహ్మాండగర్భంబున చతుర్దశ భువన సంస్థానంబును తదధికరణక దేవతిర్యఙ్మనుష్యస్థావర జంగమ జంతు జాతంబును ప్రాగాది దిగ్విశేషంబును ఇట్లు వివిధ విచిత్ర వ్యష్టి నామరూపసృష్టిని చతుర్ముఖ

లోకే విహర్తుమిచ్ఛామే వర్తతే పద్మసంభవ
తతస్త్వత్సృష్ట జగతామవిచ్ఛిన్న ప్రవృత్తయే 10

**లోక ఇత్యాది సార్ధశ్లోకేన స్వాభిప్రాయా విష్కరణం క్రియతే. బ్రహ్మణా నిర్మాస్య మానాం సృష్టిం బుద్ధిస్థాం కృత్వా తత్సృష్టి విషయీ భూతే తాదృశలోకే విహర్తుం మే ఇచ్ఛా జాయత ఇతి భావః. తత ఇతి త్వయా లోకసృష్ట్యనన్తరమిత్యర్థః. జగతాం నిర్మాణం పాలనం చ సంహత్యాతీవ దుష్కరమితి హేతోస్తాదృక్షం క్లేశం వత్సస్యాప హన్తుం తం చ తస్మిన్ ప్రరోచయితుం న్యాయ్యమితి నిశ్చిన్వాన ఆహ త్వత్సృష్టేతి. తజ్జలానీతి శాన్త ఉపాసీతేతి శ్రుతిః జగత్పాలనం కింరూపం త్వయాచర్యత ఇత్యాహ సాధ్వితి. సాధూనాం వేదశాస్త్రాదీనాం చ రక్షణం దుష్టానాం శిక్షణమితి జగత్పాలనం వివిధమితిభావః. అథస్వేచ్ఛయా భూతాని సృజతో బ్రహ్మణః కుత ఇయమవ్యవస్థితా బుద్ధిః శిష్టమశిష్టం పాపినం పుణ్యకృతం స్వర్గిణం నారకిణం సుఖినం దుఃఖినం చ జనం యుగపన్నిరన్తరమేవ స్రష్టుం తౌ చ తథా సంహర్తుముదియేత కిం వేదం లీలావిభూతేరేవ సబ్రహ్మచారీ ధర్మఇత్యాహానాదీతి. అనాదిర్భగవాన్కాలో**

శరీరకుడై చేయించుచును, చేయుచును ఉన్నాడు. అట్లే హరశరీరకుడై సంహరింపజేయుచును సంహరించుచును గూడయున్నాడు.

ఇట్లు పంచీకరణాద్యాగమంబుచే బ్రహ్మాండ ప్రభృతి స్తంబపర్యంతమగు సమస్తద్రవ్యజాతంబును పంచభూతాత్మకమని స్పష్టీకరించబడినది.

సమాన ప్రకరణమగు తైత్తిరీయ శ్రుతియందు ఆకాశాది పంచభూతంబుల యుత్పత్తి పఠింపబడుటచే త్రివృత్కరణము గూడ పంచీకరణమునకుపలక్షణమని తెలియుచున్నది. ఇట్లు సమస్త ద్రవ్యజాతంబును పంచభూతాత్మకమగుచో కేవల పృథివ్యాది వ్యవహారంబునకనుపపత్తిని సాధించుటకై తత్తద్భూతవ్యాప్తి భూయస్త్వంబు వలన పృథివీత్వాది వ్యవహారము సంగతమగుచున్నదని సూత్రకారులవారు

సాధుసంరక్షణార్థాయ వేదశాస్త్రార్థసిద్ధయే
దుష్టానాం చ వినాశాయ సంభవామి యుగే యుగే 11

అనాద్యవిద్యయా బద్ధా స్సంసారాబ్ధి సముద్భవాః
అలసా అల్పసత్త్వాశ్చ భవిష్యన్తి నరాః క్రమాత్. 12

**నాఽన్తోఽస్య ద్విజవిద్యత ఇత్యనాదేః కాలాత్ప్రవృత్తా అవిద్యాతయా బద్ధా అత ఏవ సంసారాబ్ధిసముద్భవాః పునః పునర్జనన మరణద్వారగతాగతికాః బద్ధా ఇత్యాత్మనస్స్వతస్సుఖిత్వముచ్యతే. ఏష ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యు ర్విశోకో విజి ఘత్సోఽపిపాసుస్సత్య కామస్సత్య సంకల్ప ఇతి జీవాత్మనో నిస్గరేణ బంధరహితత్వశ్రవణాత్.**

**అనాదిస్సంసారః పురుషమనురుంధే గలతి చేత్యభియుక్తాః. బద్ధా ఇత్యనేన మోక్షోఽప్యుక్తప్రాయః. అవిద్యా హి స్వపరస్వరూపతిరోధానకరీ సంసార హేతురితి భగవదర్శనేన తన్నివృత్తిర్మోక్ష ఇతి. చ ప్రాగేవోపపాదితం ద్రష్టవ్యం 10. అలసా ఇతి. అన్యే కృతయుగే ధర్మాస్త్రేతాయాం ద్వాపరే పరే అన్యే కలియుగే నృణాం యుగహ్రాసాఽనురూపతః చతుష్పాత్సకలో ధర్మస్సత్యం చైవ కృతేయుగే**

చెప్పియున్నారు. పంచీకరణమును మహదాది సప్తీకరణాష్టీకరణంబుల కుపలక్షణము దీనినే భగవత్పరాశర మహర్షియు చెప్పియున్నారు.

ఇట్లు శరీరములు, (మహాభూతములు, అహంకారము, బుద్ధి, అవ్యక్తము) నను నష్టద్రవ్యంబుల నుపాదానముగ గలిగినవని తెలియు చున్నవి. ఇంద్రియములు శరీరము నాశ్రయించియున్న ద్రవ్యాంతరంబులు. ఈ శరీరంబును నిత్యానిత్య భేదంబును ద్వివిధంబగు నందు త్రిగుణద్రవ్యకాలజీవ పరస్వరూపకమగునట్టి యీశ్వరునియొక్కయు స్వాభావికమగు గరుడభుజగాది రూపంబగు నిత్య సూరుల యొక్కయు శరీరము నిత్యము. అకర్మ కృతమనియు కర్మకృతమనియు ననిత్య శరీరము

నవేత్స్యన్తి ప్రకారాణి పరవ్యూహాదికాని మే
తస్మాత్తేషాం విముక్త్యర్థం సర్వలోకానుకంపయా 13

నాధర్మేణాగమః కశ్చిన్మనుష్యాన్ ప్రతివర్తతే. ఇతరేష్వాగమాద్ధర్మః పాదశస్త్వవరోపితః చౌరికాన్రృత మాయాభిర్ధర్మశ్చాపైతి పాదశః. అరోగాస్సర్వసిద్ధార్థా శ్చతుర్వర్ష శతాయుషః కృతత్రేతాదిషు హ్యేషామాయుః హ్రసతి పాదశ ఇతి మనుస్మరణాత్. భవిష్యంతి కలౌయుగ ఇతి పాఠేప్యయమేవ భావః. 11 న వేత్స్యన్తీతి వేదితుం న ప్రభవన్తీత్యర్థః ఆదిశబ్దేన విభవాన్తర్యామిణౌ గృహ్యేతే తద్విస్తరస్త్వత్రైవ చతుర్దశా ఽ ధ్యాయే అథాతో దేవేదవస్య పరస్య పరమాత్మన (14-5) ఇత్యారభ్య సులభాన్మోక్ష సిద్ధ్యై చ భవత్యర్చాస్వరూపధృదిత్యన్తముక్త్వా పరవ్యూహౌ దయశ్చేమే క్లేశాదేవ హిమోక్షదా ఇత్యుక్త్వా, తాదృశక్లేశ ప్రకారమేవాఽ ష్టాంగ యోగైర్ధ్యానాద్యైస్తపోభిర్దుః ఖసాధనైః చిరాద్దదతి జీవానాం మోక్షమన్యైస్సుదుర్లభ మితి ప్రతిపాద్య అర్చారూపస్తు సులభాద్దదాతి పరమంపదమిత్యాదినోపసంహారవిస్తరో ద్రష్టవ్యః. తాదృశమర్చా రూపమాస్థాయ లోకే విహర్తుం భగవతేష్యత ఇతి భావః. యద్వా ఆదిశబ్దేనార్చా రూపస్యాపి గ్రహణేఽ ప్యుక్త ఏవార్థస్సంగచ్ఛతే.

యతో వివిత్సన్తోఽ ప్యవలంబమనాప్నువానా న సిద్ధ్యన్తి తస్మాదిత్యర్థః. తేషాం వివిత్సూనాం విముక్త్యర్థం వివిత్సాదరిద్రాణామజ్ఞానినాం పాపినామప్యుద్ధారాయేతి వివేకః ఇత్థం సర్వలోకానుకంపయేత్యర్థః

ద్వివిధము. మహదాదిరూపమగు నీశ్వరశరీరమును ఇచ్ఛా మాత్ర కృతమగు ననంత గరుడాది నిత్యులయొక్కయు ముక్తులయొక్కయు శరీరంబులు కర్మకృతంబులు, స్వసంకల్ప సహకృత కర్మకృతంబులనియు కేవల కర్మకృతంబులనియు కర్మకృతశరీరంబులును ద్వివిధమైయున్నవి. మహాత్ములగు సౌభరి ప్రభృతుల యందాద్యమును తదితర క్షుద్రులయం దుత్తరంబును చూచుకొనదగును. ఇదిగాక జంగమమనియు అజంగమమనియు నీరెండు విధంబులుగ మరియొక విభాగము గలదు.

**అర్చావతారరూపేణ లోకేఽస్మింశ్చతురానన**
**అవతారం కరిష్యామి భూమ్యా లక్ష్మ్యా సమన్వితః 14**

**అర్చావతారరూపేణేతి :- స వా ఏష పురుషః పంచధా పంచాత్మేతి శ్రుతిః పరవ్యూహవిభవాన్తర్యామ్యర్చారూపత్వేన పంచధేత్యర్థః తథా న సంధృశే తిష్ఠతి రూపమస్యన చక్షుషా పశ్యతికశ్చనైనం హృదా మనీషా మనసాఽభిక్లుప్తోఽయ ఏతద్విదురమృతాస్తేభవన్తీతి కఠోపనిషది శ్రూయతే. అస్యార్థః అస్యవిష్ణో రూపం సంధృశే సందర్శనవిషయే న తిష్ఠతి. అనేన తస్య రూపమస్తీత్యవగమ్యతే యథోచ్యతే య ఏషోఽంతరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే రుక్మాభం స్వప్నధీగమ్యం రుక్మాభం రక్తనేత్రాస్య పాణిపాదం శ్రీవత్సాంకం చతుర్భుజం పీతాంబరం శంఖచక్రధరం సౌమ్యమిత్యాది కశ్చిదేవం చక్షుషా న పశ్యతి తర్హి కథముపాసితుం**

వృక్ష గుల్మలతా వీరుత్తృణాదులందు వలె కాష్ఠాదులందును శిలాదులందును ప్రాణముండుట వలననివియు అజంగమములగుచున్నవి. శిలాది శరీరములందును జీవుని యవస్థానమునకహల్యాది వృత్తాంత వివరము దృష్టాంతమైయున్నది. దేవమనుష్యతిర్యఙ్నారకి భేదంబున జంగమంబును చతుర్విధంబుగ నున్నది. అసుర యక్షరాక్షసాదులు దేవయోని విశేషంబులు భూమండలమందలి బ్రహ్మ క్షత్రియ వైశ్యశూద్రాదులు మనుష్యులు వీరలందరకును శ్రుతిస్మృత్యుక్త విధినిషేధ నిబంధనము గలిగియున్నది. ప్రాయశ్చిత్తము అధ్వరము తపశ్చర్య బ్రహ్మవిద్య మొదలగువాని యందన్వయించినట్లు శ్రతులు జెప్పుటచే దేవతలకు గూడ పై చెప్పబడిన శ్రుత్యుక్త విధినిషేధంబులు నియతములని తెలియుచున్నది. మృగపక్షి సరీసృపాదులు తిర్యగ్యోను లనబడును. రౌరవాద్యే కవింశతి మహానరకము లందు దుఃఖైకాశ్రయంబులును దుస్సృజంబులునగు శరీరములు గలిగిన వారలు నారకులు యోనిజము అయోనిజము నని జంగమము ద్వివిధము. చతుర్ముఖుడు భగవానుని నాభికమలము నుండియు, మధుకైటభాదులు

**శక్యస్స్యాదిత్యత్రాహ హృదేతి. పరమాత్మనో హృదయస్త్యైవ శ్రుతిరూపత్వాచ్ఛ్రుతి ప్రమాణేనేత్యర్థః మనీషేతి. మనసా ఈష్ట ఇతి మనిట్ తేన మనునేత్యర్థః మనస్స్మర్తౄణాం ముఖ్యః తద్గ్రహణేన సకలస్మృతయ ఉచ్యన్తే తథాచ స్మృతిప్రమాణే నేతి ఫలితం మనసేతి మనశ్శబ్దేన భృగ్వాదయోమునయ ఉచ్యన్తే. తద్వచన రూపశ్రీశాస్త్రప్రమాణేనేత్యర్థః. అభిక్లుప్త బింబరూపేణ కల్పిత ఇతి యే విదుస్తే అమృతా భవన్తి. అథవా హృచ్ఛబ్దేన సకల శ్రుతిస్మృతి శ్రీశాస్త్రశిల్పాదీనా మభిప్రాయో గృహ్యతే. తేన తమనుసృత్యేత్యర్థఃమనీషా ఆచార్య బుద్ధ్యా విభక్తిలోపశ్ఛాందసః మనసా శిల్పిచిత్తేన చాభిక్లుప్త ఇతి. తదేవామృతత్వం శ్రుత్యన్తరే అథో యద్దారు ప్లవతే సిన్ధోః పారే అపూరుషం తదా లభస్వ దుర్హణస్తేన గచ్ఛ పరస్థలం.' ఇతి అస్యార్థః సిన్ధోః పారే సముద్రతీరే శ్రీమతి జగన్నాథక్షేత్రే అదః ప్రసిద్ధం అపూరుషం పరమాత్మస్వరూపం యద్దారు ఇదం ప్రతిమానిర్మాణ ద్రవ్యాణాముప లక్షణం. ప్లవతే శ్వేతదీపాత్ప్లవమానం సదాగత్య తత్ర యథాశాస్త్రం ప్రతిష్ఠాపితో దోద్యోతి**

---

భగవత్సంకల్ప మాత్రంబువలనను దృష్టద్యుమ్నుడగ్ని హోత్రమునుండియు ఉత్పత్తి జెందినట్లు ప్రమాణములు తెలియవచ్చుటచే యిట్టి దైవిధ్యము దేవతిర్యఙ్మనుష్యాదులయందు సంభవించుచున్నదని చెప్పనగును. ఇట్టివిగాక తక్కినవన్నియు యోనిజములు. మరియు నట్టి యోనిజములందే గ్రామ్యధర్మము (మైథునము) అపేక్షింపబడుచున్నది. స్వర్గము నుండి యవరోహణము జేయు జీవుదు యోనిమార్గమును ప్రవేశించుటకు పూర్వము ఆకాశవాయు ధూమాభ్రమేఘవృష్టి వ్రీహ్యాద్యుపాదానంబులందు సంసర్గమాత్రమును బొందుచున్నాడు. అందు వ్రీహియవౌషధి వనస్పతి తిలమాషాది రూపముల జెందుటకు పూర్వమందలి యాకాశవాయ్వాదుల నుండి నిర్గమనము శీఘ్రసాధ్యంబును వ్రీహ్యాదులనుండి యనంతరము గలుగు నిష్క్రమణము దుఃఖ సాధ్యంబును అగుచున్నది. పంచమాహుతి యందలి జీవ పరిణామాదులు యోగాది శాస్త్రములలో దెలియవలయు.

**తత్ప్రతిమారూపం బ్రహ్మా ఆలభస్వ అర్చన దుర్వ్ణ ఇతి సంబుద్ధిః దుర్భగేత్యర్థః. తేన చ బింబేన బ్రహ్మరూపేణ ప్లవేనవార్చనేన వా పరస్థలమమృతం స్థానం గచ్ఛేతి.**

**తథా యజుషి యతో వీరః కర్మణ్యస్సుదక్షో యుక్తగ్రావా జాయతే దేవకామ, ఇతి. అయమర్థః వీరోవిష్ణుః ఉగ్రంవీరం మహావిష్ణుమితి నృసింహతాపిన్యాం విష్ణోర్వీరత్వం ప్రసిద్ధం విష్ణోర్నుకం వీర్యాణీతి శ్రుతిః విష్ణునా సదృశో వీర్య ఇతి శ్రీమద్రామాయణం. కర్మణ్యః కర్మభిరారాధ్యః సుదక్షః భక్తాభీష్టకరణే సమర్థః దేవకామః క్రీడాకామః దివ్ క్రీడేత్యాదిధాతోర్నిష్పన్నో దేవశబ్దః క్రీడామాచష్టే. యుక్తగ్రావాశిలారూపీత్యర్థః జాయత ఇతి అన్యత్ర చ. పిశంగరూపస్సుభరో వయోధాశ్రుష్టీవీరో జాయతే దేవకామ ఇతి. అయమర్థః పిశంగరూపస్సువర్ణ వర్ణః సుభరస్సుభేన భర్తుంశక్యః వయసా గరుడేన ధ్రియత ఇతి వయోధాః శ్రుష్టీబలవాన్ శ్రుష్టీతు బలాన్‌బ్రవీతి కోశః దేవకామో జాయతే ప్రతిమా రూపీ భవతి తథాన్యత్ర.**

---

(దేహోత్పత్తి, ఓషధుల నుండి యన్నము గలుగును. అది మూత్ర పురీషంబులగను స్త్రీపురుషులకు శోణిత శుక్రంబునుగను మూడు రూపములగుచున్నవి. ఈ శుక్రశోణితములలో క్షీరమందాజ్యమువలె సర్వవ్యాపినియగునొక్క మాయాశక్తి వ్యాపించియున్నది. పురుషుని బీజమూలంబును శుక్రంబును స్త్రీకుచమూలమును శోణితంబును ఆధారము జేసికొనినగు నొక్క వాయు విశేషంబుచే స్త్రీ గర్భాలయమును ప్రవేశించు చున్నవి. ఆగర్భమందొక్కటి మొదలు పదిరాత్రుల వరకును నొక్కక రాత్రియందు క్రమముగ, కలిలము, బుద్బుదము, మాంసలము, పేశలము, ఘనము, వ్యూహము, బంధము, సుకుమారము, వయసము నను నామంబుల బరగు నర్ధమాసంబున బిండాకృతిదాల్చి క్రమముగ నాద్యాదియహారుమాసములందును శరీరాకృతియు, శిరోబాహు ప్రదేశంబులును, జఠర కటిదేశంబులును, పాణిపాద ద్వయంబును, రోమ కూపంబులును అస్థిసంఘాతంబును గలుగుచున్నవి. సప్తమంబున జీవ

**అశ్మానమాఘుణం ప్రపద్యే ఇతి. ఆయమర్థః ఆఘుణం శిల్పినాశాస్త్రమనుసృత్య టంకేనోత్కీర్ణ రూపమశ్మానం పాషాణామయం పరమాత్మానం ప్రపద్య ఇతి. ఏతేనార్చాయా అవతారత్వం తస్యాః ప్రతిమాతా దాత్మ్యం తద్రహస్యవేదినా మమృతత్వప్రాప్తిశ్చ. సంక్షేపేణ ప్రతిపాదితం అత్రాయం వివేకః. పరవ్యూహ విభవాన్తర్యామి స్వరూపవేది నామప్యర్చావతారో ముఖ్యః. ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావానేష బ్రహ్మవిదాం వరిష్ఠ ఇతి శ్రుతేః. నచ తేషామప్యర్చా పరత్వేపరస్పరమధికారితారతమ్య విరహః. ప్రకారభేదేన తదభ్యుపగమాత్. యధాపరాభిమతయోర్భక్తి ప్రపత్త్యోరితి. పునశ్చ వ్యతిరేకముఖేన ప్రతిమార్చనమన్తరా పరమాత్మనిషేవణం న సంభవతీత్యాహ శ్రుతిః నాయమాత్మా బలహీనేన లభ్యో న చ ప్రమాదా త్తపసో వాప్యలింగాత్ ఏతైరుపాయైర్యతతే యస్తు విద్వాంస్తస్యైష ఆత్మా విశతే బ్రహ్మధామేతి ముండోపనిషది అయమర్థః. అయమాత్మా పరమపురుషః బలహీనేన భగవదారాధనానుకూలశరీరేంద్రియ పాటవరహితేన న లభ్యః**

---

ప్రకాశంబును నష్టమంబున పరిపూర్ణదేహంబును గలిగి నవమంబున ప్రచలనము గలిగి యావల జననమందును. స్నాయువు మజ్జ అస్థి యనునివి రేతోమయంబులును త్వగ్రక్తమాంసంబులు శోణితమయంబులు నగు నిట్లు సప్తధాతుమయమై శరీరము వృద్ధిజెందుచున్నది. శుక్రాధిక్యముచే పురుషుండును శోణితాధికముచే స్త్రీయు సామ్యంబున నపుంసకంబును గలుగును. స్త్రీ పురుష భావమునందధీనమై యాగర్భమునకు వర్ణంబును గలుగును. విమానార్చనకల్పం మరీచిః.

ఇట్లే జరాయుజాండజోద్భిజ్జస్వేదజాది భేదంబుల నెరుంగదగును. జరాయువనగా గర్భమును చుట్టియుండెడి మాయయనుచర్మము దీనినుండి గలుగు మనుష్యపశ్వాదులు జరాయుజములు, అండమునుండి గలుగు పక్ష్యాదులండజములు భూమిని భేదించి యుత్పత్తి జెందు వృక్షాదులు, ఉద్భిజములు, స్వేదము వలన గలుగు యూకమశకాదులు స్వేదజములు.

**ప్రమాదాద్భగవదారాధనోపకరణార్జనానవధానాత్ అలింగాత్ప్రతిమారహితా త్తపసో ధ్యానాద్వా నలభ్యః లింగశబ్దస్య మూర్తిపర్వతం భాగవతే ద్రవ్యక్షిత్యాత్మలింగాని నిష్పాద్య ప్రోక్ష్యచాసనం, ఇతిద్రవ్యాణి పుష్పాదీని జంత్వాదిశోధనేన ఆత్మాన మవ్యగ్రతయా లింగం మూర్తిమనులేపన క్షాలనాదినా నిష్పాద్య యోగ్యానికృత్వేతి. ఏతైరుపాయైరేతేషాముక్తానాం ప్రకారాణాముపాయశబ్దేనోపసంహారాదా లోచనార్థక తపధాతోర్ధ్యానార్థకత్వం సిద్ధం. ఏతైః ప్రమాదరహితార్చనధ్యానాది రూపైర్యో యతతే తస్యాత్మ బ్రహ్మధామ పరమంపద మశ్నుత ఇతి. విస్తరస్త్వన్యత్ర ద్రష్టవ్యః. తస్య చార్చారూపేణవతీర్యమాణస్య దేవీభ్యాం నిత్యం దాంపత్యం విశదయతి భూమ్యాలక్ష్మ్యాసమన్విత ఇతిహ్రియా లక్ష్మ్యా సమన్విత ఇత్యపిపాఠః. 'హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యావితి శ్రుతిః' తథా అస్యేశానా జగతో విష్ణుపత్నీ విశ్వవ్యచా ఇషయన్తీ సుభూతిశ్శివానో అస్త్వదితిరువస్థ ఇతి శ్రుతిః అదిత్యాది శబ్దసామానాధికరణ్యా దియం శ్రుతిర్భూవిషయా అదితిశబ్దస్తు భూమిర్భూమ్నా ద్యౌర్వరిణాన్తరిక్షం**

---

ఇట్టివ్యష్టి సృష్టి యందలి జీవశరీరములన్నియు సద్వారకంబుగను అద్వారకంబుగను గూడ నీశ్వరునకు శరీర భూతంబులనియు జీవునకు మాత్రము పరమాత్మసంకల్పాయత్త కర్మ కృతంబయినను అద్వారకంబుగ నియ్యవి యీశ్వర శరీరంబులే యనియు రెండు సంప్రదాయములు వ్యవహారమందున్నవి.

తాత్కాలికమగు నవస్థనుగూర్చి మనువిట్లు చెప్పియున్నాడు.

'ఈజగమంతయు నొకానొకప్పుడు అనగా ప్రళయకాలమందు తమశ్శబ్దవాచ్యంబగు ప్రకృతియందు లయమై యుండెను. తమస్సునందు దాగిన పదార్థంబులెట్లు ప్రత్యక్షగోచరంబులు కాజాలవో అట్లే ప్రకృతియందు లయించిన భూతంబులును ప్రకృతితో అత్యంత సూక్ష్మరూపంబున లయించి యుండునని భావము. అట్టి ప్రకృతియును బ్రహ్మతనువందవ్యాకృతమై కలసియుండుటంజేసి యట్లే ప్రత్యక్షగోచరమును అనుమాణగోచరమును

**మహిత్వా ఉపస్థితే దేవ్యదితేగ్నీ మన్నాద మన్నాద్యాయాదథే ఇత్యాదౌ భూవిషయతయా ప్రసిద్ధత్వాత్. తథా ఇషయన్తు పదసామానాధికరణ్యమపి తత్రహేతుః. ఇషయన్తిశబ్దేన హ్యన్నాకార పరిణామహేతుత్వాదికమభిధీయతే. ఈశ్వరీగ్ంం సర్వభూతానా మిత్యాదిశ్రీవిషయాప్రకరణాత్. అత్ర చ వక్ష్యమాణ విధయా లక్ష్మ్యా అపీశ్వరకోటి నివిష్టత్వేన సర్వశరీరకతయా జీవకోట్యనుప్రవిష్ట భూమ్యాదేరపి తచ్ఛరీరత్వాల్లక్ష్యం శత్వమేవ కేచిదాహుః. అత్ర సమన్విత ఇత్యుపసర్గ ద్వయబలాన్నిత్యదాంపత్యం స్మర్యతే. అత్రార్థే జిజ్ఞాసాధికరణే భగవాన్ భాష్యకారః తత్ర చ జగన్మాతుర్లక్ష్మ్యాః ప్రపత్తిః ప్రథమం కార్యా సా హిపురుషకారభూతా "లక్ష్మీః పురుషకారత్వే నిర్దిష్టా పరమర్షిభి" రితి వచనాత్. తదనంతరం లక్ష్మీ విశిష్టస్యైవ భగవతో నారాయణస్య ప్రపత్తిః కార్యా లక్ష్మీ విశిష్ట ఏవైకః ప్రపత్తవ్య ఇహోదిత' ఇతి వచనాత్ లక్ష్మ్యా వైభవమాహ భగవాన్మరీచిః జ్ఞానకాండే (విమానార్చనకల్పేౖ శీతతమే పటలే) తదిష్ణోర్విభూతిశ్శ్రీః సా చ నిత్యాౖ ౖ ద్యన్తర హీతాౖ వ్యక్తరూపిణీ ప్రమాణా ప్రమాణ సాధారణీభూతా విష్ణోస్సంకల్పానురూపా**

(వాచకంబగు స్థూలశబ్దాది రాహిత్యంబుచే) శబ్దప్రమాణ గోచరంబును కాకుండెను. దానంచేసి యిదమిత్థమని తెలియరానిదై యుండెను. కాని ఆయవస్థను నాస్తియని చెప్పుటకు వలను పడకుండునట్లు 'తద్దేహం తర్హ్యవ్యాకృతమాసీత్' 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' అను మొదలగు శ్రుతులచే జగత్తంతయు బ్రహ్మాత్మకంబై యుండెనని 'ఆసీత్' అను నస్తిత్వవాదము చెప్పబడినది. ఇట్లవిజ్ఞేయంబై యుండుటచేతనే సర్వంబును ప్రసుప్తంబునుం బోలె కార్యక్షమంబై యొప్పెను. అట్టి ప్రలయావసానమున 'స ఏకధా భవతి ద్విధా భవతి' అనునట్లు అవ్యక్తుండును స్వేచ్ఛాపరిగృహీత శరీరుండును అగు నా భగవానుడు ఆ ప్రకృతియందు మహాభూతాదులను స్థూలసూక్ష్మరూపంబున వ్యక్తపరచుచు సృష్టిసామర్థ్యంబున ప్రకృతి ప్రేరకుడై యావిర్భవించెను. అను మొదలగు తీరున చెప్పబడినది.

**నిత్యానందమయీ మూలప్రకృతిరూపా శక్తి రితి. అయమర్థః తద్విష్ణోః తస్య సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మేత్యుక్తలక్షణస్య విష్ణోర్నారాయణస్య విభూతిః పరమైశ్వర్యరూపిణీ శ్రీః శ్రీయతే ఆశ్రీయతే సర్వైరితి వ్యుత్పత్త్యా శ్రీశబ్దవాచ్యా నిత్యాఽఽద్యన్తరహితా నిత్యరూపితయాఽఽద్యన్తరహితేత్యర్థః అవ్యక్త రూపిణీ బాహ్యేన్ద్రియాగోచర స్వరూపా ప్రమాణాఽప్రమాణ సాధారణీ భూతా శ్రుతి ప్రమాణ గోచరతయా తదితర ప్రమాణాగోచరతయా చ తయోస్సాధారణీభూతా. విష్ణోస్సంకల్పాను రూపా తదధీనేత్యర్థః. దేవత్వే దేవదేహేయం మనుష్యత్వేచ మానుషీ విష్ణోర్దేహాను రూపాం వైకరోత్యేషాఽత్మనస్తను మిత్యుక్తే. యథాపరమపురుషస్సర్వవ్యాపకోఽపి జగద్రక్షణాయతత్త ద్రూపం ప్రాప్నోతి తథా భగవత్సంకల్పానుగుణం తత్తద్రూపా భవతీత్యర్థః. పారమాత్మికోపనిషది. ఆశాస్సమస్తా ప్రతరన్నువన్తస్తాస్తాస్సువేద్యాం కమలా సమస్తాతామ్మే గృహే వా సమధత్త పుష్టింస్వాహేతి భగవత ఇవ దేవ్యా అపితత్తద్రూపప్రాప్తిశ్రవణాత్. నచశంక్యం అంతర్బహిశ్చేత్యాదిశ్రుత్యా నారాయణస్య**

---

తనయందు లీనమైయున్న యా ప్రకృతిని అట్లే లీనములయి యున్న యసంఖ్యాతంబులగు జీవకోట్లను ఈయుభయంబులను వహించి యున్న తన దివ్యశరీరమును సమాహితుడై యవలోకనము జేసి జీవేశుండును విష్ణుండు నగు శ్రీమన్నారాయణుడు తనలో నిట్లని చింతించెను. ఈ విశ్వమంతయు నాయాత్మచే యను ప్రవేశించినవాడనై నామరూపంబుల సృజియించెదనను నదియే భగవానుని చింతన స్వరూపమై యున్నదని శ్రుతి చెప్పుచున్నది. ఇట్లు చింతనము జేసినంతనే భగవానుని నాభియందొక సులక్షణమగు కమలముద్భవించి యాకమలమందు దివ్యసౌందర్య సంపన్నుడగు చతుర్ముఖ బ్రహ్మ జనించెను. అట్లు జన్మించిన యాచతుర్ముఖుండును విష్ణుధ్యానపరాయణుడాయెను. అంతట భక్తవాత్సల్య జలనిధియు కరుణాసముద్రుండు నగు నా దేవుడు సుప్రీతుడై తన నాభీకమల మందుద్భవించిన పుత్రుండగు బ్రహ్మను తిలకించి యిట్ల పలికెను. ఓ

**పరం సర్వవ్యాపిత్వ మభిధీయతే. కథం లక్ష్మ్యాఅపీతి. ప్రభాప్రభావతో యద్వదేకోక్తా వితరాన్వయ. ఇతి. విష్ణుపురాణే చ త్వయేదం విష్ణునా చాంబజగద్వ్యాప్తం చరాచర మితి ప్రతిపాదనేన దేవ్యాఅపి సర్వవ్యాపిత్వావగమాత్. ఇత్థంచ లక్ష్మ్యా సమవేతస్యైవ నారాయణస్య సర్వవ్యాపకత్వాదయస్సిద్ధ్యన్తి, తతో లక్ష్మీవిశిష్టస్యైవ పరమపురుషస్య ప్రథమతత్త్వభావస్సంపద్యతే. ప్రకృతిపురుషౌతత్త్వద్వయం. తావపి నిత్యౌ మాయా ప్రకృతిః మాయీ విష్ణుః ప్రకృతపురుషావేతావనాదీ (మరీచిః) ఇత్యభిధానాచ్చ న తత్త్వత్రయాతిరేకః నిత్యానన్దమయీ అత్రాఽ నన్దమయోఽ భ్యాసా దితి వక్ష్యమాణసూత్ర ఇవ మయటోఽ ర్థో బోధ్యః మూలప్రకృతిరూపేతి. తదభిమానినీత్యర్థ ఇత్యాది అయంభావః 'అస్యేశానా జగతో విష్ణుపత్నీ' ఈశానో భూతభవ్యస్యేత్యాదావుభయత్రాపీశానత్వశ్రవణాత్తథా విష్ణుపత్నీ శ్రియఃపతిరితి పరస్పరం పతిపత్నీ శబ్దోక్తస్వామిత్వ దర్శనాదుభయోరపి సామ్యమేవ తుల్యా**

---

చతుర్ముఖా! చరా చరాత్మకంబగు జగమునంతయు నీవు సృజియింపుము. అట్టి జగమునందు విహరింప నాకిచ్ఛ గలుగుచున్నది. ఆ సృజియింపబడెడి నీసృష్టికార్యము నిర్విఘ్నముగ నెరవేరుటకయి సాధువులను రక్షించుకొరకును వేదశాస్త్రముల ప్రయోజనమును సిద్ధింపజేయు కొరకును దుష్టులను శిక్షించుకొరకును ప్రతి యుగమునందును నేనవతరించుచుందును. ఇట్లే గీతయందును 'యదా యదా హి ధర్మస్యగ్లానిర్భవతి భారత అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం' పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం' ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అని చెప్పబడియున్నది. ఇచటనొక సంశయము విచారింపబడియున్నది. ప్రజలను సృజియించగలనని యెప్పుడా భగవానుడు సంకల్పించు చుండునో అపుడు తన యభీష్టమున కనుగుణంబులగు గుణంబులు గలిగి స్వశక్తిచే గూడికొని లీలామాత్రంబున నీ ప్రపంచమును కార్యకారణభావంబున యధాపూర్వముగ సృజియించుచుండును. ఇట్లు సమస్త జీవరాసులను

**గుణవయోరూపైర్మనః ప్రమథనైర్హరేరిత్యాదిప్రమాణాచ్చ నరనారీ మయోహరిః' 'నారాయణాత్మికాం దేవీం త్వం యాదృశోఽ సి కమలామపి తాదృశీం తే దారాన్వదన్తి యువయోర్నతు భేధగంధః మాయావిభక్త యువతీతనుమేకమేవత్వాం మాతరం చ పితరం చ యువానమాహురిత్యాది వచనానురోధాచ్చ సత్తాదివిశిష్టో భగవానేవ శ్రీరితివాస్త్రీరూపనిత్య విగ్రహాన్తర విశిష్టస్స ఏవ శ్రీరితి వా దైత్యమోహన భూమికా పరిగ్రహన్యాయేన స్వయమేవభోగార్థం - పరిగృహీతకాదాచిత్కకాంతా విగ్రహస్సఏవశ్రీరితి వాభగవతేవ స్వరూపైక దేశః పృథగహన్తయా పరస్పర భోక్తృత్వాయ సర్వదా పరిగృహీత శ్రీరూపశ్శ్రీశబ్దార్థత్వైకవాదః జగదుత్పాదికా శక్తిస్తవ ప్రకృతిరిష్యతే. సైవ నామసహస్రేషు లక్ష్మీశ్శ్రీరితి కీర్త్యతే. శక్తిర్నారాయణీ దివ్యా సర్వసిద్ధాన్తసమ్మతా. దేవాచ్ఛక్తిమతోభిన్నా బ్రహ్మణః పరమేష్ఠిన ఇతి వచనాచ్ఛక్తిత్వ శక్తిమత్త్వవాదః. ఏష చైషాచశాస్త్రేషు ధర్మధర్మిస్వభావతః. భవద్భావస్వరూపేణ**

సృజియింప నిశ్చయించు ప్రభుడగు నాబ్రహ్మస్వేచ్ఛామాత్రంబున భూతంబులు సృజయింప నుద్దేశింపనాతని వలన యాకాశంబును అందుండి వాయువును దానినుండి యగ్నియు క్రమముగ నందుండి యుదకము పృథివి ఓషధులు అన్నము భూతంబులు నుత్పన్నమాయెను. అని విమానార్చన కల్పమందుపదేశింపబడిన తీరున నీ విధమగు సృష్టియంతయు పరమపురుష కర్తృకంబని సిద్ధించుచున్నది. ఇట్లే మూల ప్రకృతి మహదహంకారేంద్రియ తన్మాత్ర మహాభూతాది చతుర్వింశతి తత్త్వముల సృష్టిప్రకారము విస్తరంబుగ పూర్వమెరిగింప బడినది. ఆ వెనుక గావలయునట్టియు తనయభిలషితం బగునట్టియు సృష్టిని జేయుమని మాత్రమే భగవానుడు బ్రహ్మ ననుశాసనము జేయుచున్నాడని భావము.

ఈబ్రహ్మ చేయదగిన సృష్టినే వ్యష్టిసృష్టియందురు. పైజెప్పిన భూతాన్త సృష్టియునట్లే సమిష్టిసృష్టి యనియు చెప్పబడును. సర్వేషాంతు స నామాని కర్మాణి చ పృథక్ పృథక్ వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్సంస్థాశ్చ నిర్మమే యను

**తత్త్వమేక మివోదితావితి భవద్భావత్వగిరః యథా సర్వగతో విష్ణుస్తథైవేయం ద్విజోత్తమ' ఆక్రమ్య సర్వాంతు యథా త్రిలోకీం తిష్ఠత్యయం దేవవరోఽ సితాక్షీ తథా స్థితా త్వం వరదే తథా పీత్యాది తద్వద్భావ వ్యపదేశః విష్ణోశ్శ్రీరనపాయినీ నానయోర్విద్యతే పరమిత్యాదయో వ్యతిరేక ద్విత్వాదినిర్దేశాః ఇత్థం హి సామ్యాది విభిన్నాః పక్షాః పరిదృశ్యన్తే సత్తాయాం శ్రీశ్రీశయోః. ఏతేహి వ్యవహారాస్సర్వే తయోర్నిత్యదాంపత్యనిబంధనా స్స్వరసతస్సంగచ్ఛన్తే. తత్ర జ్ఞానానన్దాద్యత్యన్త సామ్యాజ్జగత్కారణత్వ శేషిత్వ శరణ్యత్వ ప్రాప్యత్వాది సామ్యాచ్చ సామ్యగిరాం నిర్వాహః తథాహి ఆనీదవాతం స్వధయా తదైక మితి స్వదా శబ్దితలక్ష్మీవిశిష్టస్య పరమాత్మన స్సృష్టిప్రాక్కాలే ఆనీదితి సత్తా ప్రతిపాదనాద్దేవ్యా అపి జగత్కారణత్వం సిద్ధ్యతి. స్వధాత్వం లోక పావనీత్యుపబృంహణానురోధాత్స్వధాశబ్దస్య లక్ష్మీవాచకత్వమపి సిద్ధం. ఏషైవ సృజతే కాలే సైషా పాతి జగత్త్రయం జగత్సంహరతే**

---

మొదలగు మానవాదివచనోపబృంహితమగు నీ సృష్టి చతుర్ముఖ కర్తృకంబుగ జెప్పబడుచుండ పూర్వోక్తఛాందోగ్య శ్రుతిచే దీనినేకవాక్యత జెందించి చదువగా వ్యష్టిసృష్టికార్యము పరబ్రహ్మమా లేక చతుర్ముఖుడా యనుసంశయ ముదయింప నవకాశమేర్పడ జూచి యట్టి సంశయ నివృత్తిజేయుట కొరకయి సంజ్ఞామూర్తి యను మొదలగు సూత్రముచే నియ్యది పరమపురుష కర్తృకంబుని సూత్రకారులు బ్రహ్మ సూత్రములందు సిద్ధాంతము జేసియున్నారు. ఆసూత్రమందలి భాష్యమిట్లు చెప్పుచున్నది. చతుర్ముఖాంశాంతర్యామియగు పరమ పురుషకర్తృకమా! నామరూప వ్యాకరణాత్మకమగు ప్రపంచసృష్టి చతుర్ముఖ కర్తృకమా! యనునది ఈ సూత్ర మందలి సంశయమై యున్నది. ఈ జీవుని యందును ప్రవేశించి నామారూపాత్మకమగు స్సృష్టిని జేయుదు నను శ్రుతిబలముచే నీసృష్టి పరమాత్మ వ్యతిరిక్త జీవకర్తృకమని వ్యక్తముగ దెలియుచుండుటచే కేవలసమష్టి జీవుడగు చతుర్ముఖుని వలననే జగతస్సృష్టి యుపపన్నంబగునని

**చాన్తే జగత్కారణసంస్థిది తేత్యాదయోప్య త్రానుగ్రాహకాణి ప్రమాణాని. అస్యా మమ చ శేషం హి విభూతిరుభయాత్మికా' లక్ష్మ్యా సహ హృషీకేశో దేవ్యాకారుణ్య రూపయా రక్షకః సంసారార్ణవతారణీం వాచః పరం ప్రార్థయితా ప్రపద్యేన్నియతశ్శ్రియం' ఆత్మవిద్యాచ దేవి త్వం విముక్తిఫలదాయనీ యామాలంబ్య సుఖేనేదం దుస్తరం హి గుణోదధిం విస్తరస్త్యచిరేణైవ వ్యక్తధ్యాన పరాయణాః. శ్రుణాతి నిఖిలాన్ దోషాన్ శ్రీణాతి చ గుణైర్జగత్ శ్రియతే చాఖిలైర్నిత్యం శ్రయతే చ పరం పదం శ్రయన్తీం శ్రియమాణాం చ శ్రుణతీం శృణ్వతీమపి వైకుంఠే తు పరేలోకేశ్రియాసార్థం జగత్పతిః . ఆస్తే విష్ణుర చింత్యాత్మా భక్తైర్భాగవతైస్స' హేత్యాదీని చాత్రప్రమాణాన్తరాణి ద్రష్టవ్యాని. తత్ర చ దేవీ నిష్ఠంజగత్కారణత్వం స్వరూప యోగ్యతామాత్రరూపం. న తు ఫలోపహిత వ్యాపారాత్మకం దేవ్యా దండధరత్వ విరహన్నారకిజన్మస్థిత్యుపధాయక వ్యాపార విరహాద్వృష్టి సంహారోపధాయక వ్యాపారవిరహాచ్చ. శరణత్వప్రాప్యత్వే అపి**

పూర్వపక్షము. హన్తాహ మిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మ౽ నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి యను నీవిషయశ్రుతిచే విభిన్న వీర్యకంబులై పృథగ్భావంబు జెందిన తేజోజలాన్న రూపంబులగు నీమూడు భూతంబులను పరస్పర సమాగమంబులేక వేర్వేరైయుండు నంతవరకును ప్రజాసృష్టి కుపయుక్తంబులు గాజాలవు గనుక వీనిని ప్రత్యేక మొక్కొక భూతము యొక్క యంశమొక్కొక దానితో జేర్చి త్రివృత్కరణము జేసి యీ చతుర్ముఖ రూపియగు జీవునందును ప్రవేశించి నేనే నామరూపంబులు సృష్టి గావించెదనను నర్థము గలుగుచున్నందు వలనను తస్మిన్నండే౽ భవద్బ్రహ్మా సర్వలోక పితామహః అను విధంబున బ్రహ్మాండ సృష్ట్యనంతరము బ్రహ్మ జనియించెనని తెలియుటచే నండసృష్టి ప్రాగ్భావియగు త్రివృత్కరణపంచీ కరణాదులను తదనంతరజాతుడగు చతుర్ముఖుడు చేయజాలక పోవుట వలనను యీ సృష్టి చతుర్ముఖాన్తర్యామియగు పరమపురుషకర్తృకమని సిద్ధాంతము. దేనిచే 'కరవాణి' యను నుత్తమ పురుష నిర్దేశమును

**ప్రాధాన్యా ప్రాధన్యభేదభిన్న ఇతి వివేకః. తథైవైక్యవాదో ష్యేవం. ద్వంద్వరూపేణాత్యన్త సమతయా ప్రకారైక్యేన సమస్త ప్రపంచప్రతియోగికైక శేషిత్వాశ్రయత్వేన మహేంద్రాగ్నిషోమాదివద్యథావినియోగం శ్రియాతద్వల్లభస్యవైశిష్ట్యాత్సమస్తాత్మ హవిః ప్రత్యుద్దేశ్యైక దేవతాత్వవిశేషేణ వా నిర్వాహః. తథాహి తుల్యశీలవయోవృత్తాం తుల్యాభిజనలక్షణామితి ద్వంద్వరూపేఽ త్యన్త సామ్యావశ్యం భావాన్మిథునరూప తయాఽ న్తస్సామ్యం. యథా మహేంద్ర దేవతాకే యాగే నేంద్రమాత్రస్య దేవతాత్వమపితు మహత్త్వవిశిష్టస్యైవేతి విశేషణ విశేష్యోభయ పర్యాప్తమేకమేవ దేవతాత్వం యథా అగ్నీషోమీయాగే కేవలస్యాఽ గ్నేః కేవలస్యాఽ వాసోమస్యన దేవతాత్వమపి తూభయపర్యాప్తమేక మేవదేవతాత్వం. తథాఽ త్మహవిరుద్దేశ్య దేవతాత్వం దంపత్యోర్వ్యాసక్తమిత్యర్థః 'అస్యామమ చ శేషం' మకారస్తు తయోర్దాస' ఇత్యాది వాక్యపర్యాలోచనాయాం ఉభయోరపి వ్యాసక్త దేవతాత్వప్రతీతిరగ్నీషో**

---

సమానకర్తృకంబగు నెడలనే యుపపన్నంబుగునని భావము. జీవేనాత్మనాయను నిర్దేశము శరీరాత్మనిబంధనమగుటచే జీవశరీరియగు పరబ్రహ్మయే జీవశబ్దముచే ప్రతిపాదింపబడుచున్నదనియి భావము అను మొదలగు తీరున జెప్పబడియున్నది. (స్వేచ్ఛా మాత్రంబున భూతంబుల నిర్మించునట్టి యావిధాతకు శిష్టులు అశిష్టులు పాపి, పుణ్యాత్ముడు, స్వర్గి, నారకి, సుఖి దుఃఖి యనునట్టి పరస్పరవిరుద్ధ ధర్ములగుజనంబుల నొకరిప్రక్క నొకరిని నిరంతరముగ నొకే సమయమున నిర్మించుటకును అట్లే సంహరించుటకును యేలబుద్ధి జనియింపవలయును. ఇయ్యది లీలావిభూతి యొక్క సహజధర్మమా యని శంకించి యనాది యను శ్లోకముచే సమాధానము జెప్పుచున్నారు) ఆ విద్య యనునదియనాద్యనంత మగు కాలంబుననాదిగ వచ్చుచుండుటచే అట్టియనాదియగు నవిద్యచే యావరింపబడుటచే దానియందు బద్ధులగుటచేతనే సంసార సముద్రమందు జనన మరణ ద్వారంబున గతాగతంబులు సల్పుచుండిన జీవులు

**మనయః ద్వయపర్యాలోచనాయాం లక్ష్మీవిశిష్టస్య దేవతాత్వప్రతీతేర్మహేంద్ర నయశ్చాత్ర బోధ్యః. శక్తిత్వవాదాస్తు పత్నీత్వాదిరూపేణ విశేషణత్వాభిప్రాయాః. సృష్ట్యాదివ్యాపారేషు సమాన లీలతయా ప్రేరకత్వేన సహకారిత్వాభిప్రాయావా. ప్రయుజ్యతే చ సర్వత్ర స్త్రీపుంసాత్మకేషు ద్వంద్వాంతరేష్వపి శక్తిత్వవాదః. కార్యోపయోగ్యపృథక్సిద్ధ విశేషణస్య శక్తిశబ్దాభి ధేయత్వాదపృథక్సిద్ధసామ్యేన వా కార్యోపయోగిత్వ సామ్యేన వా శక్తి శబ్దప్రయోగోపపత్తిరిత్యర్థః. నత్వద్రవ్య విశేషణరూప శక్త్యాత్మకాభిప్రాయాః. ద్వంద్వాంతరేషు యథా పార్వతీ పరమేశ్వరయోః పార్వత్యాం శివశ్శక్త్యా యుక్తోభవ తీత్యాదౌ శక్తిశబ్దః ప్రయుజ్యతే. తథా శక్తిచక్రస్య నాయికాం' 'నవకోటి మహాశక్తి సముపాస్య పదాంబుజేత్యా దావుక్తాభిప్రాయతయా శక్తిశబ్దస్యప్రయోగదృశ్యతే. కించ లక్ష్మ్యా ఈశ్వరాద్భిన్నత్వే**

---

యుగక్రమంబున నల్పసత్త్వము గల వారలును ఆలస్యము గలవారలును అగుచున్నారు. ఇట్లే ఆత్మపదార్థము పాపరహితుండును జరామరణ శోకక్షుత్పిపానా విరహితుండును సత్యకాముండును సత్యసంకల్పుండును అని జీవాత్మ యొక్క స్వాభావికాకారము బంధ రహితంబని శ్రుతి చెప్పుచున్నది. బంధమనునది విమోచనమగుటయు నుక్తప్రాయము. అవిద్యయన స్వపర స్వరూప జ్ఞానమును మరగుపరచుటచేతనే సంసార హేతువగుననియును భగవదర్చన మొందుచే నియ్యది నివృత్తి జెందినంత మోక్షము గల్గుననియు పూర్వము వపాదింపబడియున్నది. యుగచతుష్టయంబునందును యుగలక్షణము నుద్దేశించి ధర్మములు వేర్వేరై యున్నవి. కృతయుగమునందు ధర్మమును సత్యమును నాల్గుపాదములై నడుచును. అప్పుడధర్మము ప్రజల నాక్రమింపజాలదు. తక్కిన యుగములందు క్రమముగ నొక్కొక దానియందు ధర్మము పాదము పాదముగ క్షీణించుచున్నది. అధర్మము క్షీణించినంతట నాస్థానమందు చౌర్యము అనృతము మాయ యను నవి వృద్ధిజెందుచున్నవి అను మొదలగు విధంబున

**తద్విగ్రహస్య నిత్యదాంపత్య వ్యవహానురోధాన్నిత్యత్వేచ సతి భగవచ్ఛాస్త్రేషు వ్యూహావద స్థాభేదవాదాః రాఘవత్వేఽ భవత్సీతారుక్మిణీకృష్ణజన్మ' నీత్యాది వాక్య ప్రతిపన్నసీతాద్యవతారవిషయా ద్రష్టవ్యాః. సర్వస్య భగవదాత్మకత్వేన తస్య స్వేచ్ఛయా పరేచ్ఛయా వా కార్యదశాపన్నస్యాపి భగవదవస్థాభేదత్వాద్దేవ్యవతారస్యాపి భగవదవస్థా రూపత్వం సంభవతి. ఆగన్తురపృథక్సిద్ధో ధర్మోఽ ఽ వస్థేతి కీర్త్యత. ఇతి తల్లక్షణాత్. ఏవమిచ్ఛా సంవిదహన్తాది వ్యపదేశా అపి ప్రణయానువిధేయత్వ స్వయంప్రకాశత్వ స్వరూప నిరూపకత్వ విశేష రూపాదిపరాః. ఉక్తం చాభియుక్తైః . సమానయాన్మహిష్యాదిసిద్ధిః. ననుశేషిత్వే విశిష్టవిధిరశక్యః. అస్యశేషస్య, తదన్యశేష త్వాయోగాత్ న చానువాదః. అత ఏవ కించ మహిష్యాదికం పరస్య శరీరం. అన్యథా ఏకమేవేతి విరుధ్యతే. ఆనందాదివదపృథగ్భావాభావాత్. అతస్సమత్వాన్నమిథశ్శేషశేషితామైనం పత్యుః పత్న్యా అపీతిలోకసిద్ధం. ఉభయాధి ష్ఠానం చైకం శేషిత్వం అవిభాగస్మృతేః. తదుక్తం నీతివిద్భిః అన్యతరానిచ్ఛాయాం త్యాగ**

---

నీ యంశమును మనువు చెప్పియున్నాడు. వారలు పరవ్యూహ విభవాంతర్యామి స్వరూపంబుల దెలియజాలరు. (పరవ్యూహాదుల నెరుగజాలని హేతువును అర్చావతారమందలి సౌలభ్యంబును సవిస్తరంబుగ వెనుకటి యధ్యాయంబున నైదవశ్లోకము మొదలగు చెప్పబడినందున నాయంశమచట జూడనగును. కావున సర్వలోకానుగ్రహ పరుండనగుట చేతనే వారలకు ముక్తినొసంగుట కొరకు నేనర్చావతారరూపంబును ధరించి భూదేవితోడను శ్రీదేవితోడను కూడినవాడనై యవతరించ గలవాడను. ఈయర్చావతారము శ్రుతిప్రతి పాద్యమైనదనుటకు ప్రసంగవశమున కొన్ని ప్రమాణముల నిరూపించెదము. 'సవాఏష పురుషః పంచధా పంచాత్మా' విష్ణుపురుష సత్యాచ్యుతా నిరుద్ధ రూపంబున బంచవ్యూహాత్మకుండగు నీపరమ పురుషుడు పరవ్యూహాది రూపంబున పంచ ప్రకారములగుచున్నాడు అనిభావము) ఇట్లే న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషోపశ్యతి కశ్చనైనం

**ఏవ న ప్రవర్తత ఇతి. సహ్యానిర్వృత్తిః పృథక్త్వే, ఏతన్న్యాయ సహకృతవాక్యేన చ శేషిత్వవిశిష్టపత్నీవిధిః. అనూద్యవా న చ లోకే శరీర స్యాపత్నీత్వం నామమానాంత రాగోచరే విరోధః. అచిత్వాచ్చాపత్నీత్వం లోకే స చ స్వస్మిన్నాత్మాశ్రయదోషః. శేషత్వమన్యత్రాపి అవిరోధాదితి. ద్వంద్వంప్రతి జగతశ్శేషతైకరసమత్వముప పాదితం. అస్యార్థః. సమాననయాదితి దివ్యస్థాననిరూపణస్య ప్రాక్ప్రస్తుతత్వానాది న్యాయాసామ్యాదిత్యర్థః అస్యేశానా జగత ఇతి వాక్యేన శేషత్వవిశిష్టపత్నీత్వ విదిరిత్యర్థః. శేషిత్వవిశిష్టవిధిరితి అస్యేశానా జగతో విష్ణుపత్నీతి వాక్యేన భగవన్తమనూద్య జగచ్ఛేషిత్వవిశిష్టపత్నీత్వ విధిరిత్యర్థః. అస్యశేషస్యేతి. భగవచ్ఛేషభూతస్య ప్రపంచస్య భగవద్వ్యతిరిక్తలక్ష్మీశేషత్వాయోగాత్. ప్రపంచశేషిత్వ విశిష్టపత్నీ విధానమిత్యుక్తం భవతి. అనువాద ఇతి శేషిత్వవిశిష్టానువాదేవ విష్ణుపత్నీత్వ విధానమితి భావః. అత ఏవేతి. ఏకం ప్రతిశేషస్య తదన్యశేషత్వాసంభవా**

---

హృదామనీషా మనసోభిక్లుప్తో య ఏతద్విదురమృతాస్తే భవన్తి వీనియొక్క స్వరూపమనునది కండ్లకగుపడు లక్షణములు గలట్టిది కాదు. కావున దీనినెవ్వడును ఈ చక్షుస్సులచే సేవింపజాలడు. ఐనను శ్రుతులచేతను, స్మృతులచేతను శ్రీశాస్త్రముల చేతను బింబరూపముగ గల్పింపబడి యందారూపమున నారాధింపదగినవాడగుచున్నాడు. ఇట్టీ యవతారయందా రూపమున నారాధింపదగినవాడగుచున్నాడు. ఇట్టీ యవతార రహస్యము నెరింగిన వారలు ముక్తులగుచున్నారని భావము. అని శ్రుతులు చెప్పుచున్నవి. ఇచ్చట అస్య' అను ప్రకరణావగత తచ్ఛబ్దంబు వలన ప్రసిద్ధుండగు పరమ పురుషుడు ప్రస్తావింపబడుచున్నాడు. ఇది యన్యపరము గాదని భావము. భగవానుని రూపము కనులకగుపడునది గాదని యనుటచే యాతనికి రూపమొండుగలదని స్పష్టపడుచున్నది. దీని కుపష్టంభకముగ నిట్లే యఏషోఽ ంతరాదిత్యే హిరణ్మయః పురుషోదృశ్యతే యను శ్రుతియు, రుక్మాభం స్వప్నదీగమ్యం' అని మనుస్మృతియు రుక్మాభం రక్తనేత్రాఽ ఽ

**దేవేత్యర్థః. ఆనందాదివదితి. కేవలాత్మస్వరూప ధార్యస్యానందాదేర్యాదృశమ పృథక్సిద్ధత్వం. తత్సంకల్ప ధార్యశరీరస్య నాస్తీత్యర్థః. అతశ్శరీరత్వాత్. సమత్వాదితి శరీరత్వశేషత్వావశ్యం భావాద్దేవ్యాః ప్రపంచస్య తుల్యవద్భగవచ్ఛేషతయా గుణానాం చ పరార్థత్వాదసంబంధస్సమత్వాత్స్యాదితి న్యాయేన పరస్పరశేష శేషిభావో న సంభవతీత్యర్థః పత్యుః పత్న్యా అపీతి, యత్ర యత్ర పతిస్వత్వం తత్ర తత్ర పత్నీస్వత్వ మితి లోకేవ్యాప్తిస్సిద్ధా తథాచైకం ప్రతి శేషస్య తదన్యశేషిత్వాభావనియమ విరహాచ్ఛేషిత్వ విశిష్టవిధిరుపపద్యత ఏవ. 'గుణనాం' చేతి న్యాయస్తు న వచనవిరోధే ప్రభవతీతి భావః. న హ్యనిర్వృత్తిః పృథక్త్వ ఇతి. దంపత్యోర్విభక్తద్రవ్యత్వే త్యాగస్యానిర్వృత్తివచనం న ఘటత ఇతి భావః. నను అస్యేశా నేతి వాక్యం న్యాయసిద్ధార్థానువాద్యేవస్యాదిత్యాశంక్యాహ ఏతన్న్యాయసహకృతేతి. ఈశానత్వవిశిష్టపత్నీ విధౌ గౌరవాదా అనూద్యేతి. విష్ణుపత్నీమనూద్యేశా నత్వమీశానత్వం వానూద్యవిష్ణుపత్నీత్వమిత్యర్థః. హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యా వితివాక్యేన**

---

స్యపాణి పాదం అని శ్రీ సూత్రమును భగవానుని రూపవత్త్వమును వ్యక్తపరుచుచున్నయవిగ తెలియదగినది. ఇట్లే హృచ్ఛబ్దము. పరమాత్ముని హృదయ స్వరూప స్థానీయమగుటచే శ్రుతులును మనీట్ శబ్దంబుచే మనువును మనశ్శబ్దంబుచే బ్రహ్మమానసపుత్రులగు భృగ్వాదిమహర్షులును ఔచిత్యాదర్థనిర్ణయః అను న్యాయముచే నౌచిత్యపోషణార్థమై సంగ్రహింపబడుటచే నీ యర్థము లభించినది. అట్లు గాకపోయినను హృచ్ఛబ్దంబుచే శ్రుతులతోబాటు శ్రుత్యర్థావిరుద్ధంబులగు శ్రీ శాస్త్రశిల్పాదులును మనీట్ శబ్దంబుచే నాచార్యుని మనీషయు మనశ్శబ్దంబుచే శిల్పికారుని చిత్తంబును సంగ్రహించియైనను అర్థము చెప్పదగును. అట్టివారలకమృతత్వ ప్రాప్తిని జెప్పుటకుగూడ ఆదో యద్దారుయను శ్రుత్యంతరము వ్యక్తముగ జెప్పబడుచున్నది. (సముద్ర తీరమందు శ్వేత దీపము నుండి రాబడియే సంసారోత్తారణ ప్లవ రూపంబును అపూరుషంబును నగునే దారుస్వరూపి

**దేవ్యా విష్ణుపత్నీత్వ సిద్ధావనేన వాక్యేనేశానత్వం ఈశానాదేవీత్యాదివచనా దీశానత్వసిద్ధావ నేనవిష్ణుపత్నీత్వం వా విధీయత ఇతి భావః. న చ లోకఇతి. స్వశరీరం స్వస్యపత్నీ న భవతీతి యోఽయం విరోధస్సమానాంతరాగోచరే న భవతి. దర్మిగ్రాహకప్రమాణేన తథైవాభ్యుపేయత్వాదితిభావః. స్వశరీరస్య స్వపత్నీత్వా భావానుమానే అచిత్త్వము పాధిరిత్యాహోఽచిత్వాచ్చేతి. అచిత్త్వస్య పత్నీత్వాభావ వత్సు ఘటాదిషు సర్వేషు సత్త్వాత్పక్షేఽ సత్త్వాచ్చేతి భావః. యద్యపిపత్నీత్వాభావవతి భగవత్యచిత్త్వం నాస్తి తథాపి సాధనావచ్ఛిన్న సాధ్యవ్యాపకోపాధిరయం. దేవ్యతిరిక్త చేతనభిన్నత్వరూపపక్ష ధర్మావచ్ఛిన్న సాధ్యవ్యాపకోపాధిర్వేతి భావః. నను మాభూదచేతనస్య శరీరస్య పత్నీత్వం తద్విశిష్ట స్యాత్మనస్స్వంప్రతి పత్నీత్వం కుతో న స్యాదిత్యాశంక్యాహ స చ స్వస్మిన్నితి. యద్వా. నను స్వస్మిన్నేవ పత్నీత్వమస్తు తతస్తునదేవ్యా భేదసిద్ధిరిత్యాశంక్యాహ. న చ స్వస్మిన్నితి. భగవచ్ఛేష భూతస్యాపి ప్రపంచస్య తచ్ఛేషభూతలక్ష్మీం ప్రత్యపి శేషత్వముపపద్యతే ప్రకరణావగత క్రత్వంగ**

---

యగు పరమాత్మ ప్రకాశించుచున్నాడో అట్టి శ్రీ జగన్నాథ) క్షేత్రాధిపతియగు శ్రీ జగన్నాథుని నర్పించితివేని నీకర్మము క్షీణమై యో దౌర్భాగ్యుడా ఆ దేవుని పరమపదమునందెదవు అని యీ శ్రుతికర్థము. జలతరణంబునకు ప్లవంబుబోలేనగాధంబగునట్టియు దుస్తరంబగునట్టియు నీసంసార తరుణంబున కియ్యది పోతంబనియు నయ్యది పరస్థానంబునకు జేర్చుననియు స్పష్టముగజెప్పబడియున్నది. ఇట్లే శ్రీవేంకటాద్రిని గూర్చి చెప్పబడిన ''అరాయికాణే'' ''అంభస్యపారే'' ఇత్యాది శ్రుతులందు చూడనగును. ఈ విధముగనే యజుర్వేదమందు, యధాశక్త్యుపహృతం బులగు పత్రపుష్పాదులచే నర్చింపదగినట్టియు మహావీరుండును భక్తాభీష్టప్రదుండును అగు శ్రీమన్నారాయణుడు క్రీడాకాముడై శిలాస్వరూపంబున నర్చారూపియై యవతరించుచున్నాడను నర్థముగల యతోవీరః అను శ్రుతి పఠింపబడుచున్నది. ఉగ్రం వీరం మహావిష్ణుం

**భావానామపి ప్రోక్షణాదీనాం శ్రుత్యాదివశేన క్రత్వర్థత్రీహ్యాద్యర్థత్వస్యాపి దర్శనాదిత్యాశయేనాహ శేషత్వమన్యత్రాపీతి. తథా భగవన్నారాయణాభి మతానురూప స్వరూపగుణవిభవైశ్వర్యశీలాద్యనవధికాతిశయాఽ సంఖ్యేయ కల్యాణగుణాం భగవతీం శ్రియం దేవీం నిత్యానపాయినీం నిరవద్యా'మిత్యాది గద్యత్రయం. తథా వేంకటనాథవేదాన్తదేశికాః స్వారాస్థీర్ణభుజంగ పుంగవవపుః పర్యం కవర్యం గతౌ సర్గస్థిత్యవసానకే విరసికౌ తౌ దంపతీ నః పతీ' ఇతి. ప్రకృతమను సరామః. తతః కర్తవ్యముపదిశతిమదితి. సపరివారస్య మమార్చనం కర్తుం లోకేపి తాదృశం మదర్చన ప్రతిపాదకం శాస్త్రం ప్రణీయ లోకాన నుగృహీతుం చేతి భావః. అర్చనస్య హి మోక్షసాధనత్వేన మహే శూరాయ విష్ణవే చార్చత' భక్త్యా భగవంతం నారాయణమర్చయేదిత్యాదౌ స్పష్టమవసాయాత్. అర్చనస్వరూపం తూత్తరత్ర వక్ష్యతే సృష్ట్యాదౌ త్వం మునిసత్తమం సృజేత్యయమర్థః. సృష్ట్యాదౌ త్వత్తో మే మానసం జన్మ**

---

'విష్ణునా సదృశో వీర్యే' విష్ణోర్నుకం వీర్యాణి అను ప్రమాణముల వలన నిచ్చట వీరశబ్దమునకు విష్ణుడని యర్థము సరసమై యున్నది. ఇట్లే సువర్ణవర్ణుండును యథాశక్త్యుపహృత పత్రపుష్పాదులచే నర్చింప సులభుడగు నట్టియు గరుడ వాహనారూఢుడును అత్యంత బలశాలియు వీర్యవంతుడును అగు నారాయణుడు క్రీడాకాముడై అర్చారూపిగ నవతరించుచున్నాడను నర్థమునిచ్చు పిశంగరూపః అను శ్రుత్యంతరమొండుగలదు. ఇట్లే శిల్పకారునిచే శాస్త్రోక్తలక్షణలక్షితంబుగ నిర్మింపబడిన శిలారూపియగు భగవానుని ప్రపదనము చేయుచున్నానను నర్థమునిచ్చు "అశ్మానమాఘణం ప్రపద్యే" యను మొదలగు శ్రుతులజూడదగును. ఈ విధంబుగ నర్చావతారంబును తద్రహస్యవేత్తల కమృతత్వప్రాప్తియు సంక్షేపముగ జెప్పబడినది. ఇయ్యెడ 'మానసీ హోమపూజేతి' యను మొదలగు భృగ్వాదివచనంబుల జేర్చుకొనదగినది. ఇందు ముఖ్యముగ బరవ్యూహ విభవ న్తర్యామి స్వరూపవిదులగు మహాత్ములకు సైతమర్చావతారమే

**ప్రథమం ద్విజపూజితే త్యాదివదేకదా మదీయాన్మానసాదుత్పన్నో యో మునిసత్తమః. నారాయణ పరాయణానాం పరాయణం అనేకేషాం బ్రహ్మణా మాద్యత్వాత్ప్రశస్యతమో విఖనా మునిస్తం సృజేతిః బ్రహ్మణోఽపి మునిశబ్ద వాచ్యత్వం బ్రహ్మాణం జలజం మునిమిత్యాది మహాభారతాన్నిర్వ్యూఢం యథా శ్రుతో**

---

ముఖ్యముగ నుపాసించదగినదనునంశము తెలియదగినది. మరియు నిట్లు పరవ్యూహాది వేత్తలును అర్చావతారమునే ఆశ్రయించి యందరునవిశేషముగ నఖండార్చా స్వరూపోపాసగులగుచో పరవ్యూహాద్యుపాసకాదులందలి తారతమ్యము దుర్వచంబనుటయు ప్రకారభేదంబుచే నిష్టాపత్తియే యగుచున్నది. ఇట్లే అన్వయముఖంబున ప్రతిపాదించి వ్యతిరేక ముఖంబునను ప్రతిమార్చనము చేయనివాడు పరమాత్మ సాయుజ్యము నందజాలడని 'నాయమాత్మా' యను ముండోపనిషత్తు శాసించుచున్నది. (ఈ శ్రుత్యర్థము ఈ పరమాత్మయను వాడు భగవదారాధనాను కూలంబగు శరీరేంద్రియ పాటవరహితునిచే పొందదగినవాడు కాడు. భగవదారాధనోప కరణంబుల నార్జించుట యందనవధానంబు వలనగాని ప్రతిమారహితంబగు కేవల ధ్యానాదుల వలనగాని కూడా పొందదగిన వాడుకాడు. కావున నిట్లు ప్రమాదరహితంబుగ యథోచిత బింబార్చనముజేసి పరమాత్మసాయుజ్యము నొందగోరి యర్చనము జేసినవాడే ముక్తుడగును) విస్తరము భాష్యాదులందు చూడనగును. మరియు 'హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ' అను శ్రుతివలన లక్ష్మీదేవియు భూమిదేవియు భగవానుని దివ్యమహిషీయుగళమని చెప్పబడుచున్నది. ఇచ్చట భూమ్యా లక్ష్మ్యా సమన్వితః అనుచోట సమన్వితః అను పదమువలన భగవానునకును మహాలక్ష్మీకిని గల నిత్య దాంపత్య రూపమగు నిత్యసహభావ ముక్తమగుచున్నది. 'భూమిర్భూమ్నా' యను శ్రుతియందలి "యదితి' శబ్దశ్రవణంబు వలన భూవాచకమగు "నదితి" శబ్దఘటితమైన అస్యేశానా జగతో విష్ణుపత్నీ యను శృతియు భూదేవి

మదర్చనార్థం సృష్ట్యాదౌ సృజ త్వం మునిసత్తమం 15

ఇత్యాదిష్టస్తదా బ్రహ్మ సృష్టికార్యసముద్యతః
సృష్టికార్యమజానానో బ్రహ్మో జ్ఞానవిహీనతః
చింతయిత్వా మునిం స్రష్టుమసమర్థో బభూవ హ 16

**వ్యా_ర్థః 13. ఇతి మదర్చనార్థమిత్యస్య భగవదాదేశరూపత్వముచ్యతే. ఇమౌశ్లోకా వేకాన్వయౌ బ్రహ్మేత్యుత్తరశ్లోక స్థం పదం కర్తృ, బ్రహ్మసృష్టి కార్యసముద్యత ఇత్యేకం పదం. తథాచ ఇత్యాదిష్టోబ్రహ్మ-బ్రహ్మసృష్టి కార్య సముద్యతస్సన్ జ్ఞానవిహీనత సృష్టి కార్యమజానానశ్చింతయిత్వేత్యాది యోజనా.**

విషయకమగుచున్నది. యీ జగత్తునకంతయు భూదేవి యీశ్వరి యనియర్థము. (భగవానుడీశ్వరుడనుట ప్రసిద్ధము) ఈ శ్రుతియందలి 'ఇషయన్తీ' శబ్దంబును. ఇషయన్తి శబ్దమున కన్నాదిపరిణామ హేతుత్వమర్థమగుటచే నీ యర్థంబున కనుకూలమగుచున్నది.

'ఈశ్వరీగ్ం' సర్వభూతానాం అను శ్రుతియు శ్రీ సూక్త ప్రకరణ గతమగుటచే లక్ష్మీ విషయమనుట సిద్ధము. మరియు పైజెప్పబోవు విధమున లక్ష్మియు నీశ్వరకోటియం దంతర్భూతు రాలగుటచే భగవానునివలె లక్ష్మికిని సర్వశరీరకత్వము సిద్ధమగుచున్నది. గావున జీవకోటి యందంతర్భవించినట్టి భూదేవియందును లక్ష్మీయొక్క విశేషాంశమను ప్రవేశించి యుండుటచే దేవీత్వ ప్రయోగమనియు లక్ష్మీనారాయణులిరువురే నిత్యేశ్వర దంపతులనియు సిద్ధాంతము.

ఈ యంశమందు జిజ్ఞాసాధికరణమున భాష్యకారులవారిట్లు చెప్పియున్నారు. 'ఆరంభమున జగన్మాతయగు లక్ష్మియొక్క ప్రపదనము చేయదగినది. 'లక్ష్మి పురుషకారభూతురా'లని భగవచ్ఛాస్త్రములు చెప్పుచుండుటచే లక్ష్మిపురుష కారణభూతురాలగుచున్నది. ప్రమాణముల

తదోవాచ చతుర్వక్త్రో భగవంతం ప్రణమ్య వై
నమస్తే దేవదేవేశ సృష్టిస్థిత్యంతకారణ
మునిసృష్టిర్మయాకర్తుం న శక్యం భక్తవత్సల 17

**అయం చార్థః. బ్రహ్మేచ బ్రహ్మణో భగవదాదిష్టమునిసత్తమస్య భగవన్మానసజన్మనో విఖనసస్సృష్టికార్యే తంస్రష్టుం సముద్యతో భూత్వాపి జ్ఞానవిహీనతస్తాదృశజ్ఞాన విశేషహానాద్దేతోశ్చింతయిత్వా విచార్య తాదృశం మునిం స్రష్టు మసమర్థో బభూవ. హేత్వైతిహ్యే. యద్వా మునిమసృజ్యం చింతయిత్వా స్రష్టుమసమర్థో బభూవేత్యర్థః. బ్రహ్మణోజ్ఞానహీనత్వం చ బహుధా శ్రూయతే. యథా౽ రణ్యకభాగే అంతరతః కూర్మం భూతగ్ంసర్పన్తం తమబ్రవీత్. మమవై త్వఙ్మాంగ్ం సానమభూత్. నేత్యబ్రవీత్. పూర్వమేవాహమహాసమితి. తత్పురుషస్య పురుషత్వం ఇత్యాదౌ ప్రజాపతిజనక పరమపురుష ప్రజాపతి సంవాదే, 15. అసమర్థః కిమకార్షీదిత్యాహ తదేతి. 15. సమస్తఇతి భగవన్తమభిముఖీ కరోతి. దేవదేవేశ, సృష్టిస్థిత్యంత కారణేతి సంబుద్ధిః 16. విజ్ఞాపనా స్వరూప మాహ మునీతి. వాక్యార్థసమాప్త్యై ఇతీత్యంతే యోజ్యం. తతో భగవతాకృతమాహ తస్యేతి 17.**

వలన ఆ వెనుక లక్ష్మీవిశిష్టుడగు నారాయణుని ప్రపత్తి యాచరింపదగినది. లక్ష్మీయొక్క వైభవమును జ్ఞానకాండయందు భగవన్మరీచి మహర్షియిట్లని చెప్పుచున్నారు. ఆ విష్ణునియొక్క విభూతియే లక్ష్మి యనబడును. ఆలక్ష్మి నిత్యస్వరూపిణియుఆద్యంతరహితయు నవ్యక్తరూపిణియు ప్రమాణా ప్రమాణ సాధారణీ భూతయు మహావిష్ణుని సంకల్పాను విధాయినియు నిత్యానంద రూపిణియు మూలప్రకృతియగు శక్తిరూపిణియునై యున్నది. (విమానార్చనకల్పము 80 పటలము) విభూతి యన నైశ్వర్యస్వరూపిణి యని యర్థము. సర్వజనులచే బహువిధముల ప్రపదనము చేయబడు చున్నదను నర్థవ్యుత్పత్తిచే నావిభూతియే 'శ్రీః' అని పిలువబడుచున్నది. నిత్యయనగా నిత్యస్వరూపిణి యగుటచే నాద్యంతరహితయని యర్థము.

**తస్య తద్వచనం శ్రుత్వా దేవదేవో హరిస్స్వయం**
**చింతయిత్వాఽసృజద్విష్ణుస్స్వారాధనవరం మునిం 18**

**ఖననం చింతనం విశేషఖననాత్తస్మాత్తత్వార్థ పరిచింతనాత్. ఇత్యుక్తేః. స్థాణానిఖనేత్యాదౌ తథా దర్శనాచ్చ. 18. స్వాంశభూతో భగవదంశాసంభూతో**

'అవ్యక్తరూపిణి' యన బాహ్యేంద్రియముల కగోచరమగు రూపముగలదని అర్థము. శ్రుతిప్రమాణమాత్రముచే గోచరించుటం జేసియు తదితర ప్రమాణములచే నగోచరంబగుటంజేసియు ప్రమాణా ప్రమాణ సాధారణీ భూత యనబడుచున్నది. 'దేవత్వే దేవ దేహేయం అను మొదలగు స్మృత్యుపబృంహణముచే భగవానుని సంకల్పానురూప యనబడుచున్నది. ఈ యర్థమునే ఆశాస్సమస్తా యను పారమాత్మిక శ్రుతియు ధృవపరచు చున్నది. 'అంతర్బహిశ్చ తత్సర్వం' వ్యాప్య అను శ్రుతిచే నారాయణున కొక్కనికే సర్వవ్యాపకత్వము జెప్పబడినను ప్రభా ప్రభావంతములలో నొక్కదానిని జెప్పినంత నింకొకదాని విషయమర్థ సిద్ధమగుటవలెను. త్వయైతద్విష్ణునాచాంబ (నీ) చేతను విష్ణుని చేతను చరాచరాత్మకమగు జగమంతయు నిండియున్నది అను మొదలగు శ్రీవిష్ణు పురాణాదుల వలనను శ్రీమహాలక్ష్మికిని సర్వవ్యాపకత్వము సిద్ధమగుచున్నది. కావున లక్ష్మీవిశిష్టుడగు నారాయణునకే ఈశ్వరత్వము సిద్ధించుచున్నది. ప్రకృతియుపురుషుండును తక్కిన రెండు తత్త్వములు అగుచున్నవి. ఆ రెండును గూడ నిత్యములు. మాయ ప్రకృతి యనబడుచున్నది. విష్ణుండా మాయాప్రేరకుడగుటచే మాయి యనబడుచున్నాడు. ఈరెండును నిత్యములే యను మరీచి శ్రీసూక్తిచే తత్త్వత్రయ వాదమునకు భంగములేదు. మూలప్రకృతి రూపిణియనగా తదభిమానిని యని యర్థము అని యీ భాష్యముయొక్క తాత్పర్యార్థము.

ఇందలి భావమును సంక్షేపముగ నీరీతిని చెప్పదగును. భగవానుడు జగదీశ్వరుడు. శ్రీ మహాలక్ష్మి జగదీశ్వరి ఈయిరువురును దంపతులు. వీరల

వేదాంతతత్త్వమీమాంసాఖననం కృతవాన్ ప్రభుః
స్వాంశభూతో హి భగవాన్ సంజాతో మునిపుంగవః 19

**భగవాన్ షాడ్గుణ్యపరిపూర్ణో మునిపుంగవస్సంజాతః. 18. మునిపుంగవం తమేవవిశినష్టి చతుర్భిశ్శ్లోకై రూపలక్షణేత్యాదిభిః. రూపేతి రూపమవయవసంస్థానాదికృతం లక్షణం సాముద్రిక శాస్త్రోదితం సౌందర్యం లావణ్యం తేజః పరాభిభవనసామర్థ్యమిత్యేతేషాం 'ద్వంద్వః' తతోమతుప్. దివ్యవిగ్రహో ఽ ప్రాకృతశరీరం యస్యతథోక్తః శుద్ధసత్త్వమయ ఇతి. బ్రహ్మణోరజో గుణకత్త్వ శ్రవణాత్తద్వ్యావృత్యర్థమిత్థం విశేష్యతే. మునిశబ్ద వ్యవహారప్రయోజకం ధర్మమాహ మునివేషధర ఇతి. అవ్యయో నిర్వికారః యథాఽ కల్పం యథాలక్షణం వైకుంఠస్యవిష్ణోస్స్మరణాత్తథైవావిరాసీత్. సన్నిహితో బభూవ విష్ణుర్నారాయణః కృష్ణోవైకుంఠ ఇతికోశః 19. విశ్వకుటుంబినో విష్ణోరాత్మైవ పుత్రనామా**

దాంపత్యము నిత్యము. ఈ యిరువురకును సామ్యంబును, ఐక్యంబును, శక్తిత్వంబును చెప్పునట్టి యనేక విభిన్న ప్రమాణంబులుండినను వాని కన్నిటికిని యథోచితముగ నిర్వాహము చేయదగినది. ఆ వివర మెట్లనినచో అస్యేశానా జగతఃఈశానోభూత భవ్యస్య యను శ్రుతులయందుభయులకును సమానముగ నీశ్వరత్వమును. (విష్ణుపత్నీ శ్రియః పతిః యను చోట్లయందు పరస్పర పతిపత్నీ శబ్దంబులచేనుక్తమగు సమాన స్వామిత్వమును చెప్పబడు చుండుటచే నీయుభయులకు సామ్యము తెలియబడుచున్నది. ఇట్టిది ఆయిరువురకును జ్ఞాననందాదులయందుగల యత్యన్త సామాన్యము వలన గాని జగత్కారణత్వ శేషిత్వ శరణ్యత్వ ప్రాప్యత్వాదులందు గల సామ్యము వలనగాని నిర్వహించదగినది. ఇందుకు ప్రమాణము గలదు. అనీదవాతం అను శ్రుతిచే 'స్వధా' శబ్దవాచ్యయగు లక్ష్మితో గూడి నారాయణుడు సృష్టి ప్రాక్కాలమందుండెనని చెప్పబడుచుండుటచే) భగవానునితో అటు లక్ష్మికిని జగత్కారణత్వము సిద్ధమగుచున్నది. స్వధాశబ్దమునకు లక్ష్మీవాచకత్వంబును

రూపలక్షణసౌందర్య తేజోవద్దివ్యవిగ్రహః
శుద్ధసత్త్వమయస్సాక్షాన్మునివేషధరోఽ వ్యయః 20

చతుర్భుజశ్శంఖచక్రవరదాభయ చిహ్నితః
కుశాసనే సమాసీన ఊర్ధ్వపుండ్ర పవిత్రకః 21

**తత్త్వవ్యవహరవాక్ మునిపుంగవ ఆసీదితి పూర్వేణాన్వయః ఆత్మేత్యాది శ్రుత్యనుకరణం 23. తతః కిం భూతమిత్యాహ తమితి. సర్వభూతాత్మా**

స్వధాత్వం లోకపావనీ ఇత్యాదిస్మృతి మూలకముగ బ్రసిద్ధమైయున్నది. ఏషైవసృజతేకాలే యను మొదలగు వచనములిందుకు ప్రమాణము (జగత్కారణరూపిణియై యీ లక్ష్మియే జగత్తును సృజియించుచును పాలింపుచును సంహరించుచున్నదని పైశ్లోకార్థము) అస్యా మమనీచ, (ఉభయవిభూతియు నాకును ఈ నా దేవియగు లక్ష్మికి ని శేషభూతమై యున్నది) అను వచనముచే శేషిత్వము చెప్పబడుచున్నది. లక్ష్మ్యాసహ యను మొదలగు వచనములచే శరణ్యత్వ ప్రాప్యత్వాదులు సిద్ధించుచున్నవి. (శ్లోకార్థము స్పష్టము) దేవియందు దండధరత్వాదులు లేనందున నిచటదేవీ నిష్ఠమగు జగత్కారణత్వము స్వరూపయోగ్యతా మాత్రరూపమైయున్నది గాని ఫలోపహితవ్యాపారాత్మకము కాజాలదు. శరణ్యత్వ ప్రాప్యత్వములును ప్రాధాన్యాప్రాధాన్యభేదముచే నించుక భిన్నమైయుండునని వివేకము. ఇట్లే నరనారీ మయోహరిః అను మొదలగు ప్రమాణములచే నైక్యము చెప్పబడుచున్నది. ఇట్టి వాదంబునకును పూర్వోక్త సమాధానమే చెప్పదగినది. మరియు తుల్యశీల వయోవృత్తాం' అను మొదలగు వచనములచే ద్వంద్వరూపమం దత్యన్త సామ్యముండుట యావశ్యకము. గావున మిథున రూపమగు నీ లక్ష్మీనారాయణుల యందది సిద్ధించుటచే అందుగల ప్రకారైక్యంబు చేతనేమి సమస్తప్రపంచ ప్రతియోగికం నేక శేషిత్వాశ్రయము చేత నేమి మహేంద్ర దేవతాక యాగమందు కేవల నిరుపాధిగుడగు

**కిరీటహారాభరణః కుండలాంగద భూషితః**
**శిఖాయజ్ఞోపవీతాభ్యాం త్రిదండేన విరాజితః 22**

**సర్వాంతర్యామీ భూతాత్మా భూతభావన ఇతి నామసహస్రం. భగవాంశ్చ ప్రణతం ప్రాంజలిం స్థితం తం మునిపుంగవం దృష్ట్వా మదౌరసపుత్రేత్యుపానీయ సమాసజ్యా**

నింద్రునకు గాక మహత్త్వవిశేషణ విశిష్టుడగు నింద్రునకు అనగా మహేంద్రునకు అగ్నిషోమీయ యాగమందు కేవలమైన అగ్నికిగాని కేవల సోమునకు గాని కాక అగ్నీషోములయందుభయులయందును విభక్తమగునేక దేవతా తత్త్వమును బోలె సమస్తాత్మహవిః ప్రత్యుద్దేశ్యమగునేక దేవతాత్వము చేతనేమి నిర్వాహము చెప్పదగును. ఇట్లే 'జగదుత్పాదికా శక్తిః' 'మూలప్రకృతిరూపా శక్తిః' అను వచనములచే లక్ష్మియందు శక్తిత్వము చెప్పబడుచున్నది. ఇయ్యవి పత్నిత్వాది రూపముచే గల్గిన విశేషణత్వమును చెప్పునవి గాని సృష్ట్యాది వ్యాపారము లందు ప్రేరకత్వ సహకారత్వంబులను చెప్పునవిగాని అయియున్నవి. ఈ విధముగనే స్త్రీ పురుషాత్మకమగు ప్రతి ద్వంద్వమునందును స్త్రీవ్యక్తియందు శక్తిశబ్ద ప్రయోగము లోక ప్రసిద్ధమైయున్నది. శివశ్శక్త్యాయుక్తః అను మొదలగు వచనములచే పార్వతియందు శక్తిశబ్దప్రయోగము కనుపించుచున్నది. శక్తి శబ్దమునకు కార్యోపయోగి యగు నపృథక్సిద్ధవిశేషణ మని యర్థమగుట వలన భగవానునితో మహాలక్ష్మికి గల యపృథక్సిద్ధ సామ్యము చేతనేమి కార్యోపయోగిత్వ సామ్యము చేతనేమి శక్తిశబ్దప్రయోగమునకు ప్రపత్తి చెప్పదగియున్నదని భావము.

ఇట్లే భవద్భావాత్మకత్వంబును నానయోర్విద్యతే పరం వ్యతిరేకద్విత్వాది నిర్దేశంబులుగ చెప్పబడుచున్నవి.

ఇట్లు లక్ష్మియొక్క విగ్రహ మీశ్వరవిగ్రహముకంటె భిన్నంబును,

**పద్మం చాభయహస్తే తుసంధార్య సుసమాహితః**
**ఆవిరాసీద్యథాకల్పం వైకుంఠస్మరణాత్తదా 23**

**ఆత్మావై పుత్రనామాసీద్విష్ణోర్విశ్వకుటుంబినః**
**తం దృష్ట్వా సర్వభూతాత్మా ప్రణతం ప్రాంజలిం స్థితం 24**

---

**స్మైకుమారాయ నామ చకార హేత్యేతిహ్యే 24. కిం తన్నామేత్యాహ నామ్నేతి. విఖనా ఇత్యన్వర్థనామ్నా తం సంచస్కార. 24. వైఖానసం విఖనసమిత్యర్థః. వైఖానసో**

---

నిత్యదాంపత్యవచనాను రోధములన నిత్యంబును అగుచుండ భగవచ్ఛాస్త్రములందు దైవిక మానుష వ్యూహాదులందువలె భగవత్పరిణా మత్వవచనంబులును రాఘవత్వేఽ భవత్సీతా తా, యను ప్రమాణంబులచే జెప్పబడిన సీతాద్యవతార విషయకంబులుగ దెలియదగినది. సర్వంబును భగవదాత్మ కంబగుటచే లక్ష్మ్యవతారంబునకును అవతార విగ్రహావిష్టవేషంబున కార్యవశాపన్నయగు దేవి యొక్క స్వతంత్రేచ్ఛచేగాని భగవదిచ్ఛచేగాని భగవదవస్థా భేదత్వము సిద్ధించుచున్నది. ఇట్లే భగవదభిప్రాయానుసార ప్రవృత్తి యోగ్యతచే అనగా సృష్ట్యాదిగోచరమగు సర్వప్రవృత్తులయందు ఇచ్ఛయంబోలె లక్ష్మికిని హేతుత్వము గల్గుటచేత 'ఇచ్ఛ' యనియు స్వయంప్రకాశత్వంబు వలన 'సంవిత్' నియు దేవతాన్తరవ్యావృత్త స్వరూప నిరూపకత్వవిశేష రూపంబున 'అహన్త' యనియు భగవద్వ్యాపారహేతుత్వంబున 'క్రియ' యనియు పలువ్యవహారములు మహాలక్ష్మియందవిరోధముగ సిద్ధించుచున్నవి. ఇట్లే పెద్దలును చెప్పుచున్నారు. భగవచ్ఛేషభూతమగు ప్రపంచము భగవద్వ్యతి రిక్త లక్ష్మిశేషభూతమగుట యసంభవ మగుటచే లక్ష్మికి శేషిత్వము చెప్పునెడల 'అస్యేశానా' అను శ్రుతిచే భగవానుని ననువాదము జేసి భగవచ్ఛేషిత్వ విశిష్టపత్నీ విధినిజేయుట సంభవింప నేరదు. దానం జేసియే భగవచ్ఛేషిత్వ విశిష్టాను వాదంబును విష్ణుపత్నీత్వ విధానంబును సంభవింపజాలదు. మహిష్యాదికమునకు

**మదౌర సేత్యుపానీయ నామచా౽స్మై చకారహ**
**నామ్నావిఖనసం చక్రే వదన్నన్వర్థయోగతః 25**

**విఖనసో విఖనాశ్చ విరించన ఇతికోశః తథాచానుశాసనికే. విశేషణ ఖనేద్యస్మాద్భావనాముని సృష్టయే తస్మాద్విఖనసో నామ స ఆసీదండజః ప్రియః.**

శరీరత్వము నంగీకరింపనియెడల 'ఏకమేవ' యను శ్రుతిచే బ్రహ్మాపృథక్సిద్ధ విశేషణతా రహితంబగు వస్తు సామాన్యము నిషేధింపబడుటచే శ్రుతివిరోధంబు తటస్థించుచున్నది. కేవలాత్మ స్వరూప ధార్యంబులగు నానందాదులకువలె యపృథక్సిద్ధ విశేషణత్వము సంకల్పధార్యశరీరంబునకు సిద్ధింపనేరదు. గావున నీ యెడ 'ఏకమేవ' యను శ్రుతివిరోధము తప్పనిదైయున్నది. కావున శరీరత్వముక్తమగుట వలనను అశరీరత్వము సిద్ధించినంత శేషత్వము అవశ్యముగ చెప్పితీరవలసి యుండుటచేతను సర్వప్రపంచంబునకు బోలె లక్ష్మికిని శేషత్వము సమానమై యున్నందువలన నీ రెంటికి (లక్ష్మి, ప్రపంచము) అని పరస్పరము శేష శేషిభావము శాస్త్రముల వలన నిషేధింపబడుచున్నది. అని పూర్వపక్షము. అట్లు గాదని సిద్ధాంతము. సిద్ధాంత ప్రకారంబెట్లనిన లోకంబునగూడ భర్తకుగల స్వత్వము సమానముగ భార్యకుగూడ సంబంధించినదని వ్యవహారము కలదు. అప్పుడు స్వత్వమనునది దంపతులిరువురయందును సమానముగ పంచబడి యిరువురయందును వుండియున్నది. వారల సొత్తుల కెచటను విభాగము చెప్పబడలేదు. కావున మీమాంసాభాష్యకారులగు శబరస్వామియు షష్ఠాధికరణ భాష్యమందు యజేతయను శబ్దార్థమును విచారించుచు తత్ప్రత్యయమందుక్తమగు నేకత్వమునుదీసికొని దంపతులు వేరువేరుగ యాగముజేయు దగునని పూర్వపక్షము ఉపపాదించి యజ ధాత్వర్థము త్యాగాత్మక మనియు నయ్యది (త్యాగము) స్వద్రవ్యమందౌ దానీ న్యరూపంబనియు నదియు పత్నియొక్క అంగీకారముచే పొందగినదనియు

వైఖానసం చ బ్రహ్మాణముపానీయ హరిస్స్వయం
విఖనోమునయే పూర్వం సావిత్రీం సముపాదిశత్ **26**

**స్రష్టుం సతు సముద్యుక్తో బ్రహ్మ యోనివాయః ప్రభుః ఖనిత్వా చాత్మనాత్మానం ధర్మాదిగుణసంయుతం. ధ్యానమావిశ్య యోగేన హ్యాసీద్విఖనసో మునిః ఇతి. తథాశ్రీశాస్త్రే. అంతర్హితానాం ఖననాద్వేదానాం తు విశేషతః. స విభుః ప్రోచ్యతే సవైర్విఖనా బ్రహ్మవాదిభిః వైఖానసశ్చ భగవాన్ ప్రోచ్యతే స పితామహ ఇతి అస్మిన్నర్థే ఆదిసంహితా ధృతా శ్రుతిః. హరిః పరాత్మాపురుషఃపురాణః పంచాత్మవాన్ సృష్టి ముఖే యతాత్మ్య ఇత్యారభ్య, విశేషతశ్చేతసి వేదమంత్రఖనేర్జనిత్వావిఖనా భవత్వం ఇత్యాది ద్రష్టవ్యం. 24. పూర్వం ప్రథమమిత్యర్థః. 25. ఇత్థం మునిశ్రేష్ఠం**

అట్లుగాకుండ యెడల దంపతుల విభక్తధనులుగావున నిరువురు తుల్యాధికారులనియు నొకే ద్రవ్యమందుభయులకు తుల్యస్వామ్య ముండుటచే పత్నీ స్వామ్యము తొలగిపోని యెడల పతిస్వామ్యంబును పోజాలదనియు నంతట నౌదాసీన్య బోధరూపమగు త్యాగమే సంభవింప జాదలనియు నట్లు త్యాగస్వరూపము సిద్ధించుకొరకై యజమానునకు ప్రాతికూల్య రహితావస్థానంబుగాని తదానుగుణ్య చరణ రూపంబుగానియగు కావున సృష్ట్యాదియందే నాయర్చనము జేయుటకై యొక మహర్షిపుంగవుని సృజియింపుము. అని యాజ్ఞాపింపబడిన చతుర్ముఖుండును విఖనో బ్రహ్మను సృజియింపగల మహత్కార్యమందు పూనిక గల వాడయ్యునట్టి మహాత్ముని సృష్టింప శక్తిచాలనివాడగుటచే నా పని యందు కృతకృత్యుడుకాజాలక పోయెను. అంతట చతుర్ముఖుండు హతాశుడై భగవానునకు నమస్కరించి యో! దేవదేవేశ్వరా. సృష్టిస్థితి సంహార ప్రయోజక! నీకిదే నమస్కారము జేయుచున్నాను. 16. ఓభక్తవత్సలా! నీవాజ్ఞాపించినట్టి మునిని సృష్టిజేయుటకు నాకు శక్యము కాకున్నది అని యీ విధంబుగ మొరపెట్టినంతట దేవదేవేశ్వరుండగు నారాయణుండును బ్రసన్నుడై తానే

**(ద్వయంచ మాలమంత్రం చ సాక్షాన్మోక్షప్రదాన్ శుభాన్)**
**అధ్యాపయన్మని శ్రేష్టం సర్వం శాస్త్రం తథావిధిం. 27**

**విఖనసం బ్రహ్మణం చాధ్యాపయత్సర్వం శాస్త్రమిత్యర్థః. 27. అథ యో బ్రహ్మణంవిదధాతి పూర్వం, యోవై వేదాశ్చ ప్రహిణోతి తస్మై ఇతి శ్రుత్యుపాత్త మధ్యయనం విశదయతి యాత్వితి. వ్యసనాత్పూరం వేదానాం యాతు సమ్మిలితావస్థా శాఖా తాంతు శాఖాం వైఖానసీనామ్నీదమాదౌ మునిమేతమ**

స్వయముగ నట్టి మహర్షిపుంగవుని సృజియింపదలచి యట్లే వేదవేదాన్త తత్వమీమాంసా ఖననము జేసి యొక్క ముని శ్రేష్ఠుని సృజియించెను. అంతట భగవదర్చన పరాయణుడై భగవదనితర సాధారణాంశాసంయుక్తుడై భగవానుడగు మహర్షిపుంగవుడుదయించెను. 18. ఆ మహనీయుడు భగవానునితో తుల్యమగు రూపము, లక్షణము, తేజస్సు మొదలగు దివ్య లక్షణములుగల దివ్యవిగ్రహుండును, శుద్ధ సత్త్వమయుండును, కేవల మునివేషధరుండును అవ్యయుండును, చతుర్భుజుండును, శంఖచక్ర వరదాభయచిహ్నములు గలవాడును. కుశాసనమందు గూరుచుండిన వాడును, ఊర్ధ్వపుండ్ర పవిత్రధరుండును కిరీట హారకుండలాంగదాది దివ్యాభరణ భూషితుండును, శిఖాయజ్ఞోపవీతములు త్రిదండములచే నలంకరింపబడిన వాడును అభయహస్తమందు పద్మమును ధరించిన వాడును, సమాహితుండును అయి యొప్పెను. 22. భగవానుని యొక్క దివ్య మంగళస్వరూపమదేతీరుగ నా భగవానుని స్మరణ మాత్రముచే యావిర్భవించిన వాడాయెను. 22. విశ్వకుటుంబియగు విష్ణునకీతడు ఆత్మావై పుత్రనామా౽సీ యనుశ్రుత్యుక్త విధంబున స్వాత్మస్వరూపుడగు సుతుండాయెను. 23. అంతనట్లు దయించినంతనే ప్రణతుడై లేచి ప్రాంజలియై నిలుచుండిన కుమారుని గాంచి సర్వభూతాత్మకుండగు విష్ణుండును నాయనుంగు పుత్రుడాయని బిలచి యాకుమారునకు నామ

**యాతు సమ్మిలితావస్థా వేదానాం వ్యసనాత్పురా**
**తాం తు వైఖానసీం శాఖామాదావధ్యాపయన్మునిం. 28**

**ధ్యాపయదితి యోజనా సమ్మిలితావస్థేతి బహువ్రీహిః, యత్తచ్ఛబ్దబలాద్విశేష్యం శాఖేత్యర్థో లభ్యతే. శాఖేత్యృగాదిసమష్టిరూపః కృత్స్నోవేదో వివక్షితః సమ్మిలితావస్థేతి విశేషణ సామర్థ్యాత్. న తు కంఠశాఖా తిత్తిరిశాఖేత్యాదివద్వేదైక దేశసంగ్రాహకం పదమితిభావ్యం. శాఖాయాశ్చాస్యా వైఖానసత్వంచ. విఖనా ఇతి వైవిష్ణు రితి విఖనో నామ్నః పరమ పురుషాద్విష్టత్వేన విఖనో నామ్నే భగవన్మానసపుత్రాయాదా వుపదిష్టత్వేన వా సిద్ధ్యతి. వ్యక్తమిద ముచ్యతే సీతోపనిషది చ యథా.**

కరణము జేసి పుచ్చెను. 24. అతని జన్మ చరిత్రమంతయు దెలసి వచ్చునట్టి సార్థక నామంబుగ నుండులాగున నా కుమారుని విఖనసుండని బిలిచెను. అంతట చతుర్ముఖుని విఖనసునిగూడ జేరబిలచి విఖనసునకు మొదలుగ సావిత్రీ మహామంత్రము నుపదేశించెను. ఇట్లే సమస్త శాస్త్రంబులును చతుర్ముఖునకు గూడ దుల్యము గానుపదేశించిన వాడాయెను. 26. వేదము నాల్గు విధములుగ నుద్దేశింపబడక పూర్వమే స్వరూపమున నుండెనో యాయవిభక్త వేదమగు వైఖానసశాఖనే విఖనసునకు భగవానుడుప దేశించెను. 27. ఇట్లుపదేశించి భక్తవత్సలుండగు భగవానుడు చతుర్ముఖుని జూచి (విఖనసునుద్దేశించి) యోకుమారా? యీ మహర్షిపుంగవుని నీయగ్రజునిగ భావింపుము. అప్రాకృత శరీరుండగుట చేతను, నాయాజ్ఞను పాలించువాడగుట చేతను, నా యౌరసపుత్రుండగుట చేతను, సర్వకాల సర్వావస్థల యందును నాకే జేయబడునట్టి కర్మలు గలవాడగుటచేతను, నాయొక్క పరిపూర్ణాంశాసంభూతుడగుట చేతను, యీ మొదలగు హేతువులచే నీతడు నీకెల్లపుడు పూజ్యుడగుచున్నాడు. ఇట్లని జెప్పుచుండ నమ్రకాయుడై ప్రాంజలియై నిలచి సావధానమనస్కుడై యాకర్ణింపుచు సృష్టికార్య మందుద్యుక్తుడై యున్న చతుర్ముఖుని జూచి యావిష్ణుండును

అథోవాచ విధిం విష్ణుర్భగవాన్ భక్తవత్సలః
బ్రహ్మంస్తవాగ్రజం విద్ధి విఖనోమునిపుంగవం
అప్రాకృతశరీరత్వాన్మదాజ్ఞాపరిపాలనాత్
మదౌరససుతత్వాచ్చ సదా మత్కృతకర్మణః
మదంశసంభవత్వాచ్చ సదాపూజ్యో మునీశ్వరః. 29

---

**ఓంకారాత్పరతో రామ వైఖానసపర్వతః. తత్పర్వతే కర్మజ్ఞాన మయీ భిర్బహుశాఖా భవన్తీత్యాది. అస్యా అర్థవిశేషో అస్మదీయే ఉపనిషద్భావ ప్రకాశికా గ్రంథే విశదమను సంధేయాః. 22. 27. బ్రహ్మన్నితి సంబుద్ధిః. ఇమం మయాసృష్టం విఖనోముని పుంగవం తవాగ్రజం విద్ధి. తవావతారాత్పూర్వమేవ ప్రథమకల్పే సంజాతం మన్యస్వేతి భావః. 28. అగ్రజత్వేన వేదనానన్తరం తస్యైవ కారణాంతరైః పూజ్యత్వమాహాఽప్రాకృతేతి. మత్కృత కర్మణ ఇతి. మయా కృతాని కర్మాణి సంస్కారా యస్య తథోక్త ఇత్యర్థః. 29. 30. మత్కార్యకరణే మదర్చనం విధాతుం**

---

కుమారా! నాయర్చన విధానమును జేయగల సమర్థుడగు మునిశ్రేష్టుడిదే నావలన సృజింపబడియున్నాడు. మీ యిరువురను సృజియింపకమున్నే నాచే సృష్టింపబడి యున్నట్టియు యనాదికములును లోకసృష్టి ప్రసాధనంబులు నగునట్టియు కాలాదితత్త్వ విశేషంబులచే జగత్సృష్టి కారంభింపుము. తత్త్వముల సృష్టియు తత్త్వములు కాలాదులనెట్లు సృష్టి సాధనంబగునదియు పూర్వసందర్భమందుపపాదింపబడియున్న చందము నిచట గ్రహింపదగును. 32. ఇట్లని భగవానుని యాజ్ఞను శిరసావహించిన చతుర్ముఖుండును అట్లే భగవంతుని ధ్యానించి సనకాదుల సృజియించెను. సాత్త్వికప్రియులగు సనకసనందన సనాతన సనత్కుమారులనాతడు సృజియించెను. 34. బ్రహ్మయు నీ విధంబుగ సూర్యసంకాశులును. మహాభాగవతులునగు వారలజూచి యోకుమారులారా! యని బిలిచి విఖననునుద్దేశించి విష్ణని యౌరసపుత్రుండగు విఖనసుండిదే

ఇత్యుక్త్వా దేవదేవేశ ప్రణతం ప్రాంజలిం స్థితం
బ్రహ్మాణం పునరప్యాహ సృష్టి కార్యసముద్యతం 30

ముని శ్రేష్ఠోమయా సృష్టోమత్కార్యకరణక్షమః
పూర్వమేవ మయాసృష్టైః కాలాదిభిరనాదిజైః
తత్త్వైరేతై స్సృజ బ్రహ్మన్ లోకాన్ సృష్టిప్రసాధనైః. 31

శుద్ధసత్త్వమయాన్ పూర్వం సనకాదిమునీశ్వరాః
లోకసంరక్షణార్ధాయ సృజ బ్రహ్మన్ మదాజ్ఞయా 32

హృషీ కేశస్య తద్వాక్యం మూర్ధ్న్యాధాయ కృతాంజలిః
చతుర్ముఖశ్చాపి తథా ధ్యాత్వా సృష్టిముఖే హరిం 33

సనాకాదీన్మునివరానసృజత్సృజతాం వరః
సనాతనం చ సనకం సనందనమితీరితం
సనత్కుమారం చ తథా కుమారాన్ సాత్త్వికప్రియాన్ 34

---

**క్షమస్సమర్థః. తత్త్వాని పూర్వముక్తాని. తాని చ లోకసృష్టి ప్రసాధనానీత్యుక్తం భవతి. 32,36. స్వకార్యసాధకానీతి. సనకాదీనాం స్వకార్యా సాధకత్వం చ తతస్తే సన్మునిశ్రేష్ఠా జ్ఞానాతిశయవైభవాత్ విరక్తచిత్తాస్తేజగ్ముః కైవల్యం పదముత్తమ మితి పూర్వముక్తం. తథా శ్రీవిష్ణుపురాణేచ సనందనాదయో యే చ పూర్వసృష్టాస్తు వేధసా న తే లోకేష్వసృజజం త నిరపేక్షాః ప్రజావిధౌ తేష్వేవ నిరపేక్షేషు లోకసృష్టౌ మహాత్మన ఇత్యాదిః 37. చతుర్దశేత్యాది స్పష్టోఽర్థః. 38. దేవదేవేతి 42.**

---

నమస్కరింపుడు. శ్రీ మహావిష్ణుని శాసనంబు చొప్పున మీరలీతనికి శిష్యులు కండు అని యాజ్ఞాపించెను. 36. ఇట్లు వారలకు జెప్పి యంతట విధియు భగవానునికి నమస్కరించి స్వకార్య సాధుకులగు జీవులను సృజియింప నారంభించెను. 37. పదునాలుగు లోకంబులను అందలి స్థావరములను జంగములను, దేవతిర్యఙ్మనుష్యాదులను, స్వస్వ కర్మానుగుణంబగు ప్రవర్తన

తాన్ దృష్ట్వా సూర్యసంకాశాన్ మహాభాగవతాన్విధిః
ప్రత్యువాచ తథా బ్రహ్మా సనకాదిమునీశ్వరాన్. 35

**బ్రహ్మణాకృతస్తవః భృగుమత్రిం వసిష్ఠంచ అత్ర మదీయే ఆచార్యస్తవే సంజ్ఞామూర్తి సిసృక్షురాత్మవిహిత స్వానుప్రవిష్టాత్మక స్వస్వధ్యా పిత వేదజాతధనినా యేనార్థవాన్ శ్రీపతిః, నిర్మాతా సపరిచ్ఛదాం త్రిజగతీమామ్నా యవక్త్రస్స్వరాడాన్తే௨ సౌ విఖనామునిర్నియమిత స్వారాధిరాజ్యేపితుః. ఇతి ఇత్యుక్తవతీత్యాది స్పష్టోర్థః. 43.44. శుద్ధసత్వేద్యాది భగవద్వచనం. పుత్రేతి సంబుద్ధిః. 45. మాం చైవం కాశ్యపం తథా జమదగ్నిం భరద్వాజం విశ్వామిత్రం మహామునిం గౌతమాది మునీంద్రాశ్చ విష్ణ్వర్చనపరాన్మునీతి పాఠః. 47. గర్భచక్రాంకసంయుతానితిపాఠః. 48. 49. దేవదేవేతి విఖనసా కృతస్తవః, స్వకీయానాం పుత్రాణాం సర్వం భారం భగవతి న్యస్యన్ తద్రక్షణార్థం భగవన్తం ప్రార్థయతే త్వదాజ్ఞాయేతి. 50. 52. విఖన ఇత్యాది భగవద్వాక్యమాద్యం సంబుద్ధిః శిష్టం స్పష్టం. 53. విభుర్భగవాన్. 55. శ్రుణుధ్వ మిత్యాది భగవద్వాక్యం శిష్టం సృష్టం. వైఖానసస్యేతి జాత్యేక వచనం వైఖానసానా**

గల్గిన చేతనులను నారదాది మునీంద్రులను, స్వాయంభువాది మనువులను స్వసృష్టి ప్రసాధనములగు సమస్త జీవకోట్లను సృజియించినవాడై వారలనందరను భగవానుని యెదుట నిడి కమలాసనుండిట్లని నుతియించెను. 40. సృష్టి స్థితి సంహార కారణుండగునో దేవదేవా! ఓ భగవానుడా! ప్రసాదంబునంజేసి నాచే యీమునీంద్రులెల్లరును సృజియింపబడిరి. దేవతిర్యఙ్మనుష్యులు స్థావరంబులు, జంగమంబులు సృజియింప బడినవి. 41. చరాచరాత్మకంబగు నీజగమంతయు వీనిచే నిండియున్నది. 42. ఈ విధంబున చతుర్ముఖుండెరింగించిన తెరంగెరింగి పురుషోత్తముండును బ్రహ్మ సృష్ట్యలంకారములగు సమస్త లోకముల గటాక్షించి యనాదియగు న విద్యచే సంక్రమింపజేయబడిన కర్మజాతముచే బరాజితులై స్వస్వకర్మాను గుణ్యంబుగ బరిభ్రమపరాయణులైయున్న

విష్ణోరౌరసపుత్రోఽ యం వర్తతే విఖనాముని:
యూయం భవత తచ్ఛిష్యా శ్రీవిష్ణోశ్శాసనాత్పరం. **36**

ఏవముక్త్వా తథా బ్రహ్మా భగవన్తం ప్రణమ్యచ
స్వకార్యసాధకాన్ జీవాన్ సృష్టవాన్ పునరేవ హి. **37**

---

**మిత్యర్థః. తథా శాంతిపర్వణి. భృగ్వంగి రోమరీచ్యత్రిపులస్త్య పులహః క్రతుః. తథా వసిష్ఠో దక్షశ్చ నవ స్వాయంభువా ద్విజాః. ఏతే వైఖానసానాం తు ఋషీణాం భావితాత్మానాం, వంశకర్తార ఉచ్యన్తే సాత్వికాహారభోజినామిత్యాది స్వాయంభువా విఖనో బ్రహ్మణి పుత్రాః సాత్త్వికాహార భోజినా మిత్యుత్కర్షావహం పదంశిష్టం స్పష్టం. 60. అత్ర వక్తవ్యముక్తం మహిమమంజరి వ్యాఖ్యాయాం చంద్రికాయామితి తద్గ్రంధ ఏవ విలిఖ్యతే. నను భృగ్వాదయో వైఖానసాః క్వచిచ్చతుర్ముఖస్య మానసాః పుత్రా ఇతి క్వచిత్ భగవన్మనసా సృష్టా ఇతి క్వచిదగ్నేర్జాతా ఇతి చాభిధీయతే.**

---

చేతనులగాంచి భక్తాను కంపావశంవదుండు గావున చింతించి తన యంకమందున్న విఖనసుని బిలచి, యో కుమారా! నాయాజ్ఞచే నీ కార్యమును సాధింపగలట్టి శుద్ధసత్వమయులగు మహర్షులను సృష్టించు కొనుము అని యాజ్ఞాపించిన వాడాయెను. 45. ఇట్లని భగవానుని యాజ్ఞను గారవించి విఖనసుండును, భృగువు, అత్రి, వశిష్ఠుడు, నేను కాశ్యపుడు, జమదగ్ని, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, గౌతముడు మొదలగాగల విష్ణ్వర్చన పరాయణులగు మహామునులు సృజియించెను. 47. వీరలు భగవత్కటాక్ష మాత్రముచే గర్భవైష్ణవులై యొప్పిరి. 48. ఇట్టి వీరలందరును ముందిడికొని భగవానునికి నమస్కరించి కృతాంజలియై విఖనసుండిట్లని స్తుతించెను. 49. సృష్టిస్థిత్యంత కారణుండగు నోజగన్నాయకా! నీ యాజ్ఞ చొప్పున నాచే సృజియింప బడిన యీ భృగ్వాది మునీంద్రులకెల్లరకు నీవే తల్లియు, దండ్రియు గురుండును దైవంబును బోషకుండును అగుచున్నావు. నీవే వీరలకు గతియై యుంటివి గాన వీరలకు సావిత్రీమంత్రము నుపదేశింపుము.

చతుర్దశసు లోకేషు స్థావరాణి చరాణి చ
దేవతిర్యఙ్మనుష్యాంశ్చ స్వ కర్మప్రవర్తకాన్. 38

నారదాదీన్మునివరాన్ మనూన్ స్వాయంభువాదికాన్
ఏవం సృష్ట్వా విధిర్లోకాన్ తథా సృష్ట్యర్థసాధకాన్. 39

సర్వాన్ హరేః పురః కృత్వా ప్రోక్తవాన్ కమలాసనః 40

---

**కథమిదముపపద్యత ఇతి చేదుచ్యతే. ఏతే ప్రథమం విఖనశ్శబ్దవాచ్యేన భగవతా మనసా సృష్టాః తతస్త ఏవ చతుర్ముఖేన ధ్యాతాః ప్రాదుర్భభవన్. కల్పాన్తరేఽ గ్న్యాదిభ్యోఽ పి తథా విఖనా ఇతి వైవిష్ణరిత్యుక్తం. ఖనం పాపం విఖనాః అపహతపాప్మేత్యర్థః. భగవత్పుత్రత్వాచ్చతుర్ముఖస్యాపి విఖనశ్శబ్ద వాచ్యత్వముక్తం. నను ఆనందసంహితాయాం చతుర్ముఖాదన్యో విఖనా ఇతి కశ్చిన్మహామునిర్భగవతా**

---

51. అని యిట్లు వచియించెడి విఖనసుం గాంచి భక్తవత్సలుండగు భగవానుడు మందహాసముదోప విఖనసుని బిలచి యోకుమారా! యీ నీ పుత్రులకు నీవే గురుండువు. 53. వీరలందరకును నీవే సావిత్రి మహామంత్రమును పదేశించుటకర్హుడవగుచున్నావు. 54. అని యాజ్ఞాపించి యా విభుండు భృగ్వాది విఖనసమానసపుత్రులను సనకాది చతుర్ముఖ మానసపుత్రులను జంటగ జేరబిలచి యో పుత్రులారా? సావధానులరై వినుండు! మీరలం దరును ఐక కంఠ్యముగ సర్వశాస్త్ర విశారదుండగు విఖనసుని మీయాచార్యునిగ వరించి యాతనినే యాశ్రయించి తత్త్వము నభ్యసింపుడు. 56 అని జెప్పి యట్లే చతుర్ముఖుని వంకకు దిరిగి యో కుమారా! వైఖానసులందరకును యీ భృగ్వాదులు వంశకర్తలై యున్నారు. నీ వలన సృజింయింపబడిన వీరలు నాపుత్రులనబడుచున్నారు (నేను వారినట్లాదరించుచున్నాను). నీచే సృజియింపబడిన మునీంద్రులకు సైతము విఖనసుడాచార్యుడగుచున్నాడు. 57. అతని యాజ్ఞ ప్రకారమే నీ

బ్రహ్మో :-

దేవదేవ మహదేవ సృష్టిస్థిత్యంత కారణ
భగవం స్త్వత్ప్రసాదేన మయా సృష్టా మునీశ్వరాః
దేవతిర్మఙ్మనుష్యాద్యా స్థావరాణి చరాణి చ. **41**

ఏతైరద్యావృతం సర్వం జగతేతచ్చరాచరం **42**

ఇత్యుక్తవత్యబ్జజాతే భగవాన్ పురుషోత్తమః
సర్వాన్ లోకాన్ సమావీక్ష్య బ్రహ్మసృష్టి ప్రసాధవాన్. **43**

అనాద్యవిద్యాసంక్రాన్త కర్మజాతపరాజితాన్
స్వస్వకర్మానురూప్యేణ పరిభ్రమపరాయణాన్ **44**

---

**సృష్టః. చతుర్ముఖ ధ్యానసంభూతేభ్యో మహర్షిభ్య శ్చాన్యే భృగ్వాదయో విఖనసా సృష్టాః ఇతి చ ప్రతిపాద్యతే. చతుర్ముఖం ప్రతి భగవద్వచనం. శుద్ధసత్వసముత్పన్నో నిర్మితోఽ యం తవాగ్రతః. మునిశ్రేష్ఠో మహతేజా మత్కార్యకరణక్షమః. ఇతి తత్రైవ జ్ఞాత్వైవం సర్వ భూతాత్మా స ఏవ విఖనోమునిం ప్రోవాచేదం సమానీయ శుద్ధసత్వ**

---

యాత్మజులును వర్తింపవలయును. 58. ఇంతట నీవును సృష్టిసాధనులగు నీ పుత్రులుతో జేరి నీ స్వ లోకంబునకు బోయి రావలయు. సృష్టి కార్యములందు జాగరూకుడవై యుండుము. 59. అనినంత లోకపితా మహుడగు బ్రహ్మయు సంతుష్టాంతరంగుడై భగవంతునికి బ్రణామంబుజేసి స్వీయమగు బ్రహ్మలోకమునకరిగెను. 60. ఇచ్చట జెప్ప దగిన కొలది యంశము మహిమమంజరీ వ్యాఖ్యయందు చెప్పబడి యుండుటచే యందలి గ్రంథమే యిచట బొందుపరుపబడుచున్నదిగా తెలియువలయును. వైఖానసులగు భృగ్వాదిమునులొక్కయెడ చతుర్ముఖుని మానసపుత్రులుగను మరియొకయెడ భగవన్మానసపుత్రులుగను వేరొకయెడ అగ్న్యాదులయందును ఉత్పత్తి జెందినట్లు జెప్పబడుచుండుటయే నియ్యదియెట్లు సంభవించగలదని

విచింతయిత్వా భూతాత్మా దృష్ట్వాతం విఖనో మునిం
ప్రోవాచేదం సమాహూయ శుద్ధసత్త్వమయాన్మునీన్
త్వత్కార్యసాధకానేవ సృజ పుత్రే తి మాధవః 45
ఇత్యుక్తవతి దేవేశే విఖనా మునిపుంగవః
భృగుమత్రిం వసిష్ఠం మాం జమదగ్నించ కాశ్యపం 46

**మయాన్మునీన్ త్వత్కార్యసాధకానేవ సృజత్వం చ మమాజ్ఞయా, ఇత్యుక్తే దేవదేవేశే విఖనా మునిపుంగవః.**

**భృగుమత్రిం పసిష్ఠంచ మాం చైవం కాశ్యపం తథా జమదగ్నం భరద్వాజం విశ్వామిత్రం మహామునిం గౌతమాది మునీంద్రాశ్చ విష్ణ్వర్చన పరాయణాన్, హరేః**

యొక సందియము గల్గుచున్నది.

వీరలాదియందు విఖనశ్శబ్దవాచ్యుడగు భగవానునిచే సృజియింపబడిరి. ఆవల వారలే చతుర్ముఖునిచే ధ్యానింపబడిన వారలై ప్రాదుర్భవించిరి. కల్పాన్తరమునందగ్న్యాదుల నుండి యట్లేయావిర్భావము జెందిరి. విఖనా అను శబ్దము విష్ణునకు పేరని చెప్పబడినది. ఖనమన పాపమనియు ఖనుడనిన పాపరహితుడనియు నర్థము. ఆ భగవత్పుత్రుండగుటం చేసి చతుర్ముఖుండును విఖనశ్శబ్దవాచ్యుండగును. మరియు నానందసంహిత యందు చతుర్ముఖుని కంటె వేరగు విఖనసుడను నొకమహాముని భగవానునిచే సృజియంపబడెను. చతుర్ముఖుని ధ్యానముచే యావిర్భవించిన భృగ్వాదులకంటె వేరగు భృగ్వాదిమునులు విఖనసునిచే సృష్టింపబడిరని చెప్పబడుచున్నది. ఎట్లన చతుర్ముఖుని గూర్చి భగవద్వచనము శుద్ధసత్వ సముత్పన్నుండును, మునిశ్రేష్ఠుండును మహాతేజోవంతుడును ఈ కార్యములను జేయ సమర్థుండగునట్టివాడును అగు నీతడు నీకు ముందుగ

విశ్వామిత్రం భరద్వాజం గౌతమం చ మునీశ్వరం
విష్ణ్వర్చన పరానేవ ససర్జాన్యాన్ మునీశ్వరాన్ **47**

హరేః కటాక్షమాత్రేణ గర్భచక్రాన్ సుసంయతాన్
శ్రీ విష్ణోరాజ్ఞయా సృష్ట్వా విఖనా మునిపుంగవః **48**

తాన్? హరేః పురతః కృత్వా భగవంతం ప్రణమ్యచ
శిరస్యంజలిమాధాయ ప్రోవాచేదం మునీశ్వరః **49**

**కటాక్షమాత్రేణ గర్భచక్రాంక సంయుతాన్. ఇతి చ తథా సతి. చతుర్ముఖా ఏవ విఖనశ్శబ్దవాచ్య ఇతి కథం ఇతి చేదుచ్యతే. కస్మింశ్చిత్కల్పే తథా స్యాదిత్యూహ్యం సర్వేషు కల్పేషు తథా సతి బహుగ్రంథవిరోధస్సంభవతి. ఉచ్యతే హి. చతుర్ముఖ ఏవ విఖనోఽ పరనామా సూత్రం ప్రణీతవానితి స్కాందే వైఖానసీం మహాశాఖాం స్వసూత్రే వినియుక్తవాన్ పద్మభూఃపరమోధాతా తస్మిన్నారాధనత్రయం ఉక్తవానితి**

సృజియింపడెను. అనియు ఇట్లని యెరింగి సర్వభూతాత్మకుండగు నాతడు (భగవానుని) విఖనసుంజూచి నీకార్యసాధకులగు శుద్ధసత్త్వమయులగు మునులను నా యాజ్ఞచే సృజియింపుము. అని నంత ముని పుంగవుండగు విఖనసుడు, భృగు, అత్రి, వశిష్ఠుడు నేను కాశ్యపుడు జమదగ్ని, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, యీ మొదలగు విష్ణ్వర్చన పరులగు మహామునుల సృజియించెను. వీరలు భగవత్కటాక్ష మాత్రముచేతనే యీ జన్మ వైష్ణవులై యొప్పిరి. అనియు చెప్పబడుచుండ చతుర్ముఖుడే విఖనశ్శబ్దవాచ్యుడెట్లుగునని సంశయము గల్గుచున్నది. కావున నదియు నొక కల్పమందలి చరిత్ర యని యుత్తరము యెరుంగదగినది. అన్ని కల్పములయందు నట్టులైన బహుగ్రంథవిరోధము సంభవించును. చతుర్ముఖుండే విఖనసుడను నామాంతరముతోడ సూత్రప్రణయము జేసెనని స్కాందమందు చెప్పబడుచున్నది. పరముండును, పద్మభవుండును, నగు

శ్రీ విఖనాః -

దేవదేవ జగన్నాథ సృష్టిస్థిత్యంత కారణ
త్వదాజ్ఞయాద్య సృష్టానాం భృగ్వాదీనాం త్వమేవ హి
మాతా పితా గురుర్దైవం పోషకశ్చ భవాన్ ప్రభో. **50**

---

**పురాతంత్రే భగవాన్ భృగురాహ అణోరణీయం, బ్రహ్మాణం మహాన్తం మహతః ప్రభుమిత్యారభ్య వైఖానసం విధాతారం విరించిం తం చతుర్ముఖం జటా చీనాంబరధరం వల్కలాజినధారిణం ప్రణమ్య శిరసా శ్రేష్ఠం భగవన్తం స్వయంభువ మితి గారుడే. పురాచతుర్ముఖాదేశచ్చత్వారోమునయోఽమలాః ప్రణీయ వైష్ణవం శాస్త్రం భూమావభ్యర్చయన్నృప. మరీచిర్మందరే విష్ణుమర్చయామాస కేశవ మిత్యారభ్య శుభక్షేత్రే భృగుర్మునిరితి శ్రీభాగవతే ఏకాదశే భగవన్తం ప్రత్యుద్ధవః నిస్సృతం త్వన్ముఖాంభోజా దదాహ భగవానజః పుత్రేభ్యో భృగుముఖ్యేభ్య ఇతి ఏతాదృశాని**

---

విధాత వైఖానసమహాశాఖను స్వసూత్రమందు పయోగించెను. అందారాధనత్రయమును జెప్పెనని స్కాందవచనము. ఇట్లే పురాతంత్రమందు భృగువును, అణువులో నణువును మహత్తులో మహానుడునగునట్టియు అని యారంభించి వైఖానసుడును విధాతయు, విరించుడును, చతుర్ముఖుండును, జటాచీరాంబరధరుండును వల్కలాజినధారియు, భగవానుడును, శ్రేష్ఠుడును స్వయంభుడునగు బ్రహ్మను శిరస్సుచే ప్రణమిల్లిరి యని చెప్పబడినది. గారుడమందును ఓ రాజా! పూర్వము చతుర్ముఖుని యాదేశంబు వలన నిర్మలురగు నలువురు మునులు వైష్ణవ శాస్త్రమును ప్రణయనము జేసి భూమియందర్చనము జేసిరి. మరీచి మందర పర్వతమందు భగవానునారాధించెను. అని యారంభించి శుభక్షేత్రమందు భృగుమునియునర్చించె, ననియు చెప్పబడినది. శ్రీ భాగవతమందును ఏకాదశంబున భగవంతునిగూర్చి యుద్ధవచనమందును నీ ముఖాబ్జము

త్వమేవ గతిరేతేషాం సావిత్రీం వక్తుమర్హసి. 51

ఇతీరయన్తంతం దృష్ట్వా భగవాన్ భక్తవత్సలః
విఖనోమునిమాభాష్య ప్రత్యువాచ శుచిస్మితః 52

శ్రీభగవాన్ :-

విఖనస్తవపుత్రాణాం త్వమేవహి గురుః పితా
సనకాది మునీంద్రాణాం త్వమేవహి గురుస్స్మృతః 53

**వచనాని బహూని సన్తి తత్ర తత్రోదాహరిష్యన్తే. నను భగవచ్ఛాస్త్రాదిషు శ్రీ విఖనస్స్వరూపకథన తస్యైక వక్త్రత్వాదిక మేవాభిధీయతే న తు చతుర్ముఖత్వాదికం. తదిదం కథం సంగచ్ఛత ఇతి చేత్సత్యం. ఇదమత్రబోద్యం. చతుర్ముఖఏవ భగవచ్ఛాస్త్రాధిగమాయతపశ్చరణ సమయే తచ్ఛాస్త్రాధ్యాపనాయ తథావిధగుణ భృగ్వాదిసృష్టికాలే చ శుద్ధసత్త్వగుణస్సన్నేక వక్త్రస్తపస్వి వేషధారీచాసీత్. తదా నీ**

నుండి వెడలిన వేదమును భృగువు మొదలగు పుత్రులకు భగవానుడగు నజుండెరిగించెను. అని చెప్పబడినది. ఇట్టి వచనముల నేకములుగ గలవు. కావున కల్పాంతర సంవాదము జెప్పు పక్షమే న్యాయ్యమై యున్నదని తెలియదగినది. మరియు భగవచ్ఛాస్త్రాదులందు విఖనస్స్వరూపమును జెప్పు సందర్భములో నాతనికేకవక్తృత్వాదికము జెప్పబడుచున్నది గాని చతుర్వక్త్రత్వమెచ్చటను జెప్పబడలేదు. కావున నీ యిరువురకేకత్వము జెప్పువాదమెట్లు సంగతమగుచున్నదని సంశయము గల్గుచున్నది. కావున సమాధాన మీ తీరుగ నెరుంగునది. చతుర్ముఖుడే భగవచ్ఛాస్త్రాధ్యయనము జేయుట కొరకు తపస్సుచేయు సమయములోనైనను, అట్టి భగవచ్ఛాస్త్రమును ఆయా లక్షణ లక్షితులగు భృగ్వాది మహర్షుల కధ్యాపనము జేయ బ్రవర్తించి వారల సృజియించునపుడైనను శుద్ధసత్వగుణ సంపన్నుడును ఏక వక్త్రుండును, తపస్వి వేషధారియునై యొప్పెను. అట్టి దేశకాలములందే

తస్మాత్త్వమేవ హ్యేతేషాం సావిత్రీం వక్తుమర్హసి
(ద్వయం చ మూలమంత్రాదీన్ సాక్షాన్మత్త్వాపకాన్ శుభాన్)
ఏవముక్త్వాతతో దేవో భృగ్వాదిముని పుత్రకాన్ 54

సనకాదీం స్తథాహూయ పునరాహస్వయం విభుః
శ్రుణుధ్వం పుత్రకా యూయం సర్వశాస్త్రవిశారదం 55

---

**మేవ తస్య విఖనశ్శబ్దవాచ్యత్వం జాతమితి. తథా భారతే విశేషేణ ఖనేద్యస్మాద్భావనా మునిసృష్టయే. తస్మాద్విఖనసో నామస ఆసీదండజః ప్రియ ఇతి. శ్రీ పాంచరాత్రే అథ మత్స్యాకృతిశ్శ్రీశః ప్రవిశ్యాంబుధిమధ్యమిత్యారభ్య తతః పరం చతుర్వక్త్రో జటాకాషాయదండభృత్ తపస్తప్త్వా చిరం కాలం ధ్యాయంస్తేజస్తు వైష్ణవం, పశ్చాదపశ్యద్విష్ణూక్త మాగమం విస్తరాత్తదా సంక్షిప్య సారమాదాయ శాణోల్లిఖిత రత్నవత్. ధాతా విఖనసో నామ్నా మరీచ్యాది సుతాన్మునీన్. అబోధయదిదం శాస్త్ర మితి. చతుర్వక్త్రో బ్రహ్మా. జటా కాషాయదండభృద్భూత్వేత్యర్థః జటాదిధారిత్వమేక**

---

యాతనికి విఖనసుడను వ్యవహారముగల్గినదనియు తెలియదగినది. ఇట్లే భారతమందు భావనాస్వరూపుండగు మునిని సృజియింపదలచి విశేషంబుగ వేదతత్త్వమును ఖనించినంతట యండజుండగు నా చతుర్ముఖుడు విఖనసుడను పేర బ్రసిద్ధుడై ప్రియుండై యావిర్భవించెను. అనియు శ్రీపంచరాత్రమందు మత్స్యరూపధరుండగు శ్రీనాథుండు మహోదధి మధ్యంబుజొచ్చి యని యారంభించి, ఆవల చతుర్ముఖుండును, జటాకాషాయ దండంబుల ధరియించి చిరకాలము తపస్సుజేసి వైష్ణవతేజస్సును ధ్యానంబుజేసి యావెనుక భగవానునిచే నుపదేశింపబడిన యాగమము నతివిపులముగ దర్శించిన వాడాయెను. అట్టి విపులతమంబగు మహారహస్యమగు శ్రీశాస్త్రమును సంక్షేపముజేసి శాణమందు పదును వెట్టిన రత్నంబునుంబోలె దీప్తివంతమగు నద్దానిని మరీచి మొదలగు

**(ఆచార్య వరణం కృత్వా విఖనోమునిపుంగవం**
**అధ్యాయతతయూయం తు ఆశ్రయ ధ్వం మునింసదా)**
**ఆశ్రయధ్వం విఖనసమాచార్యం సహి వో గతిః**
**ఏవముక్త్వా తథా విష్ణుర్బ్రహ్మాణం ప్రత్యువాచ హ 56**

---

**ముఖత్వాదేరప్యుపలక్షణం. ఆనుశాసనికేచ 'ఖనిత్వాచాత్మనాఽ త్మన' మిత్యారభ్య ప్రోచ్యతే. స పితామహ ఇతి. అత్ర 'ధ్యానమావిశ్య యోగేన హ్యాసీద్విఖనసో మునిరితి ధ్యానపర్యాయనామక ఖననాదేవ పితామహస్య విఖనస వైఖానసాదిశబ్దవాచ్యత్వం తపశ్చరణాన్మునిత్వం చాసీదితి సమ్యగవగమ్యతే. తపశ్చరణకాలే స్వసంకల్పేనైకముఖత్వాది గ్రహణం చోపపద్యతే. లోకే చైకస్యైవపూరుషస్య కాలవిశేషేఽ వస్థాభేదేవప్పృథఙ్నామ్నా? వ్యపదేశో భవతి. ఆనందసంహితావచనానామపి చతుర్ముఖాదన్యో విఖనా ఇతి? తత్సృష్ట మహర్షిభ్యో విఖనస్సృష్టమహర్షయోఽ న్య ఇతి చ న తాత్పర్యం కిం తు**

---

సుతులకుపదేశించెను అని చెప్పబడియున్నది. ఇచ్చట చతుర్ముఖడగు బ్రహ్మయే జటాకాషాయ దండములను ధరించెననియర్థము. జటాది ధారణమనునది యేకముఖిత్వాదులకుగూడ నుపలక్షణంబగును. ఆనుశాసనిక మందును. 'ఖనిత్వా' యనుశ్లోకమందు ధ్యానమావిశ్యయను శ్లోకార్థముచే ధ్యానమున కపరపర్యాయమగు ఖననమాత్రముచేతనే పితామహునకు విఖనో విఖనస వైఖానసాది శబ్దవ్యవహారంబును, తపశ్చరణంబును గల్గినట్లు స్పష్టముగ దెలియవచ్చుచున్నది. తపశ్చరణ కాలమందు స్వసంకల్పబు వలననేక ముఖత్వాదికంబుగల్గుటయు సంభవింపగూడి యున్నది. లోకమందు ఒకేపురుషునకు కాలభేదంబున నవస్థాభేదంబుచే విభిన్ననామములచే వ్యవహారము ప్రసిద్ధమైయున్నది. ఆనందసంహితావచనంబులకును చతుర్ముఖునికంటె యన్యుడగు

వైఖానసస్య భృగ్వాద్యా వంశకర్తార ఈరితాః
త్వయా సృష్టమునీంద్రాణామాచార్యో విఖనా స్మృతః 57
తేనైవోక్తప్రకారేణ చరంతు తవచాత్మజాః. 58
త్వమిదానీం బ్రహ్మలోకం స్వపుత్రైస్సృష్టిసాధనైః
స్వాయంభువాదిభిర్గత్వా సృష్టిం కురు మదాజ్ఞయా. 59

**భగవత్సంకల్పేన చతుర్ముఖ ఏవ శుద్ధసత్త్వగుణేన రూపాంతరేణ విఖనో నామా ప్రాదురాసీత్. తథా చతుర్ముఖసృష్టా ఋషయశ్చ రూపాన్తరేణావిరాసన్నిత్యేవ. పూర్వమేవ భగవత్సృష్టానామృషీణాముత్పత్తిర్నామావిర్భావ ఏవ. ఉక్తంహి. విష్ణోరేవ సముత్పన్నా - బ్రహ్మాద్యామునయః పురేతి సర్వధాచతుర్ముఖ ఏవరూపాన్తరేణ విఖనశ్శబ్దవాచ్యో౾ భూదితి సిద్ధం. ప్రతిపాదితం హి హయశిరోపాఖ్యానే.**

విఖనసుడున్నాడనియు నాచతుర్ముఖునిచే సృష్టింపబడిన వారలకంటె విఖనసునిచే సృష్టింపబడిన భృగ్వాది మహర్షులితరముగనున్నారనియు తాత్పర్యము కాజాలదు. కాని చతుర్ముఖుడే భగవత్సంకల్పము వలన శుద్ధసత్త్వగుణంబువలన రూపాంతరముచే విఖనసుడను పేర బ్రసిద్ధుడై యవతరించెను. అట్లే చతుర్ముఖునిచే సృజియింపబడిన ఋషులును రూపాంతరముచే నావిర్భవించిరనియు మాత్రమే తాత్పర్యము. ఇట్లే బ్రహ్మాదులను మునులును గూడ పూర్వమందే విష్ణునివలన యుత్పత్తింజెంది రను ప్రమాణముచే పూర్వమందే భగవానునిచే సృజియింపబడిన ఋషులకు వృత్తియన నావిర్భావమాత్రమేనను నంశము వ్యక్తీకరింపబడినది. ఎన్ని కారణములచే జూచినను చతుర్ముఖుడే రూపాంతరముచే విఖనశ్శబ్దవాచ్యుడయ్యెనను సిద్ధాంతము స్థిరపరుప బడుచున్నది. ఇట్లే హయ శిరోపాఖ్యానమందు చాక్షుషత్వమును చెప్పబడుచున్నది గావున

ఇత్యాజ్ఞప్తోఽథ దేవేన బ్రహ్మలోక పితామహః
భగవన్తం ప్రణమ్యాథ స్వలోకం చ జగామహ. 60

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
విఖనసోత్పత్తివిస్తరః నామ పంచదశోఽధ్యాయః

---

**చతుర్ముఖస్య ప్రథమం మానసత్వం ద్వితీయం చాక్షుషత్వమిత్యాది. అతో న కించిదపి హీయత ఇత్యాది అత్రశుద్ధసత్త్వేత్యాదౌ పాఠభేదో గ్రాహ్యః అత్రాస్మాభిరుపక్రాన్తం ప్రకారాన్తరమప్యత్రైవాంతర్భావ్యం విఖనసోత్పత్తివిస్తరశ్చాత్ర ప్రాధాన్యేన ప్రతిపాదితః ప్రకరణాత్తత్త్వవివేకోలక్ష్యాఈశ్వరకోటిప్రవేశశ్చేత్యాదికం చ విస్తరేణ ప్రతిపాదితం. ఆహత్య శ్లోకానాం షష్టిః. కుండలీకృతాస్త్రయశ్లోకా న గ్రథితాః.**

**పంచదశాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

---

నీసిద్ధాంతమునకెద్దియు దోషలేశములేదు. అను మొదలగు విధమున మహిమంజరీ వ్యాఖ్యానకారుల యుపపాదనరీతియై యున్నది. శుద్ధసత్త్వ ఇత్యాదిశ్లోకములు పాఠభేదోపలబ్ధికై యట్లే జూపబడినవి. ఇచ్చట మాచే జెప్పబడిన ప్రకారాన్తరంబునందే యొక తీరున నంతర్భావము జెందించదగినది.

**ఇది యార్షమగు శ్రీవైఖానసశాస్త్రమున మరీచిప్రోక్తమగు నానందసంహితయందుగల పంచదశాధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సంపూర్ణం.**

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 16. అథ షోడశోఽధ్యాయః

విఖనసో విభవావతార సూచనమ్

అతః పరం ప్రవక్ష్యామి భూమ్యాం తస్య ప్రవేశనం
వైఖానసస్య దేవర్షేశ్శృణుధ్వం మునిసత్తమాః. 1

స్వాయంభువమనోః కాలే లోకవృద్ధి విచక్షణ
బ్రహ్మా గర్వసమావిష్టో లోకాన్ సర్వాన్ జగామ హ. 2

---

**సంస్కృతవ్యాఖ్యా**

**అథ విఖనసో విభవావతార ప్రకారం వ్యాచక్షాణస్తస్యాఽవతారస్య భగవదాదిష్టత్వమాహఽతఃపరమితి. ప్రవేశనమిత్యనన్తరం భగవతేతి శేషః, వైఖానసో విఖనాః సచ దేవర్షిశబ్దేనేహ వ్యపదిశ్యతే దేవశ్చాసావృషిశ్చేతి విగ్రహః. యద్వాదేవ ఋషిరివేత్యుపమిత సమాసః. అనేన భగవత ఏవ స్వీయయా కృపయా శరణ్యేషు రక్షణాయ ప్రవర్తకత్వముచ్యత ఇతి ధ్యేయం. 1. స్వాయంభువో మనూనాం ప్రథమోమనుః. మనూనాం కాలాదికం తత్స్వరూపం చాగ్రే వక్ష్యతి లోకస్య వృద్ధౌ వివర్ధనే విచక్షణో దక్షః బ్రహ్మా గర్వితో లోకాన్ విచచారేతి భావః 2. విష్ణోర్నామవిహీనతః**

---

**ఆంధ్రతాత్పర్యం**

ఆ వెనుక ఋషిస్వరూపుడై యుద్భవించబోవునట్టి దేవుడగు నావిఖనసుడెట్లు భూమియందవతరింప జేయబడెనో ఆక్రమం బెరిగించెద నోమునిసత్తములారా! సావధానులరై వినుడు. 1. కృతయుగాదియందు స్వాయంభువమనువు నొక్క కాలములో లోకమంతయు చిరిదామరకొలను

సర్వాన్ లోకాన్ సమావీక్ష్య విష్ణోర్నామవిహీనతః
అజ్ఞానేనాఽఽవృతాన్ లోకాన్ వ్యాధిభిః పరిపీడితాన్. 3

సూర్యం వినా యథా లోకా అంధకార ప్రపీడితాః
తథా పాపసమావిష్టాన్ క్రూరాః దృష్ట్వా విధిస్తదా. 4

స్వపుత్రసహితో బ్రహ్మా విష్ణులోకం జగామ హ
తత్ర స్థితం మహావిష్ణుం సర్వలోకహితైషిణం 5

మహాలక్ష్మ్యా చ భూమ్యాచ సేవితం పద్మలోచనం
(వైఖానసాఽత్రి భృగ్వాద్యైర్వ్యాస బోధాయనైస్తథా)
తం దృష్ట్వాఽహ తదా బ్రహ్మా భగవన్తం ప్రణమ్యచ. 6

**విష్ణుర్వనవిహీనతః తత్త్వ మేవాజ్ఞానావృతౌ ప్రయోజకమితి భావః. లోకాన్ జనాన్ లోకస్తు భువనే జన ఇతికోశః తత్త్వం చ వ్యాధిపీడనేఽపి ప్రయోజకం. 3. తత్రదృష్టాన్త మాహ సూర్య మితి 4. స్వపుత్రైః పూర్వోదితైః. 4. తత్ర స్థితం భగవన్తం విశినష్టి మహావిష్ణుమితి. 5. త్రైలోక్యం వాసితం యస్మిన్నితి విగ్రహః వాసితం తే**

వలె వృద్ధిజెంది ముచ్చటగొల్పు చుండ నట్టి సన్నివేశమును జూచి సంతసించి యదంతయు తన శక్తిసామర్థ్యముచే గలిగినదని గర్వపడి తన నిర్మాణంబులగు లోకముల జూడ సంచారముజేయకుతుకముగల్గి బ్రహ్మబయలువెడలెను. 2. అట్లు తిరిగి దిరిగి యన్నిలోకములజూచి యెచ్చటగాని విష్ణునామ సంకీర్తనములేని కతమున నందలిజనంబుల నజ్ఞానావృతులుగను, వ్యాధిపీడితులుగను, సూర్యుడు లేని పగటియందు చంద్రుడును లేక నంధకారావృతమైన చందమున భగవన్నామసంకీర్తన విరహముచే పాపావిష్టంబులుగను క్రూరంబులుగ నుండ గని స్వపుత్రసహితుండై చతుర్ముఖుడంత విష్ణులోకంబునకు జనియె. 4. అచ్చట శ్రీమహాలక్ష్మీ తోడను భూదేవి తోడను గూడి సర్వలోకహితైషియై వెలుగొందు నప్పద్మలోచనుండగు

బ్రహ్మో: –

నమస్తే దేవ దేవేశ నమస్త్రైలోక్యవాసిత?
త్వదర్చనం వినా సర్వం జగదేతచ్చరాచరం 7

అజ్ఞానేనాఽ వృతం సర్వం తవ మాయా విమోహితం
త్వన్నామధేయస్మరణ విహీనత్వాజ్జగత్ప్రభో 8

ముహ్యతి స్మ మహావిష్ణో కృపయా పరిపాలయ
తస్మాత్త్వదర్చనం విష్ణోకథంభూమ్యాం కరోమ్యహం 9

త్వదాజ్ఞయా మయా సృష్టం విశ్వం సదసదాత్మకం
త్వాం వినా గతి రేతేషాం నాన్యోఽస్తి జగతాం ప్రభో 10

**జగత్సర్వమితి సృతేః. ఏతచ్చరాచరం జగత్సర్వమజ్ఞానేనాఽ వృతం యతస్సర్వం తవ మాయయా విమోహితమాస్త ఇత్యర్థః. 7. జగదిదం ముహ్యతి. 8. త్వాం వినేతి బ్రహ్మణా కృతా శరణాగతిరుచ్యతే సాచ స్వవిషయా స్వప్రతివిహిత జగద్విషయా చ జ్ఞేయా 10. దృశ్యతేఽ న్యత్ర చ భక్త ప్రార్థన మేతద్రూపం త్వాం నియోక్ష్యామహే**

మహావిష్ణునిం గని యాదేవునకు బ్రణామంబుజేసి బ్రహ్మయు నో దేవదేవేశ్వరా! త్రిలోకంబుల కాధారమా నీకు నమస్కారము. నీయొక్క యర్చనములేని హేతువుచే జగమంతయు నజ్ఞానముచే యావరింపబడి యున్నది. జగత్తంతయు నీమాయ చేతనే మోహితమైయున్నది గదా. 7. నీయొక్క నామస్మరణము లేమిచే జగమంతయు మోహితమై యున్నది గావున కృపారసముచే నీమాయను తొలగించి యద్దానిని బరిపాలింపుము. 8. అట్టి నీయర్చన మావశ్యకమగుటవలన నాయర్చనమును భూమియందు నేనెట్లు చేయించగలను. మహాత్మా నీయొక్క యాజ్ఞననుసరించి (నీయాధారమును నమ్మియే యనుట) సదసదాత్మకమగు నీజగమంతయు నేను సృజియించితిని. ఓ జగదీశ్వరా! నీకంటె యీజగత్తునకు గతి

యథోక్తం మే త్వయా విష్ణో పూర్వమేవ కృపానిధే
తథా కురుష్వ దేవేశ భక్తాఽనుగ్రహదీక్షిత. 11

ఇత్యర్థయన్తం బ్రహ్మాణం ప్రత్యువాచ శుచిస్మితః
శ్రీభగవాన్ :-
బ్రహ్మన్త్వయా హి సృష్టానాం రక్షణం తు కరోమ్యహం 12

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే. 13

---

**విష్ణోలోకానాం హిత కామ్యయా. రాజ్ఞో దశరథస్య త్వమయోధ్యాధిపతేః ప్రభోః ధర్మజ్ఞస్య వదాన్యస్య మహర్షి సమతేజసః తస్య భార్యాసు తిసృషు హ్రీశ్రీకీర్త్యుపమాసు చ, విష్ణోపుత్రత్వమాగచ్ఛ కృత్వాత్మానం చతుర్విధం, తత్రత్వం మానుషో భూత్వా ప్రవృద్ధం లోకకంటకం, అవధ్యం దైవతైర్విష్ణో సమరే జహి రావణమిత్యాదినా శుచిస్మితో భగవానితి విశిష్యతే. 11. కల్పయామ్యహమితి పాఠః 12. ఇదం మే వైధం కర్మేత్యాహ పరిత్రాణాయేతి. సాధూనాం పరిత్రాణం రక్షణం, దుష్కృతాం వినాశశ్చ. ఇత్థం ధర్మసంస్థాపనప్రయోజనాయాఽ హం యుగే యుగే కాలే కాలే సంభవామ్యవతారం కరోమి ఇదం మే వ్రతం 13. సంప్రత్యుచితం తమేవ స్వరూపం విశినష్టుర్చావతారేతి. అన్యత్ర చ, భయం త్యజత భద్రం వో హితార్థం యుధిరావణం,**

---

వేరెవ్వరును లేరు. పూర్వము సృష్ట్యారంభమందే నీవునాతో నాజ్ఞాపించి వాగ్దాన మొసంగిన తెరంగుననే నీ యాజ్ఞను నిర్వర్తింపుము. నీవుకృపానిధివి. భక్తాఽనుగ్రహ దీక్షితుండవని బల్కెను. 11. ఇట్లు ప్రార్థించెడి కమలసంభవుంగని భగవానుడును మందస్మితముతో నోకుమారా! నీచే సృజియింపబడిన జగత్తును నేను పరిపాలించెదను. 12. ఇది నేను సంకల్పించిన కార్యమే అయి యున్నది. సాధువుల రక్షించుటకును దుష్టుల శిక్షించుటకును ఆయా కాలముల యందు నేనవతరించగలను.

**అర్చావతారరూపేణ లోకేఽస్మింశ్చతురానన**
**అవతారం కరిష్యామి భూమ్యా లక్ష్మ్యా సమన్వితః**
**దేవైస్సానుచరైస్సాకం త్వం తు లోకం సమావిశ. 14**

**ఇత్యుక్తవన్తం దేవేశం భగవన్తం ప్రణమ్యచ**
**స్వపుత్రసహితో బ్రహ్మా స్వలోకం చ జగామహ. 15**

**అథోవాచహృషీకేశో భగవాన్ భక్తవత్సలః**
**లోకానుగ్రహరక్షార్థం విఖనోమునిపుంగవం. 16**

---

**సపుత్రపౌత్రం సామాత్యం. సమిత్రజ్ఞాతిబాంధవం. హత్వా క్రూరం దురాత్మానం దేవర్షీణాం భయావహం. దశవర్షసహస్రాణి దశ వర్షశతాని చ, వత్స్యామి మానుషేలోకే పాలయన్ పృథివీమిమామిత్యాదీని దృశ్యన్తే (ఆవృత్తః) 14. త్వం స్వలోకమభివ్ర జేతి పాఠః 14. 15.. అథేతి బ్రహ్మణ స్స్వాఽ వాసం ప్రతిగమనోత్తర క్షణం లోకేష్వనుగ్రహాద్రక్షార్థం విఖనోమునిమువాచేత్యర్థః తేనకార్యవత్వాత్. 16. (అవతారమిత్యప్యావృత్తః) 17. తస్మాద్దేతో స్త్వత్రాఽ పిత్వయైవ మదర్చనం కార్యమిత్యర్థః అథ తస్మాత్కాలాదితి వా. 17. ఆత్మార్థపరార్థశబ్దౌ నిరుక్తౌ. నిత్య నైమిత్తిక ముత్సవవిశేషాదీత్యర్థాత్. చేత్యేవమాదౌ మదీయమారాధనం త్వమేవ**

---

ఇయ్యదినావ్రతము. నేనిపుడు లక్ష్మీదేవి తోడను భూదేవితోడను కూడిన వాడనై భూలోకమందర్చారూపము నవతరింప బోవుచున్నాను. 14. నీపుత్రులగు నీదేవతలతోడను పరిజనంబుల తోడను నీలోకమునకేగి నీకార్యముల చకజూచికొనుము అని యాజ్ఞాపించెను. 14. భగవానుని యనుజ్ఞననుసరించి బ్రహ్మయునట్లే తన లోకంబునకు జనియె. 15. అంతట భక్తవాత్సల్యనిధియగు భగవానుడు లోకానుగ్రహతత్పరుడు గావున మునివేషధరుండగు విఖనసునింజూచి యిట్లనియె. 16. ఓ మునిసత్తమా!

అవతారం కరిష్యామి భూమ్యాలక్ష్మ్యా సమన్వితః
తస్మాన్మదర్చనం కార్యం త్వయైవ మునిసత్తమ 17

ఆత్మార్థం వా పరార్థం వా గృహే దేవాలయేఽపి వా
నిత్యనైమిత్తికే చైవ మదీయారాధనం కురు. 18

నదీక్షా నతపః కర్మ నాస్తి మత్కృతకర్మణః
సర్వలోక హితార్థాయ మదీయారాధనం కురు 19

**కుర్విత్యర్థః 18. తత్ర లోకేఽవతరిష్యమాణస్య తవాఽధికారో నిరంకుశోఽకృత్రిమశ్చేత్యాహనేతి. దీక్షాపంచ సంస్కారాదిరూపా తపో యమనియమాదిసాధ్యం కర్మయచ్చాన్యదధికార్యన్తర సాధారణ్యేన విహితంచ మత్కృత కర్మత్వాద్ధేతోస్తవ నైవమాద్యాః క్రియా అపేక్షితాః 19. మదాజ్ఞా కరణేనాఽనుషంగాత్సకలలోకహితకరత్వం చ తవ మహాన్ భాగధేయ ఇత్యాహ సర్వలోకేతి. 19.**

లక్ష్మీదేవిభూదేవులతోగూడి నేను భూలోకమందవతరింపబోవుచుంటిని. గావున నచ్చట నీవును విభవావతారమును ధరించి నన్నారాధించుచుండ వలయును. 17. ఆత్మార్థముగాని, పరార్థముగాని గృహమందును దేవాలయమందును నిత్యనైమిత్తికంబులగు సమస్తరూపమగు నాయారాధనా విశేషంబులను నీవు నిర్వర్తింపుచుండవలయును. 18. నాచే జేయబడిన సమస్తమగు శారరీసంస్కారములు గల్గిన వాడవగుటచే నీకు శాస్త్రాన్తర ప్రతిపాదితము నేవిధమగు, దీక్ష, తపము, కర్మము ననువాటితో ప్రసంగమక్కర లేదు! నీవెక్కడ నుండినను ముక్తుడవేయైనను సర్వలోకహితార్థినగు నావలనే నా యౌరసుండవగుటచే నట్లే యాభారమును వహించి నాచే నియమితమగు కార్యముల జేయుము అనెను. 19. ఇట్లు వచియించెడి సర్వభూతాత్మకుండగు దేవేశునిగని భయకంపితుడై నమస్కరించి విఖనసుండును ఓ పురుషోత్తమా! నీయొక్క యనుగ్రహము నాయందు ప్రసరించుటం జేసి నేను

ఇత్యుక్తవన్తం దేవేశం సర్వభూతాత్మనాస్థితం
ఉవాచేదం భయాద్విష్ణుం ప్రణమ్య విఖనోమునిః **20**

శ్రీవిఖనా :-

భవతాఽనుగృహీతోఽస్మి ధన్యోఽస్మి పురుషోత్తమ
నాతఃపరతరం కార్యమస్మాకం చ దివౌకసాం. **21**

సర్వే వయం త్వయోక్తం హి నిత్యనైమిత్తికాదికం
కర్తవ్యం సతతం కర్మ కర్తుం నేశాః ప్రయత్నతః **22**

**భూయదితి. వినయావనతసాధ్వసః కృతాఽఞ్జలిపుటోభూయేత్యర్థః. 20. అస్మాకమితి భూమ్యాం శిష్యైస్సహావతరిష్యమాణానామితి బహూక్తిః. ఏవముత్తరత్రాపి. దివౌకసాం దేవానాం. 21. వయమితి మనుష్యా భవిష్యతి దేవాశ్చేత్యర్థః. 22. కర్తవ్యం సతతం కర్మ వేదవిహితం కర్మ ప్రయత్నతో యత్నాదపి కర్తుంనేశాస్సమర్థాః కర్మాచరణస్య దుష్కరత్వాదితి భావః గహనా కర్మణోగతిరితి స్మృతేః. 22. తథా సతీతి స్మస్మిన్ విహితస్వధర్మాననుష్ఠితుమేవాఽసమర్థే జనే కథమయం భారో నిక్షిప్యత ఇతి భావః. అచంచలాత్మభిర్ద్వంద్వాతీతైర్మునిభిః కథం**

ధన్యుడనయితిని. భూలోకమునందవతరించబోయెడి మాకును యీదేవతలకును సైతము నీయాజ్ఞ నిర్వర్తించుటయు నిన్నారాధించుటయు ననుటకంటె చేయదగిన ఘనకార్యమెద్దియు నితరమైనది లేదు. 21. మేమందరమును నీచే జెప్పబడిన (వేదములచే శాసింపబడినవనియనుట) నిత్యనైమిత్తికములుగ విధియింపబడిన విధాయక కృత్యములనే జేయుటకు శక్యముగాక భ్రష్టప్రాయులమగుచుంటిమి. అందును కేవలము నిర్ద్వంద్వత చేయచంచలాత్మలుగ నుండదగిన మావంటి మహర్షులచే సూర్యోదయాది సూర్యోదయపర్యన్తము (అరువదిఘడియలకాలంబుననుట) చేయదగిన

తథా సతి తు దేవేశ త్వత్కర్మ మునిభిః కథం
ఉదయాద్యుదయాన్తం చ క్రియతేఽచంచలాత్మభిః 23

భవదారాధనం విష్ణో కథం భూమ్యాం కరోమ్యహం
త్వత్కర్మ క్రియతే యత్తత్కర్మలోపో భవేద్ధ్రువం. 24

అనాదిక మిదం కార్యం దుర్లభం చ దివౌకసాం
యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ 25

**తవేదమారాధనరూపం కర్మ స్వకర్మధర్మైస్స ముచ్చిత్య కర్తుం శక్యత ఇతి పృచ్ఛతి. అహ మిత్యనేన కోఽపి సమర్థోఽన్యో నియుజ్యతామిత్యపి సూచయతీతి భావః. 24. త్వత్కర్మాఽరాధనం తవ ప్రీత్యా క్రియత ఇతి యత్తన్మే కర్మలోపో భవేత్. తచ్చాపి తవైవాజ్ఞారూపత్వాన్నహాప్యమిత్యాశయః ధ్రువంనన్విత్యర్థకః. 24. చోఽనుక్త సముచ్చయాఽర్థః. 25. యత ఇతి శ్రుత్యనుకరణం. తస్మిన్ తాదృశశ్రుత్యప బృంహితే పరబ్రహ్మణి త్వయి నియుక్త ఇతి శేషః. కర్మణ్యారాధనరూపే మాం. నియోజసి కేశవేతి సంబుద్ధిః ఘోరో భయంకరః కర్మణాం సంకరాదౌ దోషబాహుల్య**

యారాధనముగూడ తక్కిన కర్మములతో జేర్చి యెట్లు చేయగలము. 23. ఇట్టి నీయారాధనము భూమియందు నేనెట్లు చేయగలను. 24. ఇట్టి నీయారాధనముచేయుటచే తటస్థించినచో మాకు విహితములగు నిత్యకర్మలం జేయుటయందును (అవకాశము చాలకయనుట) నీయారాధన మందును (అనవధానము చేతననుట) గూడ లోపము సంభవించుననుట నిశ్చయము. ఈకార్యము – మిక్కిలి దుష్కరమైనది. దేవతలచే సైతము జేయ శక్యముగానిదియే. నీస్వరూపమును దెలిసికొనుటయందు వేదంబులును వేదనిష్ఠలమనంబులు సైతము కుంఠిత ప్రజ్ఞంబు లయి మరలుచున్నచో అట్టి నీయారాధన కర్మమునందు భూలోకమందవ తరింపజేసిన మనుష్యమాత్రుడనగు నాకు నియోగించుచుంటివా?

తస్మిన్ కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ
తస్మాత్త్వదర్చనే లోపస్సంభవవేదితి మే భయం 26

సదా త్వదనుజీవిత్వాత్సదా త్వత్సన్నిధిస్థితేః
అపచారా అనంతాశ్చ భవన్త్యేవ న సంశయః 27

ఆరాధనానాం సర్వేషాం విష్ణోరారాధనం పరం
తదప్యారాధనం కర్తుం భీతోఽస్మి కరుణానిధే 28

**స్మరణాత్. 26. తస్మాత్క ర్మణో దుష్కరత్వాద్ధేతోః నాన్తరీయకేణ మానుషేణాన వధానేన లోపో దురపోద్య ఇత్యాశయః. 26. అనుజీవిత్వం తదర్పితసర్వద్రవ్యోప భోక్తృత్వం తథాస్మృతేః. సన్నిధిస్థిత్యా క్షుతష్ఠీవన శ్వాసాతిసర్గ సల్లాపాది సంభవ ఉచ్యతే. ఏతాదృశా అపచారా అనన్తా అసంఖ్యా దురన్తావా అసంశయం నిరా బాధం భవన్తి సంభవన్త్యేవ అపచారోఽపరాధః తత్స్వరూపముత్తరత్రవక్ష్యతి. 27. పరం సులభం పత్రం పుష్పం ఫలం తోయమిత్యాదినా భగవదుక్తేస్తదర్పణేనైవ తస్య సులభత్వాత్. అన్యేషాం దేవానామారాధనే తత్తద్విహితానాం పదార్థానాం సంపాదనే దౌర్లభ్యాత్. యద్వాపరంశ్రేష్ఠం విష్ణోః పరమత్వాత్ అపినా పరమత్వేపి తత్రాఽవధానదరిద్రాణాం మానవానాం లోపసంపాత భీత్యా భయహేతురుక్తా.**

ఈయారాధనమందు లోపము సంభవించుట నిస్సంశయమగుటచే నియ్యది యభ్యుదయ హేతువగుటకు మారు ప్రత్యవాయోపహతుండనయ్యెదనని భయపడుచున్నాను. 26. యెల్లపుడును నీ పేరిట సంపాదింపబడినట్టి నీకై యొసంగబడి నట్టియు ద్రవ్యముచే యనుభవించుచు దారాపుత్రాదుల బోషించు కొనుచుండుటచేతను నీ సన్నిధానమునే విడువకగనిపెట్టికొని యుండుటచేతను (కార్యాన్తరగమనమునందును వ్యాపారాన్తర కరణము నందును అవకాశము లేకుండుటవలననుట) అనేకములగు నపచారంబుల యత్నంబుగ దటస్థించుచునే యుండగూడు ననుటకే సంశయములేదు. 27.

తస్య తద్వచనం శ్రుత్వా భగవాన్విస్మితోఽబ్రవీత్
శ్రీభగవాన్:-
వైఖానస త్వమేవాఽత్ర మదారాధన కృద్భవ 29

త్వచ్ఛిష్యాశ్చ ప్రశిష్యాశ్చ పూజాం కుర్వన్తు మామికాం.
వైఖానస మునిశ్రేష్ఠ మదారాధన కర్మణా 30

**యద్వా ఆరాధనానామితి భగవత్ప్రాప్తి సాధనానామిత్యర్థః ఆరాధనం సిద్ధిః. రాధృసంసిద్ధావితి ధాతుః తాని చ సాధనాని జపహుతార్చన ధ్యానాన్యుక్తాని తత్ర చతుర్షు మార్గేషు విష్ణోరర్చారూపిణః ఆరాధనం సగుణారాధనం అస్య తథైవార్థ జౌచిత్యాత్. పరం శ్రేష్ఠం. తథా సిద్ధాన్తాత్. విస్తరస్త్వగ్రే ద్రష్టవ్యాః కరుణానిధే ఇతి హేతుగర్భవిశేషణం. 28. త్వదన్యః కోఽ పృస్య కార్యస్య నిర్వర్తయితా నేత్యాహ వైఖానసేతి. 29. త్వయి త్వనేకత్ర గ్రామే గ్రామే గృహేగృహే ఇతివత్సర్వత్ర యుగపదవ తీర్ణే కథమహమేకాకీ యుగపదేవ సర్వత్రాఽ రాధయేయమిత్యాశంకమానమాహ త్వచ్ఛిష్యేశ్చేతి. 30. త్వత్కర్మక్రియతే యదీత్యన్తముక్తం ప్రతివదతి మదారాధనకర్మణీతి.**

ఆరాధనములన్నిటి యందును (భగవత్స్వరూప జ్ఞానసంపాద సాధనములనుట) భగవానుని సగుణంబుగ విగ్రహాదులయందు బ్రతిష్ఠించి నీవుపదేశించిన యీయారాధనము చేయుటయే యుత్తమమైనదయినను ఆయారాధనమందు సైతము నాశక్తియందలి యవిశ్వాసముచే చేయ భయము గలుగుచున్నది. ఈ విధంబుగ విఖనసుని వచనంబులకు భగవానుడచ్చెరు వంది ఓ మునిసత్తమా! నీవే నాయారాధనమును చేయవలెను (నీవందుకై సృజియింపబడితి వనుట) నేభూలోకమునందవతరించునపుడు ప్రతి గ్రామమందును ప్రతి గృహమునందును అవతరింప బోవుచుంటిని గాన సమస్త ప్రదేశంబులందును నిత్యమర్చించుటకు సౌకర్యము గలుగునట్లు నీ శిష్యులును ప్రశిష్యులను అందరును నీవలెనే నన్నారాధించు చుండవలయును. 29. మరియు నాయారాధన కర్మయందన్వయించుటచే

స్వకర్మలోపసంత్రాసం మా కురుత్వం మహామునే
న్యూనాతిరేకతో యాని కాలభేదేన వా క్వచిత్ 31

సంపూర్ణాన్యేవ కర్మాణి సదా మద్గతకర్మణః.
త్వద్వంశస్థమునీంద్రాణాం తథైవా௨స్తు మమా௨జ్ఞయా 32

త్వద్వంశజానాం సర్వేషాం గర్భవైష్ణవజన్మనాం
అహమేవ స్వయం గర్భే మన్ముద్రాం ధారయామ్యహం 33

**31. యాని కర్మాణి విహితాని న్యూనాతి రేకాభ్యాం దుష్టాని కాలభేదేన కృతాని చ తాని సర్వాణి యథాశాస్త్రమనుష్ఠితాని భవన్తి సర్వకర్మఫలదాతృత్వస్య మదనుగ్రహాయత్త త్వాది భావః తత్కర్మఫలదో హరి రితిస్మరణాత్. 32. త్వద్వంశస్థాస్స్వతూస్త్రానుసారిణః తేషాం మునీంద్రత్వం సంపాదయతి మనీంద్రాణామితి 32. త్వద్వంశజానామపితత్త్వవ్యపదేశే గమకమాహ త్వదితితే సర్వే గర్భవైష్ణవజన్మానో భవన్తీతి విధిః 33. తత్రతేషాం గర్భేవైష్ణవత్వస్య సిద్ధిప్రకారమాహా௨ హమితి. ఆదరాతిశయాదాద్య న్తయోరహం శబ్దోద్విరుచ్యతే.**

నీకు స్వకర్మ లోపము సంభవించునను సంశయము మాత్రముంచుకొన నక్కరలేదు. 31. నాయారాధనమునందన్వయించి యుండునపుడు తమతమనిత్య కర్మముల యందు న్యూనాతిరేకములు సంభవించినను (సకాలకృతములు కాకుండుటచే) కాలభేద దోషము సంభవించినను అట్టిలోపములన్నియు నాయనుగ్రహముచే పరిపూర్ణములయి దోషదుష్టములు గాకుండ నుండగలవు. (సర్వకర్మ సమారాధ్యుండను సర్వకర్మ ఫలప్రదుండును నేనే యనుట) 32. నీ వలనే నీ వంశస్థులందరకు నగుగాక యని యనుగ్రహించుచున్నాను. నీ వంశ జాతులం దరును గర్భవైష్ణవులగుదురు. వారలకందరకును గర్భదశయందే నాయసాధారణచిహ్నములగు శంఖచక్రములను ధరింప జేయుచున్నాను. 33. నాయారాధనమున

మదారాధనవేలాయాం యది కర్మ ప్రవర్తతే
ఆరాధనాత్పరం కార్యం కాలభేదాన్న దోషభాక్ 34

చతుర్వేదైశ్చ సంమిశ్రం మయామంత్రం తవేరితం
తథాఽపి త్వన్మతాస్సర్వే యజుర్వేదాఽనుసారిణః. 35

మదర్చనంతు సర్వేషా మైహికాముష్మిక ప్రదం
తస్మాన్మదర్చనం నిత్యం కుర్వన్తు మమ శాసనాత్ 36

**ముద్రాశబ్దస్య చిహ్నసామాన్యవాచకత్వేపి ప్రకరణాచ్ఛంకచక్రపరత్వముచ్యతే తథా భృగురపి. గర్భేమాస్యష్టమే విష్ణుబలిమితి. న్యూనాతిరేకత ఇత్యుక్తం విశదయతి మదారాధనేతి. కర్మకర్మణో విహితవేదేత్యర్థః. ప్రవర్తతే ఉపస్థితో భవతి. 34. మంత్రం మంత్రజాతం వేదః. 35. అథాపి తే చాతుర్వైద్యకా ఇతి న వ్యవహ్రియన్తే. కింతుయాజుషా ఇత్యేవ యతస్సమష్టిరూపస్య వేదస్య యజుశ్శబ్ద వాచ్యత్వస్య పూర్వముక్తేః. 35. విహితకర్మాచరణేనాపి మోక్షసిద్ధ్యతీతి కిమేతేన క్లేశాధికేనార్చనేనేత్యత్రాహ సర్వేషామితి 36. చతుర్వేదం చతురో వేదాన్ మన్మతం శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రం.**

సమయమునందే ఆ యా విహితకర్మముల నాచరింపదగిన సమయమాసన్నమైనను ఆయాకర్మములను నాయారాధనమును పూర్తిజేసిన వెనుక చేయనగును. కాలభేదానుష్ఠానము వలన దోషమెంత మాత్రము దటస్థించపదు. 34. చతుర్వేదములకు సమష్టిరూపముగ నుండు నఖండమగు వేదమున నీకుపదేశింపబడియున్నది. అట్టివేదమునే నీవును నీవంశీయులకుపదేశింప గలవు. అయినను వారలు యాజుషులనియే పిలువబడవలయును (వేదసమష్టిరూపమగు శబ్దరాశికి యజుస్సు అను నామాంతరము గలదని హృదయము) (ఆ విస్తరమిదివరకే చెప్పబడియున్నది). 35. నాయర్చనము వలన సర్వలోకంబులకు హితముచేకూరును గాన నీవంశస్థులందరును తమకు ప్రత్యేకించి సంభవించెడి కష్టనిష్ఠురములను బాటింపక

చతుర్వేదం సమగ్రం చ మన్మతం సర్వమేవ చ
అధీత్య సర్వశాస్త్రాణి కలౌ నాఽస్తి మదర్చకః 37
కేవలం భక్తిమాత్రేణ సంతుష్టోఽస్మి సదామునే
వైఖానస త్వద్వంశస్థాస్సాత్వికాహారభోజనః 38
సదా మద్గతచిత్తత్వాన్మత్పుత్రా ఇతి కీర్తితాః
కృతాఽధికారిణ స్తస్మాత్కృతసంబంధినో మయి 39
మత్ప్రసాదేన సౌమ్యేన సదా మామర్చయన్తు తే
తస్మాన్మదర్చనే నిత్యం మాభీస్త్వం మదనుగ్రహాత్ 40

**సర్వశాస్త్రాణ్యాన్వీక్షణ్యాదీని. కలావిత్యుపలక్షణం. మామారాధయితా నాస్తి విరలో భవతి అతః. కేవలం భక్తిమాత్రసహకృతేనాఽర్చనేన తుష్టః ప్రసన్నోఽస్మి. భవిష్యామీత్యర్థః. భక్త్యాభగవన్తం నారాయణమర్చయేదితి శ్రీసూత్రం 38. 39. కృతాధికారిణ ఇత్యాది వ్యాఖ్యాతం. 40. 41. తస్మాన్మదర్థం మయ్యైవ ప్రేరితత్వాద్ధేతో. యద్యత్త్వం**

లోకరక్షణార్థమై నాయర్చనమును జేయుచుండవలయును. 36. సమగ్రముగ చతుర్వేదములను తదనుయాయియగు శ్రీ శాస్త్రంబును, తదనుసారియగు నాన్వీక్షక్యాది చతుర్దశ విద్యలనభ్యసించి నన్నారాధించునర్చకులీ పాపకాలమందు సంభవించుటయరుదగుచున్నది. 37. కావున కేవల భక్తిమాత్రముచే జేయబడు నారాధనము చేతనే నేను ప్రసన్నుడగుచున్నాను. 38. నీవంశస్థులందరును సాత్వికాహారములను భుజియించువారలుగను నాయందర్పింపబడిన చిత్తవృత్తులు గలవారలుగ నుండి నాపుత్రులనబరగుదురు. 39. వారలు కృతాధికారులు నాయందు నియత సంబంధముగల వారలగుచున్నారు. 39. సౌమ్యమగు నాప్రసాదముచే వారలు నిరాబాధముగ నాయర్చనము సేయుచుండవలెను. కావున నాయర్చనము చేయుటయందు నీవనుకొనినట్లెంత మాత్రము భయపడదగిన

బ్రహ్మాద్యా దేవతాస్సర్వే ఋషయశ్చ తథా మునే
అశక్తాస్సర్వ ఏవైతే మదీయారాఽధనం ప్రతి. 41

తస్మాన్మదర్చనానిత్యం సర్వాభీష్టమవాప్స్యసి
ఇత్యుక్తే చ హరౌ సాక్షాత్తం ప్రణమ్యాహ వైమునిః 42

శ్రీ విఖనాః :-

మద్వంశజానాం దేవేశ త్వదాజ్ఞాంచ ప్రకుర్వతాం
సదా త్వదనుజీవత్వాత్తద్ద్రవ్యాఽనుభవాద్విభో 43

దోషాభవేయుస్సర్వేషామితి చింతాఽకులోఽస్మ్యహం
ఇత్యుక్తవన్తం దేవేశో మునిమాహాఽథవిస్మితః 44

---

**సందిహ్యసే తత్సర్వమహం పూరయామీతి భగవాం స్తస్యోపఘ్నీభూయ ప్రోత్సాహయతీతి భావః. 42. ఇత్యుక్తే హరిణేతి స్యాత్ 42. సదా త్వదనుజీవత్వాదితి పూర్వోక్తాం శంకామసమాహితాం పునస్స్మార యతి మద్వంశజానామితి. వంశశ్శిష్యానుక్రమప్రాప్తః భృగ్వాదిమునయః పుత్రా ఇతి శిష్యాణాం పుత్రత్వస్మృతేః.**

---

కారణము లేదు. 40. మరియు బ్రహ్మాది సమస్తదేవతలును తదితరులగు మహర్షులును నీవు దక్క యెవ్వరేని నాయారాధనలు చేయుటయందు సమర్థులు కాజాలరు. 41. దానంజేసియు నీవే నాయారాధనము జేయవలసినవాడవు. దీనిచేనాసమస్త యభీష్టములను పొందగలవాడవు. (నాయనుగ్రహము సంపాదించు కొనగలవనుట) అని పలికెను. 42. ఇట్లు భగవానుని యాజ్ఞను శిరసావహించి విఖనసుడును, ఓదేవేశా! నీయాజ్ఞానుసారము నీయారాధనము సేయు నావంశస్థులందరును యెల్లపుడు దేవద్రవ్యానుభవము గలుగుట వలన దేవద్రవ్యోప జీవులకు గలుగు దోషములు గలుగ గలవేయను సంశయమును దీర్పకుంటివని జ్ఞాపకపరచుచున్నానని యడిగెను. 44. అంతట భగవానుడు చిరునగవుతో

శ్రీభగవాన్ :-

సూక్ష్మాఽ ర్థజ్ఞమహాబుద్ధే తద్ధర్మంచ వదామ్యహం
వైఖానసానాం తద్దోషో నాస్తి మత్కృతకర్మణాం. 45

మద్ద్రవ్యం హవ్యకవ్యేషు దానాఽ భ్యాగతపూజనే
ముఖ్యమేవాఽ స్తుభవతాం సదా మత్కర్మ కుర్వతాం 46

కిమేభిర్బహుభిర్వాక్యై స్సత్యమేవ వదామ్యహం
ఆత్మావైపుత్రనామాఽ సి త్వమేవ మునిసత్తమ 47

---

**తదీయోవంశోఽ నువర్తమానస్సమేధతే 44. 46. తత్కర్మకరణాద్ధేతోః పూజ్యత్వఖ్యాపనాయ భవతామిత్యుక్తం. 46. 47. యథా త్వమసి మే పుత్ర తథా**

---

విఖనసునిజూచి యో కుమారా! ఆ ధర్మమును గూడా నేనే నిష్కర్షించెదను నాయారాధనముసేయు నీ వంశస్థుల కా దోషమెంతమాత్రము కలుగజాలదు. 45. నాద్రవ్యముచే హవ్యకవ్యములందును అతిథి పూజనాదులందును (దైవిక పైతృక మానుష కర్మలన్నిటి యందుననుట) ముఖ్యముగ వినియోగింపదగును. 46. వేయి మాటలతోడ నేమి ప్రయోజనము నీతో సత్యముజేసి చెప్పుచున్నాను. నీవు ఆత్మావై పుత్ర నామాఽసి (తండ్రి యొక్కయాత్మయే అభేదముగ పుత్రుడగును) అను శ్రుతివాక్య ప్రకారము పుత్రుడవగుటచే నాయాత్మయే యగుచున్నావు (నేనే నీవనుట) (నీ వంశస్థులందరును నీ యాత్మయగుటచే నీవేయనుటకేమి యాక్షేపము) ఇట్లు పరంపరా సంబంధముచే వారలును నాయాత్మయే యగుటచే నాయంశసంభూతులగుటం జేసియు నాయాజ్ఞను శిరసావహించి దానిని నిర్వర్తింపుచుండుటం జేసియు నాద్రవ్యమునే గాక క్షేత్రములను బింబములను చివరకాలయములను సైతము వారలు స్వేచ్ఛగ ననుభవింప నర్హులగుచున్నారు. ఆపత్కాలములయందు క్షేత్రాదులను విక్రీణనము

..............................................

మదంశసంభవత్వాచ్చ మదాజ్ఞాపరి పాలనాత్ 48

మద్ద్రవ్యం క్షేత్రబింబాని ఆలయాని యథాఽ పది
విక్రీణనాది కార్యేషు నాస్తి దోషో మమాజ్ఞయా 49

మదీయధనభోగేన మత్క్రియాలాపనేనచ
మచ్ఛరీరతయా సత్యమపచారో న విద్యతే. 50

---

త్వద్వంశజాం అపీత్యర్ధ శ్లోకార్ధస్తత్ర త్రుటితస్యాత్ మదంశేత్యాది వ్యాఖ్యాతం. 49. విక్రీణనాదిభిస్స్వయం కైంకర్యలోపనేప్యపచారస్తేషాం నేత్యాహ మదంశేతి. మచ్చరిత్రతయే త్యపి పాఠః 50. అత్ర భగవదార్చనా విరహే లోకానాం శోచ్యత్వం

---

మొదలగు కార్యములజేసి యనుభవించినను దానలేశమేనియుదోషము సంభవింపజాలదు. 47. అట్టి విక్రయాదులవలన నాయరాధన కార్యములయందు లోపము కలిగినను నేననుభవించెడి ద్రవ్యమును నాకు గాదని వారలే యనుభవించినను వారలను నా శరీరవేగావున (తత్స్వరూపమగు గూడ భోక్తను నేనేయగుటచే యనుట) అందెట్టి అపచార హేతువును లేదు. 49. నేను సత్యముగ నీయంశమును వాగ్దానము జేసి చెప్పుచుంటిని గాన నీవు భయరహితుండవై నాయారాధన కర్మయందిపుడే సన్నద్ధుడవు గమ్మని యాదేశించెను. 51. యిట్టి విధముగా విఖనసునకు గల సమస్త సంశయములను దీర్చి యా మునీంద్రుని హృదయమును తృప్తిపరుపగల సమాధానముల నన్నిటినొసంగి దేవేశుండగు నావిష్ణుడు కొంచెము కాలమట్లే యూరకుండెను.

అభయస్త్వం భవన్నాశు మదారాధనకృద్భవ
ఇత్యుక్త్వా దేవదేవేశస్తూష్ణీమాస కృపానిధిః. 51

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
విఖనసోవిభవాఽ వతార సూచనం నామ షోడశోఽ ధ్యాయః

---

**తాత్కాలిక భగవద్బ్రహ్మ సంవాదో భగవద్విఖనస్సంవాదః అర్చకానామధికారవైలక్షణ్య మిత్యంశాః ప్రతిపాదితాః. ఆహత్య శ్లోకానాం సంఖ్యా సార్ధైకపంచాశత్. కుండలీకృత శ్లోకార్ధో న గణితః. గణితశ్చ త్రుటితార్థః.**

**షోడశోఽ ధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

---

ఇది యార్షమగు శ్రీవైఖానస శాస్త్రమున మరీచి ప్రోక్తమగు నానంద సంహితయందు భగవదారాధనములేని లోకముల యొక్క శోచ్యదశయు బ్రహ్మ విష్ణులోకముల కరుగుటయు భగవద్బ్రహ్మ సంవాదంబును, బ్రహ్మకభయంబును, భగవద్విఖనస్సంవాదంబును, అర్చక జనముల యధికార స్వాతంత్ర్య నిష్కర్షకథనంబును నను నంశములుగల పదునారవ అధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సమాప్తం.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 17. అథ సప్తదశోఽధ్యాయః

విఖనసో విభవావతారః

అతః పరం ప్రవక్ష్యామి తయోస్సంవాదమేవ వః
విష్ణోః కైంకర్యనిష్ఠానామస్మాకం క్షేమకారిణోః. 1

ఏవం సత్యవచశ్శ్రుత్వా తదాజ్ఞాం శిరసా వహన్
పునః ప్రోవాచ దేవేశం విఖనా మునిపుంగవః. 2

---

**సంస్కృతవ్యాఖ్యా**

**పునస్తయోస్సంవాదమేవ విస్తృతం తంవక్తుముపక్రమతేఽతః పరమితి. విష్ణోః కైంకర్యనిష్ఠానామస్మాకం జనానాం క్షేమకారిణోః క్షేమవహయోస్తయోరిత్యన్వయః. 1. ఏవముక్తం భగవతస్సత్య పూర్వకం వచః. అనృతం నోక్తపూర్వం మే న చ పక్ష్యే కదాచన రామోద్విర్నాభిభాషత ఇత్యాదినా తస్య సత్యవచస్త్వ ప్రతిజ్ఞానాత్. 2. జీవితం భూమ్యాం సఫలం భవిష్యతీత్యర్థః. జీవన్ముక్తోఽస్మి.**

---

ఆంధ్రతాత్పర్యం

పిమ్మట నావిష్ణుదేవునకును విఖనసునకును జరిగిన సంవాదమునే విస్తరించి చెప్పుచున్నాను. ఈసంవాదరూపమగు నుపన్యాసమంతయు భగవత్కైంకర్య నిష్ఠులమగు మన యట్టివారల క్షేమమునుద్దేశించియే వారలచే చేయబడినది కావున నద్దానినెరింగించుట న్యాయమైయున్నది. (కావున సావధానులరయి వినుండనుట) 1. భగవానుడు సత్యముజేసి పలికినట్టి యీరూపముగ వాక్యమును వినిన వైఖానసుడును భగవదాజ్ఞనుల్లంఘునము

శ్రీవిఖనాః

ధన్యోఽస్మి కృతకృత్యోఽస్మి జీవితం సఫలం మమ
తవ పాదాంబుజే ప్రాప్య జీవన్ముక్తోఽస్మి భో విభో 3

తథైవారాధనం విష్ణో కరిష్యేఽనుగ్రహాత్తవ
భవదారాధనం విష్ణో కథం భూమ్యాం కరోమ్యహం 4

విధినా కేన దేవేశ త్వత్కర్మ మునిభిస్సదా
ఉదయాస్తమయాన్తం తత్క్రియతే నియతాత్మభిః. 5

---

**భవిష్యామి. అద్యాప్యవతారాలాభాత్. 3. భూమ్యాం భవదారాధనం కథం కేన ప్రకారేణ కరోమి కరిష్యామీతి ప్రకారః పరిపృచ్ఛ్యతే. పూర్వం కథం శబ్దేనాపాదితదుష్కరత్వస్య భగవతా సమాహితత్వాత్. విధినా కేనేత్యుత్తర వాక్య సామర్థ్యాచ్చ 4. విధిః ప్రకారస్స చ శాస్త్రానుశిష్ట ఉచ్యతే, భగవదారాధకానాం నారాయణ పరాయణానాం మునిత్వం వక్తి మునిభిరితి. 5. యదుక్తం పూర్వాధ్యాయే చతుర్వేదైశ్చ సమ్మిశ్రమితి**

---

జేయబాడి గాదనుటయే యాయాజ్ఞను శిరమునందిడికొని భగవానునిగూర్చి యిట్లని ప్రశ్నించెను. 2. అర్చారూపిగ నవతరింపబోవు నీపాదపద్మముల నాశ్రయించి నేను ధన్యతజెందెదను. కృతార్థుడగాగలను. నాజీవితమెంతయు ఫలవంతము కాగలదు. జీవన్ముక్తుడనయ్యెదను. నీయాజ్ఞానుసారమట్లే భూలోకమందవతరించెదను. నీయారాధనమును సైతము నీయనుగ్రహము చేతనే చేయగలను. ఆయారాధనము నెట్లు (యేతీరుగననుట) చేయవల యునో నేనెరుగవలయును. 4. నియతాత్ములగు మహర్షులచే నుదయా ద్యుదయపర్యన్తవ్యాప్తమగు నీయారాధనమునునేనేవిధానముగ జేయగలను. 5. ఓ జగన్నాథా! ఈ విధానము నంతను సవిస్తరముగ నాకుపదేశించుటకును నీవే యర్హుడవగుచున్నావు. నీవు నాసూత్రజ్ఞులనందరను విలక్షణలక్షణ లక్షితులుగ జేయ వరంబొసిగితివి. వారలు చేయదగిన మానుషకర్మ

త్వమేవ జగతాం నాథ వక్తుమర్హస్యశేషతః
దైవికం మానుషం కార్యం కథం కార్యం వదేశ్వర. **6**

శ్రీభగవాన్

వైఖానస భవానేవ శ్రోతుమర్హత్యశేషతః
ఇత్యుక్త్వా కరుణాసింధుర్విఖనోమునయే తదా. **7**

దైవికం మానుషం చైవ వేదశాస్త్రాణి యాని చ
తాని సర్వాణి సంగృహ్య మంత్రాంశ్చోపాదిశత్స్వయం **8**

---

**తదేవ స్మారయితుం పృచ్ఛతి. దైవికమితి. తథా యచ్చోక్తం తత్రైవ త్వద్వంశజానాం సర్వేషామితి తేషాం విలక్షణాధికారిత్వేన తద్విహిత మానుషకర్మస్వపి వైలక్షణ్య సంపాదనాయ పృచ్ఛతి మానుషమితి చ. 6. పూర్వం సమస్తం వేదం శాస్త్రం చోపదిశ్యాపి దైవికమానుషకర్మసూపయోగయోగ్యం యథా తథోపాదిశదిత్యర్థః 8.9. అతః పరం విఖనసా ప్రణయిష్యమాణస్య సూత్రస్య సమాఖ్యామన్వర్థామాహ వైఖానసేతి 10. అర్చయేదితి భక్తిత ఇత్యనన్తరం సర్వవేదార్థసారో యస్స సూత్రే**

---

విధానంబును అట్లే దైవిక విధానంబును నీవుపదేశింప గర్తవు. 6. అనినంతట కరుణా సముద్రుడగు భగవానుండును ఓ మునిసత్తమా! యని బిలిచి దైవికమగు శాస్త్రమును మానుషికముగ సూత్రమును తదను బంధముగ సర్వవేద సర్వశాస్త్రంబులను సాంగోపాంగముగ నుపదేశించినవాడాయెను. ఆగమార్థంబులను ఆచారంబులను అందలి విభాగములను ఆగమ రహస్యములను మంత్రములను వాటి యందలి రహస్యములను తానే స్వయముగ నుపదేశించిన వాడై మరియొక మారు విఖనసుని వంకజూసి ఓ కుమారా! నీచే జెప్పబడిన సూత్రము (గ్రంధమనుట) నీపేరిటను నా పేరిటను వేదరాశిపేరిటను "వైఖానసమని" ప్రసిద్ధి వడయునట్లు నేననుగ్రహించుచున్నాను. 10. గృహమందును దేవాలయమందును

అబ్రవీదాగమార్థానామాచారాన్ ప్రవిభాగశః
ఆగమానాం రహస్యం చ మంత్రాణాం మూలమేవ చ 9

స్వయముక్త్వాతు దేవేశం పునరాహతదా మునిం
వైఖానస త్వయా ప్రోక్తం సూత్రం వైఖానసం స్మృతం 10

గృహే దేవాలయేచైవ అర్చయేదితిభక్తితః
నిషేకాదిశ్మశానాన్తం మానుషం కర్మ సూచితం 11

కర్షణాద్యుత్సవాన్తం హి దైవికం చ మయా సుత
స్వసూత్రవిహితం యద్యత్తత్తత్సర్వం సమాహితః 12

---

**స్యాత్తవోదిత ఇత్యర్థకం శ్లోకార్థం త్రుటితం స్యాత్. 11. సూచితం సూత్రితం మయేత్యుత్తరార్ధ ఉచ్యతే. ఉత్సవాన్తమిత్యుపలక్షణం ప్రాయశ్చిత్తేన హి భాగేన గ్రంథస్య సంపూర్ణత్వస్మరణాత్. 12. సర్వోఽపి స్వసూత్రసహితమేవ కర్మ కుర్యాదితి**

---

భక్తియుక్తుడై భగవానుని నారాధించవలయుననుటయే నీసూత్రమందలి తాత్పర్యమై యుండగలదు. (సర్వవేదార్థముల సారమును నీసూత్రము నందుపదేశింపబడి యందడంగియుండుగాక.) 11. నిషేకము మొదలు జేసుకొని శ్మశానాన్తము చేయదగిన శ్రౌత స్మార్త ధర్మరూపమగు మానుషకర్మ నంతయును పరిపూర్ణముగ నుపదేశింపుము. కర్షణమాదిగ నుత్సవాన్తమును ప్రాయశ్చిత సహితముగ దైవిక కర్మమునంతయునుపదేశింపుము. 12. ఈ యంశమంతయు నాచే సవిస్తరముగ నీకుపదేశింపబడియే యున్నది గదా. ఈ విధముగ స్వసూత్రమందెయ్యెది విధింపబడినదో అద్దానినే ప్రతి యొకండును అనుష్ఠించుచుండవలయును, 12. అట్లుగాక మోహంబు చేనయినను అజ్ఞానముచే భ్రమప్రమాదముల వలన నయినను సూత్రాన్తరములను శాఖాన్తరములను ఆశ్రయించి తదుక్తవిధముగ ననుష్ఠించి నను అయ్యది సఫలము కాజాలదు. 13. నాయారాధనంబును నా

కుర్యాద్యదుక్త మన్యత్ర కృతమప్యకృతం భవేత్
మదీయారాధనం చైవ మన్నామస్మరణం తథా 13

ద్వయం చ మూలమంత్రాదీన్ సాక్షాన్మత్ప్రాపకాన్ శుభాః
మదీయధనభోగాదీన్విద్ధి మోక్షప్రదాన్మునే 14

యస్యాశ్చోదరగర్భాణామష్టమే మాసి సంభవే
అహమేవ స్వయం గర్భే మన్ముద్రాం ధారయామ్యహం 15

---

**సాధారణం నియమమాహ స్వసూత్రేతి. అన్యథా సూత్రారంభవైయర్థ్యాత్. తథా. అనుక్తస్యాన్యతో గ్రాహ్యత్వేఽపి న విరోధస్తత్రావిరోధీతి విశేషితత్వాత్. పునరప్యా రాధనం మోక్షసాధనమిత్యాహ మదీయేతి. 14. త్వత్సూత్ర సంస్కృతానా మారాధనాధికారో నిసర్గ ఇత్యాహ వైఖానసా ఇతి. 15. ఉదరస్థానాం గర్భాణాం శిశూనాం కుక్షిభ్రూణాఽర్భకా గర్భా ఇతి కోశః. సంభవే సంజాతే. 15. తస్యా**

---

నాస్మరణంబును సర్వంబును భగవంతుని స్వత్వముగల పదార్థమని నాకర్పించిన బుద్ధిచే వానిననుభవించుటయు నియ్యవి మోక్షసాధనంబు లగుచున్నవి. 14. వైఖానసులు నాపుత్రులు. వారలు నాయనుగ్రహమువలన గర్భమందే వైష్ణవులయి జన్మించుచున్నారు. వైఖానస వధువు గర్భవతియై యుండినపుడే యాగర్భమందలి శిశువునకష్టమాసముదయించిన తోడనే నేనేస్వయముగ నాగర్భగతుండగు శిశువునకు నాహస్తములందు ధరియించిన జ్యోతిర్మయములగు శంఖచక్రములనే స్వరూపముగ ధరింపజేయుచున్నారు. 15. శిశువునకు గర్భమందుండి విముక్తియై జననమగు తోడనే భూమి సంస్పర్శము వలన వైష్ణవవాయూపహతిచే పూర్వజాతీయ జ్ఞానవినాశంబునుం బోలె యాముద్రయు బ్రాకృతచక్షులగు జనుల కన్నుల కగుపడక నంతర్హితంబగు. 16. ఇట్లు నాచే జేయబడిన విలక్షణ సంస్కార సంపన్నులై నాశిష్యులనియే పిలువబడదగియున్నను

భూమిసంస్పర్శనాదేవ మన్ముద్రా చ తిరో భవేత్
తథా౽పి తవ వంశ్యానాం గురుస్తేషాం త్వమేవ హి 16

లోకే చతుర్విధం విద్ధి వైష్ణవం విఖనోమునే 17

అనాదిసంభవస్సాక్షాదహమేవ పరాత్పరః
ఆదివైష్ణవనామానోవిఖనస్తవ సూత్రిణః 18

**ముద్రాయా గర్భస్థితా కాలోత్పన్నత్వేన జననానన్తరమపి ప్రత్యక్షో న్యాయ్య ఇత్యాశంకాయామాహ భూమీతి. తిరోభవేదన్తర్హితో భవేత్ప్రాకృత చక్షుషా మనిర్వర్ణనీయా భవేదిత్యర్థః. అప్రాకృత చక్షుషామాచార్యపాదానాం తద్దర్శనస్య వ్యవహ్రియమాణత్వాత్ 16. మయ్యైవ ముద్రా ధారణాదిషు క్రియామాణేష్వపి త్వమేవ తేషాం గురుస్తత్వ్యపదేశ్యో భవసీత్యాహతథాపీతి. 17. ఇత్థమేకేషాం భగవచ్చిహ్నాధి ధారణం భగవత్కర్తృకమన్యేషామన్యకర్తృకం పరేషాం తదన్యకర్తృకమితి. తరతమ**

నీవంశస్థు లందరకును నీవ గురుండవు కాగలవు. (తక్కిన కార్యములన్నియు నీకర్తృ కంబులనుట.) ఇట్లు నేనే స్వయముగ నీ వ్యాపారముల జేయుటయు తటస్థించుచుండుటచే వైష్ణవమనునది విభిన్న కక్ష్యలలో విభజింపదగియున్నది. అట్లే సంక్షేపముగ వైష్ణవమును నాలుగువిధములుగ నీ క్రింది తీరున వివరించెదను. 17. పరాత్పరుడనగు నేనొక్కరుండనాది వైష్ణవుడనన బరగుచుంటిని (నేననుట యుపలక్షణంబనియు దాన ననన్త గరుడాదులు నట్టి వారలనియు నందును సర్వశేషియగుటచే తాను తచ్ఛబ్ద ముఖ్యవాచ్యుడనియు వెనుక జెప్పబడినది చూడనగు) నీసూత్రముచే సంస్కరింపబడిన వారలందరును ఆదివైష్ణవులనబడుదురు. (ఇచ్చటి సంస్కరింపబడుట యనునది యావత్సంస్కారసాధ్యమని పూర్వము చెప్పబడియుండుట నిట ననుసంధానము జేసికొనవలయును.) 18. వైఖానస సూత్రముకంటె భిన్నములగు నాపస్తంబాది సూత్రముల ననుష్ఠింపుచు

పంచసంస్కారసంయుక్తా వైష్ణవాస్త్వన్యసూత్రిణః
ముండముద్రాధరాస్సర్వే నామ్నాఽవాన్తర వైష్ణవాః 19

వైఖానసా మమ సుతా దాసాశ్చాన్యే మహీతలే
మత్పుత్రాణాం న చిహ్నాని దాసాశ్చిహ్నసమన్వితాః 20

అవిద్యో వా సువిద్యో వా వైఖానసకులోద్భవః
ఉద్ధరిష్యతి మల్లోకం మద్భక్తానపరానపి. 21

---

**భావనం భవాదఖండం వైష్ణవం భావం బహుధాభిద్యత ఇత్యాశంక్య తదవస్థాయా మిష్టాపత్తి మహలోక ఇతి. 19. అహమిత్యుపలక్షణం. అనన్తగరుడవిష్యక్సేన పితామహ విఖనసామష్టమాధ్యాయేఽ నాది వైష్ణవత్వస్య భగవతోక్తత్వాత్. ఏవకారేణ స్వస్మింస్తత్పదస్య ముఖ్యవృత్తిత్వం వా బోధ్యం. 20. ద్వాదశాపూర్ధ్వ పుండ్రాణి. మణిమాలాం గతే తథా. మన్నామకీర్తనం చైవ ధారయేద్వై స మోక్షభాక్. భుక్తికాలేజలోచ్చారే అశుద్ధైస్సహభాషణే. దుష్ప్రవేశేఽ పి శుద్ధస్స్యాత్పుష్టేకృత్వైవ మాలికాం. ఏవముక్తప్రకారేణ త్వద్వంశస్థాభవన్తుయే ఇతి సార్ధశ్లోకద్వయం తత్రానన్వితం మూలే కుహచిద్దృశ్యతే. అవిద్య ఇతి అయోగ్యో వేత్యత్ర ప్రాగేవ వ్యాఖ్యాతం. 20. ఉద్ధరిష్యత్యుత్తారయతి. మల్లోకం వైకుంఠం ప్రతి. అపరాన్**

---

పంచసంస్కారములు మొదలగు పంచరాత్రాది శాస్త్రోక్తదీక్షాదుల గలిగినవారలు వైష్ణవులనబడుదురు. (ఈ శబ్దము నిరుపపదమనుట) ముండముద్రాదుల ధరించువారలవాంతరవైష్ణవులు. 19. వైఖానసులు నా పుత్రులును అన్యులుదాసులు ననబడుచున్నారు. నాపుత్రులు నాదాస సాధారణ్యంబగు విహితములయిన చిహ్నములను (తాపాదులననుట) ధరింపరు. దాసులకు ప్రత్యేక చిహ్నములుగలవు (పుత్రచిహ్నములు దాసులకును కలుగుజాలవని భావము.) 20. విద్వాంసుడైనను విద్వాంసుడు కాకపోయినను వైఖానస వంశమందుదయించిన మాత్రమున నాతడు తాను

అశుచిర్వాప్యనాచారో జాత్యా విద్యాధమోஉపివా
మత్పాదోదకసేకాచ్చ మన్నివేదితభక్షణాత్. 22

.............................................
తస్య జన్మకృతం పాపం తూలరాశి మివానలః 23

తస్మాన్మదర్చనే దోషో నాస్తి సత్యం వదామి తే
సాధు సంరక్షణార్థాయ భూలోకే విఖనోమునే 24

**మద్భక్తానపి అనేనాచార్యముఖేన ప్రపత్తేర్గరీయస్త్వమనన్యార్హ రూపపురుష కారధర్మత్వం చ తస్మిన్ ప్రతిపాద్యత ఇతి బోధ్యం. కాకాసురవిభీషణాదీనాం ఘటకముఖేనైవ రామశరణాగతేః. కృతత్వస్య తదభావాద్రావణాదీనాం నష్టత్వస్య చ జ్ఞాపనాత్ 21. కథమన్యేஉ పి తీర్ణా భవేయురనాయాసేనేత్యాహాஉ శుచిరితి. మన్ని వేదితభక్షణాదిత్యనన్తరం నరః ప్రముచ్యతే పాపాన్మత్సాయుజ్యం చ గచ్ఛతీత్యర్థకం శ్లోకర్థం త్రటితం స్యాత్. 22. భగవత్ప్రసాదస్య భక్తాஉ నిష్ట నివారణేஉ**

తరించుట సిద్ధము జేసికొని నాభక్తుల నితరులను సైతమెందరినో తరింపజేయగలడు. 21. అశుచియైనను అనాచారరతుడయినను జాతిచేత గాని విద్యచేతగాని యధముడైనను నాపాదోదకమును ధరించుటచేతను నాకు నివేదితములగు బదార్థములను భుజియించుటచేతను ఆ నరుడు సమస్తపాపములనుండి విముక్తుడై కడపట నాసాయుజ్యమును గూడ బొందుచున్నాడు. 22. వానియొక్క జన్మజన్మాన్తరార్జితంబగు పాప సమూహమునంతను దావానలము తూలరాశినింబోలె (నాయనుగ్రహ మనునది) దహింప జేయుచున్నది. కావున నాభక్తుడగు వాని కెన్నడు నెట్టికొరతయును లేదు. 23. కావున నాయర్చనము సేయుటయందు నీవు భయపడదగిన యెట్టిలోపమును గలుగదు. (ఇయ్యది ప్రపంచోప కారంబనుట) 24. సాధువులరక్షించుటకై భూలోకమందు శ్రీభూసమే

అవతారం కరిష్యామి భూమ్యా లక్ష్మ్యా సమన్వితః
పుత్రాఽద్యైవ మయాఽదిష్టో భృగ్వాద్యైర్మునిభిస్సహ 25

విఖ్యాతం నైమిశారణ్యముత్తమం తపసః ఫలం
భూలోకే వర్తతే యత్ర తత్ర సత్వం సమావిశ 26

తత్రాహమంశభాగేన నరనారాయణావృషీ
అవతారం కరిష్యామి తత్ర మామర్చయ ప్రియ 27

**నల సత్వముదాహరణముఖేన ద్రఢయతి. తస్యేతి అనల ఇత్యనన్తరం మన్త్రసాదో దహత్యాశు మన్త్రియస్య నభిస్తతః ఇత్యర్థకం శ్లోకార్థం త్రుటితం స్యాత్. 23. తస్మాత్సర్వలోకాత్తారకత్వాద్ధేతోః. దోషస్త్వయా స్వకర్మలోపసంభవాదినా ఽపాదితః 24. 25. సంప్రతి కర్తవ్యమాహ పుత్రేతి ఇదం సంబుద్ధిః. తపస ఉత్తమం శ్రేష్ఠం. యోగ్యమిత్యర్థః. వివిక్తత్వపుణ్యత్వాదివేతి భావః. ఫలం ఫలదం ఈప్సితార్థద మిత్యర్థః 26.27. తత్ర భూమ్యాం. నారాయణపరాయణో వసేతి శేషః. 28. కర్తవ్యం**

తుండనయి నేనవతరించుచున్నాను. 25. ఓ పుత్రశ్రేష్ఠమా! నాయాజ్ఞను వహించినవాడవయి నీ విపుడే నీ యనుచరులగు భృగ్వాది మునీంద్రులతో గూడి భూలోకమందు విఖ్యాతిగాంచినట్టియు తపస్సు నాచరించుటకు సర్వోత్తమ మైనట్టియు ఉచితమైనదగుటచేతనే ఫలప్రదమైనట్టియు నైమిశారణ్యమును విభవావతారంబుతోడ ప్రవేశింపుము. 26. నేను ఆ యా లోకమందే నైమిశారణ్యమునందు నాయంశముచే నరనారాయణ స్వరూపముల ధరియించి విభవావతారంబున నవతరించ బోవుచున్నాను. ఓ కుమారా! నీవు నన్నప్పుడచట నర్చించుము. 27. నాకును బ్రియతమం బగు నైమిశారణ్యమునందు నాయాజ్ఞను భావింపుచు (భూలోకవాసంబుచే ననవధానము చెందకుండననుట) నీకు భృత్యులగు ననేకులగు మహర్షి పుంగవులచేతను ప్రభువులచేతను లోకంబులచేతను పూజింపబడుచు.

మత్ప్రియే నైమిశే రమ్యే మదాజ్ఞాం పాలయంత్సదా
భృత్యైశ్చ పూజితో నిత్యం నారాయణపరాయణః **28**

శిష్యైశ్చ సహ కర్తవ్యం సూత్రం లోకహితం మహత్
దైవికం మానుషం చైవ సూచితం సఫలీకురు **29**

అర్చా విగ్రహరూపేణ యత్రయత్ర వసామ్యహం
త్వత్సూత్రిణస్తత్ర తత్రమునే మామర్చయన్తుతే **30**

త్వత్సూత్రిణాంచ సర్వేషాం సదా మత్కృతకర్మణాం
మదాజ్ఞాపాలకానాం చ పునర్జన్మనవిద్యతే. **31**

---

**త్వయేత్యాక్షిప్యతే. మమావతారాత్ప్రాగేవేతి భావః యతస్సర్వత్ర తదర్చనం కర్తుం కుశలానాం శిక్షితవ్యత్వావశ్యం భావాత్. 29. 30. తత్సూత్రిణాం భగవదారాధకత్వా దపునరావృత్తిం స్వయమనుజానీతే త్వదితి. 31. 34. విఖనసో విభవావతారేణ**

---

నిరంతరము నారాయణపరాయణుండవయి నివసింపుము. 28. ఓ కుమారా! నీ శిష్యులతో జేరి నాచే పూర్వముపదేశింపబడిన రీతిని లోకహితార్థమై దైవిక మానుష రూపమగు నుభయకర్మ ప్రతిపాదకంబగు సూత్రంబును బ్రణయనముసేయుము. 29. అర్చావిగ్రహుండనయి నేను భూలోకమందెచ్చటెచ్చట నవతరింప బోవుచుంటినో యచ్చటచ్చట నీ సూత్రము నధ్యయనము జేసిన నీ సూత్రజ్ఞులే నన్నారాధనము సేయుచుండ వలయును (కావున నాయవతారమునకు ముందే యర్చకులను నీవు సిద్ధము చేసి యుంచవలయుననుట) 30. నాచే చేయబడిన కర్మలు గలవారలగుటచే నీ సూత్రజ్ఞుల కందరకును నా యాజ్ఞాపరిపాలకులగుటచే పునరావృత్తిరహితమగు నుత్తమపదమును నేనొసంగెదను. 31. ఇట్లు గర్భమందే వారలను వైష్ణవులజేసి యసంశయముగ నుత్తమలోక ప్రాపణము వరకును వారల గాపాడెదనని నేనభయంబిచ్చుచుంటిని. గావున నీవీ

అభీతస్త్వం మహాభాగ విఖనోమునిపుంగవ
భృగ్వాదిమునిభిస్సాకం మదారాధనకృద్భవ 32
(మచ్చరిత్రతయా సత్యమపచారో న విద్యతే)

ఇత్యుక్తే దేవదేవేశే విఖనా మునిపుంగవః
సత్యవాక్యేన సంతుష్టస్తదాజ్ఞాం శిరసా వహన్ 33

ప్రదక్షిణం తదాచక్రే శిష్యైరేతైస్సమావృతః
భగవన్తం ప్రణమ్యాథ నైమిశం ప్రవివేశ హ. 34

---

**నైమిశప్రవేశకాలమాహ స్వాయంభువేతి యుగాదావాద్యే యుగే సింహ లగ్నేచ్చేతి పాఠః. యథా మదీయే ఆచార్యస్తవే ఔత్సుక్యాదవధార్య మూర్ధని నిజే మాలావివాజ్ఞాం గురోరానర్చ్చీదవతీర్య నైమిశవనే యశ్శాస్త్ర సిద్ధా ధ్వనా. వేదానాం వ్యసనాదివ స్వవిహితే ప్రాచీనతాం శిక్షితుం సూత్రే వక్తవిపర్యయాన్మునివరో దోద్యోతి వైఖానసః ఇతి. తథా ఆర్తిస్తవమాలికాయాం శిఖరిణీస్తవే సమాలక్ష్యా లీఢం త్రిభువనమరా లోక్తిజటిలోద్భవాభిర్మా యాభిర్జనని పరమే బ్రహ్మణీహరౌ, దయాదీనాయాస్తే విఖనస వినిర్మాపణ విధాపనాబాధం వందేమహి పురుషకారం బహుతిథం ఇతి తథా తత్రైవ వియోగినీస్తవే. సకలీకృతతత్త్వమశ్మని ప్రకటీకర్తు మసో ష్టయం. భవాన్, ఉరసా విఖనోమునిం హరే పర సాయుజ్యకృతే**

---

యభయదానమునందు వినమ్రుడవై యోమునిసత్తమా! నీ పుత్రులగు భృగ్వాదులను సైతము వెంటనిడికొని నాయారాధన పరుడవుగమ్ము. 32. ఇట్లని భగవానుని యనుమతిని వడసి విఖనసుండును భగవానుని సత్య వాక్యముచే సంతుష్టాంతరంగుడగుచు తదాజ్ఞను శిరసావహించి స్వశిష్య పరివృతుండై దేవదేవునకు బ్రదక్షిణప్రణామములుజేసి నైమిశారణ్యమును బ్రవేశించెను. 34. స్వాయంభువమనువు నొక్కకాలమందు కృతయుగాదిని శుక్లనామసంవత్సరమున శ్రావణమాసములో శ్రవణనక్షత్రయుక్త

స్వాయంభువమనోః కాలే యుగాదౌ శుక్లవత్సరే
శ్రవణే శ్రావణే శుక్ల పూర్ణిమా సోమవాసరే 35
సింహలగ్నేన సంయుక్తే విఖనాః ప్రాప నైమిశం. 36
నైమిశే నిమిషక్షేత్రే శిష్యైశ్చ సహితో మునిః
వైఖానసస్సహర్షేణ సూత్రం కర్తుం ప్రచక్రమే 37

**భజామహ' ఇతి తథా మంగలాశాసనస్తవమాలికాయాం రామస్తుతౌ, అపగత నయ పద్యాముద్ధిర్ధీర్ఘర్ధరిత్రీ మస్సృజదమలవిద్యా సన్నిషద్యాం మునీన్ద్రం విఖనసమ ఘసాతం భవ్యధర్మాలినీశం కలయతు కుశలం నః కోఽపి ధామాయనీయ' ఇతి. 36. విఖనసా సూత్రప్రణయనమాహ నైమిశ ఇతి. నైమిశే ఽ నిమిషక్షేత్ర ఇతి భగవాన్‌పరాశరోఽపి. బ్రహ్మణా నిసృష్టస్య మనోమయస్య నేమిశ్శీర్యతే కుంఠీభవతి యత్ర తం నేమిశం నేమిశమేవ నైమిశం తథా చ వాయవీయే ఏతన్మనోమయం చక్రం మయా యత్ర విసృజ్యతే యత్రాస్యశీర్యతే నేమిస్తద్దేశ స్తపస్సశ్శుభః. ఇత్యుక్త్వా సూర్యసంకాశం చక్రం సృష్ట్వా మనోమయం, ప్రణిపత్య మహాదేవీం విససర్జ పితామహః, తేఽపి పృష్టతరావిప్రాః ప్రణమ్య జగతాం ప్రభుం ప్రయయుస్తత్ర చక్రస్య యత్ర నేమిర్వ్యశీర్యత తద్వనంతేన విఖ్యాతం నైమిశం మునిపూజితమితి. నైమిష ఇతి పాఠే వరాహపురాణోక్తం ద్రష్టవ్యం తథా హి గౌరముఖమృషిం ప్రతి భగవద్వాక్యం ఏవం కృత్వా తతో దేవో మునిం గౌరముఖం తథా. ఉవాచ నిమిషేణేదం నిహతం దానవం బలం. అరణ్యేఽస్మింస్తత**

పూర్ణిమాదివసముతో గూడిన యిందు వాసరము నాడు సింహలగ్నమందు శ్రీ విఖనోమునీంద్రులు నైమిశారణ్యమునందవతరించిరి. శ్రీ విఖనస మహాగురవే సపరివారాయనమః 36. వైష్ణవ క్షేత్రంబని ప్రసిద్ధిజెందిన నైమిశారణ్యమందు శిష్యజనపరివృతుండై విఖనసుడు హర్షయుక్తుడై శ్రీసూత్రప్రణయనము జేయనారంభించెను. 37. అట్లే విఖనసునిచే నిషేకాది

వైఖానసేన మునినా ద్వాత్రింశత్ప్రశ్నసంఖ్యయా
నిషేకాదిశ్మశానాన్తం మానుషం కర్మ సూచితం 38

సూత్రం విఖనసా ప్రోక్తం సార్ధకోటి ప్రమాణకం
కర్షణాద్యుత్సవాన్తం దైవికం తేన సూచితం 39

**స్త్వేతన్నైమిషారణ్యసంజ్ఞితం. భవిష్యతి యథార్థం వై బ్రాహ్మణానాం విశేషక మితి అనిమిషశ్శ్రీవిష్ణుః అలుప్తదృష్టిత్వాత్ తస్య క్షేత్రే. ఇతి తథా. కలిమాగతాయాజ్ఞాయ క్షేత్రేఽ స్మిన్వైష్ణవే వయమిత్యస్మిన్నేవాధ్యాయ ఇతి తత్రవ్యాఖ్యానే పరిదృశ్యతే. 37.**

**విఖనసా ప్రణీతం సూత్రం గణయతి ద్వాత్రింశదితి. నిషేకాదిశ్మశానాన్తం స్మార్తం శ్రౌతం ధర్మంచ సూత్రితం. తత్ప్రశ్నానుబంధినశ్చతురో మంత్రప్రశ్నానపి సమాచకలదితి భావః. 38. సూత్రితమితి దైవికమిత్యనేన విశేష్యతే. పూర్వసూత్రవద్దైవికమపి సూత్రం కర్షణాద్యుత్సవాన్తం సార్ధకోటి గ్రంథజాతం విఖనసా ప్రోక్తమిత్వన్వయః, ఏతచ్చ పూర్వవత్తదనుబంధి స్వసంకలిత మంత్ర ప్రశ్నానాం చతుర్ణామప్యుపలక్షణం. శ్రౌతసూత్రస్య తు సుగమస్సార్వజనీనః పన్థాః ఉత్సవాన్తమిత్యుపలక్షణం ప్రాయశ్చిత్తస్యాపీతి ప్రాగుక్తం. 39. తదేతద్దైవికం**

శ్మశానాన్త కర్మలను ప్రతిపాదించునట్టి శ్రౌతస్మార్త ధర్మసూత్రములు గల మానుషసూత్రము ముప్పదిరెండు ప్రశ్నలలో పరిపూర్ణముగ జెప్పబడియె. (ఇయ్యది శారీరమంత్రప్రశ్న చతుష్టయంబున కుపలక్షణము) 38. మరియు నిట్లే కర్షణాద్యుత్సవాంతంబగు దైవిక కర్మయు సార్థకోటి (నూటయేబదిలక్షల) గ్రంథముగ విఖనసునిచే జెప్పబడియె. (ఇయ్యది దైవిక మంత్రప్రశ్న చతుష్టయమునకుపలక్షణము. మంత్రములు దృష్టములు కాదగును.) 39. ఈ సూత్రమును గురుశ్రేష్ఠుడగు విఖనసునివలన నుపదేశింపబడిన వారలమై కాశ్యపుడు అత్రి. నేను (మరీచి) భృగువునను నీనలువురు ఋషులచే సంక్షేపముగ నాలుగులక్షల గ్రంథముగ జేయబడి యిప్పుడు

గురోర్ముఖాచ్చ సంగృహ్య తత్సర్వం సముదాహృతం
కాశ్యపేనాత్రిణా చైవ మయా చ భృగుణా తథా 40

చతుర్లక్షప్రమాణేన సంక్షిప్య ప్రోచ్యతేஉ ధునా
తత్క్రమంచ ప్రవక్ష్యామి శ్రుణుధ్వం మునిసత్తమాః 41

జయానందం చ సంజ్ఞానం వీరం చ విజయం తథా
విజితం విమలం కల్పం మయైవం సంహితాష్టకం 42

**సూత్రమతిగభీరమితి కృత్వా భగవదంతరంగ శిష్యైస్సబ్రహ్మచారిభిరస్మాభిశ్చతుర్భి స్సంక్షేపః కృత ఇత్యాహ గురోరితి. గురోర్విఖనసః తత్సర్వం సముదాహృతమితి తస్మిన్ మహతి విస్తృతే గ్రంధేన కోஉ ప్యంశోర్నానూదితో హాపిత ఇతి భావః కాశ్యపేనేతి. సంక్షేపకర్తృణాం నామాని చత్వారి. 40. సంక్షిప్తగ్రంధగణనమాహ చాతుర్లక్షేతి. చాతుర్లక్షపరిమితం గ్రంథం చతుర్షుమహర్షిషు విభజతే తత్క్రమితి. 41. జయమానందం చ జయానందం జయానన్ద' ఇత్యపి పాఠః. సంజ్ఞానం, వీరం, విజయం, విజితం, విమలం, కల్పమిత్యష్టౌ సంహితాస్సంహితాష్టకం లక్షోపరి చతురశీతిసహస్ర గ్రంథం (1,84,000) మయా మరీచినా కృతం. జయసంహి**

మీకుపదేశింపబడుచున్నదని యెరుంగదగినది. (నూటయేబది లక్షల గ్రంథము దురారక్షంబని యెంచియు దుర్గ్రహంబని తెలిసియు నందలి తత్త్వమును కొంచెమేని విడువక మాస్వవచనంబులచే నీ నాలుగు లక్షల గ్రంథమును జెప్పితిమని భావము) 40. జయము, ఆనందము, సంజ్ఞానము, వీరము, విజయము, విజితము, విమలము, కల్పము నను నీయెనిమిది సంహితలను లక్షయెనుబది నాలుగువేలు సంఖ్యగల గ్రంథముగ నాచే జెప్పబడినది. (జయసంహితకే యాదిసంహిత యనియు నామాంతరము కల్పమనిన విమానార్చనకల్పమని యర్థము. నామైకదేశ గ్రహణంబుచే నామగ్రహణమని సిద్ధాన్తముతీరున నిదియే కల్పశబ్దార్థము) 42. ఖిలము,

చతురశీతిసాహస్రం లక్షోపరికృతం తథా
ఖిలం ఖిలాఽధికారం చ పురాధికరణం తథా. 43

వాసాధికరణం చైవ హ్యర్చాధికరణం తథా
మానాధికరణం చైవ క్రియాధికరణాహ్వయం 44

నిరుక్తం చ ప్రకీర్ణంచ యజ్ఞాధికరణం తథా
భృగుణా చ చతుష్షష్టి సహస్రం సముదాహృతం 45

---

**తాయా ఏవాదిసంహితేత్యపి పర్యాయః కల్పమితి విమానార్చనకల్పముచ్యతే. ఏతాస్సర్వా అష్టాసంహితాశబ్దాభిహితా భవన్తి. 42. భృగుప్రోక్తం గ్రంథమాహ ఖిలమితి. ఖిలం, ఖిలాధికారం, పురాధికారం, వాసాధికారం, అర్చాధికారం, మానాధికారం, క్రియాధికారం, నిరుక్తాధికారం, ప్రకీర్ణాధికారం, యజ్ఞాధికారమితి దశగ్రంథాన్ భృగుః ప్రణినాయేతి శేషః. ఖిలమేవ పురాతంత్రమితి వ్యవహ్రియతే అత్రవక్తవ్యం మరీచిప్రోక్తే విమానార్చనకల్పే శాస్త్రరహస్యపటలే ప్రతిపాదితమితి విశేషస్తతోఽనుసంధేయః అధికార ఏవాధికరణం అధికారశబ్దస్త్వేన ప్రచురః ప్రయోగోఽత్ర భార్గవేషు గ్రంధేషు దృశ్యతే, తత్సంఖ్యాచ చతుష్షష్టిసహస్రం (64000) 45. తతోఽత్రి ప్రోక్తం గ్రంథమాహా, పూర్వంతం త్రేతి. పూర్వ తంత్రం విష్ణుతన్త్ర ముత్తరతన్త్రం మహాతన్త్రమితి తంత్రచతుష్టయం చతురో**

---

ఖిలాధికారము, పురాధికారము, వాసాధికారము, అర్చాధికారము, మానాధికారము, క్రియాధికారము, నిరుక్తాధికారము, ప్రకీర్ణాధికారము, యజ్ఞాధికారము నను నీపదియధికారములును భృగువుచే యరువది నాలుగువేల గ్రంథముగ జెప్పబడినది. (మొదటిదగు ఖిలమునే పురాతంత్రమనియు వ్యవహరించుట సంప్రదాయము) 45. పూర్వతంత్రము, విష్ణుతంత్రము, ఉత్తరతంత్రము, మహాతంత్రము నను నీ నాలుగు తంత్రములును అత్రిచే యెనుబది యెనిమిది వేల గ్రంథముగ చెప్పబడినది.

పూర్వతంత్రాహ్వయం చైవ విష్ణుతన్త్రమతః పరం
ఉత్తరాఖ్యం మహాతంత్రం ప్రోక్తం తంత్ర చతుష్టయం
అష్టాశీతిసహస్రంతు గ్రంథానామత్రిణా తథా 46

సత్యకాండం కర్మకాండం జ్ఞానకాండాహ్వయం మహత్
చతుష్షష్టిసహస్రం తు గ్రంథం ప్రోవాచ కాశ్యపః 47

అష్టావింశతిసాహస్రం కాశ్యపేనాऽధికం కృతం
ఏషాం చతుర్విధానాం తు మూలం తత్సూత్రముచ్యతే 48

---

**గ్రంథానత్రిరుక్తవాన్ తత్రాప్యధికరణశబ్ద వ్యవహారో దృశ్యతే సమూర్తార్చనాధికరణ మితి యథా. ఏవంచ తంత్రమధికరణమితి ద్విధా తత్ర వ్యహారః. తత్సంఖ్యా చాష్టాశీతిసహస్రం (88000) 46. తతః కశ్యపప్రోక్త గ్రంథమాహ సత్యకాండమితి సత్యకాండం, కర్మకాండం, జ్ఞానకాండమితి కాండత్రయం త్రీన్ గ్రంథాన్ కాశ్యపోऽ బ్రవీత్. మహదితి సనాతనం కాండముచ్యత ఇతి కేచిత్. జ్ఞానకాండస్యైవ సనాతనకాండ ఇతి పర్యాయ ఇత్యపరే. తత్సంఖ్యా చతుష్షష్టిసహస్రం (64000) 47. అతః పరమష్టావింశతి సహస్ర గ్రంథం కాశ్యపేనాధికం కృతం చతుర్లక్షగ్రంథా దిత్థం విభక్తాదర్వాగితి భావః (28000) ఇదమేవ సనాతనం కాండం స్యాదితి సంప్రదాయః తథాऽర్చాప్రకరణ మిత్యపి సనాతనకాండస్య తత్ర తత్ర భాష్యాదిషు**

---

(పూర్వతంత్రమునే సమూర్తార్చనాధికరణమనియు వ్యవహరించుట సంప్రదాయము). 46. సత్యకాండము, కర్మకాండము, జ్ఞానకాండము, నను నీమూడుకాండములను కశ్యపునిచే నరువది నాలుగువేల గ్రంథముగ జెప్పబడినది. (సత్యకాండమునే కొందరు సనాతనకాండ మనియు తలచెదరు. 47. ఈ యరువది నాలుగువేల గ్రంథము మాత్రమే గాక వేరుగ నిరువది యెనిమిదివేల గ్రంథమును కశ్యపుడు రచియించెను. ఇయ్యది పైజెప్పిన చతుర్లక్ష పరిమిత గ్రంథము కంటె వేరైనది గావున అధికముగనని

క్వచిత్కాలానన్తరే విష్ణుర్నరనారాయణావృషీ
బదరీషండమాసాద్య లోకరక్షాం చకార హ 49

తస్యాఽవతారం జ్ఞాత్వా తు విఖనా మునిపుంగవః
తత్ర గత్వా జగన్నాథం నరనారాయణాత్మకం 50

ప్రణమ్య శిరసా భూమౌ శ్రీవిష్ణోరాజ్ఞయా మునిః
ఆరాధనం తదాచక్రే యదర్థమవతారితః 51

**బహుశ ఉదాహృతత్వం చ ప్రసిద్ధం. 48. ఏషాం చతుర్విధానాం, సంహితాఽధికార, తంత్ర, కాండ, శబ్దితానాం గ్రంథ విశేషాణానాం సర్వేషామపి మూలం తస్యగురోర్విఖనసస్సూత్రం ప్రాగుక్తం సార్ధకోటి ప్రమాణకమేవేత్యాహైతేషామితి. 48. అథ భగవదవతారమాహ క్వచిదితి. క్వచిత్ ఏతత్సూత్రశాస్త్రాదికం ప్రణీయ సర్వత్ర భూమ్యామస్య మార్గస్య సుష్ఠుప్రతిష్ఠాపనా దనన్తరం బదరీషండమితి. అయం భగవతోఽర్చారూపేణావతీర్ణస్య ప్రథమావాసః. 49. 51. అతస్సర్వత్ర భూమ్యాం**

జెప్పబడినదని భావము. (దీనినే సనాతన కాండమని పిలుచుట సంప్రదాయ శిష్టమై యున్నది. దీని యందర్చావిధానంబును సనాతన పదార్థవిచారంబును జేయబడి యుండనోపును. ఈ సనాతనకాండముయొక్క సత్తాజ్ఞానము గూడ భాష్యకారోదాహరణంబు మూలము నను సంప్రదాయము వలనను సిద్ధము) ఈ నాలుగు విధంబగు గ్రంధజాతంబునకును మూలము. విఖనసప్రోక్తమగు సార్ధకోటి ప్రమాణంబగు శ్రీశాస్త్రమే అయి యున్నది. 48. ఇట్లు సూత్రప్రణయనము జేయబడి వ్యాప్తిచెందిన వెనుక నొకానొక శుభకాలమందు లోకరక్షాపరుండగు విష్ణుదేవుడు నరనారాయణరూపియై భూలోకమునందవతరించిన వాడాయెను. శ్రీమతే నారాయణాయనమః, 49. ఇట్లు భగవానుడవతరించిన రహస్యంబెరింగిన విఖనసుండును బదరికారణ్యమునకుజని నారాయణ స్వరూపియగు జగన్నాధునిజేరి సాష్టాంగదండ ప్రణామంబులాచరించి మరల భగవానుని యనుమతింగొని

తదా ప్రభృతి దేవేశో లోకసంరక్షణాయ వై
యత్ర యత్రైవ భూమ్యాంతు? అర్చారూపేణ విద్యతే 52

తత్ర తత్రత్యభూపేన చానునీతా స్తదాజ్ఞాయా
వయం వైఖానసా విప్రాః పుత్రపౌత్రాదిభిస్సహ 53

ఆరాధయమో లక్ష్మీశమాచార్యానుగ్రహాత్తథా
శ్రీపుండ్రాఖ్యం మహాగ్రామం సంప్రాప్య తదనన్తరం 54

చోళభూపేన చానీతా ధార్మికేణ మహాత్మనా
స్థాపితాశ్చ భవిష్యన్తి విస్తృతా విష్ణుపూజకాః 55

**భగవతోఽ ర్చారూపేణావిర్భావమాహ తదేతి. యత్ర యత్రావిర్భావో బింబాదిషు భగవతాఽ నుమన్యతే తత్ర తత్ర తత్ప్రతిష్ఠాత్రా యజమానేన భగవదుద్బోధితేన వయం విఖనసశ్శిష్యాః ప్రశిష్యాశ్చ తత్ర భగవన్తమారాధితుమాహూతా ఆనీతాశ్చ వర్తామహ ఇతి భావః. తదాజ్ఞయా భగవదాజ్ఞయా. 53. తతః ప్రభృతి కైంకర్య వృద్ధిమాహ వయమితి. 54. ఇత్థం వృత్తం వర్తమానం చోక్త్వా ప్రసంగాదేష్యత్కథాం ప్రస్తౌతి శ్రీపుండ్రేతి కోఽ యంగ్రామ ఇతి చారిత్రకం ప్రమాణం మృగ్యతే. 55.**

యారాధనము జేసిన వాడాయెను, తానే యారాధన కైంకర్యమును జేయనవతరించెనో విఖనసుడా ప్రయోజనమును నిర్వర్తించి కృతకృత్యు డాయెను. 51. ఆ నాటనుండియు లోకరక్షణార్థమై భగవానుడెచ్చట నర్చారూపియై యావిర్భవించుచుండునో అచ్చటచ్చట యజమానులగు ప్రభువులచే నాయాస్థలములకు సమర్యాదముగ దొడ్కొని పోబడి మేమందరము పుత్రపౌత్రాదులతో గూడి యాచార్యానుగ్రహమును నమ్మినవారమై యాశ్రియఃపతి నారాధింపుచు వచ్చుచుంటిమి. 54. క్రమముగ నిక భావికాలమందు శ్రీపుండ్రమను నొక గ్రామమందలి యర్చక కుటుంబము అచ్చటి చోలప్రభువుచే యాదరింపబడి యాతనిచే

ఏష వః కథితో విప్రా అస్మదాచార్యసంభవః
యశ్శృణోతి పఠన్వాపి సయాతి పరమాం గతి. 56

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
విఖనసోవిభవాఽవతార కథనం నామ సప్తదశోఽధ్యాయః

**అథైతదాఖ్యానక కథనస్య ఫలకథనేన ప్రకృతముపసంహరత్యేతదితి, పరమాంగతిం చ ప్రాప్నోతి. న కేవలం చరిత్రాన్తరాదిభ్య ఇవ కలికల్మషనాశనమైహిక ఫలలాభమాత్ర మిత్యాద్యేవేతి భావః. 56. తథా మదీయే ఆచార్యస్తవే. యో భృగ్వత్రిమరీచి కశ్యపముఖాం శాస్త్రప్రతిష్ఠాపికాం. లక్ష్మీకృత్య పరంపరాం చ కథలక్ష్మీశపూజా విధిం. అద్వైతం చిదచిత్ప్రకారకతనావాఖ్యాపయద్బ్రహ్మణో నిర్వాణైక నికేతనం విజయతే. యోగీస వైఖానసః ఇతి అత్ర భగవద్విఖనస్సంవాదశేషః. విఖనసో విభవావతార శ్రీశాస్త్ర ప్రణయనం తత్ప్రమాణం భగవతోఽర్చారూపేణావతరణమిత్యంశాః ప్రతిపాదితాః ఆహత్య శ్లోకానాం సంఖ్యా సార్ధషట్పంచాశత్ త్రుటితస్సార్ధశ్లోకో గ్రథితః కుండలీకృతశ్లోకో న గణితః.**

**సప్తదశాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా**

నిర్మింపబడిన వసతులుగలిగి దేశమంతటను వ్యాప్తమై భగవత్కైంకర్యమును వృద్ధిచేయు చుండగలదు. 55. ఓ బ్రాహ్మణోత్తములారా! ఈ విధమున మనయాచార్యుని యుత్పత్తి విస్తరము నెరిగించితిని. దీనినెవ్వరు శ్రద్ధాభక్తియుక్తులరై వినుటయు చదువుటయు నెద్దాని గాని యాచరింతురో వారలు పరమపదమును బొందుచుచున్నారు. 56.

**ఇది యార్షమగు శ్రీవైఖానసశాస్త్రమున మరీచిప్రోక్తమగు నానంద సంహితయందు విఖనసుని విభవావతారంబును, శ్రీసూత్రశాస్త్రప్రణయ నంబును శాస్త్రప్రవర్తన కథనంబును ఋషిచతుష్టయంబుచే దత్సంక్షేపం బును భగవానుని యర్చావతార ప్రకారంబును నను నంశములుగల పదునేడవ యధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సంపూర్ణం.**

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 18. అథాఽష్టాదశోఽధ్యాయః

భగవదర్చనే విఖనసో ముఖ్యాధికారిత్వమ్

అతఃపరం ప్రవక్ష్యామి వైఖానసవిభూషణం
భగవద్దేవ సంవాదం శ్రుణుధ్వం మునిసత్తమాః 1

---

**సంస్కృతవ్యాఖ్యా**

**ఇయతా గ్రంథేన విఖనసో భూమ్యామావిర్భావముక్త్వా తతః పరమధ్యాయ త్రయేణ తస్యైవ మహిమానం స్తౌత్యత ఇతి. వైఖానస విభూషణం, విఖనసో మాహాత్మ్యం, భగవద్దేవ సంవాదం సంవాదరూపమితి తద్విశేషణం, తత్సంవాద సముత్థితత్వాత్. భగవాన్ విష్ణుర్దేవా ఉత్తరత్ర ప్రతిపాద్యమానాస్తత్ర సంవాద ప్రతియోగినః. ఉక్తం పూర్వాఽధ్యాయే విఖనసో నైమిశ ఆవిర్భావః నైమిశం హి మర్త్యప్రాప్యం తథా భగవతా చోక్తం "భూలోకేఽవతరామ్యహ" మిత్యూర్ధ్వలోకం**

---

ఆంధ్రతాత్పర్యం

పూర్వాధ్యాయంబుచే శ్రీవిఖనోమునీంద్రుని మహీమండల మందలి యవతార విశేషమును జెప్పి యావల మూడధ్యాయములలో నా మహనీయుని మహత్త్వమునే యుపదేశించుటకై యుపక్రమించుచున్నారు. ఓ ముని శ్రేష్ఠులారా! భగవానునకును దేవతలకును జరిగినట్టి సంవాదరూపమున నిశ్చయింపబడిన విఖనసుని మాహాత్మ్యమును వైఖానస విభూషణమను పేరిట నిప్పుడు చెప్పుచున్నాను. సావధాన మనస్కులరై వినుండు (అని మరీచి మహర్షి చెప్పుచున్నారు). 1. సృష్టికార్యంబెల్ల

క్వచిత్కాలాన్తరే దేవా విష్ణుపూజాకృతోద్యమాః
విష్ణులోకం యయుస్సర్వే స్వస్వదోషాఽపనుత్తయే 2

బ్రహ్మా త్రిశూలపాణిశ్చ పార్వతీ చ సరస్వతీ
నాగా విద్యాధరాశ్చైవ యక్షగన్ధర్వకిన్నరాః 3

**నాకం విహాయ భగవతా భూమ్యామవతార ప్రకారో దేవైర్విచికిత్సిత ఇతి భగవతా దేవానాం సమాగమస్సంపద్యతే. 1. అత ఉచ్యతే క్వచిత్కాలాఽన్తర ఇతి. విష్ణుపూజాయాం విష్ణుపూజాకరణే కృతోద్యమా లబ్ధోత్కంఠాః. అనేన స్పష్టీక్రియతేన తేషాం దేవానాం స్పర్ధాలుతా భూలోకలోక ఇతి. భువి తు మర్త్యానాం సర్వేషాం భగవదారాధనసంపన్నేన పుణ్యేనోత్తమలోకప్రాప్తిం పశ్యమానానాం తేషా మనీర్ష్యాలుతా పరమాశ్చర్య స్థానం. అస్తి చాఽత్ర హేతుర్యదేతే భగవదారాధనేన సంసారాన్ముచ్యమానాః పుణ్యకృతో మర్త్యాస్స్వారాజ్యసుఖాన్యనా కాంక్షమాణాః పరమం పదముదీక్షన్తే తత్తేషాం స్వర్లోకవాసినాం దేవానాం న తైస్స్వారాజ్యేఽ**

క్రమముగ జరిగిన వెనుక కాలాంతరమున నొకప్పుడు విష్ణునారాధించుట యందు కృతోత్సాహులగు దేవతలందరును తమతమదోషముల నుండి విముక్తులరగుటకు విష్ణులోకమునకు బోయిరి. 2. ఇచ్చటి విశేషార్థము. విఖనసుడు భగవదాజ్ఞం గైకొని నైమిశమందా విర్భవించెను. ఊర్ధ్వలోకమగు నాకమును విడిచి మధ్యలోకమగు మర్త్యలోకమందు భగవానుని యవతారమునకు గత మెయ్యది యను చింతాపరులైనట్టి దేవతలు క్షీరసాగరమున కేగుట తటస్థించెను. దాననే కాలాన్తరమందనుటయు సంగత మగుచున్నది. 'విష్ణుపూజాకృతోద్యమాః' అనుటచే వారలు భూలోకమునందీర్ష్యాళువులు గాక కేవలతత్త్వబుభుత్సచేతనే భగవానుని జేరబోయిరనుటయు తెలియుచున్నది. భూలోకమందలి మర్త్యులకు భగవదారాధనముచే సంపాదింపబడిన పుణ్యవిశేషముచే ఉత్తమలోకప్రాప్తి గలుగుటయందు దేవతలకీర్ష్య జనింపకుండుటయు మిక్కిలి

సిద్ధ చంద్ర సునందాద్యా అష్టదిక్పాలకాస్సహః
వసవో ద్వాదశాఽ దిత్యా రుద్రా ఏకాదశాఽ పరే 4

సప్తర్షయశ్చ బ్రహ్మాణో మనవశ్చ చతుర్దశం
నవగ్రహాశ్చాఽ ప్సరసశ్శచీ సగజవాహనః 5

**ంశభాగితా నవోపరాధ ఇతి, కించాఽ పరో లాభస్స్వపదస్య నిస్సపత్నాఽ ను భూతిరితి. అథాఽ పి విష్ణుపూజామహిమానం స్మారం స్మారముద్భ్రాంతైస్తై స్సంభూయాఽ పి సమాగతమితి భావః. స్వస్వదోషాణామపనుత్తయే పరిహారాయ, దోషప్రకారో దిఙ్మాత్రముత్తరత్ర వక్ష్యతి. అథవా దోషస్సంభావ్యమానో మదమాత్సర్యాదిః, ఉత్తరత్రకోవా తేషాం మహాన్ దోష ఇతి తైః పృష్టత్వాత్. కే తే దేవాస్సమాగతా ఇత్యాహ బ్రహ్మేతి. బ్రహ్మా చ శూలపాణిశ్చేత్యపి పాఠః. అనేన త్రిమూర్తిసామ్యప్రతీతినిరాసో భగవతః పారమైశ్వర్య ఖ్యాపనం చ సిద్ధ్యతి. బ్రహ్మా చతుర్ముఖస్త్రిశూలపాణిశ్శివః. "బ్రహ్మా శివశ్చ"తమఖః పరమస్స్వరాడిత్యేతేఽ పి**

యాశ్చర్యావహమైనదని యనదగును. ఐనను అందుకు తగిన హేతువుగూడ యుండి యున్నది. భగవదారాధనము వలన సంసారమునుండి విముక్తులగు మనుజులు స్వర్లోక సౌఖ్యముల నెంతమాత్ర మిచ్ఛయింపక పరమపదమునే వారలభినందించు చుండుటచే వారలతో స్వర్లోకవాసులగు దేవతల కంశభాక్త్వము గాని వారల కేర్పడిన స్వారాజ్య సుఖమునకు వీరలవలన ప్రతిబంధముగాని లేకుండుటయే వారియందు వీరి కసూయాభావ ముదయింప కుండుటకు తగిన హేతువనదగును. మీదు మిక్కిలి దేవతల స్వారాజ్య సుఖానుభవమింకను నిస్సపత్నమగుటచే లాభప్రాప్తియు దేవతలకు గలుగుచున్నది. వారలకు గల దోషప్రకారముత్తరత్ర చెప్పబడుచున్నది గావున నచట జూడదగును. మరియు నట్టిదోషములు త్రైగుణ్య సంపాదితమగు మదమాత్సర్యాదులనియు చెప్పదగును. ఇందుకు గమకముగ 'కోవాతేషాం మహాన్ దోషః' అని దేవతలు భగవానుని ప్రశ్నించెడి వాక్య స్వారస్యమే

యే తే దేవాస్సమాజగ్ముర్విష్ణులోకం పరం పదం
తత్ర స్థితం మహావిష్ణుం సృష్టిస్థిత్యంతకారణం 6

మహాలక్ష్మ్యా చ భూమ్యా చ సేవితం పద్మలోచనం
భగవన్తం నమస్కృత్య ప్రాహుస్తే విబుధోత్తమాః 7

**యస్య మహిమాఽర్ణవవిప్రుషస్త ఇత్యభియుక్తాః. పార్వతీ శివసతీ సరస్వతీ బ్రహ్మణస్సతీ, నాగాదయో దేవయోనివిశేషాః పృథగుక్తిస్తు వైచిత్ర్యసంవాదినీ, బ్రహ్మశివయోస్సామాన్యతో దేవతో సామానాధికరణ్యోక్తిస్తయోర్జీవకోటినివిష్టత్వ నిబంధనా "మహాఽర్ణవాఽన్త"కో మజ్జతోరణుకులాఽచలయోర్విశేషః? 3. సిద్ధచంద్రసునందాద్యా దేవయోనివిశేషాః, సహాదిగ్గజా ఉచ్యన్తే. దిక్పాలకైస్సహేత్యపి పాఠః. తే హి పృథివీమష్టసు దిక్షు స్థిత్వా బిభ్రతి. వసవ ఇత్యాదినా పితృవర్గాభి మానినో దేవతాస్స్మార్యన్తే. అత్ర దంపత్యోస్సాహిత్యస్యాఽవివక్షితత్వం శబ్దశక్త్యా ప్రసిద్ధ్యతీతి భగవత్పూజాకౌతుక ఆదరాతిశయశ్చ వ్యజ్యతే. ఉచ్యతే హి శ్రీమద్రామాయణే రామప్రవాసాఽనన్తరం తత్ప్రవాసఖిన్న పౌరకుటుంబినీనాం**

అయియున్నది. చతుర్ముఖుడును త్రిశూలపాణియు శంకరుండును పార్వతియు, సరస్వతియు, నాగవిద్యాధరయక్ష గంధర్వ కిన్నరులును, సిద్ధచంద్ర సునందాదులును, అష్టదిక్పాలకులును, అష్టదిగ్గజములును, అష్టవసువులును, ద్వాదశాదిత్యులును, ఏకాదశరుద్రులును, సప్తమహాఋషులును, నవబ్రహ్మలును, చతుర్దశమనువులును, నవగ్రహములును, అప్సరస్సులును, శచియు, ఐరావత వాహనుండగు సహస్రాక్షుండును యీ మొదలగు దేవతలందరును పరమపదమును విష్ణ్వావాసస్థానమునగు క్షీరసాగరమునకు జేరి యచ్చట శేషపర్యంకమందు మహాలక్ష్మితోడను భూదేవితోడను కూడి యున్నట్టియు సృష్టి స్థిత్యంత కారణుడైనట్టియు భగవానుడును పద్మలోచనుండునగు శ్రీ మహావిష్ణునిఁగని నమస్కరించి యావిబుధోత్తము లిట్లని బ్రార్థింప దొడంగిరి. 'నారాయణ

దేవాః

నారాయణపరం(బహ్మ తత్త్వం నారాయణః పరః
నారాయణపరోజ్యోతిరాత్మా నారాయణఃపరః 8

**స్వభర్తృషు రామా౽ నుయాత్రా ప్రోత్సాహప్రకార ఇత్థమేవ స్త్రీణామితి బాలవృద్ధాదయశ్చాతుర్వర్ణ్యప్రభవా గృహ్యన్తే. 4. గజవాహనో మఘవా, దిక్పాలకేభ్యః పృథగుపాదానం తదాధిరాజ్యత్వ జ్ఞాపకమితి న పౌనరుక్త్యదుష్టం. శచీ చ గజవాహనశ్శచీ సగజవాహనేత్యపి పాఠః. 5. దేవేషు ప్రతిష్ఠానత ఉపన్యస్య తత్సదృశాస్సర్వే౽ న్యే౽ ప్యాబాలం ప్రాతిష్ఠన్నిత్యాహ యే త ఇతి. పరం పదం పరమం స్థానం క్షీరా౽ ర్ణవం, తస్య వైష్ణవా౽ వాసత్వేన పారమ్యం బోధ్యం "క్షీరా౽ బ్ధౌచరమాయాం చ మన్మూర్తిస్సుప్రతిష్ఠితే"తి పూర్వం భగవతైవోక్తం తథా భోజః "క్షీరాంభోధేర్జఠర"మిత్యాది వికుంఠలోకత్వే తు న తత్రా౽ తిథేయభుజాం సంసారాత్మికా పునరావృత్తిరితి సిద్ధాన్తాదసంగతిః. తద్ధి సంసరతామగమ్యం స్థానం. ఏతే దేవా ఇత్యపి పాఠః. 5.7. నారాయణపరం బ్రహ్మేతి తైత్తిరీయా శ్రుతిః నారాయణః పరం సర్వాతిశాయి బ్రహ్మ తచ్ఛబ్దాభిలప్యమానం జగజ్జన్మాదికారణం వస్తు నారాయణస్తత్త్వం పరమాత్మా"తత్త్వం విలంబమానే స్యాత్స్వరూపే పరమాత్మ"నీతి కోశః "తత్త్వమేకో మహాయోగీ హరిర్నారాయణఃపరః ఇతి స్మృతిః. పర ఇతి సర్వత్ర తద్విశేషణబలాన్నపుంసకలింగశబ్దైర్నియతలింగైః ప్రాయః**

పరం (బహ్మ' యను మొదలగు (శుత్యుక్తమగు స్వరూప స్వభావములు కలిగినట్టి తత్త్వస్వరూపివగు నీకు నమస్కారము. ((శుత్యర్థము నారాయణః – నారాయణుడు పరం(బహ్మ – పరం(బహ్మ స్వరూపమై యున్నాడు. తత్త్వం – పరమాత్మయైయున్నాడు, పరః – పరుడైయున్నాడు, నారాయణః – నారాయణుడు, పరః – పరుడును, జ్యోతిస్స్వరూపుడును అయియున్నాడు, నారాయణః – నారాయణుడు, ఆత్మా – సర్వాంతర్యామియై యున్నాడు. పరః – దాననే సర్వశేషియై యున్నాడు.)

ఏవం (శుత్యుక్తరూపాయ నమస్తే విశ్వమూర్తయే
నమో నమస్తే గోవింద నమ(శ్శ్రీవత్సలాంఛన 9

యన్నామస్మరణాత్పాపమశేషం నః (ప్రణశ్యతి
కిము తద్దర్శనాత్సాక్షాత్సర్వ కల్మషహారిణః 10

**ప్రమీయమానం పరబ్రహ్మాత్మకం వస్తుపుమానేవేతి స్వరసతస్సిద్ధ్యతీతి వివేకః. తథైవ సిద్ధాన్తితమాచార్యపాదై "స్సత్యం జ్ఞానమనన్తం" బ్రహ్మేత్యాది శ్రుతౌ, తత్రహి విచార్యతే. సత్యజ్ఞానాఽ నన్దాత్మకం వస్తు బ్రహ్మేతి పర్యాప్తార్థకం ప్రథమాన్తశబ్ద సమ్మితం వాక్యముత ద్వితీయవాక్యాన్వయసాపేక్షం ద్వితీయాన్తశబ్ద సమ్మితమప ర్యాప్తార్థకం వాక్యమితి. ఔచిత్య బాధాన్యధానుపపత్యా ప్రబలవైదిక లౌకిక ప్రామాణ్యబలాత్. స్వీకృతో ద్వితీయః పక్షః. బ్రహ్మేతి నియత లింగం పదం నాఽ త్ర గుణానాముపచయాఽ పచయరూపం పుంస్త్వాదినిదానం, న చాఽ త్ర విశేషణ విశేష్యయో రేకలింగత్వనియమః. దృశ్యతే హి "స్త్రీరత్నంసీ" తేతి. 8. ఏతచ్ఛ్రుతిం విష్ణుపరా మేవాఽ ధి జగ్మస్త ఇత్యాహైవంశ్రుత్యుక్తేతి విశ్వమూర్తిర్జగన్మయః. 8. భగవదసాధారణాభ్యామేవ విశేషణాభ్యాం తమభిష్టువన్తి గోవిందేతి. 9. అశేషం నిశ్శేషం, క్రియావిశేషణం. "య ముక్త్వా ముచ్యతే యోగీ జన్మసంసార బంధనా" దితి శ్రుతిః 10. చేతఇతిజాత్యేకవచనం, చేతాంసీత్యర్థః. తైక్ష్ణ్యాధిక్యప్రకాశనార్థం రవిత్వోపమానం. తేన విమలం తీక్ష్ణమితి ప్రతిపదం దాతుముచితం. "మేఘముక్త**

గోవిందా! శ్రీవత్సచిహ్నలాంఛితా! నీకు పలుమారులు నమస్కారము. ఏ మహనీయుని యొక్క నామమాత్ర స్మరణముచే మాయొక్క పాపమంతయు నిశ్శేషముగ నశింపజేయబడుచున్నాడో సర్వకల్మష హరమగు నాతని సాక్షాద్దర్శనము వలన గలుగదగిన ఫలవిశేషమును గూర్చి చెప్పదగిన యంశమెద్ది గలదు. (యేదియులేదనుట). 10. మాయొక్క మనసంతయు మేఘములచే విడువబడిన సూర్యునింబోలె నిర్మలమై యొప్పుచున్నది. సరిత్పతియగు సముద్రుడు చంద్రోదయము నందెట్లు వృద్ధినందునో యట్లే

అస్మాకం విమలం చేతో మేఘముక్తో రవిర్యథా
చంద్రోదయే సరిన్నాథో యథావృద్ధిం సమశ్నుతే 11

తథా హృష్టశరీరాణి పుష్యన్తి వివిధాని నః
ఏవం స్తుత్వా సమీపస్థాస్తూష్ణీమాసన్ బుధోత్తమః 12

అథ నారాయణో దేవః ప్రత్యువాచాఽ మరాంస్తతః
శ్రీభగవాన్
దైత్యదానవ రక్షోభిర్న కచ్చిత్పరిపిడితాః 13

కచ్చిత్ప్రవర్తతే లోకేష్వనాచారో న కుత్రచిత్ 14

**ఇవోడురాడి" త్యేవ ప్రచురః ప్రయోగః భగవతశ్చన్ద్ర త్వోపమానం ప్రసన్నత్వలక్షకం. దేవానాం సరిన్నాథత్వోపమానం చ నిర్మర్యాద త్వోపలక్షకం జ్ఞేయం. 11. స్తుత్వా యథాశక్తి నిర్వర్ణ్య. 12. భగవతస్సాంత్వ పూర్వక ప్రతి వచనం వక్తు ముపక్రమతే శ్రీభగవానితి. "కచ్చిన్నిరామాయాశ్శాన్తాః కాలం క్షిపథ పుత్రకా" ఇత్యర్ధకం శ్లోకార్థమత్రతుటితం స్యాత్. 13. "దైత్తైశ్చ దానవైశ్చైవ రాక్షసైశ్చ ప్రపీడితా" ఇత్యపి పాఠః దైత్యదానవరక్షాంస్యసురయోని విశేషాః. 13. లోకేష్వనాచారప్రచారో హి. నాశహేతుత్వేన దుస్సహో ఉదారచరితానామిత్యభిసంధిః. దేవస్థానం దేవతాపదం తద్ధి లుభ్యన్తి పామరాస్సుఖానామాస్పదమితి. 14. తప్యతే కర్మణియక్ దేవస్థాన**

పరితృప్తిజెందిన మాశరీరములు పొంగుచున్నయవి 11. దేవతలందరిట్లని స్తోత్రముజేసి భగవానుని ప్రసాదమునకై యెదురుచూచుచుండ నా భగవానుడు దేవతలనుద్దేశించి యిట్లని యనుగ్రహించెను. (ఓ పుత్రులారా! నిరామయులై శాంతముగ గాలమును ద్రోయుచుంటిరే!) దైత్యులు, దానవులు, రాక్షసులు మొదలగు క్రూరకర్ములచే మీరెట్టి పీడనుగాని బొందకుంటిరే! 13. లోకమునం దెచ్చటగాని యనాచారముపైకొని ధర్మము నశించి పోవలేదే?

దేవస్థానమపేక్ష్యాఽత్ర న కశ్చిత్తప్యతే తపః
కిం కార్యం హేతునా కేన సంభూయేహ సమాగతాః 15

కచ్చిన్నాఽన్యోన్యకలహో భయం వాకించిదద్భుతం
ఏతత్సమస్తం విస్తార్యకో వాఽర్థో వక్తుమర్హథం 16

**మిత్యపిపాఠః తత్ర దేవా ఇతి సంబోధనం. 15. అద్భుతం దివ్యాన్తరిక్ష భౌమాదిభేదేన బహుప్రకారముక్తం విమానార్చనకల్పాదౌ గ్రాహ్యం. 15. కో వాఽర్థోమయా నిర్వర్త్య ఇతిశేషః 16. వరేణ్యోఽత్యన్తం వరణీయః. ఆర్షః ప్రయోగః "సర్వదాఽభిగతస్సద్భి స్సముద్ర ఇవ పర్వభి" రితి తస్య సర్వాశ్రయత్వస్మృతేః అనేన త్వాం శరణం గతావయ**

దేవతాపదవి నభిలషించి యెవ్వరిచేతగాని యుగ్రమగు తపం బాచరింపబడలేదే! నావలన నీయెడ చేయదగిన కార్యమెద్ది? యెట్టిహేతువుచే మీరలందరు నొకే సమయమున కలసి యిచటకు వచ్చితిరి. 15. మీలో మీరలకన్యోన్యముగ కలహములుగాని భయముగాని దివ్యాన్తరిక్ష భౌమరూపములగు నద్భుతములుగాని కలిగియుండలేదే! యీ విధానంబును సవిస్తరముగ జెప్పి యిప్పుడు నాచే జేయదగిన ప్రయోజన మెద్దియో వినగోరుచున్నాను. కావున నద్దానినెరిగింపుడు అనియెను. 16. అంత దేవతలును భగవానుని జూచి యజ్ఞపురుషుండును సర్వజనాశ్రయమును ప్రజాపాలన తత్పరుండవగు నోపరమేశ్వరా! స్థితి కర్తయగు నీవు జాగరూకుడవై మమ్ముల బాలించుచుండ మాకసురయోనుల వలని భయముగాని లోకమునకు దురాచార ప్రవృత్తివలని భయముగాని యెంతమాత్రము గలుగజాలదు, ఆ భయ మెన్నడును లేదు. 17. మాదగు దేవతాస్థానము నపేక్షించి యెవ్వడుగాని యుగ్రమగు తపంబాచరించుటయు లేదు. ఐతే నీ యొక్క పూజావిధానము నెరుంగ గలందులకై భగవానుడవగు నిన్నాశ్రయించుటకై మేము వచ్చియున్నారము. 18. (ప్రపంచమునకు

దేవా ఊచుః

వరేణ్య యజ్ఞపురుష ప్రజాపాలన తత్పర
న రాక్షసభయం తత్ర దురాచారోఽపి న క్వచిత్. 17

దేవస్థానమపేక్ష్యైవ నోగ్రం తపతి కశ్చన
అన్యోన్య కలహో వాఽపి న భయం నాఽద్భుతం తథా 18

**మభయా ఇతి వ్యజ్యతే. యజ్ఞపురుషేతి సంబుద్ధిః. "యజ్ఞో యజ్ఞపతిర్యజ్వా యజ్ఞాంగో యజ్ఞవాహనః. యజ్ఞభృద్యజ్ఞకృత్యజ్ఞీ యజ్ఞభుగ్యజ్ఞసాధనః యజ్ఞాంతకృద్యజ్ఞగుహ్యా మిత్యుక్తలక్షణ. "యం యజ్ఞైర్మనయో జుష"న్తీతి శ్రుతిః ప్రజాపాలనతత్పరేతి. చతుర్ముఖశరీరీ సృజతి హరశరీరీ సంహరితి చేత్యభిసంధిః 18. ఇదం సాఽభిప్రాయకం యథోభవాన్ జాగర్తి కుతో రాక్షసభయమిత్యాది**

సృష్టిస్థితి సంయమకర్తయన పరమేశ్వరుని పూజావిధానము నెరుంగక పోవుటయే మాకు విహితకృత్యములను నెరవేర్పకుండుట యగునను కృతజ్ఞతచే మిమ్మాశ్రయింప వచ్చితిమిగాని నిర్వ్యాజ కరుణాయుతుడవగు నీపరిపాలనమునందు మాకు గల యాపద లెవ్వియు నుండజాలవనునది వారల తాత్పర్యమై యుండును. నీయొక్క పూజామహత్త్వము విలక్షణమని తెలియుచున్నారము 19. ఓ శత్రు సంహారణా! దేవతలును, పాపకర్మలగు మనుష్యులును, నీ యర్చనముచే నైహికాముష్మిక సుఖముల నొందు చున్నారు. 20. కావున సంసార విముక్త్యర్థమును, మా మా దోషములనుండి విముక్తి కొరకును సర్వైశ్వర్య ప్రదాతవగు నీయర్చావిధానము నెరింగి కృతకృత్యుల మయ్యెదమను నాశచే వచ్చియుంటిమి. 21. భవసాగరమందు మజ్జనోన్మజ్జనంబుల నందుచుండు మేమెట్లు నిన్నర్చించగలము. (నీవు మాకు సులభు డవుగ లేవనుట) భూలోకమందలి మర్త్యజనంబులవోలె మేమును దిక్కులును భూమిని ఆకసమును, ఆవరించి యసంఖ్యాకులమై యున్నాము గాని ఉపేక్ష చేయుటకు మేమల్పసంఖ్యాకులము కూడ

భవత్పూజావిధిం జ్ఞాతుం భగవన్తం శ్రితావయం
త్వత్పూజాయా సురాస్సర్వే
మనుష్యావాయేఽపి స్యుః పాపకారిణః 19

లభన్తే పరమైశ్వర్యం సద్గతిం చారిసూదన 20

తస్మాద్భవవిముక్త్యర్థ్యం స్వస్వదోషాపనుత్తయే
సర్వైశ్వర్య ప్రదాతార మిచ్ఛన్తోఽర్చితు మాగతాః 21

---

**త్వత్పూజాయామహత్త్వంతు శ్రుణువామ విలక్షణ" మితి తత్ర శ్లోకార్ధస్త్రుటితస్స్యాత్. 19. సద్గతిం మధుసూదనేత్యపి పాఠః. సతాం గతిర్హి పరముత్కృష్టమైశ్వర్య మానన్దానుభవ ఇత్యర్థః "యా గతిర్యజ్ఞశీలానా మాహితాగ్నేశ్చయాగతి" రిత్యాదినా సతాం గతిః ప్రశస్యతే శ్రీమద్రామాయణే. ఐశ్వర్యం సద్గతిరిత్త్యైహికాముష్మిక సుఖలాభో వా. 20. తస్మాద్వయమిత్యపి పాఠః అపనుత్తిః పరిహారః. 20. వయం దివిష్ఠాః. భూలోక ఏవ భగవతోఽర్చావతారస్యానుగృహీతత్వాత్. భవో జనన మరణరూపస్సంసారః 21. యది భవతా భూమ్యాం విద్యమానానాం జంతూనా**

---

కాకున్నాము. 22. సప్తర్షులు, సముద్రములు, పర్వతములు, సరిత్తులు, నదములు, మొదలగునవియు, వసువులు, ద్వాదశాదిత్యులు, యేకాదశ రుద్రులు యీ మొదలగు వారలును వేయేల! పదునాలుగు భవనంబులును యేమహనీయుని యొక్క కుక్షియందు యిమిడియున్నవో అట్టి నీ యొక్క స్వరూపస్వభావంబు లెయ్యవి? ఓ విశ్వరూపాత్మకా! అట్టి నీ మాహాత్మ్యమును వర్ణింప నెవ్వరికిని శక్యము గాదు. 24. ఇట్లు దేవతలచే ప్రార్థింపబడిన గోవిందుడు దయాతరంగితాంతరంగుడై వారలను గూర్చి ఇట్లని ప్రత్యుత్తర మొసంగెను. (ఓ దేవతాలారా! నా పూజయొక్క మహాత్మ్య మెట్టిదో ఆవిధము నెరింగించెద వినుండు) పాపకర్ములగు మనుష్యులు సైతము దీనివలన బరమైశ్వర్యమును పొందుచున్నారు. 26. ఇట్లే నారదాది మునీంద్రులును

త్వదర్చనే వయం శక్తాః కథం మగ్నా భవాఽర్ణవే
ప్రమాణేన దిశో భూమిం గగనం పరితో వృతాః 22

సప్తర్షయస్సముద్రాశ్చ పర్వతాస్సరితో నదాః
వసవో ద్వాదశాఽదిత్యారుద్రా ఏకాదశాఽపరే. 23

యస్యైవ కుక్షౌ విద్యన్తే భువనాని చతుర్దశ
కో వర్ణో వాఽథ దేవేశ కిం ప్రమాణం తవ ప్రభో 24

**మనేకత్వేన తదన్యేషాం పరిమితత్వేన చాన్యేష్వస్మాసూపేక్షయా బహుజనాఽవన ఏవసంకల్పాత్. "క్షీణే పుణ్యేమర్త్యలోకం విశ" న్తీతి సర్వత్ర మర్త్య లోకస్య నేమిస్థానీయత్వాదేవ వా ఈదృశమౌదాసీన్యమనుమన్యతే న వయం తావన్తం కాలముదాసితుం క్షమా ఇత్యాహ ప్రమాణేనేతి. వయమపి ప్రమాణేన సంఖ్యయా భూమిం గగనం దిశశ్చ పరితో వృతావ్యాప్తాః 22. భగవన్మాహాత్మ్యమేవ స్తువన్తి సప్తర్షయ ఇతి. సప్తేత్యుత్తరత్ర చతుష్టయేఽపి సంబధ్యతే. 23. కిమియతేత్యాహ యస్యైవేతి. 24. 25. మత్పూజయా సురాస్సర్వే శ్రూయతాం యత్ఫలం భవేత్**

సద్గతిని బొందుచున్నారు. (నారదాదులు నాయర్చావిధానమును తత్త్వము నెరింగి యున్నారనుట) ఓ దేవతలారా! మీరును శ్రద్ధాళువులై నాయర్చనము జేయగలవారు. నాకు మాత్రమెవ్వరుగలరు? (ఈ చెప్పబోవు రహస్యమును మీరెరింగిన యెడల మనుష్యులకంటె యెక్కుడు జ్ఞానసంపన్నులరగు మీరలు కృతకృత్యులగట కెక్కుడు నవకాశము గలదనుట) ఐనను మీకీయెడ జెప్పదగినదియు నొక్కవిశేషంబుగల దద్దానినెరుకపరచెద సావధాన చిత్తులరై వినుండు, 28. బ్రహ్మ, రుద్రుడు, సహస్రాక్షుడు, వసిష్ఠాది మహర్షులును (ఇట్లే యొక్కొక్కరును) తమతమ దోషములచే దూషితులగుటం జేసి నాయర్చనము సేయుటయందర్హులు కాజాలరు అనెను. 29. అంత దేవతలును, స్వతేజోవిశేషముచే వ్యాపించబడిన దిగ్వలయము గలట్టియు

**మాహాత్మ్యం విశ్వరూపాత్మన్వక్తుం తవ న శక్యతే**
**ఏవముక్తస్సురాన్ సర్వాన్ గోవిందః ప్రత్యువాచ హ 25**

**శ్రీ భగవాన్**

**మత్పూజయా సురాస్సర్వే మనుష్యాః పాపకారిణః 26**

**నారదాదిమునీంద్రాశ్చ సద్గతిం ప్రాప్నువంతి హి**
**దేవాదయస్తథా యూయం కురుత శ్రద్ధయాఽర్చనం 27**

---

**లభన్తే పరమైశ్వర్యం మనుష్యాః పాపకారిణః ఇత్యర్థకశ్లోకస్త్రుటితస్స్యాత్. 26. 27. దేవాయూయం మనుషేభ్యోఽతిశయిత జ్ఞానవంత ఇత్యర్చనవిధానజ్ఞానే భవాదృశైస్తదతిమాత్రం సదృశ మిత్యాహ భవదన్య ఇతి. "యుష్మదన్యస్తు కో వా మామర్చయిష్యతి భక్తిమా" నిత్యపి పాఠః 27. అథ భవతామూర్ధ్వలోకాశ్రయత్వేన**

---

మహిమాన్వితుడగు నట్టియు నో మధుసూదనా! తాము చెప్పిన చొప్పున బ్రహ్మేశానాదులకు గల దోషమేప్రకారంబైనదో మాకు నిశ్చితమగు నట్లుపదేశింప గోరుచున్నాము అని పలికిరి. 30. ఈ యంశమును పృచ్ఛింపబడిన భగవానుడును దేవతల నుద్దేశించి యిట్లనియె. బ్రహ్మ నాలుగుముఖముల తోడను యీశ్వరుడు త్రినేత్రములతోడను గూడియుండుటచే నొక్క దధికాంగములు గలిగియు. రెండవవాడు వైరూప్యముగలిగియు నుండుటయే వారలకుభయులకును గలిగిన దోషము. సహస్రాక్షుడగు దేవేంద్రుడును అట్టి దోషముచేతనే కూడియున్నాడు. ఇట్లే వసిష్ఠాదులగు మహర్షులును యోని జన్మలగుటచే దోషదుష్టులై యున్నారు. (ఈ విధమున మీచే యుద్భవింపబడిన దోషములు నెరింగించితిని) 32. కావున నన్నుపూజించుట యందు పైవారలందరును అనధికారులై యున్నారు. మీరలు భక్తియాత్ర పరాయణులై యున్నంత నేను ప్రసన్నుడనగుచున్నాను. (నాయార్చనము చేయుట కొరకే బ్రహ్మవిత్తముడగు

భవదన్యేతు కే వా మామర్చయిష్యన్తి భక్తితః?
తథాఽపి శ్రూయతాం దేవా అవధానసమన్వితైః 28

బ్రహ్మేశానసురేంద్రాశ్చ వసిష్ఠాద్యా మహర్షయః
మమాఽర్చనవిధౌ నార్హాస్స్యు స్వదోషప్రదూషితాః 29

దేవా ఊచుః

స్వతేజోవ్యాప్తదిక్చక్ర! మహాత్మన్ మధుసూదన
కోవాతేషాం మహాన్ దోషస్తన్నో బ్రూహి సునిశ్చితం 30

**జ్యైష్ఠస్య శ్రేష్ఠస్య చ సంభవేఽపి భగవదారాధనే తాదృశం భవదభిమతం నార్హత్వాపాదనే ప్రభవతీత్యాహ తథాపీత్యాదినా. అవహిత శ్రవణే హేతుస్తూత్తరత్ర వక్ష్యమాణకథాయాం లోకోత్తరత్వం దేవానామాశ్చర్యజనకత్వం చ బోధ్యః. తథోత్తరాధ్యాయే దేవాః "అస్మాన్వినా విఖనసే కో విశేషస్తవాన" ఘేతి. 28. బ్రహ్మాస్స్వయంభూశ్చతురాననో వా, రుద్రస్త్రిణేత్రస్త్రిపురాన్తకోవా. ఇంద్రో మహేంద్రస్సుర నాయకో వేత్యాది వత్త్రయాణాం విధిహరశక్రాణామేవ జీవజాతసత్తావత్త్వ స్మరణాదాహ బ్రహ్మేత్యాది. దోషప్రదూషితా దోషోదుష్టాః అతఏవమర్చనవిధౌ మామర్చితుం నార్హానాధికారిణః 29. స్వతేజో వ్యాప్తేత్యాది సంబుద్ధిత్రయం కోవేతి. విష్ణులోకం యయుస్సర్వే స్వస్వదోషాపనుత్తయే ఇతి పూర్వోదితేన స్పష్టం జ్ఞాయతే**

విఖనసుడు సృజియింపబడెను.) కావున వైఖానసేతరుడు (వైఖానసుని కంటె యన్యుడు) యెవ్వడుగాని స్వయముగ నా యారాధనమును జేయ నధికారి కాజాలడు. వైఖానసునియందే నామనంబెల్లకాలంబులందును లగ్నమై యున్నది. 35. ఈ ప్రకారంబగు భగవద్వాక్యంబును వినిన దేవతలును, ఓ పరబ్రహ్మస్వరూపియగు పరమాత్మా! నీ యర్చనమందు తత్పరులమైయున్న మమ్ము బోటుల నందరను విడచి వైఖానసుని యందు నీమనంబెట్లు లగ్నమైనదో సహేతుకముగ నాప్రకారంబును ఓ కృపానిధీ? మా

శ్రీ భగవాన్

విధేశ్చతుర్ముఖత్వాచ్చ త్ర్యంబకత్వాచ్చ శూలినః
అంగాధిక్యాద్విరూపత్వాద్దోషఉక్త స్తదాశ్రితః 31

ఇంద్రస్సహస్ర నేత్రత్వాద్దోషదుష్టస్తథైవ సః
తదన్యేషాం యోనిజత్వాద్వసిష్ఠాది తపస్వినాం. 32

.............................................
తస్మాదనర్హాస్తే సర్వే మమ పూజావిధౌ సురాః 33

**"జానత ఏవ దేవా స్వయం దోషదుష్టా భగవదారాధనేఽ నధికారిణ ఇతి చ. తథోత్తరత్రోక్తం చ "తస్మాద్భవవిముక్త్యర్థం స్వస్వదోషాపనుత్తయ" ఇతి స్వయమేవ భగవన్తం ప్రతి. తతస్తైరుక్తమేవోరీకృత్య ప్రత్యభిహితం భగవతా "మమాఽ ర్చన విధౌ నార్హాస్స్వస్వ దోషప్రదూషితా" ఇతితత్కిమితి పునఃపృచ్ఛ్యతే" కోవాతేషాం మహాన్దోష ఇతి చేదిదంభావ్యం యాదృశో దోష ఉద్దిష్టస్తైస్స భగవదర్చావిధావపి ప్రతిబంధక ఇతి నాఽ మంసతతీ ఇతి. అథవా సముద్దిష్టో దోషస్తత్తదధికారోప సంహితో న స్వకార్యాయ ప్రభవతీత్యమంసత వేతి. తచ్చమహాన్ దోష "స్సునిశ్చిత" మితి పదాభ్యాంకో వేత్యారంభసామర్థ్యాద్వా స్పష్టమవగమ్యత ఇతి న పౌనరుక్త్యం. 30. అంగాధిక్యమధికాంగవత్త్వం అర్షః ప్రయోగః 32. "వసిష్ఠాదితవస్వినా" మిత్యనన్తరం "దోషామయోదితో జ్ఞేయో భవద్భిర్యశ్చభావిత" ఇత్యర్థకం శ్లోకార్థం త్రుటితంస్యాత్. 32. సురా ఇతి సంబోధనం. 33. యదా తేఽ నధికారిణోఽ ర్చనే**

కెరింగింపుము. అనిన భగవానుడును, ఓ దేవతలారా! మీ యీ సంశయము లన్నియు నింతకు పూర్వమే చతుర్ముఖునికి సవిస్తరముగ జెప్పబడియున్నవి. ఐనను ఆ యంశమునిప్పుడు సంక్షేపించి మరియొక మారు మీకై చెప్పుచున్నాను. 37. చతుర్ముఖుడాకాశమును, సలిలమును, అగ్నిని, వాయువును, పృథ్విని ఆవల క్రమముగ నన్నాదులను మనుష్యాదులను సృజియించెను. 38. ఇట్టి సృష్టి యవిచ్ఛిన్నముగ బ్రవర్తించుటకై యటువెనుక

భవద్భ్యః పరితుష్యామి భక్తిమాత్రేణ కేవలం
............................................. 34

వైఖానసం వినా నా౽న్యస్సాక్షాదర్చితు మర్హతి
వైఖానసే మమ మనస్సర్వదా రమతే యతః 35

దేవా ఊచుః

త్వదర్చనపరానస్మాన్ హిత్వావైఖానసే మతిః
కథం కృతా త్వయా బ్రహ్మం స్తద్వదస్వ కృపానిధే? 36

---

**సంవృత్తాస్తదా తేషాముత్తారణే కా గతిరిత్యత ఆహ భవద్భ్య ఇతి. 34. కేవలమిత్యనన్తరం "మదర్చ నార్థముత్పన్నో విఖనా బ్రహ్మవిత్తమ" ఇత్యర్థకం శ్లోకార్థం త్రుటితం స్యాత్. 34. ప్రసంగాదధికారిణం వ్యవచ్ఛినత్తి వైఖానసమితి. వైఖానసో విఖనాః. "తస్మాత్తేనైవ ముని" నేత్యుత్తరత్రోపసంహారాత్. సాక్షాత్స్వాతంత్ర్యేణ. 34. తత్ర హేతుమాహ వైఖానసఇతి. 35. వైఖానసం వినా౽ న్య ఇతి వైఖానసేతరేషా మనర్హ త్వోక్త్యా తత్రస్వేషాం తదర్చనపరత్వా౽ విశేషాత్తత్సదృశానాత్మనో మన్యమానా దేవాశ్శంకన్తే త్వదితి. త్వదర్చనపరాన్ త్వామర్చితుమాసక్తాం స్తదర్థమేవేహా గతానితి చ భావః కృపానిధే ఇతి సా౽ భిప్రాయం విశేషణం. 35. కథమితి త్వదర్చనపరేష్వియత్సు దేవయోనిష్వేకస్మివా౽ న్యాదృశ గౌరవసమర్పణే**

---

నాహృదయమందు విశేషఖననముచే నాయర్చనార్థమై విఖనస ఋషి నా చేతనే సృజియింపబడెను. కావున నట్టియా విఖనసునిచేతనే మీరలు నాయర్చావిధానమును జేయించికొనవలయును. 39. వైఖానసుడు దక్క యే మనుష్యులుగాని, ఋషులుగాని, దేవతలుగాని నాయర్చనము జేయనధికారుల కారు. 40. నా మానసమందుండి యుద్భవము నందుంటంజేసియు నాయాజ్ఞావశవర్తియగుటంజేసియు నాకు ప్రియుడై వైఖానసుడు నాకు పుత్రశబ్దమునకు ముఖ్య వ్యవహార పాత్రమైయున్నాడు.

శ్రీభగవాన్

శ్రుణుధ్వం విబుధాస్సర్వే బ్రహ్మణః పూర్వమేవహి
జ్ఞాపితం సంగ్రహేణైవం తథాపి ప్రవదామ్యహం 37

ప్రజాపతిస్ససర్జాఽఽదావాకాశం సలిలం తథా
అగ్నిం వాయుం మహీం చైవ మనుష్యాదీన్ క్రమాదసౌ 38

---

**మహదాశ్చర్యం ద్యోత్యతే. 36. విబుధా ఇతి సంబోధనం భవత్సు మధ్యే సర్వమిదం మయోక్తముచ్యమానం చ బ్రహ్మణే పూర్వమేవ విస్తరాత్ జ్ఞాపితముపదిష్టం. తథాపి సంగ్రహేణాద్యేదం ప్రవదామి. సంగ్రహేణైవేత్యపి పాఠః 37. ఆకాశసలిలాదయో వ్యష్టిసృష్టివిషయాః. 38. 40. వైఖానసో మధురసాజాతో మదాజ్ఞా వశగః. అతః**

---

(పుత్రశబ్దము సర్వసామాన్యముగ భగవత్ప్రతియోగిక మగు సమస్తచేతనాచేతనమునకు వాచకమైయున్నను పుత్రశబ్ద ప్రవృత్తియోగ్యతకు ప్రధానపాత్రము విఖనసుడేనని తాత్పర్యము.) అట్లే నామానసపుత్రుడైన విఖనసుని యందువలె విఖనస మానసపుత్రులగు వైఖానసులగు భృగ్వాదులును తత్సూత్ర శాస్త్రానుష్ఠాన పరులగు నశేష వైఖానసులును అట్లే సర్వవిప్రోత్తములును నాకత్యంత ప్రియులను అగుచున్నారు. (ఇచ్చట వైఖానసః అనునది యీయర్థమందు జాత్యేకవచనముగ భావించదగును) 41. స్థావరజంగమాత్మక మగు సమస్తబ్రహ్మాండాన్తర్గత ప్రాణి కోటియందును కర్మానుగణ్యముగ ప్రతిప్రాణికిని గతాగతములు గలుగుచుండునని సిద్ధపరచికొని యాప్రకారంబును చెప్పుచున్నారు. వృక్షాదులు యిరువది లక్షలు (తృణాగుత్మలతాదులిందు జేరును) పయోజన్యంబులు లక్ష మాత్రము. (మత్స్యజాతియు జలచరంబులన్నియు నిందుజేరును) క్రిములు (కీటకములు) పదునొకండు లక్షలు. ఇందు క్షుద్రజంతువులన్నియు చేరును.

తదాతు లోకరక్షార్థం విఖనా మదురస్థలే
మయా సృష్టో మదర్చాఽర్థం తేన తేఽర్చాపయన్తు మాం 39

వైఖానసం వినాఽన్యేయే దేవతా ఋషయ స్తథా
మనుష్యా వాఽర్చనం కర్తుం న శక్తా మమ దేవతాః 40

ఉరసా మమ జాతత్వాన్మమాజ్ఞా వశగః ప్రియః
వైఖానసో మమ సుతస్తస్మాద్వైఖానసో వరః 41

---

**ప్రియశ్చ భవతి. తస్మాత్తదురసా జాతత్వాత్తత్సూత్ర విధ్యనుష్ఠానాత్తచ్ఛిష్యసంతతి గతత్వాచ్చ వైఖానసో వరః. తత్ర వైఖానస ఇతి జాత్యేకవచనం. యద్వా వైఖానసో విఖనా వరశ్శ్రేష్ఠః. విఖనా హి స్వపుత్రాన్ భృగ్వాదీనసృజదితి పూర్వమేవ ప్రతిపాదితం చేహానుసంధేహం. 41. స్థావర జంగమ స్వరూపే ప్రాణిని క్రమవృద్ధ్యా పుణ్యజన్మ లాభాదికమాహ వింశదితి. పయోభువాం జలజాతానాం తతః కృమయః పక్షిణః పశవో మనుష్యాశ్చ. పంచజనా నరాః. న తేషాం సంఖ్యా నిర్వ్యాఢా. సంఖ్యాతోఽపి లక్షణా పంచజనాస్స్మృతా ఇత్యనన్తరం "బ్రాహ్మణ క్షత్రియోరప్యజఘన్యజనుషాం**

---

క్షుద్రజంతు లక్షణంబును "ఆ నకులాత్ క్షుద్ర జంతవః" చిన్ని జంతువులు మొదలుకొని ముంగిస వరకు గల జంతువులన్నియు క్షుద్ర జంతువులని పాతంజల మహాభాష్యమందు జెప్పబడి యున్నది. పక్షులు పదిలక్షలు. (యిందు వాయుతత్త్వ ప్రకృతికములగు జంతువు లన్నియు చేరును.) ఏడుకోట్లు పశువులు, (ఇందు చతుష్పాద జంతువులన్నియు చేరును.) ఇట్లు ప్రాణిసంఖ్య వివరింపబడినది. ఈ ప్రాణులన్నిటిని దాటి యావల మనుష్యజన్మంబు సంభవించును. 34. (మనుష్యజన్మంబునందును బ్రాహ్మణక్షత్రియ వైశ్య శూద్రులను చాతుర్వర్ణ్య విభాగంబు గలదు.) ఇట్లు చతుర్వర్ణములందును ఉత్తమమగు బ్రాహ్మణ జన్మమందు యెడతెగక నూరు

వింశల్లక్షాద్రుమాదీనామేకలక్షః పయో భువాం
రుద్రసంఖ్యాః కృమీణాం చ దశలక్షాశ్చ పక్షిణాం 42
సప్తకోటిః పశూనాం చ తతః పంచజనాస్స్మృతాః
...................................................... 43

......................................................
బ్రాహ్మంయోనిశతం ప్రాప్య బహుజన్మతపఃఫలాత్ 44

**క్రమాత్. స్వస్వకర్మానురూపేణ ప్రాప్య జన్మయధోచిత" మిత్యర్థక శ్లోకాస్త్రుటిస్స్యాత్. 43. 44. మదంశజ ఇత్యనన్తరం "మదర్చనార్థముత్పన్నో విఖనా బ్రహ్మవిత్తమ" ఇత్యర్థకం శ్లోకార్ధం త్రుటితంస్యాత్. 45. వైఖానసం విఖనస్సంబంధి శ్రైష్ఠ్యం శ్రుతిస్మృతిపురాణేభ్యోమితం ప్రమితం భవతి. 45. తస్మాచ్ఛ్రేష్ఠత్వాద్ధేతోర్వైఖానసై ర్విఖనస్సూత్రానుయాయిభిస్తేన మునినా విఖనోనామ్నా మాం సర్వేప్యర్చాపయస్తు.**

జన్మంబులనెత్తి యీవిధమగు బహుజన్మార్జిత తపఃఫలంబుచే నెవ్వడు వైఖానసత్వమును అనగా వైఖానస జన్మమును బొందునో నాయంశ సంజాతుడగు నాతడు సర్వప్రాణి కోటియందు నుత్తముడగుచున్నాడు. 44. (నాయర్చనము సేయునిమిత్తమై బ్రహ్మ విత్తముడగు విఖనసుడు సృజియింపబడెను.) ఈ ప్రకారంబగు విఖనసుని మహత్త్వము శ్రుతిస్మృతి పురాణములవలన స్పష్టముగ నుద్ఘోషింపబడుచున్నది. 45. కావున నామహర్షిని పురస్కరించుకొని మీరందరును నన్నర్చింపవలయును. ఇయ్యదియే పరమ రహస్యము. విఖనసునివంటి యధికారము తత్సూత్రానుష్ఠాతలకు నేనను గ్రహించి యుండుటం జేసి వైఖానసులును నట్టి యధికారులను నంశము వేరుగ నిచ్చుట మరియొకమారుదహరింప నక్కరలేదు. ఈ విధంబుగజెప్పి భక్తప్రియుండును ప్రభుండునగు భగవానుడూరకుండెను. 46.

వైఖానసత్వం ప్రాప్తో యస్స చ శ్రేష్ఠో మదంశజః

........................................................

శ్రుతిస్మృతిపురాణేభ్యశ్శ్రేష్ఠం వైఖానసం మితం 45

తస్మాత్తైస్తేనమునినా సర్వేఽప్యర్చా పయన్తు మాం
ఏవముక్త్వా హరిస్తూష్ణీమాసీద్భక్తప్రియో విభుః 46

ఇత్యార్షే శ్రీవైఖానసే మరీచిప్రోక్తాయామానన్దసంహితాయాం
వైఖానసవిభూషణం నామ అష్టాదశోఽధ్యాయః

---

46. అత్ర భగవదర్శనాసముత్సుకానాం దేవానాం భగవదాశ్రయణం భగవతాస్వార్చనే ముఖ్యాధికారినిరూపణం భక్తిమార్గస్యోత్తరత్వమిత్యంశాః ప్రతిపాదితాః ఆహత్యశ్లోకానాం సార్ధ షట్చత్వారింశత్, త్రుటితాశ్చత్వారశ్శ్లోకా అష్టార్ధశ్లోకా వా గ్రథితాః న కుండలీకృతో భాగః

అష్టాదశాధ్యాయస్య సంస్కృతవ్యాఖ్యా సమాప్తా

---

ఇది శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రమున మరీచి ప్రోక్తమగు నానందసంహిత యందు భగవదర్చనా సముత్సుకులగు దేవతలు భగవానుని సందర్శింప బోవుటయు భగవానునిచేత నీయర్చనమునందు వైఖానసులే ముఖ్యాధికారులని నిరూపించుటయు భక్తియోగమందలి యతిశయమును గల పదునెనిమిదవ యధ్యాయమునకు ఆంధ్రతాత్పర్యం సంపూర్ణం.

శ్రియై నమః
శ్రీశ్రీనివాసపరబ్రహ్మణే నమః
శ్రీమద్విఖనసమహాగురవే నమః

శ్రీవైఖానసీయా

# మరీచిప్రోక్తా ఆనన్దసంహితా

## 19. అథైకోనవింశోఽధ్యాయః

వైఖానసమాహాత్మ్యమ్

అతః పరం ప్రవక్ష్యామి మాహాత్మ్యం తస్య వై మునేః
శ్రుత్యాదిషు యథా సిద్ధం శృణుధ్వం సువ్రతాదయః 1

---

### సంస్కృతవ్యాఖ్యా

**అస్య పూర్వాధ్యాయశేషత్వేఽప్యుచితే తత్ర యథా విస్తృతో భగవద్దేవసంవాద ఉపన్యస్తోన తథాఽత్రాస్మిన్నితి విషయవ్యవస్థాం ప్రదర్శయితుమతథాకరణం వైభాజిత్రమనుసన్ధేయం యదుక్తం పూర్వాధ్యాయే శ్రుతిస్మృతిపురాణేభ్య ఇతి. తత్రత్యం గ్రంథముపన్యస్తుకామ ఉపక్రమతేఽతః పరమితి. తస్య మునేః వైఖానసస్యైవ మాహాత్మ్యం ప్రవక్ష్యామి. 1. "ఏవముక్త్వా విభుస్తూష్ణీమాసీద్భక్తప్రియో**

---

### ఆంధ్రతాత్పర్యం

ఈ యధ్యాయమును పూర్వాధ్యాయముయొక్క శేషముగనే యెంచదగి యుండినను అందు భగవానునకును దేవతలకును జరిగిన సంవాదమెట్లు విస్తరించి చెప్పబడి యుండెనో యంతటి విస్తరముగ నాయంశ మిందు జర్చింపబడిగాని బ్రాధాన్యము జెందియుండి గాని యుండక ప్రవక్తయగు మరీచి మహామునిచే సంగ్రహింపబడిన శ్రుతి, స్మృతి పురాణాదులనుండి ప్రమాణజాల ముపదేశింపబడుటంజేసి ప్రత్యేకమగు నధ్యాయముగ నియ్యది పూర్వాధ్యాయమునుండి విభజింపబడదగునను విషయవ్యవస్థయందు గ్రంథకారునకు గల యాదరాతిశయము సూచింపబడుచున్నది.

ఏవం బ్రువన్తం లక్ష్మీశమబ్రువం స్త్రిదశా వచః
శ్రుతి స్మృతి పురాణేషు ప్రమాణం జ్ఞాతుముద్యతాః? 2

**హరి" రితి పూర్వత్ర భగవద్దేవ సంవాద ప్రకరణే భగవదుత్తరేణ గ్రంథస్సమాపిత ఇతి తతః పరం గ్రంథసందర్భం స్మారయత్యేవమితి. ఏవం బ్రువన్తం భగవన్తం త్రిదశా అపృచ్ఛన్. బ్రాహ్మణశ్శాస్త్రచక్షుషశ్శ్రుతిస్మృతి పురాణేభ్యః ప్రమాణాని జిజ్ఞాసన్తథ వా భగవద్వాక్యాదేవ "శ్రుతిస్మృతి పురాణేభ్యశ్శ్రేష్ఠ్యం వైఖానసం మత "మిత్యస్మాత్తత్ ప్రవృత్తౌ ప్రరోచితా ఇతి తాదర్థ్యేన తేషాం సంబోధన ముచితమితి కృత్వా సువ్రతాదీనామాభిముఖ్యం సంపాదయతి శ్రుతిస్మృతీతి, ప్రమాణం వైఖానస ఋషేర్మాహాత్మ్యే గ్రంథ ప్రమాణం తథా చ శ్రుతీత్యాదివాక్యం సువ్రతాదయ ఇత్యస్య విశేషణం సంబోధనం జ్ఞేయం. 2. శ్రుతి ప్రమాణోపన్యాసాయాఽవతారయతి**

పూర్వాధ్యాయమందు శ్రుతిస్మృతి పురాణములయందు విఖనసుని మాహాత్మ్యము ప్రసిద్ధమై యున్నదని భగవానునిచే జెప్పబడుటచే నయ్యెప్రమాణములను శిష్యులకుపదేశించుట మహర్షికి ప్రమేయము గలుగుట వలన పూర్వోత్తరాధ్యాయములకు సంగతి సిద్ధంబగుచున్నయది. ఓ! సువ్రతాదులగు మహర్షులారా! ఆవల శ్రుతిస్మృతి పురాణముల యందువన్యసింపబడినట్టి మావిఖనో మునియొక్క మాహాత్మ్యమును తెలియజెప్పుచున్నాను. శ్రుతిస్మృతి పురాణముల నుండి యాయంశమును విన నిచ్ఛయించుచున్న యో మహనీయులారా! (శాస్త్రచక్షువులగు మీరల కట్టి యభిప్రాయముదయించుట తగియున్నది. అదియును గాక మీకు నట్టి శాస్త్రవచనములనే యుపన్యసించుటయు యవసరముగావున మీరలను నేనిట్లాదరించుచున్నానని భావము.) పూర్వాధ్యాయమందు భగవానుడు విఖనోముని యొక్క సంభవంబును మాహాత్మ్యంబును విశదపరచిన విధంబును తెలియబలికి యుంటిని గదా! అట్లు భగవానుని యుత్తరంబును వినిన దేవతలాశ్చర్యమగ్నమానసులై శ్రీమన్నారాయణుని గూర్చి యిట్లని

దేవా ఊచుః

చిరం తప్త్వా తపః కృత్వా చాంద్రాయణ మహావ్రతం
శరీరం కృశముద్భావ్య భవదాజ్ఞాను వర్తినః.
అస్మాన్ వినా విఖనసే కో విశేషస్తవానఘ 3

.............................................
శ్రుతి స్మృతి పురాణేషు కిం ప్రామాణ్యం వద ప్రభో 4

**దేవా ఊచురితి. శ్రుతిర్హి భగవదాజ్ఞా. దేవానాం పూర్వాధ్యాయే సన్నిధాపితానా మభ్యర్థనాయాముద్భావితా యా భాగవతీ వాక్సా హి ప్రకరణస్పర్శినీ సాధీయసీత్యగ్రే తామేవ శ్రుతిముపన్యస్య తీతి సుతరాముపపద్యతేఽస్య సంగతిః. శ్రుతిస్మృతీత్యాది వాక్యస్య త్రిదశాఇత్యనేన సామానాధికరణ్యం సంపాద్య తాత్పర్యవర్ణనే దేవా ఊచురిత్యస్యాఽసంగతి స్స్పష్టైవః. "చిరకాలం తపః కృత్వేత్యపి పారః. అత్ర కృత్వే త్యుభయాన్వయి వ్రతశ్చాంద్రాయణాదీ" తిభక్తేర్జ్ఞానస్యచోపలక్షణం. భవదాజ్ఞాను వర్తిన ఇత్యస్త్యేవ సంగ్రహః. "వేదాక్షరాణి యావన్తి పఠితాని ద్విజాతిభిః. తావన్తి హరినామాని కీర్తితాని న సంశయ ఇత్యాది ప్రమాణైః క్రియా యోగస్య భగవదా జ్ఞాత్వా విశేషాత్తత్రప్రవృత్తిమతాం భగవదాజ్ఞానువర్తిత్వస్య సర్వసిద్ధత్వాత్.**

**అనువర్తిన ఇతి ద్వితీయా బహువచనాన్తం పదమస్మానిత్యుత్తర శ్లోకస్థ పదేవాఽన్వేతి, తపాదీనాం క్లేశసాధ్యత్వం తదాస్పదత్వం చ సిద్ధం. యథా మదీయే. మంగలాశాసనస్తవమాలికాయాం రామస్తవే "తపః క్షామాం మంస్థా హతహృదయ**

---

పృచ్ఛించిరి. 2. దేవతలిట్లని పలికిరి. శ్రుతియనిన భగవదాజ్ఞయే గావున సామాన్యముగ గహనార్థములైన పఠ్యమానములగు శ్రుతులకంటె సాక్షాత్తుగనే భగవానుని వాక్కునుండి ప్రత్యేకముగ నదియే కార్యము నుద్దేశించి వెలువడిన ప్రశస్తియనునది ప్రశంసనీయంబనియు నభ్యర్థితంబనియు దలచి మా వాక్కు నుదహరించుటకై యవతారికగ దేవతల యభ్యర్థన ముపక్రమింప బడినదని తెలియదగినది. 'శ్రుతిస్మృతి పురాణేషు ప్రమాణం జ్ఞాతుముద్యతాః అనునది

భగవానువాచ.
ఆత్మావై పుత్రనామాసీద్విష్ణోర్విశ్వకుటుంబినః 5
(విశేషఖననాద్యోయం విఖనా మునిసత్తమః)
వైఖానసా ఔరసాశ్చ దత్తపుత్రాశ్చ దీక్షితాః
దేవాదయశ్చ మద్భక్తా దాసాశ్చా౽న్యే మహీతలే. 6

**మాత్వం తనుమిమాం సమేష్టా౽ స్పృహ్నయ ప్రియపరిజనం ధామనగరే. న కిం ముక్తారూపా కనకమయసూత్రాయ లసతే విదీర్ణా కామా౽ న్తఃపురఘననితంబా స్తనతట" ఇతి. ముక్తారూపేతి ముక్తాశబ్దాత్ప్రశంసాయాం రూపం. విశోషవిజాతా చ. 2. విహాయా౽ స్మాన్విఖనస ఇత్యర్థః. "వైఖానసో విఖనసో విఖనాశ్చ విరించన" ఇతి కోశాదజన్తం విఖనస పదం, "తవ కో విశేషో హేతుస్తస్మిన్నస్మద పేక్షయా౽ ౽ దరాతిశయ" ఇతి ప్రశ్నః అథవా తస్మిన్ విఖనసే కో విశేషోగుణః పాత్రతానామయయాత్వమాకృష్యసే తత్పక్షపాత ప్రభూత ప్రగ్రహైరితి ప్రశ్నా౽ శయః అనఘ ఇతి. అనఘస్త్వమేతాదృశం పక్షపాతం వోఢుం నార్హసీత్యభిసంధిం**

దేవతలకు విశేషంబై 'భగవానునాచ' యని యారంభించి యధ్యాయసమాప్తి వరకు నుపస్యింపబడిన పలువిధప్రమాణములు భగవద్వాక్యమే అయిన యెడల నీ యర్థము బాధింపబడుటయే గాక ప్రకరణమునకనౌచిత్యము దగులుచున్నది. కావున నౌచిత్య సంపాదనమునకై పై యర్థము గ్రహింప దగును. నిష్కల్మష హృదయుండవగునో దేవా! అనేక కాలంబు తపంబును చాంద్రాయణాది మహావ్రతంబులను యిట్లెన్నియో శ్రౌతస్మార్త ధర్మంబులను శ్రద్ధతో నాచరించి నీ ప్రసాదమునకయి యెదురు చూచుచున్నట్టి నీకృపను మాపై బరుపగలవను దృఢ విశ్వాసముతో కాచి యుంటిమి, (నీ యాజ్ఞారూప ములగు శ్రుతిస్మృతులయందుక్తమైన ధర్మములను కాయక్లేశాదుల బాటింపక యొనర్చుచు దాన నీ యను గ్రహమును సంపాదింప బ్రయత్నించు చున్నామనుట.) ఇట్లు నిరంతరము నీ యందాధారపడి నీయాజ్ఞప్రజ్ఞలలో

పుత్రా ఏవ పితుః పూజాం స్వభావాత్ సంప్రకుర్వతే
పిత్రోర్యద్యద్వస్తుజాతం తత్తత్స్వీకురుతే సుతః 7

**సంచయతి. 3. అత్రా౭ నఘ ఇత్యనన్తరం "త్వయి తిష్ఠత వేదానాం ప్రవక్తరి పురస్స్వయ"మిత్యర్థకం శ్లోకార్ధం త్రుటితం స్యాత్. 4. ఉక్తం త్వయా "శ్రుతిస్మృతీత్యాది యత్తదస్మాకం పరముపాలంభ ఇత్యవగచ్ఛామః. కిమస్మాకంత్వయి "ప్రవక్తా ఛందసాం సాక్షా"దితి ప్రతిపాదిత వైభవే పురతస్తిష్ఠతి సాక్షాచ్చ తత్త్వం ప్రతిపాదయతి తస్యా వాచః పరం గ్రంథస్థాయా గహనార్థాయాశ్శ్రుత్యాదేః కథం ప్రామాణ్యం తత్త్వోద్బోధాయ సుగమమితి భగవదుక్తామాజ్ఞాం పూర్వాధ్యాయే రితామేవ ప్రశంసన్తి శ్రుతీతి. నా౭ స్మాకం గహనాయాం వేదరాశౌతదుపబృంహణే ప్రమాణాన్తరే వా తావాన్ విశ్వాసో యావాంస్త్వద్వాచి సాక్షాదస్మాసు ప్రకరణపరికర**

మెలగుచున్న దేవతలము (ఉత్తమ లోక వాసులమనట) అగు మమ్ములను విడచి నీవు మాయందు కంటె యధికముగ బ్రమజెందుట కావిఖనముని యందుగల విశేషమెద్దియో నీకట్టి ప్రేమగలుగుట యందెద్ది హేతువగునో సంక్షేపముగ నింకొకమారు జెప్పగోరుచున్నాము. మహాపురుషుల నామకీర్తనమును వినుటయందును జేయుటయందు మహాత్ములకు తనివిదీరదుగదా! (నీవకారణముగ నిట్టియాదరమును కలిగియుండుటచే పక్షపాతివగుతున్నావని యనఘాయను సంబుద్ధిచే వ్యాజస్తుతి చేయబడు చున్నదని భావము) ఓ దేవా! శ్రుతిస్మృతి పురాణములనన్నిటిని సాంగముగ నుపన్యసించి యుపదేశించిన నీ కళ్యాణమూర్తి స్వయముగ మా కట్టెదుట బ్రసన్నమై తత్త్వప్రసూతియగు వాక్కుచే మమ్ములశాసింప నవకాశము గలిగియుండ నోమహాత్మా! క్లిష్టార్థంబులను బహ్వర్థంబులును దటస్థార్థంబులునగు శ్రుత్యాది వచనములందు మాకు ప్రామాణ్య మెక్కుడుగ నెట్లుదయింపగలదు. నీవు తత్త్వమని దెలియపరచిన యంశమునే మేము శ్రుతిశిరోలలామముగ నెంచి యాదరించుచున్నాము. (తదను గుణంబుగ

తస్మాద్వైఖానసశ్శ్రేష్ఠో మదర్చనవిధౌ సురాః
........................................... 8

**ఉక్తాయామితి. శ్రుత్యాదీనాం వక్తాఽ త ఏవతద్రహస్యవేదీ హి స్వయమేవ త్వమసంశయమేవమాత్థ కిం త్వదభ్యనుజ్ఞాయాః శ్రుతిసారరూపాయాః పరం శ్రుతిస్మృత్యాదిభిర్బాధసహైరితి చ భావః. అత ఉక్తమిదం భవత్యస్మాసు శ్రుతిస్మృత్యాదిషు న భగవత్సన్నిధావర్థ నిర్ణయాధికార "స్త్వమేక సంశయస్యాస్య భేత్తేతివద్ద్వయం పరితృప్తాస్తదాపి భవదుపన్యాససారం సంక్షిప్యతదుత్థం సర్వాతిశాయి ప్రమాణమేక ముపన్యస్తుమభ్యర్థయస ఇత్యత్ర గూఢోఽ భిసంధిః. 4. భగవాన్ సమాధత్త ఆత్మావా ఇతి. విశ్వకుటుంబినో విష్ణోర్మమైవాఽ త్మా పుత్రనామా, యోఽ యం విశేషఖననాత్తత్త్వార్థపరిచిన్తనాదాసీజ్జాతస్యోఽ న్వర్థనామా విఖనా ఉచ్యతే. అన్వర్థ నామత్వఖ్యాపనాయ హేతూపన్యాసః. మమేత్యర్థాల్లభ్యం విశేష్యం.**

నర్థాంతర యోజనాసహంబులగు వానిని సంస్కరించి కొనుచున్నామనుట.) పూర్వాధ్యాయోదితమగు నీ ప్రసంగమున కంతకును కొలికి పూసవంటి యొక తీర్మానము సంక్షేపముగ మాకుపదేశింపుమని భావము. 4. అంత నా పలుకులను విని భగవానుడును జగత్కుటుంబియునగు శ్రీ మహావిష్ణుండును, ఓ దేవతలారా! నా యొక్క యాత్మయే (నేనే) విశేషముగ వేదాన్తతత్త్వ మీమాంసయను ఖననము అనగా చింతనముచే 'విఖనసు'డను పేరిట నొక్క దివ్యస్వరూపమావిర్భవించెనని చెప్పెను. ఇచ్చట 'విష్ణోః' 'విశ్వకుటుంబినః' అను పదములచే నొక విలక్షణమగు నర్థము బోధింపబడు చున్నది. విశ్వవ్యాపన శీలుడను నర్థమిచ్చు విష్ణు శబ్దముచే దాను విశ్వవ్యాపి గనుక జగమంతయు దానెరుగని యంశములేదు గనుక యప్రతిపత్తి విప్రతిపత్తన్యథా ప్రతిపత్తులు గలుగనేరవనియు, జగత్కుటుంబి యను పదముచే తనకు సమస్తప్రాణికోటియందును పుత్ర భావంబును వారల నపేక్షించి తనయందు పితృభావంబును వహించియుండుటచే పక్షపాతశంకా

శ్రుతి స్మృతిపురాణేషు ప్రమాణం చ వదామ్యహం 9

శ్రుతిః, "యే నఖాః తే వైఖానసాః
(యే వాలాః, తే వాలఖిల్యాః)" ఇతి 1

"వైఖానసం పూర్వేహంత్సామ భవతీ"తి. 2

---

**కుండలీకృతం శ్లోకార్ధం కుత్ర చిన్నలభ్యతే. 5. యదా విఖనా మునిర్మమైవాత్మా జాతస్సంభూతస్తథైవ వ్యవహృతస్తదా తత్సూత్రానుయాయిత్వేన తత్పుత్రాస్తచ్ఛిష్యాశ్చ జనాస్తత్తుల్యత్వేన తత్త్వబుద్ధ్యా గృహ్యన్తే మయేత్యాహ వైఖానసా ఇతి.**

